UNIVERSAL
LIBRARY
OU_206019
UNIVERSAL
LIBRARY

Osmania University

Call No. T. 81.6 K92.S Accession No. T. 1992

Author కుప్పా వాణీ కాంత్ శాస్త్రి

Title తెలుగు భారతము.

This book should be returned on or before the date last marked below. 1934

శ్రీరస్తు

శ్రీకృష్ణభారతము

కర్ణ శల్య సౌప్తిక స్త్రీపర్వములు

కవిసార్వభౌమ

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి ప్రణీతము



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్ వారి

'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము

1934

All Rights Reserved.

PUBLISHERS & BOOK-SELLERS
39, MARKET STREET,
SECUNDERABAD, (Dn.)

Title Page Printed at the 'Vavilla' Press Madras

శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

భీష్మపర్వము - ప్రథమాశ్వాసము.



శ్రీవత్సాంకకుమారకుండు గుమారకుండు లక్ష్మీవల్లభుం డేకసం
ధావిద్యాగ్రహణైకదక్షుండు సుధీత్వప్రాంచితుం డీశ్వరీ
సేవాసక్తుండు మానుదర్శనుండు సుశ్రీవైభవోపేతుఁ డై
భావంబం దలరారి నావెతలు వాపం జూచి కాపాడుతక్. 1

వ. అని పరమాత్మస్వరూపునిం బ్రస్తుతించి. 2

క. కృతు లిచ్చి ధనాశిం గొని, మతిమాలినవాఁడ నగుచు మనుజాధిపులక్
బ్రతిపత్తి చేసి హీనవు, గతి కైతిం దప్పఁ జేసి కావుము దేవా. 3

వ. దిన్నచిత్తంబున నవధరింపు మిక్కథకుండు శౌనకాదిమహాములకిట్లనియె. 4

శ్రీవత్సాంకకుమా= బొడ్డునందుఁ బుట్టుమచ్చచేఁ జిహ్నిత మైనవాఁడు; కుమారకుఁడు= పుత్రుఁడు, కు=భూమిని, మా=లక్ష్మిని, ర=గ్రహించినవాఁడు "రాతి గృహ్ణా తీతి రః" స్వార్థేక ప్రత్యయః; లక్ష్మీవల్లభుండు= వస్త్రభూషణాదిశోభయందుఁ బ్రియుఁడు, లక్ష్మీ కధిపతి, సంపద కధిపతి; ఏకసం ధావిద్యాగ్రహణైకదక్షుఁడు=ఒక్క-సంతచే విద్య నేర్వ సమర్థుఁడు, ఏకేశ్వరునియందుఁ బ్రతిజ్ఞ గల జ్ఞానమును బుద్ధియుఁ గలమహర్షులకు దక్షుఁడు, నియామకుఁడు, లేక పరమాత్మబోధకం బగుజ్ఞానము నేర్పి భావము చేసి భగవద్గీతాదులను బోధించినవాఁడు; సుధీత్వప్రాంచితుండు=సుధి యను పేరుచే జ్ఞా వాఁడు, మంచిజ్ఞానముచేఁ బొందఁ దగినవాఁడు. "అంచు గతిపూజనయోః" లేక మం (దుష్టసంహార శిష్టరక్షణాదికము) ప్రతిపాదించువాఁడు; ఈశ్వరీసేవాసక్తుండు=ఈశ్వరి ఏం ధ్యాన క్తి గలవాఁడు, మాయమొక్క- సంగము గలవాఁడు, విషయాసక్తుఁ డైనవా-

క. జనమేజయజనవల్లభు, డనుపమమేధానిధాన మగువైశంపా
యనమునిఁ గని కురుపాండవు, లని చేసినవిధము దెలుపు మని యడుగుటయున్. 5

వ. వైశంపాయనుం డిట్లనియె. 6

—:జంబూఖండనిర్మాణపర్వము:—

క. జననాథ! వాండునందను, లును ధృతరాష్ట్రాత్మజన్ములుఁ గురుక్షేత్రం
బున మన్యువశంబునఁ జే,సిరి ప్రవిదారణ మి దెల్లఁ జెప్పెద వినుమా. 7

వ. *అట్లుభయబలంబులును దమతమకొలంము లెఱింగి చుకొనినంత మఱునాఁ డరు
ణోదయంబునఁ ధార్తరాష్ట్రసైన్యాధిపతులగునానాదేశాగతరాజు లెల్లరును దమితమ
బలగమ్ములతోఁ గాల్యకరణీయంబులఁ దీర్చి ధౌతమాల్యాంబరాభరణధారులును
గృహీతశస్త్రాస్త్రులు నై స్వస్తివాచనపూర్వకంబుగా సశ్వత్థామ భీష్మ జయద్రథ
శకుని కృతవర్మ శల శల్య బృహద్బల భూరిశ్రవఃప్రముఖులం గూడి భారద్వాజుం
బురస్కరించుకొని భ్రాతృశతపరివారితుం డగుకురురాజు సన్నద్ధుఁడై సమరోత్సా
హం బినుమడింప నానావిధవాద్యరవంబులు భోరుకిలుకి గదలి చని కురుక్షేత్రం
బునఁ జతుర్యోజనమండలం బెఱఁ గలుగ దుర్యోధనకల్పితంబులును దుర్గమదుర్గాభి
రక్షితంబులు నగుశిబిరంబుల హస్తిపురంబునం బోలె వసియించి భక్ష్యభోజ్య
పానీయాదుల రాజగౌరవంబు నొందఁ జుండి రంతఁ గౌంతేయాగ్రజుండును జేది
కాశ కరూశ ప్రభృతు లైనపృథివీపతులఁ గూడి పిఱుఁ దనుఁదఁ ధృష్టద్యుమ్న
ధృష్టకేతు యుధామ న్యుత్తమౌజో యుయుధాన జయత్సేన ప్రభృతులును
భీమార్జున నకుల సహదేవ సాత్యకేయ సౌభద్రేయులును వివిధవిధసైన్యంబులుం
దన్నుఁ బరివేష్టింప శ్రీకృష్ణుఁ బురస్కరించుకొని వివిధమంగళవాద్యరవంబులతోఁ
బయనం బై చని రంగస్థలం బాక్రమించె. 8

—: సేనాద్వయసన్నివేశము :—

సీ. యుద్ధాభినందులు నిర్ధతేజస్కులు, పాండవుల్ సోమకపరివృతు లయి
వివిధసేనలు గొల్వ విజయ మాకాంక్షించి, కౌరవవాహినిం జేర నరిగి
శుభాగంబు వట్టి ప్రాఙ్ముఖు లయి, పోర నెదిర్చి ధర్వీరసమితి

విజ్ఞాపనము

నేను సుమారు పదునైదుసంవత్సరములక్రిందటనే శ్రీమహాభారతము నాంధ్రీకరించుటకుఁ బ్రారంభించి అనేకాంతరాయములకు లోనై యిప్పటికి శాంతిపర్వములో నింతకొఱగాఁ బదునెనిమిదిపర్వములును దెనిఁగించితి ననివ్రాయుట కెంతయు సంతసించుచున్నాను. ఈ పదునైదుసంవత్సరముల కాలములో సరిగ లెక్కవేసి చూచినచో నాభారతరచన కైదాఱుసంవత్సరముల కాలము కంటె నధిక కాలము కాలేదనియుం జెప్పఁ గలను. అయిదాఱు భిన్న దేశప్రతులు చూచుచుండుటయు, తదర్థావబోధము చేసికొనుటయును గాలహరణమునకుఁ గారణమైనది. మఱియు నీభారతము రచించు కాలములో నీగ్రంథము ముతోడనే కూరుచుండక పదునైదుగ్రంథము లన్యములు రచించి యుంటిని అదియు నాలస్యమునకుఁ గొంత కారణమైనది. ఆధివ్యాధులు, దారిద్ర్యము లోనగునవి మహాకారణము లనియుం జెప్పఁగలను.

కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు గలయీ యైదవసంపుట మందలిగ్రంథము నిప్పటి కాఱుసంవత్సరముల క్రిందటనే రచియించితిని దీనిని ముద్రించుటకుఁ బాల కొల్లుపురవాస్తవ్యులు, వైశ్యశిఖామణులు ము. రా. రా. శ్రీ చుండూరినారాయణ రావుగారు వాగ్దత్తముచేసి మున్నే ముద్రణమునకుఁ గొంత సొమ్మిచ్చినారు కాని కొంత నాలోపముచే నింతవఱకును ముద్రితము కాలేదు. దైవానుగ్రహము కలిమి నేవిధమైనయంతరాయములును లేక యిప్పటికి ముద్రింపఁ గలిగినందులకు సంతసించుచున్నాను. నారాయణరావుగారు యువకులైనను వారికిఁ గల భాషాభిమానము. దేశాభిమానము నమితము కావుననే యెట్టియెట్టి చిక్కులు వచ్చినను వాని నన్నిటి నొకతట్టునకుం దట్టి యిట్లు గ్రంథము ముద్రింపఁ గలిగినందులకుఁ గృతజ్ఞుఁడనై వారికాయురారోగ్యైశ్వర్యాభి వృద్ధి యగునట్లాశీర్వదించుచున్నాను.

ఈసంపుటమందును అచ్చుతప్పులు లోనగునవి పెక్కులు పడి యున్నవి. అవి సవరించి శుద్ధపత్రిము వ్రాయుటకు స్థిమితత కలిగినది కాదు. ఆదిపర్వము మొదలుకొని యిదివఱకు ముద్రితమైనంతవఱకు "శ్రీకృష్ణభారతార్థప్రకాశిక" యనుపేరితో నొక గ్రంథము వ్రాసి యం దీతప్పులం జేర్చియచిరకాలములోఁ బ్రకటించుచున్నా నని విన్నవించుచున్నాను.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

విషయసూచిక.

కర్ణపర్వము—ప్రథమాశ్వాసము.

విషయము.	పుట.
సంజయుండు ధృతరాష్ట్రునకుఁ గర్ణాదులతెఱంగుచెప్పుట.	2
ధృతరాష్ట్రుండు కర్ణమరణంబునకు పలవించుట.	6
సంజయుండు కర్ణునియుద్ధప్రకారము చెప్పుట.	9
కర్ణునకు సర్వసేనాధిపత్యము గట్టుట.	10
కర్ణునిప్రథమదివసయుద్ధము.	12
శ్రీమధూర్తి భీమునితోఁ యుద్ధముచేసి చచ్చుట.	,,
వీఁడానువిందులు సాత్యకితోఁ బోరి చచ్చుట.	14
ప్రతివింధ్యుండు చిత్రుం జంపుట.	15
అశ్వత్థామ భీమునితోఁ యుద్ధముచేయుట.	16
అశ్వత్థామ కోరి యర్జునునితోఁ యుద్ధము సేయుట.	18
అర్జునుఁడు మగధపుత్రుల మడియించుట.	23
అశ్వత్థామ పాండ్యుని సంహరించుట	25
దుశ్శాసనుఁడు సహదేవునితోఁబోరి మూర్ఛిల్లుట.	29
కర్ణుండు నకులుని విరథుండఁజేసి యవమానించుట.	30
ధృష్టద్యుమ్నుఁడు కృపాచార్యునితోఁ దలఁపడి యోడుట.	34
శిఖండి కృతవర్మతోఁ బోరి మూర్ఛితుండగుట.	35
దుర్యోధనుఁడు ధర్మరాజుతో యుద్ధముచేసి విరథుఁడగుట	38
కర్ణుని రెండవనాఁటి యుద్ధము.	41

కర్ణపర్వము—ద్వితీయాశ్వాసము.

కర్ణుండు దుర్యోధనునితోఁ దనకుశల్యుని సారథిఁగా జేయుమని చెప్పుట.	45
దుర్యోధనుఁడు శల్యుని కర్ణునకు సారథ్యమఁ జేయుమని ప్రార్థించుట.	47
దుర్యోధనుఁడు శల్యునకుఁ ద్రిపురాసురుల వృత్తాంతము చెప్పుట.	49
దుర్యోధనుండు శల్యునకు భార్గవరాముని ప్రభావము చెప్పుట	56
శల్యుండు దుర్యోధనవాక్యంబున కర్ణునకు సారథ్యము సేయ నంగీకరించుట	58
శల్యుండు కర్ణునుత్సాహంబు చెడ మాటలాడుట.	60
శల్యుం డర్జునుం బ్రశంసించి కర్ణుఁ దూలనాడుట.	62
కర్ణుండు శల్యునివాక్యంబులకుం గినిసి పలుకుట	65
కర్ణుండు మద్రదేశ దురాచారంబు లుగ్గడించుట.	66
శల్యుండు కర్ణునకు హంసకాకోపాఖ్యానము చెప్పుట.	68
కర్ణుండు శల్యునితోఁ దనకుఁ గలిగినశాపంబుల తెఱంగు చెప్పుట.	72

విషయము.	పుట.
కర్ణుండు బాహ్లీకమదర్శిదేశములకు రాచారము లెన్ని కల్యం బెగలుట.	74
కల్యుండు కర్ణునకుఁ బ్రత్యుత్తరంబు సెప్పుట.	77
కల్యుఁడు కర్ణునితో నపుడుతోచు నుత్పాతంబులు చెప్పుట.	79

కర్ణపర్వము-తృతీయాశ్వాసము.

కర్ణుండు విజృంభించి పాండవసేనపైఁ గవియుట.	83
కర్ణుండు ధర్మరాజుతో ఘోరయుద్ధము చేసి యోడించుట.	86
భీమసేనుండు కర్ణునోడించి విరథుం జేయుట.	90
భీమసేనుండు గదాపాణియై కారవబలంబు నుగ్గుసేయుట.	93
కురుపాండవయోధుల సంకులసమరము.	95
సంశప్తకులండఱు నొక్కపెట్ట యర్జునరథంబుపైఁ బడుట.	96
కృపాచార్యుండు సుకేతుం జంపుట.	99
ధృష్టద్యుమ్నుఁడు కృతవర్మరథమూర్ధనికిం జని విజృంభించుట.	100
అశ్వత్థామ సాత్యకి సుతుండులం జంపి విరథుం జేయుట.	101
కురుపాండవయోధుల సంకులసమరము.	103
అర్జునుండు కురుబలంబులపైఁ గవియుట.	105
అశ్వత్థామ యర్జునుఁ బెదిరించి పోరుట.	106
శ్రీకృష్ణుం డర్జునునిచే దెగినకురుబలంబు నభివర్ణించుట.	109
అశ్వత్థామ పాంచాల్యుం దాఁకి ఘోరయుద్ధము చేయుట.	111
శ్రీకృష్ణుం డప్పటియుద్ధం బభివర్ణించుట.	113
కురుపాండవయోధుల ద్వంద్వయుద్ధము	115
ధర్మరాజు కర్ణునితోఁ బోరి విముఖుం డగుట.	118
కల్యుం డర్జునునితో యుద్ధము సేయు మని కర్ణునకుం బురికొల్పుట.	119
అశ్వత్థామార్జునుల ఘోరయుద్ధము.	121
కర్ణుండు విజృంభించి పాండవబలంబుపైఁ గవియుట.	122
అర్జునుఁడు భీమసేనుం గని ధర్మరా జెందున్నవాఁ డనియడుగుట.	123
కృష్ణార్జునులు ధర్మరాజుసేమం బరయ శిబిరంబునకుం బోవుట.	124
ధర్మరాజు కర్ణుండు తన్నుఁ బరాభవించె నని చెప్పుట.	125
కర్ణుండు బ్రతికి యుండె నని యర్జునుం డన్న కోపించుట.	126
ధర్మరాజు కర్ణుండు బ్రతికి యున్నవాఁ డని విని యర్జునుం గినిసి పలుకుట. ...	128
అర్జునుండు ధర్మరాజుపైఁ గత్తిదూయఁ గృష్ణుండు నివారి చుట	130
అర్జునుండు ప్రతిజ్ఞాభంగంబు గాకుండఁ గృష్ణునిపంపున ధర్మరాజుఁ దూలనాడుట. ...	134
అర్జునుం డిన్నుం దూఱి కృష్ణునిపంపున సాత్యకిభంగుగాఁ దన్నుం దాన పొగడు కొనుట.	135
ధర్మరాజు కృష్ణుని వాక్యముచేఁ బ్రసన్నుఁడగుట.	137
అర్జునుఁడు ధర్మరాజుం బ్రార్థించి వేఁడుకొనుట	138

కర్ణపర్వము—చతుర్థాశ్వాసము.

విషయము.	పుట
శ్రీకృష్ణుండు కర్ణుం బ్రశంసించి యర్జునున్న కుత్తేజంబు గలిగించుట.	141
అర్జునుండు కృష్ణుని వాక్యములచే గర్ణవధఁబున ఘట్టనహించుట	144
భీముం డర్జునురాకఁ గోరి విశోకునితో విచారించుట.	146
శకుని భీమసేనుం డాఁకి మూర్ఛితుండై పడుట.	149
అర్జునుండు కురుబలంబు నరిమి పోరాడుట.	152
కర్ణుఁ డర్జునుం గని ప్రశంసించుట	153
అర్జునుండు కురుసైన్యంబు చిందువందు సేయుట	155
కురుకుమారులు పదుండ్రు సరుం డాఁకి మృతు లగుట.	157
భీమసేనుండు విజృంభించి కురుసేనం దెరలించుట	158
కర్ణుండు పాంచాలసేనపైఁ గవిసి పరాక్రమించుట.	159
దుశ్శాసనుఁడు భీమసేనుతోఁ బోరి చచ్చుట.	161
భీమసేనుఁడు దుస్సహసేనుని యురంబు వ్రచ్చి రక్తపానమ్ము చేయుట.	164
అర్జునుఁడు వృషసేనుని వధించుట.	166
శ్రీకృష్ణుం డర్జునకుఁ గర్ణుం జూపి ప్రబోధించుట.	170
కర్ణార్జునుల ద్వంద్వయుద్ధకాలమున దేవతల ప్రశ్నోత్తరములు.	171
కర్ణార్జునుల యుద్ధారంభ ప్రసంగము.	172
అశ్వత్థామ యుద్ధము మానుం మని దుర్యోధనునకు హితోపదేశంబు సేయుట.	174
కర్ణార్జునులొండొరుపై దివ్యాస్త్రంబులు ప్రయోగించుకొనుట.	176
భీమాద్యులు నర్జునుం బ్రశంసించుట.	178
కర్ణార్జునులు విజృంభించి యస్త్రములు ప్రయోగించుకొనుట.	180
కర్ణుం డర్జునునిపై నాగాస్త్ర మేయుట	183
నాగాస్త్రంబున నర్జునకిరీటంబు భూమిపైఁ బడుట.	184
శ్రీకృష్ణుం డర్జునునకు సర్పవృత్తాంతము చెప్పుట.	186
కర్ణునిరథచక్రంబు భూమిం గ్రుంకుట.	188
కర్ణుండు క్రుంగినతనరథం బెత్త నుంకించుట.	189
అర్జునప్రయుక్తం బగుశరంబునఁ గర్ణుశిరంబు దెగుట.	191
కర్ణవధానంతరము శల్యుండు దుర్యోధనుం గని సంభాషించుట.	193
కురుబలంబు భీమార్జునుల బాటి నిలువలేక విఱిగి పఱచుట.	194
సూర్యాస్తమయ వర్ణనము.	196
కృష్ణార్జునులు ధర్మరాజు పాలికిం జని కర్ణవృత్తి దెలుపుట.	197

శల్యపర్వము—ప్రథమాశ్వాసము.

పాండవుండు సమరభూమినుండి వచ్చి యుద్ధవృత్తాంతము చెప్పుట.	202
ధృతరాష్ట్రుండు శల్యాదుల మృతి విని దుఃఖించుట.	220

			పుట
...యము			
...పాదులుదుర్యోధనునకు హితోపదేశంబు సేయుట.	...	...	207
...ర్యోధనుఁడు కృపాచార్యునకుఁ దనమనోనిశ్చయం బెఱిఁగించుట.	...	...	209
దుర్యోధనుఁడు సరస్వతీతీరంబునకుఁ జని కార్యాలోచనంబు సేయుట.	...	...	211
దుర్యోధనుఁడు శల్యునిం బ్రార్థించి సేనానాయకుం జేయుట.	...	...	212
శల్యసేనానాయకత్వమును విని ధర్మరాజు కృష్ణునితోఁ బ్రసంగించుట.	...	...	213
కురుసైన్యంబు యుద్ధసన్నద్ధంబై వెడలుట.	...	...	216
కురుపాండవుల పదునెనిమిదవ నాఁటి యుద్ధప్రారంభము.	...	...	216
శల్యుండు పాండవసేనపైఁ బ్రజ్వరింపుట.	...	.	221
శల్యభీమసేనులగదాయుద్ధము	...	...	223
గదాయుద్ధమున మూర్ఛిల్లినశల్యుని గృహీతుఁడు దొలంగఁ గొనిపోవుట.	...	...	224
శల్యుఁడు ధర్మరాజు నొగిలించుట.	...	...	225
భీమసేనుడు లొక్కఁ బెట్ట శల్యునిపయింబడి పోరుట.	...	...	227
అశ్వత్థామ సురథుఁడను పాంచాలకుమారుం జంపుట	...	...	229
శల్యధర్మనందనుల ద్వంద్వయుద్ధము.	....	....	231
...ర్మరాజు బాణంబుల శల్యుండు మూర్ఛితుండగుట.	....	...	233
...ల్యుండు ధర్మజుని విరథుం జేయుట.	...	...	235
...ర్మరాజు శక్తిం బ్రయోగించి శల్యుం జంపుట.	...	....	236
...ల్యానుజుండు ధర్మరాజుం దాఁకి పాఱుం డగుట.	...	....	237

శల్యపర్వము—ద్వితీయాశ్వాసము.

...ల్యనిబంధువులు లోనగువారు ధర్మరాజుం జుట్టుముట్టుట	....	....	240
...యోధనుండు విజేగీయమానజబలంబుం గూర్చుకొని శత్రువుల నెదిరింపఁ బ...	...	...	243
...ష్టద్యుమ్ననిచే సాత్యకుండు చెడుట.	....	...	244
...త్యకి కృతవర్మను మూర్ఛితుం జేయుట.	....	....	245
...ర్యోధనుండు పాండవయోధులతో ఘోరయుద్ధంబు సేయుట.	....	....	246
...ని పాండవసైన్యముతో మహాయుద్ధము సేయుట.	....	....	249
...ని దుర్యోధనుని కడకుపచ్చి తవపరాక్రమం బభివర్ణించుకొనుట.	....	....	251
...ష్ణార్జునులు ధుర్యోధనుని చేఁతకు సంభాషించుట	....	....	,,
...ష్టద్యుమ్నుఁడు సుయోధనుని విరథుం జేయుట	....	...	254
...ద్వామాత్రభృతి కురుకుమారులు భీమునిచేఁ జచ్చుట.	....	....	255
...ష్ణుం డతిబలంబు తెఱంగు జిష్ణునకుం దెల్పుట.	....	....	257
...నుండు త్రిగర్తులతో సుకర్మం దెగటార్చుట.	....	....	258
...దేవుం డులూపుం జంపుట.	....	....	260
...దేవుండు శకునిం గూల్చుట.	....	....	261
...పర్వశేషపర్వము	....	....	262

విషయము			పుట
దుర్యోధనుండు కాందిశీకుండై పలాయితుం డగుట.	....	....	263
దుర్యోధనుండు దైపాయనప్రాదంబున డాగియుండుట.	....	....	264
కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుం గని సంభాషించుట.	....	...	267
ధర్మరాజు మడుఁగున డాఁగియున్న దుర్యోధనుని దూలనాడుట.	....	...	270
దుర్యోధనుండు నీటనుండి ధర్మరాజున కుత్తరం బిచ్చుట.	...	....	271
గదాయుద్ధ పర్వము.	...	....	278
దుర్యోధనుండు గదతో ద్రాడంబునుండి వెడలివచ్చుట.	...	....	"
ధర్మరాజ దుర్యోధనుల సంభాషణము.	...	...	275
శ్రీకృష్ణుండు ధర్మజునితోఁ బ్రసంగించుట.	....	....	276
శ్రీకృష్ణుండు భీమసేనుని దుర్యోధనునితోఁ గదాయుద్ధంబునకుఁ బుచ్చుట.	....	...	277
బలరాముఁడు భీమదుర్యోధనుల గదాయుద్ధంబులఁ జూడవచ్చుట.	....	....	279

శల్యపర్వము—తృతీయాశ్వాసము.

బలరాముని తీర్థయాత్రాప్రకారాభివర్ణనము.	...	...	28
మంకణమహాముని మాహాత్మ్యాభివర్ణనము.	....	....	28
విశ్వామిత్రుని చరిత్రము.	....	...	291
కుమారస్వామి ప్రభావాభివర్ణనము.	...	....	295
కురుక్షేత్రవృత్తాంతము.	....	....	311
బలరాముపహితులై యెల్లరు మడుఁగు విడిచి సాలికలనికిఁ బోవుట.	....	...	313
భీమసేనుండు దుర్యోధనుని గర్వించి పలుకుట.	....	....	315
భీమసేనదుర్యోధనుల గదా యుద్ధము.	....	...	317
శ్రీకృష్ణార్జునులతో భీమదుర్యోధనుల శూరత్వమ్ము చెప్పుట.			319
దుర్యోధనుండు భీమగదాభిఘాతమునఁ దొడలు విఱిగిపడుట	...	...	320
భీముఁడు దుర్యోధనునిఁ దిరస్కరించుట.	....	....	321
ధర్మరాజు దుర్యోధను మూరార్చుట.	....	....	322
బలరాముఁడు భీమునిఁ జంపకుండఁబ శ్రీకృష్ణుఁడు కాపుపం జేయుట.	...	...	323
శ్రీకృష్ణుఁడు ధర్మరాజుతో నుచితవాక్యము లాడుట	...	..	324
నేలఁ గూలినదుర్యోధనుఁడు కృష్ణు నాక్షేపించుట.	...	...	326
పాండవులు శిబిరంబుల కరిగినపెనుక యశ్వత్థామ రథంబు గాలుట	...	...	329
శ్రీకృష్ణుండు గాంధారి మూరడింప హస్తిపురి కరుగుట.	...	...	330
దుర్యోధనుండు సంజయుఁ గని విలపించుట.	...	...	333
కృపకృతవర్మాశ్వత్థాములు దుర్యోధనునికడకు వచ్చి విచారించుట.	...	...	335

సౌప్తికపర్వము—పంచమాశ్వాసము.

కృపకృతవర్మాశ్వత్థాములు రాత్రి యుధిష్ఠిరుకడ విశ్రమించుట.	...	...	339
అశ్వత్థామ యుధిష్ఠిరుఁ బా వచ్చి కాపులం జంపుట కాలోచించుట.	...	...	340

కృపాచార్యుం డశ్వత్థామకు నీతివిశేషంబు లెఱింగించుట. 341
అశ్వత్థామ కృపకృతవర్మలతోఁ దననిశ్చయం బెఱింగించుట. 343
కృపాచార్యుండు నిద్రాసక్తులఁ జంపరాదని చెప్పుట. 345
కృపాచార్యుం డశ్వత్థామకు హితోపదేశంబు చేయుట. 346
అశ్వత్థామ కృపునిమాటలు నిరాకరించి కార్యోన్ముఖుం డగుట 347
అశ్వత్థామకు శివుఁడు భూతరూపంబునం దోచుట. 348
అశ్వత్థామ భూతంబునకు భయమంది శివుని శరణుఁ జొచ్చుట. 350
అశ్వత్థామకు శివుఁడు ప్రత్యక్షమై ఖడ్గం బొసంగుట. 351
అశ్వత్థామ కృపకృతవర్మలతో శిబిరంబులం బ్రవేశించుట. 352
అశ్వత్థామ ధృష్టద్యుమ్నుం జంపుట. 353
అశ్వత్థామ కరితురగాదులతో యోధానుస్మృతులు జంపుట. 354
అశ్వత్థామ ద్రౌపదీపుత్రులం జంపుట. 355
అశ్వత్థామ శిఖండిపృష్ఠభాగ పాంచాలురం బొడిచి చంపుట. 356
అశ్వత్థామ కృపకృతవర్మలం గూడి దుర్యోధనునికడకు వచ్చుట. 359
అశ్వత్థామ దుర్యోధనునితో సంభాషించుట. 360
అశ్వత్థామ దుర్యోధనుం గని పలవించుట. 361
దుర్యోధనుఁడు గురుపుత్రునిచేఁతకు సంతసించుచు మృతుండగుట. 370

సౌప్తికపర్వము—ద్వితీయాశ్వాసము.

ఐషీకపర్వము 373
ధర్మరాజు పుత్రులలోనగువా రశ్వత్థామచే జచ్చుట విని పలవరించుట. 378
ధర్మరాజు ద్రౌపది నూరడించుట. 374
ద్రౌపది యశ్వత్థామం బరిభవింప భీమసేను నియోగించుట 375
శ్రీకృష్ణుం డశ్వత్థాను వృత్తాంతము సెప్పుట. 376
అశ్వత్థామార్జునులు బ్రహ్మశిరోనామాస్త్రములు ప్రయోగించుకొనుట 378
వ్యాసుం డశ్వత్థామ నుపశమింపంజేసి శిరోరత్నంబిప్పించుట. 380
శ్రీకృష్ణుం డుత్తరాగర్భంబు రక్షింతునని ప్రతిజ్ఞచేసి గురుపుత్రుని శపించుట ... 381
భీముఁ డశ్వత్థామ శిరోరత్నమును ద్రౌపది కిచ్చుట. 382
శ్రీకృష్ణుండు ధర్మరాజునకు శివప్రభావను జెప్పుట. 383
రుద్రుండు దేవతలు సేయుయజ్ఞంబు సేసినకథ. 384

స్త్రీపర్వము—ప్రథమాశ్వాసము.

జలప్రదానికపర్వము. 387
ధృతరాష్ట్రుండు పుత్రశోకంబునం బొక్కుట. 388
విదురుండు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు సేయుట. 389
విదురుండు ధృతరాష్ట్రునకు సంసారగమనంబు తెఱం గెఱింగించుట. 391
కృష్ణద్వైపాయనుండు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు సేయుట. 396

ధృతరాష్ట్రుండు సపరివారంబుగాఁ బొలికలనికిం బోవుట. 399
కృపాదు లెదురుపడి గాంధారీధృతరాష్ట్రుల నూరడించుట. 400
ధర్మరాజు తమ్మునితోఁ ధృతరాష్ట్రుని సమీపించుట. 401
ధృతరాష్ట్రుడు భీమునిఁ విఱచుట. 402
శ్రీకృష్ణుండు ధృతరాష్ట్రుని గర్వించి పలుకుట. 403
ధర్మజుని కోపింప నెంచిన గాంధారిని వ్యాసుఁడు దూరార్చుట. 404
భీముఁడు గాంధారికిఁ గోపోపశమనంబుగా నుత్తరంబు లిచ్చుట. 405
ధర్మజుండు గాంధారితో నతివినయంబునం బ్రసంగించుట. 407
గాంధారి ద్రౌపది నూరార్చుట- ... ... ,,

స్త్రీపర్వము—ద్వితీయాశ్వాసము.

స్త్రీవిలాపపర్వము 409
గాంధారి పోలికలను జూచి కృష్ణునితోఁ జెప్పి దుఃఖించుట. 410
గాంధారి దుర్యోధనుని కళేబరంబు జూచి విలపించుట. 412
గాంధారి దుశ్శాసనుఁ కళేబరంబు చూచి విలపించుట. 415
గాంధారి యభిమన్యుని కళేబరంబుఁ గని ప్రలపించుట 416
గాంధారి కర్ణునికళేబరంబుఁ జూచి వాపోవుట. 418
గాంధారి సైంధవుని కళేబరంబు జూచి యగచుట. 419
గాంధారి శరతల్పగతుఁ డైన భీష్మునుద్దేశించి పలవరించుట. 420
గాంధారి గురుం దలంచి పలవించుట. 421
గాంధారి భూరిశ్రవుని కళేబరంబుఁ గని వాపోవుట. 422
గాంధారి శకునికళేబరంబుఁ దిలకించి పలవించుట. 423
గాంధారి ధృష్టద్యుమ్నుల కళేబరంబులు గని యగచుట. 424
గాంగారి శ్రీకృష్ణునకు శాపం బిచ్చుట. 425
శ్రాద్ధపర్వము ... ... ,,
ధృతరాష్ట్రుడకు ధర్మరాజు యుద్ధమందుఁ జెగినవారి గతులు చెప్పుట. 426
కుంతి ధర్మరాజునకు కర్ణుండు తనకొడు కని యెఱిఁగించుట, ... 428

సంపూర్ణము.



శ్రీకృష్ణభారతము

(శ్రీ) చుండూరివారి వంశవర్ణనము.

శా. శ్రీరాధామధురాధరాధికసుధాసేవావశస్వాంతుఁ డై
సారాచారతి సౌరుమీఱుశిఖిపింఛం బూని వేల్పల్లెలో
నారీలోకము చెంత నాడుకొనుకృష్ణస్వామి పోల్చుఁ గృపా
శూరుఁ దానపరుఁ వరాన్వయభవ్యుఁ జుండూరినారాయణున్. 1

చ. కలువలఱేనితోడు గిరికన్యకజోడు రతీశునమ్మ త
మ్ముల నివసించుకొమ్మ కమముద్దులు గుల్కుఁగఁ బాలవెల్లిలో
వెలసినముద్దరాలు కరివేలుపునాలిల నేలుమేటి య
క్కలుములబోటి పేర్మిఁ గనుఁ గావుత మాణెము గన్నపుత్రునిన్. 2

మ. చను వొప్పం దల నొక్కపద్మనయనన్ సామేన వేఱొక్కచం
దనగంధిన్ దొడలం గుమారయుగముం దాఁ దాల్చి పేరిమించుచు
స్నానమందు గడుసంతసించు త్రిజగన్నాథుండు సంపద్యశో
ఘనునిన్ జుండురివంశరత్నమును వేడ్కం బ్రోచు నారాయణున్. 3

చ. అరుఁశరీరకాంతి వెస లంతరమింతయు లేక నిండుకో
గరముల నాల్గిటం గళముఁ గంజము పుస్తక మక్షమాలయుం
బరఁగ శివాంకసంస్థ యయి బాలిక వైఖరి భక్తకోటులఁ
బురుచిరలీల నే ల్వ్రిపురసుందరి మాణెమపుత్రు నేలుతన్. 4

మ. వెలిదమ్మిం గొలువుండి పాణిసమితి న్వీణాణ మేసాఱఁగా
గలుగంజేసి పురాకృతంబు తదళీకంబందు ముబ్బంతులఁ
దెలియం జేయుచు భారతీసహితుండై కెల్లొందువే ల్వ్రిపుర
దెలియం జుండురివంశభూషణునకున్ దీర్ఘాయురారోగ్యముల్. 5

మ. తలపూవెన్నెలతాకళల్ గఱుఁగి చిందన్ వల్లకీదండమం
దలరుంజొంపము లల్లుకో సరసకం బయ్యించువార్వాబు నిం
పలర నాస్వర్గతుఁ దొఱఁగి యట నున్నట్లుండఁ దా గచ్చపిన్
లలి వాయించుసరస్వతీరవణి మాణాయణుం బోల్చుతన్. 6

సీ. పటికంపుటాలడా లటమటిపఱఁగఁ జాల నిద్దంపుదెలిమేనిఁ గ్రొన్న లెనఁగ

సూర్యచంద్రాగ్నుల సొంపొందుమూఁడేసి,కనులఁ జొనుపు మొగంబులరఁటి
బాపటసుత నేపుఁ జూపులేఁబిల్లి, చేర్చుక్కవలె వేలి చిన్నివాఁటి
నైదైదుచేతుల నబ్జతిరీటాదులు, పరికరంబులు మహాప్రతిభ దెలుప
తే. నెల్లవేదములకుఁ గన్నతల్లి యగుచు, నెన్న మూర్తిత్రయంబున కన్న నున్న
తముగ వర్తించి నిజభక్తనమితి నేలు, నట్టిగాయత్రి హోమ నారాయణాఖ్య. 7

శా. మూఁడుంగాలములందుఁ బిత్యహముఁ దా మువ్వేల్పులై లోగముల్
మూఁడుం బోషించెడు ద్వానశాత్ముఁడు మహాత్ముల్లోల్లుగాయత్రికిఁ
దోఁ డాదిత్యుఁడు నిత్యుఁ డూర్జితమతిఁ బ్రేమించి యెల్లప్పుడుఁ
దోఁడై మాణెమ యగ్నిపుత్రునకుఁ దోడ్తో నిచ్చు నారోగ్యమున్. 8

వ. అని పరోపకారపరాయణుఁ డగునారాయణరావు నాశీర్వదించి యేనొక్కసమయం
న శ్రీరాజామంబునకుం బోయియున్నప్పుడు నావృత్తాంత మాత్రేయునివలనవినియ
ట ధనికుండును దాతయునై యున్నచుండూరినారాయణరా వనువైశ్యశిఖామణి
నాకడకు వచ్చి మీశీర్కృష్ణభారతంబునఁ గర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీ, పర్వములు గల
సంపుటము నేను ముద్రింతు నని నుడికార మిచ్చి పెండిపల్లెరమ్మతో నూటపది
యాఱురూప్యములతో నమూల్యము లగువస్త్రములతోఫలంబులతోఁ గర్పూరతాం
బూలం బిచ్చినం బుచ్చుకొని ముదం బంది ముందు మంగళాచరణంబుగా నవైశ్య
శిఖామణివంశావతారం బభివర్ణించెద. 9

సీ. సకలసురాసుతక్రీకరార్చితాచ్యుత, సదమలవిపులోగునంభవంబు
అఖలభూవిశ్రుత వ్యాపారసంపాది,తాధిక విమలయశోధనంబు
న్యాయసమా సాదితాఖండ ధనసంచ,యాధరీకృతరాజదైలబిలము
సకలజగజ్జన సన్నుతవిశ్వావ,ణాల్పిత కామధుక్కల్పకంబు
తే. శాశితాఘుంబు పరమార్థసంగ్రహంబు, సన్నుతాచార నిరతంబు సదమలంబు
దేవభూదేవ పూజాతిదీపితంబు, వైశ్యవర్ణంబు పెంపొందు వసుధయందు. 10

ఆ. అల్లవైశ్యవర్ణమందువినుకులాఖ్య, గోత్రమందుసుగుణపాత్రు లగుచు
సుజను లార్య లొప్పి చుండూర నుండుట, వారి కడిమె యింటిపేరువచ్చె. 11

శా. ఆవర్ణంబున సింగరప్ప యన విఖ్యాతాహ్వయుం డొప్పి స
ద్భావంబుం గొని విష్ణుభక్తిభరితస్వాంతుండు శాంతుండు నై
శ్రీవిఖ్యాతియు భూతియుం గలిగి వంశీయాగ్రగణ్యుండు నై
తా వెల్గొందెను దానధర్మపరుఁడై ధన్యుండు మాన్యుండు నై. 12

మ. తిరునామాంకితఫాలభాగుఁ డగుచున్ దీపించి శాపింపరు

గ్వర దేహంబునఁ గాంచనాంబరము లేవం జెన్నుమీఱంగ భ
ర్మరుచిర్భాజితరత్నమాలిక యురోమధ్యంబునం గౌస్తుభ
స్ఫురణం గ్రాలఁగ విష్ణుఁ యనఁగ నై శోభించె నాతం డిలన్. 13

ఆ. దానకర్ణుఁ డనఁగఁ దళ్కొత్తి ధనమిఁడై,వర్తకంబు వలన వన్నె గాంచెఁ
బాలకొల్లుపురిసఁ బ్రజలకుఁ గొంగుబంగార మనఁగఁ బేరు గాంచె నతఁడు. 14

క. అతనికి శరగోపాఖ్యుఁడు, మతిమంతుం డుదయ మంది మాన్యగుణుం డై
నుతియింపఁ బడుచు రాజమ, సతిగాఁ గొని పేర్మి కయ్యె శరగోపుఁ డనన్. 15

మ. శరు లన్నన్ నిరసించి శిష్టు లనినన్ సద్భక్తి నీఁటించి గో
మఠకోటిన్ ఘనగౌరవంబునఁ జనన్మన్నించి యెన్నేనియున్
మఠముల్ గట్టియు మాన్యముల్ సలిపియున్ హోమండలశ్రీదుఁ డై
శరగోపాఖ్యుఁ డభిఖ్య కయ్యె సుజనస్వాంతంబులం దెంతయున్. 16

తే. అతని యర్ధాంగి రాజమ్మ సతులలోన, వన్నె వాసియుఁ గల దను నంగనములు
రెండునుం గీర్తి కెక్కంగ నిండు వైభ, వమున వర్ణింప నయ్యె నీవసుధయందు. 17

క. అజంపతులకు జగ్గఁడు, రాజిల్లె సుపుత్రుఁ డగుచు రాజితగుణుఁ డై
భూజనులు మెచ్చుమెచ్చునఁ, దేజంబును గాంచి మించె స్థిరసంపదలన్. 18

ఉ. ఇమ్మహి జగ్గయామ్మాయుఁ డహీనధనంబున రాజరాజు, ధై
ర్యమ్మున నదిరాజు, విభవాతిశయంబున దేవరాజు, దా
నమ్మున నంగరాజు, కరణమ్మున సన్మునిరాజు, దివ్యతే
జమ్మున ఘసృరా జన నజస్రము కీర్తి వహించె నెంచఁగన్. 19

క. అతనికి న్నాంచారమ, ప్రీతిం బొనగూర్చునట్టిపృథసతి యగుచున్
ఖ్యాతికి నై భూతలమున, నాతతవైభవము గాంచె నతివలలోనన్. 20

తే. అల్లజగ్గయ నాంచారమాబ్జవదన, యందు రెడ్డియనామవిఖ్యాతయశునిఁ
గాంచెఁ బుత్రుని సుచరితుఁ ఘనులలోన, దనరుపేరు పరిస్థయుఁ దళుకుమీఱ. 21

ఉ. రెడ్డియ నామ్మవైశ్యమణి రేబవ లర్థులపాల వేలుపుం
గిడ్డి యనంగ నై ప్రభులి గీరితికిం గుదురై జగంబునన్.
జెడ్డ లెఱుంగ కెన్నఁడును శ్రేయము లందుచుఁ బూర్ణకాముఁ డై
దొడ్డతనంబునం బ్రబలె దోరముగా సిరిప్రాపు గల్గుటన్. 22

సీ. పరదేశముల నూలు వ్యాపార మొనరించి, మించినవిత్తమార్జించి మించెఁ
బాకలుపురఁబలో ఁలి నివసించి, నిత్యాన్నదానంబు నెఱయఁ జేసెఁ
జెఱువులు నూతులు చెన్నొందఁ దవ్వించి, ధర్మకార్యము లెల్లఁ దనరఁ జేసె

నిరుపేద లగువారి నరసి సంతతముగ, వస్త్రదానంబు లవ్వారి కీసెఁ
తే. గవులపాలిటి కల్పవృక్షంబు నాఁగఁ, దనరి విప్రుల కెంతేనిధన మొసంగె
బీదసాదలపాలిటిపెన్నిధి యయిు, నార్యవర్యుల రెడ్డియ్యయశముఁ గాంచె. 23
క. అతఁడు వేంకమ యనియెము, ప్రాతచరిత్రిను వివాహమునఁ గైకొని సం
ప్రీతిమెయి జగ్గయాహ్వయు, నాతతవిభవమునఁ గాంచె నాసతియండ్ర. 24
ఉ. జగ్గయ దానధర్మము లజస్ర మొసర్చుచు వేన వేలకుఁ
దగ్గనివిత్తముం బడసి ధారణియందు మనుష్యధర్ముఁడై
ముగ్గురు మార్తులందు సమబుద్ధి గలాఁ డయినఁ రమేశుపై
నొగ్గినభక్తిఁ గల్గి పరమోదయ మంది తలిర్చె నెంతయున్. 25
సీ. అతఁడు శ్రీరామమం దాలువారల, కోవెల గట్టించి కొలిచె భక్తి
బ్రాహ్మణులు వసింప వనతులు గల్పించి, వెలయ జగ్గారావుపేటఁ గట్టెఁ
బ్రతిపౌషమాసమం దతులితంబుగ బీద, జనులకుఁ దగినవస్త్రంబు లిచ్చె
నన్నదాన మొనర్చె ననిశంబు బ్రాహ్మణు,లులకుఁ బ్రత్యహము సంతుష్టి గలుగ
తే. వడ్డివ్యాపారమునఁ బెంచి వసువెనంగ, జెఱువులునుఁనూతులునుదర్వ్వఁజేసి వాసి
వేణుగోపాలుని ప్రతిష్ఠ వెలయఁ జేసె, గుళ్ళు గట్టించి కొల్లేటికోటయెద్ద. 26
క. అతఁడు మాణిక్యాంబను, ప్రీతిగఁ గొని తోలుతఁ గనియె వేంకమ్మ యున
ద్భూతచరిత్రిను బ్రతికఁ బ్రీతాంబరుఁ డాది గంగ వెసఁగన్నగతిన్. 27
సీ. అవల సుబ్బాయమ్మ యనుసతిఁ బరిణయ,మై యామెవలన రెడ్డయ్యనాము
మాణిక్యనాముని మఱి పానకాలాభి,రా ముప్పురఁ గొమాళ్ళ బ్రేమమీఱి
మాణిక్యమాంబయు మఱియును లక్ష్మీన,రసమాంబ సూరాంబ రంగనాయ
కమ్మ యన్ కూఁతుళ్ళ నని యష్టపుత్రభా,గ్యంబు గలాఁ డని ఖ్యాతిఁ గాంచె
తే. అతఁడు కొనియాడఁ దగఁడె జగ్గయ్యనాము, డర్థికల్పక మార్యవంశార్ణవోది
తాబ్జ ఐశ్వర్య నిర్జితయమరాజు, సర్వజనవర్ణనీయుఁడై జగతిఁ దనరె. 28
తే. జగ్గయాఖ్యునిపుత్రుం డైశ్వర్యవంతుఁ, డార్యనన్నుతసుచరిత్రు లమలమతులు
చానశౌండులు మువ్వ రీధరణియందు, నలరుచుండిరి మూర్తిత్రయంబు నాఁగ. 29
క. అం దగ్రజుఁ డగు రెడ్డెయ, పొందుగ సూరమ్మయనెడు పూవుంబోణిం
బ్రాఁది మహైశ్వర్యమ్మొగిఁ బొందఁగఁ బొడలుచుండె ముద మెడఁ బాదల్. 30
ఉ. తాతలు తండ్రులుం జనినదారి మెలంగుచు దానధర్మముల్
ఖ్యాతిమెయిం బ్రవర్తిల్లుచు నఖండధనంబును సంగ్రహించి ధా
త్రీతలయశోరాజు నని వెల్గఁగ నై సుగుణైకసాంద్రుఁడై

పూతచరిత్రుఁడై తనకు బూజ్యుఁడు రెడ్డియనామముఁ దున్నతిఁ. 31

ఉ. శ్రీదుఁడు నాఁగఁ బేర్వడిన రెడ్డియ శ్రీ నరసాపురంబునన్
భూదయితుల్ బలీ యనెడుపోలికఁ గేశవునాలయంబులో
శ్రీ దయివాఱి గా ధ్వజవిశిష్టము నై నునుపాఱుస్తంభమ్ము
బ్రోదిగ నిల్పె సర్వజనపూజ్యముగాఁ బరమార్థదృష్టిమై. 32

క. వేదలకు వస్త్రదానము, మోదమునం జేయు నన్నపూర్వకముగ నా
శ్రీదుఁడు రెడ్డియ పుణ్యా, ప్రాదుర్భావంబు గాఁగఁ బాలొక్కలను పురిఁ. 33

తే. ప్రతిభమై గాంచె నాతఁడు రామచంద్రు, నవల వేంకటనారాయణాఖ్యసుతుల
సుబ్బవల్లితాయారము సుతను సూర, మానతీమణియందు సంతోస మెసఁగ. 34

తే. రామచంద్రరాయుఁడు సూర్యరత్నమ యను,తనయ జగ్గయరెడ్డియయనుతనయులఁ
గాంచి మాతరపితృసేవ లెంచి చేసి, సుజనసంస్తవనీయుఁడై సొంపుమీఱు. 35

శా. పూతాత్ముం డగుజగ్గయాఖ్యునకు సత్పుత్రుండు శ్రీపానకాల్
సీతారత్నమఁ బెండ్లియాడి గరిమ జెన్నారుమ దాతఁడై
తాతల్ తండ్రులు వోలె బీదలకు వస్త్రంబుల్ నతంబిచ్చి వి
ఖ్యాతిం గాంచుమ నుండెఁ బాలకొలులో నార్యాన్వయశ్రేష్ఠుఁడై. 36

ఆ. పానకాలురావు పానకాల్ రాయని, భక్తిగలిగుకతనఁ బ్రీతిభరఁ గాంచి
పాలకొల్లలోనఁ బ్రీజలకై పురమంది. రమ్మొ గట్టి యొసఁగె సమ్మతమున. 37

తే సారిది నప్పానకాల్ గాంచె శోభనాద్రి, రావుసున్ జగన్మోహనరావు కృష్ణ
రావు నాఁబరుమువ్వుర రమ్యమూర్తు, లై పుత్రులఁ దొల్లిట నతిశయిల్లు. 38

తే. మతియతేఁడురత్నమాణిక్యమయుసుభద్రి,మయుమహాలక్ష్మితాయారమయును రాజ
రత్నమయును సావిత్రియఁ బరిఢిత లైన, పుత్రికలఁగాంచెనెంతయుఁబొలుపుమీఱ.

మ. ముసు రాజగ్గయపుత్రులందు నడుమఁ బొల్పొందు మాణిక్యమఁ
దనునామంబున నొప్పుమానికము నాఁ దళొక్కొత్తి వంశంబునఁ
జగతీనాథులు మెచ్చుమచ్చనను శశ్వద్ధర్మకవ్యాప్తిచే
నొగి విత్తంబు గణించి పెంపెసఁగె జుండూర్యన్వవాయుం డిలఁ. 40

మ. తనవిత్తంబును ద్యాగభోగములకుఁ దా నొప్పఁగాఁ జేయుచున్
ఘనుఁడై మాణెను నాఁగ నొప్పఁగరితఁ గైకొంచు నారాయణా
ఖ్యుని సత్పుత్రము వేంకటేశ్వరుని సోర్కొల్మిఱఁగాఁ బుత్రిలం
గని యాంజనేయమ రత్నమాల యన నొ కన్యాద్వయంబుం గనెఁ. 41

తే, ధరణి నేలూరుపురి జమీందారుఁ డగుమఁబరఁగు శ్రీమాతెనేంకటస్వామినాము
నకును సీతమ్మకుం గూతు రనుటిలమతియైన మాణెనుమాణిక్య మనఁగఁ జెల్లె.

క. మాణిక్యనాముఁ డాతఁడు, మాణెము యొక్కింతలోన నుహిం విడిచినఁ గ

కళ్యాణముగఁ జెల్లియయ్యెఁ, నాఁ జెనుగాంచి రంగనాయకి నవలఁ. 43

ఆ. రంగనాయకమ్మ రంగనాయకి నాఁ బ్రశస్తి కెక్కి తనదునవతి గన్న
బిడ్డ లైనఁ దనదుబిడ్డలనలెఁ గాంచి, పెంచె నెల్లనాఁడు ప్రేముడించి. 48

ఉ. మాఁ జెమ గన్న వా రెపుడు మానసమం దలరంగనాయకిన్
మాఁ జెను గాఁ దలచుంచును మాతను బాసినచింత లేక లో
రాఁ జెలఁగంగ నెఖ్యమున రాజిలుచుండి రటుచుఁ జెప్ప నా
మాఁ జెను సద్గుణంబులను మాటికిఁ మాటికిఁ జెప్పనేటికిఁ. 44

శా. ఆమాణిక్యసుపుత్రియుగ్మమున భవ్యఖ్యాతికిఁ మూలమై
శ్రీమంతుండుఁ గీర్తిమంతు డగుచుం జెన్నొంది నారాయణుం
డామాన్య ప్రభవుండు నై సుకవిలోకాత్యంతసంకీర్తితుం
డై మానొందుచునుండుఁ బాలకొలునం దార్యుల్ ప్రశంసింపఁగఁ. 45

సీ. యాచకోహం దేహి యనువానిఁ గనుఁగొని, నాస్తివాదము నేసి నమువఁ జెపుము
దీనోహ మనువానిఁ దేఱిపాఱఁ జూచి, యుపకృతిం బొనరింప నుల్ల మిచ్చుఁ
బండితోహ మ్మని పరతెంచువానిని, నురక పొమ్మని పల్కియుండఁ జెపుడు
కవి రహ మ్మనువాని కవనఁబునకు బహూ, కృతి యొనర్చుం గాని విత మొనర్ప

తే. డతఁడు సత్యసంధుఁడు దయాస్వాంతుఁ డమల, వర్తనుఁడు త్యాగభోగార్థవర్ధితార్థుఁ
డర్థిజనకల్పకమ్ము నారాయణాఖ్యుఁ, డార్యసంస్తవనీయుఁడై యలరుచుండు. 47

మ. సుకలుండై సుగుణుండునై తనరుశ్రీచుండూరినారాయణుం
డకలంకప్రతిభ దలిర్చుఁ గవీంద్రాగేసరుండై కృతుల్
ప్రకటింప న్నిజకీర్తి నింపెసఁగుమాపామరి సూర్యప్రకా
శకవిఁ మెచ్చి గృహస్థలం బొసఁగి నిచ్చల్ మైత్రి మన్నించెడుఁ.

తే. అతఁడు శ్రీమోతెవేంకన కచ్చమనుఁబుత్రికారత్న మై జగత్ప్రఖ్యచరిత
యైన యససూయఁ బెండ్లియై మెయంబుఁగనె సుగుణమణియనుకన్యకామణి నిల.

మ. మనుజుం డాత్మనశంబునం దగుమహామాణిక్యం బాసిన
ట్లనసూయామణిఁ బాసివాసి చెడనై వ్యాపారముఁ రోసి క
ర్మనిబద్ధుం డయి దేశముల్ చని సుఖప్రారంభముల్ మాని కొ
న్నినెలల్ హూనివలెఁ మెలంగె నతఁ డెన్నేబన్నముల్ వొందఁగన్. 50

తే. అవ్వలం గొన్ని నాళ్ళకు నతఁడు దైవకల్పఁ గలుగ శాంతుఁడై రాణ్మహేంద్రపురవ
రమున మాజేటివేంకటరత్నపుత్రియైన వేంకటరత్నాంబ నాఁజెఁబెండ్లి. 51

వ. ఇట్లు పరిణయంబై సకలసౌఖ్యంబులం దులఁదూఁగు శ్రీనారాయణరావున కభ్యుద
యపరంపరాభివృద్ధి యగున ట్లాశీర్వదించి యీసంపుటము ముద్రించి సఫలీకరిం
చుచున్నాను.

శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

కర్ణపర్వము — ప్రథమాశ్వాసము.



పాదజలజయుగసే
వాపరతంత్రుండ నగుచు భారతరచనా
వ్యాపారమంద యుండిన
నాపై దయఁ జూపకుంట న్యాయ్యమె దేవా. 1

న. అక్కఁథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె న ట్లుభయ బలంబులును విడిదల
కుం జనియె నని వైశంపాయనుండు జనమేజయునిదిక్కు మొగం బై యిట్లనియె. 2

సీ. ఆచార్యుఁ డగ్గని హస్తుఁడైనకగాడి, దుర్యోధనాదులు దుఃఖితు లయి
గురుపుత్రు సెంతయు దరిసి యాశ్వాసించు, చును గౌరవులకుఁ జనినవెనుకఁ
గర్ణదుశ్శాశన గాంధారవల్లభు, లారేయి రారాజుసవసథమున
నుండి పార్థులకుఁ దామొనరించినట్టిమో,స్టుల నెల్లఁ దలఁపోసి కొనుచు నంతఁ

తే. గార్యచింతాపరత్వము గ్రమ్మ కొనఁగ,నాఁటిణది నూఁటవేలేడు లట్లు గడపి
వేగుఁడును గాల్యకృత్యముల్ వెన నొనర్చి,కర్ణు దళవాయిఁగాఁ జేసి కదలి రనికి. 3

తే. కర్ణుఁడును రెండునాళ్లు లోఁగ్గఁ డగుచుఁ, బాండవానీకినులు చాలబడలుపడఁగ
భండనము చేసి పాల్గునగాండివాగ్ని,కాహుతిగ నయ్యె నెల్లఁగ నరయు చుఁడ. 4

చ. అన జనమేజయుం డనియె నక్కట మాధృతరాష్ట్రకిఁ డాపగా
తసయుఁడు ద్రోణుఁడుం దెగినదానికి నార్తి వెలార్చుచుండియున్
దనయునిఁ గెల్వఁ జేయు నని నమ్మినకర్ణుఁడు నట్లు వోవుటల్
విని మనమందు నెట్లుడుకు వీడనిగోడును బొందెనో కదా. 5

వ. మతియు బాహ్లికసోమదత్తభూరిశ్రవసులును బుత్రులు బౌత్రులును మిత్రులునుం
బోకకు శోకించుచు నాతండు చాక యెట్లు బ్రదుకఁ గలిగెనో బవరం బెట్లు సవి
ర్పించెనో చెప్పు మనిన వైశంపాయనుండు వెండియును.

తే. కర్ణుఁ డీల్గినపదపడికలను విడిచి, వాతవేగతురంగమాస్వీతరథము
నెక్కి– హస్తిపురంబునకేగి సంజయుండు ధృతరాష్ట్రునిం గాంచి యొద్దికమెయి. 7

—♦ సంజయుండు ధృతరాష్ట్రునివకుఁ గర్ణాదులతెఱంగు చెప్పుట. ♦—

ఉ. ఆతనిపాదపద్మముల నౌదలఁ జేర్చి నమస్కరించి యో
ర్వీశ్వరనాథ! వచ్చితిని సంజయుఁడన్ భజియించుచుంటి నీ
చేతల నైనకష్టములఁ జేసి తపింపక సౌఖ్యముంటివే
నీతలపోత లన్నియును నీళ్ళులు గారఁగ నయ్యె నయ్యెయో. 8

తే. నిదుహిత మెంచి విమర్శుండు నేను గుంభ, సంభ్రమంబును భీష్ముండు శౌరి మతియుఁ
గణ్వనారదరామాదిమునులు సెప్ప, నిచ్చ విన నైతి విటు చేటు తెచ్చుకొంటి. 9

క. నీకై ఘోరాహవముం గైకొని తెగినట్టిభీష్మముఖజాదిసుహృ
ల్లోకము తలంపు వచ్చినఁ, గాకుండునె నీకుఁ జింత కౌరవనాథా. 10

వ. అనిన నాంబికేయుండు పెద్దయుం బ్రొద్దు నిట్టూర్పు నిగిడించి దుఃఖార్తుం డై
యి ట్లనియె. 11

సీ. భార్గవరాముతోఁ బరమాస్త్రములు గొన్న, కురుపితామహుఁ డట్లు క్రుంగుటయును
విల్లు వట్టినవారి కెల్ల గురుం డైన, గురు డట్లు రణభూమిఁ గూలుటయును
శతసహస్రము లైనసంశప్తకబలంబు, లెల్లనయ్యని నట్లు త్రెళ్ళుటయును
ద్రోణినారాయణాస్త్రము వృథావృథ యయి, పొల్లగా నిపు డట్లు పోవుటయును

తే. బలగము లవెల్లఁ వెల్లనై పాఱుటయును, గని మదీయులు శోకసాగరమునందు
మునిఁగియును గాందిశీకులైరని తలఁతు, వారిచేత లెట్టివో యని లోనవగతు నిపుడు. 12

వ. ద్రోణప్లవంబు మునింగిన వెనుక రణార్ణవంబునందు నాపుత్రకులును గృపకర్ణశల్యకృత
వర్మాశ్వత్థామప్రభృతులు నేది దిక్కు–గా భారంబు మోపి రో సమరప్రకారం
బంతయుఁ జింత విడిచి వినెద నెఱింగింపు మనిన సంజయుం డి ట్లనియె. 13

క. నీయనయమునం బుట్టిన, నై యెడ రిపు డావహిల్లె నందున వగవం
బోయెదవు తగదు దైవము, చేయఁగ నగుదాని కార్తి సెందకు విబుధుల్. 14

క. నావుడు ధృతరాష్ట్రుం డను, నేవగ పెట్టయిన వగవ నేటికి దిష్టం
బేవగఁ జేయం దలఁచెను, నావగ నగుఁ జెప్ప మెట్టులయినఁ విందున. 15

వ అనిన సంజయుఁడు. 16

సీ. అట్లు ద్రోణుఁడు వడ నస్వస్థచిత్తు లై, నీపుత్రులును దొరల్ నెగులు గుడిచి
గతసత్వు లై చేతి కైగట్టల్ జాఱంగ, మి న్నరయుము నూరకున్నఁ గాంచి
నీవద్దఁ బ్రియమున నేను నిమ్ముల [illegible] గడకట్టినాఁడ

గురుఁడు ద్రోణుఁడు మున్నుగాఁ గొందికి విషణ్ణు లై, మిగిలిన వారు రిట్లుంట మేరి గాదు

తే. పెనకువల నైనవారి కగునె జయమ్మొ, వధ మొ దీన విచిత్రమ్ము వఱలఁ బోదు
లెండు పోరుకొనంగ నై గండుమిగిలి,కలఁడు చూడుఁడు దివ్యాస్త్రకలితుఁ గర్ణు.

సీ. ఎవ్వానిబలమునం జివ్వ కోడి నరుండు, బెగడె సింగమునకు మృగముఁబోలె
నెవ్వాఁడు పదివేలయేన్గులబలమునం, దనరుభీముని విపద్దశకుఁ దెచ్చె
నెవ్వానివరశక్తి యింతలో మాయావి, యగుఘటోత్కచు లీల నడఁచి వైచె
నెవ్వానికడ లోక మెల్ల వ్రేల్మిడి నేర్చు, గలమహాస్త్రంబులు గలవు పెక్కు-

తే. లెవఁడు బాహుబలాఢ్యుఁ డై యెసక మెసఁగు,నట్టిదుర్వారవీర్యుఁ డై యలరుచున్న
కర్ణుఁడును ద్రోణపుత్రుఁడుఁ గలరు మనకుఁ,బెద్దపాపయి మీ రింతబెగడ నేల. 18

తే. విష్ణువాసవు లట్టులు వీరు కాన, మనకు రక్కసులై యుండ మఱియు మీర
లొక్కఁ డొక్కఁడ రిపుసేన నుక్కడంఁచఁ, జాలి యుండియు నిట్లేల జాలి నొంద. 19

వ. అని సర్వసమక్షంబున నయ్యంగపతి సర్వసేనాపతిం జేయుటయు నతండు రెండుది
సంబు లుద్దండభండనంబు గావించి వేలకొలంది యోధులం గూల నేసి ధనంజయసాచి
చేతం గూలె ననిన ధృతరాష్ట్రుండు శోకవ్యాకులితాంతరంగుం డై సుయోధనుం
డును జచ్చెన కా దలంచి విహ్వలించుచు విగతసౌఖ్యుం డై భూతలంబునం బడి
మూర్ఛం బొందినం గని వచ్చి గాంధారియు నంతఃపురాంగనలు నార్తనాదంబు
గావించుటయు సంజయుండు వారి నూరార్చుచుండ విదురుండును వచ్చి భూధవుని
నేదఱేర్చిన నతం డెట్టకే లబ్ధసంజ్ఞుం డై లేచి కూరుచుండి పెద్దయుం బ్రొద్దు నిట్టూర్పు
నిగిడించి మనంబునఁ బాండవుల నభినందించి తనవారి నిందించి తనబుద్ధిం గర్హించి
నిధ్యాననిమీలితలోచనుం డై చింతించి చింతించి యెట్టకేలకు నింతధైర్యంబు
చిక్కఁబట్టుకొని సంజయునిదిక్కు మొగం బై యిట్లనియె. 20

చ. వెడవెడ వింటి నీపలుకువేడి వెలార్చెడుపిన్నవాఁ డెవిఁ
బడుట మనంబునం జొఱఁగఁ బొఱుదు నానుతుఁ డాసుయోధనుం
డడఁగ జయాశ సంయమని కైచన లేదు గదా వచింపవే
కొడుకు యథార్థ మంతయును గొంతయుఁ దాపక యుండ వెండియున్. 21

తే. అనుడు సంజయుఁ డిట్లను నతఁడు తెగడు,తెగియెఁ గర్ణుఁడు నాతనికగుకొమార్లు
నన్నదమ్ములుఁ దెగిరి నీయనుఁగుకొడుకు,దుస్సహేనుఁడునుం దెగె దురమునందు. 22

క. ఆదుశ్శాసనువధకుఁ, భూదయితులు సూచుచుండఁ బొరి వ్రచ్చి యమ
ర్షాద్భుతమతి యై భీముఁడు, సాదరముగఁ గ్రోలె నన్న సంగ్రామమునన్. 23

తే. అనుడుఁ జీఁకను శోకోపహతమనస్కుఁ,డగుచు నాయనయమ్మున నయ్యె నిట్లు

వనట విందును పీరిలో వారిలోనఁ, జచ్చి బ్రదికినవారిని నరగఁ జెపుము. 24

వ అనిన సంజయుఁ డిట్లనియె నట్లు పదిదినంబులు పోరి పాండవసైన్యంబున నర్బుదంబు లోకార్చి భీష్ముండును బొంచాలబలంబున నల్పావశేషంబుగం గూల్చి ద్రోణుండును దండులో సాము గండడంచి కర్ణుండునుం గడతేరి రానర్తయోధుల వేలకొలందిం గూలనేసి నీపుత్రులు వివింశతివికర్ణు లాభీమునిచేతం దెగి రావంత్యు లగువిందానువిందులు దుష్కరకర్మం బాచరించి గతించిరి సింధురాష్ట్రాధిపతి దశరాష్ట్రరక్షకుండు నేకాక్షౌహిణీపరివృతుం డగు జయద్రథుండు ధనంజయునిచే హతుం డయ్యె యుద్ధదుర్మదుఁ డగుదుర్యోధనసుతుండు సౌభద్రనిహతుం డయ్యె బాహుబలశాలి యగు దుశ్శాసనసుతుండు ద్రౌపదేయునిచేతం దెగియె దేవరాజప్రియుండును గిరాతాధిపతియు నగుభగదత్తమహీపాలుండు ఘాల్గునునిచేతం గూలె గౌరవదాయాదుండగుభూరిశ్రవుని సాత్యకి దెగఁ ద్రొక్కి క్షత్రధర్మరతుం డగుశ్రుతాయువు సవ్యసాచిం దాకి చచ్చెఁ జండశాసనుం డగుదుశ్శాసనుండు భీమసేనునిచే మడిసె బహుసహస్రగజానీకపరిరక్షితుండగుసుదక్షిణుండు కిరీటిచే గీటుఁడంగె గోసలేశ్వరుండైనబృహద్బలుండు సౌభద్రునిం దాకి యమక్షయంబు నొందె నీపుత్రుం డగు చిత్రసేనుండు వృకోదరహతుం డయ్యె మద్రరాజాత్మజుం డగుశూరుం డభిమన్యుని మన్యువశంబునం ద్రెళ్లెఁ గర్ణపుత్రుఁ డైన వృషసేనుండును శ్రుతాయువును శ్వేతవాహనునిచే యమసాదనగతు లయిరి శల్యపుత్రుం డగురుక్మరథుండు సహదేవునిచేఁ జచ్చెఁ గేకయుఁ డగువృద్ధక్షత్రుండును భగీరథుండును దెగిరి భగదత్తసుతుండు నకులునిచే విహతుం డయ్యె నిషధామహుం డగుబాహ్లికుండు భీమసేనునిచేఁ బిలుకుమాలె మాగధుం డగుజయత్సేనుండు సౌభద్రునిచేఁ ద్రుంగె నీపుత్రు లగుదుర్ముఖదుస్సహదుర్మర్షణచర్విషహదుర్జయులు వృకోదరునిగదకుం బలి యైరి కళింగవృషకులును వృషవర్మయు భీమునిచేఁ గాలగతిం గాంచిరి నాగాయుతబలుఁ డగుపౌరవుండును శిబిసాతిశూరసేనాభీషహకాళింగులును సంశప్తకులును నీమఱుఁదు లైన వృషకాచలులును భీభత్సునిచే నిహతు లై రుగ్రకర్ముండును నోఘవంతుండును బృహంతుడును శ్రేమధూర్తియు భీమునిచేఁ దెగటారిరి జలసంధుండు సాత్యకివాతంబడియె రాక్షసేశ్వరుం డగునలంబుసుండు ఘటోత్కచునిచేఁ నుక్కడంగె నేకయులును మాలవ మద్రక ద్రావిడ యౌధేయ లలిత్థ క్షుద్ర కోసీనర మావేల్లకతుండి కేర సావిత్రీపుత్రకులును ప్రాచ్యోదీచ్యప్రతీచ్యదాక్షిణాత్యప్రముఖు లగుపెక్కండ్రును సవ్యసాచిచే సమసిరి మఱియు నసేకు లసేకులచేత మఁ బలంబునం జచ్చిరి కుంతులును నారాయణులును బాలభద్రశూరులును గాంగేయునిచేతఁ

దెగిరి సత్యజిత్ప్రముఖపాంచాలురును విరాట ద్రుపదులును ద్రోణునిచేతం దెగిరి మహాప్రభావుండు సౌభద్రుండొక్కరుఁడు పెక్కురథోడం బోరి పోరి విరథుం డై దాశ్వాసనిచేతం దెగియె నంబష్ఠపుత్రుండు దుర్యోధనునిపుత్రుం డగులక్ష్మణునిచేతం దెగియె బృహంతుండు దుశ్శాసనునిచేతం దెగియె మణిమంతుండును దండధారుండును నంశుమంతుండును భోజరాజును ద్రోణునిచేతం దెగిరి సహపుత్రుం డగుసాముద్రచిత్రసేనుండు సముద్రసేనునిచేతం దెగియె నీలుండును వ్యాఘ్రదత్తుండును నశ్వత్థామచేతం దెగిరి చిత్రాయుధుండు వికర్ణునిచేతం దెగియెఁ గైకేయుండు కైకేయునిచేతం దెగియెఁ బార్వతీయుం డగుజనమేజయుండు దుర్ముఖునిచేతం దెగియె రోచమాను లిద్దఱును బురుజిత్కుంతిభోజులును ద్రోణునిచేతం దెగిరి యభిభువును గాశిరాజును వసుదానపుత్రునిచేతం దెగి రమితౌజసుండును యుధామన్యూత్తమౌజులునుం దెగిరి మిత్రవర్ధనుండును క్షత్రవర్మండును ద్రోణునిచేతం దెగిరి శిఖండితనయుం డగుక్షత్రదేవుండు లక్ష్మణునిచేతం దెగియె సుమిత్రుండును జిత్రవర్మయు ద్రోణునిచేతం దెగిరి వార్ధక్షేమియు సేనాబిందుసుతుండును బాహ్లికునిచేతం దెగిరి చేకితేశ్వరుం డగుధృష్టకేతుండును సత్యధృతియు సేనాబిందుండును శిశుపాలపుత్రుం డగు సుకేతుండును ద్రోణునిచేతం దెగిరి సత్యధృతియు మదిరాశ్వుండును సూర్యదత్తుండును ద్రోణునిచేతం దెగిరి శ్రేణిమంతుండును మాగధుండును విరాటపుత్రులగుశంఖోత్తరులును వసుదానుండును భీష్మునిచేతం దెగిరి మఱియు నబ్బలంబునం బెక్కుపు పెక్కురచేతం దెగి రని చెప్పి యిప్పటి కున్నప్రధానులగు వారిం జెప్పెద నాకర్ణింపుము మనబలంబునఁ గృప కృతవర్మాశ్వత్థామ శల్య సౌబలకేకయరాజపుత్ర పురుమిత్ర ప్రభృతులును దుర్యోధనాదులగునీపుత్రులు కొందఱును వారిబలంబున ధర్మరాజభీమార్జునమాద్రేయద్రౌపదేయసాత్యకిధృష్టద్యుమ్న ప్రభృతు లెందఱో బ్రదికి యున్నవా రనిన శోకవ్యాకులితాంతరంగుం డై ధృతరాష్ట్రుండు. 25

ఉ. చిత్తము తత్తఱించెడిని జెప్పదు గాని యొకింతసేపు నీ
వి త్తఱి నూఱకుండు మని యెంతయుఁ గంతిలి వెచ్చ నూర్చుచున్
దుత్తుము లైనధైర్యమున దొప్పలు దోరలు రాఁ గనుగ్రువల్
మిత్తికి నైనవానిగతి నిన్నక యుండి యొకింతతోపలన్. 26

వ. సంజయు డిక్కు మొగం బై కర్ణునిం దలపోయుచు ని ట్లనియె. 27

సీ. కర్ణుండు సింహవిక్రముఁడు వృషస్కంధుఁడును వజ్రకాయుండు ఘనయశుండు
జ్యాఘోషమున శత్రుసైన్య మల్లాడింపఁ, జాలినవీరుండు శౌర్యమూర్తి

గాండీవిఁ జీతికింగాని కొనండు భం,డనమున సంద్రునేఁ జెనకుదు నను
నమ్మి వానిభుజాబలమ్ము నాపుత్రుఁడు,పాండుపుత్రులతోడఁ బగ వహించె
తే. నట్టి విలుకాఁడు పడినంతి నస్మదీయ,సైన్య మంతయుఁ బడినట్లు స్వాంతమందుఁ
జింత నేయుచు నుంటి నీచివ్వ నింక,విజయ మొందెద ననుఁ నాదు వెట్టికొడుకు. 28

—♦ ధృతరాష్ట్రుండు కర్ణమరణంబునకు పలవించుట. ♦—

తే. శార్ఙ్గగాండీవధన్వుల సమరమందు,నే నొకండన మడియింతునెఱుఁగు మనెడు
కర్ణనచనంబుఁ గా రాజ్యకాముఁ డైన,నాసుతుఁడు లోభమునఁజేసి నమ్మె నకట. 29
న. అని మఱియును. 30
సీ. అరిగాపులం జేసె నంగనంగకళింగ,కేకయప్రభృతులంగెలిచి యెవ్వఁ
డెవ్వఁడిద్రాదుల కెత్తువచ్చి మహాస్త్రవిముఁ డయి సంగ్రామవిధులఁ బొదలు
రాజులలోన వైన్యనుఁ న మ్లెవఁ డ్లనువిలుకాండ్రలోఁ జేరు వెలసి యుండె
నెనసిబల్మిని లోక మేర్చుమాగధుఁడు కో,రవజాతిపై గూర్మిఁ గ్రాల నుండె
తే. నతఁడు లోకైకవీరవిఖ్యాతబిరుద,విలసితుఁడు కర్ణుఁ డీరీతిఁబిలుకుమాల
వినిన నే నంబుగిఁ గ ల మవిసినయట్లు,లుండియుం దరిఁ గాన రాకుంటి నకట. 31
మ. చెలులుం బుట్టలు బందుగు ల్దెగ వినఁ జీవంబులం బాయ కే
నిల ని ట్లుండుటఁ జూడ నాహృదయ మెంతే వజ్రసారంబుగాఁ
దలఁతుం గా దన వ్రయ్య లై పడఁదె సూతా! యింక జీవించి యీ
పలుకష్టంబుల కోర్వఁ జాలఁ దెగుదుం బ్రాయోపవేశాదులన్. 32
ఆ. చేదు మ్రింగి చత్తుఁ గాదేని చిచ్చునఁ,జొత్తుఁ గాక యున్న నెత్తుగలుగు
కొండనుండి క్రిందఁగూలుదు ననవుడు,సాంత్వనమున ననియె సంజయుండు. 33
చ. శ్రుతముఁ దపంబనున్ యశము సూనృతవాక్యము శ్రీయునుం గులో
న్నతియును గల్గుటఁ నిను జనంబు దలంచెడు నయ్యయాతికిం
బ్రతి యని యిట్టి నీ వితు లపారవిషాదము నొంది కుందుటల్
స్మృతివర! పోలునే మనసుఁ జిక్కఁగఁ బట్టుము శాంతి వుట్టఁగన్. 34
క. నానుడు ధృతరాష్ట్రుం డను, దైవమె వర మంచు నెంచెదం బౌరుష మే
లా వమ్ము నసర్థము నగుఁ, గావున నత్యధికుఁ డయ్యుఁ గర్ణుఁడు నచ్చెఁ. 35
చ. అకట బలారి దానవుల నట్టులు నెట్టనఁ బాండవేయులం
బ్రకటితశౌర్యసారమునఁ బట్టి వధించి నిజప్రతాపమున్
సకలజగం బెఱుంగఁగఁగ బ్రశంసకు నెక్కినకర్ణుఁ డిల్లె నే
యిఁక వచియింప నేమిటికి నెల్లరు నీల్గిర కాదె సంజయా. 36

ఉ. కష్టము లందుపొందెఁ బిఱికిగల్గఁగ జేసెను నాకు నెంతయే
నిష్టతతోఁ జిరాయు విటులే మని చెప్పెదఁ దొల్లి లోకసం
తుష్టికి నైననే నిపుడు దుర్దశ కై జనశోచ్యజీవి నై
భ్రష్టుఁడ నైతి నామనికి వ్యర్థము నా కెటు చావు వచ్చునో. 37

ఆ. కురుపితామహుండు గురుడును గర్ణుండు,పడినపిదప నాదుకొడుకు జయము
కోరుకొనుట తెలిసికొన దరిద్రమనోరథమ్ము నాఁగఁ బడుచు వమ్ము గాదె. 38

క. మనదుశ్శాసనకర్ణులు, ఘను లాలమునందుఁ బగఱఁ గడతేర్చి జయం
బొనగూర్తు రనెడునాసం, గొనియున్నకుమారుఁ డిల్లకో యిపు డుండున్. 39

సీ. మన మొండు దలఁచినఁ బనియు వేఱొం డయ్యె,బలవత్ప్రమ్ము దైవమ్ము తలఁప
దురతిక్రమము కాలమరయ ధర్మసుతుండు, వచియించి పుచ్చె పో ర్వలవ దనుచు
నామాట నాపుత్రుఁ డవఘళించెఁ రోగి, పథ్యౌషధము వోలెఁ బ్రజ్ఞ చెడఁగ
శరతల్పగతుఁ డైనశాంతనవుం డంతొ, బుజ్జగించుమ నాదుపుత్రుఁ బిలిచి

తే. పోరు వలదయ్య శాంతించి వారిఁ గూడి, భ్రాతృభావము నెఱపుచుఁ బాలసంగి
యవని నేలుచు సుఖముండుమనియె దానిఁ, బెడఁచెవిం బట్టి యిరితిఁ బెడియె వాఁడు.

ఉ. బాలకు లీక లూడ్చి యిలఁ బాఱఁగ వైచినపుల్గువోలె నే
నాలమునం గుమారకులు నాప్తులు మిత్రులు నిష్టబాంధవుల్
గూలినదాన నొండుకడకుం జనఁ జాలక దిక్కుమాలి యే
లీల మెలంగువాఁడఁ బరులే ననుఁ బ్రోచెడువార లిం కిటన్. 41

వ. అని యనేకవిధంబుల దుఃఖించి ధృతరాష్ట్రుండు సంజయుఁ జేసి ముగంబు వెట్టి.
వెండియును. 42

క. నదిసుత భారద్వాజుల, సదమలయుద్ధమున గెలువఁ జాలెడు వారల్
త్రిదశులును లేరు మోసం, బదుకుచుఁ బాండవులు గెల్చి రని యంటికదా. 43

శా. ఆరీతి న్మనసూతపుత్రుఁ గపటవ్యాపార మేపారఁ గా
వారల్ ద్రుంచినవారు కారు గద భాస్వద్బాను తేజోయుతుం
డారాధేయుఁడు శక్రదత్త మగుశక్త్యస్త్రంబు వ్యోకాజినక్ష
ఘోరాకారభుజంగమాస్త్రమున సంక్షోభించునే పోరఁగన్. 44

ఆ. పరశురాముఁ గొలిచిపడసెను బ్రహ్మాస్త్ర, మాదిగాఁగఁ బెక్కులస్త్రము లవి
తనకుఁ గలుగ నరులఁ దఱలుప కతఁ డిట్లు, తఱలి పోక వింత తెఱఁగు గాదె. 45

సీ. ద్రోణాదిమోహులు దోర్బలం బఱి వీఁగ, నభిమన్యువిలు స్రుంచి యతని నొంచె
హార్దిక్యయుత్ప్రాణుఁ డగుభీమసేనుని, విరథుఁ గావించియుఁ బరిహసించె

సహదేవు నిర్జించి చంప నొల్లక ధర్మ, చింతాపరుం డయి జెనకి విడిచె
మాయాసహస్రమంచితుం డగుశకు, ల్కచ్చు నింతలో శక్తిం దఱగివైచె
తే. నట్టిజగజెట్టి యగుకర్ణు డట్టె చచ్చె, నేమి వచ్చెను రథభంగ మేని శరశ
రాసనచ్యుతి యే నయ్యెనయ్య! లేక, యెట్లు కర్ణుఁడు నచ్చెనో యెఱుఁగఁ జెపుమ.
శా. ఇం దేదేని పొసంగ కుండిఁనను నొండేకారణం బైననుం
గుందేందుప్రతిమానవర్తి యగునకోకదండవిద్వాంసునిన్
ద్రుందిఁపం గలజోదు లేడు త్రిజగన్మధ్యంబునన్ ఫాల్గునున్
ద్రుందం జేయక కాళ్ళు కడ్డ ననుచుం బొ సాఁడె నాతం డయో. 47
మ. మది రాధాసుతభక్తి బెట్టఱుముట్టఁ మా నేది ధర్మాత్ముఁ డ
ప్పదుమూఁడే డు లరణ్యమధ్యగతుఁ డై వర్తించుచుం గంటిపై
నిదురం గాంచఁడు వానిప్రాపుకలిమిన్ నిక్కంబుగా నమ్మి నా
హృదయప్రోద్భవ్రుఁ డిట్లు పాండవులతో నెంచెన్ సువిద్వేషమున్. 48
తే. పటుపాతంబునఁ బోసి పాథుల మన, ద్రోణభీష్ములు వధియింపఁ దొడర కున్న
నేన వధియింతు గాండీవ మేమి సేయు, నటుమేషుఁడు లవి బ్రోతు యగునె నాకు. 49
చ. అని పలుమాఱు నాతనయుఁ డారయఁ బల్కెడు నమ్మహారథుం
డనిశముఁ గృష్ణపార్థుల నహంకృతి మీఱి నలక్ష్యవృత్తియై
గనుఁగొను నింద్రుఁ డత్తినను గాని తెగం డనిఁ గర్ణుఁ డంచు నె
మ్మనమున నెంచుచుంటి నిటు మానఱు పోవుట లెంచ నక్కటా. 50
తే. సోమసూర్యప్రభల్ ధర శోభిలినను, సర్వశస్త్రాస్త్రవిదుఁడును శౌర్యమూర్తి
యైనరాధేయునకు సమరంగణమున, నోటమి లభింప దని యెంతు నుల్లమందు. 51
చ. వల దని మిత్రు లంచఁగను వారక చుప్పన నొప్ప కాత్మజుల్
తులువతనంబునం బనరి పూరినుఁ బాపనిసంధి కియ్యకో
ల్పులుపక వారికెగ్గులఁ బొసంగఁగఁ జేసిర కాదె దానికిన్
ఫల మయి వచ్చె నిట్లు తమ నమ్మినయెల్లరు నెల్లి రయ్యయో. 52
వ. సంజయా! కర్ణునుశ్శాసను లట్లయినంతఁ గృపకృతవర్మశకుని శల్యులునుం దక్కిన
రాజులు నేమి యనిరి సుయోధనుం డెట్లుసమరం బమరఁ జేసె ననిమహీయను. 53
చ. గురునియనంతరంబున నకుంఠితవిక్రముఁ డైనకర్ణునిం
గురుబలనాథుఁ గా నిలుపుకో నగు నెట్లు లతండు భండనం
బరిదిగఁ జేయుచో రథనియంత యెవం డగుదెంచె దక్షిణో
త్తరములఁ బ్రక్రగక్షు లయి దా సగునా రెన రెల్ల జెప్పవే. 54

క. సర్పముఖాద్యస్త్రంబులు, దర్పం బుడివోవ సూతతనయుఁడు దెగిపో
నేర్పడి పోరిన దెవ్వం, డేర్పడ విన నిచ్చగింతు నే నిపు డెడఁదన్. 55

—♦ సంజయుండు కర్ణునియుద్ధప్రకారము చెప్పుట. ♦—

వ. అని న సంజయుం డి ట్లనియె నట్లు ద్రోణుండు దెగినపదంపడి ద్రోణపుత్రుండును విత
ప్రయత్నుం డై యుండ సుయోధనుండు సంధ్యాసమయంబున సేనలం దివియిం
చుకొని శిబిరంబునకుం జని మంత్రిసామంతాదులతోడం గొలువుదీరి సమరప్రసం
గంబు ప్రసక్తింపం జేయుచు ననంతరకరణీయం బెట్టిది చెప్పుం డనుటయు నిగిగ్రజ్ఞుం
డును మేధావియు నగుసశ్వత్థామ యెల్లవారలసమరోత్సాహంబు చక్కఁ బరీక్షించి
రాజాజుంగాంచి యి ట్లనియె. 56

క. అనురాగంబును యోగం, బును దాట్యము నయము ననఁగఁ బొసఁగెడు నాల్గుఁ
బనులు ఫలింపం జేసెడి, ననిరి బుధుల్ దైవబలము ననుకూలింపన్. 57

మత్త. నీతిమంతు లుపాయశాలులు నిత్యరక్తులు దక్షులుఁ
బ్రీతి నిన్ను భజించుచుండిరి పెక్కు రిక్కడ నిట్టి సు
ద్యోతిశాయివి నీవు గెల్చిన కాస సేయక రిత్త నీ
సీత్తి గా దొకయోఘుఁ డల్గిన నెండలిం గొని యుండుటలే. 58

మ. అభిషేకం బెసరించి కర్ణుఁ బటిగాఁ నన్నేర్చునూరా కు
ద్భటుఁ బర్వం బనులకుఁ గలుత మురారియుఁ దుల్ల్యుఁ డై
త్పిభు వత్యుగ్రపరాక్రముం డనిమిషున్ వైపస్వతుం బోలి దో
ర్విభవం బొప్ప సమస్తశాత్రవుల నిర్జించుఁ నిమేషంబులోఁ. 59

వ. అని యాచార్యాత్మజుండు చెప్పిన నాకర్ణించి భవదాత్మజుండు కర్ణుండు తన్ను గెలి
పించు నని మనంబున బెద్దయాశం బ్రతిష్ఠించుకొని భీష్మద్రోణులు పోయి రను
చింతం దిగవడ్డవి సంతసించుచు నతనిం బరి యి ట్లనియె. 60

ఉ. మిత్రమ! సింహవిక్రమ మమేయము నాఁటియు సాహ్యదం బటం
మాత్రము నాఁగ నేమిటికి మానవలోక మెఱుంగు నంతయున్
ధాత్రి భవత్ప్రమానుఁ డసుధ్వనియు దంటయు లేదు నేను నీ
గోత్రమ నీవ్రి నాదయిన గాత్రమవుం గతియుం బలంపఁగన్. 61

శా. భీష్మద్రోణులు నాదరించితిని నీ పెరోక్షులనె వారినుఁ
గ్రీష్మాదిత్యులు యట్లు లయ్యుఁ బగఱుం బ్రేమించుచు న్వారి క
ర్చిష్మచ్ఛస్త్రము జూప రెప్డు తుది వారే కోరుచున్ ముక్కునం
దూష్మంబు నిండి నట్టిరై రనఁగ నే ముండుఁ వయస్యాగ్రణీ. 62

మత్త. ఆదినుండియు నీవ నాకు జయం బొసంగఁ గలాఁడ వ
న్నేదురాశయ మున్నదానికిఁ మేర గాఁ బడవాల వై
నీదునేనల నెల్ల నడ్పుము నీక నీ వభిషేకము
బ్రోదిఁ గైకొని వేల్పుమూఁకలఁ బ్రోచునగ్నిభవుం డనఁ. 63

సీ. సేనాని వై నీవు దానవుల మహేంద్రుఁ, డ ట్లరులం దోలు మాలమందు
వీలు చూసియున్నఁ దీక్షింపఁ బొండవుల్, తెగుదురు హరిఁ గన్నదితిజు లట్లు
ప్రోదన కిరు లెల్ల సద్దుమడఁగినట్లు, నీతేజు నత్రులు నెఱి హరించు
నినుఁ జూచి రణరంగమున నర్జునుఁ డొకింత, నిలువఁ జాలఁ డటంచు నేఁ దలంతు

ఆ. ననిఁ గర్ణుఁ డనియె మును చెప్పితిని బొండు, సుతులు నేన గెలుతు హితులు మెచ్చ
సైన్యవిభుఁడ నగుదు సంశయింపకు మయ్య, సుస్థిరుండ వగుచుఁ జూడు మిపుడు. 64

—♦కర్ణునకు సర్వసేనాధిపత్యము గట్టుట♦—

వ. అని రాధేయుఁడు పలికినం గులుకుచు గాంధారేయుండు శాతకుంభమయకుంభం
బుల విమలజలంబులు దెప్పించి పుణ్యగంధౌషధీమణిముక్తాఫలకలితంబు లగువాని
మంత్రపూతంబులు గావించి సకలసంభారసంభృతం బగునొక్క-సమస్థలంబున హోమ
సంవృతం బగునాసుంబరాసనంబున సూతసూను నాసీనుం జేసి పుణ్యాహవాచనం
బులును దూర్యనినాదంబులును జెలంగ నభిషేకించుటయు నతండు రెండవమా
ర్తాండుఁ డనం దేజరిల్లుచు భూసురోత్తములకు గోభూహిరణ్యాదిదానంబు
లొసంగి వారిచేశీర్వచనంబులం బొంది పుడమికాటసహితు లగుపాండవులఁ
గెలువు మనువందిమాగధస్తోత్ర పాఠంబులు చిత్తగించు చున్నం గని భవత్పుత్రుండు
తన్నుఁ గృతార్థునిఁగ భావించె నిట్లు సర్వసేనాధిపత్యంబు వడసి కర్ణుండు సముదీర్ణుం
డై ప్రభాతం బైనపదంపడి పడవాళ్ళం బుచ్చి సేనల సమకట్టించునంత దంతావళా
శ్వరథసంభ్రమస్వనంబులును యోధులు పరస్పరాహ్వాన నిస్వనంబులును శంఖభేరీ
మృదంగాదిధ్వానంబులును బదఘట్టనసముద్ధతరజశ్చయంబును నేకీభూతం బై నభఁబ
ముట్టె నట్టియెడ నయ్యంగమహీవల్లభుండు. 65

సీ. శ్వేతకేతనసముచ్ఛ్రితనాగకక్ష్యోధిరాజంబు హేమమిళిందజతంబు
బిసకంఠకావర్ణవిసృమరజవనాశ్వ, యోజితం బర్క-ప్రభోచితంబు
తూణీరశతపూర్ణతుంగబాణసహస్ర, సంభృతంబు శతఘ్ను సంచితంబు
నుత్తాలతాలసమున్నతకార్ముక, చయసముదీర్ణంబు సమరజైత్ర

తే. మైనదివ్యరథంబున నధివసించి, కాలపృష్ఠంబు కడకేలఁ గ్రాలఁ బట్టి
[illegible] 66

తే. అల్లఅంగున రథి యగునాధిరథునిఁ,గని ముసంఁడి మనవారు ధునిజఘటజ
ముఖులు లేనట్టికొఆతను బోకడంచి,సంకు లొత్తిరి మొత్త మై చదలు నిండ. 67

వ. అంత నంగమహీకాంతుండు సర్వసేనాసమేతుం డై రణరంగంబునకుం జని మకర
ధ్వజాహంబు వన్నె నందుఁ దుంపంబుసఁ దానును నేత్రంబుల సొబలోలూకులును
శిరంబున గురుపుత్రుండును గంధరంబున దుశ్శాసనస్ప్రభృతు లగుభవత్పుత్రులును
నుదరంబున మహాబలావృతుం డగునురోభ్యనుండును ముందటివామపాదంబున
నారాయణగోపాలయుతుం డైనకృతవర్మయు దక్షిణపాదంబునఁ ద్రిగర్తదాక్షిణాత్య
సంవృతుం డగుగౌతమసుండును వెనుకటిసవ్యచరణంబున మద్రసేనతో మద్రేశ్వరుం
డును నపసవ్యచరణంబున రభసహస్రసంతిశతత్రయంబులతో సుషేణుండును బుచ్చం
బున మహాసేనతోఁ బ్రస్థలిస్థసేనులునుగా నమరించుటయు నంతకు మున్న చతు
రంగచమూసమూహంబుతోనరుదెంచి యున్నధర్మజుండు మనసైన్యసన్నాహంబు
గన్నారం గాంచి గాండీవం బిలిచి యిట్లనియె. 68

మ. కనుఁగొంటే హతశేష మల్పబలమున్ గైకొంచుఁ గర్ణుండు నే
ర్పునఁ దా నొడ్డన మాచరించుకొనుచుం బోరంగ నేతెంచిడిన్
గొని వీనిన్ భవదీయబాహుబలముం గొండాట కెక్కంగ నా
ల్మని గాండీవగుణచ్యుతోచ్చలితపృషత్కాసారపూరంబుగన్. 69

క. విను పండ్రెండేఁడులు గా, ఘనశర మై నాదహృదయగ మ్మగుశల్యా
మ్మును వెఱికివేయసమయము, ఘనభాజనకు నీకు నిపుడు కలిగెం జూవే. 70

తే. ఇపుడు తోచినగతి నిటనీవు నొక్క,మొగ్గరంబు రచింపు పెంపగ్గలముగ
ననవుడును సవ్యసాచి యట్లగుత మనుచు,నర్ధచంద్రాకృతిఁ బ్రయ్యాహమమరఁ జేసె.

వ. దానివామపార్శ్వంబున భీమసేనుండును దక్షిణపార్శ్వంబున ధృష్టద్యుమ్నుండును
మధ్యభాగంబున ధర్మరాజధనంజయులును ధర్మజునిపిఱుందఁ నకులసహదేవులును
ధనంజయునిపిఱుందఁ జక్రరక్షకు లగుయుధామన్యూత్తమౌజులును దక్కినవారు
నక్కునంగలభాగంబులందును మహారథాన్వాహంబున నిలిచి రిట్లిరువాగునుం బన్ని
కయ్యంబునకుఁ గట్టాయితం బై యున్నయప్పుడు. 72

మత్త. సూతపుత్రవినిర్మితం బయి సొంపుమీఱెడుప్రయ్యాహముఁ
నీతనూజుఁడు సూచి పార్థు లనిం బడంగల రంచు నా
శ్వేతవాహను ప్రయ్యాహముఁ నరుజ్యేష్ఠుఁ డెంచి కురుక్షయం
బై తలిర్చెడు నంచు సంతస మంది రాహ్మగశంబుగన్. 73

వ. అంత నుభయసైన్యంబులందును. 74

—♦కర్ణుని పరాక్రమవర్ణన యుద్ధము♦—

సీ. శంఖనాదములతో ఝర్ఝరంబులు వియ్య, మంద సింహధ్వను లానకములు
పణవదుందుభులతో బంతమాడఁగ డిండి,మంబులు భేరులు మచ్చరింప
ఘంటానినాదముల్ కరిబృంహితములతో, హేషాస్వనములతో భాష లిడఁగ
ఖురఘట్టనధ్వనుల్ శరపాతశబ్దముల్, రథనేమిరుతులకు రవళిఁ గూర్వఁ

తే. గూడి యిన్నియు బ్రహ్మాండకుహరి మెల్ల,నిండుకొనునట్టు లై నింగి నేల వ్రేలి
పగిలిపోయెడు ననఁ బర్వె భయద మగుచు,భూతలంబునఁ గలయెల్లభూతములకు.75

క. ఇ ట్లిరువాఁగుం గలహడి, పోట్లాఁడం జొచ్చి రిచ్చ పొంపిరిపోవ
ట్లిట్లిపడుతలలు నాయున్న, పట్లం దెగి కూలుకాలుబట్లుం గలుగన్. 76

ఆ. చదలనుండి పడెడు జలజంబు లన నద,నములు గరుడపాతితములు సర్ప
ము లన బాహువులును బొలికలనం గప్పె, నెడము లేనియట్టు లెందు నేని. 77

తే. శరపరంపరలం దెగి వారులనుండి, కరులనుండియు స్యందనాగ్రములనుండి
పడిరి జోదులు పుణ్యంబు పడలినంతఁ, క్రిందఁ బడుస్వర్గవాసులచందమునను. 78

వ. మఱియు నరదంబులు నరదంబులును ద్విరదంబులు ద్విరదంబులును దురగంబులు దురగంబులును గాల్వురు గాల్వురునుం గలహడి మడియుటయ కాక రథికులతోడ రావుతులును రావుతులతోడ రథికులును రథములతోడ నాగంబులును నాగంబుల తోడ రథంబులును బత్తులతోడ నాశ్వికులును నాశ్వికులతోడఁ బత్తులును రథపత్తి ద్విపంబులతోడ గుల్మంబులును గుల్మములతోడ రథపత్తిద్విపంబులును మఱియు ననేకప్రకారంబుల నిర్మర్యాదంబుగం బోరి తలలు గాల్చు నేతులు తుండంబులు గండంబులు దెగి పెక్కుబలం బొక్కుమడంగె నక్కరిణి ఘోరసంగ్రామంబు సెల్లు చున్నంత ధృష్టద్యుమ్న శిఖండి ద్రౌపదేయ సాత్యకి ప్రభృతులు పాంచాల పాండ్య చోళ చేది ప్రభద్రక ద్రావిడ కాశ కరూశ కేకయ కోసల మాగధాదిబల బులతో మనబలంబులపైఁ బడి తఱుము చున్నసమయంబున. 79

—♦కౌరవభూపతి భీమునిగోయుద్ధముచేసిచచ్చుట♦—

ము. వరరత్నస్థగితార్జునాయసమహావర్మంబు మైఁ దాల్చి భా
స్వరతారాపరినద్ధశారదనభోభాగంబు నా నోపి భా
సురభూషాంచితగంధసింధురముపై శోభిల్లి పూర్వాచలో
పరిభాస్వద్ధరిరశ్మివోలె యన నభ స్వత్పుత్రుఁ డత్యున్నతిన్. 80

క. తోమరవాస్తం డగుచున్, సామజసంఘములతోడ సంగ్రామభువిన్
భీమాకృతిఁ జూపట్టిన, భూమీశుల కెల్ల వెగడు పుట్టె నరేంద్రా. 81

సీ. అపుడు కులూతేశుఁ డగుశ్లేమధూర్తి ము, త్తేభంబుపై నెక్కి యెదిరి వాని
నిలు నిలు మని దంతిఁ గొలుపుటయును రెండు, మదపు టేన్గులు రేచి మాఱుకొనియె
నా రొకళ్ళ నొకళ్ళు వడిఁ దోమరంబులఁ, బ్రహరించుకొనుచును బ్రహరిఁ దిరిగి
వచ్చుచుం బోవుచు హెచ్చి పోరుచు వర్మ, ములు చించుకొనుచు నార్పులు సెలంగ
తే. విండ్రుం గొని శరములు విసుచుకొనుచు, శ్లేడితాస్ఫోటితంబులు చేసికొనుచు
నీగుఁ బోనిచలంబునఁ బెద్దశడవు, నిగుతియక పోరి రిద్దఱుఁ బెచ్చుపెరిగి. 82

వ. అంత శ్లేమధూర్తి క్రోధమూర్తి యై. 83

ఉ. శ్రీమునివక్షభాగసుగఁ బిమ్మట నుట్టఁగ నాఁటు నొండు నేల్
గోనఁగమల్ నిగిడ్చి తనకోయము వారలు మెచ్చ నాఁ జెన్నా
భీముఁడు సప్తసప్తి యగు నేడిపెలుం గన నొప్పి వానిపై
నోమర మొండు వైచె రవితోఁ దులఁ దూఁగుచు మండుదానినిన్. 84

వ. అంతం గులూతపతియు. 85

మ. పడి వాలమ్ములఁ దోమరంబు చిదురై పర్వంగఁ గావించి య
ర్వది బాణమ్ములు భీముమేన నినిచెఁ బ్రత్యర్థు లల్లాడ న
య్యదనన్ వి ల్గొని వాయుసూనుఁడు మహోగ్రాకారుఁ డై వేనవేల్
శరరంబుల్ నిగిడించి నొంచెఁ గడిమిం బ్రత్యర్థిశుండాలమ్ము. 86

తే. అది శరార్దిత మై నృపుఁ డాఁగ నిలక, గాలితాఁకున మేఘంబుగతిని దెఱలఁ
దటిమె భీముఁడు నెన్నంటి ధరణిపతియు, నెట్టనే నిల్వి బాణముల్ బెట్టువఱపి. 87

సీ. అనిలనందనుశరానన మొక్కఁ డురమునఁ, దెగ నేసి గజము వైఁ దిగిచి పెక్కు
సూపు లేసిన వాని కోప కయ్యది కొంత, వడికి నేలం బడె వడముడియును
వడి గదాపాణి యై పుడమికి డిగి కులూ, తాధినాథునిదంతి నడఁచె బెట్టు
పాఱుఁ బని నేలపాలుగా నాయుధ హస్తుఁ డై యక్కులూతాధిపతియు
తే. నెనయఁగొన వానిఁ దనచేతి గదకు నప్ప, నముగఁ జేసిన నాతఁ డా నాగముకడఁ
బడియె వజ్రాహతం బైనపర్వతంబు, నజ్జఁ దెగి పడ్డసింహంబు పగిది దోప. 88

తే. అక్కులూతానసేనాగ్రుఁ డట్లు పడిన, నరసి శత్రైన్య మంతయు వ్యథిత మగుచుఁ
బ్రాణభీతియు నంగాఁ గగ్గు డుద్దీప్తుఁ డగుచుఁ, బాండవానీకినిం దాఁకి బడలుపఱిచె.

క. అఱిచునవి పెఱచునవి యుఱి, మిగెడునవి తెఱలునవియు విచ్చెడునవియుం
బఱపగనని పడెడునవినై, నెఱి దప్పెం గరులు కర్ణునిశితాస్త్రములన్. 90

వ. ఇట్లు పాండవబలంబు లెల్ల నల్లకల్లడం పడుచుండ నకులుండు రాధేయుని భీమసేనుం
డశ్వత్థామను శ్రుతకర్మ చిత్రసేనునిఁ బ్రతివింధ్యుండు చిత్రుని ధర్మరాజు రాజాను

సవ్యసాచిసంశిష్యకులను ధృష్టద్యుమ్నుండు గౌతముని సఖుండి కృతవర్మను శ్రుతకీర్తి శల్యుని సహదేవుడు దుశ్శాసనుం దలపడి రవ్వడు. 91

—ధీరాసనివింగులు పార్శ్వపోర్ పోరి చచ్చుట.—

క. నిందానువిందు లాయదు, నందనునిం దాకి నిశితనారాచములన్
గ్రందుకొని మదగజంబులు, చందంబున నొప్పి రణము సలిసిరి వెలుచన్. 92

ఉ. నవ్వుచు నాశినిప్రభుడు నల్లడ నింతఁగ బాణవర్ష ముల్
నివ్వటిలంగఁ జేసి కడు నేర్పున వారల విల్లు రెండునుం
ద్రెవ్వగ నేసి వారిపయిఁ దీక్ష్ణశరంబులు పర్వఁ జేయుడున్
రివ్వున వేఱువిల్లు గొని చేచి సహోదరు లుగ్రమూర్తులై. 93

క. కరలాఘవంబు మెఱయన్, శరములు నిగిడించి మించి సాత్యకివిల్ స్రుం
చి రయంబున దశదిశలన్, బరఁగించిరి గాఢతమము పయిపయిఁ గ్రమ్మన్. 94

ఆ. కడనదుర్మదుండు యదువీరుఁ డుగ్రుండై, యేలోకండు విల్లు వెసగ్రహించి
గనయమునను గొనయము నమర్చి యనువిందు, తల తూర్ణప్రమునను దఱిగివైచె. 95

తే. కనకకుండలమండితగండ మైన, తమ్ముతల శంబరాసురుతల తెఱఁగున
నేల వ్రాలంగఁ గని క్రోధనిభృతహృదయుఁ, డైనవిందుఁడు కార్ముకహస్తుఁ డగుచు.

సంచ. శిలాశితమ్ము లైనషష్టిజిహ్మగమ్ములన్ శినీ
ప్రభూతు నొవ్వ నేసి కో యటంచు నార్చుచున్
దలంక నేల నిల్పి సేసి తాప మాప్తు నంచుఁ బె
క్కు లమ్ము లేసె వానిబాహుకోటిపై నురమ్ములై. 97

మ. ఘృతసర్వాంగుఁడు సత్యకాత్మజుఁడు వాసంతాగమోద్యత్సుమ
ప్రతతిం బూల్చెదు కింశుకం బనఁగ నై ప్రత్యర్థిపైఁ బంచవిం
శతి శాతాశుగముల్ నిగిడ్చి నగుచున్ శౌర్యం బవార్యంబు గాఁ
బ్రతిలో కాలు మొనర్చెఁ గైకయులు కోర్వన్ రానిచందంబునన్. 98

వ. అంత విందుండునుం బూర్వోనిబలగర్వంబునం బ్రతిఘటించి పోరె నవ్విగ్రంబునం
బోరు ప్రవర్తిచుచున్నంత వా రన్యోన్యంబు కార్ముకంబులు ఖండించుకొనియు సా
థుం జంపుకొనియుఁ దురంగంబులం ద్రుంచుకొనియు విరథు లై కరవాలశరపాణం
బులం గొని ధరణికిం డిగి దేవాసురసంగ్రామంబున జంభవాసవు ల ట్లసియుద్ధంబు
నకుం దొడరి వివిధవిభమండలాదిప్రచారంబులు గావించుచు నొక ళ్ళొకళ్ళవఱపుళ్ళ
త్రోడం బలకలు సఱిగుఁ జేసికొం పరస్పరవధాభికాంక్షు లై యున్నంత
శైనేయుం డనువెఱఁగి. 99

తే. వ్రేటు తప్పించుకొని వెడవ్రేటు దోఁప,నేపునం ద్రిప్పి కరవాల మేసి విందు
శిరము ఖండించుటయు వాఁడు ధరణిఁ బడియె,నశనిపాతంబున మహీధ్రమనఁగదోచి.

వ. ఇట్లు విందాను విందులం గడతేర్చి శైనేయుండు యుధామన్యునరదం బెక్కి-యు
నొక్కి-ంతలోన వేఱొక్క-రథంబు సన్నద్ధంబు చేసికొని కేకయానీకంబులం దఱిమిన
వారు వానిమునుఁగున నిలువం జాల శాలంబు వీడి పఱచి రంత. 101

సీ. శ్రుతకర్ముఁ డభిసారపతిఁ జిత్ర సేనునిఁ, దాఁకి యేఁబదిపృషత్క-ములు విసరె
నతఁ డాతనిం దొమ్మిదమ్ముల నొప్పించి, సూతు నైదింటన సొగియ నేసె
నీసున నాద్రౌపదీసుతుం డెగిచి మే,ల్మార్గణంబుల వానిమర్మదేశ
మూడ నేసిన నతం డోడి మూర్ఛాసమ,న్వితుఁ డయి కశ్మలావిష్టుఁ డయ్యె

తే. నంతలో శ్రుతకీర్తియు నరుగుదెంచి,మూర్ఛితునిఘాలదేశముఁ జేర్చి నవతి
శాతశరములఁ గప్పె నాసమయమందుఁ,దెలిసి యభిసారపతి క్రోధకలితుఁ డగుచు.

ఆ. వాఁడితూపు లేఁడు వడినేసి శ్రుతకీర్తి,విల్లు విఱిచె నతఁడు వేఱువింట.
శితశరంబు లేసి చిత్ర సేనునిఁ జిత్ర,రూపధరునిఁ జేసె నేపుమీఱ. 103

తరళము. సరకునేయక వాని నయ్యభిసారుఁ డాశ్రుతకర్ముపే
రురము గాఁడఁగ నేసి నారస ముక్క-ఁ డెక్క-డి కేగుదో
నరవరాత్మజ! నిల్మ్ని ని ల్మని నవ్వు-ూముునఁ జూపె నె
త్తురులఁ బూచినకింశుక మ్మన నొప్పి యు-శ్రుతకీర్తియు. 104

చ. పగతునిచేతివి ల్విఱిచి బాహుబలంబు చలం బెలర్వ గాఁ
దగి త్రిశతాంబకంబులను దత్తను లెల్ల ముసుంగువెట్టి బె
ట్టుగ నొకవాలుతూపునఁ గడుంగడు వేఁడివెలార్చి తచ్ఛిరం
బగు నని చూప నెన్న ధరయందుఁ బడం దెగ నేసె నిసునఁ. 105

వ. అట్లు యదృచ్ఛాచ్యుతం బైనచంద్రమండలంబు వోలె నేలం బడినచిత్ర సేనుని
సశిరస్త్రాణశీర్షంబు గాంచి తత్సైనికు లెల్లరు నొల్లంబోయియుఁ బెల్లుఁ రోగియు
నున్నం గని శ్రుతకర్ముండు క్రుద్ధుండై పరేతరా ట్టంతకాలంబున భూతంబులం
బోలెఁ బాఱఁదోలుటయు వారు దావదగ్ధంబు లగుద్వీపంబులో యన నలుగడం
బఱచి రంతఁ జిత్రుఁ డెదిరించుటయును. 106

—పరివింధ్యుండు చిత్రుని జంపుట.—

మ. ప్రతివింధ్యుండు నవంధ్యవిక్రమమునఁ భాసిల్లి భాస్వన్మహో
చ్ఛ్రితశాతాశుగపంచకంబు వడి తచ్ఛీర్షంబుపై నేసి న
న్నతపర్వంబులు మూఁడుసాయకములం దత్సారథి న్మించి మిం

చి తిదీయధ్వజ మొక్క-నారసమునన్ భేదించె నంచర్గతిన్. 107

నీ చిత్రుండు తొమ్మిదిశితభల్లముల వాని, భుజములు నురమును బొంద నేసి
బ్రతివింధ్యుఁ డలిగి తద్ధృతచాపమును దున్మి, వాని నేనమ్ములఁ బూని యేసె
నేసిన నీ సెక్క- వాసి నాతం డగ్గి, కెత్తు వచ్చినశక్తి నెత్తివైచె
వడి వచ్చుదాని నాప్రతివింధ్యుఁ డఖించి, చెమతుఁడెములుగాఁ జెండి నడుము

తే. నది యుగాంతముసం బడునశని యోలె, నేలఁ బడుటయు గని రుక్మజాలభూష
తం బయిసగిదావండింబు చాల్చి చిత్రుఁ, డయ్యుధిష్ఠిర నందనునంట విసరె. 108

క. అది గుట్టములను సారథి,సదమద మొనరించి రథము జర్జరితము గా
నొదవించె నంతలో ద్రౌ,పదిపుత్రుండు తేరు డిగ్గి బరవస మెసఁగఁ. 109

ఉ. బంగరుచండిముం గలిగి భాసులుశక్తినిఁ బూని చిత్రుమై
సంగతి గాఁగ నేయుటయు సాహసి మేర్పడ నాతఁ డుగ్రభం
గిం గడతేర్పఁ గా నెదుటికిం జనుదెంచెడుదానిఁ బట్టి కొ
క్కెట్టం గుపవంశభూషు గడిందిమగంటమి మింట మ్రోయఁగన్. 110

వ. ఆశక్త్యయుఁ బ్రతివింధ్యుని దక్షిణభుజంబు భేదించి యెదుగువలెఁ బుడమిం బడి పొడ
వడంగె నంత నంతకపుత్రుండు చిత్రుం జంపి నెంచి క్రుద్ధుం డై. 111

మత్త. హేమభూషితమైనతోమర మొత్తి యేయుటయు స్వామిన్
దోమరిం బది చిత్రవర్మము లం దఁ కత్రునిపడిముక్
భీమపాతమునం బగిల్చినఁ బిమ్మటంబడి చిత్రుఁ డా
భూమిపై బడ బాహుయుగ్మము ప్రూఁచి చాఁచి గతాసు వై. 112

వ. ఇట్లు నిహతుం డైనచిత్రునిం జూచి యేచి నసైనికు లాప్రతివింధ్యుం జుట్టముట్టి
తొట్టలు గట్టునట్లు నానావిధబాణంబు లేయుచు నభ్రగణం బాదిత్యునిం బలె
ముసుంగు వెట్టిన నతండు ఖండపరశుంబున వజ్రహస్తుండు దైత్యదానవసైన్యంబుం
దోలినపోలికం దోలుటయును నీవారు వాతనున్న వారిదమ్ములు ఓలె విఱిగి పఱచి
రాసమయంబున నశ్వత్థామ భీమసేనుం దాకుదెంచి. 113

—అశ్వత్థాము భీమునితో యుద్ధము చేయుట—

మి. తొలిదొల్కఁ దులితేం ద్రశస్త్ర మిస నెత్తోరంపునాంచ ముం
డలఘుస్ఫ్రక్రియ నేసి నెంబడి సవత్యత్యంతఘోరాశుగం
బులు మర్మంబులు హస్తలాఘవము పెంపుం జెందఁ గా నేయుఁడున్
బలభిత్తుల్యపరాక్రముం డతిఁడు ధాస్వాంతుండు నా భాసిలెన్. 114

ఆ. అంతశరసహస్ర మడరించి పాండుపుత్రుండు ద్రోణపుత్రుదొడ్డరథము

మునుఁగు పెట్టి బెట్టుఁగన సింహనాదంబు,భీషణగతిఁ జేసె దెసలు బూరటిల్ల. 115

తే. భీమశరములు శరముల వెస నడంచి,ద్రోణి వానిలలాటము దాఁకనేసె.
నారసం బొక్కఁ డద్దాన మారుతభవుఁ, డెసఁగెశృంగసంయుతమగుఖడ్గమృగమురీతి.

చ. వడముడి మూఁడుబాణములు వానిలలాటమునందుఁ గ్రుచ్చి పెం
పడరఁగ నవ్వుడుం గడు నహంకృతి మీఱి నతండు వానికుం
దడిసినమూఁడుశృంగముల ధాత్రిధరం బన నొప్పి భీమునిన్
బిడుగుల కెత్తు వచ్చుకడు భీమశరంబుల నొంచె నెంచఁగన్. 117

న. ఇ ట్లిద్దఱు నుద్దవిడి నస్త్రప్రత్యస్త్రంబులం బోరి పోరి మహామారుతంబు పర్వతంబులం బోలె నొక భ్రుంకిన్నం గదలి పడ నేరక వా రన్యోన్యశరసంఛన్నరథు లై ప్రతాపశరంబు గాయుచు లోకసంహారకరు లైనదివాకరు లసం బరస్పరంబు దపింప జేసి కొనుచుఁ గృతప్రతిక్రియాప్రయత్నులై శరదండ్యులును శరాసనవ్యగ్రులుంబులును గలవ్యాగ్రంబు లసం జెన్నొప్పి బాణజాలసంఛన్నులై మేఘజాలసంఛన్నులైనచంద్రాదిత్యులుంచందంబునం జొనుపడి ముహూర్తమాత్రంబున వారివాహవిముక్తాగారకబుద్ధులవిధంబునం బాదలి యొండొరులు వాడలించి శరసంచయంబు నిగిడించికొనుచు మండలవిభాగగతప్రత్యాగతాదిమార్గంబులం బరిభ్రమించుచునన్యోన్యవధాభికాంక్షు లై మహాస్త్రప్రత్యస్త్రంబులం బ్రళయకాలగ్రహంబుల క్రమంబున మహాయుద్ధంబు సేయుచున్నంత నంతరిక్షం బంతయు బాణసంవృతం బయ్యె బాణప్రహారసంజాతోల్కాపాతంబు లుభయసైన్యదాహకంబు లయ్యె నయ్యెడ నంతరిక్షచరు లైన సిద్ధచారణు లద్దిరయ్య యిట్టి బెట్టిదంబగుయుద్ధం బెన్నఁడుం గని విని యెఱుంగ మీ యుద్ధంబున కేయుద్ధంబులును సాటికా వీబ్రాహ్మణక్షత్రియులెంతవారైనం జాలినవారు వీరిజ్ఞానంబును శౌర్యంబును బరాక్రమంబును గృతాస్త్రత్వంబునుం జూడుఁడు బాంబు నింత యెవ్వనివీరు కాలాంతకయమోపములు వీరిద్దఱును రుద్రులు నిద్దఱు నాదిత్యులు ననుమాటలతో మాటిమాటికిని సింహనాదంబులు సెలంగ హాహా భీమసేన! హాహా ద్రోణనందన! మేలు మే లని ప్రశంసించుచుండి రయ్యవసరంబున. 118

శా. శూరాగ్రేసరు లైనవా రరుణచక్షుష్మంతు లై యొండొరుల్
క్రూరాస్త్రంబుల నొంచుకొంచుఁ బడగల్ కోదండముల్ ముక్క లై
పో రథ్యంబులు డయ్యఁ జేసికొనుచుం బోరాడు చన్యోన్యముల్
నారాచంబులు దాఁకి తేరుపయిఁ గానైరి మూర్ఛాగతిన్. 119

క. వారలనిర్వుర నిర్వురు, సారథులును దెలిసి సర్వసైన్యము సూడ

బోరునకుం గా కుండఁగ, దూరముగం దొలఁగి పోవఁ దోలిరి రథముల్. 120

వ. అనిన విని ధృతరాష్ట్రుండు సంజయునిదిక్కు మొగంబై సంజయా! సంశప్తకులతో సవ్యసాచి కెట్లు సమరంబు సెల్లె మఱియు నన్నారునితో నశ్వత్థామప్రభృతియోధాగ్రగణ్యు లెనిరించిరే కదనం బెట్లయ్యెం జెప్పు మనిన నతండడదయంతయుం జెప్పెద నాకర్ణింపు మని యిట్లనియె న ట్లన్నకు సంశప్తకబలంబులు సంహరించి మహావాతం బర్జునుం బోలెఁ గలంచుచు. 121

సీ. నిశితశరంబులు నీరశిరములు సెగ నేసి, మోములచుక్కల నేల గుసుఁగు వెట్టి
సాయుధాగ్రభుజద్వహస్తోరగంబులఁ, ద్రుంచి భూషణప్రోవు లెంచ నిలిచి
సాదులతో హయసామజాదులఁ ద్రుంచి, చిన్నభ లై యరదములఁ జెదరఁ జేసి
గొడుగులుఁ బడగలుఁ గూల్చి విం డ్లమ్ములు, వాములై పడఁ జేసి వాసిఁ గాంచె

తే. నపుడు అంకెలు వేయుచునాముకొనుచుఁ, గొమ్ములంగ్రమ్మకొనువృషభములనఁగ
నీదుయోధులు శస్త్రాస్త్రనిచయములను, బూదివి పోరి నరునితోఁ బూన్కిఁ జేసి. 122

క. వానికి వారికి జన్యము, మానని వై పెద్దప్రొద్దు మాన్యం బగుచున్
గానఁ బడె వేల్పు లేనికిఁ, బూనికఁ గొనునసురపుంగవులకున్ బోలెఁ. 123

వ. అట్లు పోరుచున్నసమయంబున నర్జునుం డరిలోకదుర్జనుం డై నిజాస్త్రంబులఁజేసి ద్విషదస్త్రంబులెల్ల నల్లన వారించి నారాచపరంపరల నరిశిరంబులం ద్రుంచియు యుగాక్షోదంతోడ రథంబులు విశకలంబు గావించియు హత్తులు మొత్తియు గుట్టం బులు నిజనీకంబు చించియుఁ గాలుమానుసులు ఖండించియు ఛత్రచామరంబులు విఱిచియుఁ దూణీరంబులు దునియలుసేసియు భూషణంబులు రాల్చియు కేతనంబులఁ గూల్చియు మహామారుతంబు నాదివాహంబులంబలెఁ జతురంగసైన్యంబుల దైన్యంబు నొందించి మహారథసహస్రంబునకు సమం బగుకార్యం బానర్చటయుం గాంచి దేనర్షిసంఘంబు లగ్గించె దేవదుందుభులు మ్రోసెఁ బుష్పవర్షంబు గురిసె. నింద్రాగ్న్యనిలసూర్యులు కాంతిదీప్తి బలద్యుతులు గలయుగాకృష్ణార్జునులు నరనారాయణులు బ్రహ్మేశానులుం బోలె నవిజయ్యులు నని యశరీరవాణి పలికె నమ్మహదాశ్చర్యం బెల్లఁ గని విని యశ్వత్థామ సునయత్రుఁ డై శత్రుజయానం దయుతుఁ డయి వచ్చి శరంబుల నరులం జించి చెండాడునరుం గాంచి బాణసహితం బగుపాణిచే నంజలి చేసి పిలిచి నవ్వుచు నిట్లనియె.

—♦అశ్వత్థామ కోరి యర్జునునితో యుద్ధము సేయుట♦—

మ. అతిశిక్ష వచ్చితి నిట్లు నీకడకు యుద్ధాతిథ్యముం గోరి నీ
మతి నర్హుండని యెంతు వేనియు ననుఁ మన్నింపు మన్నఁ మహో
న్నతికిఁ మెచ్చుచు నర్జునుండు నొగిలు న్నల్వొందునారాయణున్

గతగర్వుం డయి కాంచి పల్కె జలముద్గంభీరవాగ్గుంభనన్. 125

తే. అనఘ! సంశప్తకులు వధ్యు లైరి నాకు, గురుసుతుఁడు నన్నుఁ బిలిచెడు దుర మొనర్ప
నెది వెనుక నొంద నగు దాని నెఱుఁగఁజెప్పు, మల్లపూజన మొప్పెడు నందుఁబోటు. 126

వ. అనినం గృష్ణుం డధ్వరంబునఁ జైత్రవిధిసమాహూతుం డగుపురహూతునిమహావాత
ముం బోలె శ్వేతవాహనునితే రాచార్యాత్మజసమ్ముఖంబు గావించి వానిం బిలిచి
యి ట్లనియె. 127

కరుమోజ. గురునందనా! కోడకొనుచుంటి వోర్చు,కొనుము తాఁ కరినేయ గుదరి నిల్వనికి
నరయంగ నుపజీవు లగువారి కేమి, నన్నము దిన్నయ ప్పంతయుఁ దీర్చు
వరకాల మిది వచ్చె వసుధలో విప్ర,వరులవివాదంబు వఱలెడు సూక్ష్మ
తరగమున సగుచుఁ దొత్రజయాజయములు, తనరు స్థూలము లయి తథ్యంబు వినుమ. 128

క. ఈ విప్పుడు మోహం బున, నేనరసతాత్కార్యమందు నిచ్చ నిలింతో
ధ్వపమున దాని నోర్చుము, చేపేంద్రాత్మజుని పనిఁ దివిరి తిరుఁడ వై. 129

వ. అనిన నాద్విజపరుం డట్లు గాక యని. 130

ఉ. అర్వది నారసంబుల జనాగ్రను నర్జును మూఁడు తూపుల
గర్వ మడంగ నేయుటయుఁ గవ్వడి తీవ్రునఁ ద్రెస్సి వానివి
ల్లిర్వ్వి బహున్ శరత్రయము నుగ్ధత నేసిన గృత్తచాపుఁ డై
సర్వభిమానుఁ డింతిటన కొండొకచామ పురాని పూనికన్. 131

మత్త. వాసుదేవుని మూఁడుసూఁటుల వాసవిం బడిసూఁటులన్
వ్రేసి లోసము గోడ వీరకు వేలుకోలలు గ్రాలఁ గా
వేసి పచ్చడువారి నిర్వురఁ జేయి కాలు గవల్పఁగా
వేసునన్ సమరం బొనర్చె మహీసురోత్తము డత్తఱిన్. 132

తే. ద్విజునిపొదువింటనునారిధ్వజమునరథ,మునునుగుజములు గరములుముక్కు నుర
ము శిరమునఁగన్నుల మొగంబుననుఁజెవుల,నిగుమఁజుచున్నట్లు శరములునెఱిఁ దలిర్చె. 133

లట్లశ్వత్థామ కృష్ణార్జునుల శరజాలంబున నొవ్వనేసి మహామేఘనిస్వనంబున
సంహారాస్త్రంబు చెయుటయు నర్జునుం డానినాదా బాలించి కృష్ణునిం గాంచి
యి ట్లనియె. 134

ము. గురుపుత్రుండు పసిత్క-ముల్ మనఁ బయిం గోటానఁగోఁ జ్లేసి న
చ్చిరి నా నెమ్మదురాత్ముఁ డై యిపు డిటుం శేవాఁడి సూపించి నా
వరశస్త్రంబుల వీనిగర్వ ముడుగన్ వర్తించెదం జూడు మో
హరి యన్నంతను వెగ నేసె నొక్కొ-కఁడు మూఁ డై కూలఁ గొక్కో-లలన్. 135

వ. ఇట్లు చేసి మారుతంబు నీహారంబునుం బోలె నగ్గురుతనయు నగ్గలిక యుడిపి మాఱు మలయ లేకున్నం గనుచు నన్నరుండు వెండియు సంశప్తకులపయిం గవిసి కసిమ సంగి గాండీవధనుర్విముక్త కాండజాలం బెదురం గ్రోసుదూరంబున నున్నచతురంగ బలరూపంబులకు నిజరూపంబు నిరూపింపఁ జేయ బిట్టుచె నట్టియెడం బరశుధారా నికృత్తంబు లగుమహాద్రుమంబులతెఱంగున శుండాదండంబులు తెగినంత వజ్ర వజ్రప్రమథితంబు లగుమహీధ్రంబులచందంబునం గూలినశుండాలంబులును గండ్రి కలై పడినగంధర్వ నగరాకారస్యందన సందోహంబులును గడికండ లైనఘోటకంబు లును భూతలాలంకృతంబు లై కూలినకాలుమానిసిసమూహంబులును గలిగి దైన్యంబు నొందినసంశప్తకసైన్యందు యుగాంతార్ణవుండు మహార్ణవంబునుం బోలె శరగభక్తిచయంబున నెండించుచుఁ ద్రోణపుత్రోచలంబు వజ్ర బాణంబుల నిర్భే దించినం గని కృష్ణుం డై యుద్ధనర్మదుం డగునాద్రాణి సాశ్వసూతుం డగుశ్వేత వాహను నెడరించి శరసంచయంబు నిగిడించుటయు నతం డాశరంబులు ప్రతిశరం బులఁ బరిహరించి సంశప్తకులం గ్రేడించి తూచార్యపుత్రునిం గూడం జనె నప్పుడు వారిపోరు భీకరం బై నాకంబున శుక్రాంగిరససంగరంబు వోలె లోకసంత్రాస కరం బయ్యె నయ్యెడ. 136

సీ. పురుహూతపుత్రుండు భ్రూమధ్యమున నొక్క,నారసం బడరింప నీరసమున
నొప్పి యశ్వత్థామ మూర్ఛాస్రభాభాస,మానుఁడు భాస్కరిమాఱ్క నెగిచి
కృష్ణుల్గాన్ శరశతాకీర్ణుఁ జేయుఁడు, వారు యుగాంతస్థభాకరయుగ
మనఁ బొల్చి రపు డట్లు హరినేయుటకు నల్గి, నరుఁ డొక్కనారస మరసి యేసి

తే. నలుగడఁ శరమయము గాఁ జలిపె ద్రౌణిఁ, గాలదండోపనుము లైనకాండములను
నొంప గురుసూతి మృత్యువు నొంపఁ జాలు,మార్గణములేసెఁ గృష్ణుల మర్మములను.

తే. నడుమ నాద్రౌణితూపుల నరుఁడు ద్రుంచి,వాని కినుమడిగాఁ గడువాఁడితూపు
లమ్మహారథురథమునై నడరఁ జేసి,కడిమి సంశప్తకులమోదఁ గవిసె మరల. 138

వ. కవిసి వారివిడువు ఖండించి కాండంబులు తుండెంబు లొనరించి తూణంబులం దుమురునేసి శస్త్రంబులతోడ హస్తంబులు దునిమి ఛత్రంబులం జెక్కలు గావించి ధ్వజంబుల రజంబుచేసి వస్త్రమాల్యాభరణంబుల ధరణితలంబున నడవొడంగించి గుఱ్ఱంబులం గూల్చి దంతావళంబుల రాల్చి రథంబులం బేల్చి కాలుమానుసులం గడతేర్చి పేర్చి వీరనికాయోత్తమాంగంబు లుత్తరించుచున్నం గని యంగవంగకళిం గనిపాదవీరు లవ్వీరవరేణ్యుం జుట్టుముట్టిన నతండు వారి నెల్ల నొక్కుమ్మడి నుక్క [illegible] తూర్పుకొండ [illegible] సూర్య

ప్రభాభాసమానంబులగుమార్గణంబుల వానింగప్పినముప్పిఱియైనకోపంబుననతండును.

మ. నడుమఁ గ్రీడి శరంబులఁ శరములన్ ఖండించి స్రాచర్యశక్తిఁ
జుడదం బభ్రమునం దపాంతమున భాస్వత్తోనులం బోలెఁ బె
న్నడి వాలమ్ములు మాధవార్జునులఁ గప్పం జాలి పెల్లార్చె న
ప్పుడు గాండివియు వాని నట్టిపుపులన్ ముంచెన్ జగం బెంచఁగన్. 140

మ. శరసంధానవిమోక్షణాదు లెపుడుం జర్చింప రానట్లు స
త్వరుఁ డై జిష్ణుఁడు చీఁకటుల్ జగతి సాంద్రప్రక్రియం గ్రమ్ముకో
వరవిద్యావిభవంబుఁ జూపుచుఁ జమూవారంబు సర్వాంగముల్
శరసంస్యూతముగా నొనర్చి చల మెచ్చ నొన్నించె ద్రోణాత్మజున్. 141

తే. గురుసుతుఁ డల్గి పదితూపు లరసి తీసి, పడిగ నైదింట నైదింట వాఁ వాఁడ్చి
నులను నొగిలించె నస్యగంచితులను వారిఁ, గాంచి మృతినొందిరంచుఁ దలంచెజనము.

వ. అంతఁ గొంతవడి కచ్యుతుం డర్జునున కిట్లనియె. 143

ఉ. ఒప్పరికించె డేటి కిటు లోయిభనంజయ! మోహముఖ్యు ని
విప్పు డుపేక్ష చేసితవయే నితఁ డింతటిలోఁ బ్రతిక్రియం
బాప్పఁడు జేయకున్నపుడు బొచ్చి యరోగము నా నసాధ్యుఁ డై
ముప్పు ఘటిల్లఁ జేసెఁని ముందు లెఁబుంగవు సందడింపుమా. 144

ఆ. అక్రమాది యగుచు నర్జునుం డట్ల యా,నని గురూద్భవునిఁ బ్రయత్నమున భు
జము లురంబు మస్తకము నూరువులు గాఁడఁ,గాండచయము లేసె గాండివమున.

వ. అప్పుడు వివ్వచ్చునిబాణంబులఁ బగ్గంబులు దెగుటుఁజేసి నొచ్చియున్న గురుపుత్రుని రథ్యంబులు వాయువేగంబున రథం బెడ్డుకొని రణంబునకు దప్పదప్పుగం బోయె నయ్యాచార్యసూతియుఁ బార్థశరాభిభూతుండు గావునఁ గ్రమ్మఱి వచ్చి వాని హయంబుల నాశ్వాసించుచు రథాశ్వనరసంకులు బగునంగరాజబలంబు దరియుఁ జనియె నన్ను మత్ప్రేషప్రక్రియాయాగంబుల దేహంబునుండి రోగంబునుం బోలె వారువంబు లశ్వత్థామ నీడ్చుకొని పోయిన యనంతరం బామాధవార్జునులు వాతోద్ధూతపతాకం బై మేఘనాదబంధురం బైనస్యందనంబుతో సంశప్తకుల దిక్కు మొగంబై పోవునప్పు డుప్పొంగిరి కాంక్షిం డుత్సాహంబునం బొంగిపెబలంబున నార్తనాదం బాలించి వానవంబుల నదలించి రథంబు మరలించి నరుం గాంచి యిట్లనియె. 146

మ. భగదత్తుం బసుడించుశక్తియు బలప్రాబల్యము గల్గుటఁ
బుగుభోగుం డసురేంద్రకాండఁ బెఁ యస్మత్సైన్యముల్ దాఁ మి

త్తగజేంద్రంబును గొల్లి పోరెడిని దొల్తఁ వానినిం గూల్చి పో
వగ నౌ నంచును మాటలోన నటఁ బోవం దోలె వార్వమ్ములఁ. 147

వ. అంత నక్కడ. 148

తే. అంకుశగ్రహదక్షుఁడు డత్యంతశత్రుమదస్సహుఁడు దండధారుఁ డాధోరణద్వి
తీయుఁ డై దానవేభసదృక్షుఁ డై మహాభ్రనిర్హ్లాద మొనరించుహస్తి నెక్కి. 149

క. కేతుగ్రహ మాగ్రహమున, భూతలమును బోలె మగధముఖ్యుఁడు పాండు
క్షోణ్మతలపతిసుతసైన్యం, బాతతగతిఁ జొచ్చి కలఁచె నాశుగవితతిఁ. 150

ఉ. మాగధుఁ డుగ్రమూర్తి యయి మత్తకరీంద్రము నెక్కి కొల్వినన్
వీఁగక శత్రుసేనఁ బడి విస్తృతసత్వముతోడ నగ్గిజం
బాగుమిఁ గాల్చి మిట్టియును హాసముసం బనవెట్టి కొట్టియు
నాగరథాశ్వపత్తులు కటంబులు గూడ నిడఁదేర్చ నార్చుచునే. 151

వ. అంత. 152

—అర్జునుండు మగధ భ్రమరుల మడియించుట—

ఉ. జ్యాతలనేమినిస్వనము శంఖమృదంగముఖస్వనంబునుఁ
భూతల మల్లఁ గ్రమ్మఁగొన భూరిరథాశ్వగజాస్రయుక్తుఁ డై
శ్వేతహయుండు గాండివము చేకొని చెచ్చెర వచ్చి హెచ్చి సం
జాతరయంబునఁ బటిమ గల్పెసమాగధదంతి మార్కొనెన్. 153

మ. కని యలరంతెఁ దనుఁ గాంచినాఁడు గడుం బ్రీవాఁడిగాఁ బోరుసం
దను బంధ్రండుసరోత్తమమ్ములు జగన్నాథుం బబోఁ బుచ్చుమ్ములఁ
మును మున్నే సి తురంగమంబుల నొగిఁ మూఁడింట మూఁడింట నం
చి నితాంతంబుగ నార్చుచుం బరిహసంచెఁ న్మాటికి న్మేటియై. 154

మ. సరుఁ డంతెఁ గసుమేషుకార్ముకి మెకంతం జెక్కి లక్కొంటునన్
ధరపై వ్రాలిచి పాదగోళ్ల వియంతం గూల్చినం గ్రోధనం
భరితాంతఃకరణుండు దండధరుఁ డోర్వం జాల కద్దొక్కలిఁ
బరివర్తించెఁ గుభన్న గండగజము న్బై బొజ్జ గోల్పె న్వడిన. 155

క. కరిఁ బుఱికొలుపుచు బహుతర, శరములు వల్లునునిమోద మాధవుమోదఁ
బరఁగించి మించి యూర్చినఁ, గరమలుకం గెంపుగన్నగవఁ బొడసూపన్. 156

శా. అర్ణోరాశిగభీరుఁ డానరుఁడు మూఁ డేవాఁడివాలమ్ములఁ
పూర్ణాకృష్టభనుర్గుణంబునను సంప్రోహంబు గావించి సం
ధ్యాకాలక్షణలోఁ బ్రభూతదివ్యతిములై కీర్తిల్లు తద్బాహువుల్

పూర్ణేందూపమ మైనవానిమొగమున్ మున్ గాఁడఁగా నేయుచున్. 157

క. చే యార్చ నీక నూఱుగు, సాయకములు దిగిచి మగధసామజముపయిన్
స్ఫాయత్తేజుఁడు పార్థు, డాయెడ నడరించె దేహ మంతయు నిండన్. 158

చ. కనకమయాశుగాంచితము కర్బురవర్మవిరాజితంబు నై
మనఁ దేదుమాగధద్విపము దావహుతాశన మంటినట్ల నిదా
రుసనికేల నోపఁగిద్రుమనికాయసమంచిత మైనపర్వతం
బనఁగ వెలుంగుచుం బడియె నార్తనినాదముతోఁ భ్రభమించుచున్. 159

తే. ధనవిదారిత మగుగిరిఁగిది నెల్ల, యేనుఁ గది దండధారునితో నిలాత
లమున కొఱగిన లో నమర్షమునఁ జేసి, వానితమ్ముఁడు దండెఱఁక వాఁ డు ప్రబలి.

మత్త. సామజంబున నెక్కి కృష్ణుఁ డసమ్ముఖమ్మునఁ బొంది మేల్
తోమరంబులు మూఁడు నైదును దోయజాక్షునిమీఁద సు
త్రామసూనునిఱొమ్ముఁ దాఁకఁ నేసి కరంబు డంబున నార్చినం
దామ సింపక త్రుంచె జిష్ణుఁడు దండుచేతులు రెండునున్. 161

తే. చందనాంగదభూషిత చారుదండ, హస్తయుగ్మము నెగి పడె మస్తమస్త
కమునఁనుండి మహోహియుగ్మము మహీధ్ర,కూటమునఁనుండి క్రిందికిఁ గూలినట్లు.

తే. అర్ధచంద్రాశుగంబున నంత వాని, మస్తకంబును దునిమె నమ్మానధనుఁడు
మస్తకం బది శోణితనిస్తులమయి, యస్తగిరిఁ బడు నర్కుఁ ట్లవనిఁ బడియె. 163

ఉ. శ్వేతవరాభ్రముం బగిదు సేయఁగఁ జాలెఁవాని యేనికన్
శాతము లుగ్రభానుసదృశంబులు దివ్యశరంబు లేసి యా
శ్వేతహయుండు చాపుటయుఁ బీనుఁగ యై యది నేల వ్రాలె వ
జ్రాతతశృంగ మొండిదహిమాచలశృంగ మనంగఁ జెంగునన్. 164

గ. బానంగకరము వానిసైనికులు వెక్కఁ ద్రుక్కఁ నిగిలి వెక్కఁ గజంబులతోడఁ గ్రీడిం
చట్టుఁ బట్టిన నాఁ డెల్ల నొక్కఁ బెట్ట యక్కఁ గీటి గీటడంచి చతురంగంబులు నుగ్గు
సూచంబు గావించి మునుమెల్లఁ గనుపుగొట్టుటయు నట్టిమెఱ బృందారకబృందంబు
లిద్రుంబలె నందున్నతమనా రింద్రనందను వేష్టించి నీమూలంబున మే మెల్లరము
శత్రుబాధఁ బడక బ్రదికితిమి శాత్రవుఁడు హతుం డయ్యె నిది మాభాగ్యం బని
ప్రశంసింప వాకర్ణించి యథానుమోదంబుగ వారి నభినందించుచు నర్జునుండు వెండి
యు నక్రాతినక్రమనంబున నంగారకగ్రహంబు వోలె సంశప్తకులం దతిసి నరాశ్వ
రథకుంజరంబులం దాఁకి వీఁకం జూపియు రథరథ్యసూతకేతుత్రాతంబులం ద్రుంచియు
రావుతుల చేతులు నఱికియుఁ దలలు గోసియు భీభత్సంబు చేసిన నమ్మాఁకలు

విఱిగియుం దిరుగుడువడియు బడలువడియు మరలియు నెలలియు నెఱచటి యుం
డుటచియుం బోయినం గని పెక్కుండ్రు మోఱు లాయోధనదుర్ముఖు లై వానితా
ర్థంబు వృషభంబులు వృషభంబును బోలె నరుం డాకిన వారిపోరు ఘోరం బయ్యె
నయ్యెడనుగ్రాయుధసుతుం డుగ్రుం డై దందశూకంబులం బోని మూఁడువాఁడిబాణంబు
లేసినం గ్రీడి వానినిరాబు శరీరంబునుండి వేఱు గావించుటయుం దదీయ లెల్లఁ బెల్లు
గాఁగ వీఁగనిపరాక్రమంబున మరుత్వత్సూనుం మరుత్ప్రేరితమేఘుంబులు నిదాఘుంబున
హిమనంతుం బోలె మార్కొని బాణవర్షంబు గుఱిసినం గినిసి యతం డాశరంబు
లెల్లఁ బ్రతిశరంబుల సంహరించి వాని నుక్కడంచి రథంబులు చెక్కలు గావించి కొక్కి
యంబులు నిక్కలించి పార్ష్ణిసారథులఁ గూల్చి నశ్వంబులు హరించి బాణచయంబులతో
దూణీరంబులఁ దూలించి యేనుంగుపైఁ బీనుంగులుం జేసి కాలుమానుసుం గాలు
ప్రోలి కంచి మించి విహరించినం జతురంగబలంబు బడలువడియుఁ జిడిముడిపడియుఁ
దిగుగుడు వడియు నార్తధ్వనంబు గావించె రక్తంబు సువ్యక్తం బై ప్రవహించె రణాం
గణంబు ఘోరరూపం బయ్యె నయ్యెడ నట్లు వీరలోకంబునకుఁ బుణ్యలోకం బొసంగు
నగ్గునున కోహటించియు నోహటింప కోహరిసాహరి నందుఁ గలరాజు లెల్ల రథంబు
లధిరోహించి వచ్చి విస్వచ్చు నెదిరించి శరవర్షంబు నిగిడించిన వారి నెల్లం బంచి చెం
డాడుచున్ననరుం గాంచి నారాయణుం డి ట్లనియె. 165

ఉ. నుక్కడిమూఁకతో ననికి ముంగలి వై యిటు లేటి కాటగా
నిక్కడఁ గాలముం గడువ నీఁ దగ నాకృత వర్మసైన్యముం
దక్కఁగ నీక చెక్కి ప్రథనంబునఁ గన్ననిఁ గూల్చుకార్యముఁ
గొక్కొనసమ్ము నెమ్మదిని నీవిసుమంతయు నిల్వకుండఁగన్. 166

తే. అనుడు నరుఁ డట్ల యూఁ గాతమనుచునచోటు, వాసి సంశప్తకులపయి వాసవుండు
సురవిరోధులపైఁ బడు చొప్పదోఁప, గవిసి వారి కచ్చెరువు గాఁగఁ గలనొనర్చె 167

వ. ఇట్లు కడఁగి శరగ్రహణసంధానమోక్షంబు లెఱుంగఁబడ నట్లొక్కక్షణంబులో జన
కుండు గావించినం గాంచి సంతసించుచు నాశ్చర్యభూతచిత్తుం డగునచ్యుతుండు
హయంబుల మనచమూచయంబునం జొరఁ దోలుచు నర్జునునికిఁ బొగఁ బై
యిట్లనియె. 168

మ. అతిరౌద్రంబుగ రాజసంజ్ఞయము హాహా నట్టగా నయ్యె దు
ర్మతి మద్యోధనుకారణంబునన సుత్రామాత్మజా! చూడు మీ
తితిపైఁ గుండఁ మండితా నగములం జెన్నొందుశీర్షంబులుఁ
స్తుతిపాత్రాభరణాంచితాంగకములుం జొత్తిల్లు మొత్తంబులై. 169

సీ. స్వర్ణపృష్ఠంబులు చాపముల్ విఱిగియుఁ, దూపులతోఁ బాదుల్ దునియ లయ్యె
హేమభూషితములు తోమరమ్ములు దెగి,యును వాలుఁ బాకలు తునియ లయ్యెఁ
గలధౌతచిత్రగదలు చూర్ణితము లయ్యె, శక్త్యాయుధమ్ములు సన్నగిలియు
గజవాజియూథముల్ గడిగికొండ లయ్యెను, బొడిపొడి యై రథంబులు చెడియును

తే. మఱియుఁ గనకాతపత్రముల్ పఱియ లయ్యె,మైమఱువులెల్ల నబ్బవఱులై మసలియు
సలుగడం గల్గి యీపోలికలను రౌద్ర,మై భయంకర మై చెప్ప నయ్యె కంటె. 170

తే. చారుకుండలములు బుఱుసముదయంబు, శ్మశ్రువిలసితవదనముల్ చంద్రమండ
లంబులు గా నీరణాంగణ మమరుఁ బ్రళయ,కాలమునఁ బూడ నొప్పినాకాశమనఁగ. 171

క. పోలికల నిట్లు సేయఁగ, నిల నీకును దివమునందు నిర్దనకుఁ గా
కేఁదుఁ లగునోరుల కలవిమె, తెలియుఁ దె లోకంబు నీమతేజం బరఘూ. 172

వ. అని ప్రశంసించుచుం బోవునప్పుడు దుర్యోధనుబలంబున శంఖదుందుభినిర్ఘోషంబును భేరీపణవనిస్వనంబును రథాశ్వగజనాదంబును నానావిధాయుధపాతశబ్దంబును విని వాయువేగంబున వారువంబులం బోవ నిచ్చి యచ్చటఁ బాండ్యరాజుకోల్తల కోహాటించి సైన్యంబు నొందినభవదీయసైన్యంబుం జూచి విస్మయంబు నొందె నప్పు డప్పాండ్యమహీవల్లభుండు భల్లపాణులరల నిగ్రంథుం సైత్యేంద్రులం బోలె నీవారి నేపాలు గావించె ననిన శ్వేతరాష్ట్రుం డప్పాండ్యునివిక్రమాతిశయభావవీ ర్యప్రమాణదర్శంబుల చొప్ప సవిస్తరంబుగం జెప్పి మనిన సంజయుం డిట్లనియె నారాజేంద్రుండు సమాప్తవిద్య లైనభీష్మద్రోణకృపాశ్వత్థామకర్ణాదులు తనకు సాటి రా రనియుఁ గృష్ణార్జునులకుం దాను దీసిపోవు వాఁడ గా ననియుఁ దలంచు చుండు నట్టివాఁ డాకర్ణింపు మతం డంతకాకారంబునఁ గగ్గం దాంపడి తదీయ చతురంగబలంబు కులాలచక్రంబుం బలెఁ బరిభ్రమింపం జేసి మహావాతంబు మబ్బులం బోలెఁ దెఱలించియు హస్తుల హస్తిసకులతోడఁ గూలనేసియు నశ్వా రోహకులతోడ నశ్వంబుల నడంగించియు రథంబులు రథికసారథులతోడ నడఁగం జేసియు నాయుధజాలంబులతోడఁ గాలుమానుసులం దూలించియు నాలం బునం దఱుమ వచ్చినపుళింద ఖస బాహ్లీక నిషా ధాంధ్ర కుంతల భోజాదియోధులు నెల్లఁ ద్రెళ్ళ నేసియు గసిమసంగుచున్న వానిం జూచి యాచార్యసూనుండు సంభ్రమింప కతని మాఱొక్కని స్మితపూర్వంబు గా నిట్లనియె.

173

—♦అశ్వత్థామ పాండ్యుని సంహరింపుట♦—

సీ. పాండ్యభూమీశ్వర! ప్రఖ్యాతబలపౌరు,షాంచిత! చేతులయందు విల్లు
పూని త్రిప్పుచు దృఢముష్టి నాయతకూర్మ,క్రమోయం చుచును మేఘుమో యనంగ

శరవర్షమొలుకుచు నరుల నోర్చెడు నిన్ను, మార్కొన నేఁ గాక మానధనుఁడు
లే డన్యుఁ డొక్కఁడు నేఁ డీవు సంగము, మృగసంఘమును బోలె దగిలి తగిలి
తే. బాగములఁ దోలుచుంటి నీబహులరథను, ఘోష మెల్లెడ మ్రోసెడి భీషణ మయి
నీవు ఘోరాస్త్రములు దాల్చి నిలిచి నన్నో, కని నటిమిపోరుచూత మెక్కఁడనినఁగునొ.
వ. అనిన నోఁ గాత మఁ మలయధ్వజుం డొక్కఁ కర్ణినారాచంబున నశ్వత్థామం బ్రహరించిన నతండు నవ్వుచు మర్మభేదులు నగ్నిశిఖోపమంబులుఁ దీక్ష్ణాగ్రంబులు నగు
ప్రక్ష్వేడనంబులు దనమగతిం బరఁగించుటయుఁ బొండ్యుఁడును. 175
చ. నడుమన వాని నన్నటిని నాఁ పుల్ నిగిడించి త్రుంచియుఁ
మొడిబడఁ దొమ్మిదమ్ములను ద్రోణసుతు న్నొగిలించి నాల్గిట్ట
వడిగలవాయువంబులను నాల్గిటిఁ గూల్చియు నారి డుల్చినఁ
గడిమి గుహాన్ధ్రుండు వడిఁ గాక్ష్మక మొక్కఁడు సక్కఁ జేయుచుఁ. 176
తే. నేవకానీతరధ్వజోత్తమరథంబు, నండఁ బెంపొంది వేనవేలమ్ము లేసి
దివియు భువియును నిండింపఁ దెలిసి పాండ్యు, డతనిసూపుల్తయములయనినుతించి.
క. జతనమున వాని నన్నటిఁ, బ్రతిబాణము లేసి తునిమి బాహుబలాఢ్యుం
డతఁ డతనిచక్రరక్షలఁ శితశరములు నొవ్వ నేసి చివ్వ యొనర్చెన్. 178
క. అరికరలాఘవ మెంచుచు, గురుతనయుఁడు కార్ముకంబు గుడుసులు వాఱఁ
బరఁగించుచుఁ బర్జన్యుని, కరణిఁ శరవర్ష మెల్ల కడలం గుఱిసెన్. 179
క. నిమిదివృషభంబులఁ బూన్చిన యెనిమిదిబండ్లఁ నున్నశితశస్త్రము లా
దినమున నష్టమభాగం,బున నీసునఁ బగతు నేసి పో రొనరించెన్. 180
తే. అంతకాంతకుఁ డోయనునట్లు కినిసి, గురుసుతుఁడు పాండ్యభటులను గూల్చుచుండ
నలుక నతఁడు వాయవ్యాస్త్ర మడరఁ జేసి, ప్రదరవర్ష ము చల్లార్చి ప్రబలి యూర్చె.
సీ. అయ్యార్యునకు సైప కాచార్యతనయుఁడు, చందనాగురుసారచర్చితంబు
మలయధ్వజప్రతిమముఁ దన్మహితకేతువుఁ ద్రుంచి, నాల్గుగుఱ్ఱంబుల నీర్గఁ జేసి
సూతు నొక్కమ్మున భూతలమ్మునఁ బెట్టి, ధను వర్ధచంద్రాస్త్రమున హరించి
యరదంబు తిలలంత యగునట్లు తునిఁగించి, సర్వాయుధంబుల సమయఁ జేసి
తే. తనకు సైవస మగుపాండ్యధరణివిభునిఁ, జంప నొల్లఁడు యుద్ధేచ్ఛ పెంపుఁజేసి
కర్ణుఁ డంతటిలోఁ గరిఘటులఁ గూల్చి, పాండవానీకినుల బడల్పఁజఁగఁ జేసె. 182
వ. అంత మలయధ్వజుండును. 183
ఉ. భూరిధరాధరంబుపయిఁ బొల్చి మృగేంద్రుఁడు బొబ్బరించు నా
వారణయుద్ధకోవిదుఁడు వారణరాజము నెక్కి కొల్చుచుఁ

నారసముల్ నిగిడ్చుచు ఘనం బగుతోమర మొండు ద్రౌణిపై
బోరన నేసి చచ్చితివి పొ మ్మని యార్చె ఘనస్వనమ్మునన్. 184

తే. తోమరం బగ్నికీల నా వ్యోమముసను,మండుచునుబోయిమణిమాల్యహారకాంచి
కాంచితం బగుద్రాణశ్రీవిభూషణము, దాకి పడ నేసె వడిగ జూర్ణీకరించి. 185

మత్త. తోడుకఁ ద్రొక్కినఁ బాముకైవడి ద్రోణపుత్రుఁడు క్రుద్ధుఁ డై
పోకు పో కని కాలదండముఁ బోనిమేటిశరంబులన్
వీఁకమైఁ బదునాల్గు గైకొని స్రుక్కఁ నేసి నిటఁ నేన్గుకా
ళ్కాకరంబును మూఁట భూపతి హస్తయుగ్మము శీర్షమున్. 186

క. మిగిలిననాఱుశరంబుల, నగపడురాజానుచరుల నాస్యాళి దొరలం
దెగ నేసె వీరలోకము, పొగడం తద్బలము లెల్లఁ బాంగతి పాఱన్. 187

సీ. అపు డిలంకృతపాండ్యహస్తముల్ తెగి పడఁ, దార్ష్ట్యహాటోరగధ్వయ మనంగఁ
గుండలాంచితగండమండితాసన మొప్పెనవని విశాఖునుత్యాజ్ఞ హసఁగ
నాలుగండ్రక లయి హార్దయ నాలుగఁ, ఖండంబు లై మహీమండలపతి
దండాధిదశ వైపతిము పురోడాశము, విభుడుపఁడ బడినట్లు పెలయ నయ్యె

తే. దానమున కొత్తయినపాండ్యధరణీవిభుఁడు,శాంతుఁ డయినంత రారాజు నరగవచ్చి
బలిజయమునాఁడు హరి సంద్రుపగిది గనుకకు,మాపుఁ బూనంచె నెంతయు గౌరవమునఁ.

వ. అట్లు పాండ్యపల్లభుండు వ్రేళ్ళినపదంబడి వాసుదేవప్రుము పాండవపాంచాలబలంబు
లెల్లఁ గృష్ణాశ్వత్థామలచే నోటువడి పాటి దప్పనున్న వని విన్వన్నసకుం జెప్పు
యప్పు డతిభయంబున రథంబు దోలుటయు నట సూతపుత్రపురస్సరు లయిన
మనవారికిని భమసేనపురస్సరు లైనవారికిని ధను ర్బాణఖడ్గ ఘనపరిఘ పట్టస ముసల
ముద్గర పరశ్వధ గదా ప్రాస కుంత బిందివాలకరవా లాంకుశ కశాది సాధనంబు
లంజేసి యమరాక్షవివర్ధనం బైనఘోరసంగ్రామం బయ్యె నయ్యెడ వీరయోధసిం
హనాదంబులును శంఖనినాదంబులును జ్యాశబ్దఘోషణంబులును నేమినిస్వనంబులును
నానావిధాయుధసంపాతధ్వానంబును గుంజరబృంహితారవంబులును తరంగిత
మతరవంబులు నోక్కటి యై యక్కటిల్లి దిక్కటంబులు బుక్కటిల్లె నట్టిసంకుల
మునందున నిర్ణం యుదీర్ణరోషదీపితులు హై రథరథ్యసూత పత్తిపుంతోడం గూడి
నేవురం బదునేవురం గా బొంచాలరథికులం గూల వేసి చుట్టుముట్టి బిట్టేయు
పాండవసైనికుల గండడంచి మృగరాజుబు మృగగణంబులం బోలెఁ బైకొనుచవ్వం
బడరించియు శిరంబులు దతిగియు మైమలువు లఱనఱులు చేసియుఁ జాపంబు
లాపుమాపియు గజరాజంబుకమలాకరంబువలెఁ దన్సైన్యంబుఁ బైన్యంబునొండొరులఁ

గించి భీభత్సంబు గావించిన నవి యెల్ల నొల్లఁ బోయి వెఱచఱచిపఱచె నంత ధృష్ట
మ్నసాత్యకులును నకులసహదేవులును ద్రౌపదేయులును గగ్గనిసయిం గవిసి కసిమ
సంగుచున్నం గని మనబలంగంబులును వారి మాఱుకొని మాఱుమనంగె సప్త
దుభయసైనికులు ననోన్యంబునుం బొదివి పోరి పోరి నెత్తురులు గాఁ నేలం గూలి
రపుడు పుడమిం బడినసితంబులును దెగిసితలలును దునఁగినగొడుగులును
గడికండలైనశుండాదండంబులును విశీర్ణంబు లైన స్యందనంబులును విదీర్ణంబు
లైనతురంగాంగంబులునుం గలిగి సంగరాంగణంబు భీభత్సం బై భయం
కరం బయ్యె నయ్యెడ దుర్యోధనవోదితు లగుసంగ వంగ కలింగ పుండ్ర మాగధ
తామ్రలిప్తక మేఖల కోసల మద్ర దశార్ణ నిషధ ప్రాచ్య దాక్షిణాత్య ప్రముఖ
గజయోధు లాయోధనలంపటు లై ధృష్టద్యుమ్ననిపై నడరి శరవర్షంబు నిగిడించి
ముంచుచుఁ దమతమగజంబులం గొల్పుటయు నప్పార్షతుండు గిరినిభంబు లగు
నయ్యిభంబుల నడుమ మేఘుడాలంబరివృతుం డగుదివాకరునికరణి నెనరి యొక్కొ
క్కదానిం బదింట నాఱిట నెనిమిదింట బిట్టసి మట్టుపెట్టుచున్నంత నకులసహదే
వులును ద్రౌపదేయులును బ్రభద్రకులును సాత్యకిశిఖండిచేకితానులు నయ్యేనుం
గులం దాకి వీకం జూపుచుండ మ్లేచ్ఛప్రేషితంబు లగునమ్మాతంగంబు లరిబలం
బులం జతురంగంబులఁ గాల్చి జాసియుఁ జేతుల నేసియుఁ గొమ్ములఁ గ్రుమ్మియు
భీకరాకారంబు లయ్యెనయ్యవసరంబున. 189

సీ. సాత్యకి తనచక్ర కృత్యం బొనరఁ జేసి, సంగునేనికఁ గూల్చి సంతలోన
నుర్వికి లంఘించి నుంకించుసంగుని, యురము వ్రయ్యలు సేసె నురుశరమున
సహదేవుఁ డెదుటఁ బ్రచండతం దగుపుత్రు, శుండాలమును మూఁట గండడంచె
నతనిపైఁ నంగరాజాత్మజుం డడరిన, నకులుండు తమ్ముని సముఁ డాగి

తే. వానిపైఁ గాలదండముఁ బోనిమూఁడు, నారసంబుల నిగిడించి నాగముపయి
శరశతం బుడరింప నబ్బిగదుమగఁడు, తోన నిడె నూట యెనిమిదితోమరములు. 190

క. అలుకన్ నకులుఁడు తోమర, ములు నొకఁ డొక్కండు మూఁడుముక్కలు గా స
మ్మలి నఱకి వానిశిరములఁ, జలమునఁ దెగ నేసె నర్ధచంద్రాస్త్రమునన్. 191

వ. అట్లుహస్తిశిరోవిశాదుం డగుసంగపుత్రుండు మాతంగంబుతోడ నేలం గూలినతఁ
గని సంగవంగమేఖలోత్కలతామ్రలిప్తు లొక్కపెట్టఁ చెలరేఁగి గజయూథంబుతో
నకులుం జుట్టుముట్టి చిట్టియుటయు వానిమమను జడధరంబులం గప్పినడినభాస్క
రునిభ భాసిల్లునకులుం జూచి పాండవపాంచాలసోమకు లెదరించి తోమరసహ
స్రంబులతో శరవర్షం బడరించి కుంభంబులు నగళించి మర్మంబులు చించి తుండం

ములు గండరించి యనేకపానీకంబులఁ జీకాకుపఱచుచున్నంత సహదేవుం డఱువది నాలుగు వాలమ్ముల శుండాలాష్టకంబు సాదులపైఁ గూల నేసె నంత నకులుం డును దక్కటివారునుబాంచాలస్రభద్రకసైన్యంబులతోడుపాటున శరపరంపరలంజేసి వజ్రపాతంబున నచలంబులం బోలెఁ గూలనేసె భిన్నకూలం బైనప్రవాహంబు వోలె నీసేనం గలంచి మించిసపరాక్రంబునఁ గర్ణుం గదియ నరిగి రంత. 192

—♦దుశ్శాసనుఁడు సహదేవునితోఁ బోరి మూర్ఛిల్లుట.♦—

మ. భవదీయాత్మజవాహినిన్ గినుకమై బాణాగ్నిపా ల్సేయుపీ
రవరేణ్యున్ సహదేవునిన్ సయిప కుగ్రంపశ్యుఁ డై నీదురౌ
డవపుత్రుండు మహారథుల్ గని మృగేంద్రధ్వానముం జేయుచో
గవియన్ వచ్చి శరత్రయంబునను వక్షం బాడ వేసెన్ వడిన్. 193

ఉ. పాండవుఁ డంత డెబ్బదినవప్రదరంబుల దుస్సహేనునిన్
గండడఁగించి మూఁ డయినకాండముల న్నొగిలించె సూతు నా
తండును వాని వి ల్విఱిచి తద్భుజయుగ్మము భాహుమధ్యమున్
గండలతోడి నె త్తురుల గంటఁ ద్రిసప్తతిసాయకమ్ములన్. 194

ఉత్సాహము. మూర్ఖిసిన్నకొడుకు కిటుక మానసమున కెక్కఁగా
నద్రిధీరుఁ డగుచు ఖడ్గ మట్టె త్రిప్పి రయి
ర్నిద్రశక్తి నది తదీయ నిభృతధనువుఁ ద్రుంచియున్
మూర్ధ లేనిరవముతోడ మహిం బడన్ బొజుం గనన్. 195

సీ. సహదేవుఁ డొండొక్కచాపంబుఁ గొని దుస్స, సేనునిపై నొక్కశితశరంబు
వాఱంగ నేయుఁడు ప్రభ్వనుజుఁడు దాని, ఖడ్గంబునన్ రెండు గా నొనర్చి
ఖడ్గంబు విసరియు గాస్మకంబుం గొని, శర మొక్కఁ డరిమోయుసమయమందుఁ
బొండవుఁ డవ్వాలు పఱియలు గావించె, నప్పుచు మేల్వాఁకు నారసముల

ఆ. నంత నీకుమారుఁ డఱువదినాలుగు, వాలుగోల లతని పాల నేయ
నతఁడు నొక్కఁ డొకఁడు నైదేసితూపులఁ, ద్రుంచి వైచెఁ బెక్కుతూపు లవల. 196

శా. ఆవాలస్ఫులి నొక్కఁ డొక్కఁడును మూఁ డౌనాఁడినాటంపులన్
బోవఁ జేసి సభంబు ప్రేమ మున నప్పుల్ పుట్టఁగ నిట్లనే మూ
ద్రీవామాత్మజు నొవ్వఁ జేసి నవపత్రిశ్రేణిఁ దత్సారథిన్
బ్రోవిణ్యంబున నేసి నీసుతుఁడు గర్వస్ఫూర్తి వర్తించినన్. 197

శా. క్రుద్ధుం డై సహదేవుఁ డంతకసమక్రూరాశుగం బొక్కఁ డొ
ట్టి ధ్వజమున్ [illegible]

య్యిధ్వాక్షుబు తదీయకంకటము నెంతే వ్రచ్చి లోఁ బొచ్చి హృ
న్నిద్ధం లై చెలివచ్చి దూఁకె ధరణిం నిర్మీకముం బో మనన్. 198

తే. దాన దుశ్శాసనుఁడు మూర్ఛలోన మునుఁగ, నరసి సూతుఁడు తద్రథ మనికి నవులఁ
గాఁగఁ దోలెఁ బొండపుఁడును గౌరవబు, మును మఱించెఁ బిపీలికపుటము నట్లు.

—♦కర్ణుండు సమరుని విచ్ఛిం ంచి యసహనంబు.♦—

వ. అంతఁ గర్ణుం డుదీర్ణకోపదీపితుం డై తనమూఁకం దలుముచున్ననకులుం డాఁకుఁదెం
చుటయు నాతండు నవ్వుచు నవైక్యకర్తనున కిట్లనియె. 200

మ. చిరకాలంబున కిట్లు చైవము ననుం జెల్వార వీక్షించె నో
దురితాత్మా! యిటు లీపు గన్నుఁగవకుం దోపంగ నై నిల్వ న
న్నపుదారక గవియంగ రమ్మనికి నీపై తన్న మూఁబంబ వి
క్కుఁబిరాపిటితి కియ్యనర్థమున ంచోరాహవప్రౌఢకా. 201

ఉ. ఇంతలు పుట్టు నీవలఁ నిట్టిఖలు న్నిను నాఁటఁబుచ్చి ని
దంతకుఁ గొల్వఁ బుచ్చి కలహంబున నేఁ గృతకృత్యుఁ నై నిజ
స్వాంతము నేచుతాపమును బాపుకొనం దలపోసి యుంటి నా
నెంతయు నంతసంచుచు దినేశ్వరసూనుఁడు వాని కిట్లనున్. 202

మ. నవమృత్యం బియ్యది రాచబిడ్డ కటుపై శస్త్రాస్త్రవిద్ధ్వంస్ మ
దిం న్నై వచ్చగఁ బంచె ని ట్లనుటకుఁ మూఁబోంట్లు నీపె రుషం
బది పీక్షింతురఁ గాని ని న్నిఁక మ రి మ్మ ట్లిపు గావింప చె
ప్పదు పే నొప్పుఁడ జేర్చకోరు ఘను లెప్డుం దార ము న్మున్నగన్. 203

వ. శక్తి గల దేని నిపు నాతోడం బోరు మేను నీవచ్చి బుడిగించెద నని పలికి కర్ణుండు.

సీ. నకులు డొబ్బదిమూఁడు నారసంబులు నేయ, నతఁడు నాతని నశీతిశితశరముల
నో నేయుటయు సంగభూనాథుఁ డతనివిల్, విఱిచి శిలాశితవిశిఖములును
మూఁడుపదులఁ మేను గాఁడ నేయుటయును, మాద్రీసుతుం డొండుమహితధనువు
నైకొని యిర్వదికాండంబులం గర్ణు, నొంచి సారథి మూఁట నొగులఁ జేసి

తే. యుకసంహర్త్రము నైచి కాల్మికముదునిసి, మూఁడుసూఁటులసాయకముల నిగిడ్చి
జూప అచ్చెరుపడ సూతసుతుఁడు నంత, నం ండు వి ల్లెత్తి కోపంబు యుండుకొనఁగ.

చ. నకులుని జత్రుదేశమున నాఁ టె శిలాశితతీక్ష్ణబాణపం
చక మతఁ డర్క—నందనుని సాయకసప్తకవిద్ధుఁ జేసి కొం
చక మఱియుం దదీయ మగుచాపము కోపును ద్రుంచె ద్రుంచినన్
ఒకమక నొంద కంగఁటి దేకుప నేఁ డాకకాల్మికంబుగన్. 206

తే. మాద్రిసందనునరదంబు మర్ణతతి, ముసుఁగు పట్టి నొంతలోఁ గసిమసంగి
పాండవుఁడు కర్ణశరములఁ జొండివైచి, వేనవేలుశరమ్ములు పూని నిచె. 207

శా. ఆమాద్రేయునిమార్గణంబు లవి వ్యోమావాప్తఖద్యోతసం
స్తోమం బట్లు పతంగసంఘ మటు తోడ్తోఁ బాఱుక్రేంచంబుల
ట్లామై బర్వి దవాకరద్యుతుల నూయం జేసి పై నాడునేప్రాణికిన్
భూమిం జేరఁగ మార్గ మీక దశమై పొల్చారె నప్పోరునన్. 208

వ. అయ్యవసరంబున నయోధ్యవరు లిద్దఱును గాసూర్య లనం గ్రాలుచు బాణజాల మ్మొండొరులపులు ప్రయోగించుకొనుచున్నంతఁ గర్ణబాణవహ్యమాను లగుసోమకు లును నకులబాణహన్యమాను లగుకౌరవులును నాతనున్న వారిదంబులతెఱంగునం దెఱలి బాణపాతదూరంబు గొలంగఁ బాఱి వారిపోరు చూచుచుండి రప్పు డప్పరు షసింహులు దివ్యాస్త్ర శేణంబు నెఱపుచు శరనికరంబులం బరస్పరంబు గప్పికొ నుచు ఘనాఘనచ్ఛన్నమాను లగుసూర్యచంద్రమసులచందంబునం బొలుపొంది రాక్రందునఁ గర్ణుం డుద్విగ్నుఁ డోపదీపుత్రుఁడై ఘోరాకారంబునం బేర్చి వేనవేలుశర ములఁ గుప్పిన నొప్పి యెఱుంగ కప్పాండునందనుండు గండపాటయు నధిరథాత్మజుం డధికక్రోధంబున నలంచినవ్వు నవ్వి. 209

చ. ఏలు విఱుగంగ నేసి రథసేతుల సూతునితోఁ బడఁదోలి యా
ర్ణిలయము నొందఁ జేసి ధరణిం బడఁ ద్రోసి సితంబు స్యందనం
బలఁతి యలంతి తున్కలుగ నై చెడిపోవఁగఁ జేసి చక్రర
క్షులఁ దెగఁ గోసి యై మఱువ చూర్ణమ యై పడరాసి యాసునన్. 210

వ. వెనంగుచున్నంత మాద్రేయుండును. 211

మ. విరథుం డై డిగి క్రిందికిం బరిఘమున్ వేఁ బూని రా దానినిఁ
హరిదశ్వాత్మజుఁ డింతలింతలుగఁ జేయఁ ఖడ్గంబులన్
గరిమం దాల్చిన వానినిం దునిమి వేఱొక్క వ్యాయుధుం జేసి యుం
గరుణంజేసి వసింపఁ డమ్మె నకులుం గర్ణుం డుదీర్ణప్రభన్. 212

క. బలవంతుండు కృతాస్త్రుం, డలఘుపరాక్రముఁడు కర్ణుఁ డటు చేయఁడు వ్యా
కులచిత్తుఁడగుచు నకులుఁడు, జలముం దిగఁద్రావి పఱచె సడి కోర్చి వడిన్. 213

తే. పఱచినం బోవనీయక నడి నెనుకొని, సూతజుఁడు సజ్యచాపము నాతనిమెడఁ
దగిలిచి హసించె నతఁ డడ్డు తగిలె గగన,మందుఁ బరినేసవ్యుఁడు డగునబ్జుఁడట్లు. 214

వ. అప్పు డప్పాండుపుత్రుం దిలకించి సూతపుత్రుం డి ట్లనియె. 215

చ. పలికితి రిత్తపల్కు లొకపాటిగ నెంచుచు మేటి యోలె నై

తెలియఁగ వచ్చి నే యితనిదివ్యశరంబులవేఁడి యంతయుఁ
బలుకుము మాత మిడ్డు మునుపల్కినయట్లు ప్రహ్లాదచిత్తతం
గలిగి తలంకఁ బోక భుజగర్వ మపర్వము గాఁగఁ జూపుచున్. 216

వ. అని మఱియును. 217

చ. సదృశులతోడఁ బోసుకొన సమ్మతిసేయుదు గాని యెప్పుడున్
గదనములన్ మహీంద్రులగుఁ గౌరవచంద్రులతోడఁ బోర్కొనన్
మది యెనరింపఁ బోకు మది మాటలఁ దీరదు మేటిసిగ్గునన్
గదురక యింటి కేగు మఁట కా దనఁ గృష్ణులచెంత కేగుమా. 218

వ. అని యుల్లసం బొడి కర్ణుండు కుంతీవాక్యంబు స్మరించుచుం గైవసం బైనను వానిం
జంప నొల్లక విడిచిపుచ్చె నతండును క్రీడాభరంబున విన్నఁబోవుచుం బోయి
యుధిష్ఠిరు నరవం బెక్కి కుంభనికుంభీనసంబు చందంబునం గుందుచు పెట్ట
నిట్టూర్పు నిగిడించు చుండెఁ గర్ణుండు నట్లు నకులుం జయించి చంద్రహాయవిరాజితం
బగుశతాంగం బధిష్ఠించి పాంచాలవాహినిం దతీయం జొచ్చి విచ్చలవిడి విహరించు
నప్పట్టపవలింట. 219

సీ. తుండముల్ గండముల్ తుండె తుండెము లైన, గుంభినిం గూలినకుంభిచయము
మోరలుం గాళ్ళును ముక్క ముక్కలు గాఁగ, సాదులతోఁ గూలుసైంధవములు
చక్రంబు లిరుసు లచ్ఛిన్నజంబులు తునా, తునియ లైనం గ్రాలుఘనరథములు
కాలునేతులు తలల్ గండ్రికలై పోవ, మహిఁ దొరం గినకాలుమానుసులును

తే. గుప్ప తిప్పలు గాఁ గల్గి ఘోర మగుచు, సంగరక్షితి గన నయ్యె సాంద్రరక్త
సాగరము నాఁగ సృంజయసైన్యసమితిఁ, జొచ్చి శస్త్రాస్త్రములచేర్మిఁ జూపునపుడు.

వ. అట్లు మధ్యందినమార్తాండునిమూర్తి ననుకరించి విజృంభించుమార్తాండనందను
స్యందనంబుచక్కిం గాలు నిలువం ద్రొక్కఁ జాలక హతశేషులు యథాయథ లై
విఱిగి వాఁటి రట్టియెడ మనమూఁకలం దోలునీపుత్రుం డగుయుయుత్సుం బాఁకియు
లూకుండు నిలు నిలు మని యదలించి ప్రదరంబులు ప్రయోగించుటయు నతండును.

క. శితధారం బగుకొండొక,ప్రతి లేనిపతత్రి సుబల పౌత్రుని నేసెన్
శతమన్యుఁడు శతకోటిం, బ్రతిపక్షుం డగుచు నెమరుబలునిం బోలెన్. 222

సీ. క్రుద్ధుఁ డై శకునిపుత్రుండు వైశ్యాపుత్ర, కుని వి ల్లొకటూరప్రమునను దునిమెఁ
దునిమిన నతఁడొండు ధను వెత్తియఱువది, ఘనశరంబుల నులూకుని నొగిల్చి
సూతుని మూఁడింట స్రుక్కఁ జేయుటయు నా,శాకుని వింశతిసాయకముల
నీసుతు నో నేసి భాసురధ్వజయష్టి, వెడఁదవాయమ్మున వీఁగ నేసె.

తే. దాన నలిగి యయుత్సుఁ డామానధనుని, వక్షమున నైదుతూపులు వైచుటయు శ
కునిసుతుఁడు వాని సూతుని గొంతుఁ గోసి, వంతు మీఱి రథ్యంబుల వడిగ దునిమి.

ఉ. ఏ డగువాఁడినారసము లేడ్తెఱఁ జూపుచు నీకుమారుమై
గాఁడఁగ నేయ నాతఁ డధికత్వరఁ బాఱి రథాంతరంబుతోఁ
గూడుకొనెన్ జయంబుఁ గొని కోరిక లీరిక లెత్త నత్తఱిన్
గూడినసన్నఁజయ్యశుకుఁ డుగ్ఘ్ను లూకుఁ డలోకుఁ డై చనెన్. 224

వ. అంతలో నీపుత్రుండు స్రుక్కకర్ముండు నకులపుత్రు డగుశతానీకుం దాఁకి. 225

తే. సూతునిన్ వీతుఁబంద్రుం చెఱుచుచుఁ, నకులసుతుఁడక్కుఱ్ఱఁ డగుచునయ్యరదమంద
నిలిచి గద వైవ నది వడి నీసుతురథ,తురగసారథులం గూల్చి ధరణి బడిసె 226

వ. ఇట్లక్కుఱవీరు లిరుప్రగును విరథు లై యొండొరుం జూచుకొనుచుఁ బోరికిం గాక
లోఁగి పోయి నీకొడుకు వివింశురథంబును శతానీకుఁడు ప్రతివింధ్యురథంబు
నెక్కి రన్వా సాబలుండు సుశర్మ నతిని నిశితశరంబులు నిగిడించుటయు
నాభీమనందనుండు ప్రవాహవేగంబునకుఁ బర్వకాలానలె. జలిపక శతనక్రుల్
కత్యంతశాస్త్రవు డైనవాని నసేకశతసహస్రసాయకంబులం గప్పె నన్నపుడు. 227

చ. శకునియుఁ దచ్ఛరావళులు జర్జరితంబులు గాఁగఁ గ్రుచ్చి కొం
చక సుశర్మమేనున నిశాతశరవ్రయము న్నిగిడ్చి సో
టకములు సూతకేతువ్ర ఁటుం దిగ్ ఁబంతలు గా నొనర్చి సా
యకమయు లోదపీకుహర మాంతయు నింపె జనుల్ నుతింపఁగన్. 228

మ. హతరథ్యుం డగుటన్ వృకోదరసుతుం డాస్యంబనం బీఁగి భూ
గతుఁ డై కాస్మకము గ్రహించి ప్రదరౌఘుఁబాం బ్రయోగించి సం
తతరీతిన్ సుబలాత్మజన్మరథముల్ దర్పించి రాకుండు
ట్లతివేగంబునఁ గప్పెఁ గప్పిన నతం డత్యంతరోషంబునన్. 229

క. అరదము దాఁకక మున్నా,శరములఁ జక్కాఁడి పోరు సల్పుచునుండన్
ధర నిలిచి రథి నెదిర్చెను,వికుదుం గని మెచ్చి చెల్లు వీకులు వేల్పుల్. 230

తే. అంత సాబలుఁ డతనిశరాసనంబు, దూణములుభల్లములఁజేసి త్రుంప భీము
కొడుకు గజదంతపుంబిడి నడలువాలు,వెఱికి త్రిస్వచు నార్చె లో వెఱవ బగరు.

వ. శిక్షాబలసమన్వితుం డగుసుతసోముండు ఖడ్గహస్తుం డై భ్రాంత ముద్భ్రాంత
మావిద్ధ మాప్లుతము స్వతము సంపాతము సముదీర్ణము లోనగుచతుర్దశమార్గంబులం
జరించుచుఁ గాలదండోపమం బగుకరవాలంబున సాబలాశరపరంపరలఁ దెఱలించుచు
గరుడరయంబున మండలాకార్ధగతులం జూపుచున్నంత నీమఱంది విక్రమించి. 232

క. సుతసోముచేత నాడెడు,శితఖడ్గము రెండు గాఁగఁ జేయుడు నతఁడం
చితరీతి నెగిచి కరతల,గతశకలము విసరి వాని కయివిలు విఱిచెన్. 233

వ. ఇట్లుచేసి సుతసోముండు పోయి శ్రుతకీర్తి తే రెక్కి సొబలుండు నొండుకోదండముఁ
గొని పాండవానీకినిపయి నురవడించి భండనంబు గావించె నంత శారద్వతుండును
ధృష్టద్యుమ్నుపయిం గవిసి సింహంబు శరభంబునుం బోలె శరపరంపరల బాదివిన
నతం డొక్కఁ డైనం గదలనేరకున్నం గని సర్వభూతములు నతని హతునకాఁ
దలంచె నంత నయ్యభ్యామర్దంబునం గలఘనుర్ధరు లెల్లరును. 234

—♦ ధృష్టద్యుమ్నుఁడు కృపాచార్యునితోఁ దలపడి యోడుట ♦—

శా. ద్రోణాచార్యవధంబున న్నిగుల సంక్రుద్ధాత్ముఁ డీగౌతమ
శ్రోణీనిర్జగుఁ డస్త్రవిద్వరుఁ డనిం గోదండపాండిత్యముల్
రాణింపం బొనరించుఁ బొర్వుతున కీబ్రాహ్మణ్యతేజంబునం
బ్రాణాపాయము దప్పఁ గాక బలముల్ స్వస్థిం బ్రనర్థిల్లుకన్. 235

ఉ. అంతకసన్నిభం బగుభయంకరహేమరథోడ నేడు సు
ర్దాంతదురంతవిక్రమధురంధరుఁ డై పయికొన్నయెల్లరన్
గంతు గొనంగఁ జేయుఁ జులుకన్ గురుమార్గము వట్టి యీకృపుం
డెంతకు నైనఁ జాలు ధ్వజనీశుఁడు దా వెనుదీయ నట్లగున్. 236

వ. అని పలుకుచున్నంత శారద్వతుండు క్రోధంబున నిట్టూర్పు నిగిడించి ధృష్టద్యుమ్నుని
సర్వమర్మ్మాబులును నిశాతసాయకసంచయంబుల నించి నొంచుటయు నతండు
చెయ్యి దక్కి మోహనశంబునం గర్తవ్యం బెఱుంగక మిన్నకుండె నయ్యవసరం
బున సూతుం డాతనిక్షేమం బడిగి యిట్లనియె. 237

చ. వ్యసనము లిట్టి వెన్నఁడును నాహవభూముల నీదుపాల నై
పొసఁగుట చూచి నే నెఱుఁగఁ బూరుషసింహమ వైవయోగ మి
ట్లసదృశ మై యెసంగు నన నేఁ గృపునమ్ములు మర్మభేదు లై
వెనఁ బడుచుండె నీద్విజనివిక్రమ మెన్న నవక్ర మయ్యెడిన్. 238

క. ఈతఁ డసాధ్యుం డని నా,చేతంబునఁ బోలఁ దోచెఁ జెచ్చెర రథ మీ
పాతమునకుఁ దొలఁగించుట, నీతి యనం బొర్వుతుండు నెఱి చెడ ననియెన్. 239

చ. వివశత నొందె నామనము స్వేదజలంబులు జాలు వాఱె మై
నవిరళరోమహర్షనివహం బగుదెంచెఁ జలాచలత్వముం
దనరులుకొన్నె ద్విజన్మునకు దవ్వు తొలంగుట లెస్స యందు నీ
వవు ననఁ దోలు మర్వముల నర్జును చెంతకొ భీము చెంతికో. 240

వ. అనుటయు నాసూతుండు. 241

ఉ. వాజుల వేగిరించుచును వాయుతనూద్భవుఁ డేచి నీచమూ
రాజి నడంచు చోటి కతిరంహగతిం జనఁ దోలెఁ దేరు ఘో
రాజిఁ బొనర్చుచుం గృపుఁ డహంకృతిఁ మీఱఁగ శంఖ మెత్తుచున్
రోజుచు వెన్నడించి బహురోపముల న్నొగిలించెఁ బార్షతున్. 242

—♦ శిఖండి కృతవర్మతోఁ బోరి మూర్ఛితుం డగుట ♦—

ఆ. అంత భీష్మమృత్యు వగుశిఖండినిఁ గృత,వర్మఁ డొగిఁ బాణవర్ష మొలుక
సలుక ద్రుపదసుతుఁడు హార్దిక్యుజత్రుదే,శమున నిచెఁ నైమ సాయకములు. 243

ఉ. ఆతఁడు క్రుద్ధుఁ డై యఱువదాశుగముల్ ద్రుపదాత్మజన్మునై
నాతతి నేసి కేతన మొకమ్మునఁ ద్రెంచి హసించెఁ జేడియున్
జేత గ్రహించి లి ల్లోకఁడు చిత్తము మెత్తన గామి నవ్వి వి
ఖ్యాతము లైనతొంబదిమహోంబకముల్ నిగిడించె వానిపైఁ. 244

క. అవి మెల్లఁ హృదికాన్వయ,భవువర్మము దాఁకి మిట్లిపడి విశిఖము లై
భువి నైనఁ గని శిఖండియు, జవమునఁ దద్ధనువు దునిసి శాశరమునఁ. 245

ఆ. భగ్నశృంగ మైనభద్రపృషతు మోలె, భిన్నధనువు హైనన్యగ్నిరుని
భుజములందు వడుపుగ నతితీక్ష్ణశాత,సాయకములు నిచెఁ సరభసమున. 246

సీ. కుంభవక్త్రముకుండి ప్రమ్మరించినయట్లు, కృతవర్మమే నెల్ల తెఱఁగ మొరికె
నలుక నాతఁడు రుధిరాప్లుతగాత్రుఁ డై, వర్షాక్షైగరికఁ బర్వతంబు
పగిది భాసిలి సహా బాణబాణాసన, మొండొక్కఁ డుంద సమున్నతుఁ డయి
కదిసి ద్రుపదసూతి స్కంద దేశమ్మున, మేటిబాణగణమ్ము నాటుటయును

తే. దాన నాభీష్మ విద్వేషి జానుమాత్రె, శాఖ లుపశాఖలును గ్రిగ్గి నవనిఁ బడ్డ
నర్జనీయ మైనవిశాలధరణీరుహము,పొలుపు చూఁడ కర్ణుఁ డోడఁ దోఁచె. 247

వ. ఇట్లు వారిరువురునుం బరస్పరప్రహారంబులు నొచ్చియు రుధిరంబు వెలిఁగ్రిచ్చియుఁ
గొమ్ములం గ్రమ్ములాడుమహోక్షంబులచందంబునం బొంగడి యుతరేతరధాభి
కాంక్షులై రణంబు వివిధమండలాదిప్రచారంబు గలిగించుచున్నంత హార్దిక్యుండు
గనుఁగొనిగిలి. 248

ఉ. ఎంచి శరంబు లేడుపదు లేకముఖంబుగఁ జేసి యేసియు
గాంచనపుంఖదీపితము కాలభుజంగమసన్నిభంబు నై
మించినసాయకం బొకఁ డమేయపరాక్రమ మేర్పడంగ సం
ధించి శిఖండిపై విసరె ద్విష్టున మెల్లను దల్లడిల్లఁగన్. 249

తే. తాఁకుపెల్లున మూర్ఛిల్లి ద్రౌపదీస,హోదరుఁడు కేతుదండము నూఁతగొనుడుఁ
దేరు సారథి తోలఁగించే బోరి కెడగ,నవల హార్దిక్యుఁ డరిసేన నఱిమె తఱిమె.250

వ. అయ్యవసరంబున సవ్యసాచి కోపారుణితలోచనుం డై యేచి వినుచూలి తూల రాశిం బోలె మనమూఁకలం దూలించి తెఱలించుచున్నం గని త్రిగర్తేశ్వరుం డైన సుశర్మ త్రిగర్త శిబి కౌరవ సాల్వ సంశప్తక నారాయణగోపాలబలంబులతో సత్య సేన చిత్రసేన చంద్రదేవ మిత్రదేవ సుతంజయ సౌశ్రుతి మిత్రవర్మ సుశర్మ వసుధర్మ సువర్మ లనుతమ్ములుం దనయులుం దోడు సూప నాక్రీడిం దాఁకి వీఁక మెయి శరపరంపరలం బరఁగించుచు మించి పోరు గావించె నాసంచునం గొంచ కర్జునుండు ప్రయోగించిన సాయకసంచయంబునఁ ద్రిగర్తసైనికులు సాగరంబునం జొచ్చుప్రవాహంబులతెఱంగున నడంగియు గరుడుం గన్నపన్నగంబులఁ బోలెన్ను న మడంగియు మహాగ్నిం బడుమిడుతలచందంబున బాడవడంగియుం బోవుచున్నం గని కనలి సత్యసేనుండు మూఁడును మిత్రదేవుం డటువదిమూఁడును జంద్రసేనుం డేడును మిత్రవర్మ డెబ్బదిమూఁడును సౌశ్రుతి యేఁబదిమూఁడును శత్రుంజయుం డిరువదియును సుశర్మ తొమ్మిదియు శరమ్ములం బరఁగించి నొంచుటయు నట్టనుండును సౌశ్రుతి నేడింటను సత్యసేను మూఁడింటను శత్రుంజయు నిరువదింటను జంద్రదేవు నెని మిదింటను మిత్రదేవు నూఁటింటను శ్రుతసేను మూఁడింటను మిత్రవర్మం దొమ్మి దింటను సుశర్మ నెన్మిదింటను నో నేసి యంతఁ బాతంబున. 251

సీ. శత్రుంజయుని శరసాయకంబులఁ గూల్చి సౌశ్రుతిఁ బరిమార్చి సరభసమునఁ
జంద్రదేవుని గుమఱియమునకుఁ బుచ్చి,మిగిలినవారలు మిగులఁ రేఁగ
పై బడఁ గని వారి వరుస నందఱను నై,దేసితూపుల నొవ్వ నేసి నంత
సత్యదేవుఁడు క్రోధసంరక్తనేత్రుఁ డై, వాసుదేవునిగుఱి చేసి చూచి

తే. హేమదండము నాయసతోమరంబు, విసరి సింహనాదము చేసె వెస నది హరి
సవ్యబాహువు పైఁ బడి చాలు నొంచి, యిరుకుఁ గంటిలోఁ బ్రవేశించె వసుధ. 252

ఉ. తోమరవాత వేగమునఁ దోయరుహాక్షునిచేతిశఙ్ఖముల్
హేమమయాస్త్రతోదము నొకించుక జాడిపడ్డ ధనంజయుం
డామెయిఁ గాంచి క్రోధకలితాననుఁ డై హరిదక్కు నెమ్మొగం
బై మధుసూదనా! పఱపు మశ్వములం గొన సత్యసేనునిన్. 253

క. అనవుడు నవ్వఁ గా కసి హరి, ముసికోల మఱొండు పట్టి మునుబడువాఁగెల్
గొని సత్యసేనురథమును, గనునంగటిలోనఁ దరియఁ గడపె రథమ్మున్. 254

చ. నగుఁడును సత్యసేనుపయి నాగసముల్ నిగిడించి నొంచి శ

చ్చిరము సు కుండలాంచితము చెచ్చెరఁ గాయమునుండి వేఱు సై
ధరఁ బడఁ జేసి భూరిశరధారల కర్గము గాఁగ మిత్ర ప
ర్మ్మరథకుటుంబినిం జలిపి మచ్చర మెచ్చఁగ మెచ్చి క్రచ్చఱన్. 255

ఆ. గణము లగుచు నడరి కవిసినసంశప్తకులను వేలకొలఁదిఁ గూల నేసి
రజతపుంఖ మగుపురప్రమునఁ మిత్ర, సేనభూమివిభుని శరముఁ దునిమి. 256

క. వడి గలనారస మొక్కఁడు, కడుపడి సంధించి కార్ముకమ్మున నార్పుల్
దడ మగుచు నింగి మ్రోయఁగ, నడరి పడి సుశర్మకొంకు లాడఁగ నేసెన్. 257

వ. అట్టిమెఱఁ ద్రిగర్తసైన్యంబు లెల్ల సైన్యంబు దక్కఁ యొక్కఁ మొగ నక్కఁ రీతిం
జుట్టుముట్టి బిట్టార్చుచుం బేర్చి తొట్టలుగట్టు నట్లు శరంబులు బరఁగించి రంతఁ
గాంతేయావరజుండును. 258

శా. ఐంద్రాస్త్రం బదివోసి యేసిన సమీపార్ధంబునఁ వేనవేల్
సాంద్రం సై శరముల్ జనించి చెన లెల్లఁ గప్పె నప్పట్టునఁ
జంద్రాభంబులు ఛత్రచామరములుం జాపంబులుం గేతువుల్
సంద్రావద్రుతి మిన్ను ముట్టి తఱి నేల న్వాలె శీర్ణంబు సై. 259

సీ. సర్వాంగములతోడ నుర్వీస్థలి న్మగ్నము,నూచమై కూలెఁ రాచతేరు
లశనిపాతంబున నఱవఱ సై పడు,కొండలో యనఁ గూలుకుంజరములు
నారోహకులతోడ నంగసంఘులు త్రెవ్వ, గుప్పగూలెఁ మహాఘోటకములు
నఖిలాంగములు తిల లంత సై వింతలై, మహీ మండలిపడుకాలుమానుసులును

తే. దునిఁగి శకలంబు సై నేలఁదొఱఁగునాయు, ధములుపొడిపొడిసైభూతలమునఁగవియు
భూషణమ్ములు గలుగి నప్పాలికలను భ, యంకరాకృతి నయ్యె నయ్యనసరమున.

తే. కనకకుండలమండిత గండములును, బూర్ణచంద్రనిభాననములును గలిగి
ధరణిఁ బొరలాడుశిరములం బరమునంచుఁ, దారకాజాలములకీడఁ దనరె నపుడు.

తే. మెదడు మాంసము నెత్తురు మెదగి మెదగి, సాంద్రకర్దమ మై రథచక్రములు మునుఁగ రథంబుల రథ్యముల్ తవిలి పెఱుకఁ, బాల కట బమ్మరించె నిశ్వాస మడరి.

వ. ఇట్లతిఘోరం సై గంధర్వనగరాకారం సై నసమ్రమరంగంబున నమిత సంప్రీపాత
ప్రచారంబు సేయుచు నారాచపరంపరలఁ బరఁగించి సర్వసైన్యంబును సైన్యంబు
నొందఁ జేసి విభూమాగ్ని విభంబునం దేరిల్లె సయ్యవసరంబున. 263

చ. శరములవర్షము గురిసి శత్రుము లస్త్రములు నిరంతరం
బరమర లేక శాత్రవచయంబుల సై నిగిడించి నొంచుచున్
దురి యొనరించుసమర్థనతోఁ నెరిరించి భగదత్తుఁడు సం

త్వరుఁ డయి రా నతం డతనిఁ దాఁకి వడి న్నిలు మంచు నొంచుడుఁ. 264

తే. కనలి దుర్యోధనుఁడు నవకాండములు య, ధిష్ఠిరునిమేనఁ గీలించి దివ్యశర మొ
కండు గొని సూతు నొంప నాతండు వాని, మేనఁ బదుమూఁ డుకాండములఁ బూనియేసి.

ఉ. నాలుగు వారువంబులను నాలుగు తూపులఁ గ్రుంచి సూతునిఁ
గూలిచి పంచమం బయిసకోలను ష్ఠంచున నిషంబునుఁ
ద్రిలిచి సప్తమంబునను విల్ దెగటూఁచి యష్టమంబునఁ
వాలును బల్కయుం దునిసి వాని నడంచె నొకైదుతూపులఁ. 266

—• దుర్యోధనుఁడు ధర్మరాజుతో యుద్ధము చేసి విర్రవీఁగుట •—

క. ఇట్లు ధర్మరా జేల్లఁడుచున్నంత నత్యంతవ్యసననంతప్తచిత్తుం డగునీపుత్రుండు హతా
శ్వసారథికం బైన తేరు డిగి భూతలగతుం డై కష్టవశం బొందియున్న వానికిం బాస
టమై కృపకర్ణాశ్వత్థామాదు లేలుచిసిం గాంచి పాండుకుమారు లెల్లరు నయ్యుధ
ష్ఠిరునకుం దోడై వచ్చి రంతఁ దూర్యసహస్రంబును గిలకిలారవంబులును బెల్లు
ద్రోయఁ బొంచాలురును గొరవులునుం గూడి పీతనిపోడమిం బెనంగి రప్పుడు
నరుల నరులును వారణంబు లా వారణంబులును రథంబుల రథంబులును హయంబుల
హయంబులును ద్వంద్వంబులై తాఁకివీఁకఁ జేసి చిత్రలాఘవప్రచారంబులు మెఱయఁ
బరస్పరస్పర్ధాతిరేకంబునం బోరిరిపో రొక్కముహూర్తమాత్ర మధురదర్శనం బయ్యె
నయ్యెడ నిర్మర్యాదంబుగా బోసప్పుడుమండ రక్కసు లేనుంగులను గూలనేసియు
నేనుంగులు హయంబుల నరిదంబుల విదారించియు హయారోహకులు హయోత్త
మంబులు గాక మత్తమాతంగంబుల మొత్తియుఁ బట్టి లుత్తమాయుధంబులఁ బొడి
చిన వడి చెడి సైరం బనునార్తారవం బెసంగ నశదీలం బొలయువారణంబులును
గొమ్మలపోట్లను దండంబులవ్రేట్లను రాపృతులబాణంబులయేట్లనుం దగిలి పగిలిన
సర్వావయవంబులఁగీలాలంబు స్రవింప నొచ్చియు విచ్చియు బొబ్బువారువంబులకాళ్ళ
సందులం బడి నలిగినలుగడఁబబ్బవ నెంచియుఁ బబ్బవ జాలక జాలిం బడికూలుకాలు
మానుసులును మహారథులశరంబులవ్రేటులం బడియుఁ గీటడంగకప్రతియోధులం దగి
లిపిసికిన్పిం బాడిచియు నేశంబులం బట్టి పడ నీడ్చియు భుజంబులం బట్టి యెత్తి
నేలం బెట్టి కొట్టియును బడవైచివాదంబుల నుపంబులం దన్నియుఁ గత్తులమొత్తియు
బాహుయుద్ధంబును బాణయుద్ధంబునుం జేసియుఁ జత్రవభంబునంబొంది ప్రమందినయో
ధులును దనవాఁడు లాతివాఁ డనక చిడిముడిపాటున నేపటి రూపడంగువారును నై
సంగ్రామరంగంబు కబంధసీరంధ్రం బై నెత్తురేరులు ప్రవహింపఁ బరమదారుణం బై
కానఁ బయ్యె నయ్యెడఁ గర్ణుండు పాంచాలబలంబులను భీగత్సుండుత్రిగర్తసైన్యంబులను

భీమసేనుండు కౌరవవాహినులను గజానీకంబులనుం గనుపుగొట్టుచుండునంతఁ గురు పాండవధ్వజిను లాయపరాహ్ణంబున నెంతయు టీయం బయ్యెనని ధృతరాష్ట్రుండు సంజయున కి ట్లనియె. 267

మ. అతితీవ్రంబులు దుస్సహంబు లగుదుఃఖాధిక్యముల్ నీవు సె
ప్పితి వే వింటిని బుత్రసంక్షయము పృథ్వీ గౌరవుల్ సెల్లిన
ట్లు తలంతున్ మది సంగరంబు విధ మెల్లం బెట్టి నాపుత్రుఁ డ
గ్గతి నై చేసినదేమి చెప్పుము వినం గా నాకుఁ బిత్తం బగున్. 268

వ. అనిన సంజయుం డతని కి ట్లనియె నట్లు విరథుం డైనసుయోధనుం డాయోధనంబున సమర్థం బైనవేఱొక్కరథం బెక్కి ప్రళయోద్రిక్తమానసుండై విషోరగంబుచందంబున రోజుచు నెదుట శ్వేతాతపత్రదంశితుం డైనధర్మపుత్రుం బ్రతీక్షించి త్వరితుం డై వానిపరిసరంబున రథంబు నడపు మని సూతునకుం జెప్పుటయు నతం డట్ల చేయు నంతఁ గొంతేయాగ్రజుండును సారథికిం జెప్పి తనతేరు వానికభిముఖంబు గావించె న ట్లిరువురు నొండొరువు లెదిరించి ప్రగరవప్రం బడరిమనున్నంత దుర్యోధనుండు.

సీ. ధర్మనందనునికోదండంబు రెండు గా, ఖండించె నొకభల్లకమున నపుడు
కనలి కొండొకవిల్లు గైకొని యతఁడు నీ, కీయుకార్ముకమును ధ్వజముఁ దునిమెఁ
దునిమినం గ్రుద్ధుఁ డై దుర్యోధనుఁడు మేను, చాప మూని యజాతశత్రు నొంచెఁ
గొదమసింగము లట్లు కొదగ కయ్యిడ్డము, నిత కేసరజయోచ్చ మెసక మెసఁగ

తే. నంకు లొత్తుచు నార్చు చాస్ఫాలనము లొ, నర్చుచును జెర్చి పూర్వినాద మెల్ల
కడలు నిండంగ వాలంపగములు గుఱికొని, కొనుచుఁ బూచినమోదుగ లనఁగ నైరి.

క. అంత యుష్టిపిరుఁ డెంతయుఁ, బంతంబున రాజరాజు బాహ్యాంతరమం
దింతలు గాని శరంబులు,కొంతటిలో మూఁడు చొనిపెఁ గో కొమ్మనుచున్. 271

ఉ. అందులకున్ భవత్తనయుఁ డల్గి శిలాశితబాణపంచకం
బందిక గా నిగిడ్చి శమనాత్మజుపై జ్వలదగ్నితుల్యమై
పొంది పొసంగుశక్తిఁ గొని పూర్ణబలంబునఁ బూని వైచినం
బొందకమున్న దాని నొకమూఁడుశరంబులఁ జెండి వెండియున్. 272

ఆ. పాండవాగ్రజుండు కాండపంచకమునఁ, గౌరవాగ్రజన్మ గండడంచె
శక్తి యట్లు సూత్మశకలంబు లగుటకు, నాగ్రహించి నీదు నగ్రసుతుఁడు. 273

చ. నవనవభల్లముల్ దిగిచి నాఁటగ నేసిన నొవ్వు గ్రమ్మఁ బాం
డవుఁ దరిపోసి యొక్కప్రకట మ్మగున మ్మడరింప నమ్మహా
ప్రభువు వడిఁ దాఁకి నీకొమకు సొమ్మసిలం బొనరించియు న్మహా

రవ మెసఁగన్ వసుంధరఁ గరం బరుదారఁగఁ జొచ్చెఁ గ్రచ్చరన్. 274

చ. గద గొని నీసుతుండు లయకాలునిలీలఁ జగత్ రథస్థు డై
తుది యగుదెంచుఁ బోరి కని దోర్బల మేర్పడఁ ద్రిప్పి యేయఁగా
మదిఁ దలపోయునంత నృపమాన్యుఁడు ధర్మసుతుండు వానిపై
వదలె మహోగ్రశక్తి సురవర్త్మము నల్గడ మంట లంటఁగన్. 275

తే. అమ్మహాశక్తి వటుమునందుఁ దాఁకి, మర్మభేద మొనర్చిన మా తెఱుఁగక
నీసుతుఁడు తేరిపై నుండి నేల వ్రాలి, చచ్చె నో యన మునిఁగె మూర్ఛాభరమున.

క. అది చూచి భీమసేనుఁడు, మది నెంచుము నాదుప్రతిన మనుజేశ్వర నీ
కిది తగదు వీఁ డవధ్యుఁడుఁ వదలు మనక ధర్మజుండు వాని న్విడిచెన్. 277

వ. అంతలో నతిత్వరితగమనంబునఁ గృతవర్మ వ్యసనార్ణవమగ్నుం డగునీకొమరుని కెడ
సొచ్చుటయు భీమసేనుండు గదాపాణి యై వాని మాఱుకొనియె నాపోరునఁ గర్ణుం
బురస్కరించుకొని మనవారు చతురంగబలంబులతో నడరి పరశుపట్టసములసుద్ద
రభిందివాలకరవాలాదిసాధనంబుల నరిసేనం గనుపుగొట్టి కరచరణాద్యవయవంబులు
ఖండించి శిరంబుల ధరణిం గప్పి యప్పట్ల రుధిరప్రవాహంబు ప్రవహింపం జేసి సంగ
రాంగణంబు సంవర్తసమయపరేతరాడ్రాష్ట్రంబు నా నొప్పె నప్పుడు ముప్పిరి
గొనుపరాక్రమంబున గురువృషభు ల్లెల్ల మహాబలపురస్సరు లై శినివృషభుం దాఁకి
వీకం జూపుచుండ సురేంద్రసమవిక్రమక్రముం డైనకర్ణుండు త్రిదశవరారిరోషము
డగు శైనేయు నతిని నరపరంపరలు వఱలించిన నతండును భుజగవిషసమప్రభంబు
లగుప్రదరసహస్రంబులు సరథవాజిసారథి యగునాధిరథిం గప్పి నీవారి నొప్పించు
టయు వా రెల్ల శినిప్రవరనారాచపీడుతు లై కర్ణుమఱువు సొచ్చియు నిలువ నోపక
నొచ్చి విచ్చియు మహోదధిసమనిస్వనంబున నభంబు మ్రోయ రథాశ్వేభభటాళి
ఘోడ నూడనింబాఱి రాలో ధృష్టద్యుమ్నప్రభృతులును మనవారివెన్నడించితఱిమిన
మనబలంబు లెల్లఁ బిందఱువంద రయ్యె నయ్యెడ. 278

మ. కృతమాధ్యాహ్నికకృత్యు లై భవుని భక్తిం గొల్చి కృష్ణార్జునుల్
ప్రతిపక్షు ల్వినమస్కు లై కనఁగ గర్జానిస్వనంబుల్ సితో
న్నతగంధర్వచతుష్టయంబు పవమానప్రోద్భవాంచద్ధ్వజ
ప్రతిపాద్యంబు రథంబు నెక్కి యెదుటం బ్రత్యక్షమై రాఁజితిన్. 279

నీ అంత నక్కాంతేయుఁ డత్యంతజవమున, గాండీవగుణము మ్రోగం బొనర్చి
దివియును భువియును దిక్కులును విదిక్కులు, లును నిండుకొనఁ దూపు లొనర నేసి
రథిసారథులతోడ రథములను దెరల్చి, రౌతులతోఁ గూల్చి వీతిచయము

సారోహకులతోడ వస్తుగ బరిమార్చి, భటసమూహమును బడలుపఱచి

తే. ఘోరముగఁ బో రొనర్చె నుగ్రుండు నాఁగ, నంతలోఁ దెప్పిలి కౌరవాగ్రజుండు
శ్వేతవాహను మార్కొ-ని శితశరములు,పఱవఁ జేసె మహీశులు ప్రస్తుతింప. 280

చ. అలుక మనంబునం గదుర నాహవదోహులుఁ డర్జునుండు దో
ర్బల మెసఁగఁ సుయోధనుని రథ్యములఁ రథ సారథిఁ నము
జ్జ్వలదురగేంద్ర కేతనము ఛత్రము చాపము నుత్త్రరించి య
వ్వల నవమాశుగం బొకఁడు వానిశిరంబు గుఱించి యేయుచున్. 281

క. ఘోర మయి వచ్చుదానిఁ, భారద్వాజాత్మజుండు పరికించి వెడఁ
దారిన యేడు తునియ లై, ధారణిఁ బడ నేసి ధరణీశ్వరు నలరించెఁ. 282

తే. దాని కలిగి నరుఁడు ద్రౌణిరథ్యములను, దునిమి విలు గ్రుంచి కృపుని యురస్సునేను
వింధ్యు మనుమాడి కృతవర్మవింధ్యు ధ్వజము,తురగములఁ గూల్చి కర్ణునిఁ దొడరె నతఁడు.

—కర్ణుని రణమున నాటియుద్ధము.—

మ. తనపై బాణపరంపరల్ పఱపుచుఁ దా పైనగోపాలమి
త్రుని నల్లంతన చూచి యేచి తనతోఁ దుల్యక్రియం బోరునా
శినివీరు న్విడనాడి వాని దెస కై చేవాఁడి మూఁడమ్ము ల
ర్జునుపై నిర్విదితూపు లచ్యుతునిపైఁ జొప్పించి నొప్పించియున్. 284

క. ముప్పిటి యగుశౌర్యమ్మున, నప్పటిపవరుండు డయ్య కచ్యుతునిఁ బెం
పుప్పతిల బహుశరములఁ, గప్పుచు నరుతోడ నలిపె ఘోరాహవమున్. 285

తే. అర్జునున కంత శినివరుఁ డడ్డపడుచుఁ, దొంబదియుఁదొ మ్మిదియునూఱుతూపు లంగ
విభునిసర్వాంగములు నొవ్వ వెస నిగిడ్చి, రిచ్చపడి నీదుమూఁకలు పెచ్చరిఁగ. 286

వ. అట్టియెడ యుభామన్యూత్తమౌజసులును శిఖండిధృష్టద్యుమ్నులును ద్రౌ దేయు
లును నకులసహదేవులును శేకితానయుయుత్సులును ప్రభద్రకచేదికరూశము న్ని
కేకయవీరులును ధర్మనందనుం బురస్కరించుకొని చతురంగబలంబులతోఁ నశరి
సూతసూనుం జుట్టుముట్టి నానావిధాస్త్రశస్త్రంబులం దెట్టలు గట్టు గొట్టుటయు
సవ్వీరవరేణ్యుండును. 287

ఉ. ఆశరవృష్టి సంతయు నిజాశుగసంహతి సంహరించి ఘో
రాశుగ మేచి భూజముల నంతట వింతగఁ గూర్చినట్లు భూ
మీశులఁ బత్తులన్ హయరథేభములన్ వికళించి పుచ్చుచున్
క్లేశముతోఁ విశస్త్రి లయి లేటమొగంబును బెట్టి రెల్లరున్. 288

వ. అంతలోన. 289

మ. నగుమో మొప్పఁగ నప్ప డర్జునుఁడు తన్నా రాచవారం బడం
చి గుణధ్వానము మిన్ను మ్రోయ ముసలశ్రేష్ఠప్రతీకాశ మా
శుగబృందంబును బర్వఁ జేసి యెడ మెచ్చో లేనిచందంబునఁ
గగనోర్వీతలమధ్యభాగము నొగిఁ గప్పెఁ రయం బొప్పఁగన్. 290

మ. నరబాణార్చులు నర్జునుం గవిసినంతం గౌరవానీకినుల్
పరమార్తధ్వని పర్వఁ బర్వు లిడుచుఁ బాణాసముల్ బాణముల్
గరముం బాయఁగ బీతున న్వడకుచుం గన్మోడ్చి నిట్టూర్చుచున్
దురము నీవఁగ పరాఙ్ముఖిం బయి చనెఁ దూరంబు దూరంబుగన్. 291

వ. అట్టి మెడ నంశుమంతుం డస్తంగతుం డగుటయు ధరణీపరాగంబునకుఁ దోడు నీడ
యై వీడనితమంబు మంచి చెడ్డ లెఱుంగ నీకుంటఁజేసియు నీసైనికులు రాత్రియుద్ధం
బున కోహటించి సేనలం దివియించు కొని శిబింబులకుం బోయినంతఁ గౌంతేయ
సైనికులును విజయంబు గాంచి సింహనాదంబులును శంఖాదినినాదంబులునుం గ్రాల
గృష్ణార్జునులఁ బొగడుచు మనవారిం దెగడుచు నిజనివాసంబులకుం జని పాండు
పుత్రుల నాశీర్వదించుచు నారేయి పరమోల్లాసభానమానమానసు లై సుఖంబుండి
రనిన ధృతరాష్ట్రుండు. 292

ఉ. ఎంతకుఁ జాలఁ డానరుఁ డపూనపరాక్రమ మేర్పడంగ మీ
కెంతయు వంతగా బలగ మెల్ల యథాయథలై చనంగ నో
క్కింతస చేయ వింటి నతఁ డేఁ తగ మీపస నంతకుండు నే
గొంతయు వీడి పోఁ గలఁ డొకో యస రాదు రణాంగణంబునన్. 293

సీ. పృష్ణపీయుల గెల్చి వసు హారించ సుభద్ర, భీమసేను మిగ్గిన కొడ కలికిఁ బెట్టె
నవనీపతుల గెల్చి యరిగాపులం జేసె, మాయాగిరాతుని మట్టుపెట్టుఁ
గాలకేయనివాతకవచము ఖండించె, సౌభయాత్రం గాంచెఁ గుబలంబు
గోగ్రహంబునఁ జూపె నాగ్రహా బంతయు, దిగ్విజయము చేసెఁ దివిరి తివిరి

తే. తలఁప నసహాయశూరుఁడ డాజైవతాధినాథసందనుఁ డమ్మహోయోధవరుని
తోఁ బెనంగుట మనవారు స్తోత్రపాత్రులగుదు రే కాని కారు నిందాస్పదలరయ. 294

ఉ. కాని మ్మప్పల దుర్యోధనాదు లేమిచేసిరి చెప్ప మనిన సంజయుం డిట్లనియె. 295

చ. వినిహతవాహనాయుధులు వీరవరేణ్యులు దూయమానులై
పనివియు భగ్నదంష్ట్రములు పాదహతంబులు పన్నగంబు ల
ట్లనునరి కార్యమగ్రణియు నందఱుఁ గూడి పొనర్చుచుండ నీ
తనయునిసేయు చేతఁ గొని తాఁకకుఁ గాని కర్ణుఁ డిట్టనున్. 296

తే. దిట్టతనమును నేర్పును ధృతియుఁ గలఁడు, నరుఁడు వానికిఁ దఱుల నమ్మరహరుండు
హితము బోధించుచుండు నమ్మతకరి గద,మనల వంచించి యింద్రశక్తిని హరించె.
ఆ. అయిన నేమిఁ యయ్యె నలవును వెరవును, జలము బలము మెఱయ మెలఁగి వాని
తలపు లెల్ల నెల్లి ధ్వంసంబు గావింతుఁ, జూచుచుండు డెల్ల శూరవరులు. 298
వ. అనిన నౌఁగాత మని వీతనయుం డగునీతనయుండు వారి నందఱ వారివారిశిబిరంబు
లకుం బోఁ బనిచి తాను దనమందిరంబున సుఖసుప్తుం డయ్యె ననిన నైమిశారణ్య
వాసు లవ్వలివృత్తాంతంబు చెప్ప మనుటయును. 299

ఆశ్వాసాంతము.

మ. దయ యొక్కింతయు లేకపోయెఁ గదవే దైవంబ! నీయుల్లమం
దయయో! నే నిటు లెంతవేఁడినను గానం లైన నామొఱ్ఱాల్
ప్రియ మొప్పం జెవిఁ బెట్ట వైతి వకటా! నే నింక నెవ్వారితోఁ
గుయి వెట్టం జనువాఁడ ది క్కెవరు నీకుం దక్క సర్వేశ్వరా. 300
క. తనజన్మము సార్థక్యము, నొనరించుకొనంగఁ దివుడు నుత్సముఁ డే నీ
జననము నిరర్థకంబుగఁ, బొనరించితి ననుచు నగతుఁ బో ముని మాన్యా. 301

గద్యము.

ఇది శ్రీమదఘనాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతం బయిన శ్రీ కృష్ణభాగతము నందుఁ
గర్ణపర్వంబునఁ బ్రథమాశ్వాసము.

శ్రీ.శ్రీ.శ్రీ.



శ్రీ

బాలాత్రిపుర సుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

కర్ణపర్వము-ద్వితీయాశ్వాసము.



గలవా రని పెక్కుఁ
భూగతుల సమాశ్రయించి పోయితి వితవై
యేగతియు లేక పోయెను
యోగేశ్వర! నన్నుఁ బ్రోవు మొకగతి గలుగన్. 1

క. అక్కఁధకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లారే యి వేఁగి నంత రేపకడ
నుభయబలంబు లును భండనంబునకుం జనియె నప్పుడు ధర్మరాజు బృహస్పతిమతం
బైనదుర్జయవ్యూహంబు నిర్మించినం గని సుయోధనాదులచిత్తంబు దానికిం బ్రతి
నన్నఁ జాలినవీరుండును వీర్యంబునఁ గార్తవీర్యసముండు నగు వైకర్తనునిపయిం
బాతె ననిన ధృతరాష్ట్రుండు. 2

తే. అందఱును మందు లెన్న శీతాస్త్ర లెఱఁద, భాస్కరోదయమును గోరుపగిది వారు
సూతసుతుఁ గోరుకోఁ బోరె నాతఁ డెట్లు, పాండవులు దాఁకి రెట్లు లాదండిమగని. 3

శా. ఇంద్రోపేంద్రసమప్రభావుఁడు తదీయోద్ధాస్త్రముల్ దివ్యముల్
సాంద్రం బౌతనివిక్రమం బొకఁడ యీసంఖ్యంబునం బాండుభూ
మీంద్రప్రోద్భటులాఁ జయించు నని యెంతే నమ్మి రారాజు లో
దగ్రం గగ్గని నాశ్రయించి యిటు మంచన్నఁ డమ్యోం గటా. 4

ఉ. నమ్మినబంటు కర్ణుఁ డని నమ్మెను దా నటు ధర్మసూతిచే
సొమ్మసిలంగ నుండె గడ శూరులు వారు పరాక్రమింపఁ గా
నెమ్మె దొఱంగి పోయె నిది యెల్లఁ గనుంగొని మందబుద్ధి యై
నమ్మతి నేయు నాసుతుఁడు శత్రుల నోర్చు నటంచు నాకిఁక. 5

క. ఎఱ రావహిల్లె నింతయుఁ, బఱి కర్ణుఁడు పాండుసుతుల భండనమం దో
ర్చెడువాఁడు నాఁగఁ జాలము, నోడు లేమిటి కింకఁ జెప్పనున్నిన నకటా. 6

మత్త అడ్డసాళులనాఁటికూట మదంతయుం గడువింత గా
గొడ్డగం బగునాల మై సమకూడ నయ్యె సుదుఃఖ మా
చెడ్డబుద్ధి సుమోధనుం డటు చేయుదాన ఫలించె ని
ట్లడ్డపాట మెలంగుసాబళుఁ డయ్యెఁ గారణ మింతకుఁ. 7

తే. సాబలునీతి కర్ణునిశాతహేతి, దనకు సామ్రాజ్య మీఁ జాలు నని తలంచి
బేల నాకొడు కీరీతి జాలి నొందుఁ, బాండవుల నాఁగుమగఁ డొక్కఁ డుండఁ డకట. 8

క. చేవమెయి వారు మనపై, న్యాయవి మెఱు సెవరు మెలఁతలందుఁ మగ లి
ట్లేవరునఁ దలఁతు మింకిట, దైవము బలవత్త్వరంబు దగఁ బరికింపఁ. 9

చ. అనవుడు సంజయుం డనియె నాధృతరాష్ట్రునకుఁ నరేశ్వరా!
వినుము గతార్థుఁ గుఱించి విచ్చఁడు చింత యెసర్వఁ జెప్పఁడుఁ
మనమున నైనచింత యది మాసరఁ జేయు నరుం గలంప నీ
యనునది మున్న కా నగు నదంతయుఁ బొకము దప్పె నింతకున్. 10

తే. వలవ గని యంచుఁ బెక్కురీతులు వచింప, మోహమునఁ జేసి విన వైతి మున్న నీవు
ప్రాప్త మప్రాప్తమును జూడ వాప్తు లైన, నారి కవచార మెనరించి తారయంగ. 11

క. దానఁజనకీయ మిప్పుడు, కా నయ్యెం గాన నయినకార్యంబునకుఁ
మానసమునఁ జింతింపక, భూనాథ నచింతు వినుము పోరిత మెల్లఁ. 12

వ. అ ట్లుభయబలంబులుం గట్టాయితం బయి ప్రభాతంబునఁ బాలికలనికిం బోవునప్ప
డాధిరథి దుర్యోధనం దరియ వచ్చి యి ట్లనియె. 13

—కర్ణుండు దుర్యోధనునితోఁ గవచ శల్యుని సారథి గాఁజేయు మని చెప్పుట—

తరువోజ. కలన నేఁ డప్పార్థుఁ గడతేర్తు లేక, కడతేరెదను మున్న కర్జముల్ పెక్కు-
గలుగుట మారోక్-లు గలుగదు లెస్స, కవ్వడికిని నాకుఁ గలహా మి ట్లొక్క-
చలమున నగు నింద్రశక్తి లే దనియు, సర్వవీరులును నాశము నొంది రనియు
దల కేగి నరుఁడు నక్ దలకొని పోరఁ, దలలివచ్చెడు నిది తప్పదు నిజము. 14

క. దురమున వానిం దునుమక, మరలం డీకర్ణుఁ డింక మానవనాథా
పరికింపుము మాయిరువుర, కరయఁగ నగుతారతమ్య మది యీ వెల్లఁ. 15

తే. అస్త్రవీర్యమునందు శౌర్యమ్మునందుఁ, గార్యభేదమునందు లాఘవమునందు
జ్ఞానయోగమునందు సౌష్ఠవమునందు, నన్నుఁ బురడింపఁ జాలఁ డానరుఁడు వింఱె. 16

క. బలమునఁ జలమున శరమున, నలపున వెరవునను విక్రమాటోపమునం
దెలియఁగ నా కక్క-వ్వడి, యలఁతియ యని తోఁపకుండునా నరనాథా. 17

చ. అలఘుఁడు విశ్వకర్మ విజయాఖ్య నెనంగెడువి ల్లానఁగె వే

ల్పుదొర కాతఁ డందునన పూర్వసుపర్వులఁ జెర్వి చెర్వి దో
ర్బలకలితుండు రామునికరంబులఁ బెట్టె నతండు గాన ని
య్యెలఁ గలరాజులం దునిమె నిర్వది యొక్కఁడు మాఱు లుక్కనన్. 18

ఉ. ఆతఁడు నాఁటయిం గలుగునక్కటికంబున దానిపేర్మికిం
బ్రీతి వహింప నాకొనఁగఁ బృథ్వీశ! దానికి గాండివంబు నేఁ
బ్రాతిభె తచ్చరాసమున ఫాల్గునునిం బరిమార్చి బాంధవ
వ్రాతముతోడ నీవలర రాజ్యము నీభుజపీఠి నిల్పెదన్. 19

ఆ. నీకుఁ బ్రియము సేయునెఱి నున్న నా కగ్గ,క్యం బొకండు లేదు కార్యసిద్ధి
సిద్ధ మతఁడు నన్నుఁ జేనకఁ జాలం డగ్ని, సాక్షిమి కొన్న నృపుఁ మట్లు తలఁప. 20

వ. సంవిధానం బంతయు ని ట్లున్న ను నే నిఫు డానరుని కన్న నలంతి నని చెప్పఁచుంటి
నాకర్ణింపుము. 21

సీ. అతనిధనుర్జ్యేష్ఠ మజిత మహాగాండీవ, మల్లియ సారవత్సల్లలితము
రథ మగ్నిదత్త ము రథ్యములు మనోజ,వము లవధ్యములు దివ్యప్రభములు
ధ్వజము వానరరాజదర్శనీయము ద్యుతి, మంత మత్యంతవిస్మయకరంబు
సారథి లోకైకసంరక్షకుం డమ్మ, లైత్ర వాయవ్యాదు లగ్రియములు

తే. వెలియ నిన్నియు నాకంబు దేవరాజ,సుతున కెక్కుడ యగు నైన స్తోత్రపాత్ర
పత్రినివహంబులం బెక్కుబంట్లఁ నించి,కొని రథంబులు పెక్కులు గూర్చుకొందు. 22

క. ♦ ఇటు లైనఁ గొఱఁత దీఱెడు, నటు నావిజయంబు గాండివాదులకంటెన్
స్ఫుటసారాంచిత మై యొప్పుట నేనే మేటి ననుచుఁ బోలుం జెప్పన్. 23

ఉ. శౌరికిఁ బాటి మేటి యగుసారథి లేనికొఱంతఁ దీర్పఁగాఁ
గోరును నిప్ప డప్పని కొకొండగు నిందు నతండు మద్ర భూ
దారుఁడు సూతకృత్యమునఁ దా హరి మించెడి నే శరంబునన్
శూరత మింతు ని ట్లొనరఁ జూతువ యేని జయంబు నీకగున్. 24

చ. అదరమునంద మద్ర విభుఁ డర్వముల న్నడపించువాఁడ నై
పరఁగిన దేవదానవులు భండనమం దెదిరింపలే రనన్
నరులను జెప్ప నేమిటికి నాపొనరించెడునెల్లఁ జూడు మో
నరవర శల్యునిం దెలిచి నారథచోదకుఁ జేయ గోరితిన్. 25

వ. అనిన నో గాత మని సంతసించుచు నీకొడుకు రాధకొడుకుం బ్రశంసించి నీకోరిన
ట్లనేకసోపానంగాశ్వశతాంగంబులు గార్ధపత్రనారాచసంచయంబులను నీవెనువెంట

♦ విజయంబు, కాలపృష్ఠము=కర్ణునివింటిపేర్లు.

నంటి యుండు నట్లు నియమించి మే మెల్లరము నీపటుదం ననుసరింతు మని చెప్పి
యప్ప డమ్మద్ర మహీజానిపాలికిం బోయి సవినయంబుగా ని ట్లనియె. 26

—దుర్యోధనుఁడు శల్యునిఁ గర్ణునకు సారథ్యముచేయు మని ప్రార్థింపఁట—

సీ. ఓయి సత్యవ్రత! యోమహాభాగ! శాత్రవతాపవర్ధన! రాజచంద్ర!
వింటి కడా కర్ణువివరించుసంతయు, దాన నీరాజమధ్యమునయందుఁ
దల వంచి వినయంబు దళుకొత్త నిన్ను నే,యాచింతు శత్రుటీయార్థి నగుచు
వి త నేయ కీవు నాహిత మెంచి ప్రణయంబు, నను గర్ణునిరథంబు నడప వలయు
తే. వాసుదేవునిఁ బోలినవాఁడ వీవు, గాక రథచోదకుఁ డొకండు గానఁ బడఁడు
త్రిపురవధమున హరుని విరించి యట్లు,నీవు దోడ్పడి వసుషేణుఁ బ్రోవు మయ్య. 27

క. మాధవుఁ డిపు డర్జును నా,యోధనమున నోమునట్టి లో మద్రమహీ
నాథా! మనవసుషేణుని, బోధింపు నియంత వగుచుఁ బూని హయములన్ 28

వ. మనబలం బెల్ల ద్రోణకృపకర్ణులుఁ నీవును గృతవర్మాశ్వత్థామసౌబలులును నేను
ననుతొమ్మండ్రపై తొమ్మిదివిభంబుల విభక్తం బయి యున్న దందు భీష్మద్రోణు
లిద్దఱును వృద్ధు లయ్యు నుద్దవిడిం బోరి పోరి స్వర్గంబునకు నిగ్గమించి రస్మదీయు
లైనపెక్కండ్రు రాజులు నుక్కుమిగిలి వారిశక్త్యనుసారంబు సుదుష్కరకార్యం బొన
రించి ప్రాణంబులు త్యజించి రరిబలం బల్పం బయిన ననల్పం బయిన మనబలం బిట్లు
నిహతం బయ్యె నింక నైన బలవంతు లైనకౌంతేయులచేతం బడకుండ మనబలంబుం
గాపాడుకొనుట పాడి యని తలంచుచుంటి నాకర్ణింపుము. 29

శా. నిన్నుం గర్ణుని నమ్మి కార్యభరము న్నీమీఁద రాధేయుమీఁ
ద న్నిల్వం బొనరించి యుంటి నిపు డోధాత్రీశ! కర్ణుండు శౌ
ర్యాన్నత్యంబున నేఁడు క్రీడి నటుమ ర్యత్నించుచున్నాఁడు సం
పన్నం బయ్యె జయాశ వాని కని నే బ్రార్థింపఁ గా వచ్చితిఁ. 30

తే. కృష్ణసారథ్యమునఁజేసి జిష్ణుఁ డిపుడు,కౌరవవానీకినుల నెల్ల గాల్చుచుండె
వానిఁ గని నంత నే మనవార లెల్లఁ, బటువఁ జొచ్చెద రేమన వచ్చు నయ్య. 31

చ. అరుణునితోడ నున్నరవి నారసినంతన చిమ్మచీఁకటుల్
విరిసినయట్లు నిన్నుఁ గలవీరునిఁ గర్ణునిఁ గాంచి శాత్రవుల్
దురమున నుండి గాల్కొలఁది దూఁకెద రోసరనాథ! మీ కనిన్
బరఁగినభాగ మిట్లు సలుపం దలపోయుఁడు నీవుఁ గర్ణుఁడున్. 32

తే. రథివరేణ్యుఁ డతండు సారథివరేణ్యుఁ, డీవు మీయిద్దఱును గూడుఁ డెన్న యిది య
భూతపూర్వము నభవిష్య మై తలిర్చి, వేల్పులకుఁ బిచ్చలించెడువిభము దెచ్చు. 33

వ. కావున నీవు నావచనంబు శంకింప కంగీకరింపు మనినఁ గులైశ్వర్యబలదృప్తుం డగుఁ
నతండు క్రోధమూర్ఛితుం డై కటకటం బడి కుటిలభ్రూకుటి యై కటంబు లదరఁ
గన్నుగవఁ గెంపు పెంవారఁ గరంబులు విదిర్చుచు నిట్లనియె. 34

మ. అవమానించితి సూతకృత్యమును జేయం బూనుకో మ్మంచు న
న్నవనీనాథునిఁ గష్టకంటకుఁ గొలం గా నాలించితే? సూతసం
భవునిన్ వాని దురంబులందు దొరగా భావింప నన్నెట్టి యే
దవుకర్జంబున నిల్పు మార్జవమునఁ దొనిం దగం దీర్చెదన్. 35

సీ. ఇంతేల పలుక నా కిది యని పాల్వొట్టు, మది యెంత యైన నే నాథ్యుఁడ నయి
యొకరుండ యోర్చెద నోల మాసింపక, పురమున నావీర్య మరయు మీవు
మముఁబోల్లు తగునభిమానంబునం బ్రవర్తింతురు గా కొండుతెఱఁగు వోరు
శంకింపకుము నన్ను సారథ్యమునఁ గట్టి, పరిభవించుట నికుఁ బొడి గాదు

తే. బలిసి వృత్తము లగునాహుబాహుపులును, భాసురమ్ములు బాణబాణాసనములు
శ్వసనవేగాశ్వయోజితస్యందనంబు, తిట్టగదయును గని యినఁ దెలయ వైతి. 36

వ. అని యంతి నిలువక. 37

ఉ. భూవలయం బగల్చెదను భూరిసముగ్రము లింకఁ బెట్టుదన్
గ్రావములుం బగిల్చెదను గట్టుపకా సయి యిట్టిమేటి స
న్నీవెఱుగంగ లేక యొకహీనునకున్ హయసోదకుండు గా
బోవ వచించుటల్ తగునె భూవర! నిన్నిపు డేమసం దగున్. 38

తే. నీచపరిచర్య నేయ నే రాచవాఁడ, నట్లనుమతింతుఁ జెప్పెద నేను నీకు
వశగతుఁడ నైతి రాజ వీవెరుప సన్నుఁ, బలికి తిడ పాపకార్యము తెలియ వినవొ.

వ. మఱియు విను మాబ్రహ్మముఖంబున బ్రాహ్మణుఁ బాహువుల క్షత్రియులు
నూరువుల వైశ్యులును బాదంబుల శూద్రులును బుట్టి రాచాతుర్వర్ణ్యసాంకర్యం
బునఁ బ్రతిలోమానులోమజాతు లుప్పన్నంబు లయ్యె నందు బ్రాహ్మణులకు యజ
నయాజనాదులును క్షత్రియులకు దుష్టశిక్షణశిష్టరక్షణంబులును వైశ్యులకు గృషిగో
రక్షణంబులును శూద్రులకుఁ బరిచర్యయు వృత్తి యయ్యెఁ గావున సూతులు క్షత్రి
యులకుఁ బరిచారకులు గాని క్షత్రియులు సూతులకుఁ గా రోపఁ రేను మూర్ధాభి
షిక్తుండ రాజర్షికులోద్భవుండ నగుటంజేసి సూతకులసంభవుం డగునంగరాజునకు
సారథ్యంబు నేయ నుత్సహించువాఁడం గా నిట్టియవమానంబునకుఁ బాత్రంబ నై
యిట నుండి పోరు నేయం దలంపక యింటికిం బోయి వచ్చెద నని కోపించుచు
లేచి శల్యుండు రాజమధ్యంబునుండి వెడలి చనుచున్నం గని పట్టువఱచుచు

సుయోధనుండు బహుమానపురస్సరంబుగా నతని నిలువరించి సామం బనుసంధించుచుఁ బ్రణయమధురంబు గా ని ట్లనియె. 40

సీ. అనఘ! నీచెప్పినదంతయు నిక్కంబు, యైన వాక్రుచ్చెద నాలకింపు
మేను గగ్గుండు నొక్కింతయు నీకన్న, మిన్నలు మని చెప్ప మెన్నఁడేనీ
యీవు నీపూర్వులు బుగవాదు లగుట నా,ర్తాయని యనుపేరు దనరె నీకు
శల్యుఁడ వైతివి శత్రుంకుఁ శ్యా,భూతుండ వై నిన్నుఁ బొగడ నేల

తే. తొల్లి నీవు వచించిన ట్లెల్ల నగుత, నరుని కన్నఁ గగ్గుండు మేటి శరమునందు
శౌరికన్న నీ వశ్వశిక్షణమునందఁ, బలమునందును మేటివి తెలుప నేల. 41

వ. కర్ణునకు సారథివై కార్యంబు సక్కఁబెట్టు మని ప్రార్థించితిం గాని నిన్ననమానింపఁ గా దాకర్ణింపుము. 42

క. నరునకుఁ బ్రతివీరుం డై, సరిగొన మనకర్ణ నాఁడు జాలించితి మా
నరునకు హరి సారథి యీ, దొర కిక్కఁడ నీవు గాక దొరకునె చెపుమా. 43

చ. అనవుడు శల్యుఁ డి ట్లనియె నాహరికన్నను నన్ను మిన్న గా
మనుజపతుల్ వినం బలికి మన్ననఁ జేసితి గాన నీవియ్
యనముననే ప్రభేముఁ జించితిని మానవనాథ! భవన్మనఃప్రియం
బనుపుడుఁగాఁ గగ్గునకు నయ్యెద సారథి నై రథంబునన్. 44

క. నాకును వైకర్తనునకు, నీకరణిన్ సమయ మమరె నిపు డెట్లై
వాకొనిన దాని కూరటఁ, గైకొనఁ దగు రథము గడుపు కాలమునందున్. 45

వ. అనిన నమ్మనుజేశ్వరుఁడు మద్రదేశ్వరునిమతంబు కర్ణున కెఱిగించి సీ వనిన ట్లగుఁ గాక యని వాని నొప్పించి వాని నోడంబుచ్చి మఱియు మద్రప్రతిమనం బుదియూడునో యని శంకించి యతనిం గాంచి తొల్లి మార్కండేయమునీశ్వరుఁడు మాకం డ్రకిం జెప్పినపురాతనేతిహాసం బొకండు గల దాకర్ణింపు మది నీయనుమానం బెల్లఁ బోకార్చు నని యి ట్లని చెప్పం దొడంగె. 46

—సుయోధనుఁడు శల్యునకుఁ ద్రిపురాసురవృత్తాంతము చెప్పుట—

సీ. దేవదానవరణోద్దేశంబునఁ గున్ను, తారకాసురుఁ డీర్ష్య తదనుచరులు
[illegible] వెఱచి తారకునిపుత్రకులు నిర్మ్యున్మాలి తారకాక్ష
కమలాక్షు లనువారు కడునియమంబునఁ, దపము గావించి రత్తపమునకును
మది మెచ్చుకొని పితామహుఁడు ప్రత్యక్షు మై, వరము వేఁడుఁ డన వా

తే. దయ యొసఁగుము సర్వభూతములనాన, మూ [illegible]
డిట్లు సర్వామరత్వ మేనిడఁగ రాదు, వరము వేఁ[illegible]

వ. అనిన వారది యట్లు యగు నేని మే మభేద్యంబులు కామగమనంబులు నగుమూఁ డుపురవరంబులం బడసి నీప్రసాదంబున నెల్లలోకంబులం దిరిగి వచ్చునట్లును వేయి వర్షంబుల కెన్నఁడే నీమ్మూఁడు పురంబులు నేఁ భావంబు నొంద వాని నొక్కమ్మునఁ గూల నేయ జాలినవాఁడు మాకు మృత్యు వగునట్లును వరం బొసంగు మనినం బితామహుఁ డట్ల యగుం గావుత మని దివంబునకుం జనియె దనుజేంద్రులు నట్లు వరంబు వడసి సంతసించుచు దానవవిశ్వకర్మ యగుమయుం బ్రార్థించి కార్యంబు నివేదించిన నతండు నిజతపఃప్రభావంబునఁ ద్రిపురంబులు వినిర్మించె నవి కాంచన రౌప్య కార్ష్ణాయసంబుల నై యొండొక్కఁడు నూఱు యోజనంబుల విస్తారాయామంబుల నిస్తులంబులై గృహట్టాలకసంయుక్తంబులును బహుప్రాకారద్వారతోరణాదివిభూషితంబులును వివిధప్రాసాదవిరాజితంబులును జనసంబాధమహోపధంబులునుం గలిగికన్నులపండువనై యుండె నందు దివంబునఁ గాంచనపురంబునఁ దారకాక్షుండును నంతరిక్షంబునఁ నైనరాజతపురంబునఁ గమలాక్షుండును భూతలగతం బైనయాయసపురంబునఁ విద్యున్మాలియు నధిపతు లై యస్మత్ప్రభావంబున భాసిల్లుచు నిట్లు ముల్లోకంబులు క్రమ్మి పీడింపుచుండి రక్కాలంబున విబ్బరనిరాకృతు లగుచైన్యదానవులు నయుతంబులు ప్రయుతంబులు కోటు లర్బుదంబులు న్యర్బుదంబులుఁ గనచ్చి త్రిపుర మధ్యంబులఁ బ్రాకారంబుల నిర్భయులై సుఖంబుండిరి మయుండును వారియోగక్షేమం బరయుచు నెల్లకోర్కెలు నిచ్చుచుండఁ దారకాక్షపుత్రుండు హరి యనువాఁడు తీవ్రతపంబునఁ బితామహుఁ బ్రీతుఁజేసి మృత్యు లైనవారిం బ్రతికింపఁ జాలునీళ్ళ నించినవాయొక్కఁడు నమృతు లగునట్లు వరంబు వడయుటఁ జేసి త్రిపురవాసులు నాశనం బెఱుంగక వరదానదర్పితులును లోభమోహాభిభూతచేతస్కులును నై లోకంబులెల్లఁ బీకాకుపఱుచు చేయుచుండిరి వారిదోళ్ళు దక్కిన దివ్యోద్యానంబులును ఋష్యాశ్రమంబులును రమ్యప్రదేశంబులును జెఱుచుచుండఁ బరిగతులు డాత్రిపురంబులపై దాడి వెడలియు విరించి వరదప్రభావంబున వాని భేదింప నోడి భీతుం డై దేవర్షిగణం బులతోఁ బరమేష్ఠిపాలికిం జని ననున్కరించి సురాసురవిప్రకారం బంతయు విన్న వించి పగ్గోపాయం బడిగిన పుమునిఁ జతు రొద్దాదిబ్రహ్మదారకబృందంబులం గాంచి యిట్లనియె. 48

శా. మీకుం గీడు పొనర్చుచుం ద్రిజగముల్ మేదించు నాదుర్మతుల్
నాకుం గీడు పొనర్చుచుండి రనుచు న్వాపోవ నేలయ్య నే
నేకాలంబును సర్వభూతహిత మెంతే నెంచి వర్తించెదఁ
లోకద్రోహుల నేర్చుటే వ్రతము గా లోఁ బూని యుంటిం జుడీ. 49

మ. ఒకకోలం దెగనేయఁ జాలినబలాఢ్యుండున్న యప్పర్వత
త్రికఁ మొక్కింతన త్రెళ్లు నట్టిఘన కీర్తిం బూని శోర్వుండు గా
కొకఁ డెవ్వాఁడును లేడు ముజ్జగములుం దూహింప మీ రిప్పు డా
సకలేశున్ శరణంబు వేఁడఁ జనుఁ డీ సర్వాధులుం దీరెడిన్. 50

తే. అనుచు నింద్రాదు లొగి గాశ మనుచు నప్పి, తామహుని మున్నకొని తాదుతరలిభక్తి
నభవు పాలికిఁ జని నియతాత్ము లగుచుఁ, బ్రస్తుతించిరి ప్రసిద్ధవాక్యగతులు. 51

మ. స్తుతివాక్యంబు లెసంగఁ గాంచి చెదుటన్ సుత్రాముముఖ్యామరుల్
హితికంసుఁ గిరిశున్ గిరీశు నభవున్ శీతాంశుశేఖావిభూ
షితశీర్షున్ సకలాత్మ నాత్మవిభు సుశ్రీవైభవోపేతు స
న్నుతచారిత్రు ని సాంఖ్యయోగవిదుని న్నుద్ధస్వభావోదయున్. 52

వ. ఇట్లు కాంచి మఱియు ననేకవిధంబులఁ బ్రస్తుతించి భగవంతుండును సర్వభూతమయుండు నగుస శ్వేశ్వరు నేకమూర్తియందుఁ గల్పింపంబడు ననేకమూర్తు లాత్మప్రతిమూర్తులు గ నిశ్చయించి పరస్పరావలోకనంబులం జేసి పరమానందపరవశు లై. 53

మ. భవసింధుప్లవ! పార్వతీభవ! కవిస్తుత్యమమానోత్సవా!
భవ! గోసైంధవ! దేవబాంధవ! నమద్భక్తిపాపాటవీ
దవ! సత్కీర్తిభవ! బద్ధమాధవ! సుధాంధశ్శీతసంస్ఫూర్తభా
రవ! లోకప్రభవా! జితాత్మభవ! సంరక్షింపు మమ్మోశివా!. 54

వ. అని మఱియు బ్రస్తుతించి పరమేశ్వరుని పాదంబులు స్వాంతాలంబుల సోక సాష్టాంగ
దండప్రణామంబు లాచరించి పూజింపుటయును. 55

ఉ. అప్పుడు స్వస్తి వాక్యముల నందఱు ముందుగ లేవ నెత్తుచుఁ
జెప్పఁడు చెప్పఁ డేమిపని చెప్పఁగ వచ్చితి రీక లంచుఁ దా
నప్పరమేశ్వరుండు నగ వాసన సీమ నలంకరింపఁ గా
నొప్పినమాటలాడుఁడు సురోత్తము లాత్మ స్వకీయచిత్తు లై. 56

ఆ. అప్రమేయనాముఁ డఖిలేశ్వరుఁ డనాదినిధనుఁ డవ్యయుండు నీలకంఠుఁ
డభవుఁ డజుఁడయుండు నైననీ కివె యేటి, కోళ్ళు మమ్ముఁ బ్రోచికొనుము దేవ. 57

వ. అనినం బ్రసన్నుం డై పన్నగాభరణుండు స్వాగతంబు వలుకుచు నభయం బొసంగి
నే నేమి చేయుదుం జెప్పుఁ డనిన నప్పితామహుం డతని కిట్లనియె. 58

మ. సకలాధీశ్వర! నీదుపంపునను బ్రాజాపత్య మేఁ గల్గి తా
రకపుత్రక్షయకింపు బారక్షయవరప్రాప్తిం బొనరించి కా
నకపోతిం గనుగాన రాఖలు లెదన్ గర్వించి న న్నించ కూ

రక లోకంబుల నేచుచుండిరి యతిక్రాంతాతిమర్యాదు లై. 59

ఆ. పూర్వ గాక వారి యేపుమీఱఁ జేయ, నోప రెవరు గాని యోపురాణ
పురుష మేము నిన్ను శరణుఁ జొచ్చితి మిట్లు, జగము లుద్ధరింపఁ జాలు మయ్య. 60

సీ. ఘనుడు మృడుం డను నగుల నేర్చుటపోలు, నైన నాకొక్కని కది యశక్య
మగు బలియుఁడు వార లగుట నాతేజోర్ధ, మీరలు కొని వారి నేయ వలయు
నన విని సురలు మాయాగతత్రిపురంబ, లము కన్న వారిబల మది రెట్టి
కాన మే మవ్వారి గండడఁగింప నీ, యుగ్రతేజము దాల్చి నోపు మభవ

తే. పూర్వ మాదగుతేజోర్ధ మెల్లఁ బొండి, పగఱఁ బరిమార్చు మనిన నట్లగున యేని
యేన చేసెద నని భవుం డెల్లవారి, బలము సాఁబలు గొని కడుం బలి ముఁ డయ్యె. 61

ఉ. ఇట్లద్దేవుం డెల్లదేవళిగన్న మిన్నయై బలాఢ్యుఁ డై మహాదేవుఁడునాఁ బడి వెలుం
గుచు నవ్వేలుపులం గాంచి త్రిపురదాహకుఁడ నగునాకు సాధ్యమహారథం
బును ధనుర్బాణంబులును సంతరించు నది యని శాసించుటయు వారును. 62

తే. ఏను త్రైలోక్యమూర్తుల నెల్ల నేర్చి, రథము గల్పించెదము సువర్ణము గాఁగ
ధరణిధరాసనములు దివ్యశరము లేది, యెత్తు మని విశ్వకర్మకుఁ దెలుపుటయును. 63

చ. అతఁడు నిజప్రభావమున సాద్రివనాబ్ధినదీసదోక్త మీ
క్షితితల మెల్లఁ దే రగుచుఁ జెల్లఁగఁ జేసి తురంగమాదు లం
చితముగఁ గూర్చి దివ్యమునఁ జేసి శరాసనమున్ శరంబునున్
హుతవహసోమవిష్ణులసమున్నతిఁ జేసి యొసంగె శూలికిన్. 64

తే. ఆశరంబునకున్ శృంగ మగ్ని యయ్యె, భల్ల మయ్యెను సోముండు పరమకుట్మ
లమ్ము నారాయణుం డయ్యె నమ్మహేశు, గమ్ము గనిమెచ్చె లోకశంకరుఁడుహారుఁడు.

వ. అమ్మహామహీనగేంద్రనందనుం డగు మందరం బక్షుంబుగను నక్షత్రకేతు యూపావండం
బుగను గృతయుగంబు మహాయుగంబును భోగీశ్వరుం డగువాసుకి కూబరంబుగను
హిమవద్వింధ్యపర్వతంబు లవయవంబులుగను నుదయాస్తాచలంబులు బండికన్నులు
గను సప్తర్షిమండలంబు రథపరిష్కారంబుగను గంగాదినదు లహోరాత్రంబులుగను
గలాకాష్టాదులు రథోపస్కారంబులుగను గ్రహంబులుం దారకలు ననుకర్షంబులు
గను ధర్మార్థకామత్రయంబు త్రివేణుకంబుగను బాష్పఫలోపగంబు లగునోషధులు
ఘంటికలుగను సూర్యచంద్రులు చక్రంబులుగను దివారాత్రంబులు పూర్వాపరపక్షం
బులుగను ధృతరాష్ట్రప్రభృతులు పదుగురు నాగపతులు యోక్త్రంబులుగను
దివంబు యుగంబుగను సంవర్తకబలాహకంబులు యుగచర్మంబులుగను గరోటక
ధనంజయకాలపృష్ఠాదులు హయవాలబంధంబులుగను దిక్కులును విదిక్కులును

సంధ్యాధృతి మేధాస్థితిసన్నతులును సత్యధర్మార్థంబులును హయరశ్ములుగను నక్ష
త్రగ్రహతారాదులు చిత్రచర్మంబులుగను సినీవాల్యనుమతికుహూరాకాదులు రథ
రజ్జువులుగను మనం బధిష్ఠానంబుగను సరస్వతి పరిరథ్యగను విద్యుద్దీప్తధనుఃకలిత
మేఘంబులు నానానర్ణవర్ణితపతాకలుగను వషట్కారంబు ప్రత్యోదంబుగను గాయ
త్రి శీర్షబంధంబుగను మేగుమైనాకంబులు ధ్వజయష్టిగను ఋగ్యజుస్సామాథర్వాంగవే
దంబులు హయంబులుగను నింద్రయమవరుణకుబేరులు హయప్రతిపాదకులుగను
సముద్రమ్ములమ్మోపొదులుగను గల్పించి తొల్లి గవనసమయంబునం దగురథంబు
కన్న మిన్న యగునట్లును సర్వలోకతేజంబు లేకస్థాగతంబు లగునట్లును సన్నద్ధంబు
చేసి తెచ్చినతేరిం జూచి వియచ్చరు లిచ్చెరువడి దాని నమ్మహాదేవునకు నివేదించిన
నతం డమ్మహారథంబు నరసి యందు వృషభకేతనం బెత్తించి బ్రహ్మదండకాలదండ
రుద్రదండంబులును జ్వరంబులు నొగడం బరిస్కందంబులుగ నెలకొల్పి యథర్వాం
గిరస్సులు చక్రరక్షకులుగను బురాణంబులు పురస్సరులుగను త్రయీతిహాసంబులు
పృష్ఠరక్షకులుగను దిశలు విదిశలును బరివారంబుగను సకలవిద్యలు నోంకారవష
ట్కారములును బార్శ్వచరులుగను నిలువ నియమించి కాలరాత్రి నాఁబడునాత్మ
చ్ఛాయ యల్లెత్రాడై గ్రాలఁ గాలమయశరాసనంబును సోమవిష్ణ్వగ్నిసంభవం బగు
శరంబును మట్టినంత నం దతిమన్యుహాం బై క్రోధాగ్ని సముద్భవం బయ్యె నయ్యెడ
నాకృత్తివాసుండు సూర్యాగ్నిసంకాశుండును జ్వాలమాలానృతుండు నై జ్వలించుచు
జగం బెల్ల నిజాంగంబుల నాశ్రయించి యుండ నద్భుతదర్శనుం డై గండుమిగిలి బేవ
ర్షికల్పితంబును దివ్యగంధబంధురంబు నగుగంధవహు నంగీకరించుచు మహర్షిస్తో
త్రంబు లాలించుచు నప్సరోనృత్యంబు లాదరించుచు గంధర్వగానంబు లంగీకరించుచు
వందిసందోహవంద్యమానుండును మాగధసంస్తూయమానుండు నై శరియు శరాస
నియు ఖడ్గియుం గవచియు నై సరామయం బగునమ్మహారథం బనుమంత్రించి మంద
హాససుందరవదనారవిందుం డై బృందారకబృందంబులం దిలకించి నాయీరథంబునకు
సారథి యెవ్వం డతండు నన్ను నించినవాఁ డయి యుండ వలయు నరయుం డనిన
వా రెల్లరును వారిజాసనునిపాలికిం జని స్రార్థించుచు నిట్లనిరి. 66

ఉ. ఈవు వచించినట్లు దను జేంద్రవినిగ్రహమందుఁ గర్జముల్
జేవమేయిం బొనర్చితిమి చిత్రమహాయుధసంకృశంబు తే
రావటిలంగఁ జేసితిమి స్వాంతమునందుఁ బ్రసన్నుఁ డై మహా
దేవుఁడు దేజరిల్లుచు రథిశ్వము నొందఁగ నల్వ సమ్మతిన్. 67

ఉ. సారథి లేమి నింతపని సాఁగ దనర్ప వలెనయ్య నీవు ముం

గారుణికత్వ మేర్పడగఁ గన్నట్టి మమ్ము మదీక్షితార్థముల్
దీరుతు నంటి వానుడి ఫలింపగఁ జేయుచు నూలపాణికిన్
సారథి వైజగద్ధితము సల్పుము వేల్పులప్రార్థనంబునన్. 68

చ. అరదము భూతలం బట హయంబులు నాల్గట నాల్గువేదముల్
తరణిశశాంకు లివ్వ రట తద్వరచక్రము లుగ్రఁ డీశ్వరే
శ్వరుఁ డట యోధుఁ డట్టితఱి సారథి యోధుని మించినట్టి వై
పరఁగిన గాని చాలఁ డని ప్రార్థన సేయుచు నుంటి మీక్రియన్. 69

తే. నీవు గా కారథము నెక్కఁ వేర్చినట్టి, సారథి దొరుకండు చూపట్టఁ డారయంగ
నేడుగడ నీవ వేల్పుల కెక్కి-రథము, జయ మొసంగుము హరునకు జగము లేల. 70

వ. అని ప్రార్థించినం బ్రసన్నుండై సారసగర్భుండు సారథ్యంబున కొడంబడినచిత్తంబున
వారిచిత్తం బిగురొత్త ని ట్లనియె. 71

క. మృషలాడ నేను వేల్పులు, విషయమునన్ దేనికేని వెరుకండె యిఁకన్
విషమేఁతుమునిహాయంబులు, మిషలేక వహింతు పగఱ మృతి గోరుమతిన్. 72

చ. అనుచు ననుగ్రహించి జగజాననుఁ డాసమయంబునన్ మహే
శునకయి కల్పితం బయినసూర్యనిభం బగుతేరిమీఁదికిం
జని నొగ లెక్కి నంత రథసైంధవముల్ ధర బ్రొగ్గతిల్లుచున్
గని మునికోలఁ బగ్గలులుఁ గైకొని వానిని లేవ నెత్తుచున్. 73

క. అగజేశ్వరునిం గనుఁగొని, జగదీశ్వర లెమ్ము రమ్ము స్యందన మెక్కన్
నొగ లెక్కి- నేను సార, థ్యగతిం దగఁ బ్రస్తరింపఁ దనరితి నీకున్. 74

వ. అనిన నౌఁ గాత మని మహాదేవుండు ధనుష్టంకారంబున ధరణీతలంబుఁ గంపింపం
జేయుచు దేవర్షిస్తోత్రంబులును గంధర్వాప్సరోగాననృత్యంబులును జెలంగ నద్దివ్య
రథం బధిష్ఠించి దేవస్థం గాంచి పురత్రయంబు నొకాడ దని శోకింపకుఁడు నే
డీనారాచంబునఁ బోడిమి చెఱిఁ నీ అమ్మెనని నిర్ణయించుకొనుండు నాచేతిబలుపు
సూడుం డని గంభీరస్వరంబునం బలికిన వా రెల్లరు నీవచనంబు సత్యంబ యగుం
గాక యని సంతసించుచుం బరివేష్టింపఁ బరమేశ్వరుండు పారిషదాది పరివార పరివృ
తుం డై కదలి మనోమారుతరంహంబు లగురథ్యంబులబలంబున త్రిపురాభి ముఖం
బుగఁ బోవుచున్నసమయంబున సిడంబునం గలవృషరాజంబు ప్రళయకాలవారి
వాహగర్జాదుర్జయంబుగ ఖణిల్లుమని ఱంకె వేయుటయు నమ్మహారవంబు. 75

ఉ. దిక్కులఁ బిక్కటిల్లి నతిదీర్ఘతరం బయి బీతు గొల్పుచున్
బక్కునఁ బోయి దైత్యుల శ్రవఃకుహరంబులు వ్రక్కలింపఁ దై

పెక్కి-నయట్లు సామ్మసిలి యెల్ల రిదే మని సంశయించుచుం
ద్రొక్క-టపాటుతో నటకుఁ దూకున వచ్చిరి పిచ్చలించుచున్. 76

వ. అయ్యవసరంబునం గ్రోధమూర్ఛితుం డగుమృత్యుంజయుండు శరం బనుసంధింప
బోవునంత ముల్లోకంబులుం గంపించె ఘోరంబు లగునిమిత్తంబులు మొత్తంబు లై
తోఁచె నమ్మహామయశతాంగంబు గ్రుంగం బడియె శరభాగంబునుండి నారాయ
ణుండు వినిస్సృతుండై పృషదూపంబున దాని నుద్ధరించె నర్జు డప్పరాణపూరు
షుండు వృషమూర్ధంబునందు హయప్లవంబునందు నుండి పేర్చి యార్చిన సంప్ర
మర్దంబున వెలార్చి విహ్వలంబు లైనహయంబుల స్తనంబులు గోసి వృషభంబులు
విదళించె నాటం గోలె హయంబులకు స్తనరాహిత్యంబును వృషభంబులకు వైధే
కృతఖురత్వంబునుం గలిగె నంత. 77

ఉ. సజ్యము చేసి కార్ముకము శర్వుఁ డఖర్వబలాత్తగర్వుఁడై
పూజ్యమహాశుగంబు నరిపోయుచుఁ బాశుపతాస్త్రయోగసా
మ్రాజ్యము గర్గఁ జేసి గరిమంబున వెల్వ మటంచు దేవలో
కేజ్యులు వల్కఁ-చో విడిచె నేకతగొన్న పురత్రయంబుపైఁ. 78

తే. విమలసనంతన నిర్దేశ్యపరపురుష, విగ్రహ మొకండు పొడగట్టి వెలుఁగఁ జొచ్చె
శరము గ్రచ్చఱఁబాఱి త్రిపురముఁ గాల్చి, నీఱుగాఁ జేసి వెనుక వార్నిధినిఁగలిపె.79

తే. త్రిపురహరుఁడగుహరునిరుష్వీపులపహ్నిలోకముఁ గాల్పఁగా నోనవెఱకుఁ
డని శివుఁడు శాంతుఁడయినఁ జల్లాఱె నగ్ని, ప్రకృతి నొందె జగంబులుసకలజనము.80

వ. అంతఁ బితామహాగ్రముఖబ్రహ్మర్షులు కృతకృత్యు లై కృష్ణవాసుం బ్రణామపూ
ర్వకంబుగం బస్తుతించి తదనుమతంబున నిజనివాసంబులకుం జని రిత్తొంగున దేవ
కార్యతత్పరుం డైనహరునకుఁ బరమేష్ఠి సారథ్యం బనుష్ఠించి లోకహితం బొపా
దించె నీవు నట్లు కావరథకర్మార్థము కర్ణునకు సారథ్యంబు గావింపు మని కు రవేశ్వ
రుండు మద్రేశ్వరుం బ్రార్థించి మఱలియును. 81

సీ. ఈవు కర్ణునికన్న నర్జునునికన్న నగి, నీటికన్నను మేటి వేటికి నోడి
యు స్రకల్పుండు కర్ణుండు నీ వాఁబ్రహ్మదేవుఁ డాపత్తు నేజమునను
ద్రిపురాసురులఁ బోలె నిపుడు నాశిష్యులఁ, గెలిపింప నేర్తు వీ వెలమి నీ ప్ర
కృష్టసారథి యైన జిష్ణుని రాధేయుఁ, బలుఁబంపునం గల్చి పనుప యుము

తే. మేము గర్ణుండు నీ వార మేమి చెప్ప, జీవితాశయ రాజ్యాశ నీవలనన
కలిగి యున్నది మా కిష్టు కరుణఁ జేసి, జయ మొసంగుము మాకర్ణసారథి వయి.

వ. అని పలికి మఱలియు నొక్క యంతిపాసన్నులం గలసి మాతలిచిత్తి కిధర్మనిరూ

నొక్క-విప్రుండు సెప్పచుండ వింటి హేతుకార్యార్థసంహితం బయినదాని విని నీ
వొండువిచారింపక కార్యంబుదెనవాడవు క మ్మని పెండియును. 83

—దుర్యోధనుండు కల్యునకు భార్గవరామునిపరిభావంబు చెప్పుట—

నీ. భార్గవకులమునఁ బ్రభ్యాతిఁ గాంచిన, జమదగ్ని కుదయించె గొమరుఁ డగుచు
రాముఁ డాతఁడు నిస్స వామదేవునిఁ గొల్చె, సస్తోర్థ మతినయతాత్ముఁ డగుచు
నభవుండు సంతుష్టుఁ డై పొల్చి రామ నీ, హ్మాద్ధతేజిసిఁ మెల్లఁ నెఱిఁగికొంటి
నసమర్థుఁడు నపాస్తుఁ డగువాని కస్త్రము, లీరాదు వాని దహించు నవ్వి
తే. నీవు పరిశుద్ధుఁ డవు గమ్ము నీకు ననల,నస్త్రము లొసంగెద ననంగ నతఁడు మ్రొక్కి-
తగుదు నని తోచినపుడ నీ కగు నొసంగ, నంత దనుక శుశ్రూష నే నాచరింతు.84

వ. అని విన్నవించి నియమనిష్ఠాగరిష్ఠుం డయి పుణ్యోపహార బలివిహారాదులను బరమ
తపఃపరికారంబులను బహువర్షగణంబు లాత్రిణయను నారాధించిన నతండు ప్రస
న్నుం డై దేవతలయుఁ బితృదేవతలయు సమక్షంబున సర్వమంగళ విన నీరాముండు
నాకుఁ బరమభక్తుండు రక్షుండు నని వానిగుణగణం బుగ్గడించె నక్కాలంబున. 85

మ. తత బాహాబలదర్పితుల్ ఘనులు దైత్యోగ్ర మహామోహాక
ల్పితు లై వేల్పులఁ గండి వెట్టుటయుఁ దాల్మిం జేయ నేకద్రోరల్
శితకంటం గన పచ్చి వాఁడ నతఁ డీ శిష్యుండు నండుండు దే
వతలం బుచ్చి భృగూద్వహుండు నిటి సంధానించె భూమించుచున్. 86

తే. లోకహిత మొంది మైత్రిలి లోఁ దలంచి, విబుధవైరులఁ దనుమూఁడ వెడలుమనుడు
రాముఁ డే నక్షతాస్త్రిఁడ నేమొగమున, నసురులఁ గృతాస్త్రిఁ గెల్తు నభవచెపుమ.

చ. అనుడు మహేశ్వరుం డను మదాంధ్ర యి టమ్మ్యె జయింతు శత్రుల్ న
జను మెద సంశయింపకుము సర్వగుణంబులు నిన్నుఁ జొందుఁ బో
మ్మనిన మహాప్రసాదమని యాభృగురాముఁడు ఘోరచిత్తుఁ డై
చని సురవైరులఁ రణము సల్పెడు దానికిఁ జీరి యిట్లనున్. 88

తరళము. అని యెసంగుఁడు నాకు నీశ్వరు నంతవాని మనోబలం
బునన పంపక మై జయంబును బొంద వచ్చితి నెల్ల మి
మ్మును నెదిర్చి యనన్ సురాపులు పొరఁ బోచ్చి రణమ్మునఁ మె
పునన వారల నోర్చె వారల పోటు లాటులు నోర్చియున్. 89

వ. ఇ ట్లెల్లవారిం జయించి జమదగ్నినందనుం డానందంబున నంధకాసురారిపరిసరం
బున కేతెంచినం గాంచి కరస్పర్శనంబునం గపర్ది వానిమేనిక్షణంబుల నొవ్వువాపి
వానిచేతకుం ప్రీతుండై బహువిధనరంబు లొసంగి శస్త్రనిపాతంబునంజేసి నీమేను

నకు మానుషకర్మంబు వదలె నీవు పాత్రుండ పయితివి నీ కస్త్రంబు లిచ్చెదఁ బుచ్చు
కొమ్మని యభిమతాస్త్రంబు లన్నియు నిచ్చి యంపిపుచ్చినం గృతాస్త్రుం డగునతం
డనుజ్ఞాతుం డయి నిజనివాసంబునకు నిర్గమించె నని విని నోమహామహేంద్రా!
మహోమహుం డగునాభృగూద్వహుండు మనకర్ణునకు ధనుర్వేదంబు సాంగోపాం
గంబుగ నొసంగెఁ గర్ణునం జేయుంత వృజినం బున్నను భార్గవరాముం డస్త్రంబు
లనుగ్రహించువాఁడు కా డాకర్ణింపుము. 90

ఉ. కర్ణములక్ సకుండలయుగంబును సైఁ గవచంబుఁ బుట్టుతో
నిర్ణయ మయ్యె బాహుపులు నేత్రములుక్ వెడఁదల్ దలంపఁగాఁ
గర్ణుఁడు రాజవర్ణమునఁ గల్గిన దీవసుతుండు గాని దు
ర్వర్ణసముద్భవుం డయినవాఁ డొకఁ డుండుఁ దలంచు మాఁపనే. 91

క. ఏతాదృగ్విధసుగుణా, స్వీతుఁడు సూర్యాగ్నిసదృశవిస్ఫుతతేజుం
డే తీరున సూతకులో, ద్భూతుం డగు చెపుము లేడి పులినిం గనునే. 92

తే. కవచకుండలమండితకాయు విపుల, వక్షు నానానుభుజు విశాలాక్షు రామ
శిష్యు శత్రునిబర్హిణుఁ జెప్ప నగునె, మనవ్యసునిఁ బ్రాకృతుం డని మద్రనాథ. 93

ఉ. ఇట్టిది నాదు నిర్ణయ మహీనపరాక్రమ నీకు వేడికోల్
గట్టిలి నాలకింపు రథ కస్మను సారథి మిన్న నెన్నిలో
నెట్టియెడ్ల సమర్థ మగు నీ వల శల్యులకి భూత సూతుఁ్ల
సట్టులు యంతవై సుఁపు మాహవదోహలుఁ డైన కర్ణునిక్. 94

వ. అనిన శల్యుం డతని కి ట్లనియె. 95

తే. అధిప! నే వింటి నీయుపాఖ్యాలము లిటు, హరి మొఱంగి మొ రమేఘ్ని హరునకు బలె
నరునకు నియంత యయ్యె నీదురమునందు, నట్టిజగజ్జెట్టి లోకత్రయమునఁ గలఁడె.

మ. ఎటులే సూతసుతుండు పాండుసుతునిక్ హింసించినం గొంచ కు
త్కటతేజుం డగుశౌరి చక్రధరుఁ డై గన్పట్టి కయ్యంబునక్
బటుబాహాబల మెట్లి లోకము నుతింపం స్నీద్ధసన్యంబులక్
వితతాటం బొసరించి త్రుంచు నతని స్వీకింపలే రేరునుక్ 97

వ. అనిన నీసుతుండు మద్రపతిదిక్కు మొగం బై నీ విట్లు సర్వశస్త్రాస్త్రప్రపారంగతుం డై
శత్రుభృద్వారిష్ఠుం డగుకర్ణు ని ట్లవమానింప నోప్పదు భీషణం బైనవాజ్యాశాసో
పంబు వినినంతన కౌంతేయులబలంబులు పలుచెఱంగులం బడి పలాయనంబు నొందు
నాలకింపు మమ్మహారథుండు. 98

సీ. మాయావియై ఘోరమార్గంబులం బోవు, నసుర ఘటోత్కచు నడచుటయును

నరుఁ డిన్ననాళ్ళు నెదురలేనియట్లు బా, హాశక్తియుక్తమై వడరుటయును
వింటి కోపున భీకు నంటుచు నోరోరి, తిండిపోతా యని తిట్టుటయును
మాద్రేయుల జయించి మఱి యేకతమునకో, పొడవడంగింపక విడుచుటయును
తే. సాత్యకిని గెల్చి విరథుఁగా నటుపుటయును, బార్థతపురోగము లగునప్పాండవబల
ముల నసిం బెక్కుమాఱులు గెలుచుటయును, నీకుఁ బ్రత్యక్షములుగా వెన్నఁబలలామ.
క. కులిశాయుధహస్తుని నే, గలనం గెలువంగఁ జాలు కర్ణుం డన నీ
తులువలు పాండవు లాతని, గెలుచుట కలలోనిమాట కృతముఖ వింటే. 100
వ. నీవు సర్వాస్త్రవిదుండవు సర్వవిద్యాపారంగతుండవు భుజవీర్యంబున నీకుఁ దుల్యుం
డీలోకంబున లేడు శత్రువులకు శల్యభూతుండు వగుటంజేసి శల్యుండ వైతివి నీబాహు
బలంబున సర్వసాత్వతులును వినాశసంబు నొందఁ గలరు నీకంటెఁ గృష్ణుండు బలా
ధికుండు నా నొప్పఁడు నీమూలంబునం జేసి మే మూలంబునం గూలినభూపాలుర
ఋణంబు దీర్చి కృతకృత్యులము గా నున్నవార మనిస శల్యుం డల్లన ని ట్లనియె.

—♦శల్యుండు దుర్యోధనవాక్యంబునఁ గర్ణునకు సారథ్యము సేయ సంగీకరించుట♦—

చ. హరుసము వచ్చె నీయెడల నందఱుముందఱ నన్ను దేవకీ
వరసుతుకన్న మిన్నగను బల్కితి కావుఁ సూతసూతి కే
సరదము ద్రిప్ప నప్పనికి నయ్యెద నెయ్యెడ నెట్లు వల్కినన్
దొరయును గర్ణుఁడుం గినుకఁ దోఁగఁగ రా దని మున్న చెప్పదుగ. 102
వ. అనిన నీతనయుం డట్లకా యని సంతసించుచుఁ గర్ణుం గాఁగిలించుకొని నీవీశల్యసార
థ్యంబున నింద్రుం డింద్రారులం బోలె భండనంబునం బాండుసందనుల నెల్ల మ్రదింపు
మనిన నతం డతనిచెన మొగంబై మద్రేశ్వరుండు మన కిష్టుం డయ్యో గాని ప్రహ్వా
ష్టుండు గానిచందంబునం దోఁచుచున్నవాఁ డతని మఱియు మధురవచనంబులం దేర్చ
వలయు ననిస దుర్యోధనుండు వెండియుం జని కర్ణుం డిప్పుడ కవ్వడిం దొడరఁ బోపు
చున్నవాఁడు సీపు ప్రగ్రహంబులం బట్టి హయంబుల నడపుచు వాసుదేవుండు వాస
వి బలె పీనికిం గావఁ గా వలయు నని మాటికం జెప్పుచుంట సని యుప్పఁ బలికిన
మద్రేశ్వరుండు కౌరవేశ్వరుఁ గౌఁగిటం జేర్చి నేను బ్రీతుండ నయితి నీకుఁ బ్రియం
బయిసదాని నెట్టులైనం జేసెద మీ చేసినసమయంబు మఱువక హితకాముఁడ నైన
నాప్రియాప్రియవచనంబులకు నీవును గర్ణుండును సైఁచునది యనినవైకర్తనుండును.
క. భూతేశునకు స్వయంభువు, శ్వేతతురంగునకు వృష్ణివీరుఁడు వలె నీ
వీతతి నారథమునకున్, సూతుఁడ వై హితము, గూర్చఁ జూడుము శల్యా. 104
వ. అనిన నతం డతనితో నిట్లనియె. 105

తే. తగ దటం డ్రార్యులాత్మనిందయునునాత్మ,నుతియుఁబరనిందయునుబరస్తుతియునయినఁ
బ్రత్యయార్థము నీ కేను బలుకుచుంటి, నాత్మనుతి యని తలఁకఁ బో కంతరాత్మ.106

తే. అప్రమాదప్రయోగము లనువుపడఁగ, జ్ఞానవిద్యాచికిత్సిత స్థానములను
మాతలికిఁ బోలి శక్రునిమహితరథము, గడపఁ జాలుదు నీతేరుగడపు టరుదె. 107

వ. నీవు విజ్వరుండ వై నరుం డవిలి పోరు మనుచున్నంత ధరణీకాంతుండు సంతోషిం
చుచుఁ గర్ణుం గని యి ట్లనియె. 108

మత్త. వాసుదేవుని కీడఁబోవనివాఁడు మద్ర్పభుం డనిఁ
వాసవాత్తరథంబుపైఁ గనవచ్చి మాతలిమచ్చునఁ
వాసవాత్మజు నోర్చు నీరథవాజు లన్నడపింపఁ గా
బాస చేసెను గాన గెల్వుము భండనంబునఁ బొండవున్. 109

క. అని పలికి మఱియు శల్యునిఁ, గనుఁగొని నీతోడుపాటు గలుగుటకతనఁ
జననాథ కర్ణుఁ డాజిం, గొని పార్థుల నెల్ల గెలుచుఁ గొఱలే కుండన్. 110

వ. అనంతరం బాసూతసూనుండు ప్రీతుం డై నిజసూతుం బిలిచి నీవొక్కరథంబు విధి
వత్కల్పితంబు చేసి తె మ్మనుటయు నతం డట్లు గంధర్వనగరోపమంబును జైత్రంబు
నగుదివ్యరథం బొండు సంతరించి తెచ్చి జయింపు మని దీవించి యిచ్చిన నతండు
వేదవిత్పురోహితమంత్రాభిమంత్రితం బగుదాని మఱియు నభ్యర్చించి భాస్కరోప
స్థానపూర్వకంబుగం బ్రదక్షిణంబు గావించి సమీపస్థితుం డైనశల్యుం గాంచి రథం
బధిష్ఠింపు మని సవినయంబుగం బ్రార్థించుటయు నతండును. 111

క. సింగము గిరిశృంగమునకు, లంగఁ గొనురీతి నధికలాఘవ మెసఁగన్
సింగాదించినకర్ణుఁ, డ తాంగముపై కుఱికి నొగల నధివసియించెన్. 112

తే. అంత శల్యాశ్రిత మ్మగు నమ్మహారథమ్ముపై కెక్కి రాధేయుఁ డెమ్మె మీఱె
మెఱుఁగుతోఁగూడుమేఘంబుమీఁదికేగి, మెఱయుబాలార్కబింబంబుతెఱఁగుదోఁప. 113

తే. ఏకరథగతు లగువారలాకసమున, మొగులపై సూర్యుఁ డగ్నియు మొనసి వెలుఁగు
పగిది నొప్పిరి భూభుజుల్ ప్రస్తుతింప, గౌరవాళికి నానంద మేరుపడఁగ. 114

వ. అప్పుడు. 115

క. పరివేషమధ్యగతు డగు, తరణి నలెన్ శరగభస్తితతు లొప్పి రథాం
తరమందు వెలుఁగుకర్ణునిఁ, బరికించి భనహ్నుతుఁడు సలికే బ్రియమునన్. 116

శా. భీష్మద్రోణులు భీమపార్థుల ననిం బిల్తేసి గిట్టింతు రం
చూహ్యంబుఁ వెలిపుచ్చినాఁడ నది యిట్లూఁగాడె వ్యర్థంబ యై
గ్రీష్మాదిత్యునిరీతి నీ నలరి వైరివ్రాతముం గూల్చి రో

చిహ్నత్వంబున వారు సేయనిసనిం జేయంగ నర్థించెదన్. 117

తరళము. అపరవజ్రధరుండు నాసమరాంగణంబున నొప్పి నీ
విపుడు బొడుదలక్ యుద్ధిష్ఠిరు నేచి పట్టుము ఫాల్గునున్
గృప యొకింతయు లేక కొట్టుము కే ల్వడిం గొని భీమము
ఖ్యపరచక్ర మడెల్లఁ ద్రెళ్ళగఁ గాల్చిపుచ్చుము గ్రచ్చఱక్. 118

వ. అని పలికి నీకు భగ్నం బయ్యెడు మనుచు నీవించుచున్నంతఁ దూర్యాయుతంబులును భేరీసహస్రంబులును నొక్కఁ బెట్టఁ బిమ్మ సురలు సన్నియెఁ రాధేయుండు శిల్యుం జూచి యి ట్లనియె. 119

చ. రణమున విక్రమింతు నడి గర్వమునుక్ నపహరింపు మస్త్రమునుం
గణక నర్జింతు నొంతుఁ గుతకమ్మున ధర్మజ్ఞేమముఖ్యులక్
బణితము గా సుమోధనునిపాల జయంబుగఁ గంకపత్ర మా
ర్గణగణముక్ బరంపరలు గా నిగిడించెద నెంచఁ గా నృపుల్. 120

వ. అని పలికిన శల్యుండును. 121

—శల్యుండు కర్ణునుత్సాహంబు నెడ మాపు టాము—

తే. సర్వశస్త్రాస్త్రవిదులును సర్వవిక్ర, ములు మహోత్సాహులునుఁ మహాబలు లజయ్యు
లసహు లగుపాండవుల నేల యవమతిగను, బలికెదవు వారి కిస్రడు నలుకఁ దగునె.

సీ. అగ్నిపాతంబున కగ్రజం బగుగాండీ,వారవముల్ చెవి సైనయపుడు
భీమసేనునిచేత భీమమై చనుగద, గజఘటలఁ గూల్చి గాంచినపుడు
యమరాజసుతునిశ్రేమ లెట్టనై చూడ్కు--, లంతటఁ బర్వి పై కలమినపుడు
, కవలబాణంబు లాకస మెల్లఁ దామనై, సొమ్మ రా నెన్మోన సోకినపుడు

తే. సత్యకాత్మజముఖ్యసుకుత్రియచయ, మెల్ల కడ నెత్రువాకలు దెల్లముగను
బాఱఁ జేయుచుఁ బైపయి వచ్చినపుడు, పలుకఁ బో వింత చులుకఁగాఁ బలువవీవు.

వ. అనిన వానివాక్యంబు లాదరింపక మెడచెవిం బెట్టి పొద పొద పొమ్ము పొమ్మను చున్నకర్ణునిం గని కౌరవులు హర్షోత్కర్షంబున సింహనాదంబులును శంఖనాదంబు లునుగావించిరి భేరీప్రముఖనానావిధవాదిత్రంబులు మెల్లు మ్రోసె నయ్యవసరంబున.

సీ. కంపించె మొఱయుచు గహ్వారి యంతయు, రాలె నుల్కలు మహాభీలముగను
దిగ్దాహ ముదయించెఁ దెఱపి, లే కశనులు, పడఁ జొచ్చెఁ బెనుగాలి పట్టి వినఁ దె
కురిసె నెమ్ములవాన ఘోర మై మృగపక్షి,గణము లం దసనవ్యగతులఁ దిరిగె
మొగ్గతిల్లెం గుజ్జములు నాహనము లెల్ల, విడిచెఁ గన్నీళులు విస్రుతముగ

తే. శస్త్రములమంట లెసఁగె గృధ్రజములువడ కెఁ, బొడమె నెన్నేని యుత్పాతములుమఱియును

సౌగతకులనాగసూచకమ్ము లగుచుఁ, గగనభూమికిఁ గర్షంబు కరలి నపుడు. 125

క. కొరవు లయ్యుత్పాతము, లరసి యును వైనమోహితాత్ములు గానన్
సారమతి నరసి కైకొన, కూరక జయ మెంచి పొగడి రొయ్యనఁ గర్ణున్. 126

వ. అనంతరం బారాధేయుండు రథాంతరంబున బాలసూర్యప్రభాభాసమానుం డై కూరు చుండి భీష్మద్రోణపరాక్రమంబు దలంచి ధనంజయకర్మాతిశయం బెంచి మానదర్ప గర్వ్యమానమానసంబునఁ గ్రోధానలంబు ప్రజ్వరిల్లఁ బెల్లు విశ్వసించుచు శల్యుం గాంచి యిట్లనియె.

చ. అడిదము చేతఁ బూని రథ మధిరోహణ మాచరణాసముఁ గాంచి యున్న నే
జడియను వజ్రహస్తు రణ శక్తుఁడ పక్షపరాక్రమంబునన్
వడినడఁ గిన్కఁ గైకొని వచ్చినఁ గాని నరేంద్రచంద్ర! నన్
వెలిన దస్థిగత్వము ధనీసుతకుబ్జులసాటి గాంచుటన్. 128

సీ. వినుఁ మవధ్యులు ద్రోణభీష్ములు వధ్యులై, రని నంత సాధ్యస మగునె నాకు
గురుఁడ వస్త్రవిదుఁడ ఘట్టు కూలినతనవారిఁ, గనియుఁ బగఱ చేయఁ గలుగఁ డయ్యె
శౌర్యధైర్యంబులు శస్త్రాస్త్రసంపత్తి, గాంగ్రోణి దలఁచి నేఁ బలుకుచుంటి
నట్టిమహోగ్రుఁడ ఘట్టిమిట్టికి నగ్గ, మనుజ నెల్లర నెంచు నాకులుగఁ

తే. దెలివి పెంపున నెఱతఁచిఁగించి కనినఁ, గర్మమునకంటె నైనయోగంబుకంటె
నించుకేనియు గ్రువము లే దంచు నిన్ను, నుచితకోవిదుఁడఁ గాఁ దీయుదు నృపవరేణ్య.

చ. బలము పరాక్రమంబు శరవారిమ లస్త్రము లాయుధమ్ములుం
గలిగి సుఖం బొసంగుటకుఁ గాఁపు మనుష్యున కంచుఁ దెల్లమై
తెలియఁగ వచ్చె నచ్చలము తేజము గల్గి ధనుర్ధరుండు నై
వెలసినద్రోణుఁ డిట్లలతిప్రేమలు పాటులఁ గయ్యె నా వినన్. 130

తే. గురుఁడు వడినట్టి పాండవవరబలంబు, తోడి పోరున కెవ్వఁడు తొడరు ననుచు
సందియంబడునట్టిద సనుకుఁ గాని నిట, మగఁడు నోయినలాగు లిట్లగును గాకె. 131

క. వీఁక మెయి నేను గాక, ప్రాకారికుమారుఁ డాఁక బసి పోరుటకున్.
దేఁకువఁ జూపుటకున్ మగఁ, డీకడ నొక్కఁడు లేఁడ యిది నిక్కము నో. 132

ఉ. బాలుఁడు నాఁడు బెంగలిడఁ బార్థివపౌరుష మెల్లఁ బోవఁ బెం
జాలికి నై నయిట్టిత ఉ సంతమసంబున వచ్చి యుండ నే
నేలిక కార్తి వాపుటకు నెగ్గట కృత్యము గాన నిట్టి పాం
చాలురుఁ బాండవుల్ మొనయుచక్కటికిం జన నిమ్ము తే రొగిన్. 133

ఉ. ఓపుదు నేని మాఱుతుర నొక్కఁడ నుక్కడఁగించి వత్తు నే

నోపన యేని ద్రోణపథ మోయన ముట్టెద నింతె కాని యీ
భూపతు లెల్లఁ జూడ వెఱపుం గల నై యెదుగంగ నేర నీ
పాపము ద్రోహహూప మయి పట్టెదు మిత్రునివంకఁ గట్టనై. 134

తే. చచ్చుఁ బ్రాజ్ఞుఁడు మూఢుండుఁ జచ్చు నట్లె, యెపుడునన్ని హితంబయిమృత్యు వెసఁగు
విధివిధానము దాటంగ వెరవు లేదు, దేనికేఁ గింత నేయుట కానిమాట. 135

మ. చిరమిత్రుం డయి పుత్రునిం బలెఁ గడుం జెల్వార వీక్షించుచుఁ
గురునాథుండు బహుప్రకారించెడి ననుఁ గోత్రాతలాధీశ! నే
వరదుం డాతనికిఁ హితార్థ మయి సంవర్తించుచున్ భోగముల్
పరివర్జించుఁ కాక ప్రాణములు నేఁ బాటింప నొక్కింతయుఁ. 136

సీ. వ్యాఘ్రచర్మాస్తరణావృతంబు నహూజ, నాఁటము కనకధ్వజాంచితంబు
శాతకుంభత్రికోశసమేతమును రజ, తత్రివేణుకభూషితము రథమ్ము
తురగప్రబర్హముల్ శరశరాసనములు, ఖడ్గశేటములు శంఖమును గదయుఁ
బరమాయుధంబులు బహ్వస్త్రశస్త్రముల్, పరశురాముఁడు నాకుఁ గరుణ నిచ్చె

తే. నిన్నియు సముజ్జ్వలంబు లై నెసకపెసఁగు, చుండ నే నిమ్మహారథస్థుండ నగుచుఁ
బోరి మృత్యువు దా వచ్చి ప్రోచె నేని, సమరమున నేఁడు చంపెద సవ్యసాచి. 137

వ. యమవరుణకుబేరవాసవులు నిజాయుధగణంబులతో వచ్చి రక్షించినను విష్వచ్చుని నేటిసంగ్రామంబున సహాబాంధవంబుగ ప్రమందించుట నిక్కం బని వికత్థనంబుగఁ బ్రగల్భవచనంబులు వలుకుచున్నకర్ణుం గని మద్రేశ్వరుండు పకపక నవ్వి యుపహసించియు నవమానించియు నిరసించియు ని ట్లనియె. 138

—శల్యుఁ డర్జునుం బ్రశంసించి కర్ణునిఁ దూలనాడుట.—

చ. అతిరభసంబునం బలికి తఁ డొకయింతయు లేక చాలు చా
లతిశయ మయ్యె నియ్యెడల నంత వికత్థన మేల చేసి కో
నతగుఁడ! ని న్నెఱుంగనినరాధిపుఁ డుండునె భూతలంబునం
గృతముఖుఁ డర్జునుం డతనికిం బ్రతి యే నినుబోటితూటరుల్. 139

న. అర్జునుం డలంతి యనుకొనుచుంటి వాకర్ణింపుము. 140

క. యదుపతిరక్షిత మగుపురి, సదమద మొనరించి భద్ర జయ్యున గొనియెన్
ద్రిదశేంద్రతనయుఁ డీక్షియ, నొదవింపఁగ నతఁడు గక్క నొడ్డలకు వశమే. 141

క. మృగవధ కలహాముకారణ, ముగఁ ద్రిభువనవిభునితోడఁ బోరి జయించెన్
జగదేకవీరుఁ డానరు, మగఁటిమి పాటింప కుంటి మనుజాడ వగుదో. 142

సీ. ఎఱుఁగవో యింద్రాదు లెదిరింపఁ గా నోర్చి, ఖాండవ మగ్నిలోఁ గలిపినాఁడు

తెలియవో కాలకేయుల నెల్ల ప్రేల్మిడిఁ, గదసరంగంబుసఁ గాల్చినాఁడు
తలఁపవో ఘోషయాత్రకుఁ బోయి గర్వించు, కౌరవావళి నెల్లఁ గాచినాఁడు
మిఱుచిత్తో గోపుల మరలించి మి మ్మెల్లఁ, బందలువందలు చేసినాఁడు
తే. నాఁడు నాఁడును నీబీర మెందుఁ బోయె, నుండ ని మ్మిప్పు నీకయి భండనమ్ము
పస్థిత మ్మయ్యె నె న్నిచ్చి పాలకుంచు, వేని సరుచేతఁ గూలుదువే నిజంబు. 143

వ. ఇ ట్లతిపరుషంబుగం బలికిన సలుక నడంచుకొని కర్ణుం డతని కి ట్లనియె. 144

చ. చవులకుఁ గానిమాట లివి చాలఁగ బల్కితి వ్రీడివాఁడ వై
యపు సపు నిన్ను నేమియన నౌ నిపు డీ వనిసట్టు లింతలోఁ
దవులుఁ గదా రణం బచట నాభుజశక్తియు లాఘవంబు నీ
వవగతమై నెఱింగి యను మప్పుడు చెప్పెద నిప్పు చేటికిన్. 145

వ. అనిన మద్రేశ్వరుం డట్లయగుం గాక యని మాఱువలుక కూరకున్నఁ గర్ణుండు యుయుత్సుండై రథంబు మోవని మ్మనిన నతం డట్ల కావించుటయు నిచుకలో నిర్ణుండరిబలంబు డాయం జని ధనంజయుఁ గానం జాలక తనశాక కాసందించు మనబలగంబువారిల నొక్కొకనిం దిలకించి నా కపు డర్జునుం జూపినవారికిఁ గోరిన ధనం బొసంగెదఁ గాదేని రత్నసంపూర్ణం బైనశకటం బిచ్చెద నది కాకున్నఁ గాం స్యంబు పదుకునూఱుగోవులును గాఁ నూఱుగ్రామంబులును నొక్క-శ్వేతాశ్వతరీ రథంబును వలయు నన్న నాఱుకసకగజంబులను నృత్తవాద్యగీతవిశారద లగు నూర్గురు స్త్రీరత్నంబులును నూఱునాగంబులను నూఱుశతాంగంబులును నూఱు గుట్టంబులును మఱియు సువర్ణశృంగంబులు నవత్సంబు లగుననూఱుధేనువులును మఱియు నఖిలమించిన హేమభాండపరిచ్ఛన్నంబు లగునేనూఱుహయంబులును గాంభోజవాటియోజితం బగుజాతరూపరథంబును నింతియ కాక రత్నకాంచనభూ షాభూమితంబు లగుననూఱులకుంజరంబులును వెండియుం గోరినఁ బ్రత్యాసన్నప నోదకంబులును ధనధాన్యసంపన్నంబులు నగుపదునాలుగుసైన్యగ్రామంబులును రాజ భోజ్యంబు లగుపదునాలుగుత్తమగ్రామంబులును నభినవయౌవనాభిరామ లగునూఱు గురుమాగధదాసులును మఱియు ననేకవరంబులును నాకుఁ గలధనంబంతయును గృష్ణార్జునులం జంపి వారి విత్తం బంతయులు నిచ్చెద మఱియుఁ గృష్ణార్జును లున్నచో నటఁగించిన వారి కభిమతార్థంబు లెల్ల నొడఁగూర్చెద ననిపలుదెఱంగులం బలుకుచు శంఖంబు పూరించిన నాకర్ణించి సానుజుం డగుదుర్యోధ నుఁడు సంతసించె నప్పుడు నిస్సాణాదితూర్యనిస్వనంబులును సింహనాదంబులును శంఖనాదంబులును బుస్సు ముట్టె నట్టియెడ మద్రేశ్వరుండు వికర్తమానుండగుసూత

సూనుం గాంచి హసన్ముఖుం డయి యిట్లనియె. 146

ఉ. వారిక పీఁకఁ ధన మవారిగ నిచ్చి ప్రయత్నపూర్వక
స్వీకరకలాకలాపము పొసంగ నటుం గన నేఁ కిమ్మహా
వీరుఁడు విగ్రహప్రియుఁడు వేడుక లోడిక లెత్త నిత్తెఱఁ
గోరుచుఁ బాన వచ్చు గనుఁ గో నిను సిగ్గును బాతు వాతనికిన్. 147

చ. తెలియవు మోపాసములఁ బ్రోచ్చోఁ దలంచి కుబేరు నట్లు మి
క్కిలి ధనమిత్తు నంచు విడి కేవల దూష్య మపాత్రదానముల్
సలిసినదాన దోసము లెసంగు ధనం బది మూర్ఖుచుండినన్
సలుపుము పుణ్యకార్యములు నట్టను లెన్న లభించుఁ బుణ్యముల్. 148

వ. అని యింతం బోక. 149

క. ఎఱుఁగవు కృష్ణులఁ నిర్వర, మఱఁకుఁ నోడింతు నంచు మహి నెందేనిం
బిఱుసువడి సక్క- సెంగిము, నలుముటఁ కని విని యఱుఁగనది కల దాఁకొక్క. 150

చ. ఇది తగ దంచు ని న్నెవఁడు నేని సుహృద్వరుఁ డాఁగి నుండఁడే
విదితము గాఁగ నగ్నిఁ బడ వేఁడుచునుంటివి వేఁడ లాసిటు
య్యది యన నయ్యె నీకు నిట కారయఁ గాలము తీఱి గావునన్
గదలిక సేయు మంటి విటు కార్య మకార్య మటంచుఁ బెక్కఁటా. 151

తే. బ్రదుకఁ నెంచినవాఁడు నీపలె నవనిఁ, జెప్పులకుం గానినొడు విట్లు చేయఁ డకట
కుత్తుకకు నిండశిల గట్టుకొని మహిఁ ద్రొళ్ళి, గేల నీదుట నీదుచిర్షి తనుఁ. 152

తే. ఒంటిఁ గాండీవి మాకొఁకఁ గోటగలిగి, పోరుకొనఁ బ్రాఁమ్మహ్యాహమ్ముపొనరఁబనిచి
బ్రదుకఁ దలతేని నామాట బడ నడుపుము, ధార్తరాష్ట్రార్థమిట్లందుఁ దవిలితవిలి.

క. నీపైఁ గోపంబునఁ గా, దీపగిదిం దవిలి పలుకు టీశునికార్యం
బేపగిది నయిన లెస్సగ, నై పరఁగుట కనుచు నెఱుఁగు మధిరధిషణయా. 154

వ. అనుటయుం గగ్గుండు కటకటు బడి యిట్లనియె. 155

ఉ. నాదగుబాహుపీర్యమును నమ్మి ధనంజయు త్రోడఁ బోరికోఁ
గాదన కుత్సహించెదను గాని మఱొక్కఁడు గాదు శల్య! నీ
వీదరి మిత్రరూపమున నేర్పడి యుండినశత్రుమూర్తి వే
జేదియెయొ పల్కి నన్నరయ కిట్లరితిన్ వెఱపింతు పక్కటా. 156

ఆ. వజ్ర మెత్తి వచ్చి వాసవుండును నాదు,నాశయంబు మానునట్లు సేయ
నోపఁ డనఁగ మర్త్య నోక్కనిఁ జెప్పంగ,వలయు నొక్కొ- యిట్టిపలుకు లేల. 157

వ. అనుడు మద్రేశ్వరుండు వానికిఁ గోపంబు దీపింప మఱియు నిట్లనియె. 158

ఉ. కవ్వడి నెవ్వడిం గలిగి గాండివచాపమునుండి కాండముల్
ఆవ్వుళఁ బాఱ నేఁ బఱతఱిఁ భవదీయచమూసమూహముల్
త్రెవ్విఁడఁగ నీయుపాలు ద్రుంచినయంతటిపుట్టిగింతకై
నెవ్వగ నివ్వటిల్లు మది నీ వనుతాపము నొంద కుందువే. 159

తే. తల్లికుపవెక్కి చదల జాబిల్లిఁ బట్టఁ, జేతు లాడించుబాలునిరీతి నీవు
మోహమునఁ జేసి నరుఁ బిల్తు వాహవమున, గెలుతునే నని పలుకుచుఁ గేరడములు.

ఆ. తీక్ష్ణధార మైనదివ్యాస్త్రసూలము, మీఁదఁ దనువు సేర్చి మిట్టిపడఁగ
నూహ సేయునట్లు సాహసంబునఁ గ్రీడిఁ, దాక నెంతు చేయు దలఁప పగట. 161

సీ. తుంగ్రమృగం బేచి క్రుద్ధమృగేంద్రము, బెల్చి గయ్యమునకుఁ బిల్చినట్లు
కుంజేలు బేలనై కొని లేనిబల మెల్ల, మదగజంబును దాఁకఁ గదిరినట్లు
మెఱఁగ నైనసన్నగాల మెఱఁగ గర్వించుచుఁ, గోలుపులిం ద్రోయఁ గోరినట్లు
పుల్లెలన్ నాకుటఁ జెల్లుబడిం గుక్క, ముల్లుగుచుఁ బట్టపై మొనసినట్లు

తే. భోగి పతగేశ్వరునిఁ బోరఁ బోవునట్లు, లేగ వృషభేంద్ర మారొక్కఁ లేచినట్లు
మొఱసి చిఱుకప్పయుఱుముతోఁ మొనయునట్లు, నీవు నాల్గునఱుమంగఁబోవుటరయ.

క. బలగత మగుసర్పముపై, దెలియక బాల్యమున జనుఁడు తెగి పొడిచినయ
ట్లులు నీవు మోహవశమున, దెలియక వివ్వచ్చు దాక దివిరితి వకటా. 163

తే. వనులఁ గుందేళ్ళతోడ్పాఁ వలన నలరి, చియ్యగొని నక్క తను దాన సింగమునని
చెప్పకొని గంతు లిడునట్లు చిన్నఁ గన్నఁ, నరయనంతకు నీ విట్లు లాడుచుందు. 164

మ. పులి నే నందుపు గాండివధ్వని చెవిం బాఱింప రా నంతకుం
బులికిం బోనికిరీటి వేగ రథ మీపాంతం బ్రవర్తించి క
న్నులకుం గాసఁగ వచ్చినట్టితఱి నీనూలోకులు నీపల్కు లె
ట్లులొ వోవుఁ బరికింప నక్క వయి గొడ్డుం బోతు వౌ దానయన్. 165

వ. అని మఱియు నోయి కర్ణా! నీవును సవ్యసాచియు సృగాలశార్దూలంబులు మూషిక బిడాలంబులు శ్వానసింహంబులు శశకుంజరంబు లను బ్రఖ్యాతిం గాంచి యుండు రని యధిక్షేపించిసం గోపించి కర్ణుండు శల్యుం గాంచి యి ట్లనియె. 166

—♦కర్ణుండు శల్యునిపాక్యంబులం బెనసి పలుమాటలాడుట♦—

సీ. గుణవంతు లగువారి గుణములు గుణవంతుఁ, డెఱుఁగఁగను గుణహీనుఁ డెఱుఁగఁ డోయి
గుణహీనుఁ డవు నీవు గుణమును నగుణంబు, నెఱుఁగఁ జాలినవాఁడ వెట్లు లగుదు
వే నెఱుంగుదు నరు నిద్ధాస్త్రశస్త్రములు, వీర్యంబు క్రోధంబు విక్రమంబు
నీ నెఱుంగవు వాని లావును నాలావు, నే నెఱింగియె పోర నెంచితి నిటు

తే. తడవులంబట్టి పూజింప బడి మదీయ, శరభ నున్నది నాగాస్త్ర మరయ మేరు
శైలమును నైన గూల్పంగ జాలు దాన, జిష్ణునో కృష్ణునో కూలఁ జేయుదు సని.

వ. వృష్ణివీరులలక్ష్మియుఁ బొండుపుత్రులవిజయంబును గృష్ణార్జునులపైఁ బ్రతిష్ఠితంబు లట్టివారితోడం బోరుటకన్న మే లొండు లేదు వాలచక్ర గాండీవంబులును గరుడ కపిధ్వజంబులును భయంకరభీషణంబులు గాని నాకుఁ బరితోషణంబులు నీవు యుద్ధ కోవిదుఁడవు గామించేసి సంత్రాసంబున నిట్లు ప్రేలుచుంటివి గాని యెండు గాదు విను మే నయ్యిద్దఱు వధించి పదప నిన్నుసహా బాంధవంబుగ వధించెద నోరిపాపడేశ సంధవా! యుక్షధ్ధ! 168

ఉ. శత్రుఁడ వీవు మిత్రుఁ డనఁ జాలి సనుఁ వెఱపింప వచ్చి లీ
మాత్ర పునీయమాటలకు మాదృశధీరులు భీరు లౌదురే
క్షత్రియపాంసనా! వినుము చంపెదఁ జచ్చెద నింతకాని యీ
ధాత్రిలించు నేనియు నెడఁ బుడ మీడఁ జలింప నితేయుఁ. 169

క. వేవురు గోపిండులు పడి, వేవురు పాల్గునులు నూఁడి వెనఁ బన్నిన నే
జేవమెయి నే నొకండన, పోవక వెనకువ జయంబు వొందనె కుమతీ. 170

వ. మీమద్ర దేశంబునం గలదురాచారంబు లన్నియు నాబాలవృద్ధంబుగ సందఱు లోళ్ళలోకళ్లిం బాడుచుందు రాగాధ లన్నియుం గొందఱు బ్రాహ్మణులు రాజస న్నిధిం జెప్ప వింటి నవి నే నిప్పుడు నివు వినం జెప్పెదఁ జెప్ప నేమున్నవే నుత్తరంబు సెప్పము లేదేని మూకీభావంబు వహింపు మని యిట్లనియె. 171

—♦కర్ణుండు మద్రదేశదురాచారంబు లుగ్గడించుట.♦—

సీ. మద్ర దేశీయుఁడు మదిరిత్తకలహించు, మిత్రునకుం గీడు మిడికి చేయు
ముద్ర వాక్యములకుఁ జొచ్చునాతనిపొత్తు తగ దవ్వనిక నట్టిశఠులు నైన
ఖలుఁడు సనృతవాది గర్వి మద్రకుఁడు చ, చ్చెడుదుర్మ దురాత్మ్య ముడుగ కుండు
ధర్మశూన్యుం డైన తద్దేశజునితోడి, చెలిమియుఁ బగయును జేయ రాదు

తే. తల్లి దండ్రియుఁ గొడుకునత్తయునుమామ, కూతునన్న యుఁదమ్ముఁ డుకోడలిష్ట
బంధు లితిఁడులు నాక సంబంధు లగుచు, స్త్రీలు పురుషులు రమియింతు రోలి సచట.

ఉ. శిష్టులు గాము మద్రకులు చేఁటలు వెల్లుఱు గొడ్డుమాంసముఁ
బుట్టికి నై మెసంగు చొకపొద్దును మానక కల్లు ద్రావుచుఁ
దుష్టు లనంగఁ బే ర్వడసి దోరుమ దొస్సచుఁ బార్లి ప్రేలుచున్
గట్టగతిం బ్రర్తలుచుఁ గాలముపుత్తురు మత్తి చిత్తు లై. 173

ఉ. ఆరియ మద్ర దేశభవు లంచలు మందలును న్మ్లేమసుఁ

వారలంగోడిపోవ్తు గొన వచ్చినయెట్టిడనేని శూద్రసం
స్కారకుఁ డైనబ్రాహ్మణునిచందమునఁ మతి బ్రాహ్మణైరమున్
గూరినవారిచందమునఁ గూలుఁ బరాభవ మంది కుందునఁ. 174

క. కర్ణుఁడు లగుమద్రజనులఁకు, నారయ సాంకర్య మెట్టు లమరెనో ధర గా
ధారకులు కట్లు శౌచము, తీరినవై యమరెఁ దేటతెల్లం బగుచున్. 175

ఉ. వృశ్చికగర్భుఁడై విషముఁజొగమునఁ హతుఁ డైనవాఁడు తే
జశ్చిత మైనతేజజము చర్చ నగర్వణమంత్రసంగతిఁ
నిశ్చలశాంతిఁ గొన్నగతి నిత్యమఁ మైనమద్రకుల్
దుశ్చరితుల్ తదాత్మ మగుదోష మెఱుంగనియుఁ బాపుకోఁ దగున్. 176

న. అని యంతం దనిఁ గోక. 177

తరువోజ. మఱియును వినుముమద్రదేశమున, మగుపలుకలు ద్రావి మానంబు లేక
మఱిచి దొడల్ కామమహితాత్మ లగుచు,మఁయిపుట్టములు వీడ మగలాగు లెసఁగ
దుం వేచి నృత్యంబు తగఁ జేయుచుండ్రు, తగ వేది నిల్చుండి దారి బోయేటియల
పాఁడగును మూత్రగూఁ గిగవిమ్మచుఁ ద్రాగి, మాంసంబులసుతు లెట్లు తీర్వరుల్ చెపుమ.

వ. మద్రదేశ్వరా! నీమాంగ్రికాంగనలు సువీరకాసక్తచిత్తలై నితంబకర్షణసభోగనిరతలై
మే నీసువీరకంబు వీడఁ జాలము గాని మాపతిపుత్రాదుల నైన వీడఁ జాలుదు
మనువా లై సురాపానినిరతలై నిరతమైథునాసక్తలై కంబలావృతలై నష్టశౌచలై
తిష్ణన్మాత్రలై నిర్లజ్జలై యుండువారికిఁ బుత్రుండ నైననీవు ధర్మంబు పలుకుటకుఁ దగ
వ్యవహారకుండు వని వెండియును. 179

తే. ఇంక నాపాదమస్తక మెన్ని యేని, దుర్గుణంబుల కలవడి దుష్టు లైన
మద్రకులదోషములు పెక్కు- మాన్యశీలకుఁ, జెప్పశక్యము గాదని చెప్పఁదుంటి.180

వ. మద్రకులును సింధుసౌవీరకులును బాహ్లదేశోద్భవు లైనమ్లేచ్ఛులును ధర్మబాహ్యు
లని లోకవిశ్రుతంబు కావున. 181

ఉ. ఆలమునందు నాయుధము నంది హతుం డగునంతకంటె నీ
సోలినరాజలోకమున ముఖ్యము ధర్మ మొకండు లేదు నీ
వేల యెఱుంగఁ జాలెదవు హీనబలుండవు చచ్చి స్వర్గముఁ
దాలిమి నొందఁగాఁ దలఁచినా కిది పట్టము గాదె మద్రకా. 182

తే. కూర్చుచెలికాఁడు నాకు నక్రూరవిభుఁడు, వానికై నాదుప్రాణమే వదలు నొప్ప
శత్రుఁడవు నీవు మిత్రునిచందమునను, వచ్చి మ మ్మిట్లు దూషింపఁ జొచ్చి తౌర.183

ఉ. నీను బోలినట్టినూగ్గరు, ననుఁ గలచినఁ గాని రణమున న్నిర్ముఖుఁడ నై

చనువాఁడ నోటు ఘర్మంబున నవసినఁబింక వోలె మొఱఁగకు మింకన్. 184

చ. నను వెఱపింప రాకు నొకనాఁటికినే వెనుదీయ నాహవం
బున మృతి నొందువారలకుఁ బుణ్యము వచ్చెడు నంచు భార్గవుం
డనియెఁ దదర్థము న్మనము నం దిడి పోరెద వైరిఁ జంపఁగాఁ
జనియెద నన్నుఁ ద్రిప్పటకుఁ జాలవు స్రైలక మిన్నకుండుమా. 185

వ. మగ్రశాఖమా! యి ట్లున్న నిన్ను జంపి క్రవ్యాదగణంబులకుం బెట్టఁ దలంచియు మిత్రప్రతీకియు స్వశాస్త్రచింతనంబును సహవాదభీతియు ననుమూఁటంజేసి వీవిదిని విను నిట్లు ప్రతిజ్ఞసేసి నుగ్గుసమగానమగుటను నీతలఁ ప్రయ్యసేయుగు నాహారి కుఁ శిరథంబు మోవని మ్మనిసి నమ్మగ్రనాథుఁడు కర్ణా నీవు రణంబున వెన్నియని వీరాగ్రేసరులును గూయజాకులును మూర్ధాభిషిక్తులునగుమహారాజులవంశంబునం బుట్టి ధర్మపరాయణుండ వయి యున్నవాఁడ నిట్టినన్ను నీవు మద్యంబునంజేసి మత్తుండవై యుచితానుచితంబు లెఱుంగ కవమానించి తిది నీప్రమాదంబుగాఁ బరిగణించి సుహృద్భావంబునం బ్రతివిధానంబుం గావింపం దలంచితి నాకర్ణింపుము.

తరళము. అగయ నే నొకఁడుగాక కిల్బిష మైనఁ జేసి యొఱుంగఁ బో
నిరపరాధిని నన్నుఁ జంపెదునీతలం పగ యేది చోఁ
స్థిరమతుల్ హిత మెంచి మండియుఁ జెడ్డయుక్తి వడియింతు రే
నరదమంద నియంతఁ గావున నాడు రూప్య హితార్థముల్. 187

శా. సారథ్యంబున వైనవాఁడు రథికిక్ శ్వశ్రేయసం బెంచు నే
నారథ్యంబులసారముక్ రథిక బాహాశక్తియుక్తుల్ శరో
ద్ధారంబుల్ మృగపక్షికూజితనిమిత్తంబుల్ రణస్ఫూర్తమం
బారం గాంచి వచించుఁగాన్ రథికిన్ భారం బభారంబునున్. 188

వ. దానంజేసి నీ కిట్లు చెప్పవలసె నీనికిం దార్కాణంబుగా నొక్కపురాతనేతిహాసంబు గలదు చెప్పెద నాకర్ణింపుము. 189

—•శల్యుండు కర్ణునకు హంసకాకోపాఖ్యానము చెప్పుట•—

సీ. అంభోధిమధ్యమునందు ధర్మస్థానునిరాష్ట్రి మొక్కఁడు దనరు నందు
వైశ్యుఁడు ధనధాన్యవంతుఁడు బహుపుత్ర,వంతుఁడు శాంతుఁడు వఱలు చుండు
నొకనాఁడు వానిపుత్రకులచెంతకుఁ జేరె, వాయస మొక్కటి వడిగ వచ్చి
వారు మాంసక్షీరపాయసాన్నాదులు, పెట్టి పెంచిరి దానిఁ బెరిమదోప

తే. నదియు నయ్యింగిళులు మెక్కి యనుదినంబు,బలిసిపొగరెక్కి తనకెట్టిపులుఁగు గాని పురుడు రా దని గరువంబు పొంగి పొరల, వఱలెఁ గోమటిబిడ్డలనెఱి గలుగుట.

న. ఇట్లుండ నొక్కనాఁ డక్కడలిగట్టునకుం గొన్నిరాయంచలు వచ్చి విహరించుచుండ వణిక్పుత్రు లప్పత్రులం గని వానిం దమవాయసంబునకుం జూపి నీ వీవిహంగంబుల కెల్ల విశిష్టంబవ కదా యనుడు నుచ్ఛిష్టదర్పితం బగుబలిపుష్టం బేల కాకుండెద నని పలుకుచుం దనకొలంది యెఱుంగ కెగిరిపడుచుఁ జక్రాంగంబుల చెంతకుం జని వానిలో దూరపతనం బనం బేరు గాంచినమరాళరాజంబుం గని తనతో నెగసిపాఱునకుం దులదూఁగి రమ్మనిన నమ్మరాళంబు లరాళంబుగ నవ్వి యవ్వాయసంబున కిట్లనియె. 191

ఉ. అంచల మేను మాంసనఖరోగతమంబును నివాస ముర్వి పే
ర్చించిన మంతయేని త్రిజగంబునఁ బక్షులు మాననీత మం
చెంచఁగ మాకు నీ డగుట గోఁగము సెఱుంగఁడు కాకి వయ్యు రా
యంచిను బిల్చుచుంటి వెగయం గలవో సరి దాఁక మా కిటన్. 192

వ. అనిన నక్కాకంబు హంసలమాటలకు మాటికిం గుత్సించుచు జాతిలాఘవంబునఁ దన్నుఁ దాన పొగడుకొనుచు నిట్లనియె. 193

క. నూఱక్కగతులు గలుగఁ, నేటికినం బెనఁగ నొక్కమెఱుపున నూఱై
తేటపడు యోజనంబులు, మాటి కెగువ నీకు నభ్రమార్గములందున్. 194

గ. మఱియు నాకర్ణింపుఁ డుడ్డీనము నసడీనము స్రడీనము ఖీనము నిడీనము సండీనము తిర్యగ్డీనము విడీనము పరిడీనము పరాపీనము సుడీనము నతిడీనము మహాడీనము ఖడీపరిడీనంబును నవడీనస్రడీనంబును సండీనడీనంబును నండీనోడ్డీనడీనంబును బునర్డీనవిడీనంబును సంపాతంబును సముదీర్ణంబును గతాగతంబును బ్రతిగతంబును మున్న గుచిత్రవిచిత్రగతంబు లొనరించి నాబలంబు మీకుఁ గానుపించి మీలో నెద్దాని నైనం జయించెద ననిన మగహంసంబు గావించి యొక్కమరాళంబు దాని కిట్లనియె. 195

ఉ. నూఱు నొకండు నై తనరునూత్నగతంబులు నీ వెఱుంగు ది
య్యాఱడిమాట లే పులుఁగు లైన వచింపఁగ సాహసించునే
పాఱుదు నే నొకం డయినపాతమునక్ ననుఁ గూడ నోపుదే
నూఱట నొంది రమ్ము చద లోట యెఱుంగక ముట్టి పోవఁగన్. 196

తే. అపు డట సమాగతము లగునట్టికాకు, లెల్ల నొకపాత మెఱిఁగినయీమరాళ
మెట్లు శతపాతము లెఱుంగునీవిహంగ,మునకు నీడని పరిహాసమును బొనర్చె. 197

వ. అనికాకులెల్లఁ బరిహసించుచున్నంత నమ్మానసౌకమ్మును గాకమ్మును బరస్పర స్పర్ధంజేసి నాకంబున కెగసె నయ్యనసరంబున. 198

క. సకగతి రాజహంసము, నాకంబున కెగయుచుండ నాకాక మనే
కాకారగతుల నెన్నేఁ, బోకళ్ళం బోయె నులివు సొడు గై సాఁగన్. 199

ఉ. తివ్వునఁ బోవు మున్నయి నెఱిం గొను బిల్చును బెల్చు బల్లటీ
ల్నివ్వటిలంగ లంగఁ గొను నిక్కు– వెలార్చును తెక్క– లార్చు లో
నవ్వచు వెన్క–కుఁ– మరలు నట్టువ మాడును దోడు సూపెదఁ–
గైవ్వక ర మ్మనుఁ– దిరుగుఁ క్రిందికి మీఁదికిఁ గాక నిల్కియన్. 200

వ. ఇ ట్లాకాశం బనేకప్రకారంబులఁ బరవళ్లం ద్రొక్కుచు మిక్కిలి దవ్వులోయి
యున్నం గని కాకి పగున్ను ముదితంబై హంస నధిక్షేపించి నవ్వచు తివ్వున నెగిఱి
పడుచు తెక్క–లు మక్క–లం జనుచు మాటి మాటికిం దమజాతిజయం బగ్గిం
చుచుఁ గాకా యని కూయుచు నుండె రాయంచయుఁ దన్నుఁ బరిహసించుకాకికి
మాఱు వాకొక యేకప్రకార మనుమృదుగమనంబునం ప్రమత్తమంబునఁ బచ్చిమ
సముద్రంబునై పొడవున నెగసి మీఁదినీఁది కతిరయంబునం బోవం బోవఁ
గాకంబును. 201

చ. వడిఁ వడి ముందు ముం దగుచుఁ బాఱియుఁ బాఱియు నెన్క– వెన్క– యై
పొడ వడఁగార డస్సి శ్రమ బోకడఁ బెట్టుకొనంగఁ జెట్టులుం
బుడమియుం గాన రామి వెలుపుగ లై యిపు డెట్లు వోయినఁ–
గడలియ కాని వే లోకఁడు గాన నిఁ కేమి యొనర్తు నైవమా. 202

తే. పులిసె గఱుచోయి దగయును బూడుగువాఁ తెనూరుపులు సోచ్చెనలయికలారవచ్చె
నన్నగిల్లెను మెయిశక్తి మిన్న కిట్లు, పెట్టుకొంటిని వా దింక నెట్టు లొక్కా–. 203

మ. అని చింతాకులమానసంబున భయం బవ్వారియై కూరఁ జే
రినసొమ్మన్ దిగనాఁటి క్రిందిగతి నై రెక్కో–లు లేకుండె నం
త నితాంతత్వర మీఁదిమీఁది కగుకాదంబంబు గ న్నెత్తి క
న్గొని కాకంబు సతిక్రమించి చన మైకో ల్సేయ నయ్యె న్మదిన్. 204

వ. అక్క–లహసం బంతకంతకుఁ జలంబును బలంబును సన్నగిల్ల దిగుచు దీనదశకువచ్చిన
పికనర్ధనంబు నుద్ధరింపం దలంచి దానిదాపునకు దిగునంతలో నది సొలసి నదిగా
వున నింగి నిలువం జాలక మున్నీటినీటం బడి మునిఁగి తేలి తెక్క–లును మక్క–
లునుం దడియఁ గొట్టుకొనుచు మృత్యుదేవత మునిపంటి కంటికొన నున్నసమ
యంబున రయంబునం జని రాయంచ తనకాళ్ళలం దానిఁ గఱచి పట్టి లేవ నెత్తి
సేద దేర నిట్లనియె. 205

చ. నగయుచుఁ గ్రిందికిం దిగుచు నీజలపూరమునందు మున్గియుఁ

మొగమును ముక్కు- తెక్క-లును ముంచుచు మాటికి నాటలాడు దీ
వగు నగు నీపునూటయొక పైనగతంబుల నిద్దియొద్ది యో
తగ నెఱిఁగింపవే యనిన ధ్వాంక్షము దీనత దాని కిట్లనుఁ 206

ఉ. కావుము కావు మం చఱచుఁ గాకుల మే మని కాన లేక నే
నేవియు మిష్టవాక్యము లనేకము లంటిని దప్ప పైచి నన్
గావుము కావు మోపరమకారుణికాగ్రణి! నిన్ను భక్తిమై
భావన సేయుచుం గొలుతుఁ బ్రాణము లుండినయంతకాలముఁ. 207

తే. కుడిచి యుచ్ఛిష్ట మెంతయుఁ గ్రవ్వి నాకు, నండ జేష్ఠుఁడ జేపాటి యనుచు నడిచి
పడుచుఁ గాకాపతుల బరిహసించి, నాఁడ నాదోష మీరీతి గూడ నయ్యెఁ. 208

మ. ఇఁక నాప్రాణము నీయధీనము విహంగేంద్రా! కృపాక్రాంతరం
గకృతిం జేసి స్వదేశబంధుజనసంఘంబందు నన్ జేర్పు మి
ట్లొకనాఁడే నమమానమున్ సలుపఁ బోకుండు న్నినుం బోంట్లకున్
సకలావస్థల సేవ సేయుచు మనఁ స్వాతంబు గావించెదఁ. 209

వ. అని ప్రార్థించినం బ్రసన్నచిత్తంబున సమ్మరాళోత్తమం బప్పాతక్లిన్నం బై దుర్దళం
బడి వివశం బైనకాకంబు నెత్తి పీపుసంబెట్టుకొని పోయి యెప్పటిచోటం బెట్టి తాను
దనమరాళంబులతో నిజనివాసంబు జనయోఁ గాకంబు నాఁడుసుత గరువం
బుతయు దిగద్రావినభావంబున శమంబు వహించి యుండ వసుషేణా! నీవు నావై
శ్యునింట నెంగిలిపుఁ దిని పొంగు మీఱిన కాకంబు వలె ధార్తరాష్ట్రోచ్ఛిష్టభోక్తవై
గర్వించి యుర్విం గలవారి నెల్ల నవమానించెదవు నిన్ను నీ వెఱుంగ వాకర్ణింపుము.

ఉ. గోగ్రహకాలమందుఁ గడుఁ గోల్లల సేయుచు నున్నక్రీడిపై
నాగ్రహ మేల సేయ వపు డాతఁడు సీయనుజన్ముఁ జంపఁ ద
ద్విగ్రహ ముర్వివై బడఁగ వీటుఁబడుం బ్రతిరించి నీ పతి
వ్యగ్రుఁడ వై పలాయనము ప్రస్ఫుటమంబునఁ జేసి తేలొకో. 211

ఆ. అట్లు ద్వైతవనమునందు గంధర్వులు, కలనఁ బట్టఁ గౌరవులను బెట్టి
సురిగి తిపు వారి నటుఁ డ్డము విడిపించే, చిత్ర సేను నోర్చి చెప్పులు లేవొ. 212

మ. సరనారాయణు లిద్ధతేజు లనుచున్ రాముండు వాక్రువ్వఁడే
పరిపన్మధ్యమునందు నెల్లరు వినఁ భాషింపరే భీష్ముఁడున్
గురుఁ డు న్వార లజేయు లంచు వినమే క్రుద్ధుండవై వారినిం
దురమం దోర్తు నటుందు వెంతవెడఁ గాదో కాని నీ వక్కటా. 213

చ. తలియుఁగ సద్గునాచ్యుతులు టప్పులలి భిన్నతిరాస్త్రశస్త్రసు

కలితులు సర్వభూస్త్రీజలకంబు బలాఢ్యులటంచు నెంచి వా
రలను సమాశ్రయించి మును రాజమరాళము కూర్మి గాక మ
ట్లలరుము మేన బ్రాహ్మణుల కాస యొసర్చినవాఁడ నేనియున్. 214

క. శరశతముల నీదర్పము, హరుఁ డడఁచినయపుడు నీకు నచనకుఁ గలయం
తర మీవ యెఱుఁగఁ జాలుదు, వరు దందువు సట్టిమేటి నగునే చెనయన్. 215

క. నరనారాయణు లిర్వురు, బరికింప సహార్ద్ర శోధిపతులుగఁ దేజ
స్స్ఫురణమున నొప్పుచుం ద్రే, వరుబోరమిమంగలట్లు లగు దవోర్టన్. 216

వ. అనుటయుం గిటకిటంబడి కన్నుండు. 217

—కన్నుడు శల్యునితోఁ దనకుఁ గలిగినశాపంబులతెఱంగు చెప్పుట—

తే. వాసుదేవాగ్రజునులక్కకైన వాసి యెల్ల, నీ వెఱుఁగఁ వే నాయుండగుదు నెఱిఁగి కాచి
సందియంపడ కవ్వారిసంగరమున, మారొక్కనంగఁ గడఁగితి మన్నినాథ. 218

వ. అయిన నాశాజామదగ్న్యశాపంబును బ్రాహ్మణశాపంబును సంతాపంబు గలిగించు
చున్నవి చెప్పెద వినుము. 219

సీ. తొల్లి యే నస్త్రమ్ము లుల్లంబునం గోరి, బ్రాహ్మణక్ష్మాభృద్భార్గవరాము నడకుఁ
జని తత్ప్రసాదమునన కాంచి దివ్యాస్త్ర, శస్త్రము లే నున్నసమయమందు
నొకనాఁడు గురుఁడు నాయుత్సంగమునఁ దల, పెట్టి నిద్రించెఁ బట్టుసంచు
శతమఖుం డర్జునహిత మొంచి నావిద్య, కింతరాయము సేయ నభిలషించి

తే. పేట మై నాదుక్రేవఁ దొడ క్రందఁ దొలిచి, చొలిచినఁ నెత్తురెల్లువ పెలికిఁ బాఱ
గురునినిద్రకు భంగంబు గూర దనుచు, సైచి కదలక యుంటి నాసమయమంచు.

ఆ. గురుఁడు మేలు కాంచి సుప్రసన్నుఁడయ్యు, గాంచి ద్వేషిఁ వీవు గా వెవఁడవు
చెప్ప మనిన నేను జెప్పితి సూతుఁడ, నని యసత్యమునకు నలుకు నొందు. 221

వ. అమ్మహాతపస్వి రోషపరీతచేతస్కుండై నాపైఁ గటకటంబడి కపటబుద్ధివై నాకిఁ
దవ్యాస్త్రంబులు పడఁజెల్లవి కాన్పున నవి నీకు బలయుఁ గాలమ్మునం దోఁక మృత్యుకా
లమ్మునం దోచుటయుం గలుగుత మని శపించె నింక బ్రాహ్మణశాపంబు తెఱం
గెఱింగించెద విను మట్లు నేను భార్గవునితోఁ దస్త్రంబులు పడసి వాని సాపత్న్యమకొను
తలంపున విజనం బయినవసంబునకుం జని విటబాణంబులు సంధించి యేయుచుండ
నం దొక్కబాణంబు ప్రమాదవశంబునం బోయి యొక్కబ్రాహ్మణనిహోమధేను
వత్సంబునకుం దాకి ప్రాణంబులు దీయుటయు నంత నట కాబ్రాహ్మణుండు పఱి
తెంచి నన్నుం గాంచి నామహోమధేనువత్సంబు వధించితివి గావున నీ వేకాగ్రచి
త్తుండ వై సమగంబు సేయుచున్నసమయంబున నీపరశుక్రాంతభూచక్రంబునం

స్రుంగెడుఁ గావుత మని శపించిన నే నాశాపంబునకు భీతుండ నై వానిం బ్రార్థించి పట్టుసడలచుచు. 222

మ. మటిలో నీయపరాధముక్ సయుచి ప్రేమం బాపనే శాపముక్
బటునూర్లా స్రులు నాఱునూఱులు బలీవర్దంబులు న్వెండియున్
బదియు న్నాలుగువేలు మేలుకపిలల్ పద్నాల్గునూ ర్లేనుఁగుల్
సుదతుల్ నూర్గురు స్వర్ణపూర్ణగృహముల్ శోధించి నీ కిచ్చెదక్. 223

స. అని ప్రార్థించుటయు. 224

తే. దాని కంగీకరింపఁ డహహ్మనివరుఁడు, తప్ప నేరదు నామాట తథ్య మగుచు
ననుభవమునఁ బ్రాయశ్చిత్త మట్టిదగుచుఁ,బరము సెడనీదనుచుఁబల్కి-తరలి చనియెఁ.

న. ఇట్లు శాపంబులు సంతాపకరంబు లైన నిప్పుడు నాకు బ్రహ్మోద్యస్త్రంబులు ప్రస్ఫురించుచున్నయవి గావున. 226

మ. నెలకొల్పై బవరంబునందు హరునిక్ నేర్పొప్ప నోడింప నై
నెలవై మీఱిక నరి మండపట్టినరునిన్ నేఁ గాక యొండొక్కఁడుం
డలుమం జాలెడు నే జగత్త్రయముపం బయోధార నే నియ్యెడం
గ్రక్కుం గోలలఁ గూల నేసి యసము ల్గొందుఁ గైకోలుగన్. 227

సీ. శరసంచయంబున నరుల ముంచెడునద్ద,నాఁ డే వేల నా నాఁగఁ గలను
గాండకాంతుల రవికిరణి వెలుఁగునరు, మబ్బునాఁ గప్పెద మార్గణముల
ఖడ్గద్యుతుల వహ్నిగతి మండువివ్వచ్చు,నంతకుంపురఁ బేసి యార్పి వైతు
నురుతరారిబలంబు నుగ్గాఁత లూఁ దువి,జయనాయుస్రును గాండ సయి తెరలుతు

తే. నస్త్రమున కస్త్ర మేయుచు నతీమి తతిని, మదగజముమ్మొగజమును మాడ్కి- నేను
సవ్యసాచితో దివ్యాస్త్రశస్త్రములను, బెనకువం జేసి గలిచెవఁ గనుము నీవు. 228

ఉ. మూఢుఁడ వీ విదేమికతమో వెఱపించుచు నన్ను నొంచుచుఁ
బ్రౌఢముగా ధనంజయునిపౌరుష మెంచుచు నుంటి నిన్నఁ బో
లూహ్యగులు సూర్గు లైన ననుఁ ముట్టఁగ నేరరు ఎండిపెట్టఁ నేఁ
గ్రాగుఁడఁ గాని కాలమును బట్టి సహించితి నిట్టిని న్నెదక్. 229

శా. మిత్రద్రోహము సేయుచుంటి పరుల ప్రేమించి సన్మానించుట్
మిత్రత్వం బరయంగ నప్తపదసంమ్మైత్రంబు నా నెన్న వీ
ధాత్రీనాథునితోడిబాస కెడగా ధర్షించి ఘర్షించుఁ వే
నాత్రం బందుచు నర్థసిద్ధికి విభూతార్థంబు చింతింతునే. 230

వ. మఱియు నాలకింపుము స్నేహ సంతోష ప్రీణన సంత్రాణ ప్రశ్నేషణాదుల మిత్రుం

డును హింసన శిక్షణ నిరస నావసాదనాదుల శత్రుండును సార్థకత్వంబు నొందుదురు నీ వెట్టిండ వయిన నే నిట్టియెడ దుర్యోధనార్థము భవత్ప్రియార్థము యశోర్థ మాత్మార్థము నీశ్వరార్థముం గడంగి కృష్ణార్జునుల మాటుకొని పోరు గావించెద నాబ్రాహ్మమానుపాదిదివ్యాస్త్ర ప్రభావము నీవ యెఱుంగుదువుగాక దండి యగు వైవస్వతుండును బాశి యగువరుణుండును గది యగుగుహ్యకేశ్వరుండును వజ్రి యగువాసవుండును మఱి యెవ్వ రె స్లెత్తివచ్చినను నేను వెఱచఱచువాఁడం గాను పార్థం డన్న వెఱతునే యని మఱియును. 231

మ. ఎది యో చెప్పెద నంచుఁ గాకిగను న న్నీ వెంచి భాసించుచుక్ బెదరింపం జనుచెంచి తే బెదరిపో జోహారినే బేల నే
త్రిదశేశుం డెదిరించె నే ననిమొనం దీపింతు గోపింతు నీ
త్రిదశేంద్రాత్మజుఁ డేమి లెక్క యగునో త్రెల్లంబు గాకుండునే. 232

క. నీచులనోటికిఁ బనిసము, లే చవి యగుఁ గాసఁ బ్రీతి త ట్లీకర్ణుం
డేచి ధర విక్రమింపం, దోచెను గా కరికి వెఱవఁ దోఁడు మిటీ. 233

వ. మఱియు సఖిభావసుహృద్భావమిత్రభావంబు లనుమూఁడుకారణంబులు కలిమిం జేసియు సుహృద్వరుం డగుసుయోధనునికార్యంబు నిర్వహించుట నాతలం బఁడి యుండుటంజేసియుఁ బ్రియాప్రియవచనంబులు సైతు నని చేసినసమయంబునం జేసియు నీవు బ్రదుకఁ గలిగితివి నీయట్టివారు నూఱుగురు వోయిన నే నొక్కరుండఁ గార్యనిర్వాహకుం డగుదుఁ గాని మిత్రద్రోహపాతకుం బరయమి పాడిగాదని యుంటి నని పలికిన నలుక గదరనచిత్తంబున మెత్తన విడి శల్యుం డి ట్లనియె. 234

తే. ప్రల్లదంబులు పలికినపగిది గాదు, పలికినట్లులు పగతుఱ గెలిచి కాక
బీర మొలుకుట తగదు నే బిరుదుమగఁడఁ, గర్ణశత మేగినఁ శత్రుగణము నొంతు.

—కర్ణుఁడు బాహ్లీకమద్రదేశములదురాచారము లెన్ని శల్యుం డెగడుట—

వ. అనినం గ్రోధాతివిధేయుం డగురాధేయుండు మెండియు మద్రపతిపైఁ మొగంబై తోల్లి ధృతరాష్ట్రునికొలువుకూటంబున కొక్కనాఁడు దేశాటనంబు చేసినబ్రాహ్మణుం డొక్కరుండు వచ్చి దేశచరిత్రంబులం జెప్పుచు బాహ్లీకమద్రదేశంబులఁ దిరస్కరించి చెప్పనిపిశుంబు దప్పిన నాలకింపు మని యి ట్లనియె. 236

సీ. హిమవత్పర్వతశ్రేష్ఠ ప్రయమునానరస్వతీ,భాగీరథులచేత బహిరావడి యును
సింధుషష్ఠము లయి చెల్వారుపంచాప,గలమధ్యమునయందుఁ బాలుపుమీఱి
ధర్మబాహిరము లై దర్మనీయము లైన, బాహ్లీకదేశముల్ పరఁగుచుండు
రాజ్ఞు లచ్చట రాజసూయాధ్వర,మంను గోవర్ధన మనువటంబు

తే. భద్ర మనుచత్వరంబు నాబాల్యముగను, నేను దలపోయుచుందు బాహీకములకు
గూఢ మగుకార్యమునఁ బోయికొంతకాల, మధివసించితి నెఱుఁగుదు నచటికథలు.
తే. శాకలం బనుపేరునఁ జనునగరము, నాప గాఖ్యనెసంగునే ఱమర జర్తి
గము లనియెడుబాహీక దేశములు నుండు,జనులుదృష్ట్వంబు నిందిత మని పచింతు.238
సీ. జర్తిగంబులు నుడుపులలాక్షు లెప్పుడు, ఘానాగుడాసవ మాని లగుస
ములతోడ గోమాంసమును దిని శీలంబు, గట్టు పుట్టంబులతో నట్టె విడిచి
పట్టణాగారవప్రమ్ములందును రచ్చ,పట్టులందును జేరి ప్రతిదినంబు
మాల్యానులేపనమహిత లై మత్తావ,గీతములు ఖురోష్ట్రకితు లెసఁగఁ
తే. బాడి యాడుచు మత్తుఁడ గూసి మాసి, మైఘునాసక్తి ప్రేరేప మఱచి యోసి
భర్తృఘాతిని! యోసి యోస్వామిహంత్రి!, యనుచు నాక్రోశ మొనరింతురతిరవమున.
శా. ఏతాదృగ్విభవర్ధనంబులను బాహీకాంగనల్ కామక
వ్రాతం బెవ్వడుఁ గామతంత్రపరత్ వర్తింపఁ దమ్మంటి రా
బ్రాతిం జేయుచునుండు గ్లిష్టకతక్రి బాహీకదుష్టు డొకం
జేతెంచెఁ గురుజాం ఘుసకుఁ దన్నీక్షింప వామేక్షణల్. 240
వ. అ ట్లేతెంచినదుష్ట క్షుఁ బైకొన్నయన్నమిన్నం గని నాతిహృష్టమానసుం డై
సూక్ష్మకంబులవా బృహతియు గౌరవర్ణయు నగునీబాహీకాంగన నన్ను
వలచి స్మరిద్భంబు నటె శయించి యున్నయది నేను దీనిం ద్రోసిరా జని యిరావతీశ
తస్రువులం బాటి నాదేశంబునకుం జని మనశ్శిలోజ్జ్వలాపాంగలు స్థూలశంఖలు
గౌరవర్ణవర్ణితలు కంబలాజినసంవీతలు మృదంగానకశంఖనిస్వనలు ప్రియదర్శనలు
నగునాస్త్రీలతోడం గూడిమాడి శమీ పీలు కరీర వనంబుల సక్తుపిండంబులు
నపూపంబులు దిని ఖరోష్ట్రాశ్వతరంబుల నెక్కి సంచరించుచు దారులు గాచి పథి
కులం బ్రహరించి చేలాపహారంబు గావింతు నని పలువురు వినం బలికె నిట్లు దుష్టా
త్ములయినబాహీకులు వ్రాత్యులు నిత్యపాపులు మఱియు నందలిశాకలనగరంబున
నొక్కరక్కసి కృష్ణచతుర్దశినాఁటిరేయి దుందుభి మ్రోయించి గోమాంసంబును
గొత్తైలను బలాండుఖండంబులును దిని కల్లు ద్రావి గౌరవర్ణవర్ణిత లగువరవర్ణినులతో
నెల్లఁడప్పుడు గ్రీడించుచుండు నట శీధుపానప్రమత్తు లగుశాకలులు వరాహమాంసం
బును గుక్కుటమాంసంబును గోమాంసంబును గొత్తైమాంసంబును గార్దభమాం
సంబు నుష్ట్రమాంసంబును దిననివాని జన్మంబు నిరర్థకం బని పలుకుచుందు రని
చెప్పె-నంత మఱియొక బ్రాహ్మణుండు వచ్చి యచ్చోట నైరావతి శతద్రువు విపాశ
చంద్రభాగ విపస్త యన్నైదుసదులును సింధునదియుం బ్రవహించు ననియుఁ బీలు

వనవిరాజితంబు లయిప్రణష్టధర్మంబు లగునాదేశంబు లారట్టంబు లనియు సం దుత్త
ములకు బోనొప్ప దనియు నట బ్రాత్యులును దాసమీయులు నయజ్వలు నగువారియ
న్నము దేవతలుఁ బితృదేవతలు భూదేవతలు గ్రహింప రనియు నిర్దయు లగువారు సక్తు
మద్యానలిప్తంబులు నునకావలీఢంబులు లగుకాష్ఠపాత్రములందును మృణ్మయపా
త్రంబులందును భుజింతు రనియు నావిక్ష్వికగాగ్దభక్షీరంబులు గ్రావుదు రనియుఁ
బుత్రోద్వాహసమాసంబులు పొసఁగును రనియుఁ బుత్రసాంకర్యమునకు సంశయింప
రనియు నప్పాపులు పోసిగతి పాపపేతు వగు ననియుం జెప్పె నప్పుడు మఱి
యొక విప్రుండు. 241

సీ. ధనయు గంధరసునఁ బ్రావి పయ స్సన్యస్తోత్తమస్థలమున నుపనసించి
భూతిలయంబునం బొసఁగ జలం బొడి,జనుఁడు స్వర్గమునకుఁ జనెడునట్లు
పంచాపగామధ్యబాహ్యక దేశము,లందు రెండు ఘ్లున్న నఘము లందు
నట విపాశానదియందుఁ బిచాచముల్, బహిఃబాహ్యకము లనఁ బరఁగు రెండు

తే. తన్మిథునము నపత్య మై తనరుచుండఁ, నిపుడు బాహ్యకు లనంగ నిది విరించి
సృష్టిగా దందు ధర్మంబు నష్ట మయ్యెఁ, గష్టజననిపి [illegible] మయ్యె. 242

వ. దేశాచారం బిట్లున్నది కావునఁ ద్రైర్థికులు త్రిర్థయా [illegible] బాహ్యక కార
స్కర మాహిషక కాళింగ కేరళ కర్ణాటక వీరక [illegible] ములు వర్జించుసది
యని యేకరాత్రముశయించునులూఖలమేఖలు యనునొక్కచాటుసి చెప్పె నని
చెప్పి మఱియు. 243

శా. ఆరట్టంబులు మద్రముల్ ఖశవసాల్వాభీర్యకాముల్ సింధుసౌ
వీరప్రస్థలనామదేశములు భావింపంగ నిగ్యంబు లం
దారూఢస్థితి నున్నబ్రాహ్మణులు వ్రాత్యవ్రాతసంకీర్తితుల్
వా రేనాఁడును వేదవేదికలకేవం బోనివా రారయన్. 244

తే. అధమవిప్రనివాసయోగ్యంబు లైన, దేశము లవి సృష్ట్యాదిగాఁ దెలియ వచ్చు
నచటివారలపాపమం దార్వపాలు, పొందుచుండెడు నీ వెంతపుణ్యమతివో. 245

వ. మఱియు నొక్కవిప్రుండు మాయింటి కతిథి యై వచ్చి గాంధార మద్ర బాహ్లికులు
వ్యభిచారదోషంబు పరిగణింప రనియు నట బ్రాహ్మణుం డై పుట్టినవాఁ డవల
క్షత్రియుండై పుట్టు ననియు వణిక్శూద్రు లగువారు నాపితు లగుదు రనియు నాపి
తులు బ్రాహ్మణులై పుట్టి దాస్యంబునంజేసి దాసనీయు లగుదు రనియు నిట్టిధర్మవి
ప్లవం బక్కడ న తక్కఁ డక్కడ నదేశంబులం దెక్కడను లే దనియు మఱియు. 246

సీ. గడిదొంగ లారట్టకమున సాధ్వి నొకర్తు, గొని పోయి నప్పు డావనిత వారిఁ

గసి నన్ను గతిని గనికరింపక యిట్లు, నెఱి దప్పి చెఱుపఁ బూనితిరి గానఁ
గులట లై మీ దేశకులకాంత లొప్పెద, రీపాప మెపుడు మి మ్మేచుచుండు
భాగహరుల్ మీకు భాగినేయులు కాని, కారు పుత్రకు లొక్క-కాలమునకు
తే. ధర్మసాంకర్య మెనగు మీ ధరణియందు, నని శపించెను గానఁ దదాదినుండి
మద్రకారట్టకము లిట్లు మహితగతికిఁ, దప్పి యి ట్లయ్యె నని చెప్పి తరలె నతఁడు.
వ. కురు పాంచాల సాల్వ మత్స్య నైమిష కోసల కాశ పౌండ్ర కలింగ మగధ చేది దేశంబు లెట్టిధర్మగహన్యాయంబులో మీ దేశంబు లట్టిధర్మశూన్యంబు లిట్టిదేశంబులఁ గని నాస్తుండ వైనసీ పెట్టించిన మీ పాంచనగధర్మం బెట్టిదో నీవ చెప్ప నగ్గుండవు తొల్లి కలాష్మపాదతీర్థంబున మునుంగునొక్క-రాక్షసుండు బ్రాహ్మణ కవ్రతంబు మలము క్షత్రియునకు భృత్యుఁడు మలము భూమికి బాహీకదేశము మలము స్త్రీలకు మద్రస్త్రీలు మలము మనుష్యులకు మ్లేచ్ఛులు మలము మ్లేచ్ఛుల కాష్ట్రికులు మల మోష్ట్రికులకు షండులు మలము షండులకు రాజయాజకులు మలము రాజ యాజకులకు మద్రకులకును బాలకుండ వగుటఁ జేసి వారిమలంబు నీ వని చెప్పె నని విని నాగరికస్థము పాంచాలులు బ్రహ్మనిష్ఠులు వారక్రులు ధర్మతత్పరులు మత్స్యులు సత్యవాదులు శూరసేనులు యాయజూకులు ప్రాచ్యులు దాసులు దాక్షి ణాత్యులు నృపులు బాహీకులు స్తేనులు సురాష్ట్రులు సంకరులు పాంచనదు లగు నారట్టజులకుఁ గృతఘ్నత పరవిత్తాపహారము మద్యపానము గురుదారావమర్దము వాక్పారుష్యము గోవధము రాత్రిచర్య బహిర్గేహము పరవస్త్రోపభోగము లోనగు నవి పరమధర్మంబులు కురు పాంచాల మత్స్య మాగధ నైమిశాంగకో దీచ్యాదులు గ్రహోపజీవులు మాగధు లింగితజ్ఞులు కోసలులు ప్రేక్షితజ్ఞులు కురుపాంచాలు రర్ధో క్తులు కృతాన్ననుశాసనులు శిబులును బార్వతీయులును నిషధులు శూరులు యన నులు సర్వజ్ఞులు మ్లేచ్ఛులు స్వసంజ్ఞానియతులు బాహీకులు మద్రకులు ప్రతిబద్ధులు భీభుపానంబును గురుతల్పావమర్దంబును భ్రూణహత్యయును బరవిత్తాపహరణంబును బాచనదారట్టకులకుఁ బరమధర్మంబు ధర్మశూన్యుండ వైననీ వింక వా యెత్తకూర కుండుము కృష్ణాజ్ఞనులం జనక మున్న నిన్నుఁ జంపు నట్లుచేసికొనకు మనిన శల్యుం డి ట్లనియె. 248

—శల్యుఁడు కర్ణునకుఁ బరిస్యర్థంబు చెప్పుట—

మత్త. అంగదేశమునందు నాతురు లైనవారల వీడి కో
లంగడిక సుతదారవిక్రయ మాచరించుట గల్గు న
య్యంగదేశము రాజ వీవు రథాదినిర్ణయకాలమం

దుం గణించె నెఱింగి సీదగు దోష మానదిసూతియుక్త. 249

వ. నీ విప్పుడు చెప్పినదోషంబు లెల్ల దేశంబులం గలిగియుండు నెల్లదేశంబులందు నుత్తమ బ్రాహ్మణులును స్వధర్మపరు లై దుష్టనిగ్రహంబును శిష్టానుగ్రహంబునుం జేయు నుత్తమక్షత్రియులును సుప్రత లగుపతివ్రతలునుం గలిగి యుండుదురు దేశసామాన్యం బునఁజేసి గుణం బొండె దోషంబ యండెఁ జెప్పనోప్పదు సర్వజనంబునుజదోషంబెఱుంగఁ జాలక పరదోషంబ పలుకుచుండు నని ప్రతిషటించి చెప్పచున్నంత దుర్యోధనుండు గ్రచ్చర వచ్చి సభత్వపనంబున రాధేయుని సంజలిఘటనంబున శల్యుని వారించిన వా రొండు పలుక కుండి రంతఁ గొంతవడికి రాధేయుండు మందహాసంబున మద్ర పతిం గని రథమ్ము న్ నిమ్ము పో నిమ్మని పలికిన నతం డట్ల సేయుటయు నితండు రథఘోషంబును సింహనాదంబును వాదిత్రనినాదంబునుం బోరుకలుగ ధారుణిం గంపింపఁజేయుచుం జని యసురసేనాసమూహంబుపైఁ గవియునాఖండలునివందం బున ధృష్టద్యుమ్నాభిరక్షితం బగుపాండవవ్యూహంబుపైఁ గవిసి ధర్మరాజుం దాఁప లించె ననిన ధృతరాష్ట్రుండు సంజయా! మనరాధేయుండు దేవదానవాజయ్యు లగు ధృష్టద్యుమ్నాదిపాండవవీరుల నెట్లు మోహరించి మాఖిలానియె నతనిసవ్యదక్షిణ పక్షంబుల రక్షకు లెవ్వ రర్జునుం డపు డెదో నున్న నాఁడు వా రెట్లు మోహరించి ప్రతిఘటించిరి భండనం బెట్లు సెల్లెం జెప్ప మనిన నతం డతనికి ట్లనియె. 250

క. మనవారి మొనయు మొగ్గర, మును వారల మొగ్గిరంబు ముద మునరించెన్
వినిపించెద నిరుసేళ్ళం, బూనఁ దెడుపోటరులపో రభూతం బయ్యెన్. 251

వ. ఆలకింపు మట్లు సంగరరంగంబునకుం జని యంగనాథుండు సనాథం బగుచతురంగ సైన్యంబున భీష్మస్వత్యస్వ్యూహంబు వన్నించె నందుఁ గృపకృతవర్మ మాగధులు దక్షిణపక్షంబును శకునియు నులూకుండును వారువంపుడడంబులతో వామపక్షం బును గాంధారపార్వతీయపరివృతు లై యిరువదినాలుగువేలరథంబులతో సంశప్తకులు వామపక్షంబును నీపుత్రులతోడ గూడి శకయవనకాంభోజు లాప్రపక్షంబునుం గొని నిలువ భాస్కరానలప్రభాభాసమానుం డగుభానుజుండు పుత్రమిత్రబంధుపరివృతుం డై నడుమ వాహినీముఖంబున నిలిచె దుశ్శాసనుం డొక్క-మత్తమాతంగంబు నెక్కి- సారవత్సైన్యసమేతుండై పృష్ఠభాగంబునం దనరె వానిపెఱుంద సోదరులును మద్రకేకయులుం గావలియై యుండ సుయోధనుండు గీపించెఁ గురుప్రవీరులును మ్లేచ్ఛమాతంగగణంబులును దన్నను సరింప నశ్వత్థామరాజు ననుసరించి యుండె నిట్లు సన్నద్ధం బై యుద్ధంబునకు సిద్ధం బై సముద్రంబుపలెం జూపట్టినదాని ముఖంబున శతమఖుండు నా నుదీర్ణం చమూసకర్షం గాంచి యుధిష్ఠిరుం డర్జునుదిక్కు-

మొగంబై. 252

ఉ. సూతసుతుండు భూచరులు సూచి వెఱంగుపడంగ మొగ్గిరం
బీతతి సంఘటించ నిటు లీవరపట్టములుం బ్రబట్టముల్
ఖ్యాతి నెసంగుమోఘపరకల్పితముల్ గనుగొన్న సాధ్వసో
ద్భూతము నాఁగ నామదికిఁ దోచెడిఁ జూచితి వయ్య తమ్ముఁడా. 253

తే. ఎట్లు చేసిన మనకు నొక్కింతయేని, భయము గదురక యుండునప్పగిది నీతి
నీ వొనర్పుము నాపుడు నృపవరేణ్యుఁ, బలికె సగ్గనుఁ డిట్లని ప్రాంజలియయి. 254

క. దేవా! యీవెల్ల సతి, నావంకకు నీయఁ దలఁచి న న్నడిగితొ నీ
భావం బొనతి యిమ్మా, నీవచనము వేద మనుచు నే నొనరింతున్. 255

వ. అనినఁ ధర్మరాజు తమ్ముని మన్నించి సీపు రాధేయుని భీమసేనుండు సుయోధనుని నకులుండు వృషసేనుని సహదేవుండు సౌబలుని శతానీకుండు దుశ్శాసనుని శ్రీనే యుండు హార్దిక్యునిఁ బౌండ్యపుత్రుండు ద్రోణపుత్రుని శిఖండిం గూడి ద్రౌపదేయులు ధార్తరాష్ట్రులను నేను శారద్వతుని దక్కినుం గలవారు దక్కినవారిం దలపడి ధైర్య స్థైర్యంబులం బిఱుఁదోక పీఁకం బోరు మొప్ప నని చెప్పినచొప్పున సేనలం బన్నించి తాను బన్న గతల్పకల్పితంబు నగ్నిదత్తంబు నగునుత్తమరథం బధిష్ఠించి యుధిష్ఠిరు ననుమతంబున నగ్రజునుఁడు సేనాముఖంబునకు సమ్ముఖంబు చేసి వచ్చుచున్నం గని శల్యుండు గర్ణున కిట్లనియె. 256

ఉ. చూపుఁడు వహ్నిఁ జూచినను జూలిగొనన్ ఫణి మిత్తి సంధిసి
చూ పటు చాచి చూడు మదె చొచ్చుచు నచ్చటినీదుమూకలన్
రూపఱఁ జేయుచుండె వరరోషములన్ నిగుడంగఁ జేయుచున్
దాఁ పయి కృష్ణుఁ డోపఁగ ధనంజయుఁ డల్లధనంజయుండు నాన్. 257

క. జలదధ్వానము వోలెన్, వెలియుచు రథఘోష మిపుడు వెన లల్లాడన్
దళ మగుచు మ్రోయు సదె మన, బల కర్మవిపాక మసఁగ వచ్చు నతిఁ బటునన్. 258

—శల్యుఁడు కర్ణునితో సపుడు ఎరిగినట్టి ప్రసంగములు చెప్పుట—

సీ. శ్వేతాశ్వరథవేగపాతమ్మున న్నేల, కంపించుఁ బుదమాళి కడలఁ గప్పి
మన సేన కెదు రయి ఘనమాయతము వీచుఁ, గ్రవ్యాదగణములు గడక నార్చు
మిను వంక మో మయి మృగచయంబులు మ్రోయుఁ, గాకులు గ్రద్దలు కలయ నాడు
సిడములు వడశాడుఁ బడు జాతి విండుఁ, బిడుచుఁ గన్నీళులు వీతు లెల్ల

తే. మటియుఁ గలనిమిత్తంబులతెఱఁ గెఱుంగ, మనబలంగము నశియించు ననుచుఁదోచు
శంఖభేరీరవాదులసన్న లరయఁ, బాండవుల కెల్ల జయ మగుపగిదిఁ దోచు. 259

చ. సురలవిమానముల్ బలెను మూడగ నొప్పెడు శత్రుసైన్యమం
దరదము లెల్ల గాండినమహాధ్వజకాంతులు కొంస్తుభప్రజల్
నిరతము నింగి నేలయును నిండె వెలుంగుచు నెల్లవారికిన్
వెరఁగు పొనర్చుచుండఁడిని వేఁడి వెలుంగు వెలుంగు లోయనన్. 260

మత్త. అల్లవాఁడె గదాగ్రజుండు రథాగ్రమందు నియంత నైు
తెల్లవార్వములన్ రయంబునఁ దేఁటి పాఱుగఁ దోలుదో
విల్లు నైకొని మ్రోయఁ జేయుచు విస్ఫటంబగు నాదమున్
డెల్లరాజుల నేరి చూపెడి నేచి చూచితె సూతజా. 261

మ. మనసంశప్తకసైన్యముల్ వడి వడిన్ మారొక్కఁ డు విష్వచ్చరుం
జనభూద్రంబుల కెత్తునచ్చు కరుల్ జక్కాఁడి యొక్కుమ్మడిన్
ఘనవాహంబుల గండరించి రథసంఘాతంబులం గూల్చి త
జ్జనులన్ మిత్తికిఁ బెట్టుచుండె నది గో సాఁగించి క న్నెంచుమా. 262

తరువోజ. ఉదితాత్ముఁడు డబ్బురు మ్రోసరఁ గప్పఁగ, నొప్పెడుగతి సేన లూరయంగ నుండె
నదె ధ్వజాగ్రము దోచు నల్లియమ్రోఁత, లమ్ములపాతరలాడుటఁ జెల్లు
విదితంబు గా నిడ్డ వీరాగ్రగణ్యు, వృష్ణివీరుఁ గోడ వీఁడంతు వినుము
కదనమున న్వానిఁ గడతేర్చి తేని, కర్ణ మారాజవు గావె వీ వెన్న. 263

వ. అని పలికిన నలుకవొడమిన చిన్నంబున మొన్నన గాండీవి కర్ణుం డిట్లనియె. 264

క. అగు నగు సంశప్తకులకుఁ, దగులంబునఁ దగిలె నంటి తథ్యను గీసం
దెగె ననియెఁ దలఁపు మచ్యుతు, నిఁగనిక్కఁడ గాము మాట యొక్కఁడది సృపా. 265

వ. అనిన శల్యుండు నెండియు. 266

ఉ. నీళ్లుల నప్పతిం దునుమ నెక్కొనునట్లు తృణంధనంబునం
బెల్లగుసగ్గి నాద్యటకుఁ బేర్చినయట్లును గాలి చేతులన్
మ్రళ్ళఁడగఁ గ్రహించికొనఁ దోగిసయట్లును సంగ్ర మంబయున్
జెల్లఁగ గ్రోలునట్లు నగు జిష్ణునిఁ గృష్ణుని గెల్చుటూరయన్. 267

మ. అమరేంద్రాదులు సజ్జనుం గెలువ లేరాలంబునం గాఁ గ నీ
తుమ యెల్లం బయి కెత్తఁ జాలినను లోకత్రాత మొక్కుమ్మడిన్
క్రమ మేదం బొనరింపఁ జాలినను స్వర్గం బందు లేకుండఁ జే
య మెయి న్వేల్పులఁ ద్రోయఁ జాలినను గెల్వ న్వచ్చు వివ్వచ్చునిన్. 268

క. నీకున్ సంతస మేనిన్, బాకారికుమారు గెలుతుఁ బగ నని రిత్తల్
వాకొనుచుఁ గృష్ణ గొంనుము, నాకుం గడ్డేమి సిగ్గు నదలినఁ జాలున్. 269

వ. అని మఱియును. 270

సీ. అదె చూడు మధికబలాఢ్యుఁడు భీముండు, మెఱుపు నాఁ బొల్చి పోరి నిల్చె
నిదె చూడు ముగ్ధమహాప్రాసుఁడు యుధిష్ఠిరుఁడు యుధిష్ఠిరుఁ డయి కడిమి వచ్చె
నదె చూడు మాయోధనాతిదుర్జయులు మా, త్రాదేయు లేతెంచిరి తీఱనిపగ
నిదె చూడు మద్రిధీ ర్ఘచిత్తులు ద్రౌప, దీపుత్రకులు పరఁజెంచి రనికి

తే. సదిగో చూడుము వార్షతుఁ డడుగ నగు,సమలతేజులు యజ్ఞసేనాత్మజన్మ
లగ్గదిగో చూడు మపరకాలాంతకుఁడు, దానవాంతకు ననుజుండు మానధనుఁడు.

వ. అని శల్యుండును గర్ణుండును సంవాదంబు సాగించుచున్నసమయంబున నుభయ
సైన్యంబులు నొండొంఱం దాఁకె నత్తాఱకు గంగాయమునాసంగమంబు తెఱంగునఁ
గనుఁగొనం దగమై సని ధృతరాష్ట్రునకు సంజయుండు చెప్పె నని చెప్పిన విని నైమి
శారణ్యవాసు లవ్వలివ్రాల్తాంతంబు సెప్ప మనుటయును. 272

ద్వితీయాశ్వాసాంతము.

ఉ. ఎట్టిమహాత్ముఁ డందు జనియించిలిఁ గాక మహాకవిత్వ మి
ట్టిగతిన్ మెలంగఁగలిగెన్ దయమి యిచ్చినఁ గాక నేఁడు బు
ట్టినదాది కష్టముల పొందతి డిందతి లేమ నిట్టినా
పుట్టువు సార్థకత్వమునఁ బోవఁగఁ జేయుదె భారతంబునన్. 273

గద్యము.

ఇది శ్రీమదఘనాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాత్మపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతమునందుఁ
గర్ణపర్వంబునఁ ద్వితీయాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీ

బాలాత్రిపురసుందరాసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

కర్ణపర్వము—తృతీయాశ్వాసము.



కృష్ణభారతం బొకఁ
డే కృష్ణుఁడు చేసె నతఁడునిర్ధయశంబున్
నాకుం దక్కఁగఁ జేయుము
నీకున్ మ్రొక్కెదను లోకనిచయాధారా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లుభయబలంబులు నభయప్రకారంబునం దాకి నప్పుడు సంశప్తకార్జునులకును గర్ణపాండవులకును భండనం బెట్లు సెల్లెం జెప్ప మనిన ధృతరాష్ట్రునకు సంజయుం డి ట్లనియె. 2

తే. మన మొనలమోహరమునాంచితనమొనలను, మోహరించె నరుఁడుదానిమోమునందు
ద్రౌపదేయులు తన్నంటి రా బడాలు, కడఁకఁ దనరారె మాఱుట కాలుఁడనఁగ. 3

వ. అప్పుడప్పాండవావరజుండు పాంచాలనందనుం దలకడచి తన్నఱుము వచ్చుసంశప్తకుల నఱిమిశతమీమినంత నివాతకవచవధంబునాఁడుం బోలె నాభీలం బగునాలంబయ్యె నయ్యెడ సవ్యసాచి శతాంగంబుల భంగంబు గావించియు జక్కుల నుక్కడంచియు వేదండంబుల గండరించియుఁ గాల్వురం గూల నేసియు సిడంబుల సడించియు శరశరాసనసంచయంబులం ద్రుంచియు బూరగొమ్మల వమ్ముజేసియుఁ జక్రంబుల వ్రక్కలించియుఁ గైదువు లైదుపది చేసియుఁ గరంబులు కత్తఱించియు శిరంబులుత్తరించియు సంశప్తకసైన్యంబు సైన్యంబు నొందించుటయును. 4

ఉ. వారలు సుట్టి ముట్టి కడు వాఁడి వెలార్చుచు వేఁడితూపులన్
దోరణ గట్టునట్లు వడితో నిగిడించుచు నొంచి మించినన్
ధీరుఁడు వీరవిక్రమము తేటపడం దనతేరు వాఱఁ దా
నారణభూమి నెందుఁ గన సందయి తోఁచుచుఁ దోలె వారలన్. 5

వ. అయ్యవసరంబునఁ గృపకృతవర్మసౌబలులు రథానీకంబులతోడం గూడి కౌసల్యకాశ్యమాత్స్యకాహూశ్యకైకయులతోడం బాంచాలచేదిసృంజయులతోడం దలపడి దారుణ

రణంబు గావించి రంత ననుజాతసహితుం డగుదుర్యోధనుండు మద్రమహారథపరి
వృతుం డై కర్ణునకుం బాసట యయ్యె నంతఁ గర్ణుండును బాండవపాంచాలసైన్యం
బులతోఁ దన్నుఁ మార్కొనిన శైనేయు మార్కొని పోరుచు వేనవేలం గూల
నేసి యున్నిష్ఠురుం డాకుడెంచె ననిన ధృతరాష్ట్రుం డట్లు డాకుడెంచునాధిరథి
నెవ్వ రడ్డగించి రెవ్వనితో నెట్టిబెట్టిదంపుఁబో రయ్యెం జెప్ప మనిన సంజయుం
డి ట్లనియె. 6

మ. సమరప్రాంగణమంబుఁ బొందుపడి ధృష్టద్యుమ్ను ముఖ్యారి యై
న్యమహాధారులఁ గాంచి కర్ణుఁడు రణవ్యాపార మేపారఁ జా
పము ప్రేమోగిఁచుచు వారి మాఱుకొనియెన్ వారున్ వశారంభు లై
సముదాయోద్ధతి వాని మాఱుకొని రాశాచక్ర మల్లాడఁగన్. 7

—కర్ణుండు విజృంభించి పాండవసేనపైఁ గవియుట—

చ. ద్విరదరథాశ్వనిస్వనము వీరజనోద్ధిశసింహనాదము
శరపతనారవంబు వరశంఖనినాదము భేరికారవం
బురుతర మై సముద్భవము నొంది నభోంతరమందు నిండె భూ
ధరములతోడ భూతలము దద్దఱిలెం దెఱలెం బయోనిధుల్. 8

తే. అమ్మహారావమునఁ బెక్కు లల్పసత్త్వములుమృతములయ్యెనపుడస్త్రములువెలుంగ
నాధిరథి దైత్యసైన్యము నఱుము నిద్రు, పగిదిఁ బాండవసైన్యముఁ దగిలి పెనఁగె. 9

సీ. వైకర్తనునివేఁడివాలంపగముల డె, బ్బదియేడ్వు రైనప్రభద్రకులును
బంచవింశతి వీరపాంచాలవీరులు, వేనవే ల్చేదికుల్ విడిచి రుసురు
లపుడు పాంచాలమహారథుల్ పెక్కు రా, కర్ణుని నడరిన గడఁక నతఁడు
భానుదేవునిఁ జిత్రసేను సేనాబిందు, శూరసేనతపనశూరవరుల

తే. ద్రుపదపుత్రుల నేవురఁ ద్రుంచునంత, నొక్క పెట్ట హాహాకార ముప్పతిల్ల
బె ల్లడగువీఁకఁ బాంచాలవీరదళక,మఱుమ నింతలో వారిఁ గీటడఁచె నతఁడు. 10

వ. అంతఁ బృష్ఠగోపుం డై జ్యేష్ఠపుత్రుం డగువృషసేనుండును జక్రరక్షకు లై కనిష్ఠ
పుత్రు లగుసుషేణసత్యసేనులు నోల మాస గొనక కర్ణునకుం బాసట యై బవరం
బీసునఁ జేయుచుండ ధృష్టద్యుమ్నుండును సాత్యకియు ద్రౌపదేయులును భీమ
సేనుండును శిఖండియు జనమేజయుండును ప్రభద్రకులును జేదికైకేయమత్స్యపాం
చాలప్రముఖు లనేకులు నాకర్ణుం జుట్టుముట్టి బి ట్టేయుటయు నట్టియెడ. 11

మ. వసుషేణాత్మజుఁ డాసుషేణుఁడు వడిన్ వాతాత్మజుం దాఁకి వీఁ
క సుమాళింపఁ దదీయకార్ముకము త్రుంగం జేసి తద్వక్షమం

దెనఁగం జొన్పి నిశాతసాయకము లే డింతింతనా కార్చినఁ
వెస భీముండు మఱొండు విల్లు గొని దోర్వీర్యం బవార్యంబుగఁ. 12

ఆ. వానివిల్లుఁ దునిమి వాలమ్ము లీరైదు, వానిమేన నిలిచి వానితండ్రి
నేడుపదులమూఁడువాఁడితూపుల నొంచి, భానుసేనుఁ గూల్చెఁ బదిశరముల. 13

ఆ. సుహృదు లెల్ల జూడ సూతాశ్వరథధనుఃకేతుయుతము గాఁగ సూతసూతి
సుతుని నట్లు కూల్చి చూప వ్యగ్గింప నీ,వాఁదిమోదఁ గవిసి వాయుసుతుఁడు. 14

మ. కృపహార్దిక్యులకాస్మికమ్ములు సెగఁ గీలించి గుఱ్ఱాసనుఁ
సుపరిష్కారశరత్రయమ్మునఁ గడుఁ నొప్పించి గాంధారథా
త్రిపుపై నేసి సుపత్రిసప్తకమొక పత్రిం బై నులూకుఁ రథ
వ్యపకర్షంబున నోర్చి చచ్చితి సుషేణా యంచు నె ల్లిచ్చుచున్. 15

క. వడి గలనారస మొక్కఁడు, వడముడి సంధించి వానిపయి నేయుఁడుఁ గ
ర్ణుఁడు దాని మూఁడుతూపుల, నడుమన్ ఖండించె నిజతనయరథుకుఁ డై. 16

ఉ. దానికి భీమసేనుఁ డెడఁదం గడు నల్గి సుషేణుపై శితా
నూనశరం బొకండు గొని యుగ్రతి వేయుఁగు నంగనాథుఁ డ
ద్దానిని దొంటియట్ల నడి దారిన త్రుంచి వృకోదరుం గరం
బానుకొనం ద్రిసప్తతిశితానుగవిద్ధునిఁ జేసె నీసునఁ. 17

ఆ. అంతలో సుషేణుఁ డడరి చేఁ బూనికవిల్లు, వట్టి నకులు నేనుప్రదరినులను
భుజభుజాంతరములఁ బొంద నేయుఁడు నతం, డతని నిరువదింట నడచి యార్చె. 18

న. ఆర్చినం బేర్చి సుషేణుండును. 19

మ. పదిబాణంబులఁ జోపి చాపమును స్రుంపన్నొంపఁ మాద్రీసుతుం
డుదితక్రోధత నొండువిల్లు గొని వీరోద్యత్ప్రవృత్తి ముమ్మ్రాఁడు మేల్
ప్రదరంబుల్ గొని మూఁటఁ గర్ణసుతునిన్ బైమూఁటఁ దత్సారథిన్
జిదియం బేసి తదీయచాపమును స్రుంచెన్మూఁట సాటోపుఁ డై. 20

చ. మఱియు నొకండు విల్లు గొని మానధనుం డగుకర్ణనందనుం
డఱువదితూపు లానకులునంగముల న్నొగులంగ నేసి యే
డ్డెఱ సవాదేవుఁ డాఁగుటయుఁ దెప్పన నేడిట వాని నొంచె గ
త్తఱిఁ గడుఘోరయుద్ధము ప్రదర్శితమయ్యెఁ బరస్పరంబునన్. 21

సీ. సత్యకసుతుఁ డప్డు శౌర్యధుర్యుం డయి, మారొక్కని వృషసేను మార్గణత్ర
యమున సూతునిఁ జంపి హయముల నేడింటఁ, జక్కడియొక్కొక్కసాయకమున
విల్లునుఁ బడగయు విజిచి మూఁడమ్ము లా,తనివక్షమూఁడంగ భానుపుటయును

వివశుఁ డై క్షణమాత్ర మృషసేనుఁ డరదంబు,పయి వ్రాలి కొండొకవడికిఁ దెలిసి

తే. ఖడ్గఖేటంబులం గొని కడఁగునంత, సాత్యకివరాహకర్ణపృషత్క-దశక
మునను వానిని నుగ్గాడఁ గని విరథుని,వానిఁ గొనిపోయె రాజరాజానుజుండు. 22

వ. ఇ ట్లక్ష-ర్ణపుత్రుండు దుశ్శాసనరథంబుపై నుండి కొండొకవడికి నేదఁదేరి యొండొ
క్క-తే రెక్కి- వచ్చి ద్రౌపదేయుల డెబ్బదిమూఁడింటను యుయుధాను నేనింటను
భీమసేను నఱువదినాలుగింటను సహదేవు నైదింటను నకులుని ముప్పదింటను శతా
నీకుని నేఁడింటను శిఖండిని బదిగంటను ధర్మరాజు నూఁతొంటను నోనేసి తక్క-నుం
గలవాఁడి వెక్క-నారసంబులు నుక్క-ఁడంచి యెప్పటియట్ల తండ్రి తేరిపెనుక రథకుం
డై నిలిచియుండె నయ్యవసరంబున. 23

శా. శైనేయుం డపనీతోపధాపకలితస్వాంతుండు దుశ్శాసనుం
గానం బోయి నవాశుగంబులను సంకర్షించి తత్సూతుఁ ద
త్థానాశ్వంబులఁ దద్రథంబు ధర మీఁదం ద్రెళ్ళఁ గా నేసి స
న్మానం బేర్పడఁ దల్లలాటమున నెన్నఁ నాఁటె మూఁడమ్ములన్. 24

క. విరథుఁ డయి సహస్రనేనుఁడు, ధరణికిఁ దిగి సూతకల్పితం బగురథమెం
డరసి యయి యెక్కి- కర్ణుని,పరిసరమున బలు మెసంగ బవర మొనర్చెన్. 25

వ. అట్టిసమయంబున ధృష్టద్యుమ్నుం డీపైదాను ద్రౌపదేయులు డెబ్బదిమూఁడును
శైనేయుం డేఁడును భీమసేనుఁ డఱువదినాల్గును సహదేవుఁ డేమును శిఖండి
పదియును యుయిత్సిరుఁడును నూఱును దక్క-నుంగలవాఁడు వెక్క-ఱులను బ్రదరంబులం
బ్రయోగించి సూతపుత్రు నొప్పించిన నప్పురుషవరేణ్యుండు శరసంధానమోక్షంబు
లెఱుంగ రానితెఱంగునం గరలాఘవంబు పొడముచు నం దున్నవారినందఱం బడిసి
నారసంబుల నోనేసి చాపహస్తుం డై నృత్యంబు సేయుచున్న చూపట్టి భూమ్యంత
రిక్షాంతరాళం బంతయు నిజనారాచంబుల నింపించి రణస్థలం బంతయు నరుణా
ర్ద్రనృత్తాకారంబుగం బరఁగ జేసి మఱియుం దనపై నెవ్వనెవ్వ నెన్ని యెన్ని
బాణంబు లేసిరో వారిపై నంతకు మూఁడంత లెక్క-ఁబగ నేసియు నగతం భోక
శతంబులుగను సహస్రంబులుగను శరంబులు నిగిడించి చతురంగబలంబు సాచ్చి
కరిఘటలం బరిమార్చి గుఱ్ఱపుదడంబులం గూల నేసి రథకదంబంబు నుగ్గునూచంబు
గావించి కాలుమానులం గండడంచి ముప్పదుండ్ర శేదీపురులఁ గుప్పగూల్చి పెల్చి
నార్చుచుం జేర్చి యుయిత్సిరునిం దదియఁ జేసుటయు సాత్యకిఖండిసృముఖపాండవవీరు
లప్పాండవాగ్రజుం బరిరక్షించుచుఁ గర్ణుం దలంకి వివిధాస్త్రశస్త్రంబులం బ్రయో
గించుచుండ నీవారును గర్ణుం బరివేష్టించి రప్పు డిరువాగునందును శంఖనాదసింహ

నాదభేరీనాదంబులు బోరుకలుగం బోరు ఘోరం బయ్యెనయ్యెడం గర్ణుండు సముదీర్ణ
పరాక్రమక్రమముం జై పాండవపాంచాలచమూసమూహంబులపై నానాయుధశతసహ
స్రంబులం బఱపి తెఱపి లేకుండ శిరంబులు ద్రుంచియుఁ గరంబులు త్రెంచియుఁ
దొడలు పొడిచేసియు మెడలువిఱిచియుఁ బఱుంబులు వుచ్చియు వఱుంబులు వ్రచ్చియు
నిచ్చ వచ్చినమచ్చునం జేతులతీట నోవ నేటులాడుచున్నంత. 26

క. వెఱ చఱచి పఱచె సేనలు, నెఱి దప్పిన వగుట నపుడు నెగు లరసి కడుఁ
గఱ కెక్కి-సత్యకాత్మజుఁ, డఱుముఁడ యని పుచ్చె ద్రావిడాదుల ననికిఁ. 27

వ. అట్లు పుచ్చుటయును. 28

ఉ. ద్రావిడులు న్నిషాదులును దద్వచనంబునఁ జోదితాత్ములై
చానునకుం దలంక కతిసంభ్రమ మేర్పడఁ గర్ణుఁ డాకినఁ
జేవ నతండు వారలను జిందఱ వందఱఁ జేయ నెల్లరున్
బ్రోవులు గాఁగఁ గూలి రిలఁ బూరువులో యనుబుద్ధి దోఁపఁగన్. 29

ఆ. అట్లు యోధశతసహస్రముల్ చెగునంతఁ, బాండవబలమందు దండిమగలు
కడఁగి యొక్క-పెట్ట కర్ణునిపైఁ బడి, విసరి రస్త్రశస్త్రవిసరములను. 30

వ. కర్ణుండును బ్రహ్మవిదులను మృత్యువుం బోలె వారిఁ గడవ నేరకున్నంత నంతిక
గతుం డైనవానిం గని కౌంతేయాగ్రజుండు క్రోధసంరక్తలోచనుం డయి యి
ట్లనియె. 31

—కర్ణుండు ధర్మరాజుతో భయంకరయుద్ధము చేసి యోడించుట—

మ. ధృతరాష్ట్రాత్మజు దుర్మతంబునఁ గడుం దీండ్రించి మాక్రీడితో
బ్రతియోగంబున స్వర్థ నేయుచు మమున్ బాధింపఁగా నెంతు స
తత మోరోరిజఘన్యజాధమ! భవద్బాహాబలాధిక్య ము
ద్ధతియున్ వీర్యముఁ జూపు మోపితివ తత్సర్వంబు ఖర్వం బగున్. 32

క. అని పలికి పాండునందనుఁ, డనితరసాధ్యోన్న తాయసాశుగదశకం
బున నొడలు గాఁడ రవినం,దను నేసెం గ్రోధభూర్ణితస్వాంతుం జై. 33

క. రాధాసుతుండు నవ్వుచుఁ, గ్రోధంబున వత్సదంతరోపము లీరై
దాధి జనింపఁగ ధర్మజు,పై ధాతువు లాడ నేసెఁ బ్రద్వేషమునన్. 34

ఉ. ఆజ్యము వేల్వఁ బ్రజ్వరిలునగ్ని తెఱంగున నుగ్రమూర్తి యై
పూజ్యుఁడు ధర్మనందనుఁ డపూర్వపరాక్రమ మేర్పడన్ వడిన్
సజ్యము చేసి కార్ముకము శాతశరం బరిపోసి యాశలం
బ్రాజ్యతరారవంబు పఱపై దివిఁ బర్వగఁ జేసె నీసునన్. 35

ఉ. కొండలఁ బిండి వేయిశతకోటికి దీటగునమ్మహాశుగం
బుండినయట్టు లుండి కనుచుండఁగఁ గర్ణునివామపార్శ్వ మొం
డొండఁ జొటంగఁ బాఱుటయు నోజ వెడంగఁ బ్రకంపితాంగుఁడై
బెం డయి వ్రాలెఁ దేరిపయి వీడి శరంబు శరాసనంబునన్. 36

తే. సొమ్మ సోలినకర్ణునిఁ జూచి నీదు,సేన హాహారవంబునఁ జెన్ను దఱిగె
రాజవిక్రమ మరసి యరాతిసేన, సింహనాదము గావించె జెన్నుమీఱి. 37

సీ. అంతఁ గొండొకవడి కాసొమ్మ విడి, దేఱి, రాధాసుతుం డతిక్రోధ మెసఁగ
విజయనామక మైనవింటి నారిని సారె, సారెకు సారించి క్రూరశరము
లాకురువీరుపై వీఁక నేయుచు వాని,చెంతఁ జంద్రునిచెంతఁ జెన్నుమీఱు
నలపునర్వసుఋక్షములఁ బోలు నిరుప్రరం, బక్రరక్షకులను జంద్రదేవ

తే. దండధారులఁ జా నేసి దండి కెక్క, దండధరసూతి కాలరుద్రక్రమమున
మండిపడి క్రోధమునఁ జేసి మార్గణాళి,గుప్పె రాధేయురథమును గప్పె మఱియు. 38

వ. మూఁడు మూఁడు వాఁడితూపుల సుషేణసత్యసేనుల నోనేసి తొంబదియంబకంబుల
మద్రనాథు మర్దించి డెబ్బదిమూఁడువాలమ్ముల నంగపతి యంగసంధు లెఱలించి
మూఁడేసినిశాతసాయకంబుల వారికిం బాసట యగువారినెల్ల నొల్లఁ బోఁ జేయు
టయు నల్లన నవ్వి యవ్వైకర్తను డొక్కఁ బల్లంబునఁ బాండవాగ్రజు విల్లు విఱిచి
యఱువదివాలికతూపు లతనిపై నేసి సింహనాదంబు చేసినంతఁ గాంతేయరథోత
త్పరులై సత్వరంబున యుయుధానుండును యుయుత్సుండును జేకితానుండును
బాద్యుండును ధృష్టద్యుమ్నుండును శిఖండియు ద్రౌపదేయులును బ్రభద్రకులును
నకులసహదేవులును భీమసేనుండును జనమేజయుండును శిశుపాలసందనుండును
గారూశమత్స్యకైకేయకాశికోసలవీరులును వసుషేణుఁ దలపడి వరాహకర్ణనాళీక
వత్సదంతవిపాఠశురప్రచటకాముఖనానావిధశిలీముఖంబులఁ జుట్టుముట్టి తెట్టలు గట్టు
నట్టు కొట్టుటయు నతండును. 39

మ. అతికోపంబునఁ దాప మేర్పడ బ్రహ్మాస్త్రంబు సంధించి సం
తతశాతాశుగసంతతుల్ వెసల నిండం జేయుచుండం గ ను
న్నతబాణార్చుల పేరి ముష్టమును గా నట్లొంది కర్ణానలం
బతిమాత్రంబుగ నీఱు చేసె నరిసైన్యారణ్యభాగంబులన్. 40

తరలము. అలఁతినవ్వు తురంగలింపఁగ నంగభూవిభుఁ డుగ్రుఁడై
జ్వలదయోమయసాయకంబునఁ బాండవాగ్రజు చేతివి
ల్లలుక జర్జరితంబు సేసియు నక్కు తొంబదితూపులన్

మీఁదట నిటుపో రుడుగుమ, మాద్యశులం దొడరు టరయ మల్లడిక యగుఁ. 48

వ. అని చెందనాడి విడిచి పుచ్చి తా నప్పాండవబలంబు సొచ్చి వజ్రహస్తుండసురులం
బోలె మేటిపోటరులం గీటడంపం దొడంగె నజాతశత్రుండును వ్రీడాభరంబునం జేసి
విన్నఁ బోయిన మనంబుతో జన్యంబు వీడి పరాఙ్ముఖుం డయి పోవం గని మాద్రే
యద్రౌపదీయసాత్యకిప్రముఖులు చేదిపాంచాలపాండవసైన్యంబులతో దైన్యంబు
నొంది కాందిశీకు లైరి కర్ణుండునుం గౌరవవీరసమన్వితుండై భేరీమృదంగారవంబులు
సింహనాదంబులు శంఖధ్వానంబులుం జెలంగఁ బాంగుచు వారి వెన్నడించె నంతఁ
గాంతేయాగ్రజుం టట్లు పోయి స్రుతకీర్తిరథం బధిష్ఠించి రాధేయునికోల్తలకు
నోహాటించి కాల్యమానం బైననిజసైన్యంబుం గని తమవారిం బుతికొల్పుటయు
భీమసేనప్రభృతు లెల్లఁ బెల్లుచేఁగి మూఁగి మనవారిం బోరఁ దాకుదెంచుటయు
నిరువాఁగునందును లెండు గండుమిగులుఁడు ముట్టుఁడుఁబట్టుఁడనునులివృతుములంబు
గా శరవర్షంబునుం దుములం బయ్యె నయ్యెడ. 49

చ. కరులు దెగెఁ హయుల్ సమసెఁ గాల్వురు వ్రాలిరి తేరులుఁ ధరం
బొరఁగెఁ బతాకలుం బడియెఁ దోమరశక్తిగదాముఖాయుధో
త్కరములు గుప్పలూలె రథికప్రజయుఁ విగతోత్తమాంగమై
నరథకుటుంబి యై సమసె సంతత మయ్యె నసృక్ప్రవాహముల్. 50

క. భువి నెట్లు వీరయోధులు, రవ ముత్కట మగుచు నపుడు రవరవ పడెనో
దివి నట్లు నాకవాసులు, రవళియు విన నయ్యె బృథుతరంబై పడుచుఁ. 51

చ. హతు లగువీరయోధులసహస్రములం గొని పోవ వేల్చురా
మతమున పచ్చి వారివిమానములం దిడికొంచు వేలుపుల్
సతతము వోవుచో నరసి స్వర్గిసుఖంబున కాసఁ జేసి స
న్నుతగతిఁ బోరి శూరులు గనుంగొను చుండఁగఁ మూలి రెందఱుఁ. 52

సీ. పత్తులుం బత్తులు హత్తులుఁ హత్తులు, రథికులుఁ రథికులు రభసమునను
గదిసి పోరెడునప్డు కలిసి పరాగము, నేలయు నింగియు నిండికొనిన
నెదిరిఁ ద మ్మెఱుఁగఁక యెదు రైనవారలఁ, దలపడి మల్లయుద్ధమ్మునకును
మొనసి కచాకచియును సభానభయు దఁ, బోనంతి గాఁ బెద్దతడవు పెనఁగ

తే. శకలములు గాఁగఁ జతురంగసైన్యములను, నెత్తురేఱులు వాఁ బయ్యొత్తమందు
మునిఁగి తేలియుఁ ద్రావియుఁ బుక్కిలింత, లయ్యె నిరువాఁగునుం జోదు లైరి యిట్లు.

క. వసనంబులు వర్మంబులు, వసుమతియుం దెనలు దివియుఁ బరికింపఁ గ న

మీఁదట నిటుపో రుడుగుము, మాద్యశులం దొడరు టరయ ముల్లడిక యగుఁ. 48

వ. అని చెందనాడి విడిచి పుచ్చి తా నప్పాండవబలంబు సొచ్చి వజ్రహస్తుండసురులం
బోలె మేటిపోటరులం గీటడంపం దొడంగె సజాతశత్రుండును వ్రీడాభరంబునం జేసి
విన్నఁ బోయిన మనంబుతోఁ జన్యంబు వీడి పరాఙ్ముఖుం డయి పోవం గని మాద్రే
యద్రౌపదీయసాత్యకిప్రముఖులు చేదిపాంచాలపాండవసైన్యంబులతోఁ దైన్యంబు
నొంది కాందిశీకు లైరి కర్ణుండునుం గౌరవవీరసమన్వితుండై భేరీమృదంగారవంబులు
సింహనాదంబులు శంఖధ్వానంబులుం జెలంగఁ బొంగుచు వారి వెన్నడించె నంతఁ
గాంతేయాగ్రజుం టట్లు వోయి శ్రుతకీర్తిరథం బధిష్ఠించి రాధేయునికోల్తలకు
నోహాటించి కాల్యమానం బైననిజసైన్యంబుం గని తమవారిం బుటికొల్పుటయుఁ
భీమసేనప్రభృతు లెల్లఁ బెల్లుచేఁగి మూఁగి మనవారిం బోరఁ దాఁకుదెంచుటయుం
నిరువాఁగునందును లెండు గండుమిగులుఁడు ముట్టుఁడుకొట్టుఁడనునులివృతుములంబు
గా శరవర్షంబునుం దుములం బయ్యె నయ్యెడ. 49

చ. కరులు దెగెఁ హయుల్ సమసెఁ గాల్వురు వ్రాలిరి తేరులుఁ ధరం
బొరఁగెఁ బతాకలుం బడియెఁ దోమరశక్తిగదాముఖాయుధో
త్కరములు గుప్పగూలె రథికవ్రజముఁ విగతోత్తమాంగమై
నరథకుటుంబి యై నమసె సంతత మయ్యె ననన్యకృవాహములఁ. 50

క. భువి నెట్లు వీరయోధులు, రవ ముత్కట మగుచు నపుడు రవరవ వడెనో
దివి నట్లు నాకవాసులు, రవళియు విన నయ్యెఁ బృథుతరంబై పడుచుఁ. 51

చ. హతు లగువీరయోధులసహస్రములం గొని పోవ వేల్పురా
మతమున వచ్చి వారలవిమానములం దిడికొంచు వేలుపుల్
సెతమ వోవుచో నరసి స్వర్గసుఖంబున కాసఁ జేసి న
న్నుతగతిఁ బోరి శూరులు గనుంగొను చుండఁగఁ గూలి రెందఱుఁ. 52

సీ. పత్తులుం బత్తులు హత్తులుఁ హత్తులు, రథికులుఁ రథికులు రభసమునను
గదిసి పోరెడునప్పు కలిగి పరాగము, నేలయు నింగియు నిండికొనిన
నెదిరిఁ ద మ్మెఱుఁగఁక యెదు రైనవారలఁ, దలపడి మల్లయుద్ధమ్మునకును
మొనసి కచాకచియును సభానభయు దఁ, గాదంతి గాఁ బెద్దతడవు పెనఁగ

తే. శకలములు గాఁగఁ జతురంగసైన్యములను, నెత్తురేఱులు వాఱ నమ్మొత్తమందు
మునిఁగి తేలియుఁ ద్రావియుఁ బుక్కిలింత, లయ్యె నిరువాఁగునుం జోదు లైరి యిట్లు.

క. వసనంబులు వర్మంబులు, వసుమతియుం దెనలు దివియుఁ బరిఁగింపఁ గ వ

పైపై మెనంగొ లోహిత, వినరంబున నెల్లరకును వెక్కిన మగుచున్. 54

వ. అటిసాకుల నమనంజు భీమసేనసాత్యకిప్రభృతు లురవడించి బరవసంబు నేయ సింహార్దితం బయినసింధురకులంబు లోలె లోడ్యమానం బై నీవారిబలం బెల్ల వెఱ చఱి పఱిచిన గురోధనుండు వా యెత్తి యఱిమము నిలుం ధని వారించి నను నిలువ కున్న సోబలప్రముఖులు వెల్లుచేగి వృకోదరునాఁగఁ దమకించునంతఁ గర్ణు డుదీర్ణక్రోధుం డై మద్రనాథుం జేగి మనరథంబు భీమసేనరథపసిరంబునకుం బోవనిమ్మని నతండట్లయగుం గావుశమనిహంసవర్ణోత్తమార్ణార్వంబుల నట్లొప్పఁ ద్రిస్వటయు నప్పవమానానందనుం డాసూతనందనుం దిలకించి ధృష్టద్యుమ్న సాత్యకులం జీ వీచి షిలిచి యి ట్లనియె. 55

—భీమసేనుండు కర్ణు నోడించి విరథుం జేయుట.—

ఉ. సూతసుతుండు నేఁ గనులఁ జూచుచునుండఁగ ధార్తరాష్ట్రునిం
బ్రీతునిఁ జేయుపొంచె మన పెద్దను బట్టెను బెద్దసంధియుం
బాఱఁడు వాయ నయ్యో గద నట్టివిషాదము నాకుఁ దీఱఁ గా
సిం కి- జేసికోఁ దలంతు నెఱ్ఱ-శికయ్యమునందు విందుఁ జే. 56

శ్రీ. ఇ ము కర్ణునిరణము- నీం ౨ ౫ ౫ ౫ టొండెఁ నాతఁడు ననుఁ జంపు టొండెఁ గలుగు
౫ ౫ ౫ ల్లడవెట్టితి మేది ము ౫ డ్రసూయన్నఁ గావలి యగుఁడు మీరు. 57

౫ లికియనంతరంబ 58

ఉ ని ౫ ౫ ల పిక్క-టిల్లెమగతిం బచరించుచు సింహనాద మా
నక్క-టికిఁ రయంబునను స్యందనముం జన నిచ్చి పేర్చి పెం
పొ- భీమసేనుని సమీక్షణముం బొనరించి మద్రరా
జిక్క-రణి న్వచించె దివసేంద్రకుమారునితోడ వేడుకఁ. 59

మ. తగ నీక్షించితె వాయుపుత్ర నృపమిత్రా! దీర్ఘ కాలార్జితం
బగుక్రోధంబును నీపయి న్విడుచునీహా న్వచ్చుచున్నాఁడు వే
డిగ వీక్షించుచు నర్జునాత్మజుఁడు హైడింబుండునుం బోరునం
దొగి నప్డేనియు నిట్టిబెట్టిదపు నూర్మిం గల్గుటం గంటిమే. 60

క. ముల్లోకంబుల సేనియు, నల్లన గెలువంగఁ జాలు నత్యంతబల
ప్రోల్లసి- పూపుఁ డీశం, డెల్లవిధంబులను మిత్తి శత్తగు నగయన్. 61

గ. అ మద్రేశ్వరుండు పలుకుచున్నంత నంతకాంతకుం డన నంతికగతుం డగుచున్న
బ ంతకుఁ జూచి నవ్వుచు నవ్వసుషేణుండు శల్యున కిట్లనియె. 62

చ. అగు భగ్నసీవ్ర శ్రాకొనునిన దంతయు నెంతయు నిక్కువంబ యి
య్యుగతిభ్రాతృవిక్రముఁ డనంతబలప్రథితుండు భండనం
బగునటు లైన నీలమున కాన యొనర్చుఁడు వీనిచెయ్యముల్
జగతి నెఱుంగనట్టి దొకజంతువు నేనియు లేమిఁ జెప్పెదన్. 63

చ. బిరుదుమగం డితండు గడుబీరము దోఁ విరాటుపీట నె
వ్వరికి నెఱుంగ రానిగతి వర్తిల నర్తనశాలఁ గీచకుం
గర మరుదార శాచియును గాలునిప్రోలికిఁ ద్రోచె దత్సహో
దరులను జీకికిం గొనక ద్రౌపదికోర్కి భుజాబలంబునన్. 64

క. కింకరపరివృతుఁ డగుచుఁ, బింకంబున దండపాణి పేరీసునఁబై
నుంకించి పోర వచ్చిన, జంకఁడు పిఱుతివియఁ డితఁడు సంగరమునకున్. 65

వ. అని మఱియును. 66

ము. నరునిం జంపుటొ లేక నేనతనిచెంతం జచ్చుటో కోర్కి యై
చిరరాత్రంబున నుండి నామనమునం జిట్టాడు నేఁ డీవ్యథో
దరునిం బట్టి వధించిన న్విరథుఁ డై తర్లంగఁ గావించినన్
గర మల్క న్నరుఁ డెత్తి నచ్చు ననుఁ దాఁకం గోర్కి సిద్ధింపఁగన్. 67

తే. కావునం జేయు వో నిమ్ము నావుడు విని, శల్యుఁ డిట్లను నీప్రభంజనకుమారు
గెలిచి పదపడి పాల్గునుఁ గదిసి నీమ,నోరథము దీర్చుకొనుమని తేరు వఱపె. 68

ఉ. అర్యమనందనుం డటు రయంబున వచ్చుటఁ గాంచి భీముఁడున్
ధైర్య మొనంగఁ గా నెదిరి తాఁకెను వారిసమాగమంబునం
దూర్యనినాదముల్ సెవులు తూఁటులు గట్టగఁ బుట్టి దిక్కులన్
స్థైర్యముఁ గాంచెఁ బిక్కటిలి నింగియు నేలయు నిండి మీఁదుగన్. 69

మత్త. భీముఁ డంతట శత్రుసైన్యము బీఱువోపఁగఁ జేయుచున్
దీమనంబున సూతపుత్రునిఁ దీవ్రసాయకపంక్తుల
సోమ మేర్పడ నేయ నాతఁడు సూచి యేచి తదీయవ
క్త్రోముఖంబున నేసి యల్లులసోన లెల్లెడ నించినన్. 70

తే. కినిసి భీముఁడు తొమ్మిదినిశితశాఖ,గములఁ గర్ణుని నేయ నాఘనభుజుండు
భీమసేనునివిలుఁ ద్రుంచి భీమశం పెక్కఁ డురం బొడఁ గా నేసె గంపమిగిలి. 71

సీ. అంతట నొండువి ల్లాతఁడు గొని కృష్ణమర్మముల్ నోనేసి మార్గణములఁ
బెలుచ నార్చుటయు నవ్వ్యాఘ్రకిర్వాదియు నైదు, తూపులఁ దాపత్య నే పశంపె

నాకుగభిన్నాంగుఁ డగుట నతిక్రోధ,మూర్ఛితుం డయి పాండుపుత్రుఁడపుడు
కన్ను లింగలములఁ గనుచుండఁ గొండలఁ బిండి నేయఁగ జాలు కాండమొకఁడు

తే. వింట నరిబోసి యాసున వ్రేయుటయును, వజ్రసమనిస్వనమున నబ్బాణవరము
కొండ నగిలించునట్లు మార్తండసుతుని, కాయమున్నఁ దాఁకి వేధించె ఘనతరముగ.

ఉ. అమ్మహనీయబాణ మటు లాయువుపట్టున బెట్టు తాఁకినన్
సొమ్మ మునింగి తేరిపయి సోలెఁ జమూవిభుఁ డెంతయేని యి
డ్డమ్మొయి నున్నవానిగతి నారసి మద్రమహీధవుండు శీ
ఘ్రమ్మునఁ దద్రథమ్మ తొలఁగం గొని పోయె రణోద్వివవ్యగ్ర. 73

అ. కర్ణుఁ డిట్లు సోలి కాండశీకుం ద్రో ణసుతుఁ బ్ర గాఢమూర్ఛ బెబ్బులి యనఁ
గవిసి కురుబలంబుఁ గలఁగింప నరయుచు, డెందులి ఏఱుచే నా ర్భటక్కులకును. 74

వ. అని చెప్పిన నాంబికేయుం డింకఁ టా యని యొక్కింత పొక్కి సంజయుదిక్కు
మొగంబై యిట్లు భీమసేనుండు నుపక్రమించినకార్యంబు గావించెఁ గర్ణుం
డొక్కఁ డుండఁ బిండఁడంబుఁ బొండవపాఁచాల బాంధవులం బరిమార్చు నని మాసు
యోధనుండు మాటిమాటికిం జెప్పుచుండు నట్లజిఁజెట్టి యిట్లలయిన పదంపడి
యెట్టు లయ్యెం జెప్ప మనిన సంజయుం డిట్లనియెఁ బట్టు రణవిముఖుం డయినరా
ధేయుం గని మీమహరోధనుండు తనతమ్ములం బిలిచి భీమసేనభయ మ్మనునగాధ
సముద్రమ్మున మునింగినకర్ణుం గావుం డని నియోగించుటయు శ్రుతవంతుండును
దుర్ధరుండును గ్రాధుండును విపిత్సుండును వికటుండును సమూఢుండును నిషంగియుం
గవచియు బాశియు నందుండు నపనందకుండును సుప్రపృధగ్వసుండును సుబాహుండును
పెతవేగుండును సువర్చసుండును భగ్నగ్రహుండును దుర్మర్షణుండునుజలసంధుండును
శలుండును సహుండును లోనగుకురుమారులు రథంబు లెక్కి పెక్కురథంబుల
వారిత్రోసి నొక్కి మొగి నతిరంగంబులు పావకుం బోలె గాలిపట్టు జూలుమూటి బెట్టుంప
సొంకట్టియల నిట్టు పాడుచుటయు నతఁడు గడు మిగిలి యే మూటయేబా స్రుధికులం
బిలుకుమాచ్చి పెచ్చి వివిత్సుసికుండలమండితకుండలాస్యశస్త్ర మైనమస్తకం బొక్కభ
ల్లంబున డొల్ల నేసి కిసిమసంగె మవికలసమూప్రాణంబులం దీసి త్వరితుం డై క్రోధునిఁ
గాలఱేయంబుసకుం బుచ్చి విచ్చువిడిం బెచ్చి నచ్చునందోపనందుల ప్రుందించి

---

* కర్ణుండు మూర్ఛపోయియున్నప్పుడు భీమసేనుఁడు వాని రథంబు మీఁదకిం జని వానిపాలుకఁ
గోయఁ బోవుటయుఁ బట్టు చేయఁబడదని శల్యుఁడు వారింపుటయుఁ బెక్కు న్యాయములయందు గానిపింపుట
లేదు కావున నిట వ్యాయం బడలేదు.

నీనందనులు తక్కటివా రుక్కుదక్కి పిక్కబలంబు చూపి రంతఁ గొంతలోన మూర్ఛం దేఱికర్ణుండు నీకొడుకు లార్వగుం దెగటాఱుటకును బంగబునొచ్చివిచ్చ మొగ్గయగుటకును వెచ్చనూర్చి వారువంబులం దోలించుకొని గాలిపట్టిపాలికిం జని కీలిం బోలి వాలంపగములు తునులంబులుగా నడరించుటయు. 75

—భీమసేనుండు గదాపాణియై కారణబలంబు నుగ్గనేయుట —

శా. కయ్యం బియ్యెడ నెట్టు లయ్యెడినొ వీకం గట్టి రియ్యిర్వ్వ రం
చయ్యెచోటుల నుండి చూపఱు గగన్ హాంకార మేపాఱ నో
రయ్యెయ్యఁ డాసి వృకోదరుం డతనిపై నగ్రాగ్రశ్రేణి మే
వ్రయ్యఁ వైచె భవత్కుమారు లెదుటఁ వాపోవ్రుమం జూడఁగన్. 76

సీ. క్రుద్ధుఁ డై తొమ్మిదిక్రూరభల్లంబులఁ, గర్ణుండు భీముని గండడంచె
భీమవిక్రముఁ డైనభీమసేనుఁడు నర్ధ,చంద్రకంబులఁ గర్ణు బాయ నేసె
నేసిన నతఁడు వెల్లీసున నాశీవిషంబు నా రోజుల సంభ్రమమున
శరవర్షమున భీము నరదంబు గప్పఁడు,నతఁ డాతనిం గప్పి బ్రతిశరములఁ

తే. గారవేయులు విన నార్చి గర్ణుఁ డలిగి, పదిశరంబులు నాతని బడలుపఱిచి
కార్ముకము లస్తకమ్మున గండరించి, సింహనాదము గావించె రంహముగను. 77

వ. అంతఁ గొంతవడికి. 78

మత్త. హేమపట్టవిభూషితంబును మృత్యుదండసమంబునై
భీమ మూపరిషుంబు గైకొని బెట్టుత్రిప్పుచుఁ గర్ణుపై
భీమసేనుఁడు వైచి యాతనిచేఁ బృథ్వి దద్దిఱి దాని నా
భూమిభృత్త్రియుఁ డాశుగంబులఁ బో కడంచె నడించుచున్. 79

మ. పరిషం బట్లయిపోవఁ జేవ చెడ కాపాండుతీమాపల్లభే
శ్వరపుత్రుండు శరాసనం బొకఁడు పెల్చం దాల్చి పెక్కుల్ మహా
శరముల్ గుప్పి రథంబు గప్పె నపు డాశౌర్యోజ్జ్వలోన్మార్గ్గ లి
ర్వురు హార్యక్షము లట్లు రూక్షగతిఁ బోరుం జేసి రీ నేర్పడన్. 80

ఆ. అపుడు మూఁడుకటకుటమ్ములు గొనయమ్ము, చెవికి దాఁకఁ దిగిచి జవముమెఱయ
నంగభూమినాథుఁ డనిలాత్మజునికాయ,మాడ నేసెఁ జూప లౌ నసంగ. 81

చ. కనుఁగవ జేవురింప నిజకార్ముకమం దొక ఘోరసాయకం
బనుగతిఁ గూర్చి గాఢ్పుకొను కార్ముక మత్తఱిఁ బేర్చి యేసినం
జని యది వానిమైమఱువు జర్జరితంబుగఁ జేసి కోడిత్రాఁ

చనువుగఁ బుట్టలోఁ బడినయట్లు పడెం ధరణీతలంబులోఁగ. 82

మ. ధరణీకంపనుఁడైన భూపతిబలోద్ధా నాస్త్రసంరంభుఁడై
గరిమం దప్పినయట్లు ద్రోణసుఁడొగిం గంపించి కొం పన్నమున్
దురలం జేయుఁగఁ బట్టపుంశతశితాస్త్రోగ్రసంగతులఁ బ్రయోగించి
దరుమి వ్రస్సిలిచేఁ గార్ముకగుణజ్యాస్ఫారసంభూతమగన్. 83

ఆ. మఱియు నడఁ మొకుంట మహా. మూలఁగాఁ జేసి, సారథిని నధించి నారసమున
విల్లు ద్రుంచి భీము విరథుఁడఁ గావించి, పిన్నవ్వు వెన్వ పఱుపుఁ డపుడు. 84

సీ. నవ్వుచు నవ్వాయునందనుం డరదంబు, డిగి గదాపాణియై డొగ్గముగ
బలగంబునం బడి స్థలయోధులను మేఘఘటలంబులం బలె భద్రకరుల
సప్తశతంబుల సమయించుటయు నశ్వ, పాదములఁ దెగియుఁ గుంభములు దెగియుఁ
దుండములఁ దెగియును గండములఁ దెగియున, దంతములఁ దెగి యుగాత్రములు దెగియు

తే. నొఱిగె ధరణికి బెడగొండ లో యనంద, నమచు నాయోధకులతోడ నాయుధాళి
తోడ రథ్యాంబరంబులతోడ వివిధ, కేతనంబులతోడ ఘంటిక్వతులతోడ. 85

వ. భూమిస్థుం డై భీమసేనుం డిట్లు గదాపర్వంబు గానుపఁ బ్యోశ్వారుఁడు ధాత్రీధరంబులం
బోలె దంతావళంబుల నురుముసేయుచు సుబలపుత్రప్రేరితంబు లై నడయ వచ్చిన
యేబదిరెండేనుంగులను నూఱుశతాంగంబులును బెక్కు నూఱులు కాలుమానుసుల
నుక్కడంచి ప్రతాపాతిశయంబు గాయుచున్నంత నీబలం బగ్గిం బడవేయుచర్మంబు
వలె ముడింగి పోక వడంకి పోరు విడిచి వెఱచఱి పఱవినం గని యేనూఱు
మహారథంబులవారును మూఁడువేలగుజ్జుపురాహుత్తులు నెదిరించిన నించుకయుఁ
జలింప కెఱుంగ కయ్యనిలపుత్రుఁడు నిజగదాదండంబుచేఁ వానినన్నింటిఁ బలి
వెట్టి తనకు మాఱులయువారు లేమిం గోలుమనంగి మఱియొక్క శతాంగం
బెక్కి మొక్కలీఁడై కర్ణునిపైఁ గవియుటయు నతండు నంతలోఁ గాంతేయాగ్రజుం
బొదివి సారథిం జంపి పరాఙ్ముఖుం డైన వానిస్యందనంబు వెన్నంటి శరవర్షంబు
గుఱియుచున్నం గని కనలి యనిలాత్మజుం డుదగ్రప్రఖ్యంబు లగుపృషత్కజాలంబు
లతనిపై నడరించుటయు నాసూతసూనుండు క్రమ్మఱి మరుత్సూనుఁ మాఱుకొని
ఘోరనారాచంబులం గప్పచుండఁ బ్రాణగ్రహణకారణంబునం జేసి వాఁడేయూను
జుండు ధర్మరాజానుజుం దలకడచి. 86

ఉ. సూతతనూభవుం బొదివి సూనరియో యనఁ జూడ నొప్పచున్
శాతశరంబులం గురిసి శౌర్య మవార్యము గా మెలంగుచో

నాతఁడు నాతనిం గదిసి యమ్ములవానలు గ్రమ్మఁ జేసె వి
ఖ్యాతయశస్కుఁ డాదొరల కాండము లొండొకఁ డంటి మండుచున్. 87

ఉ. నింగియు నేలయుం దెసలు నిండి నభోమణిదీప్తి నాగుచున్
నంగరరంగ మాతతయును సాంద్ర తమంబులఁ గ్రమ్మ జేయుచున్
సంగితిఁ గాంచె నప్పగటిజాముఁ జోదులచేతి హేతులన్
దొంగలిమొన్న కాఁపులను ద్రోచిరి వీరును వారుఁ గంటికిన్. 88

తే. అనుచు కృపకర్ణ, దౌశాసి యుఁ నాధిరథియు, శకునియును బాండవులతోడ సక్తులైన
గాండి వినాదమ్ము వెసఁ గ్రమ్మఁ జేసి, కుసుబలంబులు గవిసె నంగర మొనర్ప. 89

—కురుపాండవసైన్యులసంకులసమరము—

ఉ. ఇట్లుభయబలంబులును బ్రబలి పారావారంబు లెకురొక్కినపోలికంబొగిఁ
గమ్మధ్యాహ్న సమయమ్మున మహోధ్వాన మెసంగ నదృష్టపూర్వంబునఁ
బును నగుమహోత్పాతప్రకారంబులం దలపడినంత జోదులు మాతాపిత్రనామంబు
లును గులగోత్రంబులునుం జెప్పికొనుచు సింహనాదబంధురంబు గాఁ గొల్లల
జేసి బరవసంబునఁ గదాపరిఘప్రాసాదకరవాలభిందివాలకుణపభుసుండీప్రభృత్య
యుధంబులఁ గయిసేయ్చి బేటులాడుచు శరసంచయంబుశలభనందోహంబుచందంబున
నంతరాళంబున నెంతయు నెగయుచుండ రథహస్తిహయతురంగంబులుంనంఘంబులై
రథంబులు రథంబులును హాస్తులు హాస్తులును బత్తులఁ బత్తులును దురంగంబులఁ
దురంగంబులును దలఁపటయ కాక విమర్దంబుగ వీతులఁబదాతులును బత్తుల
రథమాతంగతురంగంబులును మాతంగంబులఁ దురంగరథసంఘంబులును బెనంగి
రక్తకర్దమంబు లై ప్రాణ్యవగమంబున నింద్రగోపసంచయంబు చందంబునం
బొంగుపడిన నమ్మహాబలంబు మహోరణపుంజరంబితామలదుకూలావృతమైన కొలా
మణిశైలంబుగ్రాలె, నా నిత్త రేఫదవిపాణప్రహారంబులను రావుతులబాణపాతంబులను
బత్తాంబులపోటును మర్మంబులు తెగి నెత్తు వొడ్డు వాఱి వానజోరునంజేసి గైరికధా
తుప్రస్రవణాంబులమహోమహోత్రంబులకరణిం గూలువేదండతండంబులును వేదం
డను వాఁ డభిమాని యును మహోరథులశరీరాతిపాతంబులను దెఱలి ప్రవా
హీని హేమాం [illegible] లును మాంసలంబులు లలమోలకంబులును ఘోటకపాదమర్దనరుధిన
రథిశరసంఘ [illegible] నను బ్రేళ్ళ బదాతిసమూహంబును బదాతినమూహనరంధ్ర
ణంబునను మోహదాధిభూతిలంబును భూతలంబునం బండికృతంబు లై పడిన
మహారథంబులును విరథులై పటువులిమచుఁ బిళ్ళపిశామహాదులం బిలుచుచున్న

సలలితమూర్తి బట్టుకొని స్యందనవర్యము నెగ్గహించి పె
రలుకఁ బొనర్చి రథ్రు లవియం గను రౌద్రపుసింహనాదముల్. 93

తే. మూఁగి పెక్కుఁదు ఏసుదేసిపుత్రులభయు,గమ్ము బట్టఁగఁ బాగ్గని ముట్ట నైన
శౌరి నేయూర్చి పడఁద్రోచ వారి నెల్ల, హస్తముస హస్తిపుల చుట్టహస్తివోలె.

ఏ. అంతఁ గాంతేయూవరజుండు మహారథసంవృతుండును నిగ్రహీతరథుండు నయ్యుం
గ్రుద్ధుం డై తనరథంబు పై సగ్గిలోహించి తన్ను నిగ్రహింప నాసన్ను లయినపదా
తిమోహుల నెల్ల నల్లనల గొలుచుతూపులు నే పడంచి శౌరిం గాంచి కొంతయూ
రుపు లో ని ట్లనియె. 95

ఉ. నేలకొలుంది మూఁగికొని పీరలు దారుణకార్యధుర్యు లై
కాలము తీతి నేము యిటు గట్టిపగన్ సనుఁ గట్టి నారథం
బీలలిఁ బట్టి రిట్టితతి నెవ్వఁడు సైఁచెడు నేను గా కనిం
జూలక పోను జూడు మని చయ్యన నొత్తెను దేవకాత్ముఁడున్. 96

ఏపద. మురాంతకుండు పాంచజన్యముఁ రియఁబూని మొగ్గి భూ
ధరంబు లెల్ల ఛేదనంగఁ గన్ను నొత్తి నట్లలే
జరాపము న్వింక సుశర్మసైన్య మెల్లఁ బాల్గ నై
ధరాతలంబుసం జలిం ద దామరాకుసీరు నాఁకఁ. 97

తే. అంతలోపల సరుఁడు నాగాస్త్ర మమర, నేయుటయు నది పదబంధ మై యయలను
గుదెవడం జేయఁ జేష్టలు గోలుపోయి, వాసి టం బొమ్మలన నుండి రారణమున.

ఏ. ధనంజయుండును దారికాసురసంగ్రామంబున నసురనిసుంభయంబునుం బోలె నాసం
శప్తకులనెల్ల భగ్నంబుసు నొల్లఁ బోఁ జేయుచున్నంత వారు రథంబు పట్టు విడిచి
నడచి పో నడుగు నెట్టఁ జాల కుడివోనిచలంబున నానావిధాయుధంబు లాతని పై
విసరం జొచ్చి రంత సలవంత కైనతనవాహనుని గని సుశర్ముండు. 98

ఖా. సాపత్నాస్త్రము నారిఁబోసి విలసన్మౌర్వీం బవార్యంబుగా
గోపోద్దీప్తమూర్తి యై విసరిసం గోరాసఁగోలల్ మహా
వ్యాపారంబుల బన్నగాశనము లుత్పిన్నంబులై బంధిమూ
పోవేతోగ్రభుజంగమాళి మెసఁగెం బ్రోద్యన్మహాప్రౌఢిమన్. 100

క. ఆగరుడులవేగంబున, నాగంబులు నోచ్చి విచ్చి నలుదిక్కులకుం
బో గని బంధవిముక్తుల్, వీఁగక నరుమీఁదఁ బడిరి వివిధాస్త్రములన్. 101

చ. అతఁడు తదస్త్రశస్త్రముల నస్త్రపరంపరఁ ద్రెళ్ళనేయుచుం

నలలితమూర్తిఁ బుట్టుకొని స్యందనవర్యము నిగ్రహించి చే
రలుకఁ బొనర్చి రద్రు లవియం గము రౌద్రపుసింహనాదముల్. 93

తే. మూఁగి పెక్కుఁ రు ఏసుదేసపుత్రభుజయు,గమ్ముఁ బట్టఁగఁ బార్థుని ముట్ట నైన
శౌరి నేయార్చి పడఁద్రోచె వారి నెల్ల, హస్తమున హస్తిపుల దుష్టహస్తివోలె.

వ. అంతఁ గొంతతేయావరఁజుండు మహారథసంవృతుండును నిగృహీతరథుండు నయ్యుం
గ్రుద్ధుం డై తనరిథంబు పై నధిరోహించి తన్ను నిగ్రహింప నాసన్ను లయినపదా
తియోధుల నెల్ల నల్లసం గుటుచుతూపుల నే ఏడంచి శౌరిం గాంచి కొంతయూ
రుపు వో ని ట్లనియె. 95

ఉ. వేలకొలంది మూఁగికొని వీరలు దారుణకార్యధుర్యు లై
కాలము తీఱె నేమొ యిటు గట్టిపగన్ ననుఁ గట్టి నారథం
బీలలిఁ బట్టి రిట్టితఱి నెవ్వఁడు సైఁచెడు నేను గా కనిం
జాలక పోను జూడు మని చయ్యన నొత్తిను దేవదత్తమున్. 96

ఏఁచ. మురాంతకుండు పాంచజన్యముఁ రియంబు మ్రోఁత భూ
ధరంబు లెల్ల భేదిలంగఁ ననుప నొత్తె నట్లలే
జరావము న్విసఁ సుశర్మసైన్య మెల్లఁ చూల్లు గై
ధరాతలంబునం జలించఁ దామరాకునీరు నాఁ. 97

తే. అంతలోపల సరుఁడు నాగాస్త్ర మడర, నేయుటయు నది ఏదబంధ మై యరులను
గుదెవడం జేయఁ జేష్టలు గోలుపోయి, వాసు లాహవమ్మలన నుండి రారణమున.

వ. ధనంజయుఁడును దారకాసురసంగ్రామంబున నసురసముచయంబునుం బోలె నాసం
శప్తకులనెల్ల భల్లంబున నొల్లఁ బోఁ జేయుచున్నంత వారు రథంబు పట్టు విడిచి
నడచి పో నడుగు వెట్టఁ జాల కుడివోనిచలంబున నానావిధాయుధంబు లాతని పై
విసరం జొచ్చి రంత బలవంత కైనతనవాహినిం గని సుశర్ముఁడు. 98

శా. సౌపర్ణాస్త్రము నారిఁ బోసి విలసన్నౌర్యం బవార్యంబుగా
గోపోద్దీప్తమూర్తి యై విసరినం గోటానుకోటుల్ మహా
వ్యాపారంబునఁ బన్న గాశనము లుత్పన్నంబు లై బంధహా
పోపేతోగ్రభుజంగమాళి మెనఁగెం బ్రోద్యన్మహాప్రౌఢిమన్. 100

క. ఆగరుడులవేగంబున, నాగంబులు నొచ్చి విచ్చి నలుదిక్కులకుం
బోఁ గని బంధవిముక్తుల్, వీఁగక నరుమీఁదఁ బడిరి వివిధాస్త్రములన్. 101

చ. అతఁడు తదస్త్రశస్త్రముల నస్త్రపరంపరఁ ద్రెళ్ళనేయుచుం

బ్రతిభుమునఁ ధనుర్ధరులఁ బట్టి వధించుచునున్నఁ గాంచి కో
పితుఁడు సుశర్ముఁ డన్నరినివేరురమం దొకతూపు నాఁటియుఁ
శితవిశిఖత్రయంబు మెయి చేప్పడి పోవఁగ నేసి నేసినఁ. 102

ఆ. గాఢవిద్ధుఁ డగుచు గాండీవి వ్యథితుఁడై, స్యందనంబుమీఁదఁ జదికిలఁ బడి
మూర్ఛ మునిఁగె నపుడు మొన లెల్లఁ బాఱుండు, చచ్చెఁ జచ్చె ననుచు సలిపి రులివు.

వ. అంతలో నెంతయేనియు సింహనాదంబులును శంఖభేరీమృదంగపటవాదిత్రనిస్వనంబు
లును మనబలంబునం బెలుచ నుడిరె నంతఁ గాంతేయుం డాకింతన తెప్పిలి నిప్ప
మోలె మండుచు. 104

శా. ఐంద్రాస్త్రం బరిమోసి యేయ నది సూరాకొల్పై సర్వతి
స్రాంద్రోగ్రాగసంతతిం గనుచు నిశాసంశ్రీకశ్రేణిపై
మంద్రారావము మాఱుమ్రోయ వెసలఁ మారోఁకించుఁ గోరోఁకించు ని
స్తంద్రంబై చతురంగసైన్యసమితిం జక్కాడి నాఁకించెలోకా. 105

క. పదివేవురు గోపాలురు, సదమద మొనరిం ద మైంద్రసాయక మపు డ
క్కదనమున నరుని మారోఁక, మది సేయఁడు బెగడి యొక్కమాసిసి యేనిఁ. 106

మ. హతశేషుల్ పదునాల్గువేవురు రణవ్యాపారముఁ మాని ని
ర్గతధూమాగ్ని తెఱంగునన్ వెలుఁగునాకొంతేయుచెంతన్ భయో
న్నతిఁ జేష్టఁ విడి చిత్రరూపులగతిఁ శస్త్రాస్త్రములఁ బెట్టి యు
న్నతి మో నున్నతఱిఁ జమూపతులఁ గ్రన్నం జేరి ప్రేరేచుటన్. 107

తే. అయుతసంఖ్యాకు లగురథ కాగ్రసరులు, మూఁడువేలేనుఁగులవారు మొనసి నరునిఁ
జంపుదుము లేక వానిచేఁ జత్తు మింత, కాని మఱియొండు లే దని కడకఁ జేసి. 108

వ. మరిల మొనకట్టి కవ్వడిం గదిసి పోరుకొనిన నాయిరివారు ఘోరంబు బయ్యె నియ్యెడఁ
గృపకృతవర్మాశ్వత్థామసౌబలోలూకులును దుర్యోధనాదు లగునీపుత్రులును గండ
డరి పాండుపుత్రభయార్దితం బయినభవచ్ఛమూసమూహంబు మహార్ణవంబున నవి
సినకలంబు చందంబున వికలం బైసం గని బరవసంబు చేసి కవిసి కసిమసంగి పతంగ
జాలంబులభంగి శరజాలంబు నిగడించి భీరుజనత్రాసంబును శూరజనోల్లాసంబును
గా సంగరం బెసంగం జేయుచున్నంత శిఖండి శారద్వతుం గదియ వచ్చి. 109

సీ. శరవర్ష మడరించి సాధ్వసం బెసఁగించి, మించినఁ గృపుఁడు వారించి వానిఁ
బదిసాయకంబులఁ బ్రహరించుటయు నేడు, కంకపత్రముల శిఖుండి ద్విజుని
నో నేయుఁడు సతిఁడు మాని సారథిఁ జోడ, రథ్యులఁ బాఱఁ ద్రుంచి రథము ద్రెంచి

విరథుఁ డై పాంచాలావరకుమారుఁడు వాలుఁ, బలకయుఁ గొని తేరు చులక డిగ్గి

తే. బ్రాహ్మణునిమీఁదఁ బడునంత బహుశరాళిఁ, గుప్పి గౌతముఁ డాతనిఁ గప్పుటయును
నతఁడు దానికి నిశ్చేష్టుఁ డయ్యె నౌలు, దేలి నట్లుగఁ దలఁచుచు బేల యగుచు.

వ. అట్లున్నశిఖండినిం గాంచి యగ్గలించి యగ్గౌతముం దలఁపడ ధృష్టద్యుమ్నాదు లడరుటయు సందు ధృష్టద్యుమ్ననిఁ గృతవర్మయు సపుత్రుం డగుధర్మపుత్రుని ద్రోణపుత్రుండును సకులసహదేవులను సుయోధనుండును గహనశకేకయసృంజ యులతోడి భీమసేనుని సేనానాయకుం డగుకర్ణుండును మార్కొని నిలువరించి రాసమయంబున నించుక తెఱపి గాంచి శిఖండి శారద్వతుని శాతసాయకంబు లెల్లఁ గరవాలంబున ఖండించిచినం గృపుండు వానిపలకం బఱియలు గావించె నంతఁ బాంచాలరాజపుత్రుండును. 111

మ. కరవాలంబు కరంబు ద్రిప్పకొనుచుం గాండంబులం గుప్పి డె
ప్పరముం గూర్చెడుగౌతమద్విజునిపైఁ బౌఱం గృపాచార్యుఁ డా
తురునిఁ మృత్యువు పోలికఁ స్వవశమందుం బొందఁ గా వానిపై
శరజాలంబు నిగిడ్చెఁ దజ్జనులు నిశ్వాసించుచున్ నిల్వఁగఁ. 112

వ. ఇట్లు క్లిశ్యమానుం డై శారద్వతునకుం జిక్కియున్నశిఖండిం గాంచి చిత్రకేతుపుత్రుం డగుసుకేతుండు త్వరితుం డై వానిం దలకడచి నారాచాసారంబు పాతించుచు శారద్వతు నటమి వానిశరాసారంబువారించుటయు నప్పెఱపిం దర్తఱించుచు ద్రుపదపుత్రుండు దొలంగి చనియె సుకేతుండును. 113

—♦కృపాచార్యుఁడు సుకేతుం జంపుట♦—

ఉ. తొమ్మిదివాలుతూపులను దోర్బల మేర్పడ గౌతమద్విజున్
గ్రమ్మఁగ నేసి సప్తతిశరమ్ము లురమ్మున నాటి మూఁడుకాం
డమ్ముల నెల్లకాయము వడంకఁగఁ జేసి శరాసనమ్ము నొ
క్కఁ-మ్మునఁ ద్రుంచి సూతునొడ లాడ నొకమ్మున నొంచె నొంచినన్. 114

ఉ. ఒండొకకాగ్మకంబుఁ గొని యుద్ధతిఁ జూపుచుఁ గృద్ధుఁ డై కృపుం
డొండొడ తారసించి ద్రుపదోర్వీపసూనుని సర్వమర్మముల్
మెండుగ గాడ మూడ్పదు లమేయశరమ్ములు నాఁటి నాట నా
తండు చలించె విహ్వలత ధాత్రి చలింపఁ జలించుచెట్లనఁ. 115

వ. అంత నంతకాకారుం డగుకృపాచార్యుండు. 116

చ. తనువు చలింపఁ దేరిపయిఁ దార్పడుచున్నసుకేతుమస్తకం

బనుగతకుండలంబును సమంచితవేష్టన మై మహోత్తలం
బునఁ బడఁ గత్తి వాతిశరముం గొని రింగున నేసి త్రుంచెఁ ద్రుం
చినఁ గని తద్బలం బనికిఁ జేరక పాఱె భయంబు పెంపునన్. 117

వ. అంత. 118

—ధృష్టద్యుమ్నుఁడు కృతవర్మ రథముమీఁదికిఁ జని విజృంభించుట—

తే. నిలుము నిలు మంచుఁ గృతవర్మ నీనువరించి, పార్షతునిమీఁదఁ గవిసినఁ బార్షతుండు
నతని దాఁకెను వారిపో రామిషాస్థ, మబ్బిగ జేగలు పోరున ట్లస్త్రశిస్త్రు లల్లె. 119

సీ. పాండవవాహినీపతి మొత్తెఁ దొమ్మిది,శరముల హార్దిక్యునురమునందు
నతఁ డల్లి పార్షతు సాశ్వసూతస్యందనము గాఁ బృషత్క-వర్షమున ముంచె
మొగులు గప్పినపొద్దుపగిదిఁ బొంచాలపుత్రుఁడు గానఁ గా రాక పొడవడఁగియుఁ
గనలి యొక్కింతలోఁ గనకభూషణశరం,బుల నాశరంబులు పొడ వడంచి

తే. హృదికపుత్రునినారాచవృష్టి ముంప, నతఁడు తత్సాయకాహతము నడఁచి వాని
నొంచె నాతఁడు కోపించి మించి వృష్ణి,వసుని సారథితలఁ ద్రుంచె భల్లధార. 120

వ.♦ ఇట్లు త్రుంచి పాంచాలపీనుండు గదాపాణి యైనవృష్ణివీరునిం గాంచి రథంబు రథంబు
దాఁకఁ దోలించి కృపాణపాణి యై వాని రథంబుమీఁదికి లంఘించునంత నతం డిలను
డాఁగుటయు నిశ్శంకు నందుఁ గృతవర్మ గాన కెదు రొడ్డు వేఁ దున్నవాఁడ
వని పలుక రించిన నాహార్దిక్యుండు క్రిందు నేరి యుర్వీ దిం దని స్రుతివచనం బిచ్చె
నంతల్లో నితఁడు పగిడి తనవాహనంబునకు వచ్చి వానిం దాఁకి వీరకం జూపు
చుండ గండఱి కొరవమీఁగు లెల్లఁ మేదురసింహనాదంబు బోదోంతరంబునిండ మెండు
కొని వారించిన వారిపోరు దారుణం బయ్యె నయ్యెడ నశ్వత్థామ శైనేయద్రౌపదే
యాభిరక్షితుం డైనయుగ్గిడు నఱిమి హస్తలాఘవంబున వివిధమార్గంబుల నసగ్గళ
ప్రచారంబు సూపుచు దివ్యాస్త్రాభిమంత్రితంబు లైనమార్గణపరంపరలం గుప్పి
నభోమండలంబు గప్పె నప్పుడు. 121

తే. చాపగుణపుత్రకల్పితస్వర్ణభూసి, తాస్త్రజాలపరిచ్ఛన్న మైననభము
కనకజాలవిభూషితమును ఘన మగు,మేలుకట్టు దొంగునఁ మెఱయు చుండె. 122

క, అమ్ములు ముసుంగు వెట్టుట, నెమ్మెయి గవిసీపి పడుట కెడ గలుగక మే
ఘమ్ములనీడలు నలుగడఁ, గ్రమ్మినగతిఁ జూడ నయ్యె గడునచ్చెరువై. 123

తే. అల్లిబిల్లిగ బాణము లల్లుకొనిన, కతన నంతరిక్షంబున స్థితివహించు

♦ ధృష్టద్యుమ్నుఁడు హార్దిక్యునిరథముమీఁది కుఱికినట్లు కొన్నిపుస్తకములలో లేదు.

ప్రాణి యొక్కండును నేఁ గాని ద్రోణునికి జిగఁ, జాలు మయ్యె నయ్యెడ మహాశ్చర్యముగను.

క, గురుసుతులాఘవము గని, పరమాశ్చర్యంబు నొంది పరబల మెల్లన్
బరిపడిగతులం బడఁ భా,స్కరునిం బలె నతనివంకఁ గనఁ జాలని రై. 125

వ. అప్పుడు ధర్మరాజసాత్యకులును ద్రౌపదేయులును భీంచాలురును నోలం బాస గొనక దోణాయనిం దఱిమి యతనిమి సాత్యకి సప్తవింశతియుం గాక సప్తసాయకం బులును యుధిష్ఠిరుండు త్రిసప్తశిరంబులును ప్రతివింధ్యుండు సప్తప్రదరంబులును శ్రుతకర్మ కాండతత్రియంబులును శ్రుతకీర్తి సప్తమార్గణంబులును సుతసోముండు నన నారాచంబులును శతానీకుండు సప్తవ్యసత్కరంబులు నిశిత మల్లి బహుభల్లంబు లును ప్రయోగించిన నతఁడు ఱేవిమంబు నా సత్యంతంబు నిట్టూర్పు నిగిడించుచు శైనేయు నిరసనఁబేసినాటను శ్రుతకీర్తిం దొమ్మిదింటను సుతసోము నేనింటను శ్రుత కర్మ నెనిమిదినాటను ప్రతివింధ్య మూఁడింటను శతానీకుం దొమ్మిదింటను ధర్మపుత్ర నేనింటను దక్కినవారి పంపిసాయకంబులను నొనరి యూసునఁజేసి శ్రుతకీర్తి చాపంబు ఛేదించుటయును. 126

—అశ్వత్థామ పాండవ సైన్యములఁ బరాజయం బొందుట—

సీ. అతఁడు మోఁది వి ల్లాని ద్రోణాయని, నమ్ము మూఁడుకాండములఁ బరఁగ నేసె
ద్రౌపేయు భీమవర్ష్మును విరించుచు, ధర్మనందనునిల్లు తఱిగి మూఁడు
నాఁడిశరంబులు గాఁగ నేయుటయు ను, న్నాఁడవ్వు దొరఁకొనకోదండ మూని
రణమునఁ బాండవ లోఁదల సుంసపుత్రు, భీమాదులు నుదమునఁ బొఱిఁగొనేసె

తే. నంత శైనేయుఁ డుగ్రచంద్రాహుగమునఁ, ద్వీజుని చాపము దునుమాడి వెలుచ నార్చె
నార్చిన నతనిఁదు శక్తిఁ బ్రహరించి, మూల్చి శరన్మయి నతనినైఁ గుఱికొనె మిగులం.

ఉ. సూతుఁడు లేదు రథ్యములు సూడునిలోఁకిఁ జనంగ నట్లు కా
త్యాతతసత్వరంబు గొన నై తినిమీసనిమోఁ రథంబు నం
ప్రీతి వెడంగి నిల్చికొని పెన్గయు దవ్వ తొలంగి పోయె ని
ఖ్యాతయశుండు పాండ్యనగు నాగిన నాసిక మోఁదు ప్రహ్వచుక్ .

వ. అట్లయిమొఁ యుగిష్ఠిరప్రభృతులు లాగుఁబుత్రునై నతఁడుటయు సతం డులంతినవ్వు నవ్వి వెఱచ్చిన్న కాసనకఱుంబుం బలె బొణజ్వాలలంజేసి వారిబలంబు నీఁటు గావించియుం దిమింగిలంబు నుఁబోముఖంబుంబలెఁ గలంచి పుచ్చుచున్నం గాంచి ధర్మపుత్రుండు దోణపుత్రప్రాకృమంబునకు వెఱచఱచి తమవారెల్ల వానిచేతం బెగుదుర కా తలంచి రోషావేగసమన్వితుండును ద్వరితుండు నై తదంతికంబునకుం జని యి ట్లనియె. 129

చ. తలఁపగ నీకుఁ బ్రీతియుఁ గృతజ్ఞతయుఁ లవ మైన లేనియ
ట్లులు పెలియంగ వచ్చెడి నిఁటుల్ ననుఁ బట్టి నధింప నుంటి వో
చెల యిది క్షత్రధర్మ మనఁ జెల్లదు విప్రుఁడ వీవు తన్మహో
జ్వల మగుధర్మమునుఁ విడిచి వాసి దొలంగితి వేమి చెప్పఁగన్. 130

క. నీ వెంతయడిచి పడినం, గావింపఁగ లే వొకండు కనుచుండఁ గురు
క్ష్మావరముఖ్యులు గెల్తురు, చేవం జూపెదవు గాక చెన్నటివగుచున్. 131

ఆ. అనిన గురుకుమారుఁడలతినవ్వు మొగంబు, నందుఁ జొగలింప నతనితత్వ
మెఱిఁగి యుక్క మరసి యేమియుఁ బలుకక, వీఁక నతని నంప వెల్లి నుంచె. 132

క. కాలాంతకునివిధంబున, గ్రాలెడుగురుపుత్రు కెలనఁ గయ్యము సేయం
జాలక కేడించి సమిల్లాలసుఁ డై యతఁడు శత్రులం బొదువఁ జనెన్. 133

వ. అంత వైకర్తనుండు వాయుపుత్రు నాశ్రయించి వానికి బాసట యయిన చేదికైకయరా
ర్థశృంజయపాంచాలాదులు వేలకొలందిగం బాలించుచున్నం గాంచియు గాడ్పు
పట్టి కౌరవబలంబులపయిం గవిసి కనుపుగొట్టుచుండె నట ధనంజయుండును సంక్ష
కుల రూపుమాపుచుండె నీమర్మంత్రంబున నయినకయ్యంబు కారణంబున నిల్లు
నాఁడు మూఁడుమొనలందు నింతింతనరానిప్రజాక్షయం బయ్యె నయ్యవసరంబున. 134

సీ. మాద్రీసుతులు నట్లు మార్కొన్న కౌరవ, నాథుఁడు క్రుద్ధుఁ డై నకులుమేన
నవశరంబులు గ్రుచ్చి నాల్గుగుఱ్ఱంబులఁ, గూలిచి యొకకుప్పెకోఁడ బడఁగ
బుడమిఁ బడం జేయ నడరి నకులుఁ డేదు, సహదేవుఁ డేడును సాయకములు
పరఁగించినం గ్రోధపరివృతాత్ముం డయి, భవదాత్మభవుఁ డంతఁ గవలమేనఁ
తే. బంచపంచాశుగంబుల బరఁగఁ జేసి, వారివిండును రెండును వడిగఁ దునిమి.
వారిపై డెబ్బదియు మూఁడువాఁడిసూపు, లొక్కమొగిసేసినొప్పించెనుక్కుమెఱసి.

ఉ. అన్నయుఁ దమ్ముఁడుం గడు నహంకృతి మీఱఁగ శక్రచాపసం
పన్నము లైనచాపములఁ జయ్యనఁ గైకొని దేనపుత్రులు
ట్లున్నతిఁ గాంచి వారిదము లుర్వీధరంబును బోలె నీదుపు
త్రు న్నిశితాశుగప్రతతితోడ ముసుంగిడి రంగవించుచున్. 136

వ. అసంతరంబ. 137

తరళము. కొఱవిఁ ద్రిప్పినరీతిఁ ద్రిప్పుచు గుండ్ర నై తగుకాన్మకం
బలమరల్ గొన కాసుయోధనుఁ డంపవెల్లి వెలార్చుచున్.
దలీమి వారల నెందునుం దిననాథ దీప్తులు వ్యాప్తమై

పఱుపునట్లు నిజాశుగంబులు వాఱఁ జేసె సవారిగ్గ. 138

వ. అట్లు నీకొడు కవక్రపరాక్రమంబు నెఱపుచుంటం గాంచి మహారథు లెల్లరు మాద్రేయుఁ మృత్యుముఖాంతికప్రాప్తులం గాఁ దలంచుచుండి రాసమయంబునఁ బాండవసేనానాయకుండు పార్షతుండు వడివడిం బఱతెంచి వారిఁ దలకడఁచి దుర్యోధనుండాకి వీఁకం జూపుచు సాయకాసారంబు వఱగించుటయు సగసమొగంబుననతండును

చ. ఇరువదియేను నారిసము లేసియు నర్వదియేను నెండియుఁ
బరఁగఁగ జేసియుం బృషతపౌత్రనిచాపము నత్తఱు న్మహా
శరములఁ దున్మి సవ్వుటయు శోరపరేఖ్యఁ డతండు నొండువిల్
గరమునఁ బూని సత్వగము కర్ణవఁ గంపుల సీసఁ బెంపుగ్గ. 140

ఉత్సాహము. కొసరి కొసరి నిశ్వసించు కోడితాఁడు లసఁగఁ బెం
పెసక మెసఁగునిశితశరము లేనుఁ బదియు నిడ్చి య
వ్వసుమతిసు నేయ నవియు వానిమఱుపు ద్రెచ్చియున్
వెస మహీతలంబు సొచ్చ వికృతి నొంటి నిట్టుటఁ. 141

క. పూచినమోదుగుకైవడి, రాచూలి దలిర్చి రాగరంజితసయను
ఱ్ఱై చెర్వి విల్లు పదినా, రాచంబులు వానినుదుట రయమున నాఁటున్. 142

క. అలికగతాంబకదశకో, జ్జ్వల మగుపాంచాలవరుని వదనము మధులి
ట్కాలితప్రఫుల్లజలజము, వలెఁ జూడఁగ నొప్పె నపుడు వసుధాధీశా. 143

సీ. అంత ధృష్టద్యుమ్నుఁ డెంతయుఁ బంతం, బొఱ వేఱొకవిల్లు మెచ్చుచుఁ గొని
వడిఁ బేర్చి పదియాఱు వాలమ్ము లడరించి, కురురాజువార్ధులు మూలనేసి
సారథి నేనింటఁ జక్కాడియుక్కఁ, ల్లము వైచి వి ల్లక్కజముగఁ దునిమి
పదమార్గణము లోసి స్కరిథిగిదా, శక్తిఖడ్గధ్వజచ్ఛత్రములును

తే. నుఱుము చెసిన మఱిమయూనుసనాగి, కేతనము మూలుటు గాంచి భూతలంబు
లనుజులును గావ రా వాని సపుడు దండ, ధారుఁ డీడికొని తేరిపైఁ దరలి చనియె.

—పరుపాండవమోధుల సంకులసమరము—

ఉత్సాహస్రగ్ధరా. శినివీరుం గెల్చి రాజాశ్రితుఁ డగుఘనుఁ డాచిత్ర భానూద్భవుండై
యున్న ధృష్టద్యుమ్నుపైఁ బెల్లడరినఁ గని వెన్నంటి కృష్ణానుజుం డా
తనిపృష్ఠాంతంబునఁ మత్తగజము ప్రతిమాతంగముం గొమ్ములన్ గో
ట్టినయ ట్లుగ్రాస్త్రము ల్లోడిగిడెడువడిఁ గొట్టు గడుం బెట్టు గాఁగ్గ. 145

వ. ఇవ్విధంబునం గలయోధులమ్మథ్యాహ్నంబునఁ గన్నిపాప్తులమధ్యంబున నొక్క-

రుండు బరాబ్ధులుండు గాకి పీకలు బోరుచున్నంతఁ బొంచాలబలంబు లెల్ల నొక్క-పెట్టఁగ జట్టుపచారులు చెట్టునుం బలెఁ గట్టుం జుట్టుముట్టిన నతండు వారి మాఱు కొని క్రూరాస్త్రంబులఁ బెక్కు వీరుల నుక్కఁడించి మించి పురోగాము లగువ్యాఘ్ర కేతు సుశర్మ చిత్రాయుధ జయశుష్ణ రోచమాన సింహసేను లను నెనమండ్ర నెనిమిదితూపుల నేపుమాపి జిష్ణు విష్ణుకర్మ దేవాపభద్ర దండ చిత్ర చిత్రాయుధ హరి సింహకేతు రోచమాన శైలభులను వెదసిగిలు నంగించి రక్షక్షాంగుండై కౌర్య ము మూర్ఛిల్లి చనిచందంబునం బొందుఁడి నరిమాతిం గితురంగశతాంగంబులఁ జాపకట్టువడం జేయుచు మృగేంద్రం డొప్పమృగంబులఁ దోలునట్లు తోలుచు దవా నలంబు కాననంబులం గాల్చునట్లు కాల్చుచుఁ బొండుపాంచాలచేదికైకయసైన్యంబుల రూపు రూపుచున్నం గని నీవారు భీష్మద్రోణాదులపోరు నిష్ఠురి కా దని నుతింపుము సంతసించి రట్లు విక్రమించినకర్ణుం గాంచి పేనిబొట్టు బడినపాంచాలుఁ డొక్క-రుండు ను బ్రతికి పోవం జాలఁ డనినేనునుం దలంచితి నట్లయిన యుధిష్ఠిరుండును భీష్మ ద్యుమ్నుండును ద్రౌపదేయులును మాద్రేయులును శిఖండియు జనమేజయుండును సాత్యకియును బహులపాంచాల ప్రభద్రకబలంబులతో నాఁగరిభం బొదవి వదల కొక్క-పెట్ట బెట్టిదంపుటంపటాపాలు చేసిన నీసునంజేసి వారి నెల్ల నతం డొక్క-రుండ సుప ర్ణుండు పన్నగంబులం బోలె నుక్క-డించుటయు నాయుగ్రంబు దేవచానవయుద్ధంబు నుం బోలె ఘోరరూపం బయ్యె సయ్యుడ భీమసేనుండు బొండవలసమేతుం డై పటు తెంచి పరబలభయంకరుం డయిసకర్ణు వాఁక యమదండాభీమబలంబు లగుచండకాం డంబులఁ బరఁగించుచు బాహ్లీకకేకయవానాత్యమద్ర సింధవాసీకులం బలఁ గినపు గొట్టి చతురంగంబులం గుప్పగూల్చి రణరంగంబు నానావిశేషసహస్రశవశవా గసమాకీర్ణంబును భీమసేనశరనిచయసాంద్రంబును బ్రవహబహులంబు నై చూపట్టుట్టయు నీపుత్రునిబలంబు వాయుపుత్రభయపూర్ణితం బై కృతస్రవంబు గాఁపున బలంబు చలంబు నుడిగి సరుతాహాం బై శరత్సమయసాగరంబు పలె చెట్టలు గక్క నిశ్చలం బై రుధిరౌఘపరిక్లిన్నక్ష్మ బై యుండె నట్లు పృథోదీర్ణంబు కురుబలంబును గర్ణుండు పాండవబలంబును గాఱుఁ చుండఁ గన్గొనుచుండె నంతకు గణంబులం గినపు గొట్టుచు వాసుదేవుం గాంచి యి ట్లనియె 146

శా. నాయస్త్రంబుల కోహటించి రిపుసైన్యంబుల్ ప్రభగ్నంబు లై
పోయెఁ బెబ్బులిఁ గన్నలేళ్ళపగిదిన్ బొంగాఱి కర్ణుండటం
నాయత్తేజముసం చెలంగుచును సన్మత్స్యంజయాసేకనుల్

గూయిం బెట్టఁగ గిట్టి చూపెడి మహాకోదండపాండిత్యమున్. 147

మత్త. ఈ వెఱుంగుదు వాని నెవ్వరు నేయ నోపరు సృంజయుల్
దేవురించుచు నున్నచోటికిఁ దేరు వోవఁగ నిమ్ము నా
భావ మిట్టిది నీతలం పెటు వచ్చునో యన నవ్వుచున్
దేవకీతనయుండు కవ్వడి దిక్కు మో మయి యిట్లనున్. 148

క. ఇప్పటికిఁ గురుబలంబులఁ, జక్కఁడచుట పాడి యట్లు సలుపు మటంచుం
గ్రక్కున శైత్రరథం బా,చక్కటికిం బోవఁ దోలె జవనాశ్వములన్. 149

—అర్జునుండు కురుబలంబులపైఁ గనియుట—

శా. శ్వేతాశ్వంబులు కృష్ణఫాల్గునులతో వేవేగఁ దే రక్కఱు
వ్రాతంబుం గలచోటికిం గొని చనన్ వాంఛించు నంత న్మహా
భీతి న్నాలుగుదిక్కులన్ బలఁగిముల్ భిన్నత్వము ం్దంది వి
ఖ్యాతార్తిం గొన నయ్యె నయ్యెడల హాహాకారముల్ పుట్టఁగన్. 150

తే. స్వనితనిర్వ్యాదమేదురమును గపిధ్వ,జాంచితమ్ము సముత్పతాకాభిరామ
మైనకృష్ణార్జునులతే ర్విమాన మాక,సమ్మునుం బలె మనబలగమ్ము సొచ్చె. 151

చ. విధివిహితంబుగా సవనవీథికి రం డని సోమయాజు లి
త్యధికరవంబునం బిలుచునంతన వచ్చినవేల్పువెజ్జు లట్
విధమునఁ గేశవార్జునులు వీర్య మవార్యము గా రణాధ్వర
ప్రథితమహీతలంబునకు వచ్చిరి వైరులు పిచ్చలింపఁగన్. 152

ఆ. అపుడు పాశహస్తుఁ డైనపరేతరా,ట్టనఁగ నర్జునుండు కనుల నగ్ని
కణము లొలుక నీదుఘనసేనలో నతిరథులనడుమఁ జొచ్చె రభస మెసఁగ. 153

వ. అట్లురవడించినకవ్వడిం గాంచి దుర్యోధనుండు సంశప్తకులం బుతికొలిపినంత
వేయి యరదంబులును మున్నూరు ద్విరదంబులును బదునాలుగువేలవారువంబులును
రెండులక్షల కాలుమానుసులును గండడరి గాండీవిపైఁ గవిసి శరవర్షము గుఱియు
టయు నతండు కాలాంతకుండో యన మండిపడి నింగియు నేలయు నిరంతరనీరంధ్ర
మ్ముగునట్లు పాములంబోనిశరపరంపరలం బరఁగించుచు నిజతలనిస్వనంబు విని జనులు
భువియు దివియు దిక్కులు విదిక్కులును గొండలుం బగులు చున్న వని తలంచు
నట్లు సేయుచుఁ బదివేలపార్థివులం గూల నేసి కాంభోజబలంబులపై నడరి శిరంబులు
కరంబులు కవచంబులు కార్ముకంబులు గండరించుచుఁ బ్రతికూలవాతంబు భూరు
హవ్రాతంబులం బోలెఁ జతురంగంబులఁ ందంపనందఱం జేయుచుండఁ గొండొకనడికి

నెల్లవారు నాకర్ణింప నశరీరవాణి యీకృష్ణార్జునులు నరనారాయణమునులు వీరిం
బోర జయించు టెరికినిం గా దని ఘోషించుచున్న నాకర్ణింప కంతఁ గాంభోజసుదక్షి
ణానుజుండు గండుమీఱి కాండవర్షంబు గురియుటయుఁ గుంతీనందనుండును. 154

సీ. అర్ధచంద్రశరద్వయమున బాహులు తూర్ణప్రమున శిరంబును వడిగఁ దునిమెఁ
దునిమినంత సుదక్షిణునితమ్ముఁ డిలఁ బడెఁ, గులిశాహతం బైనకుధర మట్లు
కాంభోజయవనశకప్రభృతులు రేగి, చతురంగబలముతో నతని నదిమి
రపుడు పార్థుఁడు వారి నందఱ క్రమందించి, రక్తప్రవాహము వ్యక్తపఱచె

తే. మొనలు చిందఱవంద తై పొడ వడంగి, పోవఁ గని ద్రౌణి మృత్యువు పోల్కిఁ గ్రుద్ధుఁ
డయి గుణధ్వని నిగుడంగ నరుగుదెంచి, బాణవర్షము గురియుచుఁ బార్థుఁ దాఁకె.

—అశ్వత్థామ యర్జును నెదిరించి పోరుట—

ఉ. తాఁకి మహోగ్రబాణసముదాయపరంపర లెన్నియేనియున్
వీఁక నిగిడ్చి కృష్ణులను వేగతులం బ్రహరించి తద్రథం
బాఁక వడంగ ముంచుటయు నాఘను లూపిరి పుచ్చుకోఁగ లే
కూఁకువ మో రథంబుపయి నుండిరి చేష్టలు దక్క బెండులై. 156

క. గురుతనయుని మునుమున నొక్కరుఁ డేనియు నిలువ లేక కవ్వడివారల్
దురగ మ్మాగి వెఱచి పఱచిరి పరిపరి భంజిపఁ బడినవా రై పోర్ఁ. 157

శా. హోహో కారము పెల్లురేఁగె నపు డాయాచోటులం దెల్లెడన్
స్వాహాకారము నేయుచున్నఘను నశ్వత్థామ వీక్షించి సం
దేహం బందుచు సిద్ధచారణులు స్వస్తిం బల్క లీలోకసం
దోహం బం దభయంబు కోరుచు మహోద్యోగంబు సంధిల్లఁగన్. 158

వ. అప్పు డాసగ్రామంబున నశ్వత్థామ చూపినపరాక్రమం బెప్పుడు నెవ్వరుం జూప
నోపరది యాశ్చర్యపూర్వంబు నశ్రుతపూర్వం బమ్మహోగ్రనుర్ధరుండు సవ్యాప
సవ్యం బుం ద్రిప్పుచు నొప్పించినఘోర్వినినాదంబు దారుణం బైన దానికిం దాళఁ జాలక
పెక్కండ్రుక్కు డక్కి పోరీగి పాఱం జొచ్చి రట్లంతకంత కగ్గలం బగునగ్గురు
పుత్రుపరాక్రమంబు కడఁ నదపరాక్రమంబు వక్రం బగుటయుం జూచి సవ్యసాచి
విషణ్ణహృదయుం డై యున్నం దెలిసి రోషంబున నిట్టూర్పు నిగిడించుచు నీరజాక్షుం
డగుదాఁకు డై హెచ్చుకుంగుఱం బొందు నశ్వత్థామాగ్రజునుం మాటిమాటికిం
జూచి చూచి యగ్రజనుం బిలిచి ప్రేమానుబంధబంధురంబుగా ని ట్లనియె. 159

ఉ. అచ్చెరు వయ్యె ని న్నిగురులున ట్లగుదెంచు గురూద్భవుండు చే

వెచ్చనఁ జూపె నీదుభుజవీర్యము తొల్లిటియట్ల లేదొ వి
వ్వచ్చుఁడ వీవ కావొ కయి వర్తిలుచుండదొ గాండివంబు నీ
కిచ్చట లేదొ చిత్త మిటు లేమిటి కూరక యుండు వర్జునా. 160

క. గురుపుత్రుఁ డనుతలఁపున, నురకుంటివొ గౌరవించి యుల్లమ్మున ని
ట్లురకుండ రా దుపేక్షకుఁ, దరుణము గా దిది యితండు తద్దయు సడరున్. 161

మ. అని దాశార్హుఁ డనన్ ధనంజయుఁడు కోపాటోప మేపారఁ గై
కొని పద్మాలుగుభల్లముల్ గురుసుతక్రూరాస్త్రముల్ వమ్ము లై
చనఁగాఁ జేయుచుఁ దద్ధనుర్ధ్వజగదాశక్త్యాతపత్రాదులం
దునుఁగం జేసి మఱించె జత్రువునయందున్ వత్సదంతంబులన్. 162

తే. దానఁ బీడితుఁ డయి గురుతనయుఁ డపుడు, తనరథంబుపయిం గేతుదండ మూత
గొనుచు మూర్ఛిల్లె సూతుఁ డాతనిఁ గిరీటి, బారినుండి తొలగించె దూరముగను. 163

స్రగ్ధర. అంతం గాంతేయుఁ డెంతే నడరి కురుకుమారాదులున్ జోదులున్ ద
శ్వాంతంబం దుండిచూడం బరవసము కడున్ బర్వ సర్వాస్త్రకారా
త్యంతప్రాబల్యకల్యత్వమున మనమొనన్ దాఁకి లోకోత్తరౌజో
వంతుం డై కొంతలోనన్ వసుధ కిడె జనవ్రాతమున్ వేనవేలన్. 164

క. కను మూసి తెఱచునంతన, మనమొన లెల్లం గలంగె మహితల మెల్లం
గన నయ్యో బిగ్గునపెంటలు, ఘనుఁ డాఫాల్గునునివిల్లు గడు నాడంగన్. 165

వ. అయ్యవసరంబున దుర్యోధనుండు కర్ణశల్యసమక్షంబున నెల్లరాజులు విన నిట్లనియె.

మ. మనకుం గోరక యుండ నీరణమునం ప్రాపింపఁగాఁ జేసి పెం
గనుఁగో నిష్ప డపావృతం బయినస్వర్గద్వార మోక్షత్రియల్
వినుఁడీ యుత్తముఁ డైనక్షత్రియుఁ డెదన్ వీక్షించు యుద్ధంబునం
దనువున్ వీగి నితాంతసౌఖ్యముల కై తళ్కొత్తఁ గా నెత్తఁడే. 167

క. వె న్నిక మీరు మీశౌ,ర్యోన్నతికిం దగినరీతి యుద్ధావనియం
దెన్నుకొని సవతు వచ్చిన,మన్నింపుం దాఁకఁ దగు సమాహూతమునన్. 168

తే. పాండవులఁ జెండి భూలక్ష్మి బడయుఁ గొండె,భండనంబున వారిచేఁ బడుట యొండె
క్షత్రియుం డయిపుట్టినజనుల కెల్ల,రెండుతెఱఁగుల చూపట్టియుండె నిపుడు. 169

వ. అని సుయోధనుండు పలికినపలుకు లాలించి భూపాలు లెల్లరు నుల్లంబులు పల్లవింప
హర్షోల్లాసంబు పెల్లెసంగ సింహనాదంబులును శంఖనాదంబులును గావించి రంత
లోనన్ దేవవచ్చనభారద్వాజాత్మజుఁడు నీయోధ కుఁ [illegible] గావించు
వాఁడై యి ట్లనియె. 170

మ. సకలక్షత్రియులుఁ గనుంగొనఁగ ధృష్టద్యుమ్నుఁ డింతేని కా
నక విప్రుండు గురుండు నాక ఖలుఁడై న్యస్తాస్త్రుఁడై యున్నమా
మక తాతం దల ముట్టి కోసెఁ గుతికన్ మండ్రాడునే వానిఁ జం
పక మైమర్వను విప్పఁ దప్పితినయే స్వర్గస్థితిన్ దప్పదుఁ. 171

వ. ఇట్లు శపథంబు చేసిన నేను భీమార్జునాదియోధు లడ్డుపడినవారి నెల్లం జంపినంతన వానిం జంపుదు నని బాసచేసిన రాజు లెల్లరు సంతోషిల్లుచుఁ బాండవవీరులం దాఁకుటయు వాగు నీరిం దాఁకి రథాంకు ప్రళయకల్పం బై ప్రజాక్షయకరం బయ్యె నయ్యెడ. 172

సీ. ఆసమరముఁ జూచునాసమై దివి దేవ,వరులు క్రిక్కిఱిసిరి వరుస లొనర
నచ్చరల్ దివ్యమాల్యానుకేపనరత్న,ములు చల్లి రయోధముఖ్యులపయి
మలయానిలము వీఁచె మహితలం బెల్ల సు,గంధబంధుర మయి కలయఁ బ్రోక్షి
స్వర్ణపుంఖశరప్రకీర్ణ మై భువి యొప్పె,మెఱయుతిక్కల నొప్పమిన్న వోలె

తే. మఱియు జ్యాఘోషరథనేమిమహితఘోష,వివిధవాదిత్రనాదముల్ దివి దివిజుల
సాధువాదంబులుం గూడి సాంద్రమగుచు,దెసలఁ బ్రాయఁగసంగ్రామమెసఁగెనపుడు.

వ. అ ట్లర్జునుండు పరాక్రమోపార్జనుం డై ద్రోణపుత్రప్రభృతిమహారథులం జయించి వాసుదేవుం గాంచి యి ట్లనియె. 174

చ. పఱచెడునన్మదీయ మగువాహిని యంతయుఁ గర్ణుఁ డింతయే
మఱుకువమై మహారథుల మార్కొ-ని చంపుచునున్న వాఁడు వాఁ
డుటీయ యజాతశత్రు వెట నుండెనో కాని తదీయకేతువు
మఱు వయి కానరాదు విను మా మన మల్లడతల్లడం పడుఁ. 175

చ. ఇపుడు త్రిభాగశేషముగ నీదివసం బగు ధార్తరాష్ట్రులం
దపగతభీతి నొక్కరుఁడు నాహవదో హలమత్తచిత్తుఁడై
నృపు డెదిరింప రాఁడు ననుఁ నీవు ప్రియంబునఁ జూచువాఁడవే
నుపగతిగా మదగ్రభవుఁ డున్నెడకున్ నడపింపు తేజులన్. 176

తే. సానుజుం డగుపాండుపుత్రాగ్రగణ్యు,కుశల మారసి వచ్చి యిక్కొ-దవ దీఱఁ
బోరుకొనియెద నరులతో సారసాక్ష, కోర్కి- దీర్పుము నా యదుకుంజరుండు. 177

వ. అ ట్ల యగుం గావుత మని కృంజయాదులం గూడి మనసేనలతోడం బోరుచున్న ధర్మరాజునొద్ద కరదంబు వఱపుచు సంగ్రామరంగంబునం దగుజనసంక్షయంబు పరీక్షించుచు సవ్యసాచిం జూచి యి ట్లనియె. 178

—శ్రీకృష్ణుం డర్జునునిచేఁ దెగినకురుబలంబు నభివర్ణించుట—

ద్విపదము. అక్కటకట చూచితయ్య సంగ్రామ, మెక్కటియై సెల్లు నిపుడుదుర్యోధ
నునికారణంబుననుం గాలవికృతి, జననాశనం బిట్లు సమకూర నయ్యె
విఱిగి ప్రోవులు పడె విండ్లు నమ్ములును, దొఱఁతొక్కినఁ ద్రాలెఁ దొడవులవెల్లఁ
బఱియలై పడియెఁ గృపాణబాణాదు, లఱవఱులై కూలె నక్షలాయుధాళి
వివిధాస్త్రశస్త్రములు విడువక వీరె, భువిఁ బడి చచ్చియుం బొలుపు వోఁ కుంటఁ
జావనియట్టులు చర్చింప నగుచు, జీవకళం గల్గి చెలఁగుచున్నారు
వీరశేఖరు లైనవీరిగాత్రములు, వీరిమస్తకములు వీరిబాహులును
వీరియూరువులును వీరికంఠములు, వీరిపాదంబులు వీరిజంఘలును
ముసలాదిసాధనముల జతురంగ, విసరనమ్మర్దనవిధుల నింతింత
తునియ లై యిలఁ గప్పెఁ దొండముల్ దెగినఁ, గనకకంబళములు ఘంటలు వీడి
నలుగడం బడ నార్తనాదంబు నిగుడఁ, బలుగతులం బడి పడి చచ్చి వెలికి
నాలుకలం బెట్టె నాగంబు లవ్వి, పోలింపఁబడుచుండె భూధ్రంబు లట్లు
నులినులియై కింకిణులతోడ కేతు, వులతోడఁ దేరులు ప్రోవులు వడియె
మునికాళ్ళ మోఁచులు ముక్కలై పోవ, వెనుపల్లములు వ్రీలి వ్రేలాడ రత్న
కాంచనస్రజములు కళ్యాలు వీడ, నంచలగతి నాడి యాడి గుట్టములు
కుప్పలై తిప్పలై కూలె నెల్లెడల, నిప్పుడు శోణితం బెంతయుఁ బేఱి
కర్దమం బై యిందుఁ గా లూడిరామి, దుర్దశపా లయి తుదిఁ గాంచ లేక
మొట్టో కుయో యని మొఱ వెట్టువార, లట్టులలోఁ ద్రాణ మాడంగ రోద
నము నేయుచు నలంతినాదు పై రాఁగఁ, దమచుట్టములఁ బిల్చి తగఁ జెప్పువారుఁ
ద్రాణోత్క్రమణమందుఁ బ్రజ్ఞ గల్గుటను, ద్రాణదప్పియును నారాయణస్మరణ
మాచరించెడువారు నస్త్రాహతులకుఁ, గోచరింపకయుండఁ గోరెడువారు
నటు నిటుఁ బాఱఁగా నాసించువారు, లెటు పోయినం జావ దెప్పటి కైన
దప్పనిదే యని తఱిలియు మరలి, యెప్పటిఁ బోరుకో నెంచెడువారు
మది రోషమునఁ జేసి మఱిమఱిపోవఁగ, నెది నేయుటకుఁ గాని యేడ్తెఱ లేక
మొగము బిగించుచుఁ బూమముడివెట్టి, మొగి నోడు గఱచుచుమును జూచు వారుఁ
గలది యై యరిసేన కలగుండు వడియెఁ, దెలియ నింతయు భవద్విక్రమక్రమము.

వ. అని పొలికలనెల్ల దేటతెల్లంబుగ దెలియఁజెప్పుచు నప్పురాణపూరుషుండు
పోవుచున్నంతఁ గాంతేయుం డగ్రజదర్శనార్థి యై రయంబున రథంబు వోవని మ్మనిన

నతం డట్లు చేసి ధర్మరాజుం దరియ నరిగి నరుం గని మఱియు ని ట్లనియె. 180

మ. కనుఁ గొంఁకు మనధర్మనందనుని వేడ్కం బార్థివుల్ గొల్వఁ గ
న్గొనుచున్నాఁ డని వాఁడె చూడు వసుషేణుం డగ్ని నా వెల్గుచుఁ
మనభీముండును బార్శ్వ ప్రముఖులున్ మోర్కొంచుఁ గారవ్యవం
శనిరోధం బొనరింప నడ్డుపడునశ్వత్థామతోడ్పాటునన్. 181

క. గురుపుత్రుఁ డడర ద్రుపదుని,వరపుత్రుఁడు వాని నఱుమ వచ్చెడుఁ గంటే 182
దుర మొనరించుచు సృంజయ,వరు లెందఱో మడిసి రరయ వచ్చెనె పార్థా.

వ. అని సంగ్రామంబు తెఱుం గెఱింగించుచున్నంత యుధిష్ఠిరప్రభృతు లైనపాండవ వీరులును రాధేయప్రముఖు లైనకౌరవవీరులును సింహనాదంబు లెసంగం దలపడిన దారుణరణంబు ప్రవర్తిల్లె నందు నుభయబలంబులందును బహులప్రజాక్షయం బయ్యె నయ్యెడఁ బాండవపరివారపరివృతుం డై పాంచాల్యుండు గన్నెఱ్ఱచేసి కర్ణుం దాఁకి.

ఉ. ఆనతపర్వ మైననిశితాశుగ మొక్కఁడు పూని వానిపై
నే నని చెప్పి యేసె నిలు ని ల్మని పల్కుఁడు నల్కఁ జేసి ది
వ్యానక మట్లు ప్రహేయ విజయాఖ్యశరాసన మెక్కు వెట్టి మే
లైనశరంబునం దునిమె నాతనిచాపము నాతఁ డాతతిన్. 184

తే. కాలసర్పంబులం బోని నాలు గైను, వాలుతూఁపులు గీలింప వానిమఱువు
వ్రచ్చి యవి నెత్తుటం దోఁగి వచ్చి వెలికి, పరఁగె నారుద్రపురుగుల పగిది నపుడు.

చ. విజిగినచాపముఁ విడిచి వీరవరేణ్యుఁడు పార్షతుం డటఁ
వఱలెడునొక్కవిల్లు గొని వానిని డెబ్బదినారనంబులఁ
దెఱలగ నేయఁ గర్ణుఁడును దివ్యశరంబులఁ దచ్ఛతాంగముఁ
గుఱు తరయంగరానిగతిఁ గొట్టెను బెట్టుగ వెట్ట వుట్టఁగన్. 186

క. వాలికతూపుల ద్రుపదుని, చూ లాతని నొంప నతఁడు సునిశితశర మొం
డాలఁచించి నిగిడ్చిన, లీలన్ శినివరుఁడు దాని లేత నడంచెన్. 187

మ. యమదండోపమ మైననైజశర మ ల్లావృష్ణివీరుండు మా
ర్గమునం గండ్రిక లై పడం జలుప నుగ్రంపశ్యుఁ డై కర్ణుఁ డు
త్తమనారాచపరంపరం బూదివి న ష్టప్రోజ్వలాస్త్రంబు లొ
క్కమొగిఁ సాత్యకి నేయ నేసె నతఁడుఁ గర్వించి ప్రత్యస్త్రముల్. 188

క. కన విన భూతభయంకర,మును ఘోరము దర్శనీయమును జిత్రము నై
తనరినకదనము కర్ణున,కును శినివీరునకు నయ్యెఁ గొంతటిలోనన్. 189

—అశ్వత్థామ పాంచాల్యం దాఁటి ఘోరయుద్ధము చేయుట—

సీ. అయ్యంతరంబున నాచార్యనందనుం,డడరి పార్షతునిపై వడి పొసంగ
నోరోరి బ్రహ్మఘ్న! యోరి నరాధమ! నిలు నిలు మేఁ బ్రాణములను గలిగి
యుండ నీ వెటు పోవుదో చూచెదను గాక, యని శితశరముల నతనిఁ గప్పెఁ
బార్షతుండును వానిఁ బరికించుచుం దన,మృత్యు నతండు గా నెదఁ దలంచి

తే. నాతిహృష్టమనస్కుఁ డై యతఁ డొకింత,లో ననిఁ శస్త్రవధ్యుండు దాను గామిఁ
దెలిసి గం డడరుటయు భూదేవసుతుఁడు, కినుక నాతని మార్కొని యనియె నిట్లు.

శా. పాంచాలాధమ! ద్రోణుఁ జంపితి మహాపాపంపుఁబింపఁ గాఁ
గించిచ్చాంతికి దానికిం బ్రతిగ నిఁ గీలూడినం గూలున
ట్లించశ్వాయకపంక్తిఁ గూల్చి యమలోకావాప్త గల్గింతు నే
నంచుం జెప్పెద నీకుఁ ఫల్గునుఁడు తోడై రాక యున్నంతలోఁ. 191

వ. తొలంగ కీవు సంగరంగంబున నిలుతు వేని నామాట తప్ప దనిన ధృష్టద్యుమ్నుం
డతని కి ట్లనియె. 192

శా. ఓరీ బ్రహ్మకులాధమా! యెఱుగరాదో నన్ను నిశ్శంక్రనిం
బారం బందగఁ జేసినట్టిఁడ భుజాప్రావీణ్యముం గల్గునే
నీమా పాటు పొనరింతు నీజనకునిఁ బ్రేమించుఖడ్గంబ నిఁ
గారా మారగఁ జూడ వచ్చెడిని శంకాతంకము ల్లే కికన్. 193

సీ. అని పల్కి నిశితసాయక మొండు దొణిగా,త్రమునందు నాట నాతండు కనలి
దశదిక్కులం దననిశితాశుగంబు లే, తోచునట్టులు చేసి స్రుక్కసుతుని
తేరు ముసుగిడ భూరమణులు వేల,కొలఁది బాణాసారముల ములిగిరి
పార్షతుం డావెల్లిఁ బరిహరి భంజించి,ద్రోణపుత్రునిఁ గప్పెఁ బాణసమితి

తే. నప్పుఁటయుధామన్యుసాత్యకులు దొణి,దేయులును దోడుపడ రాఁగఁ దెలిసికృష్ణ
డాగె వారి ధృష్టద్యుమ్నుఁడపరి దొణి, కొమ్మకము రెండుగాఁ జెండెఁగాండసమితి.

చ. గురుసుతుఁ డొండువిల్లు గొని గొబ్బున నబ్బలశాలి శక్తియుఁ
గురుగదయుఁ శరాసనము గుట్టములుఁ రథసూతకేతువుల్
ధరఁ బడ నేసి రాసిన నతండు హతాశ్వరథుండు గానఁ జె
చ్చెరఁ గరవాలముం గొనినఁ, జెండెను వానిని రెండుతూపులఁ. 195

మ. విరథుండుఁ విగతాయుధుండు నయి నిర్వేదించుపాంచాల్యుపై
శరవారంబు ననర్గళంగా గురిపియుఁ నొగ్గోజ్జ్వలాస్వాసనిం

బరిమార్పంగ నశక్తుఁ డై ద్విజుఁడు కోపం చేపు చూపంగ వి
ల్లరదంబం దిడి పాముఁ బట్ట గరుడుం డై నట్లు బిట్టేచుచున్. 196

తే. తేరు డిగ్గ నుఱికి బోరున పార్షతుఁ, బట్ట నేగుచున్నపట్టునండు
వాసుదేవుఁ డరసి వాసవాత్మజుతో వ,చించె నిట్లు వేగిరించి కొనుచు. 197

ఉ. చూడుము చూడు మట్లు రిపుసూదన! పార్షతుఁ బట్టి చంపఁగా
వేడుక చేసి దాఁగిన కడువేగముతోఁ బఱతెంచుచుండె నా
బాడబుచేతఁ జిక్కి-కొని ప్రాణము మిత్తికిఁ బెట్ట నౌచు న
ల్లాడెడునీచమూవిభుని నాపదనుండి తొలంగఁ జేయుమా. 198

వ. అని పలుకుచు నతిత్వరితగమనంబునం బోవ వారువంబులం గొలుపుటయు నవి గగ
నంబు గబళించునవియుం బోలె వాయువేగంబునఁ బార్షతునిరథంబు పరిసరంబున
కుం బఱతెంచునంత సంతకాకారుం డైనభారద్వాజతనూజుండు కృష్ణార్జునులం జూచి
సంభ్రమించి పాంచాల్యుం బట్టి కర్షించి ధర్షించుచున్నం గని సరుండు. 199

సీ. కదసినఁగొలఁది బెట్టిదముగా గురుసూతి,యొడ లాడ వాలమ్ము లడరఁ జేసె
గాటంబు నొచ్చి యక్కఁడక మాని యతండు, మరలఁ దనరథంబు దరిసి యెక్కి-
వి ల్లంది పార్థునిఁ బెల్లేయుచో సహా, దేవ్రుఁడు పార్షతుఁ దిగిచికొనుచుఁ
దనతేరిపై నిడి కొని తొలంఁగం జనె, నరుఁడంపఱఁ ద్విజవరునిఁ బొదివి

తే. పెనఁగిన నతండతనివక్షమునను బాహు,యుగమునం బెక్కు-తూపులునిగుచుటయుఁ
గాలదండంబునుంబోని వాలుటమ్ము, వెఱికి పార్థుఁడు గ్రుద్దుఁ డై వ్రేసె నతని. 200

వ. అది వజ్రపాతంబు వోలె నశ్వత్థామమోమునపయిం బడినదాన నతండు విహ్వలుం
డై వైక్లబ్యంబు నొంది రథోపస్థంబునం బడిఁ బడునంత నతనినియంత యెంతయుం
ద్వరమాణుం డై రణాజిరంబునుండి రథంబు తొలంగం దోలుకొని చనియె నాలోఁ
బొంచాలు లెల్లరు నుల్లంబునఁ బార్షతుండు మోక్షితుం డగుటకును ద్రోణపు
త్రుంపు పీడితుం డగుటకును సంతసించుచు శంఖధ్మానంబులును సింహనాదంబులును
గావించి రయ్యెడరు సూడం జాలకకర్షుండు గాండివిపై విజయకార్ముకంబునఁ గాండం
బులు గుఱియుటయు నతం డతని గాండీవంబున గండడంచి వాసుదేవుం గాంచి
సంశప్తకానీకంబు మీఁదికిం దేరు వో ని మ్మనిన నతం డట్ల యని కొంత చని
యటనుండి ధర్మరాజుం జూపుచు నతని కి ట్లనియె. 201

సీ. ధార్తరాష్ట్రులు వీరె దర్పించి మీయన్నఁ, బట్టవచ్చుచునున్న వారు చూవె
యనలేంద్ర లమ్మహార్థు లగుదైత్యులం బలె, నాగిరి భీమసాత్యకులు వారి

నాఁగక పెక్కండ్రు రగుట వా రతని ముట్టఁగ నైరి సంద్ర మాపగలు వోలెఁ
దూర్యముల్ మ్రోసెడు దుర్యోధనునిబాఱి, కగుఱేఁడు మిత్తికి నైనవాఁడె
తే. వీరికిం జిక్కి శక్రుఁడే వెడల నోపఁ, డలిగి రారాజు ద్రౌణికర్ణాదు లద్రి
నైనఁ బగులింప నేతు రి ట్లంద ఱొక, మయిన నోర్చెడువారు లే రయ్య జగతి.202

—శ్రీకృష్ణుం డప్పటియుద్ధంబు బ్రశంసించుట—

మ. బలవంతుండు యుధిష్ఠిరుండు సమరప్రౌఢ్యమున్ గల్గియుం
గలన న్నేఁ డొకసూతనందనుఁడు దాఁకం గాందిశీకుండ నై
తొలఁగె న్వానికి ధార్తరాష్ట్రబలముల్ తో డయ్యెఁ దా నెంత కెం
తలకేఁ జాలెడు నిప్డు తద్భయ మిఁకం దర్కింప సామాన్యమే. 203
క. ఉపవాసకృశుం డగుచున్, నృపవర్యుఁడు బ్రహ్మబలసునిష్ఠితుఁ డై హా
స్త్రపుబలముఁ గలుగఁ డందున, నిపు డావృషుఁ డఱుమ సంశయింపఁగనయ్యెన్.204
చ. కురుబలనాదముల్ విని వృకోదరుఁ డిట్లు సహింఁచి యున్కిచో
ప్పరసిన రాజుజీవితమునం దొకసంశయ మయ్యెఁడిం బరం
పరలుగఁ గర్ణుఁ డమ్ములను వైచుచు నుండఁగ సృంజయాదు ల
ద్దొరఁ బయి కుద్ధరించుటకు దోరుచు నుండిరి చూడు మర్జునా. 205
సీ. మనరాజకేతువు గనరా దొకింతయు, నట భీమసేనాదు లరయుచుండఁ
గర్ణుండు దానిని గండరింపఁగ నోపుఁ, గాకున్నఁ గాన రా దేకతమును
జేదిపాంచాలాదిసేనలఁ గర్ణుండు, కమలాకర మిభంబు గలచునట్లు
కలఁచి బాణపరంపరలప్రయోగంబునఁ, దెఱలించి వెనుదన్ని పఱవఁ జేసె
తే. నదిగో రథికులు వె న్నిచ్చి పదిదెసలకు, నార్తనాదము లిచ్చుచు నరుగఁ జొచ్చి
రకట చతురంగములు నిట్టి వయ్యె మనవృకోదరాదులు శినిముఖ్యు లుండి రురక.
చ. అరయుము హాస్తికుఁ మెఱయఁ వసుషేణుఁడు భీషణాకృతిఁ
బరఁగి వృకోదరుం బొదువ వచ్చెడి హెచ్చినవానిచెంగటం
దొరలును నిల్వ నేర కొకతూఁకున వీఁక దొఱంగి సంగతిఁ
సరగున వెచ్చఁ బెట్టి నడ సాగిరి కన్నవ విచ్చి చూచితే. 207
తే. పాండుసృంజయపాంచాలవరుల నిట్లు, గెలిచి కర్ణుఁ డిట్టిటు చూపు మెలపి చూచుఁ
జూడ నిన్నుఁ దలంపఁడు వేడుకమెయిఁ, నేమొ లేకున్న నిం కొకహేతు వేది. 208
ఉ. అక్కట! యేమి చెప్పెద నృపాత్మజ! కర్ణుఁ డుదీర్ణకోపుఁ డై
ముక్కున నావి యుండఁ బెరమూకలఁ బోవఁగ నీక పోరుఁ డి

చక్కని రాజధర్మ మది సన్నుతి కెక్క యశంబు దక్క మీ
రెక్కటిరాజులార! యని యెల్లరఁ గొల్పుచునుండుఁ గంటివే. 209

సీ. కపికేతనంబున నిపుడు ని న్నెఱిగిపో, నర్థించె గర్ణుఁ డల్లదిగో చూడు
మ్మూర్వీధ్రములు భ్రమోయ హుంకారినినాదంబు, నేయుచు నేయుచు సాయకములు
నరుదెంచుచుండె దీప్తాగ్నిపైఁ బడుమిడుమిత విభంబు తనచావు తా నెఱుఁగక
యేకాకి యగువాని నెల్లకౌరవ్యులు, ననుసరించిరి రక్షణార్థు లగుచు

తే. నీవు యశమును రాజ్యము నిత్యసుఖము, గోరితేనియు వీనితో వీరిఁ గూల్పు
మపుడు ధర్మజుకడఁ గర్ణుఁ డాచరించి,నయపరాధమునకు గురునాథుఁ డడలు. 210

వ. ఇపుడు దుర్యోధనునిపంపున నైదునూఱులరథంబులును నైదువేలయేనుంగులును
బదివేలగుఱ్ఱంబులును బదిలక్షలబదాతిజనంబు నక్కర్ణునకుం గావలి యై నిన్ను
మార్కొన వచ్చుచున్న వనిచెప్పి చెప్పనంత మఱియు నోకొంతేయా! చూడు
మిట్లు కూడిన సేనాసమూహంబుతో రాధేయుండు మనమీఁద రాక మాఱుమొ
గంబు వెట్టి పాంచాలబలంబుపై నడరఁ బోవుచున్నవాఁడు వానికేతువు ధృష్టద్యు
మ్నరథంబున నై దుముకులాడుచున్న దని యూహించుచున్నవాఁడ నని కొంచెము
విశ్రమించి మఱియుం బరికించి పార్థా! నీకుం బ్రియం బెఱింగించుచుంటి ధర్మపు
త్రుండు కుశలియై యున్నవాఁ డటె చూము మని మఱియును. 211

సీ. సాత్యకిసహితుఁడై సామారి పాంచాల,బలమునకుం దోడుపడుచునుండె
వఁడముడి బెడిదంపువాలంపగములకు, గౌరవానీకముల్ కాలుకొలఁ దీ
ఱ్ఱాయుచున్నవి చూడు పార్థ! తద్బలముల, నెక్కడఁ జూచిన నిడిసిపడిన
ఛత్రచామరములు చాపధ్వజంబులు, కుప్పలై తిప్పలై గొప్ప లయ్యె

తే. విఱిగిపడునుండెఁ దేరులు వికలము లయి, నిట్టనీల్గుచు నున్నవి గుట్టములును
బీన్గ లగుచుండె నెన్గులు బెలుకుమాలి, కాలుపురి కేగుచుండిరి కాలిబంట్లు. 212

వ. ధృష్టద్యుమ్నాది లుక్కమిగిలి శంఖంబులు పూరించుచుఁ బరబలంబుల నేలకుం
గోలకుఁ దెచ్చుచున్న వారు రణరంగం బంతయు రక్తపాతం బగుచున్నయది విఱిగి
పరాఙ్ముఖు లయిపఱుచుతమబలగంబుల వారిం గృపకర్ణాదు లాఁగఁ జాలకున్న వా
రదిగో మనభీముండు భీముండై సింహంబు నారంహోగతి సింహనాదంబు నేయుచుఁ
దనమీఁద గజానీకంబుతో గదియవచ్చిననిషాదనాథనందనుని భాహుయుగంబు
బాణయుగంబునం ద్రుంచి శిరంబు పదిశరంబులం దెగ నేసి పదేసి ప్రహరంబుల
నొక్కకదానిగా వానియేనుంగుల నెల్లఁబీనుంగులం జేసి పురందరవిక్రముం డై పదా

పరాక్రమించి ధార్తరాష్ట్రబలంబుల నార్తనాదంబు లెగయ నీక్షణంబున మూఁడ
క్షౌహిణులం దీనదశకు దెచ్చె నని యచ్యుతుం డెఱింగించిన విని ధనంజయుం
డాదండం జాలి గాలిచూలి గ్రాలుచుండె నని తాను సంశప్తకులపైఁ గవిసి కసిమ
సంగుటయు వారును వానిమునుమునఁ గాలూనం జాలక కాందిశీకు లయి రనిన
ధృతరాష్ట్రుం డట్లు మనసైన్యంబు సైన్యంబు నొందినంత మనవా రేమిచేసి రనిన
సంజయుం డతని కిట్లనియె. 213

—గురుపాండవసోదరప్రవ్యూహయుద్ధము.—

చ. బలగము లెల్లఁ ద్రెళ్ళఁబడ బాహుబలంబు చలం బెలర్పఁగాఁ
కల నొనరించుగాఁ బ్రసుతుఁ గన్గొని కర్ణునఁ గెంపు నింపఁ బెం
పలరి దివాకరాత్మజుఁ డహంకృతి మీఱఁగ బాణవారికిన్
నిలుకడఁ జెప్పి యప్పు డతనిన్ శరసంతతిఁ దాఁకెఁ దాఁకినన్. 214

వ. శైనేయశిఖండిజనమేజయధృష్టద్యుమ్నులును ధర్మరాజార్జునసకులసహదేవులును
యుధామన్యూత్తమౌజసులును ద్రౌపదేయులును బాంచాలప్రభద్రకులునుం
గలియ వచ్చినం గని దుర్యోధనదుశ్శాసనాదులును కృపాశ్వత్థామకృతవర్మలును
వృషసేనసౌబలోలూకులును లోనుగా నగుమనవారును వారిపైఁ గవిసి రప్పు డాలం
బాభీలం బయ్యె నందు శిఖండి భీముం దలకడచి కర్ణుం దాఁకె ధృష్టద్యుమ్నుండు
దుశ్శాసనుం దలపడియె నకులుండు వృషసేను నటియె ధర్మరాజు చిత్రసేను నెదిరించె
సహదేవుం డులూకుం దాఁకె సాత్యకి శకుని మార్కొనియె ద్రౌపదేయులు
కౌరవుం బొదివి రర్జునుం డాచార్యనందనుం దలపడియె యుధామన్యుండు కృపాచా
ర్యు మాఱుకొనియె నుత్తమౌజసుండు కృతవర్మ నాఁగె భీమసేనుండు దుర్యోధనాది
కురుకుమారుల నెల్లం బోరుకొనియె నయ్యవసరంబున. 215

సీ. సూతపుత్రుని శరవ్రాతంబున శిఖండి, గాఁడ నేసిన నతం డొడు గఱచి
మూఁడమ్ములఁ వానిభూమధ్యమునఁ గ్రుచ్చె, నతఁడప్డు శృంగత్ర యాద్రి యనఁగ
దొనరి తొంబదియమ్ములను వానిఁ బ్రహరించె, నతఁడు శిఖండి రథ్యములఁ గూల్చి
సారథి మూఁడింటఁ జక్రాడి యొకకుప్పెకోల సిడంబును గూల నేసె

తే. హతహయరథంబు డిగి ద్రుపదాత్మజుండు, శక్తి వైచినఁ గర్ణుఁడు సాయకత్ర
యమ్మునఁ దాని ఖండించి తొమ్మిదమ్ములఁ, లేయఁగ శిఖండివివశుఁడై యేగె దొఱఁగి.

క. సూతతనూజుం డంతట, వాతూలము తూల మట్లు వడిగలఁ డై వి
ఖ్యాతమహాశస్త్రాస్త్ర, వ్రాతంబున నెగుర నేసె బాండవసేనన్. 217

శా. ధృష్టద్యుమ్నుఁడు పీడితుం డగుచు నెంతే నల్గి దుశ్శాసనున్
ధృష్టుండై శితసాయకత్రయమునఁ ది మ్మెత్తగా మొత్తినన్
స్పష్టామర్షుఁ డతండు వానిభుజమున్ భల్లంబున న్నొంచి యు
త్కృష్టప్రోజోగరిమంబు చూపి తెఱుఁగిం దీపించె నంచద్గతిన్. 218

క. కనుఁగవ ననలం బొలుకన్, ఘనుఁ డాపార్షతుఁడు కనలి గాఢశరం బొం
డొనరంగఁ దిగిచి దుశ్శా,సనునిపయిఁ బడఁగ వైచె సరభస మెసఁగన్. 219

క. మూఁడమ్ముల దుశ్శాసనుఁ, డోడక పయిఁ బడెడుదాని నుక్కడఁచి యురం
బాడఁ బదునేడుకోలలఁ, గ్రీడకు బలె ద్రుపదసుతునిఁ గినుక నొగిల్చెన్. 220

తే. క్రుద్ధుఁడై పార్షతుం డొక్కకుప్పెకోల,నీతనయువిల్లు దునిమిన నాతఁ డొండు
పూని తూపులవెల్లిలో ముంచె వాని, ఖేచరులు విక్రమం బది చూచి రిచ్చ. 221

వ. అట్లు ఱిచ్చపడియున్న పార్షతునకుం బాసటయై పాంచాలసైనికులు పెక్కం డ్రొక్క
మొగి డాయ వచ్చినం బోరు ఘోరరూపం బయి సెల్లె నంత. 222

చ. నకులునిఁ గర్ణపుత్రుఁ డిరునాలుగుతూపుల నే పడంచి తం
డ్రికడ మెలంగినం గని కడిందిమగంటిమిఁ బూని మాద్రిపె
ద్దకొడుకు నవ్వుమోమున నెదం బడ వానిని నొక్కతీక్ష్ణసా
యకమున నొవ్వఁ జేయుటయు నావృషసేనుఁడు రోషభూషితుఁ డై. 223

క. ఇరువదిశరముల నకులునిఁ, బరిమర్దించుటయు నతఁడు పంచాశుగముల్
పరువడి నేసెన్ వా రిరు,వురు శరములఁ గప్పి కొనుచుఁ బోరిరి మెలుచన్. 224

వ. అట్లు వారిరువురుం గప్పికొని మెసంగుచున్నం గని మనచతురంగబలంబు లంగవింపం
జాలక పలాయనంబు సేయుటయుం గర్ణుండు వాని ననుసరించి నిలువరించు చున్నంత
నకులుండు వృషసేనుం గ్రేడించి కౌరవుల నటుమ నరిగె వృషసేనుండును నకులు
విడనాడి తండ్రికిఁ జక్రరక్షకుం డయ్యె నాలోన. 225

మ. సహదేవుండు నులూకునిం బొదివి దోస్సారంబు తోరంబుగా
బహుబాణంబుల నేసి వాసిఁ దురగవ్రాతంబులం ద్రుంచి సు
స్పృహతో వానినియంత నంతకపురిఁ సేవింపఁగాఁ బంపుడుం
గుహనాత్ముం డయినఁ భయంబున నులూకుం డోడి పాఱె న్వడిన్. 226

ఉ. సత్యకసూనుఁ డాశకునిసాయకవిశతి విద్ధుఁ జేసి సం
స్తుత్యముగాఁ దదీయరథశోభితకేతువుఁ గూల నేసినఁ
సత్యపరాక్రముం డతఁడు సాత్యకికత్తళ ముత్తఱించి తే

జోత్యధికప్రభావనిధి యైనపతాకం బగిల్చెం బెల్చనక. 227

తరువోజ. అలికి దానికి సత్యకాత్మజుఁ డతని, యంగ నూడఁగ నేసి యవలఁ దత్సూతు
తలఁ ద్రుంచి హారులను దగిలివధింప, ధరణికి లంఘించి తనయుతే రెక్క-
తలఁగి పోవుటయు సాత్యకి మాఱుమాటయు,ధానుష్క-ులట లేమి తెవిలి సైనికుల
గలఁగించుటయు వారు గడుబీతు నొంది, కడ లాటఁ బఱచిరి కా లూన లేక. 228

సీ. భీమసేనుండు నీపెద్దకొడుకుతోడఁ, బోరుచు ద్రోల్మిడి వారువములఁ
గూల్చి సూతునిఁ బిల్కు-మార్చి కేతువుఁ ద్రుంచి,తేరు సాంగముగ మర్దించుటయును
వారి కుల్లాసంబు వీరికిఁ ద్రాసంబు, గూడ సుయోధనుఁ డోడి పాఱెఁ
బరమప్రతాపతపము గాయుభీసూర్య-,మును మెల్ల నీ అయి పోవునపుడు

తే. ప్రబలి కురుసైన్య మతని నొంపఁగను జూపఁ,గను దలంచుచునొకపెట్ట గవిసి యులివు
పుట్టఁ గడలంట మార్కొ-ని పోరు సలిపె,భీషణం బని వేల్పులు పిచ్చలింప. 229

తే. గాతమని యుధామన్యుఁడు కవిసి విల్లు,విఱుచుటయు నాతఁ డొండొక్క-విల్లు పూని
ద్రుపదపుత్రుని సూతుని దునిమి కేత,నాతపత్రంబులు గూల్ప నతఁడు తొలఁగె.230

మత్త. ఉత్తమాజసుఁ డత్తఱిక్- వివిధోగ్రబాణపరంపరక్-
హత్తి మిాకృతవర్మఁ గప్పిన నమ్బుతాహన మయ్యె న
య్యుత్తఱిక్- యదువీరుఁ డాతని నోర్చి వఱ్ఱము గాఁడఁ గా
నెత్తి భల్లము నేయ మూర్ఛిలె నెంతయేఁ నతఁ డార్తుఁడై. 231

వ. సారథియు వానిరథం బాయోధనంబునకు విముఖంబు గావించె నంత నీచకాంత
కుండు దుర్యోధనుని విముఖుం జేసి గండశరినం గాంచి సాబాదుశ్శాసనులు బహుల
భద్రగజానీకంబుతో నెదిరించిన నతండు ప్రచండకాండంబులు నింద్రుండు కొండ
పిండుం బోలె నవ్వేదండంబులఁ బిండివెట్టటయు సువర్ణజాలపిహితంబు లగునవి
మెఱుంగులతోడ మేఘుంబులచందంబునం బొందుపడియు బొగదళంబులతో నంగం
బులును దుండంబులును గండంబులునుం బెగ విగతప్రాణంబులై క్షీణపుణ్యంబులైన
గ్రహంబులవిధంబున వేనవేలు నేల పా లయ్యె నాకర్ణింపుము. 232

సీ. నల్ల కాయం బెల్ల వెల్లువయై పాఱు, ధాతుభూ ప్రవాహము లనఁ దనరునవియుఁ
గండాగ్రములయందుఁ గాండముల్ నాఁటిన, నార్చి చిట్లునఁ దిరుగాడునవియుఁ
జిచ్చుటంపఱుమేను వెచ్చగిలం దిక్కు-,తోఁపక త్రొక్కు-టఁ దోఁగునవియుఁ
బిడుగున కైతైన నడముడి విల్తుమోఁత, కడలి విణ్మూత్రముల్ విడుచునవియు

తే. మఱియుఁ బెక్కు-తెఱంగులఁ దెలుఁగునవియు,నిచ్చు దుశ్శాసనుని మొన నదరునేర్పు

గుములు కూలియు వ్రాలియుఁ గొంతలోన, దీనదశ కయి నశియించె మానవేంద్ర.

క. అగ్గలిక భీముఁ డిభముల, నుగ్గాడుచునుండ నర్జునుఁడు బడబను సా
బగ్గు మని మండి వార్ధికిఁ, దగ్గినికురుబలముఁ గిలఁచె దరోద్ధతుఁడై. 234

వ. అయ్యవసరంబునఁ గురుకులమాధ్యక్షుండు కోపాటోపదీపితుండై చతురంగబలంబుతో యుద్ధిష్ఠిరుం దాఁకి. 235

ఉ. డెప్పర మైన తేజు గలడెబ్బదిమూఁడుతురస్రముల్ రయం
బొప్ప నజాతశత్రుపయి నుద్ధతి నేయ నతండు క్రుద్ధుఁడై
ముప్పదిభల్లముల్ తిగిచి భూపతికాయము గాఁడ నేసినఁ
ముప్పున కై సుయోధనుఁడు ముందు లెఱుంగక యుండె మందుఁడై. 236

—ధర్మరాజు కిర్ణనితోఁ బోరి విముఖుం డగుట.—

వ. అట్టియెడఁ గౌరవు లెల్లరుం గూడి ధర్మరాజుం బట్టుకొనం దలంచి తతేమి వచ్చు చున్నసన్న యెఱింగి నకులసహదేవులును భీమసేనధృష్టద్యుమ్నులు నేకాక్షౌహిణీ సేనాసమేతులై పఱతెంచి నీవారి నఱుముచున్నం గని రాధేయుండు రయంబున వారికెల్ల నడ్డుపడి దొడ్డనారసంబులును దోమరంబులును శతసహస్రంబులుగం బఱ గించుచు నేరికిం దేరిచూడరాక వీకం జూపుచుండె నాలోన సహదేవుఁ డిరువది శరంబుల నురోభ్యనుని వేధించుటయు నతఁడు రుధిరాప్లుతగాత్రుం డయ్యె నయ్య వస్థం గని కనలి కర్ణుం డుదీర్ణపరాక్రమక్రమంబున ధృష్టద్యుమ్నాదులం గనుపు గొట్టుచు బెట్టంప సెలకట్టియల నిట్టబొడుచు చున్నంతఁ బొండవబలంబులు వెఱ చఱచి పఱచె నంతఁ గొంతేయాగ్రజుం డుగ్రమూర్తియై కర్ణుం బొదివి. 237

చ. ఇరువదియైదుతూపు లొగి నేడ్తెఱఁ జూపుచు నేసి కర్ణుపై
శరములవర్షముం గురిసి శౌర్య మవార్యము గాఁ దలిర్చుచున్
బొరిపొరి నీచమూచయము పొల్లలు వోవఁగఁ జేసె నట్లు చూ
పరయగ నెంను నెందుఁ జను నందును నందును గుంది డిందగన్. 238

శా. రోషప్రస్ఫురితాననుం డగుచుఁ గర్ణుం డర్జునోదీర్ణుఁడై
యీపాదండసమున్న తాశుగతతుల్ హెచ్చిల్లి యిష్వాస ము
ద్ఘోషంబ యునందనాంగకములందుం బొందుకోఁ జేసి పో
ద్వేషింపం బ్రహరించె రాజు పదు లైదింటన్ రవిప్రోద్భవున్. 239

మ. అలుకం గర్ణుఁడు గర్ణపూర్ణముగ నిష్వాసంబు కర్షించుచున్
జలుకన్ శాతశరత్రయం బతనివక్షోభాగ మాడింగ నే

సి లలిత నవ్వెను నొవ్వునం బడి నృపశ్రేష్ఠుండు మే న్వాల్చి తే
ర్దొలఁగం దోలు మటంచుఁ జెప్పటయు సూతుం డట్లు చేసె న్వెసన్.
240

ఉ. పట్టుఁడు ధర్మపుత్రు సని పల్కుచుఁ దమ్ములతో సుయోధనుం
డట్టియెడన్ నభస్థలము నంతయు నెంతయు మ్రోయ నార్పు ల
ట్టిట్టును మెట్టుచుం దతీయ నేగుటయుం బదునాల్గునూర్లపై
బెట్టినసృంజయోత్తములు బెట్టుగ నాఁగిరి వారి నందఱున్.
241

వ. ఇట్లు సంకులసంగ్రామంబు సెల్లుచున్నంతం గిమ్మీరాంతకుఁడు దుర్యోధనుం దలఁ
పడి ఘోరయుద్ధంబు గావించెఁ గర్ణుం డట్లు ముట్టడించిన కేకయపాంచాలాదివీరులం
బిట్టేయుచు నేనూఱు తేరులవారిం బారంబు నొందించెఁ గర్ణబాణపీడితు లెల్ల వృకో
దరునిమఱువు సొచ్చి రప్ప డొప్పరికింపక నకులసహదేవసహితుండై శిబిరంబునకుం
బోవ జతనించిన ధర్మపుత్రుం గాంచి సూతపుత్రుండు ధాత్రీపతికిం బ్రియంబు
సేయువాఁడై నరయంబునం జనుదెంచి శరాసారంబునిగిడించుచు నడ్డగించి.
422

సీ. మూఁడుతూపుల మేను గాఁడ నేయుటయున, క్కొంతేయుఁడును దత్సనాంతరమున
మూఁడమ్ము లడరించి మూఁట సారథి నొంచి,నాల్గింట హయముల నవయఁ జేసె
నపుడు మాద్రీసుతుఁ డడరి యన్నకు నెడ,రెసగించురాధేయు నెడఁద గాఁడ
శరవర్ష మొలికినఁ గర మల్లి కర్ణుండు, గవల రెండమ్ములఁ గడఁగి యేసి
తే. కాలవాలములై దంతకాంతి నెసఁగు,రాజుహారుల దునిమి శిరస్త్రాణ మూడి
పుడమిఁ బడ నేసి నకులుతత్తడుల నట్ల,చేసి విలు ద్రుంచి కాడియు జెడగఁ జేసె.

—శల్యుం డర్జునునితో యుద్ధంబు సేయు మని కర్ణునకుం బరికొల్పుట—

చ. విరథులు గాన నిద్దఱును భీతమనోరథులై ధరిత్రికిన్
దెరలుచు డిగ్గిపోయి నహదేవునిస్యందన మెక్కి రంతలో
గరుణ దలిర్ప మద్రపతి కర్ణునిదిక్కున మొగంబు ద్రిప్పి యో
పురుషవరేణ్య! యేమి యిటు పోరుచు నుంటివి కోరి వీనితోన్.
244

తే. క్షీణశస్త్రాస్త్రుఁడై శాంతిఁ జెందియున్న, ధర్మసందనుతోఁ బోరిఁ దలఁపు నేత
మేటివిలుకాఁడ వగునీకు మేర గాదు,కలఁడు గద వాఁడె పార్థుఁడు గండుమీఱి.
క. నిన్నపహసించు ఫల్గునుఁ, డన్నం బెడఁచెప్పులఁ బెట్టి యమ్ముగుర శర
చ్ఛన్నాంగులఁ గాఁజేయుచు, నున్నం గర్ణునకు శల్యుఁ డొయ్యన మఱియున్.
246
క. ఎందులకు నిన్నుఁ గురురా,జుం దమ్ములు గౌరవించి చూచిరొ దానిం
డెందమునఁ జేయ నెంచక, సందడికయ్యముల కగుట చనునే కర్ణా.
247

ఉ. ఈతనిఁ జంపి యేమిఫల మీవు గొనం గల వల్లవాఁడె వి
ఖ్యాతయశుండు ఫల్గునుఁడు కౌరవసైన్యము చిందువందు గా
శాతశరంబులం బఱపి జర్జరితం బొనరించుచుండెఁ దో
డై తనముఖ్యబంధు లగునందఱు పొందుపడ్డ రణంబునన్. 248

ఆ. అతనిపృష్ఠరక్షులై యుధామన్యూత్తమౌజసులును జక్రమోజఁ గాచి
ద్రుపదపుత్రశినివరులు నిల్వ శంఖ మొత్తుచుఁ బెనంగు నతని దొడరు మిపుడు. 249

వ. అని మఱియును. 250

శా. క్రీడార్థం బిట వీరితో నిటులు పో ర్వేనంగ నే మయ్యె న
వ్వాఁడే భీముఁడు భీమవిక్రముఁడు భూపాలు న్వడిం దాఁకి సై
దోడుల్ సూడ నొకండు నేయుటకు నై దోశ్శక్తిఁ జూపించు న
గ్గోడుం దీర్పుము జేనికిం బ్రజలకున్ గొబ్బిళ్ళకుం గాల మే. 251

క. అనినన్ విని రాధేయుం, డని భీమగ్రస్తుఁ డైనయవనీశ్వరునిం
గని వానిఁ గాచుబుద్ధిం, జనియె వడిగ విడిచి శమనాత్మజునిన్. 252

వ. అట్లు రాధేయుండు చనిన పదంపడి పాండవాగ్రజుండు నకులసహాదేవసహాయుండై
క్రీడాభరంబున నిశ్వేదించుచు నిలువక నిజశిబిరంబునకుం జని రథావతరణంబుచేసి
లోనికిం జని మేను శయనంబుసం జేర్చి నిపుణాపసీతశల్యుం డయ్యు హృదయశల్యని
పీడితుండై మాద్రేయుం గనుంగొని మీరు సామీరికిం దోడుపడం బొం డనిన
వారు రథాంతరంబు బుధిరోహించి రణరంగంబునకుం జని రయ్యవసరంబున నాచార్య
నందనుండు బహులసేనాపరివృతుండై సహం దాకిన నతండు వేల మకరాలయం
బునుం బోలె నాగుడుం గోపించి చాపాచార్యనందనుండును. 253

తే. వాసుదేవార్జునులు శరవ్రాతమునను, ముసుఁగు పెట్టుటయును గని మొనయుకువ
ఫభులు విస్మితులై రంత సవ్యసాచి, యేచి నవ్వుచు దివ్యాస్త్ర మేసె వెసను. 254

శా. ప్రత్యస్త్రంబున దానిపె ల్లడఁచి విస్ఫోటంబుఁ డంత న్నరుం
డత్యంతప్రభ నెన్ని యేసిన నతం డన్నింటి నస్త్రంబులన్
సత్యప్రజ్ఞ యెసంగఁ దున్మిచు మహాస్త్రజ్వాలలం గ్రక్కుచున్
బ్రత్యర్థుల్ మది పెచ్చలింప నడరెన్ బ్రత్యక్షకాలుం డనన్. 255

చ. దివి భువియు న్వదిక్కులును దిక్కులు నిండఁగఁ గాండజాలముల్
జవమున నేయుచున్ నిశితసాయకముల్ నిగిడించి మూఁడు మా
ధవునిభుజంబు నొంచుటయు దాని సహింపక సవ్యసాచి గాం

డివగుణనిక్వణంబునను నింగియు నేలయు బూరటించుచున్. 256

—అశ్వత్థామార్జునుల ఘోరయుద్ధము—

చ. గురుసుతపక్షపాతు లయి కోపము సూపుచుఁ బోరువీరులఁ
సరథనియంతృవాహముగ శాతశరంబుల భూతలంబునం
దొరఁగగఁ జేసి నెత్తురులు దొప్పలు దోరలు వట్లు వాఱఁ గాఁ
గరమలుకం బొనర్చెఁ దనకైవడికిం దొర లెల్ల మెచ్చఁగన్. 257

వ. అట్లు సవ్యసాచి సాయకాసారంబున సర్వజనక్షయం బగుచున్న సమయంబున సశ్వత్థామ ధనుష్టంకారము సేయుచు నగ్గునుం దరియ వచ్చి చిత్తజల్లు పెల్లుఁగొ నట్లు నిశితశరపరంపరల నెల్లెడం జల్లి పెల్లుఁగొని యొక్కవాడితూపు క్రీడిఁ దొమ్మి గాఁడ నేయుటయు నతండును. 258

మ. శరవర్షంబున ద్రోణిఁ గప్పి వడిఁ దచ్ఛాపంబు కోపంబునం
బరిశాంతం బొనరించి మించుటయు నాబ్రహ్మన్వయుం డుగ్రుఁడై
బరిఘంబుం గొని యేయ దానినడుమన్ బాణత్రయిం ద్రుంచె న
న్నరుఁ డుర్విం బడి నద్ది వజ్రమునఁ గొండం బోలి ఖండంబులై. 259

సీ. కినిసి శారద్వతీతనయుండు రౌద్రాస్త్రవేగంబున న్నరు వీఁగఁ జేసి
యీసునం గల్పించె నింద్రజాలము దాని,నీక్షించి భీభత్సుఁ డాక్షణమున
నింద్రసృష్టం బగునిద్ధాస్త్ర మొక్కఁడు,సంధించి యేసి తజ్జాల మెల్ల
మాయించి బహువిధమార్గణగణముల, ద్రోణాయనిరథంబుఁ దొడరి ముంచెఁ
తే. బార్థబాణాభిభూతుఁడై బ్రాహ్మణుండు,బెగ్గడిల్లక పేర్వాడి బిగిసి నూటఁ
గృష్ణునిఁ గలంచి మున్నాట జిష్ణు నొంచి,హెచ్చి యార్చెను వేల్పులు పిచ్చలింప.

ఉ. అంత బకాంతకానుజుఁ డహంకృతి మీఱఁగ మాఱుకొంచు దు
ర్దాంతదురంతసాయకశతమ్మున నమ్మహితాత్మమర్మముల్
వింతగ వ్రయ్య నేసి రథవీథులు సూతుఁడు విల్లు దూలఁ గా
నింతలు గానితూపు లెలయించియు సూతునిఁ ద్రుంచెఁ ద్రుంచినన్. 261

క. ధృతి దూలక గురుసుతుఁ డ,ప్రతిహతశౌర్యమునఁ దాన రథచోదకుఁ డై
మితిమీఱి నేసె నాశుగ,తతు లగ్గనుమీఁద దొరలు దన్నగ్గింపన్. 262

మ. ఎలన వ్యాననసీమఁ దోప నరుఁ డెంతే నశ్వరశ్ముల్ తెగన్
జలిపెం జొప్పడుకుప్పెకోలలు తగన్ సంధించి బంధంబు వో
బొలుపుం దప్పి శతాంగ మీడ్చుకొని మావు ల్వెడ్డద వ్వేగ నీ

బలమం దార్తనినాద మెంతయును సంప్రాప్తించె నప్పట్టునన్. 263

క. చెలరేగి సింహనాదము, లొలయించుచు రిపుబలంబు లోహాటిలక నీ
బలములఁ దఱిమిన నయ్యవి, నిలఁ జాలక పఱచె దొరలు నిలిపినయేనిన్. 264

వ. అట్లు పలాయనపరాయణం బయిననిజ సైన్యంబు దైన్యంబు గనుంగొని నీతనయుం డంగపతిం గాంచి ప్రణయపూర్వంబుగ ని ట్లనియె. 265

శా. పాంచాలార్దితమై బడల్పడి కడుఁ బాఱన్ బలంగంబుఁ గ
న్గొంచు నీ వెట నుంటి వి ట్లగుట నాకుం జూడ నాశ్చర్య మే
మంచుం జెప్పెద నిప్ప డార్పులు నభం బంటంగ నీపైఁ బగం
గొంచున్ వే గురుయోధముఖ్యు లదె గగ్గో ల్వెట్టుచున్నా రయో. 266

వ. అనిన దుర్యోధనునివచనం బాకర్ణించి కర్ణుండు కోపఘూర్ణితనయనుండై నవ్వుచు నంత నమ్మద్రనాథు నాలోకించి యి ట్లనియె. 267

—కర్ణుండు విజృంభించి పాండవబలంబుపైఁ గవియుట—

మ. భుజశౌర్యంబును నస్త్రవీర్యము జనంబుల్ సూచి మెచ్చంగ నే
బ్రజవిత్వంబున నిష్ఠ పాండవులతో బాంచాలురం దున్మెదన్
విజయం బేర్పడు ధార్తరాష్ట్రునకు నీనే ర్పొప్ప నశ్వంబులన్
ధ్వజనీమధ్యముఁ జేరఁ దోలుము వడిఁ ధాత్రీతలాధీశ్వరా. 268

వ. అని పలికి సూతపుత్రుండు విజయం బనుతనధనుశ్శ్రేష్ఠంబు పుచ్చుకొని సజ్యంబు గావించి దాని నగ్గించుచు సత్యశపథవాక్యంబుల నిజయోధుల నెల్ల నిలువరించి మించినవేడ్క-భార్గవాస్త్రం బభిమంత్రించి సంధించి ప్రయోగించుటయు నమ్మహా నీయాస్త్రప్రభావంబున. 269

మ. అయుతంబుల్ ప్రయుతంబు లద్భుతసహస్రానేకకోటుల్ మహో
భయశస్త్రంబులు పుట్టి పాండవచమూసందోహమం దెందునే
నియు నొక్కిం తెడ లేనియట్లు ముసుఁగు న్వేయంగ హాహాకృతుల్
భయదాకారముతోడ నుప్పతిలె నవ్వంకం గడు న్నెవ్వ గన్. 270

మ. కరులుం ద్రెళ్లె రథంబులుం దెగెఁ దురంగవ్రాతముల్ మ్రొగ్గెఁ గా
ల్వురునుం గూలిరి నెత్రువట్టు వఱలెఁ భూకంపమున్ గల్గె వె
ల్లరయన్ రానిది యయ్యె నార్తనినదం బావిర్భవించెం గడున్
హరుసం బయ్యెఁ బిశాచకోటులకు నం దాభార్గవాస్త్రోన్నతిన్. 271

క. పొగ లేనినిప్పవోలెం, బగ వెలుగుచుఁ గర్ణుఁ డొకఁడు తద్బల మెల్లన్

రగిలించి పుచ్చెఁ బోటరు, లగువారును వెఱచి పఱచి రార్తరవమునఁ. 272

వ. అట్లు సూతపుత్రాస్త్రహతులైపాండవపాంచాలసైనికులు వనదాహంబున వేదండ
బులుంబోలె నాక్రోశించుచుఁ గృష్ణార్జునులం బేర్కొనుచున్న నరుం డాకర్ణించి
కృష్ణుం గాంచి. 273

మ. అదిగోఁ జూడుము భార్గవాస్త్రమహిమం బయ్యస్త్రరాజంబు పె
ల్లదుమం జాలము సూతపుత్రుఁ డిపు డత్యంతప్రతాపోన్నతిం
బొదలుఁ వ్యాత్తముఖాంతకుం డనఁగ నేపుం జూపుచున్నాఁడు నా
దుదెసఁ వచ్చెదు వానితోఁ బెనఁకువం దోఁగఁ సమర్థుండ నే. 274

తే. బ్రదికియుండినఁ బురుషుండు కదనమందు,జయపరాజయముల నొందఁ జాలుఁ గాని
కడచనినయంత భంగంబు గాక యేమి,యుండు జయ మేమి సుఖ మేమియో మహాత్మ.

వ. అనిన దేవకీనందనుండు తనమనంబున నితండు కర్ణునిపైఁ గవియకమున్న కొంత నేడ
దేరుట సమంజసం బని తలంచి ధనంజయుం గాంచి మీయన్న కర్ణబాణపరిభూ
తుండై యున్నవాఁ డతనిసేమం బారసి వచ్చి కర్ణుం జంప వచ్చు నని యుధిష్ఠిరుం
జూచుతలంపు గొలిపి రథంబు నడపుటయు నర్జునుం డానేనాసమూహంబున నెందును
ధర్మజుం గాన కట నాచార్యపుత్రునిం గాంచి వానితోఁ నించుక సంగరంబు గావించి
పరిత్యజించి పోవుచుఁ బృతనాముఖస్థు లయినశూరులం జూచి సంభాషించుచు
నొక్కచో వృకోదరునిం గని సంతసించుచు నగ్రజుఁ డెందున్నవాఁ డతనివృత్తాం
తంబు సెప్పు మనిన నతం డతని కిట్లనియె. 276

—అర్జునుండు భీమసేనుం గని ధర్మరా జెందున్నవాఁ డని యడుగుట—

సుగంధి. కర్ణబాణపీడితుండు గాన నగ్రజన్ముఁ డ
భ్యర్ణమందు నేను లేనిపట్ల నిందు నుండి తాఁ
దూర్ణ మేగె నెందొ కాని తోఁప దెట్టు లుండునో
నిర్ణయింప నేర నుర్వినేతజీవితం బయో. 277

వ. అనిన సోదరుండు వృకోదరున కిట్లనియె. 278

క. సూతసుతశితశరంబుల, కాతఁడు సంతప్తగాత్రుఁడై వీడు సనం
జేతము నేయం బోల్ నీ, వీతటిఁ గని రమ్ము వాని వృత్తం బనఘా. 279

మ. అకటా! ద్రోణునిసంప్రహారముల కాపంతైన వె న్నీయఁ డిం
తకు నాతండు జయార్థియై నిలిచె జన్యంబందునేఁ డిట్లు ఘా
తుకుఁ డాసూతునిచేత సందియము నొందుం జూవె నీ వేగి య

న్నకు సౌఖ్యం బగు నొంచి ర మ్మిట నరిఁ వారింతు నే నేర్పునఁ. 280

శ. అనిన నమ్మరునందనుండు మరుత్వన్నందున కి ట్లనియె. 281

ఆ. నీవ యెఱిఁగిరమ్ము నృపతి ప్రవృత్తినిఁ, బోవ నొల్ల నేను బోతి నేని
పగఱు నన్ను భీరునిగ నెంతు రనవుడు, నర్జునుండు మఱియు నన్న కనియె. 282

క. అదె సంశప్తకు లఱుముచు. నద నెఱిఁగి దడంబు లగుచు నడరి కడుం బె
ట్టిదముగ నాతోఁ బోరం, గదలికఁ జనుదెంచుచుంట కంకెం మహాత్మా. 283

ఆ. నేను వారినెల్ల నేపడంపక యుండ, నిదొటు వాసి పోవ నెట్లు నేర్తు
ననిన భీమసేనుఁ డనియె నెల్లర నేన, క్రమ్మఱింతుఁ బోయిరమ్ము నీవ. 284

—కృష్ణార్జునులు ధర్మరాజు సేమం బరయ శిరంబునకుఁ బోవుట—

వ. అనిన నర్జునుం డట్ల యగుం గావుత మని దేవకీనందనుదిక్కు మొగంబై నే
నయ్యజాతశత్రుం జూడఁ గోరితిం గావున నిబ్బలార్ణవంబునుండి రథంబు రయంబునం
బోవ ని మ్మనిన నమ్మహాభావుండు మూవులం ద్రిప్పి భీమసేనుం బిలిచి యి ట్లనియె.

ఆ. భీమసేన నీదుబిరుదుమగంటిమి, కెంతయేని మెత్తు నిప్పు డెల్ల
పనికి నొక్కరుండ వనక నిఁ జాలించి,పోవుచుంటి మరులఁ బాడించి గెలుము. 286

వ. అని పలికి వాసుదేవుం డచ్చటి కర్జం బెల్ల భీమసేనున కప్పనంబు పెట్టి రథంబు
శిబిరాభిముఖంబు నేసి రథ్యంబుల రయంబుసం బోవఁ దోలునంత నింతలో
రాజాంతికంబునకుం జేర నరిగి వా రిరువురును రథావతరణంబు జేసి యేకాకియై
శయనించియున్న శమనాత్మజుం దరియ నరిగి వానిసేమం బునికికి సంతసించుచుఁ
బాదాభివందనం బొనరించుటయు నతం డభినందించుచు వారు రాధేయు ప్రమందిం
చి వచ్చిరకా తలంచి సంతోషించుచు స్వాగతం బడిగి మీదర్శనంబు నాకత్యంత
ప్రియదాయకం బయ్యె నని స్మితపూర్వంబుగం బలుకుచు హర్షగద్గదస్వరంబున
ని ట్లనియె. 287

ఉ. రామునితో మహాస్త్రముల రాణ లెఱింగి సమిద్ధతేజుఁడై
భూమిధనుర్ధరప్రవరభూషణుఁడై సమరాంగణంబులఁ
భీమపరాక్రముం డగుచుఁ బేర్వడి యుండినకర్ణు నోర్చి మీ
రేమియుఁ గాక వచ్చితి రఁటే యిటు నాదగు వంత దీఱఁగ. 288

మ. అని నాశీ విషతుల్యుఁడై పగఱ నేయం జాలి దుర్యోధన
ప్రణయం బెంచుచుఁ బుత్రపౌత్రయుతుఁడై ప్రాల్మాలి కుగ్రాకృతిం
జని సేనాముఖమందు నిల్చినమహాశౌర్యున్నతుం గర్ణునిం

దునుమాడం జముఁడేని చాలు నని యెందుం జెప్పవాఁ డొప్పనే. 289

సీ. అతఁడు సర్వధనుర్ధరాగ్రేసరుఁడు సమ,రాభిరాముఁడు సకలాస్త్రవిదుఁడు
పరబలార్దనుఁడు వైశ్వానరతేజుఁడు, వాతజవుండు విఖ్యాతయశుఁడు
నిర్జరాజయ్యుఁడు నిభృతధైర్యస్థైర్య,గాంభీర్యనిధి యుద్ధకర్కశుండు
శక్రతుల్యబలుం డనక్రవిక్రముఁడు మ,హారథశ్రేష్ఠుఁ డత్యధికమూర్తి

తే. యయినరాధాసుతుని బోర నటేమి మీరు,సిరముప్రావాడకుండ నసుపుని సురలు
చెండి నట్లు చెండాడి వచ్చితిరె తమ్ములార! నాభాగ్యమేమనియందునిపుడు. 290

మహాస్ర. తనవారిం గూడి కాలాంతకుఁ డనఁ దగి యాతండు వైనేయముఖ్యుల్
గనుచుండఁ నాపయిం దాఁ గవిసి కడువడిఁ గాండముల్ గుప్పి నాకే
తనముఁ ఖండించి సూతుం దఱిగి హయములన్ ధారణిం గూల్చి పెల్చఁ
గొని నన్నుఁ గెల్చి నాకుం గొఱవడఁ బరుషోక్తుల్ గడుం బల్కెఁ నల్కఁ. 291

—ధర్మరాజు కర్ణుండు తన్నుఁ బరాభవించె నని చెప్పుట—

చ. గెలిచి పరాభవించె నను గేరుచు వాఁ డట నున్నపార్షతుం
గెలిచె శిఖండినిం గెలిచెఁ గేశవసోదరు గెల్చె ద్రౌపదే
యులఁ నోగి గెల్చె నెల్లర నొకుమ్మడి గెల్చె వృకోదరుండె నా
కెలన మెలంగకుండిన మొగి న్ననుఁ బట్టి వధింప కుంకునే. 292

వ. అట్లు వానిబొతిం బడి పులివాతికండవోలె నే నెట్లో చావునకుం దప్పి వచ్చితి
నని విివ్వచ్చు నుద్దేశించి వెండియును. 293

మ. పదుమూఁడేడులు నిద్రయుఁ సుఖమునుం బాయంగ నై నేను నా
హృదయాగ్రంబునఁ గర్ణునిఁ నిలిపి యేయేరీతి నంతాపముం
గదురం గాలము పుచ్చుచుండితినొ శక్యంబే వచింపం బగం
దుద ముట్టించుట యెట్టలో యనుచు నెంతో చింత న న్నేచెడిఁ. 294

శా. జాగ్రత్స్వప్నములందుఁ గర్ణభయముఁ శంకించి తచ్ఛాంతికై
వ్యగ్రాత్ముం డగునాకు నెం దొదుగఁ బో నంచంద కర్ణుండె శీ
ఘ్రగ్రాహ్యంబుగఁ దోఁచి గర్ణమయమై కన్పట్టె నీలోక మ
త్యుగ్రప్రక్రియ నెల్లరుం బ్రదుకు టెట్లో యంచు శంకింపఁగన్. 295

క. అరసావు సంపి నన్నుఁ, గరుణించి యతండు విడిచెఁ గద తమ్ముఁడ త
త్పరిభవమున బ్రదికినినా. కరయఁగ నుసు రేల రాజ్య మది యేల యిఁక. 296

క. పడరానిపాటు పడితిఁ, గడుసరి యగుకర్ణువలనఁ గయ్యంబున ము

న్నడరినభీష్ముఁడు గృపుఁడును, గురుఁడును న న్ని ట్లలంచి కొన కేమందుఁ. 297

చ. అలఘుపరాక్రమంబున సురాసురకోటుల నైన నోర్వఁగాఁ
గలఁడు మహారథుం డయినకర్ణుఁ డుదీర్ణపరాక్రమంబునం
దలరి నిను న్వధించుపని తాఁ గొని యుండెను గాఁడె వాని నీ
వలయిక లేక యెట్లు తునుమాడితొ నా కది యెల్లఁ జెప్పుమా. 298

చ. నరునకు మిత్రి వీఁ డనుచు నమ్మి సుయోధనుఁ డాదరింపఁ బొం
పిరివడి సూతపుత్రుఁ డనిఁ బెచ్చిలు నిచ్చ నిను న్వధింప నెం
చి రణముఖంబున న్నిలిచి శ్వేతహయుం గనుపించు వారికిం
బరిమితి లేనివిత్త మిడఁ బల్కిన వాఁ డిటు చావ నయ్యెనే. 299

సీ. కొదమసింగము లేటికొదమతలం బలె,రాధేయుతల నేల రాల్చి తట్టె
నక్కలుం గుక్కలు నమలి యీడ్చుటకు నై,వృషలసంభవుమేను పృథ్వీ బడెనె
ఫాల్గునుం జంపక పదధావనము నేయ, ననుబాస చెల్లించుకొనక తెగెనె
కురుసభలో నాఁడు గరిత నాడినదాన, ఫలముగా రణభూమి బడలువడెనె

తే. షండతిల లని మనల నాసభ హసించు,నతఁ డవని నేన శూరుఁడ ననెడు నాతఁ
డిపుడు మన కిన్నిపాట్లకు హేతు నయిన,యతఁడు కడతేరిపో విన నయితి నటవె. 301

తే. కుండలోల్లసితం బయి గొనబుమీఱు, కర్ణమస్తక మిలఁ బడఁ గాంచి యున్న
ధార్తరాష్ట్రునిచేతులు దఱిగివైచి,నట్లు గాకుండు నఁటె వాని కట్టియెడల. 301

చ. అకలుషకీర్తి కీర్తితమహాప్రతిభూరిసంప్రభూతముఁ
నికృతిసమీరణేరితము నిశ్చలముఁ హృదయస్థితంబు నై
సకలశరీరముఁ వెలుఁగ సల్పెడువహ్నిని గర్ణుఁ డీల్గె నఁ
ప్రకటితవాగ్బలం బిపుడు పర్వఁగఁ జేయుచు నార్పిపుచ్చుమా. 302

తే. ఖలుఁడు కర్ణుండు దెగె ననుపలుకు లీవు,వినిచితేనియుఁ జెవులార వినియు నాఁడు
వృత్రవధ యైనవెనుక దేవేంద్రుఁ డెట్లు, సంతసించెనొ నే నట్లు సంతసింతు. 303

వ. అనిన శంకించుచు నయ్యజాతశత్రునకుఁ బురుహూతపుత్రుం డి ట్లనియె. 304

—కర్ణుండు బ్రదికి యుండె నని యర్జునుఁ డన్న కెటింగింపుట—

శా. ఏ సంశప్తకసేనతోఁ బెనఁగుచో నేపారి భూపాలసే
నాసందోహముతో నెదుర్కొని ధనుర్నాదంబు రోదోంతర
వ్యాసంగంబును బొంద ద్రోణతనయుం డాశీవిషాభాశుగ
వ్రాసాసి ద్రుఘణాదిసాధనములఁ బాధించెఁ గ్రోధించుచున్. 305

స్రగ్ధ. ఏ నాసేనాసమూహావృతుఁడ నయి వడిఁ హెచ్చునేనూఁతేరుల్
బీనుంగుం బెంట లై పో బృథులశరములఁ బేర్మిఁ బెల్లార్చుచుండఁ
దా నెంతే నల్గి నేత్రాంతముల మిడుగుఱుల్ తద్దయుఁ రాల నాగ్నే
యూనేకానూనబాణాహతుల హరిని న న్నాని నోనేసె నీశా. 306

సీ. మండలీకృతకార్ముకుం డయి సవ్యాప,సవ్యనుల్ తెలియని చందమునను
సంధానమోక్షాదిసమయవిభాగంబు, లేనట్లు గాలాబ్ద మై ననంగ
నాతఁ డాకర్ణపూర్ణాయతవిప్రముక్తాస్తగాసార మవ్యాహతముగ
నడరించి ముంచె మ మ్మవి యెన్మిదేసియె, ఘ్నన నెన్మిదినూర్ల కయ్యె బంట్లు.
తే. వాని నన్నింటినే మేఘపటలములను, మారుతముఁ బోలెఁ దెఱలింప మండిపడుచు
నన్ను నీహరి నైదైదు నారసములఁబంచిట్టు నొప్పించె నెల్లరు పిచ్చలింప. 307
తే. వజ్రకల్పము లయిన ముప్పదిశరమ్ము, లపుడు నే వాని మేనునయందు నాట
నేదు వెఱిఁగినచందాన నేర్పుఁ యతఁ, డంగముల నెత్రు గక్కంగ నార్తుఁ డగుచు.
వ. వెన్నిచ్చి సూతపుత్రరథానీకంబునం జొచ్చె న ట్లతండు కాందిశీకుం డయినంతఁ
గౌరవానీకంబు లెల్లం గలంగి తొలంగిపోవు చున్నం గని రాధేయుం డేబండ్రురథిక
వరులతోడం గసిమసంగి నన్ను మార్కొన వే నయ్యేబండ్రం బరిమార్చి కర్ణుం
గ్రేడించి నిన్నుం జూడ వచ్చితి నాకర్ణింపుము. 309
తో. సింగంబుం గనుఁ గొన్న లేళ్ళపగిదిఁ జెల్వేది యస్మద్బలం
బంగాధీశ్వరుబాతి కగ్గ మయి ధర్మాసక్తిమై బాతిపో
వం గాంక్షింపక పోరుచున్నతఱి న వ్వైకర్తనుం డేడునూ
ర్లం గెకొంచు వధించె వీరవరుల బ్రత్యక్షరక్షక్రియ. 310
ఉ. డయ్యక క్రుయ్య కాతఁడు గడంక నెసంగుచు నుగ్రమూర్తి యై
వ్రయ్యలుగా బలంగముల వ్రాల్చుచు నుండుటఁ జూచి నీవు ము
న్నొయ్యన ద్రౌణితో నలసి యుండియు మెండియు వీని చూడ్కి కై
కయ్యము సేయుచుం దొలఁగి కాల్నడ కాట యెఱింగి వచ్చితిఁ. 311
క. అకడ నిప్పుడు కర్ణుని, వీక న్మార్కొనుచు గెలుచువీరుఁ డొకరుఁడున్
లేకుండె స్వర్గదీక్షితు, లై కడఁగి ప్రభద్రకవరు లని కైరి నృపా. 312
వ. నే నిప్పుడ పోయి సాత్యకిధృష్టద్యుమ్నులు చక్రరక్షకులుగా యుధామన్యూత్త
మౌజసులు పృష్ఠరక్షకులుగా నేపు సూపి సూతనందనునితో నాస్కందంబు
గావించి పుత్రమిత్రపరివారసమేతంబుగా వానిం జెగటార్చెద నట్లు కానినాఁడు

సద్గతికిం దప్పినవాఁడ నగుదు నిది యెల్ల నుల్లంబు ఫుల్లమివ నీవునుం జూడరా ననుగ్రహింపు మిప్ప డట భీమసేనుం డొక్కరుండ యక్కురువీరులతోఁ బోరుచున్నవాఁడు నే నిటఁ దడయం దగ దంపిపుచ్చు మనిన విని యుధిష్ఠిరుండు రాధేయుండు బ్రదికి యెండె నని యెఱింగి తదీయశరాభిహతస్వగాత్రుం డగుటంజేసి మెత్తంబడనిచిత్తంబునఁదత్తఱిల్లుచు సుత్రానుపుత్రుని దిక్కుమొగంబై యిట్లనియె. 313

—ధర్మరాజు కర్ణుండు బ్రదికి యున్నవాఁ డని విని యుగ్గునుం గినిసి పలుకుట—

చ. కటకట నేనలెల్లఁ గలగం గనుఁగొం చభిమానమానముల్
దిటముఁ దొలంగి కర్ణుని వధింపగఁ జాలక వానిబీతునం
దటుకునఁ బాఱివత్తె ప్రధనంబునఁ బావని నొంటిఁ బెట్టి నీ
కిటు తగునయ్య కుంతికొడు కింత నికృష్టపుచెడ్డు కర్హుఁడే. 314

ఉ. ద్వైతవనంబునం దటులు దబ్బరగా నొకరుండ నే ననిఁ
సూతసుతున్ జయింతు ననిసూరెలవారు వినంగ సత్యవి
ఖ్యాతిఁ బొనర్చి యిప్ప డిటు కర్ణభయంబునఁజేసి పాతి రా
నీతియె భూతలంబునను నిన్వని నవ్వనివార లుందురే. 315

క. నాఁ డట్లు బొసనేయని, వాఁడవయే నేను గౌరవవిరోధమునం
బోడిమి యిట్లు చెఱచుకొను, వాఁడను గా కుదుగాదె వలసినరీతిఁ. 316

తే. సాతిఁ జంపుదు నని బొస సలిపి యట్లు,శత్రుమధ్యమునకు దెచ్చి సకలజనులు
నవ్వ న న్నిట్లు చేసితి విద్విధంబు,పయిపయికి నెత్తి యిల వైచు పగిది గాదె. 317

ఉ. భూరిపరాక్రమక్రమము పొంపిరివోఁ దగు నీకతంబునం
గోరిక లెల్లఁ దీరు సనుకొంటిమి కంటిమి సన్నమిత్తముల్
బూరుపుపూవు వోలె వృథవోయె న దంతయు నిట్టి నిష్ఫలా
చారపరాయణుండ వయి సాల్వడిపో దని యొచ మక్కటా. 318

తే. ఎఱుచి గప్పినగాలము తెఱఁగునఁ బర,మాన్నమున మెత్తిన గరళం బట్లురాజ్య
రూపమగుననర్థము మాకుఁజూపి తిట్లు,నిన్ను నే మన వచ్చునో నే నెఱుంగ. 319

తే. కాలమున విత్తి ఫలము నాకాంక్ష సేయు,నట్లు లీపదుమూఁడేండ్లు నిట్టి నీవు
మేలు నేతను నడియాస మెలఁగు మమ్ము, నిరయమునముంచి తేమందు నిన్నుఁ బార్థ.

సీ. ఖాండవదహనంబు గారణంబుగ వీఁడు,బర్హిర్ముఖుల నొంచి ప్రతిభఁ గాంచు
నింద్రపరాక్రముఁ డితఁడు మద్రకళింగ,కౌరవముఖ్యులఁ గండడంచు
వీనిమించిన మేటి విలుకాఁ డిలం గల్గఁ, బోఁ డెవ్వఁడును వీని పురుడు రాఁడు

విద్యలన్నియు నేర్చు వీని వశంబున,భూతజాలము లెల్లఁ బొదలు చుండుఁ
తే. గాంతిఁ జంద్రుని జవమునం గాడ్పు స్థైర్య,మునను మేరువు తుమ తుమ ధనమున ధన
దునిబలంబున హరి శౌర్యమున బిడౌజు, భూరితేజమునఁ సూర్యుఁ బోలు నితఁడు.
క. అరుల వధించెడువిష్ణువు, కరణిం దనవారి కెల్లఁ గలిగించు జయం
బరయంగ నీకుమారుఁడు, కురువంశోద్ధారకుండు కుంతీ వింటే. 321
మ. అని నీవుట్టినయేడునాళ్ళపుడు సర్వారణ్యవాసుల్ మునుల్
వినఁ బల్కిఁ శతశృంగపర్వతమునఁ బిన్వాకు తత్పర్వముఁ
వినివృత్తం బయి పోయె దేవమునులుఁ దేవళ్ళనుం బొంకి రి
ట్లని నీ వావృషభీతి కా కొఱుఁగ లేనైతిం గదా తమ్ముఁడా. 322
సీ. విశ్వకర్మవినిర్మితైశ్వరవాహము, వాడివత్తలు గానివాహనములు
కపిరాట్సమావృతకాంచనధ్వజమును, హేమపట్టావనద్ధోద్ధతిష్ఠ
ముచ్చిత్రితాశ్మమాత్రోత్తమగాండీవ, మక్షయతూణీర మస్త్రశస్త్ర
సముదయంబును గల్గి సర్వేశ్వరుఁడు రథ,సారథి యై నిన్నుఁ జేరి యుండ
తే. సూతజుని కోడి పెఱికివై బీతుఁ జెంది,కలవరంపడి కల నీగి వలియఁ బాఱు
దెంచి తిల్లుల్ల మము దేవురించి కొనఁగఁ,జేసితివి బంధు మిత్రులు చెల్ల నగుట. 323
మ. కలరాజ్యం బది యోయి సౌఖ్యమునకుం గాకున్నమ మ్మిట్లు చి
క్కులపా లేసితి నీనిమిత్తమునఁ బెక్కు ల్వచ్చె ని ట్లియ్యగా
ధలయార్ధిం బడి కుందుచుందు మిది సిద్ధం బయ్యె యుద్ధంబునం
గలగం బాఱుట రాజధర్మ మని యూకాంక్షించి తీ వయ్యయో. 324
చ. సమరమునందుఁ గర్ణునకుఁ జాలనిచందమ యేని గాండివ
బమరగఁ జేసి కేశవున కారథచోదన మీ వొనర్పఁ జి
త్తము వొనరింప గాదఁటె యితం డతని న్వాఁడి దాఁకి వజ్ర వ
జ్రమునను వృత్రునిం బలెను జర్జరితం బొనరింప కుండునే. 325
క. కాకున్న లోకమంటుఁ, నీకంటె మ తెవ్వఁ డైన నృపతికి దీనిం
గైకొనగం జేసితివే, నాకర్ణు నొకింతలోన నతఁడు దునుమఁడే. 326
తే. కొడుక వై నీవు మాకుంతికడుపునందుఁ, బడక యుంటయ తగు నెట్లొ పడితయేని
పంచమం బగునెలన యప్పాడుచూలు,వీడి దిగఁ బడెనే నింత మూఁడు గద. 327
క. నీ! నీగాండీవము నీ!, నీ! నీసుచిదత్త రథము నీ! నీశరముల్

నీ! నీకపికేతువు నీ!, నీ! నీభుజవీర్య మెల్లఁ జెడె వ్యర్థములై. 328

వ. అని పరుషంబుగం బలికినపలుకుల కలుక వొడమఁ గర్వ్వడి వడివడి నడిదంబు పెటికొనినం గని వనజాక్షుం డతనికోపం బుపలక్షించి యి ట్లనియె. 329

—అర్జునుండు ధర్మరాజుపైఁ గత్తిగొనియఁ గృష్ణుండు నివారింపుట—

ఉ. ఏ మిది కేల వాలు గొన నేటికి వచ్చె నపత్ను లిచ్చటం
దామరతంపరై పడెడుదారియు నారయ మందుదగ్గఁడై
భీముఁడు కౌరవావళిని బిట్టడచె న్మన మీమహీపతి
క్షేమ మెఱింగి పో నిటకుఁ జేరితి మీతఁడు లెస్స యుండెఁ బో. 330

సీ. నంతోషమున కిది సమయమై యుండంగ, మోహకార్యమునకు మొనయు దేల
చిత్తవిభ్రమ మేమొ చెర్వ నెంచితి వేనొ, కత్తి వట్టుటకును గత మ దేమొ
నీచెయిషని నేమి దాచక చెప్పుము, నాపుమనరుఁ డన్నఁ గావఁ గనుచుఁ
బ్రాణమునా టోఁచుఁ దామసంబున వనజాక్షునివంక మో పుగుచుఁ బలికె

తే. నితరులకు నాదుగాండివ మిచ్చివేయు, మనుచు నెవ్వఁడు ననుఁ బల్కు-నతనిశిరము
వ్రయ్య నేయును నని నేను బ్రతిన వట్టి,యున్న వాఁడను నాలోన మున్న వించె.331

ఉ. ఈవు వినంగ నీతఁ డిపు డిట్టులు బెట్టిద మాడె గాండివం
బావలఁ బెట్టుమంచుఁ వినినంత సహింపనినాఁడనై స్రుతి
జ్ఞావిధి సక్క-వెట్టుకొన సజ్జనుఁ డైనను వీనిఁ జంప గా
భావము చేసి ఖడ్గమును బట్టితి నిట్లు త్రిలోకవల్లభా. 332

ఆ. చంపి వీని నేను సత్యప్రతిజ్ఞుఁడ,నయి యసత్యభీతి నవలఁ ద్రోచి
విజ్వరుండ నగుచు వెలసిన నిట్టిచో, నేమి తలఁచుచుంటి వీవు దేవ. 333

చ. జగము గతాగతార్థములు సర్వమెఱుంగుదు వీవ యిప్ప డె
ట్లగు నని తోఁచి చెప్పటకు నయ్యెద వట్లు పొనర్ప నెంచెదఁ
దగఁ గరుణింపవే యనినఁ దామరసేక్షణుఁ డాక్షణంబునఁ
దగిలి హిహీహిహీ యనుచు నవ్వి నరుం గని రోసి యి ట్లనున్. 334

ఆ. అదనుదప్పి నీదునడచిపాటునఁ జేసి,యే నెఱింగికొంటి నిపుడు నీవు
వృద్ధసేవ చేసి యెఱుఁగ వెన్నఁ డని, యెఱింగియున్న నిప్ప డిట్టు లగుదె. 335

చ. అడఁచిడడండు నీవలె నొకప్పుడు నేనియు ధర్మతత్త్వపుం
గడిమి నెఱింగినట్టికృతి కార్య మకార్య మెఱుంగకుండు నె
వ్వఁడు పురషాధముం డనఁగ వచ్చును వానిని ధర్మవేత్త లై

నిదుచనువారినిశ్చయము నీ వినుమంత యెఱుఁగ వెన్నఁగఁ. 336

సీ. నిఖలకార్యాకార్యనిశ్చయ మెఱుఁగని,వాఁడు నీవలె మోహవశుఁడు సూవె
శ్రుతము లేకుండినఁ జొప్పడ నేర దా,ధర్మసూక్ష్మజ్ఞానతత్త్వ మెల్ల
నెఱుఁగ వీ వాతత్త్వ మెఱిఁగిన సత్యము,నడపు యహింసను ఁ ం ను ఁ
ధార్మికుం డగువాఁడు తలఁకు నెప్పుడు ప్రాణిహింసకు నీ వింత యెఱుఁగ వైతి

తే. వ్రత మెదేని మానిన మానవచ్చు గాని,ధర నహింసావ్రతము మానఁ దగదు సర్వ
మునకునదిపెద్దయగుఁజు వ్వెయనృత మైనఁ,జెప్ప నగుఁ గాని పరహింస చేయరాదఁ.

తే. ప్రాకృతుం డగుననన్యునిఁగిది నీవు,సత్యమును గాచుఁబొంకె విజ్ఞానఘనుఁడు
జ్యేష్ఠుఁడుఁ శ్రేష్ఠుఁడుఁ భ్రాతృశేఖరుఁడు,ధార్మికుఁడు రాజితఁడు వీనిఁదగునె చంప.

వ. మఱియు నయుష్యమానుండును బరాఙ్ముఖుండును బొఱువాఁడును శరణంబు నొంది
నవాఁడును గేలు మోడ్చినవాఁడును బ్రసన్నుండును బ్రమత్తుండు నగువాఁడు
శత్రు వైనం జంపుట ధర్మశథంబు గా దని చెప్పచుండ ధర్మావతారుం డగునీగు
రునిం ధర్మరాజు జంపుట ధర్మం బె ట్లగు నాకర్ణింపుము. 349

ఆ. పట్టినాఁట నీవు పట్టినవ్రతమును, జెల్లఁ జేయనలయు నుల్ల మెనఁగ
నింతలేసి పనుల కీవు దొడంగుట,పూర్వ్య మనుట కింతమాత్ర మేల. 340

వ. నీప్రియంబు గోరి భీష్ముండును యుధిష్ఠిరుండును విదురుండును గుంతియు నెఱింగించి
నట్లు నేనును నీకు ధర్మరహస్యంబు తెఱం గెఱింగించెద నాకర్ణింపుము. 341

క. సత్యమ పలుకన తగియెఁ, సత్యమునకు మించి యొకఁడు జన దల్లినన్
నిత్యమును సత్య మొప్ప ద,సత్యంబును నొప్పచుండు సమయములందుఁ. 342

తే. ఋతము కొన్నియెడల ఋతి నసత్యం బయి,పాతకంబులందుఁ బొఱు వైచు
నసత్య మరయఁ గొన్నియవసరంబుల ఋత,మగుచుఁ బుణ్యమందు నదుకఁ జేయు.

ఆ. పరిణయంబునందుఁ బ్రాణాత్యయమునందు,సర్వధనవినాశసమయమందు
బ్రాహ్మణార్థమందు రతిసంప్రయోగమునందు బొంకి పాప మొంద డెపుడు 344

వ. ఇట్లు సత్యాసత్యంబులతత్త్వ మెఱింగి కాలోచితంబుగం బ్రవర్తించువాఁ డుత్తమ
గతిం బొందుఁ గృతఘ్నుం డగుపురుషుండును గొన్నియెడల దారుణకర్మం బొనర్చి
యంధవధంబు చేసినబలాకునట్లు పుణ్యంబు నొందు నపండితుం డగుధర్మకాముండు
ధర్మసూక్ష్మం బెఱుంగఁ జాలక కౌశికునిచందంబున నిరయంబు నొందు ననిన వర్ధ
నుం డాబలాకకౌశికులకథ లెట్టివి చెప్ప మనినఁగృష్ణుండు నెండియు నిట్లనియె.345

సీ. మున్ను బలాకనాముఁడు వ్యాధుఁ డొక్కఁడు, ధర్మపరుం డయి తనరుచుండు

నతఁడు కుటుంబయాత్రార్థమ మృగముల, వధియించు నిచ్చలు వనములందు
వృద్ధులౌమాతరపితరుల నితరసం,శ్రితులను బోషించు సతతభక్తి
సత్యవాది స్వధర్మనిత్యనిరతుఁ డన,సూయకుఁ డగునాతఁ డేయెడలను

తే. మృగయఁ దిరుగుచు నొకనాఁడు మృగమునెందుఁ,బొందఁజాలకనలుగడబోయవెదకి
కొనుచు నొకచోట నీరానుగ్రుడ్డిమెకము, గాంచి చా నేసె దానినిఁ గాండసమితి.

వ. భ్రూణనేత్రం బగునాశ్వాపదంబు భూపదంబునం బడినంత నంతరిక్షంబునుండి పుష్పవర్షంబు గురిసె నప్సరోనృత్యంబును గంధర్వగానంబును నానందం బొసఁగ దివ్యయానం బరుదెంచి మృగవ్యాధునిం గొని స్వర్గంబునకు నిర్గమించె వినుమాశ్వాపదంబు. 347

క. అది తొల్లి యెల్లభూతము, లదవదపడి త్రెళ్ళునట్లు లర్థించి తపం
బొదవింప నజుఁడు కినుకం, బొదవించె జీకుపులిగఁ బుట్టం దానిన్. 348

వ. అప్పాపశ్వుం జంపుటంజేసి హింసాపరుం డయ్యు మృగావ్యాధుండు స్వర్గంబునకు నిర్గమించె నింకఁ గౌశికునిచరిత్రంబు చెప్పెద వినుము. 349

సీ. కలఁడు కౌశికుఁ డనుఘనతపస్వి యొకండు, సత్యంబ పలికెడిసన్నవాఁడు
నదిసంగమగ్రామపదముచేరువఁ దప, మున్నయమ్మునికడ కొక్కనాఁడు
దస్యుభయార్తులై తత్తటిల్లుచుఁ గొంద, అరుదెంచి డాఁగి రయ్యడలు గీఱి
నంతఁ జెక్కలికాంప్ర నరయుచు నట వచ్చి, పెరుమరు లెరిదైరి పెలుపు మనిరి

తే. సత్యమే వల్కుకౌశికసంయమీంద్రుఁ, డనృతవాదభయంబున నల్లపొదల
నొదిగి రని చెప్పుటయు దొంగ లదయు లగుచు,వారలం బట్టిచంపితద్వసువుఁగొనిరి.

వ. అక్కారణంబున నక్కౌశికుండు సత్యంబ పలికినను ధర్మసూక్ష్మం బెఱుంగమిం జేసి నిరయంబులం బొందెఁ గావున నేవాఁడును ధర్మవిభాగంబు చేసి హింసారూపంబు గాని కార్యంబు ప్రవర్తిల్లఁ జేయ వలయు వృద్ధసేవం గాని ధర్మసూక్ష్మం బెఱుంగుట దుర్లభంబు దుష్కరంబగునట్టిపరమజ్ఞానంబు కేవలశుష్కతర్కంబున నిర్ణయింతు మన రాదు ధర్మప్రవచనంబంతయు భూతప్రభవార్థ మేఱుపడినది గాని మఱి యొక్కటి కా దహింసయే పరమధర్మంబు భూతధారణమ్మునం జేసియే ధర్మనామమ్ము సార్థకం బయ్యె నాకర్ణింపుము. 351

ఉ. ధారణయుక్తమై తనరు ధర్మమునం దలరారువార లీ
ధారణి భూతకోటుల నెదఁ దయఁజూచుచు సత్యవాచకో
చ్చారణ మాచరించుటయొ సన్నకసన్నగ బొంకివేయుటో

యూరక చూచుచుంటగా సమయోచితరీతి నొనర్పఁగాఁ దగున్. 352

క. భూతద్రోహము పాసఁ గెడు,నాతఁడె సత్యం బసత్యమై యెప్పనికిం
బాతకమున్నకై కష్టము, లాతతగతిఁ గూర్చు నట్టి దగు నెమ్యోడలన్. 353

ఉ. మ్రుచ్చులచేతఁ జిక్కి-కొని ముక్తికిమార్గము లేమి నెట్టు లే
నచ్చగఁ జెప్పి యొట్టని యనంతర మందటు సేయకున్నచో
నొచ్చెము లేదు లే దనృత మెందగ రా దొకపాతకంబు ని
ట్లచ్చల మైనధర్మసథ మాగయఁగా దగు సత్యవాదికిన్. 354

తే. సమయయనఁజేసి పాపు లౌజనులకు ధన, మిత్తు మనియును బిమ్మట నీయరాదు
దాన మయ్యది పీడించు దాత నెప్ప, డనృతదోషము లే దట్టియవసరముల. 355

క. అంతయు వింటి యధావిధి, కింతయు నెడ లేని ధర్మ మెటు లెంతువు నీ
స్వాంతమున ధర్మజమహీ,కాంతుని వధ్యునిఁగఁ జెప్పఁ గలవో యింకన్. 356

వ. అనిన నశ్వత్థాము డన్యుతున కి ట్లనియె. 357

సీ. ప్రాజ్ఞుండ వగునీవు ప్రజ్ఞాబలంబున, హిత ముపదేశించి యెఱుఁగ నాకు
నీవె తల్లివి తండ్రి వీవె ది క్కీ-వె ప,రాయణం బవు జగత్త్రయమునందు
నీ వెఱుంగనియర్థ మింతయు లే దెల్ల, ధర్మతత్త్వము నిన్నుఁ దవిలి యుండు
నీధర్మనందనుఁ డిపు డవధ్యుం డని, తెలిసికొంటిని నీకుఁ దెలిసె వ్రతము

తే. పరులకుఁ గాండివం బీయఁ బలుక నేను, దూవరక యన్న భీముండు చావ నేయ
బ్రతిన వట్టితి మది భంగగతికిఁ బోక,యుండెడునుపాయ మూహింపు మోమహాత్మ.

చ. ప్రతినకుఁ బోల ధర్మజుఁడు పల్కెను నీవు వినంగ నందునన్
వ్రత మని యొండు చూడ కొకవాసిగఁ జేసితి నేని నేను నీ
క్షితిపయి నల్పకాలమును జీవనమున్ ధరియింప నోమహా
మతి! బ్రదికింపవే ప్రతినమార్గము దప్పకయుండ నగ్రజుఁ.

వ. అనిన వాసుదేవుండు వాసవి కి ట్లనియె. 360

ఉ. ఆలమునందు సూతసుతుఁ నాశుగసంతతి కెంతయేనియున్
సోలి యితండు జాలిఁబడి సొంపతి యుండినవాఁడు గావునన్
మూలనికర్ణునిం దెలిసి కోపము తాపము నేఁడ జిత్త మీ
లీల వచించెఁ గాని నిను లేకి యటంటకుఁ గాదు వింటివే.

ఆ. కర్ణుఁ డొకఁడు మూలఁ గౌరవు లెల్లరుఁ, మూలుదు రనుబుద్ధి మూఢ నీర
ణమను జూదమందు నమరుకర్ణపణంబు, గెలిచికొనమి నిట్లు పలికెఁ గాదె.

—అర్జునుండు పరిక్షిద్భగంబు గాకుండఁగృష్ణనిపంపునధర్మరాజుంగూడినాఁటు—

క. అది గావున ధర్మజునిఁ, గదమద మొనరింపఁ బూనఁ జనునే నీకున్
దుది నీదుప్రతినసెల్లను, మదినేయఁగ వలయు నెఱుఁగుమా తద్విధమున్. 363

తే. మాననార్హుఁ డై యత్తముఁ డైనజనుఁడు, జగతి నవమానమును బొంది చాకచచ్చి
నట్టిఁ డగు నని తగ నధర్వాంగిర సను,శ్రుతివచించు నెఱుంగుదే శూరవర్య. 364

ఉ. నీవును భీముఁడుం గవలు నిచ్చలు భక్తి భజించుచున్ మహా
భావుని ధర్మనందనుని బాల్యమునుండియు గౌరవింతు రి
ట్లీ వవమానముం గలుగ నిట్టిఁడ వంచును జెంద నాఁడు మీ
భూవరుఁ డందునన్ మృతునిఁ బోలినవాఁ డగు నీవ చోహితిన్. 365

తే. ఇట్లు చేసితివేఁ జంప కితనిఁ జంపి,నట్టిఁ డగుదువు చెల్లు నీకైన ప్రతిన
యవల ఱమియింపు మరుచుఁ బాదాభివంద,నమ్ముసాంత్వవాక్యమ్ము నొనర్పనొప్ప. 366

వ. ఇట్టు లైనం గార్యంబు సెడదు ప్రాజ్ఞుఁ డైనమీయన్నయు ధర్మం బపేక్షించి
నిన్నుఁ గినియంబో డవ్వల ననృతంబునుండియు భాతృనధంబునుండియు ముక్తుండ
వైననీవు గర్ణుం జంపు మనిన నోఁ గాతి మని శ్వేతవాహనుండు తద్వచనంబు
ప్రశంసించుచు ధర్మరాజుదిక్కు మొగంబై యనుక్తపూర్వంబు లగుప్రల్లదంబులు
సంధిల్ల ని ట్లనియె. 367

శా. అక్షీణోగ్రగదాభిఘాతములఁ బ్రత్యక్షాంతకుండో యనఁ
రూఢప్రక్రియ సర్వసైన్యసమితిన్ నుగ్గాడుచు న్నిల్చి హా
ర్యఁడుం భూమృగకోటినిం బలెను దెల్లం జేయుభీముండు న
న్నాక్షేపించినఁ జెల్లుఁ గాని పెర కెట్లాడంగనుం జెల్లునే. 368

ఉ. క్షత్రియధర్మముఁ విడిచి కయ్యపునేలకుఁ గ్రోశమాత్రమం
దాత్రము నొందుచుఁ నిలిచి నట్టిఁడ వై ద్విజనట్లు వాగ్బలం
బే త్రప లేక పూనుకొని యిట్లు ననుం దెగనాడుదానికిం
బాత్రుఁడ వీవు కా వనుచుఁ బల్కెద బాహుబలంబుపెంపునన్. 369

సీ. నే దారపుత్రుల నే కాదు నాజీవితమును నీ కర్పించి ప్రమనుఁడ నయి
నీప్రీతి గావింప నే యుంటి నట్టిన, న్నీరీతి నోనాడ నీకుఁ దగదు
నీపలననుఖంబు నే నెఱుంగ నొకింత, నీకుఁ గాఁ బెక్కండ్ర నేఁ దునిమితి
నెక్కి ద్రోవదితల్ప మి ట్లాడినం జెల్ల, దీవు చేసినదింత యేని లేదు

తే. మునుద్రుపదపుత్రు నిడికొని ఘనుని గురుపి,తావహుని నీప్రీతికై ధరణిఁ గూల

నేసితి నిఁ కెన్నో చేసితి నెట్టులైన, నీవు మెచ్చవు దూషింతు వేమి చెప్ప. 370

మ. సహదేవుం డిది సర్వనింద్య మనుచుం బాటించుచుం జెప్పినఁ
గ్రహయాళుండవు గాక జూద మది వేడ్కఁ జేసి సర్వస్వముఁ
దహనజ్వాలల వైచి కష్టములకుం దార్కొల్పి మమ్మెల్లరఁ
సహజప్రేమ భజించుచున్న మిపులఁ శాసింతు తీవ్రోక్తులఁ. 371

ఆ. ఓల మాన గొనమి నాలంబున న్మేము,మడమ దిరుగకుండ నడరి పోరు
చున్నఁ దూల నాఁడుచున్న వాఁడవు నీ విఁ, కింతకన్నఁ గష్ట మేది గలదు. 372

శా. నీదోషంబున నైనసంగరమునఁ నే నీప్రియం బెంచి నా
నాదేశాధిపులఁ వధించి ధరకుఁ బల్యర్పిణం బిచ్చితిఁ
గాదం చింతయుఁ జింత నేయ నయితిఁ గష్టంబు పాలైతి నీ
ప్రాదుర్భావమె సర్వనాశమునకున్ బ్రాలంబ మయ్యెం గటా. 373

ఆ. అడచిపడక యుండు మంతయుఁ జూచుచు, నిమ్ము పడినవార లెప్పఁడేని
వాక్ప్రహారములను బడుటకుఁ గాఁ బోరు, కినుకఁ బెనిచి నేఁగఁ గొనుట తగను.

—అర్జునుండన్నయంతటికృష్ణునిపంపున నాత్మనగరంబుగాఁ దన్నుందానగ్రహించుకొనుట—

వ. అని యిట్లు భీభత్సుండు రూక్షోక్తిరంబులం బలికియు ధర్మభీరుండు గావున నిమ నస్కుండై గురుతిరస్కారంబునంజేసి తనకు మహాపాపంబు దాపరించె నని పశ్చా త్తాపంబునం దపించి నిట్టూర్పు నిగిడించుచు వాలు వెఱకుచున్నం గని వాసు దేవుం డిది యేమికార్యంబు కరవాలం బెత్తుచుంటి వని యడిగిన నుడుగనిదుఃఖం బున నతం డన్న దూషితదోషంబు వోఁ బ్రాయశ్చిత్తంబుగఁ బలం గోసికొన నిశ్చయించితి నన విని జనార్దనుండు వెండియు. 375

ఉ. నీ వని ధర్మరాజు నిటు నిందితుఁ జేసినమాత్ర నోపలే
కీవిధి నాత్మహత్య యని యేనియుఁ జూడక గొంతుఁ గోసికో
నీవు దలంచె దిట్లు బుధు లెవ్వరు నేయరు వీనికుత్తుకం
బోవఁగఁ జేసితే నెటులు వోవుదువో కద శ్వేతవాహనా. 376

వ. ధర్మసూక్ష్మంబు దురవగాహం బది వృద్ధోపసేవనంబునం గాని నేకూర దని మున్న చెప్పియుంటి నీ విపుడు ధర్మవిచారంబు నేయ కాత్మహత్యకుం బొడంగి తిది భ్రాతృవధపాతకంబునకుం దక్కువ కాదు కావున నే నింత విచారించి నీ కొక్క యుపాయంబు సెప్పెద నట్లు నేయుము నీ విపు డితనిసమక్షంబున నాత్మప్రశంస చేసికొను మది మరణతుల్యంబై నీగొవరెల్లం దీర్చు ననిన నతం డట్లకాక యని

ధనుష్టంకారంబు నేయుచు ధర్మరాజుదిక్కు మొగంబై మొగంబు బిగియఁ బెట్టి
కొని యి ట్లనియెఁ 377

సీ. త్రిపురాంతకుఁడు తక్క నిపుడు నాసరి వచ్చు,నొండొక్క ధానుష్కుఁ డుండఁ బోఁడు
నే నమ్మహా దేవునానతి నింతలో, జగ మెల్ల నీఱు గా సలుపఁ గలను
దిగ్విజయము చేసి తెచ్చి నాయిచ్చిన, సొమ్మున రాజసూయ మొనర్చి
తీ వోలగంబుండు నిద్ధసభయు నాదు,నోజోగరిమఁ గాదె యొజవె నీకు

తే. నేను శరశరాసనములు పూని నిలువ,నెదిరి నిలఁ జాలు జో దొక్కఁ డొదవఁ బోఁడు
ప్రాచ్యులును దాక్షిణాత్యు లుదీచ్యులును,బ్రతీచ్యులునునాదు బాతికిఁ దెఱలఁబడ రె. 378

ఆ. మిగు లొ కింత గాఁగఁ దెగియె సంశప్తక,సృంజ యులెల్ల దేవవాహినికిని
వంతు వచ్చు శత్రువార మాతయు నాదు,వలనఁ దెగి ధరిత్రిఁ బడియెఁ గంటె. 379

ప. అని యవ్వలమొగం బై. 380

శా. విల్లుం బట్టినవారి నెల్ల సమరోర్వి న్నామహాస్త్రప్రభా
వోల్లాసంబునఁ ద్రెళ్ళనేయుటకు నే నున్నాఁడ నోకృష్ణ! నీ
విల్లిగ్గుల్ గొనకుండ వేగమునఁ దే రేగింపు మక్కర్ణునిం
ద్రెళ్లం జేయుదు నొక్క వ్రేల్మిడిన యీదీనుండు మే లౌనన్. 381

ఆ. నేఁడు రాధ గాని నిర్మలచారిత్ర, కుంతిగాని కొడుకుఁ గూలఁ జాలి
నొంద కుండ రిట్లు పొందఁ జేయకయుండ, బొందళంబు విడువ కుందు నేను. 382

వ. అని సత్యప్రతిజ్ఞం జేసియు శ్రీ డి స్రీడాభరంబున శిరంబు వాంచి కరంబులం గల
గాండివాదిసాధనంబు లవలం బెట్టి మోక్షగేలు ఫలంబునం గీలించి నమస్కరిం
చుచు ని ట్లనియె. 383

ఉ. నే నిదె నీపదంబులకు నిర్భరభక్తి నమస్కరించెదం
గాననికాలపుంగడిమిఁ గల్గిన నావచనప్రసక్తికిం
బూనక కిన్క న్న గరుణ పొంపిరివోవఁ బ్రసాదదృష్టి సం
ధానము గాఁగఁ జూడు మని తత్పదయుగ్మముఁ బట్టి నెట్టనన్. 384

క. నను వేఱుగాఁ దలంపక, మనమున నైరించి యెల్ల మనుపుమ నాయీ
తనవున బ్రాణము నీస్రియ,మునకే యని సత్యవచనమును బూనరింతున్. 385

క. అని భీమసేనుఁ డొక్కఁడ, పెనఁగెడు తద్భరకు కొంత వేడెత్తింపం
బనుపుము కరుణామతివై, యన జనపతి పాన్పు డిగ్గి యను న్నమతిన్. 386

సీ. నాయవివేకంబునన మీకు నిట్లు ఘో,రవ్యసనంబు సంప్రాప్త మయ్యె

నది యట్లుగానఁ గులాంతకుండును వ్యస,నాభిరతుండు నత్యగమపురుషుఁ
డగునాదుశిరము శాతాసిధారం దెగ, నేయు మేటికి దయ యిట్లు గలుగఁ
గాదంటివే నిష్ఠ కాన కేగెద మద్వ్యహీనుండవై సుఖియింపు మీవు
తే. క్లీబుఁ డగునాకు నీరాజ్య కృత్యమేల,నీపరుషవాక్యములు విన నేను జాల
గాడ్పుపట్టికి రాజ్యంబు గట్టు మేను, గలుగ నది తప్ప గాన నే గడలుటొప్ప.387
వ. అని లేచి వనంబులకుం బ్రయాణంబు సేయ నెదుటనున్నధర్మరాజుపాదంబులకుఁ
బ్రణమిల్లి వాసుదేవుం డల్లన ని ట్లనియె. 388

—ధర్మరాజు కృష్ణునివాక్యములకు బ్రతిసమాధానము చెప్పుట—

క. ఒరులకు గాండివ మిమ్మని, పురుషుఁ డెవం డైనఁ బలుకఁ బోయినవానిం
గరవాలంబునఁ దునుమఁగ, బరికించిననరునిస్థితిన పడికింతు గదే. 389
వ. నీవు వీని నట్లు పలికితివి గావున నిత్యుఁడు సత్యపాలనంబు సేయు పొంచె నిట్లు
గురుతిరస్కారంబు గావించె గురుతిరస్కారము వధతుల్యం బని బోధించి నేన
యిక్కార్యంబునకుం బుచ్చితి సత్యసంరక్షణార్థ మైనమాయిద్ధనంజయప్రతిజ్ఞయుఁబును
నైఁచి రక్షింపు మని శరణంబు వేఁడి బ్రార్థించుచున్నవాఁ డని నుతియును. 390
క. రాధేయునిన్నెత్తురు నేఁ, డీధరి కిరుపాలఁ గ్రాలు నిట సిక్కము నీ
క్రోధమునఁ జేసి సూతజు, మోధర్మజ! తగియె నీవు మోహింపుల మిక్కిట్. 391
వ. అని పలికి శ్రీకృష్ణుండు మఱియుం బ్రణమిల్లిన వాని ధర్మసంజనుం డల్లన లేవ
నెత్తి కృతాంజలియై యి ట్లనియె. 392
చ. అగు నగు నీవు చెప్పినది యంతయు నిక్కువ మే నెఱుంగమిన్
దెగువ నతిక్రమంబునకుఁ జెచ్చితి నచ్యుత! నీదుబోధనం
దగిలినమేము మాన్యులము ధన్యుల మైతిమి మావనోవ్యథల్
తెగియె మహోన్నతం బగుగతిం గన నైతిమి నీమసంగతిన్. 393
వ. అని పాండవాగ్రజుండు పలుకుచున్న గదాగ్రజుండు విషణ్ణవదనుండై యున్ననకు
లాగ్రజుం గాంచి యి ట్లనియె. 394
శా. వీరాగ్రేసర! వీని నిట్లనుట కే విస్రస్తచిత్తుండ నై
యీరీతిన్ వగఁ గుందుచున్ మృతునియ ట్లోకించుచున్నాఁడ వీ
క్రూరాసిం దెగ నేసి యె ట్లగుదు వొకో- ఘోరపాపాత్మకో
భారం బందనివాఁడ వై పడుట తప్పం గంటి పుణ్యాత్మునన్. 395
తే. కావునన్ సంశయించెదు కాల మనుచు, నెంచి యిఁకనిఁ బ్రసన్నుఁ గావించి యజ్ఞ

వడసి మన మేగి రాధేయుఁ గడపి మగిడి, వచ్చి వీనికి సంప్రీతి దెచ్చు టొప్పు. 396

వ. అనిన ధనంజయుండు లజ్జావనతవదనుండై ధర్మరాజు కాళులం బడి ధర్మకామంబునం జేసి వాసి వోఁ బలికిననాపరుసంపుఁబలుకు లెల్ల నల్లన సైరించి నన్నుఁ గరుణార్ద్ర దృష్టిం జూచి రక్షింపు మని ప్రార్థించుచుఁ గంట నీరు పెట్టుకొను చున్నం గని ధర్మనందనుం డతని లేవనెత్తి బాష్పపూరితలోచనుండై పరిరంభణంబు చేసి రోదనంబు గావించె నిట్లు వారిరువురు నొండొరువులం గట్టుకొని బెట్టు వాపోయి పోయి ముఖప్రక్షాళనంబుగావించుకొనిపరస్పరప్రేమానుబంధబంధురంబులగుకటాక్షవీక్షణరంబులు ప్రసరింపం జేసికొనుచుండి రింతఁ గొంతేయూగ్రజుండు నకులాగ్రజుం బునఃపునశ్చుంబనంబులం దనియఁ జేసి శిరంబుకరంబులం బుడుకుచుఁ బ్రణయపూర్వంబుగ నిట్లనియె. 397

ఉ. ఎల్లరుఁ జూచుచుండ నిను నేడ్తెఱఁ గైకొని కేతనంబును
న్విల్లును ద్రుంచి సూతుతల వీతులతోఁ దెగనేసి బొందళం
బల్లన వ్రక్కలించి తను వట్టిటుగా నొనరించిపుచ్చె నేఁ
డెల్లిఁకయుఁ దెళ్ళనైతిఁ గద దేవరుపాటున నోహటిల్లఁగన్. 398

తే. వానిఁ దెగఁజూడ వేని నాప్రాణముల నో,కింతలోనన విడిచెద నేను బ్రదికి
యున్న ఫలమేమి నావుడు నన్న కనియె, నత్తఱి ధనంజయుఁడు గడు దత్తరిల్లి. 399

—అర్జునుండు ధర్మరాజుం బ్రార్థించి వేడుకొనుట—

ఉ. నీదు పదంబులాన ధరణీధవ! కర్ణుని నేడ చంపెదన్
గాదన వానిచేఁ దెగెదఁ గాని మఱొక్కఁడు లేదు నమ్ము మీ
మూదల చేసి చెప్పెదను ముట్టి కృపాణము చింతదక్కఁ బో
వాదట నంపిపుచ్చు మము నాహవభూమికి దోహలంబునన్. 400

తరువోజ. అని చెప్పి మాధవు నరసి భీభత్సుఁ డనియె నీచిత్తమునందు సూతజుని
దునుమాడ నొనని తోచినయేని దునిమెద వాఁడును దునిఁగినవాఁడ
యనఁగఁ గృష్ణుండను ననఘ నీశక్తి యంతటిదగు మాకు నదియె ప్రియంబు
నని రాజుదిక్కుమోమయి నీవు వీని నాశ్వసించుచుఁ బంపు మక్కర్ణుఁగెలువ.

తే. కర్ణశరపీడితుఁడ వయి కస్తికైన, నిన్ను విని చూడ వచ్చితి మెన్న నీవు
సైనవశమునఁ గుశలివై తనరుచుంటి, వంపిపుచ్చుము దీవించి యనుజ నితని. 402

వ. అనిన విని ధర్మనందనుండు పురందరనందనుం గని యి ట్లనియె. 403

క. లె మ్మోయి వత్స! నన్నఁ, గమ్మదమునఁ గౌఁగిలించి చను మే ననువా

క్యమ్ములకు నలుగకుండుము, నెమ్మనమున నీకు జయము నే నర్థింతున్. 404

వ. అనుటయు నయ్యర్జునుం డన్న పాదంబులం బడిన నతం డతని లేవ నెత్తి బిగికౌగిటం జేర్చి మూర్ధాఘ్రాణం బొనరించి నీవు నన్ను మన్నించితివి నే నెంతయు నంతసించితిని నీకు విజయం బగుఁ గాక పోయి ర మ్మనిన నతం డేను నిన్నుఁ బీడించి నరాధేయుని సానుబంధంబుగ వధించి పుసర్దర్శనంబు గావించెద నే నిదె నీపాదంబులు ముట్టి చెప్పచుంటి ననిన యుధిష్ఠిరుండు వెండియు నీకు విజయంబును రిపుక్షయంబును లభించుత దేవతలు నీకు సముచితబుద్ధిం ప్రసాదింతురు గాక పోయిరమ్ము పురందరుండు వృత్రునిఁబోలె నీవు రాధాసుతులం బరిమార్చు మని యాశీర్వదించుచు నంపిపుచ్చె నని చెప్పటయు నైమిశారణ్యవాసు లవ్వలివృత్తాంతంబు వినఁ బన్న మని సూతు నడుగుటయును. 405

ఆశ్వాసాంతము.

మ. నను నెవ్వారలు నాదరింప రెవరన్ నావంకకుం జూడ రెం
దును నే సాయము వేఁ గోరఁ బరు నేనుం జూడ వాంఛింప నె
వ్వనిలక్ష్యంబును నాకు లే దెపుడు దేవా! నీవ నాదిక్కు ని
న్నన యంబుర్ భవియింతు నన్నుఁ గరుణాస్వాంతంబునం జూడుమా. 406

క. కాచము నేయనివానిని, నీచుని నే నాశ్రయించి నీయాశ్రయముం
ద్రోచుటకు నిచ్చగింపను, నాచక్కిం గరుణఁ జేసి నను నేలు మయా. 607

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్నిపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాకనార్ణమూర్తి కవిరాజ
పరిశేతం బయిన శ్రీనివాస భారతము నందుఁ
గర్ణపర్వంబునఁ దృతీయాశ్వాసము.
శ్రీ శ్రీ శ్రీ.

శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

కర్ణపర్వము-చతుర్థాశ్వాసము.



సాయురాణ్మహేంద్రపు
రీవరమున గౌతమీపరిగృహీతజగ
జ్జేతేశ గ్రోలుచున్నను
సేవించెద నీపదంబు జేర్పుము దేవా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లగ్రజునిచే నాశీర్వాదపురస్సరంబుగ ననుజ్ఞాతుం డయిన శ్వేతవాహనుండు హార్దోత్కర్షసమాహితాంతఃకరణుండై హృషీకేశుం గాంచి మనరథంబు సవిశేషసన్నాహబంధురంబు గావింపం బంపుమనిన నతండు దారుకుం బిలిచి చెప్పుటయు నాసూతుండు వీతులభూతంబులం దడవి శల్యంబు లపనయించి సలిలంబులు ద్రావించి ఘాణంబు గల్పించి పూంచి సర్వాయుధసంభరితం బయి కపికేతనాభిరామం బైనదివ్యరథంబు సన్నద్ధంబు చేసి తెచ్చి విన్నపించినకు నిచ్చేదించిన నతండు ధర్మరాజున కెఱింగించి బ్రాహ్మణస్వస్తి పుణ్యాహవాచనపూర్వకంబుగా వాసుదేవసహితుండై దానినధిరోహించి కర్ణరథంబు దిక్కు మోమై చనుచున్నసమయంబున నెల్లభూతంబులును సూతసూనుండు హతుం డయ్యెన కాఁ దలంచె నయ్యెడల దిక్కులు వినిర్మలంబు లయ్యె శతపత్ర చాష క్రౌంచాదిపక్షులు ప్రదక్షిణంబుగం బాఱెఁ గాక కంక గృధ్ర శ్యేన బకాదులు మాంసలోలుపంబు లై విజయుని వేగిరించుననియుం బోలెఁ బెల్లఱచుచు నగ్రభాగంబునం బఱచె మఱియు నెన్నియే శుభనిమిత్తంబులు నిజవిజయంబు నరిసైన్యాపజయంబును సూచించుచుండం జూచి కార్యచింతాకులస్వాంతుం డైనకొంతే యనికాయంబునఁ బ్రస్వేదకణంబులు గ్రమ్మినం గని జనార్దనుండు గాండీవి నుపలక్షించి యి ట్లనియె. 2

—శ్రీకృష్ణుండు కర్ణుం బ్రశంసించి యర్జునున కుత్తేజంబు గావింపుట—

సీ. సంగ్రామమున నీవు సమయఁ జేసినవారి, నేమర్త్యుఁడును సమయింప లేడు
శక్రతుల్యపరాక్రమక్రమముల్ గూఁగులు, నినుఁ దాఁకి పర మందుకొనిరి గాదె
ద్రోణభీష్మాదియోధులను మార్కొని గెల్వ, నీకు గా కొక్కవానికి వశంబె
నిరుశస్త్రాస్త్రములు నిశితములు దన్యములు, బలము లాఘవము నీకలరుచుండు

తే. యుద్ధవిజ్ఞానమును లక్ష్యయోగ మొరుల, కలవడవు నీకు బలె లోకముల సదేవ
దానవంబుగ నడఁగింపఁ దగుదు వీవ, యొంటి నిను బోలుజోడు లే డిది నిజంబు. 3

చ. నలువ సృజించె గాండివము నాఁబడువి ల్లది సాధనంబు గాఁ
గలిగిననీ కసాధ్య మొకకాలమునాఁటికి లే దొకింతయుం
గెలుపుగలాఁడవీ వయిన నేనొకకొంతహితంబు సెప్పఁ గాఁ
దలఁచితి నాలకింపు మెడఁదం గరువంబున కీక తానముల్.

క. సామాన్యుఁడు కర్ణుం డని, నీమనమునఁ దలఁచి వానినిఁ గ సమరమునం
దేమెయినే నవమానము, గామోఁగుట పాడిగాదు గదె కొంతేమీ.

సీ. వినుము చెప్పెద బలవీర్యసంపన్నుఁడు, కృతియుఁ గృతాస్త్రుఁడు కృతముఖుండు
దేశకాలజ్ఞుఁడు దివ్యాస్త్రకలితుఁడు, చిత్రయోధుఁడు ధన్విశేఖరుండు
కర్ణుండు జవమున గాలికి దొర తేజమున వహ్ని కెన క్రోధమునను జమని
పురుషుఁడు మహాబాహుఁడరయ నష్టారత్ని, మాత్రకాయుఁడు జగన్మాన్యయశుఁడు

తే. వాఁ డలంతులఁ బోయెడివాఁడు గాఁడు, పెక్కు లేటికిఁ జెప్పెద నొక్కమాట
నీకు సముఁ డగు లేకున్న నిన్ను మించు, నట్టివాని నుపేక్షింప నయితి గాదు. 6

ఉ. కౌరవపక్షపాతమునఁ గ్రాలుచు మీ కహకార మెప్పుడుం
గోరుచు వైరిభావమునఁ గోపము సూపుచు నుండెఁ గర్ణుఁ డా
శూరవరేణ్యునిఁ గెలుచుశూరుఁడ వీ వొకరుండు గాక యీ
ధారుణియందుఁ గా దమరధామమునందును లేఁ డొకండునున్.

శా. నేనే వీరుఁడ నంచు నెంచుకొనుచున్ నీపై మహాద్వేషముం
దానై పూని త్వదీయులం గలఁచుసూతప్రోద్భవుం డాతనిఁ
గానిమ్మంచు నుపేక్ష సేయక వడిన్ ఖండించి తచ్ఛీర్షమున్
భూనాథుం డగుధర్మసూతికి ముదంబుం గూర్పుమా నేర్పునన్.

తే. ఖడ్గజిహ్వము శరదంష్ట్రకము శరాస, నాస్యమును గల్గి దృష్ట మానట్టికర్ణ
సింహమును గూల్చి నీవారిచిత్తములకు, శాంతి యొసరింపు మనిచెప్పి శౌరిమఱియు.

మత్త. నేటికిం బదునేడునాళ్లులు నిండ నయ్యెను గయ్య మిం
దోటమిం గొని రెండువాఁగుల నున్నసైన్యము లన్నియుఁ
నాటినాఁటికి సన్నగిల్లి కనంబడు న్నిచ్చోఁ దాఁకుటఁ
మేటు లాకురువీరు లెందఱొ మేదినిం బడి రర్జునా. 10

సీ. పాంచాలపాండవప్రముఖవీరులు పోరు,చుండిరి నీదగునండఁ జేరి
జగము లన్నియు గెల్వఁ జాలిననీ కీకు,రుబలంబు గెల్చు టేమి బహుసియొ కొ
బాహుబలాఢ్య నాభగదత్తుని జయింప, నీకుఁ గా కొకనికి నీర్సు గలదె
భవదభిరక్షితం బవునీబలంగము, గ న్నెత్తి చూడంగఁ గలఁడె యొకఁడు

తే. నీదుబలమునఁజేసియ గాదె ద్రుపద,పుత్రకులు ద్రోణభీష్ములపొడ వడంచి
రీవు గా కట్లు సైంధవు నేపడంగఁ, జేయఁ జాలినజో దుండు నోయి పార్థ. 11

క. కురుపతికిఁ దోడుసూపిన,నరవరు లిట్టిట్టివారు నాఁ జాలము నీ
పరినరమున వారెల్లరు, చెరలిరి దివటీకి క్రింది దీపము లనఁగన్. 12

వ. మఱియు నీయుద్ధంబున ధార్తరాష్ట్రులకు దోడువడి సేనాపతు లైనభీష్మ ద్రోణ కర్ణ
కృప కృతవర్మాశ్వత్థామ భూరిశ్రవ సైంధవ శల్య ప్రభృతులుం గాక గోవాస
దాశమీయులును వసాతీయులును బ్రాచ్యులును వాటధానులును భోజులును
దుషారులును యవనులును ఖశులును దార్వాభిసారులును దరదులును శకులును
రామఠులును గౌంకణులును నంధకులును బుళిందులును గిరాతులును మ్లేచ్ఛులును
బార్వతీయులును సాగరానూపవాసులును లోనగునానాదేశాధివాసులు సుయోధ
నార్థము సంగరరంగంబున సాగరంబు ఓలె నభంగతరంగంబులంబొంగిమిన్నుముట్టి
యున్న యట్టియెడనీయట్టివానికిం గాక మఱి యెట్టివానికిని గిట్టింప శక్యంబుగామి నిక్కు-
వంబని మఱియును. 13

సీ. నీప్రాపునంజేసి నేటికి నేడునా, కృపుడు సౌభద్రుఁ డాహవమునందు
మగధాధిపతి యయి మహిమ గాంచినజయ, త్రేనుని వధియించి తేజు గాంచెఁ
గదిసి భీముఁడు వానిపదివేలయేన్గుల, సదమదమొనరించె గదను బూని
యూపవలింట నీ వేపు చూపుచు బహు,శాఖోహిణులఁ గూల్చి తచ్చెరుపడఁ

తే. బదిదినంబులలోఁ గోటిపరిజనులను, నైదుదినములలోబహుళారిబలముఁ
గూల నేసిననదిసుతకుంభభవుల, నేపుమాపిన దీవు గా కెవరు చెపుమ. 14

తే. ద్రోణభీష్ములు పడుటఁ జంద్రుడును రవియు, లేనిదివిమాడ్కి- కురురాజు సేనసొంపు
దక్కిఁ గర్ణుఁడు శల్యుఁడు దౌర్ణియుఁ గృత,వర్మగృపుడును మిగిలిరీవఱకుఁ దెగక.

ఉ. వీరుల పేరి వేఱుఱను వే తెగటూఱిచి నీవు దైత్యులన్
బోర వధించి స్వర్గపదమ్ము హరి శక్రున కిచ్చినట్లు లీ
ధారుణి నప్త వార్థిసహితంబుగ ధర్మజు బాహుపీఠికై
జేరగ నిమ్ము నేడు వడిఁ జేరి వియచ్చరు లిచ్చ మెచ్చఁగన్. 16

తరువోజ. గురుసుతుం డని ప్రేమ గూరంగ ద్రౌణి గురుఁ డని గృపునిమేల్గూర్చెడుతల్లి
వరబంధువని కృతవర్మ మామ యని, వఱి లేమమతి మద్ర వసుధాధినాథుఁ
గరుణించి వధియింపఁ గడగవ యేని, కడగకుందువు గాక కర్ణునిమాత్ర
కరుణింప నొప్పదు కడతేర్ప నొప్ప గాండీవనిర్ముక్త కాండజాలమున. 17

సీ. తల్లి యూర్వర మిమ్ము దరికొల్పుతలఁపున, కును ద్యూతకర్మంబు కొలుపుటకును
గర్ణుఁ డేమూల మాకర్ణుండె కురురాజు, పేర్మి కెక్కాలము పెద్దప్రాపు
సంధి కేగిననన్ను బంధింప నెంచిన, మొఱకులలో వాఁడె మొదటివాఁడు
వాఁడు పాండవులను వధియించు నని యెంచి, కయ్యంబునకు జేఁడు గాలు ద్రవ్వె

తే. గౌరవులు మీకు నేయపకారములను, నిగుడఁ జేసిరో వాని కన్నిటికిఁ గర్ణుఁ
డే ముఖుం బని యెఱిఁగి సుత్రామపుత్ర! పాపి యగువానిఁ బరిమార్చనోపుమిపుడు.

మ. వరనాగాశ్వరథావళుల్ దుమురు గా నారాచముల్ రువ్వి మా
ర్తర నోనేయసుభద్రపట్టి నట నార్వ ర్నుట్టి బిట్టేయుచో
దురితాత్ముం డగువాఁడు వంచనమెయిం ద్రుంచెం దదీయాశుగో
త్తరకోదండము నంతలో నతని ప్రమందం జేసి రయ్యందఱున్. 19

క. నిక్షతిం దాఁగి గూలిన భాగ్యులకునిం గనియెల్లసాధు లాపదఁ బాసెన్
బకుఁ కనెవ్వం గర్ణుఁడు, పకుపూచ్వజుఁ డనుచు నుడువఁ బడియెం బ్రథితిన్. 20

మ. సతిఁ బాంచాలినిఁ దెచ్చి సభ్యులు వినం జార్వంగి! నీ వింకటన్
ధృతరాష్ట్రాత్మజుదాసి వొండుమగనిం ద్రోమింపు మోనీ! భవ
త్సుతు లెల్లం గతవీర్యు లై రనిమె నప్పాపాత్ము డప్పాపసం
గతికిం బోలఁ దదీయరక్తమున నీకాండంబులఁ దాన్పుమా. 21

వ. అతీయు మీకు నేకాపకారంబు లొనరించినవాని నేఁడు నీగాండీవనిర్ముక్త కాండజాలం
బున గుండడరించి యమపుయంబునకుంబుచ్చము చచ్చిపడినవానికళేబరం బరసి
వానివా ర్లేదల్లడిల్లుచు హాహాకారంబు నేయుచుండ విషణ్ణవదనుం డై శల్యుండు
మ్రోవువడిన తేరుం దోలుకొని పోవం జూచుభాగ్యంబు మనవారి కిప్పుడ పట్టవలయు
నట్టిమెడ సుయోధనుం డయోధనంబునం బడి నెత్తుట నత్త మిల్లినవానిం గని నిజ

జీవితంబున నిరాశుం డై పరిపరి పరిదేవనంబు సలుపవలయు నని పలుకుచు నదే పాంచాలుఁడు కర్ణబాణపీడితు లై హాహాకారంబు నేయుచుం బాఱుచున్నవారు ధృష్టద్యుమ్నుండును శిఖండియు ద్రౌపదేయులును శతానీకుండును నకులసహదేవులును జనమేజయసుధర్ములును సాత్యకియు నయ్యాధిరథికిం దక్కియున్నవారు భీష్మద్రోణులవిక్రమంబునను నిట్టియెడరు పుట్టియుండదు. మనబలంగంబుల నెల్ల వైశ్వానరుండు పతంగంబులం బలెఁ గర్ణుండు గాల్చుచున్నవాఁడు కర్ణార్ణవమగ్నులయినవారి కెల్ల నీవు తేప వై కాపాడుము కాకున్నఁ బాకంబు దప్పి కార్యంబు సెడు రామోపాత్తం బైనవాని భార్గవాస్త్రము ఘోరరూపం బై సర్వజనతాపకం బగుచున్నయది యదిగో భీముండు భీమపరాక్రముం డై కర్ణుం దాఁకి వీఁకం జూపుచున్నవాఁడు కర్ణచాపచ్యుతంబు లగుశరధారంపరలు భ్రమరపంక్తులుం బోలె మనసైన్యంబు పయిం గప్పుచున్న విప్పుడొప్పరికించిన నసాధ్యరోగంబు దేహంబునుం బలె నీసేనం దహించు నీవు గా కిప్పుడాసూతసూతిం దాఁక జాలినవాఁ డీయూధిష్ఠిరబలంబునం గానరాఁడు కావున నీవు నీప్రతిన కనురూపంబుగఁ గర్జంబు గావించి కీర్తిం గాంచుకొమ్మనిన సంతసించుచు సవ్యసాచి ధనుష్టంకారంబు చేసి కర్ణవధోద్యుక్తమానసుం డై మధుసూదనుం గాంచి యిట్లనియె. 22

—అర్జునుండు కృష్ణునివాక్యములచేఁ గర్ణునిం బ్రశంసించుట—

మ. ఇల నీయేడ్డడ గల్గి నికరుణ కై యింపారునేవారునుం
గెలుపుం గాంచుట కెట్టియచ్చెరు వగుఁ గృష్ణప్రభూ! నాకు నీ
బల మెంతేనియుఁ దోడుపా టగుట నేఁ బాటింప కొక్కింతలో
పల లోకత్రయ మేమ్రగ నన్న వ్యసులాపత్యం బి దేలెక్కయో. 23

ఆ. ఇంద్రుఁ డశనిఁ బోలె నిద్ధభార్గవమహా,స్త్రప్రభావగరిమఁ దనకు మాఱు
మలయువారు లేమి మనమూకయం దెందుఁ, జూడ దాన యగుచు వీఁడు దనరు.

ఉ. భూమి గలంత కాలమును భూతము లెల్లను జెప్పకోఁగ సం
గ్రామ మొనర్చి సూతజుని గాండివముక్తశితాశుగాహతిన్
భూమిఁ బడంగఁ జేసెదను బుత్రుని ధాత్రిపుఁ జేయు నెచువాఁ
డై మరుచీఁకు నాస లవి యన్నియు భిన్నము లై నశింపఁగన్. 25

సీ. నమ్మినబం టిట్లు నడచినఁ గని సుయో,ధనుఁడు కృష్ణునిమాట వినఁగ నైతి
నని జీవితాశ వో మనమునం దనుఁ దాన, నిందించుకొని కుంది భ్రమ్మందఁ గలఁడు
సాబలుండును నాదుశరశరాసనరథ,ములఁ గాంచి యడ్డుసాళులును ద్యూత
ఫలకంబు తన్మంటపమును స్మరించుచు, సిగ్గున నెంతయు భ్రమ్మొగ్గతిల్లు

తే. నేటితో ధర్మనందనుమేటిజాగ,రవ్రతము దీఱు సుఖయించు రాధసుతుని
నరునిఁ జంపక పదధావనం బొనర్పఁ, ననుప్రతిజ్ఞయు విఫలమై చనఁగఁ గలదు. 26

ఉ. షండతిలోపముల్ పతులు చచ్చినయట్టిర సూపె నీవు వే
ఱొండకని న్వరింపు మిట నూడిగముం బొనరింపు మంచు ముఁ
బాండవధర్మపత్ని నటు పల్కి-నపల్కు-లకుఁ బాలఁబు గాఁ
జండతరాశుగంబులను జావఁగ నేసెద నేఁడు సూతజు.ఁ. 27

తే. పాండవులదాడివలన నే భండనమున, మిమ్ముఁ గాచెద ననియభయ మొసంగె
వీఁడు వారల కబ్బాన వితగ నేఁడు, వీని నెత్తుటఁ దృప్తి గావింతు నిలకు. 28

ఉ. వేనిబలంబు సూచుకొని వేఱొండులై ధృతరాష్ట్రనందనుల్
మానక మమ్ముజస్రమును మాటల నేటుల సొవ్వఁ జేసిరో
వానిని వానివారి నిల వ్రాలఁగఁ జేసినవారు భీకు లై
కానలు వట్టి పోఁ గలరు కాంచి మృగేంద్రుని లేళ్ళకైవడిఁ. 29

తరళము. ఇపుడ కర్ణునికాయఖండము లెన్ని యేనియు నేలపై
సుపరితోష మొసంగుచున్ ఘనశోణితమ్మును గ్రక్కు-చున్
బ్రపతజంబును బొందఁ గన్గొని పాఱఁ బెంచి పలాదముల్
వ్యపగతార్తి మెసంగి గట్టని వాయు వెట్లగు దీ నుఁగ. 30

చ. అనుఁగులతోడఁ గర్ణుఁ డెగటాఱిచిపుచ్చెద నేఁడు నేను నా
యనుజులు నన్నలుఁ హితులు నాప్తులు బంధులు సంతసింపఁ గా
బొనరిచి వానిచేతఁ దెగి పోయినవారిఋణంబు దీర్చ నై
తను విది సార్థకం బనెడుదానికి వచ్చెదఁ జూడు మచ్యుతా. 31

క. ఇదె సూతసుతుని మార్కొని, ప్రదరంబులఁ గూల నేసి బాహాశక్తిఁ
బదుమూఁడేఁడులు మాకుం, గదరినదుఃఖంబు లీఁగఁ గలిగెదఁ గృష్ణా. 32

ఉ. నీదెస నాత్మసంస్తవము నేఁ బొనరించుకొనంగఁ బోర్వులే
కాదని యూరకుండెదను గాని జనార్దన నా కిఁక నను
ర్వేదమునందు సాటి యగుపీరుఁ డొకింతయు లేమి నెప్పెఁడ
నాదగుగాండివంబునకు నాకులు గీకులు నేని లెక్క-యే. 33

క. అసహాయుఁడ నై నే నొక, డ సబాహ్లీకముగ నుక్క-డఁచి కౌరవులఁ
దెన నసపత్నం బగునీ, విస్మయరథర భ్రాత్రు బాహుపీనిధి మెరయ. 34

వ. అని పలుకుచు నేకపేసు డగునగ్నినుఁబు క్రోధాపితలోచనుఁ డై భీమసేనునకిఁ జేసూ

ర్చుకొనం జేయ నెంచి సింహనాదంబున రోదోంతరంబెల్లఁ బూరటిల్లఁ జేయుచుఁ
రయంబున రాజీయునిరథసవిధంబునకు రథంబు దోలించుకొని పోయె నంతకు మున్న
భేరీనినాదంబులు బోరుకలుగ నుభయబలంబులు నభయప్రకారంబునం గవిసి పోరం
దొడంగె నంతఁ గృపశిఖండులును దుర్యోధనసాత్యకులును ద్రోణపుత్రశ్రుతశ్రవు
లును జిత్రసేనయుధామన్యులును సుషేణోత్తమౌజసులును శల్యపుత్రసహదేవు
లును వృషసేనశకునీకులును గృతవర్మనకులులును గర్ణధృష్టద్యుమ్నులును
ద్వంద్వంబు లై పెనంగుచుండ సంశప్తకసహితుం డగుదుశ్శాసనుండు భీమసేను
మాఱుకొనినం బోరు ఘోరం బయ్యె నయ్యెడ. 35

నీ. ఉత్తమౌజసునిచే నత్తఱిఁ గర్ణపు,త్రుండు సుషేణుండు దెగి పుడమిఁ బడియెఁ
బడినఁ గన్గొని కర్ణుఁ డడరి దుఃఖంబును, క్రోధంబు నొకపరి గొమరుమిగులఁ
దద్రథ్యములు రథధ్వజములు ధరఁ బడఁ, జేయుటయు నతండు శితశరములఁ
గరవాలమున నొప్పి ధరకు లంఘించి కృ,పునివాహనంబులు దునిమి వైచి

తే. వడి శిఖండిశతాంగము పయికి నెక్కి, విరథుఁ డగుకృపుని శిఖండిహేయఁ దలఁప
డయ్యె నాలోన వడి నెద్దు యతని దొగిలి,తనరథముమీఁదికెక్కించుకొనిగమించె. 37

వ. అయ్యనసరంబున. 38

చ. అనిలజుఁ డభ్రమధ్యగతుఁ డైనదివాకరు మాడ్కి మండుచున్
సునిశితసాయకౌఘములఁ జుట్టును మొట్టినధార్తరాష్ట్రులన్
గనుకసిఁ బాఱఁ ద్రోలుచును గండడగించుచు గండడంచుచున్
మనమొనలం గలంచె గరిమం గరి తుంగమడుంగుభంగిగన్. 39

వ. అట్లు మనబలంబులు వాతనున్నంబు లగువాడివాహంబులతెఱంగునం దెఱలి పఱ
చుచున్నం గని వృకోదరుండు విశోకుం బిలిచి యి ట్లనియె. 40

—ఫీముం డిర్దుమంకడ గోరి విశోకునితో విచారించుట—

మ. మనవా రెవ్వరు గాని నామనుముఁ బట్టాడుచున్నట్టు నీ
కనుఁ దోయిం బడియుండ లేదు గద నేఁ గయ్యంబు సెయ్యంబునం
గనుఁగోఁ జాలను స్వీయులం బరులఁ గిన్కం గూల్చుచున్నాఁడ నో
యని సందేహము డెందమం దగు విశోకా! చూచి వాక్రుచ్చుమా. 41

చ. విడిదల కేగె ధర్మజుఁడు వెన్నిడి కర్ణుని చిచ్చుటంపఱఁ
గడిమిచెడంగ జేనిగతి గన్గొన నేగిన ఫాల్గునుండు నె
య్యెడకును రాడ యయ్యె మనయేలిక ప్రాణముతోడ నుండె నో
కడచనె నో యెఱుంగమిని గాఢతరం బగుచింత మయ్యెడిన్. 41

తే. ఏది యెట్లైన మన మిప్ప డెల్లపగఱ,గెలిచి యే కాని గ్రేడించి తొలఁగి పోవ
తొత్రశర్మము కా దని శౌర్యగరిమఁ,జలము బల మేర్పడఁగఁ బోరఁ దలఁచినాఁడ. 42

క. ఘనయరదంబున నిప్పుఁ, గనుఁగొన నేజాతిసాయకము లెన్ని దలి
ర్చునొ వానిఁ దెలిసి నాకున్, వినిపింపుము తెలియునట్లు విన్నాణమునన్. 43

వ. అనిన విశోకుండు పరికించి యిదివేలమార్గణంబులు రెండువేలనారాచంబులు మూఁడు
వేలప్రదరంబులు నరదంబున మిగిలియున్న యవి మఱియు నాఱువృషభంబులు
మోచి వ్రేచ్చినశరపూర్ణశకటం బొక్కఁడు మాత్ర మట్ల యున్నది యేది యెట్టు
లున్న నన్నింటికిం జాలి నీబాహుదండమండితం బగుగదాదండంబు పరమభటంబై
యెంతలెంత లయినఁ జేయఁ జాలుఁ గావునఁ బ్రసాదముద్గరశక్త్యోమరాదులు
లే వని భయంబు నొందకుము సుని భీమసేనుఁడు వెఱిచియు ని ట్లనియె. 44

చ. కనుఁగొను మయ్య భీమవిశిఖంబుల దిక్కులును న్విదిక్కులున్
మునుఁగఁగ నష్టసూర్య మయి పొంపిరివోవుచు మృత్యులోక మో
యనఁ దగిసంగరాంగణ మిదంతయు నెత్తయు భీకరంబు వై
వెరుబడ నా నొకింతయును వేల్పుల కేనియు వెక్కసంబుగన్. 45

ఘ. వినుమా బాలము గా జనం బెఱుఁగు దోర్వీర్యం బవార్యంబ యై
చనఁ గౌరవ్యులు నెల్ల నీ లిమ్మిడి ననిం జానేసె ధర్మానుజు
డని కానీ తమ రెల్లరుం గలిసి ప్రోవై వానిఁ జంపి రం
చని కానీ నుడి నేటికుండి జగతిన్ వ్యాపించెఁ గ్రిందింటివే. 46

క. సురలెల్ల నాకు విజయము, దొరకొనఁ గాంక్షింప్ర గాక దోర్బలతేజ
స్స్ఫురణంబు మెఱయఁ బార్థుఁడు, దురమున కరుదెంచుఁ గాత యోడ్పడునాఁడై. 47

వ. అని యట్లెత్తి నీమొత్తంబులు గలయు గనుఁగొని మఱియును. 48

క. కలగుండు వడియె నద్దెస, గలఁగం బాతెఱిసినిమూఁక కనుఁగొంఱె భుజా
బల మెసఁగఁ గదిసి శౌర్యో,జ్జ్వలుఁ డగుమనసవ్యసాచి సమయించునొకో. 49

ఘ. వనదావాహంబునఁ బాఱువారణనర్మవాతంబునా వైరివా
హినిమెల్లం దెఱలంబడ్డ రథచయం బింతింతలై వోఁ దురం
గనికాయంబులు దంతిసంతతులు మ్రొగ్గం గాల్వ రొండొక్కఁ డి
గొని త్రెళ్ళన్ సిడముల్ వడఁ విడివడఁ ఘోరార్తనిర్ఘోషముల్. 50

వ. అనిన విశోకుఁ డంతయుం బరికించి పావనిం గాంచి యి ట్లనియె. 51

సీ. ధనవోటు గాండీవనినద మఖండమై, విన వచ్చెడిని నాదువీరులకును
నవె మేఘనిర్ఘోష మ ట్లగుదెంచెడు, ఘోర మై దేవదత్తారవంబు

గిరిగహ్వరంబుల భరిత మై మాస్రోయ, జేయుచున్నది రథస్థితరుతము
కేతనాగ్రంబున నాతతధ్వనిఘోష, న్యాయ్య మాడెడుఁ గపి నేత చెలఁగి

తే. నరకిరీటద్యుతులు పర్వె నభముసందుఁ, గానఁబడు నవె నోగలఁ బగ్గములుఁ బూని
కౌస్తుభముఁ జక్రరాజముఁ గాతు లీన, వఱలు కృష్ణుని జూడ వో వాయుతనయ.

చ. కులిశమునన్ మహాగిరులఁ గూల్చినయట్లు గజేంద్రబృందముల్
జలమునఁ గూల్చుచున్ నిశితసాయకపంక్తు లెసంగఁ జేయుచున్
సలలితశుక్లవర్ణహయసంఘటితం బగుతేరిపై మహో
జ్జ్వల మగుదీప్తిఘోడ నిటు వచ్చెడుఁ జూడుము వాసవాత్మజా. 53

ఉ. చూడుము చూపు చాచి యవె సూర్యనిభం బగుతేరు వాఁడుచోఁ
గ్రీడి శితాస్త్రిపాతమున గిట్టు జతుశ్శతముల్ శతాంగముల్
పోడిమి దప్పె సప్తశతముల్ ద్విరదంబులు మూలె బెక్కునూ
ర్లోడి పదాతివర్గము మహోన్నతవాహనసంచయం బటా. 54

తే. కనుము చిత్రగ్రహం బట్లు కొరవ్రాను, గాల్చిపుచ్చుచు నుండె మీకవ్వడి వడి
నీమనోరథ మీడేఱె నీపగఱకు, మూఁడె కాలము విశ్రాంతి గూడు నీకు. 55

వ. అనుటయు భీమసేనుండును. 56

తే. ప్రియ మెఱింగించితివి గానఁ బెరిమదోష, బదియునాలుగుగ్రామముల్ పదులురెండు
వరరథంబులు నూర్వురు వరపుఁడులును, నీ కొసంగెద ననె మనమూకఁ జొచ్చె. 57

వ. అగ్గునుఁబుడుకు భీమసేనుఁ డరిసేనం జొచ్చునప్పటి రథనిర్ఘోషంబును సింహనాదంబును విని తనతే రామారుతికడకుఁ జేరఁ దోలించినప్పుడు కురుసైన్యవీరులు పెక్కు రుక్కు మిగిలి చతురంగసైన్యంబులతో బాణపాతాదినిస్వనంబును రథనేమినిర్ఘోషంబును దిక్తటంబులు బీటలు వాఁ జనప్పగుహూంకారసూతిం దాఁకుదెంచిన జతండు గండుమిగిలి త్రైలోక్యరక్షార్థము రణోద్గణంబుపై గవియనధోక్షజునిచందంబున వారిపై గవిసి క్షురార్ధచంద్రభల్లాదిసాధనంబుల శిరంబులును గరంబులును ఛత్రంబులును జామరంబులును గేతుదండంబులును గండించి నరగజాశ్వరథంబుల మథించి మహోవాతంబు వనంబులం బోలె మనబలంబుల నెల్ల నెగిరించి యెదురులేకున్నం గని మనవారు పెక్కువేలరథంబులవారు వానిం జుట్టుముట్టి బిట్టేసిన నీసునఁజేసి వారినెల్లఁ బ్రేతరాజపురంబునకుం బ్రయాణంబు సేయించి నడుమనడుమం దాఁక వచ్చిన వారి సమస్తార్ధుల వారికిం దోడుపుచ్చిన మనసైన్యంబు సైన్యంబు నొంది కుందుచు నార్తరవంబు రోదోంతరం బెల్లఁ బూరటిల్లం జేయుచు నలుగడం బఱవఁ జొచ్చి రట్లు విక్రమాటోపవిజృంభితుఁడై భీభత్సుఁడు కర్ణానీకాభిముఖుఁడుగ రథంబు దోలించె

నారథధ్వానంబు విని భీమసేనుండు సంత్రీతచేతస్కుండై ప్రాణభయమ్ము విడిచి వాయువేగమ్మున నీసేనపై నడరి బెడిదంపుటంబడి పెంపు జూపింప నది కాలూన లేక కొండం దాకినకరణిబు లోలె వికలం బయ్యె నయ్యెడ దుర్యోధనుండు మహాప్వాసు లగుమహారోధులం జేవీచి పిలిచి మీ రందఱు నొక్కమొగిం బాదివీనిం జంపుడీ యెండు సచ్చినఁబెండవు లెల్లరుం జచ్చిన ట్లనియెలుంగిచ్చిన నెల్లరుం బెల్లుకేగి బహులహాయహస్థిరథభటసమూహంబుతో నాజగజెట్టిం బుట్టుముట్టి శరవ్యష్టి నిగిడించిన నతండు నక్షత్రపరివృతుం డగుచంద్రునిచందంబునం బొందుపడి మహామత్స్యంబు నిజపుచ్ఛంబున సముద్రోదకంబును బోలె నాసేనాసమూహంబు చిందువందు గావించి లక్ష మాతంగంబులను రెండులక్షలరెండువేల కాలుమానుసులను నైదువేల గుఱ్ఱంబులను నూఱు తేరులను భగ్నంబు గావించి హస్త్రిగ్రాహసమాకులంబును నగమత్స్యంబును నశ్వనక్రంబును గేశశైవలశాద్వలంబును సంఛిన్న బాహుభుజగంబును నానారత్నవిభూషితంబు నూరుగ్రాహంబును మజ్జాపంకంబును శీర్షోపలనివేవితంబును ధనుఃకాశశరాకారంబును గదాపరిఘశ్లేణిలంబును రథావర్తంబును శోణితోదంబునుం గలిగి వైతరణీం బోని దుస్తరం బగుమహానది ప్రవహింపం జేసి వేనవేలయోధులు యమపురాలోకులుం గావించె నప్పుడు సుయోధనుండు సాబలు నొద్దకుం బోయి యి ట్లనియె. 58

—♦శకుని భీమసేనుం డాడి మూర్ఛించుండై పడుట♦—

ఉ. మాతుల! భీమసేనుఁ డడె మార్కొని మూఁకల వీఁక నోర్చెదన్
వీతభయుండవై యిపుడు వీనిపయిం గవియంగ నేగి నీ
శాతశరంబులం బఱపి చక్కడుపం దగు నన్న నాతఁ డ
త్యాతతశౌర్యసంపదలఁ నో నని మెచ్చుచు నిచ్చపెంపునన్. 59

తే. భీమసేనుని దాఁకడి భీమసాయకములు నాతనివామపార్శ్వము స్తనాంత
రమ్ము నొవ్వంగ నేయుఁడు రయము మెఱయ, వగిలె భీమునివర్మంబు వాలికలయి.

క. సరకుగొన కనిలతనయుం, డుగువడి సాబలునిమీఁద నొక్కశరంబుం
బరఁగింప నతఁడు దానిన్, ధర నేడై పడఁగఁ జేసె దలయెత్తురుషన్. 61

మ. తనబాణంబులు రిత్త వోవుటయుఁ గ్రోధస్ఫుర్ఛదధ్యక్తుఁడై
యనిలప్రోద్భవుఁ డొక్క-బాణమునఁ దద్ధస్తోచ్చలచ్చాపముం
దునిమెన్ సాబలుఁ డొండువిల్లుఁ గొని తోడ్తో పోడశస్ఫ్రజ్వలా
ద్భనభల్లంబుల నల్లనల్ల నరి సంధానంబు గావించుచున్. 62

ఆ. నాలుగింట దక్షిణస్థ నేనింట వా,యుజుని నాలుగింట యుగ్యములను
నొగులనేసి రెంట దగుసిడంబు నొకంట, విల్లు విఱుగ నేసె విక్రమమున. 63

చ. అలిగి మహాబలాత్మజుఁ డ హంకృతి మీఱఁగ శక్తి నెత్తి సౌ
బలునిరథంబుపైఁ బడఁగ వైచుఁడు దానిన పూని క్రమ్మఱం
బలిమి నతండు భీముపయిఁ బొఱఁగ నేసి హసించె శక్తియుం
బొలుపఱ వాని వానుభుజము న్నొగిలించి యిలం బడె న్వడిన్. 64

ఆ. మెఱుఁగుదీఁగ వోలె మేదినిపైఁ బడ్డ, శక్తిఁ గాంచి నీదు సైన్యమెల్ల
నార్పు లెసఁగ హర్షమందె దానికి సైప, కనిలజుండు గ్రుద్ధుఁ డగుచు నంత. 65

సీ. సత్వరంబుగ నొండు సజ్జికాకార్ముక,ముది ప్రేల్మిడి సుబలాత్మజమ్ము
నంపవెల్లిన్ ముంచి యతని గుఱ్ఱంబులఁ, సూతునిఁ దెగటార్చి కేతనంబుఁ
గూల్చిన నాతండు పెల్చ రథము డిగ్గి,నిట్టూర్పు నిగిడించి విభృతముగను
నారి సారించుచు నారసంబులు వెక్కు, లడరించెఁ గడువడి వడముడిపయి

తే. నతఁడు కడు నల్గి వడి వానికడిమి యుడుగ,విల్లు దునుమాడి తూపులవెల్లిఁ దేల్చి
సౌబలుఁడు నేలపై వ్రాలె సాము చచ్చి,ధార్తరాష్ట్రులు వెఱఁగంది రార్తు లగుచు.

వ. అట్లు భీమసేనశరార్దితుండై ధరాతలంబునం బడి విహ్వలుం డైనసౌబలుఁ గని
నీకొడు కతిత్వరితగతిం జనుదెంచి వానిం దనరథంబుపైఁ బెట్టుకొని తొలంగి చనిమె
నంతఁ గౌంతేయుండును వెన్నుదన్నిన నీబలంగంబునం గలపోటుమానుసు లెల్లరు
లేటమొగంబు వెట్టి యప్పట్టునం గాలూఁదఁ జాలక జాలింబడి వడివడిం దెఱలి
కర్ణుమఱువు సొచ్చి రతండును గడలిఁ గలం బవిసినవారికిం జేరువ యగుదీవియుం
బోలెఁ బ్రాణరక్షకుం డయ్యె ననిన ధృతరాష్ట్రుం డట్లు భీమసేనునికోల్ల ల కోహ
టించిన బలంబు చలంబు విడిచి వెఱచఱచి పఱచినంత దుర్యోధనదుశ్శాసనాదు
లగు నాకొడుకులును గృపాశ్వత్థామప్రభృతియోధాగ్రగణ్యులు నేమియైరి సౌబలుం
డె ట్లయ్యె ధనుర్ధరప్రవరుం డగుకర్ణుం డేమిచేసె నెఱిఁగింపు మనిన సంజయుం డతని
కి ట్లనియె. 67

ఉ. ఆయపరాహ్ణకాలమున నాహవదోహలమత్తచిత్తుఁ డై
స్వాయదనంతతేజమున భాసిలి కర్ణుఁ డుదీర్ణకోపుఁ డై
వాయుతనూభవుండు నిజవాహిని యంతయుఁ జిందువందుగాఁ
జేయుటకున్ సహింప కరిసేనపయిం జనఁ బల్కె శల్యునిన్. 68

తే. శల్యుఁడు కరూశచేదిపాంచాలసైన్య,సంచయంబులు నెదిరింపఁ జాలి రథికు
లున్నచోటుల కెల్ల మహోన్నతరవ, మురఁ దోలెను శ్వేతాశ్వలలితరథము. 69

ఉ. మే లని మెచ్చి కర్ణుఁడు నమేయపరాక్రమ మేర్పడ వడిఁ
వేలకు వేలు బాణములు వేయుచు దాయల నెల్ల నేలకుం
గోలకుఁ దెచ్చుచున్నతఱిఁ గోపపరీనృతచిత్తవృత్తులై
వాలికతూపులం గదియ వచ్చిరి హెచ్చి సపత్నసైనికుల్. 70

సీ. సాత్యకి కర్ణునిజత్రుదేశంబున, నిర్వదియమ్ములు పర్వఁ జేసె
సేనాని సప్తతిశితసాయకంబుల, నేసె శిఖండియు నిర్వదేను
శాతాంబకంబుల సూతజు నొప్పించె, నూఱింట నకులుండు నొవ్వ నేసె
సహదేవుఁ డేడింటఁ జదియ నేసెఁ ద్రౌపదేయుల్ చతుష్పష్టిసాయకములు

తే. భీమసేనుఁడు తొంబదిభీషణాశు, గములు పఱఁగించి కర్ణునంగములు నొగుల
నేయుఁడు నతండు నవ్వుచు నెల్లవారి, నొల్లఁ బోఁ జేసి నైదేసి భల్లములను. 71

చ. ధనువు సితంబునుం దునిమి దానవవైరిసహోదరుఁ నవా
తినవశితాంబకంబులను గీర్వత దోఁప నురోంతరంబునం
గొనకొని యేసి నొంచియును గొంతలు గాని పృచత్కపంక్తులు
గనలుచు వాయునందనుని గండఁడఁగించి చలంబు మెచ్చుచున్. 72

చ. సరగున మాద్రినందనునిసారథివక్షము మూఁటి లెక్క నౌ
శరముల నాడ నేసి యొకశాతశరంబున వానికేతువున్
ధరఁ బడఁ ద్రోసి చెంగటన దర్పము సూపెడుద్రౌపదేయులన్
విరథులఁ జేసె వ్రేల్మిడిని వీరుల కెల్ల మహోద్భుతంబుగన్. 73

వ. ఇ ట్లేకవీరుం డగుకర్ణుఁడు గంపుమిగిలి ధండనంబున నానావిధకాండంబులఁ బాండవ పాంచాలాదిసైన్యంబు సైన్యంబు నొంది కాందిశీకంబై కయ్యంబునకుం గానియట్లు గావించి మందహాససుందరవదనారవిందుండై గంధర్వసిద్ధచారణగణప్రస్తూయమానుండును ధార్తరాష్ట్రసమానేవ్యమానుండు నై మగంటిమి బేర్చి కార్చిచ్చు కాననంబుం బలె వైరివారంబున మండుచు శిరంబులు చిదుముచుఁ గరంబులు ఖండించుచు నురంబులు పగులించుచు రథహస్తిహత్తితురంగంబులఁ గరంబు నీఱుసేయుచు నెత్తు టేరు వాతించి కయ్యంపునేల కర్దమప్రాయంబు గావించి మధ్యందినమార్తాండునిచం దంబున మండుమండం గని మనవారు సింహనాదంబులును శంఖనాదంబులునుం జేసి రానంచునఁ బాంచవింశతిపాంచాలవీరు లానూరశేఖరుం దాఁకుచెంచిన నతం డశ్రమంబున వారి నెల్ల వైవస్వతపురాతిథులం గావించి మించినపరాక్రమంబునఁ బ్రవర్తించుచున్నం గాంచి పాంచాలు లొక్కమొగంబై కర్ణుం జుట్టుముట్టి రట్టియెడ

దుర్యోధన దుశ్శాసన కృప శాశ్వత్థామ కృతవర్మ సౌబలులును గర్ణపుత్రులును మహా
సేనాసమూహంబుతో నతనికిం దోడుపూపుటయు ధృష్టద్యుమ్నశిఖండిద్రౌప
దేయప్రభృతులును దమవారికిం దోడుపడినఁ బోరు ఘోరం బయ్యె నయ్యెడ
నర్జునుం డరిలోకదుర్జయుండై సూతపుత్రుం జూచి చూపోపనితనంబునం బోలెఁ జతు
ర్విధసైన్యంబు దైన్యంబు నొందించుచు మాంసమజ్జాస్థిపంకిలంబును మనుష్యశీర్ష పా
షాణంబును హస్త్యశ్వకూలంబును శూరాస్థిచయసంకీర్ణంబును గాకగృధ్రానునా
దితంబును ఛత్ర హంసప్లవోపేతంబును నుష్ణీషవర ఫేనిలంబును జర్మవర్మభ్రమాంచి
తంబును రథోడుపసమాకులంబును శోణితోదంబు నగుమహానదిం బ్రవహింపఁ
జేయుచు వాసుదేవుం గాంచి యి ట్లనియె. 74

—♦అర్జునుండు కురుబలంబు నటిమి పోరాడుట♦—

మ. కనుఁగొంటే గరుడధ్వజా! మనమొనం గర్ణధ్వజం బొడిచి
మనభీమాదులు నమ్మహారథనికో మా యూడ్డి పోరాడుచు
న్నను భీంచారులు భీరులై పఱచు చున్నా రెన్న దుర్యోధనుం
డును గర్ణాదుల ప్రాపునఁ బలములం దొర్లించు చున్నాఁ డదేమో. 75

క. గురుసుతకృపకృతవర్మలు, నరవరుఁడును దోడుసూప నన్యప్రతిభ
దుర మొనరించెడిఁ గర్ణుఁడు, వెరవరియై మద్రసేన వీరుల నడుపన్. 76

ఉ. అచ్చోటు చేరఁ దోలుము హయంబుల నంబురుహాక్ష! కర్ణునిం
బచ్చడిసేయకే మరలి వచ్చెడు వాఁడను గాను గా దటం
చిచ్చట నిశితసేపు మన మిట్లరకుటిమ యేని స్రుంజయుల్
సచ్చెద రెల్లరున్ వృషనిశాతశరానలఘోరకీలలన్. 77

వ. కావున నీవు వేగిరింపు మనిన నో గాక ము ప్రేతాంబుధితిక్వరికగతిం గర్ణరథా
భ్యర్ణంబునకు నిజరథంబు సోవ వారురంబులఁ దోలి పాంచాలాదిబలంబుల జాలి
సోఁ జేసె నా సమయంబున వాసవాశనిసమ మ్మగు నర్జునరథఘోషమ్ము నాలించి
కేతుప్రచారంబుం బోలించి శల్యుండు కర్ణుం గాంచి యి ట్లనియె. 78

మ. హరిసారథ్యము వాసరధ్వజము శ్వేతాశ్వద్వయద్వంద్వమున్
వరశస్త్రాస్త్రవిభూషణం బయిన దివ్యస్యందనం బెక్కి భీ
కరుఁడై నీపయి వచ్చు చుండె నెవనిం గాంక్షింతొ నీ వమ్మహా
పురుషుం డర్జునుఁ డెల్లశాత్రవుల ననూన్మూలించుచున్ లీలమై. 79

మ. అదె గాండీవమహారవంబు దివమం దత్యంతమున్ మ్రోయ భీ
ప్రదుఁడై మూఁకల కెల్ల నొండొకనితోఁ బ్రత్యర్థియై పోరుకో

మదిఁ గావింపక సీవయుఁ బడి నినుఁ మర్దించునుత్సాహముం
బొందలు నచ్చెఁ జేసి వానిఁ గుమ్మి యశేషము బొందఁగ లో నెచుమా. 80

వ. మఱియు ధర్మసంధనుండు విరసుం డగుటయు నకులసహదేవులును శిఖండిసాత్యకులును ద్రౌపదేయధృష్టద్యుమ్నులును యుధామన్యూత్తమౌజసులు నోడిపోవుటయు నక్కోదగుం డలయుటయు గాంచి కోపించి క్రోధతామ్రేక్షణుండై శ్వేతవాహనుండొక్కరుండ యుక్కుమిగిలి నిన్నుం దాకనేతెంచుచున్నవాఁడు నీవు గా కమ్మహారథుని మొగ్గొనం జాలువిలుకాఁ డన్యుం డెవ్వండును లేఁడు గావున నీ వాయెఁ దెచ్చుచానిం దాకి వీఁకం జేసి వేఁ నీరాకరంబుఁ బోలె నాగుము నీవు భీష్మద్రోణకృపాశ్వత్థామలకుం గీటువన్నవాఁడవిప్పు డీమహాభారంబు నీపైఁ బడియున్న దిన్నరుఁడు నాలుకలు గ్రోయునగబుధవలెను ఱాకై లిఖుబలీనర్దంబుఁ బెఱుఁగునను మహారణ్యసంచారి యగుకోలుపులిలీలను గోపాటుఁ బడఁబెట్టుఁడై యున్నవాఁడు వానిభయంబున ధార్తరాష్ట్రులు లెల్లరు నొల్లఁ బోయి నీశరణం బవేక్షించి వీక్షించుచున్నవారు పైఁ దేహంబ్బకాంభోజగాంధారులమున్ జయించి తొల్లి దుర్యోధనుని విధవలం బ్రస్తరిల్లం జేసినవాడను నేఁ బాంచాలసృంజయ సూతాలనేసి కౌరవకులంబు నకు విజయం బొపాదింపు మనిన గర్ణుం డెఱిఁగి కిట్లనియె. 81

మ. ప్రకటం బండితి పీఁచు నా కిపుడు నీపైఁ బ్రేమ యయ్యెన్ సము
త్తుంగశౌర్యధనుష్టటీ నినదవిద్యుద్భాసి బాణోత్కరం
బుం బాహాబలముం గలిగి నిలుతున్ గోవింద! ప్రత్యర్థులం
దకు మోమాత్రగరంగనాథ! నిజ మేనాఁకున్ని వా దాఁటఁగన్. 82

తే. ఇపుడు నే నొక్కఁ డంతటి మున్నమూ ర్ఖ, శ్రీకరం బి ష్టాస్త్రములఁ గూడి ద్రోణకుమారకృ
ష్ణుల మ్మఱి వీరి యేమి కలుగఁ గడఁ బెట్టుకొని చూచియిచ్చి మోక్షాత్తిఁ గాంతు. 83

ఆ. అనుచు శల్యుఁ బల్కి యాపుచు నోకర్ణి! యీకుఁ డెందుఁ బోకి నాఁడు
సుతుఁ డజయ్యుఁ గాఁగ సతిఁ డుఁలో సంపెను, రిపుఁ గర్ణసహితుఁ డేమి చెప్ప. 84

వ. అనినఁ గర్ణుఁడు మెచ్చుచు. 85

మ. మనవిన్నంతకు స్పర్ధిజో దొరకుఁ డేమున్నాఁడఁగా లేనిమొం
ట నిజం బీసుర గాజపుత్రుఁడు ధనుష్టంకారమున్ జేయుచుఁ
గనిశాతాస్త్రములకోటులఁ బ్రసరమో సుగ్రహస్తాస్త్రమున్
బునఁ గంపమ్మును స్వేదముం గలుగ నెట్లుం జూడ లే వెవ్వరున్. 86

వ. మఱియు నమ్మహారథుండు. 87

ఉ. కైదువు చేతఁ బట్టు నెడఁ గ్రాలుదృఢత్వము లాఘవం బిలన్
జోదులకేకికిం గలుగఁ జూడ మనేకశతాంబకంబులం
బ్రోదియ యొక్కతూపువలెఁ బోసి యరి న్నిలువెడు నేని క్రోశ మా
త్రాన్నశతదూరమందుఁ బడునట్టివగుచ్ వృథ నోవ కెప్పుడున్. 88

చ. ఘనుఁడు నిజప్రభావమున ఖాండవమందు హుతాశనుం గడుం
దనియఁగఁ జేసె వానివలనన్ మురవైరికిఁ జక్రరాజమున్
దనకు మహాశ్వయోజితరథంబును గాండివ మక్షయోషధుల్
ఘనశరశస్త్రము ల్వడయఁ గల్గె మహాభుజుఁ డాతఁ డల్వుఁడే. 89

తే. లోకపాలురవలన నసేకము లగు,నస్త్రములు నొంది కాలకేయాదివైత్య
సమితిఁ దనుమాడి దేవలోకమున దేవ,శత్రి మనుచింపసమునుఁ బండె ధన్యుఁ డతఁడు.

చ. పశుపతితోడఁ బోరి కొని పాశుపతాస్త్రము సగ్రహించుటల్
విశదము సర్వలోకనుతవీరుఁ డతండు విరాటపీఠిలో
బశుపులఁ బట్టునాఁ డొకఁడ వచ్చి మహాహవముం బొనర్చి యీ
దృశులను మమ్ము గెల్చి పసియెల్ల మరల్చి గ్రహించెఁ జేలముల్. 91

సీ. కృష్ణద్వితీయుఁ డీజిష్ణుని బోలిన,విలుకాఁడు లే డెల్లవిక్షపములఁ
నీవీర్యవంతుని యిష్టగుణము లెన్న, ననుపుగా దేఁపట్లఁ బూన్ప నిలువఁ గాని
యేకరథస్థులై నేఁ జెంచుకృష్ణులు, వీరిఁ బంచిన నాకు వెఱపు దోఁచు
నైన వీరలు మాఱాకొఁ నేను గా కొక్కఁ,డోటుమానిసి లేము భూతలమునఁ
తే. గావున న్నేఁడు కాలాగ్నికరణి మెఱయు,ఫల్గునునితోడఁ బోరునఁ బ్రతిఘటించి
పోరుపడుఁ జూడ నెంచితి పార్థివేంద్ర,యిట్లు చిరకాలవాంఛిత మెయ్యెఁగు మీవు.

తే. నామనోరథసిద్ధి యీనాఁటి కిట్లు,కాఁ గలదు లీల గ్రహ్మణులు గండడంచి
యుర్విపైఁ బడఁ బెల్లైన నోఁడె వాఁగు, నన్నటులొనర్పఁ దొండనీ వెన్న నిపుడ.

వ. అని శల్యునకుఁ జెప్పి యప్పటి కాలమేఘగర్జనినాదమేదురంబుగ సింహనాదంబు
గావించి కిన్నరుం డర్జునేగవాను సినందనునిముదమొకిం జని తదభినందితుఁడై సంభా
షించుచుఁ గృష్ణకృపవర్మాశ్వత్థామశకునిప్రభృతులను దనతమ్మునిం దక్కినసైనికవ
రిగణనుం గని మీ రల్లయిల్లు బైసమునుమున్న కృష్ణార్జునులు నతనిమి శరపరం
పరలు నలుమొంపు డో నవల నశ్రమాంబున వారిఁ జయించెద ననిపలికిన వా ర్వెల్లరు
నట్ల యగుం గాకృత మని వానినిడేశంబునంజేసి విక్రమాటోపదీపితులై నేనాసము

దాయసమన్వితంబుగా సత్కరించుచుం జని సవ్యసాచి నకులసహదేవ నానావిధసాయకాసారంబు నిగిడించుటయు నమ్మహాభుజుండు గనుమొగిలి జుగుప్సారంబున నిండి పయుపయిం బొటమచ్చునదీనదంబులు నెల్ల నీరాకరంబులోలె దనలో నడంచి కొని చించి సంధానమోక్షణంబులు వెలయంగ లెక్కుగ లేనివెలంగుల శరపరంపరలం బరగించి ద్వీరదంబులు విసర్పించి తురంగంబులం దూలించి రథంబులు మర్దించుచి సారథులు సమయించి రథంబులు నధిష్ఠించి మండలీకృతకార్ముకుండై యుగవిగమసమయమార్తాండునిచందంబున మండుచు నేరికిం దేలి చూడ రాక కార్చిచ్చు కాననంబులంబోలె మనచతురంగబలైశ్వర్యంబు లైశ్వర్యంబు నొందం జెట్టిలించి సిలా నేయుచున్నంతఁ గృపకృతవర్మాశ్వత్థామకుర్యోధనులు లెదిరి పెరుకుక్కనం జోర్చి ధారాధరంబులు నీరధారలు ధరాధరంబులనుం బోలె శరాసారంబులం గప్పి రప్పు డప్పాండుసుతుఁడు.

—అశ్వత్థామ పాండవసైన్యంబు చిరుమాడుట తెలుపుట—

ఉ. మిప్పిఱి గొన్నశౌర్య మెద మిట్టగ మొమ్మొనవాలుదాల్చినా
నొప్పుచు నప్పరాశుగసమున్నతి యంతయు నింతలోఁ జెడం
గుప్పుచు దివ్యబాణములు గోముగ సూపుచు నక్కుఱుంచిపో
గొప్పలు మూఁడు మూఁ డయినయుగ్రశరంబులు నేసె వారలన్. 95

వ. అప్పు డశ్వత్థామ. 96

నీ. పది నాఁడితూపులు పాండవులపై మూఁడు, వాఁకొని యు న్నిద్దఱనిమోద
నాలుగారపములు నాలుబ్బిగములపై, రెక్కమ్ము లొక్కటిపేరుమోద
నడరించి వడి సూత నకులులపై నగ్ని ధ, ర్మజుఁడు మూఁ డమ్ములు సాలపె నొంచి
సారథిత్రయ మొక్కశాతశరప్రయు, క్తంబు చక్రంబు నాల్గిటఁ బగిచి హరుల
తే. ధ్వజము మూఁడింట ముక్కలై పడఁగఁ జేసి, విల్లు విఱుగంగ నేయుచు విసిఁగు పఱుచు
భూసురుఁడు భూగతుం డయి భోగిభోగ, సదృశ మగుసోమువిల్లు గొనసనలిపెఁ గలనుఁ. 97

వ. అంతఁ గృపుఁడును కృతవర్మయు సుయోధనుఁడు నశ్వత్థామ దలకడఁచి రణముఖం బలంకరించి వారిదమ్ములు పవాకకుం బోలె శరజాలంబు గుప్పించి నరుం గుప్పటయు నప్పుగుసింహంబుఁ సింహపరాక్రమస్ఫురణంబున బిలిమోదం గవియు పాకశాసనునివీఁక వారిమోదం గవిసి. 98

చ. కృపునిశరాసనంబు దునిఁగించి పాయంబులు నొంచి కేతువున్
విపులఁ బడంగఁ ద్రుంచి రథనేమృజవం బుడిగించి వానిపై
నపరిమితాశుగంబులు రయంబున నేయుచు గౌతమాంగ మ
ల్లపుఁ బదీసుతాంగ మగునట్లు ఘనార్చె బృషత్కఁడంక్తులన్. 99

వ. ఇట్లు సూతము నోడించి. 100

తే. కురుపతినిఁ దాఁకి పడఁగను మూర్ఛిల్లు, విఱిచి కృతవర్మసేన యుగ్రముగ నొత్తఁగఁ జేసి
గుఱ్ఱములఁ జంపి వారిత్రోఁ గూడియున్న, బలగములనెల్లఁ దాఁకి శరవరపరంపరలఁ నేసె.101

వ. ఆచతురంగసైన్యం బెల్లఁ బెల్లగిలి విదారితశకుబంధం బయినతటాకంబునుదకంబు
వలె విశీర్ణంబై వెఱచఱచి పఱచిన నంతఁ దన్ను మాటొక్కఁ డయినమూఁకలు సమ్మర్దించి
వారిం డాపలించి సరయంబుగం బోవుచున్న సవ్యసాచి సమ్మర్దిమాత్స్యంబునం గారణ
వీరు లడ్డగించిరం గని నకులసహదేవసాత్యకిశిఖండి ధర్మజానుజులు వెనుకొని
బొంగి యార్చుచు వచ్చి వారిం దాకుకొంచి నానావిధాస్త్రశస్త్రజాలంబులు వఱిగించి
దశదిశలం జిమ్మ చీఁకట్లు పఱవిచి రోలుముసంగుపగిది నగ్గురాలుగా త్రొక్కి దేవ
దానవులకుం బోలె నాభీల బహుళ సంగ్రామంబు సలుపుచో బలభేదనాత్మజుఁడు
కురుబలార్ణవనిమగ్నుం డగుభీమసేను నుద్ధరింపుచు ధృష్టద్యుమ్నుఁ డతని గర్ణమూలంబు
త్రాసీకరంబుఁ బయిం గవిసి తిరోధిరిణంబులకుం బోరు ఱోలు ప్లవగరిపుం బెల్లు
నటియ ప్రక్ష్వేడనంబులు గల్పఁ బఱ్ఱి కేలియు సవచారంబునకు గానివిధంబున భల్ల
తూరప్రనారాచాదినానావిధశస్త్రంబులు గాత్రంబులు ఖండించియు శిరంబులు చిది
పియుఁ గరంబులు గరుడరించియు మాంసంబు లాఱ్ఱొల్లునేపియు గొండతేరుల గుప్ప
గూల్చియు నేనుంగులు బీనుంగులుగా గావించియు హైమోత్తరకాయులు నీరుఁ బించియు సంగ
రాంగణ బంతయుఁ బీనుంగుమెట్టలు గావించి ప్రళయకాలాంతకాలమేఘుగర్జారావం
బుఁ బోలె నుద్భటంబును భీషణంబును నగుసింహనాదంబు గావించి భూతంబులు
టిల్లం జేసె నాలో నెడరిఁ దమ్ముఁ డనుకొని మహాబలుఁడగు దుర్యోధనుఁ డవమానంబు
పోకుకొని చచ్చియు విన్నప్పుచిచ్చులపగిది కొచ్చి కొచ్చి యుగ్రుఁడు నిర్భరక్రోధుఁడైన విసు
ద్ధవాయువిద్ధ మగునానాచందనవనంబుఁ బిచ్చియు గాంచిచూచి యడరిన కడిమిచేఁ గడఁగి
రూపు మాసియు నవవాతాలంబు మున్నగ్గుమగిలినబలాహకంబు నై చనుదెంచియు
భీమసేనుం డుడుపు మాడిగి వె చ్చిన్నిచ్చి వెచ్చనూర్చునుసూర్యబింబమగుచందంబు గాంతే
యూవరజుఁడు హిడింబాంతకునంతికంబునం కరిగి మహాస్త్రిమాత్రం బతనిఁ జోడం
బసంగించి యుగ్రస్థిరుండు విశాల్యుండై కురుబలాగ్రసరుం డగు వాఁడు వలె నొక్కఁడుగ్రి చ రథమున్
తుండైరథసూతసంబున గతాతాగాంగేయద్రుపదాత్మజాదిక్షితిసురుఁ డగుశిఖం
డివైనైన్యంబువైఁ గవియఁ బెనఁటియునా. 102

పంచ. పదంద్రు రున్ననేనుఁ బెనఁ వారుఁడినుమూఁకలో
గదాసితోమర క్షురప్రఖడ్గపట్టిసాస్త్రులై
ప్రదీప్తకోప మేఁపు సూఁపచ్చి చిచ్చుఁగిచ్చుఁగొ
మదేభరాజముఁ బలె ధనంజయుఁ బాసిచుచున్. 103

—కర్ణుఁడు పదుఁగ్రు నగుం దాఁకి మృఁఁలగుట—

క. కరములఁ బైపై నేసిన, సరకుగొనక వారిఁ గృష్ణసారథ్యముఁ గ్
సరయముగ దాఁఁలించుచు, నరిగెఁ గాండీవి కర్ణు నతిమెఱుబుద్ధిఁ. 104

క. తమకు బరాఙ్ముఖుఁ డయ్యెఁ, నమరిభయంబునను సవ్యసాచి యటంచుఁ్
గ్రమమతి వారలు వారిఁ, దమకింపుచు వెన్నుఁదన్ని తతిమి రఱుముచున్. 105

ఉ. వారలఁ జూచి నవ్వుచును వాసవనందనుఁ డేచి చిత్తమం
దీరస మెత్త నెత్తి శిర మేడ్తఱిఁ జూపుచు వారిఁ బొక్కఁ్-ములఁ్
వారితురంగమంబులను వారిశరాసనములఁ్ శరంబులుఁ్
ధారణిఁ ద్రెళ్ళ నేసె భుజదర్పమునన్ నెలవంకతూపులఁ్. 106

ఆ. కన్నుఁగొనల కెంపు గదర నెండియు నోడు, గఱచి పదిశిలీముఖము లొకంట
ఁ విడిచి వారిఁ బులుపుమైఁ బడ నేసె,నాటకాఁడువోలె నర్జునుండు. 107

క. కర్ణాలంకారములఁ్, వర్ణింపంబడినవారివక్ష్యములు రథా
భ్యర్ణావనిమీఁదఁబడి, స్వర్ణాబ్జము లనఁగ నొప్పె సదమలకాంతిఁ. 108

వ. అట్లు కుమారదశకంబుం గుప్పళించి పెచ్చనం గదలి శేతాశ్వుం డశ్వవేగం బభివ
ర్ణించుచుఁ గర్ణరథంబుఁ దరియ నరుగుచుఁ గండుకొని ఘోరం బగుపారలోకి
కంబు నేయుచుం బాయక తొంబంద్రు సంశప్తకవీరు లద్దారి నెదిరించి క్రూరనారా
చవర్షంబు నిగిడించుటయు నబ్బలుమగండు గాండీవమున్మ్రోఁ్కాండప్రకాండతండంబున
ఖండించుటయు వానుం గతాసులై పుణ్యావసానం బయినంతఁ ద్రిదివంబునుండి
విమానంబులతోఁ గ్రిక్కఱి బఱుపిద్ధపుఱుపులచాదంబున రథంబులఁజాతి పడి రుత
నింతిలో నెంతయుం బంగంబున నితలింతలు గానిదంతావళాశ్వరథసంతతులతోఁ
గుఱుసైన్యంబు సైన్యంబు దక్కిఁ్ మొక్కఁ్లంబుగా నక్కఁ్రువీరుం దాఁకి వీఁకమెయి
శక్తితోమరప్రాసగదాసిసాయకంబులు నొప్పించుచు నంతరిక్షం బెల్ల శరమయంబు
గావించి రప్పు డప్పరుసవరేణ్యుం డగణ్యశరాక్రమక్రమంబున నాశరవర్షంబం
తయు నంశుమంతుండు నిజాంశుసంతతు లంతమసంబునుం బోలె విజృంభించినంతం
దోడన పదమూఁడునూర్ల మదమాతంగంబులతోఁ గఱకుతురక లతిముఖి నతిమి
షరిషరివిధంబులం గర్ణనాళీకనారాచతోమరప్రాసాసిశక్తిముసలముద్గరాదిసాధనంబులం
బరఁగించి నొంచినం గాంచి కాంచనాంబరనఖుం డాశస్త్రవృష్టి నడఁగించుచు భల్లా
ర్ధచంద్ర శిలీముఖంబులు వాని నావారణంబులును వాని సపతాకధ్వజాదిసాధనం

బులను గనుపుగొల్పె నట్టియెడ గాండివమ్ము బిట్టు మ్రోయుచుండ హేమపుంఖశ
రార్దితంబు లగునేనుంగులు పీనుంగులై వజ్రాభిహతంబు లైనసాగ్నిజ్వాలాద్రులఁ
బోలె నేలఁగుం గూలెఁ గూలినం జూచి రావృతులం ద్రోచి పాఱువారువంబు
లను సారథులకుం జక్కఁబడక దిక్కు-దిక్కు-నకు రథంబు లీడ్చుకొని పఱచుర
థ్యంబులును రథులు సారథులుం దెగి మ్రోఁచువడినతేరులును నానావిధాయుధం
బులును గుప్పలును దిప్పలైనం బోరుఘోరం బయ్యె నయ్యెడ నయ్యర్జు
నుండు కోలుమసంగి తనకు మాఱుమలతువారు లేక పీఁకం జూపుచున్నతఱి
నరసి మరున్నందనుం డానందంబునం దనమును మెల్ల నొల్లఁబోఁ జేసి తమ్మునిం
డాసి ప్రాకారాట్టపురద్వారదారణంబును దారుణంబు నై నరనాగాశ్వభోజనంబునం
జేసి కాళరాత్రిం బోని నిజగదాదండంబు బాహుచండసుండితంబు గావించి
హతావశిష్టం బగుచతురంగబలంబును నుఱుమాడుచుండె నట్టియెడ దిట్టపడి భూరి
పతివారంబు తన్నుఁ బరివేష్టించుటయు నమ్మహాబలాత్మజుండు. 109

—భీమసేనుండు విజృంభించి కురుసేనం బరిమార్చుట—

సీ. కాలకాలుం డనఁ గ్రాలి గదాదండ, సుండితహస్తఁడై గండుమిగిలి
సాగరోపమ మైనచతురంగబలమునఁ, జొచ్చి విచ్చలవిడి నిచ్చఁ దిరిగి
మకరాలయము మహామకర మట్లు కలంచి, కొండలం బోని నేదండములను
బిండిపిండిగఁ జేసి దండికెక్కి-నమేటి, గుట్టుపుదడములఁ గుప్పగూల్చి
తే. స్యందనంబులఁ బోవు లుదంచు నిలిపి, రావృతులతోడఁ గాలిబా ట్లేవలకునఁ
గానరాన ట్లొనర్చి సంగ్రామకేళిఁ, దేలె భయదారనం బెల్లదెసల నిండ. 110
తే. భగ్నమూర్ధాస్థి హస్తాంఘ్రిశీర్ణదంత, సంతతులు గల్గి తనువెల్ల నీతజమయము
గాఁగ నరగజాశ్వంబులు గానఁ బడియె, నవనిఁ గ్రవ్యాదభుక్తిపదార్థము లయి. 111
క. అత్తఱి మాంసాస్థులు దిని, నెత్తురు వసతోడఁ ద్రావి నెఱి గొని తృప్తిం
బొత్తుకొన మిత్తి యో యన, గత్తరిలుచు భీతునిగద గ్రక్కునఁ ద్రిరిగెన్. 112
వ. ఇట్లు పదివేలగజాశ్వపత్తుల నత్తఱి మిత్తికిం బెట్టి గాఢ్పుపట్టి మఱియుం గ్రుద్ధుండైగదా
దండంబు నిజ భుజాదండంబులం దీపింపఁ గాలదండమండితుం డగు నంతకుండో యన
నాధ్వసంబు వుట్టఁ జేయుచు వేదండశతండంబులపయిం బడి తుండంబులు గండ్రించియు
గండంబు లుపిండివెట్టియుఁ గుంభంబు లూరి నేసియుఁ డొక్క-లు దుక్క-లునేసియుఁ
గాళ్లు ద్రెళ్ళనేసియు నారోహకులతోడ నడగొండలో యనం బగు వానిఁ బెక్కు-వేల
నుక్క-డంచి రథం బధిష్ఠించి వెండియు నాళంకలనందను ననుసరించె నాతండునువాఁడి

వత్తలై యోటమి వాటించి లేట మొగంబు వెట్టి పరాఙ్ములై పోవువారిం బోసిక పొదివి ప్రదరపరంపరలం గుప్పి నొప్పించె నప్పుడు బలారాతిసూతి బాణపాతంబు నకు గుఱి గాని ప్రాణియు రక్తసిక్తంబు గాని సత్వంబును ధైర్యంబు నొందనిభూతం బును లెక్క కొక్కటి యైన లే దయ్యె నయ్యెడ సీబలంగంబువా రారఁబూచిన ప్రమోదగుప్రమాకుఁజోక నార్తరవం బెసంగ నలాతచక్రంబు త్రిప్పిన చొప్పునఁ బరిభ్రమించుచు మించినపార్థపరాక్రమంబునకు వెఱచఱచి సూతసూతిజీవితంబుపై నాశ విడిచి విఱిగి పఱచుటయుఁ బొగ్గుండు గ్నద్ధుండై భీమప్రముఖులకుఁ బ్రహర్షం బాపాదించుచు వెన్నంటి తఱిమెఁ దఱిమినం జెఱలి నిర్విషపన్నగంబులువోలె నూర్చుచు నీకొమాయలు కుపవీరులం గూడి కార్ముకులు మృత్యుభయంబున ధర్మంబు నాశ్రయించినచందంబున సూతనందనుమఱుపు సొచ్చి కావు కావు మని మొఱ వెట్టుటయు నమ్మహాభుజుండు విజయశరసాగరంబున మునింగినవారికి ద్వీపంబు లోలె నై సముద్ధరించి నేను గల వెఱకుం డని యూఱడించుచు బరవసం బాపా దించి ధనుష్టంకారంబు గావించుచు విఱిగినమూఁకం గూర్చుకొని పాంచాలసేనయై గవియుచెంచి. 113

—కర్ణుండు పాంచాలసేనయై గవసి పరాక్రమించుట—

తరువోజ. సరభసంబున సూతసంభవుఁ డెల్ల శరపరంపరలఁ బాంచాలసైన్యముల
నరిమి మహావాత మంబుదపంక్తి నట్లు తూలించెడునవసరమందు
నరమరి లేక తదాత్మసంజాతుఁ డగుజనమేజయుఁ డనువాఁడు వానిఁ
బరిభవవిధినుల భర్జించి నొంచఁ బ్రికుకితాత్ముం డయి పిలిచి కర్ణుండు. 114

సీ. జనమేజయునిసారథినిఁ గూలఁగా నేసి, తురగంబులం గూల్చితోడుపడఁగఁ
జొచ్చుశతానీకసుతసోములశరాస,నమ్ములు దునుమాడి నాగసముల
షట్కంబు పఱపి ధృష్టద్యుమ్నుమెయి నొంచి, ఘోటకంబుల లీల గీటడంచి
సాత్యకిరథ్యముల్ సాల్వుడ నొనరించి, కైకయసుతుని విశోకు నడఁచి

తే. యేడ్తెఱం జూపుటయుఁ గైకయేశ్వరుండు, గొడుకుఁ జంపుట కెంతయుఁ గోపపూర్ణి
తారుణేక్షణుఁ డై కర్ణు నాత్మజునిఁ బ్రిసేనునిఁ నొవ్వనేసె నిశితశరములఁ. 115

చ. సుతు నటు నొవ్వనేయఁ గని సూతసుతుండు కరంబు నవ్వుచుఁ
మతి నొకయింతకోప మలమఁ నిశితార్ధశశాంకసాయక
త్రితయమునఁ గరద్వయము ద్రెంచి శిరంబు బిఱాన ద్రుంచినఁ
గుతలమునం దతండు వడె గొడ్డలి పెట్టునఁ బెట్టుకైవడిఁ. 116

వ. అట్లు కేకయుండు పడినయంతలోన. 117

క. హతతురగుఁ డైనశినిసరు, నతులితగతిఁ దాఁకి చంపునాసమయిత్ సూ
తతనూజనెయూఁ జుఁడుపు, నశేశరు లగ్ని రొంపెఁ జొలగాటమునిత్. 118

క. చిఱునగ వాననసీమ, న్నెఱిమిమాటి శినిక్వోసుఁడు సరితాఁకుగ మో
డ్డెఱ దీసియేసి నేల్మిసి, నటకే ప్రసేనుశిరంబు నఁ బెకాడఁ జనన్. 119

మ. సుతశోకార్దితుఁ డైనకృష్ణఁ జెలుకా యుద్ధస్థలాగ్రంబుతోఁ
బ్రతిలేనట్టిపరాక్రమక్రమముగా బోఁటాఁడు సంగించి చ
చ్చితి వోరోరి శినేశ! యంచు వినరం జెండాడి మూఁపమ్మగా
నుతిపాత్రుండు శిఖండి దాని మఱి కన్నం బొగ్గఁ జేఁ మూఁడమ్ములన్. 120

తే. కనలి సూతతనూజుఁడు శిఖండికొమ్మకమ్మ, ధ్వజ మొదుపుమి రెం డొనరఁ బరపక్షములు మఱియు
నతని నాతోట నొంచి పార్షతుఁడుపుఁ, గ్రొచ్చి సుతశోకు సమ్మోహఁ గ్రక్కఁ జేసె. 121

వ. అయ్యవసరంబున ద్రుపదసుతుఁ డిట్లు గాండీ యిట్లనియె. 122

మత్త. పోలఁ జూడము కర్ణ డిల్లఁ బోరసల్పుచునున్న వాఁ
డాలకింపఁగ నార్తనాదము లయ్యెఁ బొవ్వతపుత్రునిం
గూలిచెన్ మనసేన నన్న మగుం దలంపఁగ నేఁ డపాం
చాలము లానఁగిరం నెంచినచంద మయ్యెడి నయ్యరో. 123

ఆ. వేగిరింపు మంగవిషయేశ్వరుని వాసిఁ, బ్రగడఁ జేయుఁ డని కనంగఁ బన్న
నవ్వు నవ్వి నరుఁడు నాచాయఁ దిరిఁ బూచి, తేపు నడపుమటకుఁ దెలి గ్రహించి 124

న. అన వాయుదేవుఁ డప్పు చేయుటయు నప్పుడుఁ గాండీవసుఁ డాక్షణంబు రాఁ
జెనఁగఁ గిష్ణుఁ గడసి కాంచి యధికరిపుల గాపించుచు నాగాశ్వరథధ్వజాదుల వేధిం
పఁ దొడంగె నట్టిభీమసేనుఁడు గావిడకిం దోడుపడ నుష్ట్రమోఖుండు యుధామ
న్యుండు జనమేజయుండు శిఖండి ధృష్టద్యుమ్నుండును వారిపృష్ఠరక్షకులు చని
శరాసారంబు వఱలించి రంతఁ గర్ణుండును. 125

సీ. మండలీకృతకార్ముకుం డయ్యుఁ బూర్వీని, నాదంబు దిక్కుల మేదురముగ
నారాచతతులు నాసారంబు గల్పించి, పంచపాంచాలభూపాలసుతులు
చాపధ్వజాదులు రూపఱఁ గావించి, పరివేషమున నొప్పభానునట్లు
దేదీప్యమానుఁ డై దీపించి నిజబాణ, పాతధ్వనుల నోల బధిరుల జేసి

తే. పార్షతుని మూఁడిట శిఖండి బదియు రెంట, నుష్ట్రకేతనుఁ డాతిం బొత్తి మొత్తి
మూఁడిటన్ యుధామన్యుని మూఁడిట జన, మేజయుని నొంచి సింహంబు నోజ నార్చె.

శా. పాంచాలాత్మజపంచకం బటులు సంపాప్తార్థి వర్తించుచుం
జంచత్కార్ముకుఁ డైనసూతసుతునిన్ సంఖ్యంబునం దాఁగియుం
బంచశ్రోత్రముఖేంద్రియార్థములు సంప్రాప్తాత్మ యోగిం బలెఁ
గించిన్మాత్రమునేఁ గలంచుటకు శక్తిం గర్ణు రథ్యుక్. 127

ఉ. ఈగతి నోడి కర్ణునకు నెంతయు వంతకునై రణాబ్ధిలో
బాగతి మున్నుమాతులులఁ బాఱఁ గనుంగొని ద్రౌపదీసుతు
ల్సాఁగి సముద్ధరించిరి కలం బవియ జలరాశిమగ్నులై
యేఁగెడుబేరులం గదసి యేలెడునావలవారలో యనన్. 128

సీ. అంతట నన్నగ్ధ్రఁ డయి నచ్చి శినిపుఁడు, డుంగనాథునిపైను వాడనేసి
నీతనూజునిమేన నిగిడించి యెన్నిడ,తూపులఁ జేవాఁడిఁ జూపుటయును
గృపకృతవర్మలు నృపతియుఁ గిన్నఁబు, నలుపు రాతనుఁయి నలుకఁ జేసి
శితసాయకంబులు చిలికి రట్టేఁడు ద,గీశులఁ దాఁకుచై త్యేశుకరణి

తే. నరయ నొప్పచు మధ్యాదినార్కు-నిలలె, బేజగున మించి బహుశరద్ధితులను
నొంచె నెల్లర నంతలోఁ బొంచి నట్లు, వచ్చి కివిసిరి పాంచాలవరులు వాని. 129

ఉ. ఆలము దేవదానవుల కప్పటిచొప్పున నొప్పి వారి కా
భీలమ యయ్యె నయ్యెడ విభిన్నశిరోభయవంబులై గరం
గూలినమానుసుల్ గరులు గుట్టములున్ రథముల్ నిడంబులుం
గోలలు నొప్పెఁ దిప్ప లయి కుప్పలునై కడుఁదెక్క-నంబునై. 130

వ. అయ్యవసరంబున. 131

—♦దుశ్శాసనుఁడు భీమసేనునితోఁ బోరి చచ్చుట♦—

తే. వెఱ పొకింతయు లేక హంవీరుఁ డైన,సున్నసేనుఁడు విల్లు విసర్చుకొనుచు
ననిలజునిఁ దాఁకె నతఁడు సింహమ్ము రురువు,నట్లు లాతని నెదిరించె నాగ్రహమున.

మత్త. వారిపోరు భయంకరం బయి వర్తిలె న్నిమిషాంతర
స్ఫారమై యిత రేతరాయుధభర్త్సనాదులు సెంతయే
దారుణం బయి మేను లొడ్డినదాన జూదము వోలె నై
వారణంబులకుం గరేణువువంక బుట్టినయట్టి నై. 133

తే. శక్రశంబరు లట్టు లాశౌర్యనిధు ల్యాకళాకళ్లను విజయంబు కాంక్ష నేసి
సకలశస్త్రాస్త్రనముదాయసారమునను, బాహుబలమునను బూనిరి రాహవంబు. 134

వ. అట్లు పోరాడుచున్నసమయంబున భీమసేనుండు దుశ్శాసనుం బిలిచి యిట్లనియె 135

ఉ. మాకుమహోపకారములు మాటికిమాటికిని బొగడ్తలో
కైకయశంబు గాంచినమహాత్ముఁడ వీ విటఁ దారసించి తో
శ్రీకరమూర్తి! నీ కిపుడు చేయఁ గలంతటిపూజ సేయఁ గా
నాకు లభించె ధన్యుఁడను నాకొల మంతయు సంతసించెడున్. 136

వ. అనిన నతం డతని కి ట్లనియె. 137

క. ఏటి కిటురిత్త మాటలు, పోటరి వగు దీపు నిన్ను నున్న యెఱుఁగుదున్
నాటివలలుండ వీ వగు, దేటులఁ జూపెదవు గాక హిహిహీ! మెడఁగా. 138

తరువోజ. అనినఁ గందొవలందు నగ్నికణంబు, లంతట నురలంగ నరసి భీముండు
సునిశితంబు లయిన శూరములాదంట, చుఱుకున నినరసుతునిధ్వజంబు
ధనువును దునుమాడి తత్కాలమందుఁ, దగ నొక్క-వాలమ్ము దాఁకంగ నాఁటి
కనుద్రిప్పనంతలోఁ గఱకుట మ్రొగ్గుఁ గైకొని సూతునికరమ్ము దునిమె. 139

క. చులుక స్నీసుతుఁ డొంటి క, విలు గొని రథ్యములఁ దాన వెలయించుచుఁ బే
రలుకం బ్రడెండమ్ములఁ, నలయించె స్నీమసేను నచ్చెరు వొదవన్. 140

తే. మఱియుఁ బయిపయి శరములు పఱపుచు వడి, సూర్యసంకాశమగునొకసునిశితాస్త్ర
గమ్ము పవమాననందనుకాయ మెల్ల, గాఁడిపోవంగఁ బరఁగించె వాఁడి మెఱసి. 141

ఉ. భీముఁడు గాఢవిద్ధుఁ డయి బిట్టు చలించుచు దానఁ జచ్చె నో
నామెయి సొమ్మ గ్రమ్మికొన నాఁటినవేదన కోప లేక తా
నామెయిఁ దేర్పరిఁ బడియె నట్టిటు చేతులు బాఱసాఁచియున్
వేమఱు వెచ్చ నూర్చియును విహ్వలభావము నొంది డిందియున్. 142

క. కౌరవులు నచ్చె ననుచుం, గోరిక నార్వంగ నంత గొంతటిలోనం
దేరుకొని లేచి యార్చె సమీరకుమారుఁడు మీఁదుమిక్కిలి గాఁగన్. 143

ఉత్సాహము. కుఱుకుమారుఁ డంతఁ బోక మోరతరము గా ననిన్
జరపుచున్ మరుత్కుమారుచాప మొఱటఁ గ్రుంచి చె
చ్చెర నియంతమేన నాఁతశితశరంబు లుచ్చి వో
బరపి మఱియు భీము నొంచెఁ బమ్మి తొమ్మిదమ్ములన్. 144

చ. అలిగి మహాబలాత్మజుఁ డహంకృతి మీఱఁగ శక్తిఁ బూని పెం
జలమున నీతనూభవునిచావు దలంచుచు నేసె నేసినం
బెలుచన మండుచుం దనదుమీఁదఁ బడం జనుదెంచుదానినిం
బలు కఱ దుస్సహేనుఁడును బట్టడచెం బదిమార్గణంబులన్. 145

క. ఆపనికి మేలు మే లని, చూపఱు మెచ్చంగ నీసుతుం డొకబాణం
బేపునఁ గైకొని మాఁకతి, కోఁ బుడిసోవ నేసెఁ గోల్పు లెసంగఁ. 146

ఉ. చిచ్చఱమంట లుప్పతిలఁ జిత్తమునం గడు నల్గి భీముఁ డే
నొచ్చితి నంచు నుబ్బకుము నూఱ్ఱొకఁ డాగదతాఁకు సైపు మే
వెచ్చనినీదునె ప్రిపుఁ వేమకరుం బలెఁ దాఁకి త్రోచెఁగఁ
జచ్చితి వీవు చూపు మని సత్వరుఁడై గద నెత్తి వెచ్చినన్. 147

క. నీకొమకు శక్తిఁ గైకొని, పోకార్చుము విసరె వాయుపుత్రుఁడు బ
ల్మాకమెయి గదఁ విసరఁగ, లోకులు కచ్చెరువుపాటు లో నుదయింపఁ. 148

మ. గద వజ్రప్రతిమానమై చని మహోగ్రప్రక్రియ శ్వాస మొ
ప్పొమగం బొఱఁగఁ జేసి నీతసయుపై నుద్వేగంగా వ్రాలినఁ
మదసిక్తాంగమతంగజంబుపలె సమ్యగ్ర్భధానుం డటు
బడివిం డ్లంతటిదవ్వు వోఁ గొలఁగిపోఁగా బోయియుం జేవమై. 149

క. తా నొక్కగదను గైకొని, పూని మహత్వానుమోదఁ బో నేయుటయుఁ
దానికి నింతయుఁ దడుకక, మానసమునఁ గిరుక యొసఁగ మాఱతి యుఱ్ఱఁ. 150

మ. గద వేఱొక్కఁడు పూని పూన్కిమెయి నుగ్రం బ్యూఢి నా ప్రాయ న
య్యది యుర్వీధ్రమునీఁద వాలినువియ ట్లమ్మేఘపై వ్రాలి తే
ర్చిపియఁ సూతుఁ డడంగ గుఱ్ఱములు సంక్షీణంబు లై పోవఁ జ
ల్వే దదాఘాతమున్ భవత్సుతుఁడు నూఁతే వ్నేలకుం బేల్పులు. 151

తే. తనతనుతాణమును శిరస్త్రాణ మంబరములునాభరణంబులు మాల్యములు చిందు
నంపులుగ నేలపైఁ బడి వడిగ దన్ను, కొనుచు వేదనఁ బడియె నీతసయుఁ డధిప. 152

క. ఆలలిఁ గని పాండవపాం,చాలురు హర్షించి సింహసద్మశారవముల్
పోలఁగఁ జేసిరి మనవా, రాలాపము లంచరించి రాస్థిరవములఁ. 153

వ. అంత. 154

ఉ. భీముఁడు భీమవిక్రముఁడు వెల్చ నొనర్చుచు సింహనాదముఁ
భూమికి డిగ్గి నీసుతునిముందటికిం జని చూచి తొల్లి వాఁ
డామెయి ద్రోవదిం దిగిచి నట్టియు వల్వలనొల్చినట్టియున్
బూమెలు లోఁ దలంచుకొని పొంపిరిఁబోమెఱుకన్క పెంపునఁ. 155

ఆ. నేయి వేల్వ మండునిప్ప నా నొప్పచుఁ, గృపునిఁ గర్ణు భోజు నృపుని ద్రౌణి
నరసి యోధులార! దురితాత్ము వీయువ, రాజుఁ జంపుచుంటి రండు కావ, 156

వ. అని పలికి యంత నిలువక. 157

మ. కరవాలంబు కరంబునం గొని కడుం గ్రౌర్యం బవార్యంబుగా
ధరణి న్మెట్టుచు బెట్టు త్రిప్పచు చెసల్ దర్శించుచుం గన్నులం
గురియ నిప్పులు లోప్పచుం గరిపయిం గుప్పించి లంఘించుకే
సరి వోలెం జని కూలి తన్నుకొనుచుం జానున్న రా ముట్టుచున్. 158

—♦భీమసేనుఁడు దుస్సనేనునియుఁగంబు ద్రవ్వి రక్తపానంబుసేయుట♦—

ఉ. ప్రక్కన యుండి కర్ణుఁడు నృపాలుఁడు సూచుచునుండఁ గ్రోధముం
గ్రక్కుచు గాలిపట్టి కడకాలునఁ గంఠము దన్ని పట్టి నే
నెక్కడి వాఁడనో తెలియునే యనరాజ! యటంచు వానిపే
రక్కునఁ జీతి వెచ్చ నగునట్లొచటి న్నెత్తురు ద్రావె దోయిటన్. 159

ఆ. త్రావి త్రావి వానితలఁ గోసియును ద్రావి, తెనివి నొంది పొంది మని యటు నిటు
నెల్లవారు వినఁగ ని ట్లని వాక్కు చ్చెఁ, గోపభూర్ణితాక్షిగోపఁ డగుచు. 160

చ. తలిచనుఁబాలు పాలు దని ద్రాక్షరసంబులు పంచదారలన్
పలుచనిపానకంబులును బొయసముల్ విరితేనె లందిగాఁ
గలిగినరుచ్యపానములకంటె వరంబు సుధోపమంబు నై
యెలమి ఘటిల్లఁ జేసె మది కీగుణిరామృత మింత యెప్పనే. 161

తరువోజ. అని పల్కుచు గతాసు వైనరారాజుననుజుకోపర మారసికోప
మున నవ్వుచును మృత్యుముఖమున నిప్పు మొనరి రక్షింపుఁడ వై ముఱియుచునుంటె
యనుచు మాటికి నెత్తు రానుచు మేన నలఁదుకొనుచు నుండు నతని నీక్షించి
కనులు మూసికొని రాక్షసుఁ డని యెంచి కదలి పాఱిరి ప్రజల్ కడుభీతుగుడిచి. 162

వ. అప్పుడు. 163

తే. వారితోఁ బొలుకర్ణసవరజఁ జిత్ర, సేనునిఁ యుధామన్యుఁడు సేనతోడఁ
దటిమి యేడమ్ము లడరింప మఱలి యాతఁ, డంటి మూఁడింట నతనినాఱింటసూతు. 164

క. నొంచె న్నొంచిన మదిఁ గో, పించుచుఁ బొంచాల్యుఁ డొక్క-విశిఖమ్మున న
ప్పంచజను శిరముఁ ద్రుంచెం, గాంచినకర్ణునకు వగపు గదిరెడురీతిన్. 165

వ. అట్లు తమ్ముండు సచ్చుటకుం గినిసి కర్ణుండు పాండవవాహినిపయిం బడి బడలుపడం
జేయుచుండ నకులుండు వానిం బ్రతిఘటించి పోరుచుండె నిది యి ట్లుండ వృకోద
రుం డట్లు దుస్సనేనుం దునిమి తనివి వోఁ దదీయరక్తంబు సువ్యక్తంబుగఁ దోయి
లించుకొని యెల్లనారు విన ని ట్లనియె. 166

తే. ఓరి దుశ్శాసనా! యిదే పేరె నీదు, నెత్తు ద్రావెద మఱియును నీవు నుమ్మ
పసు లనుచు నాడ నుందువే పసు లని మను, నాడునందఱుపశువులే యనుమేము.

వ. అని మఱియును. 168

సీ. విషము వెట్టుటయును విషసర్పములఁ బుచ్చి,కఱపించుటయుఁ బ్రళ్లఁ గట్టుటయును
విషధిఁ ద్రోయుటయును మిథ వన్ని జతులేళ్ళ,మునఁ బెట్టి కాలిచి పుచ్చుటయును
నికృతిమై జూదంబు నెఱపిరాజ్యముఁ గొంటఁ,యును నరణ్యములపాల్వొనరుచుటయుఁ
దిగిచి ద్రోవది సభఁ బెగనాడుటయు వి,కాటనివీట శ్రమలఁ బెట్టుటయు మఱియు

తే. నెన్న మా కైనకీడులఁ గెల్ల శకుని, కర్ణదుర్యోధనులు నీవు కారణంబు
ఖలులు దుష్టాత్ము లైనమీనాలనమాకు, నెన్నఁడును సౌఖ్యమనుమాటసున్నయయ్యెఁ.

వ. అని గర్హించి పలికి పరమానందకందళితాంతరంగుండై కన్నుఁదోయి జేవురింప దు
స్సనేను నెత్తుటఁ జొట్లిన మేనితో వాసుదేవార్జునులపాలికిం జని కౌరవు లెల్లరు
నాకర్ణించుచుండఁ గంఠం బెత్తి యిట్లనియె. 170

శా. ఏదుశ్శాసను ఱొమ్ము వ్రచ్చి రుధిరం బీమ్రోలరుం జూడ నా
స్వాదింతు రణరంగమం దనుప్రతిజ్ఞం దీర్చితిఁ నేఁ డిఁకన్
మాదుర్యోధనుపెందొడల్ విఱిచి తన్మస్తంబుఁ దన్నంగఁ గృ
త్యాదిం జేసినబాసయు న్నెఱపి సత్యానందముం బొందెదన్. 171

క. అని పలికి వృత్రు నాఁగిం, దునిమినసుత్రాము నట్లు దోర్బల మెసఁగన్
వినుచూలిచూలు సంతస,మున కైవడి సింహనాదమును బొనరించెన్. 172

వ. అట్లు దుశ్శాసనుం ద్రుంగ నేయుట కత్యంతరోషకషాయితాంతరంగులై ప్రతిము
టించి నీపుత్రులు నిషంగియుఁ గవచియుఁ బాశియు దండధారుండును ధనుర్గ్రహుండు
నలోలుపుండును సహుండును చండుండును వాశివేగుండును సువర్చసుండును ననుఁ
బదుం డ్రొక్కఁ బెట్టఁ గాడువట్టిం జుట్టుముట్టి నానాయుధాయుధంబులం బ్రహరించు
టయు నతండు కాలకాలుండవ మాడి పడి వారిని మనవారెల్లఁ జూచు
చుండ మార్గణదశకంబున సంయమనీమార్గంబు వట్టిపోవం జేసినంత మనబలంగంబు
భయార్దితంబై కాందిశీకం బయ్యెఁ గర్ణుండు నంతకాకారం బగునమ్మారుతాత్మజు
మాఱుకొనం జని కూర కారయుచుండ నింగితజ్ఞుం డగుశల్యుండు సోల్లుంతనం
బుగా వాని కిట్లనియె. 173

చ. వెగడుపడంగ నేటికిటు వీరవరేణ్యుఁడ విట్లు పోలునే
తెగువమెయిన్ వృకోదరుఁడు త్రెళ్ళఁగ నేసినదుస్స నేనునిం

దగఁ గని రాజులెల్లఁ బెడదారులు వట్టి రిఁ కెట్లునేయనున్
మగఁటిమి చాల కార్తు డయి మాననసాహసుఁడు నాధిఁ గుంజెఁక్.
174

క. హత శేషులుతమ్ములు కృప,కృతవర్మాదులును నృపతికిం బరిచరులై
మతిలేక మూఁగియుండిరి, కుతుకంబునఁ బొగ్గు లయిరి కోల్తు లెసంగక్.
175

చ. నరునిఁ బురస్కరించుకొని నాల్గుకెలంకులఁ దామ యై మహో
ద్ధురగతిఁ బాండవేయు లతిదోర్బల మేగ్గడ నిన్నె తాఁకఁ గా
ద్వరపడుచున్న వారు భుజదర్ప మెలర్చఁగఁ బొరుషంబునం
బరఁగుచు క్షత్రధర్మమును బాటిగఁ గైకొని తాఁకు మన్నరుక్.
176

ఉ. వేఁడినబర్వు నీదుతలఁ బెట్టి సుయోధనుఁ డున్న వాఁ డదం
గోరికి చేసి నీ కతనికోరిక దీర్చుట పాడి గావునఁ
దేరి ధనంజయుం దఱిమి సొంపుతోవై పొనరింపు మాఁ మొ
ప్పారెడునీకు నిందు విజయంబునఁ గీర్తియు లేక నాకమో.
177

తే. మోహావశమునఁ జె య్యేద నాహసింప, కీవు ని ట్లుంట తలపోసినీవరాత్మ
భవుఁడు వృషసేనుఁ డల్లదె పగఱి నొడుచు, చున్న వాఁ డటుచూడుముకన్ను దెఱచి.

వ. అని ప్రబోధించిన రాధేయుండు క్రోధవిధేయుండై యుద్ధసన్నద్ధుం డయ్యె నయ్యెడఁ
గృద్ధుం డగువృషసేనుండును గదాదండమండితభుండై భీమునిపై నురవడిచుంటయు
నకులుండు వాని నడ్డగించి దొడ్డనారసంబుల సిడంబు వడనేసి విల్లు విఱిసి కత్తళం
బుత్తఱించి మించుటయును.
179

—♦అర్జునుండు వృషసేనుని వధించుట♦—

సీ. వృషసేనుఁ డొండొక్కవి ల్లెత్తి దుశ్శాస,నాత్మకు సంప్రీతి యగుదెఱఁగున
దివ్యాస్త్రతతుల మాద్రీనందను నొంచె, నొంచిన నాతఁ డొక్కించు కలిగి
ప్రత్యస్త్రముల వానిప్రతిభ యంతయు నడఁగారఁ జేయుటయు నకర్ణపుత్రుఁ
డాజ్యాహుతుల నొప్పుననల మట్లయి వెల్గి,వానివనాయుజాశ్వములఁ దునిమె
తే. విరథుఁ డై పాండుతనయుండు ధరకు డిగ్గి, వాలునుం బల్కయుం గొని వానియస్త్ర
శస్త్రముల రూపుమాపుచు సకలసైన్య,సమితిఁ జక్కాడఁ జిత్రప్రచార మెసఁగ
180
తే. అశ్వమేధీయశామిత్రమందు శమిత,పశుగణంబులు నెట్టులు పట్టి చంపు
నట్లు లెగిచి యోధద్విపాహస్రములను, బట్టి చంపెను మాద్రేయుఁ డట్టియెడల.
181
మత్త. వానికోల్తల కోర్వఁ జాలనివాఁడయై వృషసేనుఁ డెం
తే నెఱిం గలవాలుఁ గోల లవెన్నియే నిగిడించుచుం

బూని పోరుచునుండఁ బాండునిపుత్రుకుం డట భీముతో
డానికం గొని కత్తిమిత్తికి నప్పగించె బలావలిన్. 182

సీ. అట్లు విజృంభించి యగ్గునానుఁడు డామి, పార్థుఁ గూడిపోయి నట్లు సాఁచి
వ్రాలుశశాదంబు వలె నేనవై వ్రాలి, చతురంగబలములఁ జదుపుచుండ
నతనిపై వృషసేనుఁ డడరించి పదియు నెన్మిది శ్రధరంబులు మిసిమి మెఱసి
కురిసి తూపులజడి కొఱవివలెఁ దోఁచి, చిత్రప్రహారంబు సేయునతని
తే. వేయిధారల కేడెము వెస నడంచి, ఖడ్గ మాతోట ఖండించి కనలుగుడిచి
మఱి స్థనాంతరమున నొక్క-మార్గణమ్ము, గ్రుచ్చి నచ్చెగుడి ప్రజల్ పిచ్చలింప 183

వ. నకులుండునుం గాష్ణ-కర్ణనారాచాభిహతుండై సత్వరంబ సవ్యసాచి చూచుచుండ
గిరిశృంగంబునకు లంగం గొనుసింగంబుచందంబున భీమసేనునిరథంబు మీఁదికి
లంఘించి శరాసనంబు గ్రహించి శరప్రయోగంబు గావించుచుండె నంత సూత
పౌత్రుం డేకరథస్థుఁడైయన్నదమ్ముపై బాణవర్షంబు గుఱిపించుచుండె వృకోదరుం
డును దమ్మునికి బాసటయై బాణాసారంబు బఱపుచు నరుం జేరి యిట్లనియె. 184

ఉ. చూడుము నీదుతమ్ము నని సూతకులాధముఁడు వీఁ డనిన్
వీడక నొంచుచుండెడిని వీనిని నీ వెదిరింప కుండుటల్
కూడునె నా నతం డడుటకుం జనుఁ జెంచిన మాద్రబిడ్డఁడున్
వేమఱఁ గాంచి నీ విపుడు వీనిని ద్రుంచుము వేగిరించుచున్. 185

వ. అని చెప్పిన నప్పార్థుం డా నరథం బొవ్వళిసేనురథంబు డాయం దోలించుటయు
నాలో ద్రుపదసుతపంచకంబును శైశవయుండును గరిఘటలతోఁ బెక్కండ్రు కుళింద
వీరులును దోడుపడుచుండఁ గృపకృతవర్మాశ్వత్థామసుయోధనులు శకునిపుత్ర పౌ
త్రాదులును వారి కడ్డపడి ఘోరయుద్ధంబు గావించి రయ్యవసరంబున. 186

పంచ. కుళిందరాజపుత్రులం దొకొండు గండుమీఱి తూ
పు లైదు రెండ్లు పూని నాతముఁ సహోశ్వసూతునిన్
బలంబు పేర్పడంగ నేయ భీముఁ డిక్రముం డతం
డెలర్చి కూల్చెఁ బెక్కు-తూపు లేసి వాని హస్తినిన్. 187

ఉత్సాహము. వానితమ్ముఁ డధికరోషభరవశాత్ముఁ డై వడిం
బూని పెక్కు-తోమరముల ముట్ట నేసి యార్చినన్
దాని కిల్లి సౌబలుండు తచ్చిరంబు త్రెస్సిపోఁ
గా నొనర్ప సంకు లూఁది గసిరి ముదము నీజనుల్. 188

తే. అప్పు డిరువాఁగునందు నత్యంతఘోర, మగుచుఁ జతురంగబలముల కాల మయ్యె
నట శతానీకు డిట ద్రోణునాత్మభవుఁ, కారణం బైరి బహుజనక్షయమునకును.

సీ. అంతఁ గుళిందానుజానంతరుఁడు సీకు, మాసుని లు మ్మాడ మార్గణములు
నిగిడించుటయు నతం డొగి శాతశిరముల, వానిచేనుం గిలఁ బడఁగ నేసె
నీసున నతఁ డొండునేనుఁగుం గొల్చిన, నది క్రౌధునిరథంబు చిదియ జేసెఁ
గ్రాథుండు నల్లి తీవ్రశరంబునం దాని, వడిఁ జాపకట్టుగాఁ బడఁగ నేసెఁ

తే. బర్వతేశ్వరుఁ డాక్రోధపతినిఁ గూల్చె, నిభగతుం డగుపర్వతు వృకుఁడు దాఁకి
పదియు రెండింట నోనేయఁ బర్వతుండు, నతనిఁ గరిఁ గొల్చి మట్టించి మృతునిఁ జేసె.

క. దేవా వృధసూనుం డ్రాగ్రావేశ్వరు నేర్గుతోడ గండఁడగించెన్
దేవావృధసూనుని సహ, దేవ్రనిసూనుండు చంపె దీవ్రాస్త్రములన్.

191

క. మఱియొకకుళిందపుత్రుఁడు, నెఱి గలవాఁ డగుచు శకునినిం దాఁకుటయున్
నఱకె నతఁ డతనిశిరమున్, దొఱఁగక వాఁ డెక్కు-హస్తితో నిల నెఱుఁగన్.

192

చ. పవిచే నింద్రుఁడు కొండలం బలె గజవ్రాతంబులం గూల్చువా
ని వరామేయపరాక్రమక్రము శతానీకుం గువిందుఁ డొకం
డు వడిం బేర్చి యెదిర్చి వాఁడిగలయొండున్ రెండు వాలమ్ములన్
నవయం జేయ నతండు వానిశిరముల్ ఖండించె గాండంబులన్.

193

సీ. అప్పుడు వృషసేనుఁ డాగ్రహంబున శతానీకుని మూఁడింటఁ దాఁక నేసి
మూఁడింట నర్జును మూఁడింట భీముని, నేడింట నకులు నొ నేసి మఱియుఁ
బది రెండుతూపులు వసుదేవసుతునిపైఁ, బొదిఁంచి సింగంబుగదిసి నార్చె
మనవారు కొంద ఱాతని మెచ్చుకొనిరి కొం,ద ఱతండు నరునిచేనోఁగు ననిరి

తే. అట్లు పరవీరభూతియై యడరుచూపె,పొగ్రు దీలకించి నకులుఁడు బడలువడుట
నృష్ణిపరుఁ డెంతయును బొంగిపోఁ దగుట, మాని సృసేనుఁ నఱిమెనమ్ములనగుఁడు.

చ. తనపయి దాఁడి వచ్చుభుజదర్పసమంచితు నేర్పుమించినిం
చినగరువంబునం గదిసి చేయులూవు జగం బెఱుంగఁగా
తని శరసంతతిం బొదిగి శత్రుజమూలము నొప్ప నేసియున్
ననివి సనంగ నార్చుచును నవ్వుచు నెవ్వగ దోఁప నెండియున్.

195

చ. నవనవశాతభల్లముల సందననందఁడు డొల్లఁ బోవున
ట్లవిరళరీతి నేసి నిశితాశుకపంచకయుగ్మ మమ్మరు
త్రవరవరాత్మసంభవునిపై నిగిడించి కరంబు నొంచినన్
నవుమొగ మేర్పడ న్నరుఁడు నారసముల్ బము లేయుచు న్వేసఱ.

196

వ. కుటిలభ్రూకటిమై కటంబు లదరఁ గన్నుఁగవఁ గెంపుసొంపార నలుగడం బాఱఁ
జూచి వృషసేనుం జంపఁ నెంచి దుర్యోధనాశ్వత్థామప్రభృతులు వినుచుండఁ గర్ణుం
బిలిచి స్మితపూర్వంబుగా ని ట్లనియె. 197

శా. ఓరీ! సూతకులాధమా! వినుము నే నొండొక్కచో నుండ నీ
వారు స్నీవును గూడి నాసుతునిఁ జావం జేసి దుష్కర్తికిన్
వారు స్వీరును దూఱఁ దా వయితి కీనాఁటఁ భవత్సూను నీ
వారు స్నీవును జూచుచుండ జగము ల్వర్ణింప నే జంపెదన్. 198

ఉ. ఓపితివేని కాచికొను ముగ్రశరాహతి వీనిఁ గూల్చి నే
నాఁపయి నిన్నుఁ గూల్చెద మహారథు లిందఱు నాలకింపఁ గా
సేపలు కొన్ని సన్న డగుసేకలహంబున కేవకారణం
బై పొలుపొందుచుంటివి నృపాత్మజయాతమహాభిమానివై. 199

మత్త. ఏను ని న్ననిఁ గూల నేయుట లెంచి నీవెనుఁ దన్నిఁ బో
నేని దుర్నయ మూఁకయంబున కెల్ల హేతువ యయ్యె నో
వాసి స్నీవితి రాస్టి సూనునిఁ బట్టి నెట్టన మామకు
త్సూనుఁ జేసి పగించుచుచ్చఁడిఁ జూచుమండఁగ నిండుకొన్. 200

వ. అని విజృంభించి. 201

ద్విపదలు. గాండీవజ్యాఘట్టన గుత్కోటి మయి వైపలం గ్రమ్ముకోఁ జేసి భాస్వ
చ్చండవాలు లల్కించఁజెంప్తల్ చదలఁ బాదలఁగా జల్లుచు గల్పకాలో
ద్దండోగ్రుఁ డయి యనఁ సాధ్వస మెలుకుమ సూతప్రభూతప్రభూతుల్
నిండారంగఁ బిన్ని నిష్పల్ నిలిచినటులు వర్ణింపఁగా వేపు చూపెన్. 202

ఉత్సాహము. తూలి నేసి యిట్టిమఱియుఁ దనకుఁ లైకు లైకు దో
ర్బలాఢ్యతా నేసి వాని లేవ నీక మర్మముల్
చాల నెంచి నాల్గుటూరిములన్ శరాసనంబునుం
గేలుదుగయు శిరముఁ ద్రుంచి క్రేణి నేసె నవ్వుచున్. 203

తే. విజయబాణాభిహత మయి వృషకుమారు,శిరము కరములు లేవిచిత్రగాత్ర
మవనిఁ బడె నప్డు మారుతాహతికి శైల,శృంగమునఁనుండి కూలినవృక్షి మట్లు. 204

వ. ఇట్లు పాండుపుత్రప్రతాభిహతుండై ధాత్రిఁ బడినసుతపుత్రు జూచి శోకవ్యాకులిత
చిత్తుండై కర్ణుం డొలుకఁ దత్తత్తిమము నత్తఱి నొత్తికొని వచ్చుకోపాటోపంబున
వేలోద్వృత్తం బగుమహార్ణవంబు వోలె గర్జిల్లుచుఁ గన్ను మిన్నక్షరంగ్రమ్ముచు

చెచ్చెరఁగి విప్పుచున్ భయంకరంబునకు వెచ్చుచుండఁగ నని వాసుదేవుఁ డర్జునున కిట్లనియె. 205

—శ్రీ కృష్ణుఁడు అర్జునునకుఁ గర్ణుఁ జూపి ప్రబోధించుట—

మ. అదె రాధేయుఁడు వచ్చుచుండె నొగి మద్రాజీశ్వరుం డశ్వసం
పద సంధించుచు నుండఁ గింక ఖలశబ్దా బద్ధమార్గంబునం
బాదలం గోతసమాస్థికత్వ మహిపం బుత్సాహుఁ బుత్సాహంబుగాఁ
బ్రదరుబుల్ సగిడించుచు స్మయవయిు గ్రౌర్యంబు వాటించుచున్. 206

చ. అరదము మేఘు మట్లు వివిధారవముల్ ఘనగర్జి లట్లుఁ బొ
స్వర మగుకేతనంబు మఘువిద్ధను వట్లు శరాసనోత్కిప
చ్ఛరిములు వర్ష మట్లు నిజసైన్యము చాతకబృందమట్లు నై
పరఁగఁగ సూతసూనుఁడు సుపర్వజనేశ్వరుఁ డట్లు తోచెడిన్. 207

తరువోజ. వినిపించు నతిదుందుభిధ్వాన మఖిలభీషణోష్ట్రాసమూర్వినిస్వనంబు
ఘనసింహనాదంబు కంజస్వరంబు కర్ణపుటోద్భేదకం బగు దాని
విని మనసైన్యంబు వెఱఁగి సింహంబు విస్మృతారవమును వినినలే ఖ్లిట్లు
కనుకనిం బాతెమ్మ గనుఁగొంటు పార్థ కనియు నీ వి ట్లుంట కార్యంబు గాదు. 208

ఉ. కావున నీవు సుస్థిరతఁ గైకొని యిప్పుడ సర్వయత్నము
జీవ ఘటిల్లఁ జేసికొని సింహపరాక్రము డైనకర్ణునిం
జూవఁగ నేఁడు నీదయిన శౌర్యము ధైర్యము శస్త్రవీర్యముల్
భూవలయం బెఱుంగునటు పొంపిరివోవఁగ జేయు మయ్యనా. 209

తే. కర్ణుఁ డనఁగ సామాన్యుఁడు గాఁడు దేవ, దానవులతోడ లోకసంతతుల నెల్ల
నీఱుగాఁ జేయఁ జాలినవీర్యశౌ చుమి, నీవు గా కేఁ డతనిచెంత నిలువఁ గలఁడు. 210

మాలిని. ఈవు సమస్తుఁడ వెంతలు నేయఁగ నేని యెఱుంగుదు నే నదియున్
భూవలయంబున భూతమహేశ్వరుఁ బోర నెదిర్చినపోటరి వై
దేవతలెల్ల నుతించి యిసుంగినవజ్రశరంబులు తేజరిలన్
జీవ నినంగుమ చెప్పఁగ నేటికి సిద్ధయు బుద్ధియుఁ జీకుఱుగన్. 211

ఉ. నీకు ననాధ్యము ల్గలుగ నేరవు కొండలు పిండి నేయఁగా
నీకరమంద సాధనము నిల్చెను బెల్చనఁ గర్ణ నోర్చుటల్
వాకొన నెంతవాటి యగు వాసవి! యీశవరప్రసాదముం
జేసిన పోరసం జయమును జెందుము నీ కగుఁ గాక శ్రేయముల్ 212

వ. అని గోవిందుండు మందహాససుందరవదనారవిందుండై పలికిన నద్దనుఁ డతని కిట్లనియె. 213

ఆ. లోకగురుఁడ వీవు వాకొనినప్పఁడే,జయము నాకు ధ్రువ మసంశయమ్ము
తేరు మోవనిమ్ము దేవ! కర్ణునిఁ జంప, కీనరుఁడు మరలఁ డింత యైన. 214

ఆ. ఇపుడు నాశరాళి నీల్గినకర్ణునో, వానితూపుగములఁబడిననన్నొ
చూడఁ గలుగు దీవు మూఁడులోకములు మా,కలనుఁ బాగమున్ముండఁగాఁవు సతము.

—కర్ణార్జునుల ద్వంద్వయుద్ధకాలమున దేవతలప్రశ్నోత్తరములు.—

వ. అని పలికి తత్తడులఁ దత్పరంబున నడపింపు మని నియోగించువిజయునకు విజయాశీ ర్వచనంబు వలికి వాసుదేవుఁడు నిమేషాంతరంబున శతాంగం బుగరాజాభిముఖంబు గావించుటయు నతండు పుత్రశోకసంజనితాశ్రుబిందుసందోహనంభరితంబు లైనక న్నుఁదమ్ములఁ గరాంబుజమ్ములఁ నొత్తుగొనుచు మెత్తనిగానిచిత్తంబున హస్తి రోహారుణితాక్షుండై సహస్రాక్షసంభవుని బోరికిఁ జేరి మాఱుకొనియె నప్పు డాదిత్య తేజు లగువారిద్దఱును నున్నిమచ్ఛత్రచామరాదిరాజోపచారసమర్పితులును నానా విధాయుధసంభరితులును దివ్యరథసమారూఢులును దివ్యమాల్యాంబరధారులును దివ్యధ్వజలాంఛితులును సింహశార్దూలనాగమోదితులును నై గోప్తృప్రభంబులభంగిని మత్తమాతంగంబులతెఱంగునను నాభీలహయాస్త్రాలంబులీలను సింహరాజబలంబునను గాలసర్పంబులమాడ్కిని బరస్పరజయోత్సాహంబుఁ గేసి యుభయ సైన్యయుగాంత చంద్రసూర్యులచాడ్పునను వృత్రవాసవులచక్కిని నెక్కొని పెనంగుచుండ నిరు వాఁగుయోధులును నమలోనినిరోధు మాని భేర్యాగితూర్యాగాపంబులును సింహ నాదశంఖనాదంబులును జయజయశబ్దంబులుఁ బోరుకలుగఁ జేసించలవిభూతనం బులు సేయుచు నమ్మేటిపగలుం బూర్తించి హర్షించుచుండి రపుడు సిద్ధచారణ సందోహంబు విస్మయంబు నొందుచుండె నంతరిక్షంబున నెల్లభూతంబులకు నక్క ర్ణార్జునాంతరంబున మిధోభేదంబు లేఱుపడి వివాదాక్షేపంబు లుప్పతిల్లె దేవదాన వగంధర్వపిశాచోరగరాక్షసాదు లుభయపక్షంబు లాశ్రయించి జయాపజయంబు లుగ్గడించి రందుఁ గర్ణపక్షంబున నంతరిక్షంబును నసురులును గుహ్యకులును శూద్ర సర్పంబులును సంకరజాతులును భూతప్రేతపిశాచాదులును బహుపక్షమృగాదులును నశ్వసపక్షంబున భూమియు మునులును సిద్ధచారణులును నైనతేయాద్యుత్తమఖగం బులును నిధులును సాఖ్యానపంచమంబులగువేదంబులును వేదశీర్షంబులును వాసుకి ప్రభృత్యనేకభోగిరాజంబులును వసువులు మరుత్తులుసాధ్యులు మొదలగువారునునిలిచి

సోమప్రముఖులును దేవర్షిబ్రహ్మర్షిరాజర్షులును గంధర్వాప్సరోగణంబులును బొంది
యుండి ఈశ్వరుండును బరమేష్ఠియు నింద్రాదిబృందారకులును విమానారూఢులై
వారియుద్ధంబుఁ జూడ వచ్చి యచ్చట వియత్తలంబున విశేషించి రప్ప డర్జునుండు
జయించు నని యింద్రుండును గర్ణుండు విజయంబు గాంచు నని సూర్యుండును
బెద్దయుం బ్రొద్దు పెద్దవాదంబు పెట్టుకొనిన దాన దేవాసురులనుకు బద్ధ్వయం
బేఱుపడియె నప్ప డెల్లవారును బరమేష్ఠిం జేర నరిగి కర్ణార్జునులలో విజయం బేరి
కగుం జెప్పి మాసంశయంబు దీర్పు మనుచున్నంత వాసవుండు వచ్చి విరించీ! తొల్లి
నీవు కృష్ణులకు విజయంబు వివరించితి వది యట్లుగా ననుగ్రహింపుమని ప్రార్థించినం
బరమేశ్వరసహితుండగుసరస్వతీశ్వరుం డింగ్లం దిలకించి దేవపతి మాశ్రయించిన
విజయునకు విజయంబును దానవపతి మాశ్రయించినకర్ణునకుఁ బరాజయంబును
సిద్ధంబు జగంబునఁ బరకార్యంబునకంటె నాత్మకార్యంబు విహితంబు గావున సత్య
ధర్మపరాయణుండై యీశ్వరానుగ్రహంబు వడసి కృతాస్త్రుండును దపోధనుండును
మనస్వియు నై విష్ణుసారథ్యంబు గలవానికిఁ బరాజయంబుగలుగ నేర దింతియకాక
పాండవులు వనవాసాయాసకర్శితులై యున్నవారు వారింక నైన సుఖంబ నలయుఁ
గావున వారికి జయం బాశాస్యంబు మఱియుఁ గృష్ణార్జునులు పురాణమును లైన
నరనారాయణు లగుటంజేసి వారికి జయంబ కాక పరాజయం బెట్లగును గర్ణుండు
భీష్మద్రోణసహితుండై వసులోకమొండె మరుల్లోకమొండె ప్రాపించుం గాక యనిన
నవహస్రాక్షుండు సంతసించి సర్వభూతంబులకు నాప్రహ్మశాసనం బెఱింగించి యిది
యిట్లగు ననుడు నెల్లవారును సునాసీరవచనంబు విని విగతసంశయులై పుష్పవర్షంబు
గురిసి తూర్యంబులు మ్రోయించి వారియుద్ధం బరయుచుండి రంత నిరవాగు
నందును భేర్యాదితూర్యారవంబు లెసంగుచుండఁ గర్ణార్జునులకు శక్రశంబరులకుం
బోలె భీరుజనసంత్రాసకరంబును మోరంబు నగుయుద్ధంబు సిద్ధించె నప్పుడు. 216

—కర్ణార్జునుల యుద్ధారంభ ప్రసంగము—

తే. శంఖభేరీమృదంగాదిసకలతూర్య,భూరిభాంకారశబ్దముల్ సారె కడరి
రెండుసేనలయోధులగుండె లవియఁ, బ్రబలమై నిండుకొనె నభోభాగ మెల్ల. 217

చ. రథమురథమ్మున ప్రోరసి రాసికొనంగఁ దదంతరమ్మునం
బ్రథ గలకర్ణపార్థులవిరాజితకేతనముల్ పరస్పర
ప్రథితరుచిప్రభావమున రాహువు కేతువు వోలె మండుచోఁ
బృథివి చలింపఁ నార్చుచుఁ గపీంద్రుఁడు పేర్చెను హస్తికక్ష్యపై. 218

తే. గుట్టములు గుట్టములు దాఁకి కొనుచునొండొ,రువులుహేమలుఘోషలుమూఁకలక్క-
స్వర్థి సేయుచు నాక్రోశభరితములయి, యుక్కు-గ్రక్కుచుఁ బరవళ్లుద్రొక్కుచుండె.

ఆ. నయనసాయకముల నారాయణుఁడు మద్ర,నాథుమేనుగాఁడ నాఁటి గెలిచె
నతఁడు నతనిమేన శితదృష్టిశరములు,నిగుడఁ జేసి చేసి మగిడె నంత. 220

క. కుంతీపుత్రుఁడు కర్ణుని, నెంతయుఁ జుఱుచుఱున చూచి హృదయాగ్ని కడుఁ
వింతఁగఁ దోఁపం జేయుచు, గొంతటిలోఁ జూచునతనికోల్త లడంచెన్. 221

వ. అయ్యవసరంబున నంగనాథుండు మద్రనాథుఁ గాంచి నవ్వుచు ని ట్లనియె. 222

ఆ. మద్రనాథ! నన్ను మార్కొని విష్వక్సే, నడఁచె నేని మీఁద నగు న దెట్లు
సెప్ప మేమిసేయు దప్పదు నీ వన, నతఁడు వాని నడసి యనియె నిట్లు. 223

ఆ. కర్ణ! రణమునందుఁ గవ్వడి ని న్నోర్చి, నట్టులైన నేను బట్టి యొకఁడ
విక్రమించి కృష్ణవిజయులఁ నిద్దఱ, నుక్కఁడించిపుత్తు నిక్క మిట్లు. 224

ఆ. కర్ణుఁ డడిగినట్లు కమలాయతాక్షుని, సవ్యసాచి యనుగఁ జాలు ననుచు
నలఁతి నవ్వి యతఁడు పలుకు నాతని నస్మి,తాస్యమందుఁ జూడ్కు- లలర నిలిపి.

ఆ. ఏటిమాట లివ్వి యినుఁడు పదభ్రష్టుఁ, డయిన నగ్ని చల్ల నయిన నుదధి
వట్టి నేని యంతపని యేల పుట్టెడు, కర్ణుఁ డోర్చు మాట కలదె యెందు. 226

వ. అని మఱియును. 227

ఉ. అంత పొసంగె నేని వినుమాహవదోహళి మేర్కొనంగ నే
నంతకసన్నిభుండ నయి హస్తయుగంబునఁ గర్ణశల్యులం
గొంతులు వట్టి నుల్మియును గొంతటిలో నిల బెట్టిరాసి యీ
సంతన మంద నంతకుఁడు సంయమనీపురి కంపిపుచ్చెదన్. 228

ఉ. నావుడు నగ్జునుండు నయనంబుల నవ్వుచు నూర కంటి గా
కీవృషలాధముం డపు డొకించుక కొంచక నేలి గొట్టుచున్
దోవది నన్నమాట లవి తోఁపఁగ వచ్చినఁ జిచ్చులోలె నై
నావపు వేఁచకుండునె జనార్దన! వీనినిఁ జంప కుండినన్. 229

ఉ. వీఁ డొకలెక్క-వాఁ డటవె వీని సశల్యరథధ్వజంబుగా
నేఁ డగమ్ము గజంబువలె నేలకుఁ గోలకుఁ దెచ్చి వ్రచ్చెదన్
వేఁడుకఁ జూడు మీ విపుడ వీనినెలంతలు ముండమోపు లా
చాడుపుఁ గన్నఁ గాని మది శాంతి వహించునె మన్యువేగముల్. 230

ఉ. చల్లనిమాట నీ విపుడ జానుఁగులం బడవేసి కొంటకుం

జెల్లినపర్వకాల మది చేకుఱు నీశుభవార్త నీవ మా
తల్లికి నీదుచెల్లెలికి ద్రౌపదికిన్ మనతేనికి న్మనం
బుల్లసిలంగఁ జెప్పఁ గలఁ బ్రాఁతపుచ్చుసుధానమోక్తుల్గా. 231

వ. అని యిట్లు కృష్ణాగ్రజులు ప్రసంగించుకొనుచుండ నంతరితుంబునయతిరాజనగరుడ గంధర్వకిన్నరకింపురుషపాదులు విమానారూఢులై నిలిచి నృత్యగీతవాద్యంబులు నెఱపుచుండ నిరువాఁకనం గలజను లెల్లరుం గాంచి హర్షోత్కర్షంబునం జేయుచు శంఖధ్వనులు భవాద్యారావంబులు బోరుగలిగించుచుండి రాసమయంబునఁ గృష్ణాగ్రజులు తమతమసేనాసమూహంబులకుం బెనుఁబ్రాపులై యుగవిగమసమయప్రద్యోతమానప్రద్యోతనుండగతిం బ్రతిసహస్రప్రభాభాసమానులై మహాధ్వనినాదంబుదిక్కులఁ బిక్కటిల్ల నొండొరులను బుత్రుప్రత్యుత్రుంబులఁ బ్రతిఫలింపఁ జేయుచు శరపరంపరల రోదసీకుహరం బంధకారబంధురంబు గావించి చతురంగసైన్యంబులు నుగ్గునూచఁబు గావించుచుండఁ గృపకృతవర్మశకునిదుర్యోధనులు కర్ణునకుం దోడుసూపిధనంజయాచ్యుతులపై శరానారంబు వరఁగించి నొంచినం గోపించి గోపాలమిత్రుండు వారిధనుర్జ్యాజాయరథసారథుల మథియించి పండ్రెండుశితకాండంబులఁ గర్ణు నొప్పించె సప్తము శకయవనులు కాంభోజవరులంగూడి నూర్వురదంబులవారును ద్విరదంబులవారు బ్రతిభటించిన వారినెల్ల నవ్వుచు నకుండు ఛురప్రహారంబులఁ దలలు నఱకె నఱకినం గని వియచ్చరు లచ్చెరుపాట మేలు మేలని ప్రశంసించుచుఁ దూర్యంబులెసంగఁ బుష్పవర్షంబు పొసంగించి రెల్లభూతంబులును బరమాశ్చర్యంబునంబొందఁ గర్ణదుర్యోధనులిద్దఱును వ్యథయు విస్మయంబునం బొంద నొకనిశ్చయులై యుండి రాసమయంబున నశ్వత్థామ దుర్యోధనునికరంబు కరంబునం గీలించి సాంత్వనపూర్వంబుగా నిట్లనియె. 232

—అశ్వత్థామ యుద్ధము మానుమని దుర్యోధనునకు హితోపదేశంబు సేయుట—

క. ఇంక నైనఁ బ్రసన్నుఁడవై, ప్రకటింపుము శాంతి నీకుఁ బాండుసుతాదిన
లకపుత్రులతో వైరం, బకటా! తగు నెట్లు విడువు మని నింద్యమ కా. 233

మ. పరమేష్ఠిప్రతిమానుఁడ బ్రహ్మగురుఁడు బ్రహ్మాదిదివ్యాస్త్రవి
ద్వరుఁడా భీష్ముఁడు భీష్మవిక్రములు భూపాలాగ్రణుల్ పెక్కు లా
సురరాణ్నందను వీఁకఁ దాఁకి పడి రీసూతాత్మజుం డట్టియె
ల్లరకు న్మించినవాఁడె వీఁడు నిను గెల్వం జేయునే మాయురే. 234

క. మాటయు సేయను నవధ్యుల, మై మెఱిఁగిదు మట్లు అయిన నాహవమందుఁ

మాటిమోదన నిడినమోపున, సీమపట గెలు పాసపడుట నెఱి యన నగునే. 235

సీ. ఉపశమించు ధనంజయుఁడు నేను జెప్పిన, నఖిలపిండఁడు నారి మచ్యుతుండు
సతతభూతహితుం డజాతశత్రుండును, సమముఁడ కవలు నాపశమువాఁడు
కాపున నుడుగుము సీ పిరిరోధము, సంధి సేయుము ప్రాపోక్ష మొంచి
కల సీఁగి జోదులు కదలిపోవుదు రిప్పు, కీక నైన నామాట లెంచినిమము

ఆ. వినక పోయితేని వెనుక హితుండాపై, తాపతిప్తు డగుదు తలఁ డనాకు
నధిపుసందుఁ గలుగునభిమానమున నింత,నట్లు చెప్పవంటి నసుమతీశ. 236

తే. అరయ నింద్రాదులకు నశక్యంబు లైన,మేటికార్యము లమ్మేటి మిసిమి మెఱసి
యెన్న రయా చేసె నన్నియు సీజగంబు, లుడుగు సీ వెట్టుంగుము దాని కింతి యేల.

మ. అతిలోకప్రతిభాప్రభావనిధి యీశానయజ్ఞానుం గల్వఁగా
గృతవాస్తుండు జగత్త్రయంబునను లేఁ డెవ్వాఁడు నే నట్టియ
ద్భుతభూరిక్రియుఁ డైనఁ దా నెపుడు నే బోధింఁ గాదాఁడు మ
చితచిత్తంబున నాదరించి విని శ్వాసిద్ధు ప్రవర్తించెమనే. 238

ఉ. నీయెద శాంతిఁ గోరినను నే నిపు డాతని సుప్రసన్నుఁ గాఁ
జేయుదు నిట్లు భగ్ననకుఁ జెప్పకు సిప్పకు జెప్పి వానితో
నీయని నాఁగు మ ట్లయిన నిందును నందును నిల్చి యున్న వా
రాయుప గగ్గి యుండెదరు హోయిగ నిన్ను భజింపనట్టి లై. 239

తే. సహజము ధనార్జితంబును సామసంచి,తము ప్రతాపోపనతిము నై ధాత్రి మైత్రి
నలుడెబ్బంగుల నోహ్వఁ బాండవులు సిరు, సహజమ్మై బంధులు సామసాధ్యు లిపుడు.

తే. పాండవులతోడి మైత్రిని బాడుకొలిపి, సామమునఁ జేసి సంధి పాసంగఁ జేసి
కొందువేనియు జగములకుఁ హితంబు, గూర్చినట్టిఁడ వగుదు వోకురులయేశ. 241

తే. అనిన దుర్యోధనుఁడు మనంబున నొకింత ,చింత నేయుచు నిట్టూర్పు వీడివాఁటి
నతని కను నీప్రుచెప్పితి ఎట్లు నేను జెప్పెదను విమ్మ నాఁటల్కు చిత్తగించి. 242

మ. మనదుశ్శాసను నేసి కోల్పులివలెఁ మంపెన్లి పెల్లార్చుచుం
గనులు స్నిప్పక లుప్పతిల్లఁ గనుచున్ గర్వాంధుఁడై భీముఁ డా
డినమాట ల్వినియుంటి నీ వవి ననుఁ డీలించి నోంచు న్మనం
బున శాంతిం గొనియుండు లెమ్మాదవెడిఁ బోధింప నిం కేటికిఁ. 243

తే .శాంతిఁ బొందుదు రెట్లు నాసలిపినట్టి, యెట్లు లన్నియు మదులలో నగ్గిపోలె
నేర్చుచుఁ బాండవు లెల్ల మఱచి, పగను బాటింపు రనుట యోపాటిమాట.

చ. ఉడుగుము కర్ణ కయ్యమున నుండుట నీ కగునయ్య కర్ణుఁ గ
వ్వడి సెనకంగ నోపఁడు ప్రభంజనుఁ డుగ్రుఁడ యయ్యు మేరువుం
గడిమిఁ గదల్పఁ జాలెడినె కా కిపు డెంతయు డస్సియుండె న
వ్వడముడితమ్ముఁ డీవృషుఁడు వాడసువాఁ డని వానిఁ గూల్చెడున్. 245

వ. అని పలికి నీకొడు కాతని ననునయించుచు నిజసైనికులు నెల్లం జేయి వీచి పిలిచి నవ్య
సాచిం గొట్టుఁడు ముట్టుఁ డటుముఁడు తటుముఁ డని యెలుం గెత్తి చెప్పుటయు
మనయోధులు సమరసముత్సాహసంజనితసంరంభారంభులై శంఖభేరీమృదంగానకప
టహాదివాదిత్రంబు లెసంగ సంగరంబునకుం గడంగి రంత గర్ణాగ్రజనులును వాశితా
ర్థింబు నమస్కర్థం జేసి కైకొనుమత్త మాతంగంబులభంగి నొండొరుఁ గలుత్తుంగ
పరాక్రమక్రమంబున బెచ్చుపెరిగినమచ్చరంబున. 246

—కర్ణార్జును లొండొరుపై దివ్యాస్త్రంబులు ప్రయోగించుకొనుట—

శా. కొండం గొండయు మబ్బు మబ్బును బలెం గ్రోధోల్లసన్మూర్తులై
యెండొండ న్వడిఁ దాఁకి కాఁకఁ దలశ్రద్దోర్దండమూర్ఛ్వానుల్
మెండై మ్రోయఁగ బ్రాణవృష్టి సెసలు స్మించంగఁ గోదండపుం
బాండిత్యంబున వ్యస్త్రవాసపు లసన్ భాసిల్లి రీ సేర్పడన్. 247

క. వెలిమావులు వెలిగొడుగులు, వెలిఁగెడునరదములు వేడి పెలుఁగులు నా నిం
పలరెడునమ్మలు గలవా,రలయ త్త్రొలితాకు భీకరం బయి తోఁచెన్. 248

క. నేమిసమాఘట్టనమున, భూమియు జ్యాఘోషమున నభోభాగంబున్
భీమగతి నద్రిచి మ్రోయం, దీమసమునఁ బోరుకొనిరి దివ్యులు మెచ్చన్. 249

వ. అట్టియెడఁ బొంచాలయోధు లామాధవసారథిసవిధంబునకుం జని యి ట్లనిరి. 250

మ. అటు మోహాల్గన! వల్లుభల్లముల నియ్యంగాధినాథుం గరం
బటగొట్టంబు లొనర్చు పేనిశిరమున్ హా పుట్ట బి ట్టీచిపో
పటుగం జల్చుచుఁ గోయు మానృపతిపేరాసల్ తృణార్ధంబులో
దొటగం జేయుము మాకు నంతసము తోడ్తోఁ గూల్పు మూర్వీశ్వరా. 251

వ. అవ్విధంబున మనయోధులు నాధిరథిం దఱియ నరిగి. 252

చ త్వరపడు మాలసింపకుము ధైర్యవినిర్జితమందరాద్రి వో
పురుషవరేణ్య! లె మ్మనికిఁ బూనుము నీశితసాయకమ్ములన్
నరుని జయింపు మిం పటి చనం గల రాపృథగస్త్ర బిడ్డ లా
తురపడి కాఱుకోనలకుఁ దోరపుఁగీరితి నీకు వచ్చెడున్. 253

క. నికటిత రాజరాజ శ్రీ, లోలోకైకరమాసమృద్ధి లోఁ గొని రాజ్యం
బేకాతపవారణముగఁ, బ్రకటం బాలించుఁ గాక కాశ్యపి యెల్లన్. 254

వ. అనంతరంబ. 255

సీ. తొలిదొల్లి నిర్దయతూపులఁ గిష్ణుండు, బిట్టుసె నగ్గనుఁబేపురమున
నతఁ డన్నికోలల నాతనికతియెంతఁ, రము నాఁట నేసి కరమ్ము నగిసె
నవల నొండొరులు శితాగ్రసాయకములఁ, బెన మేనులు ముసుంగు వెట్టికొనఁగ
గొనయంబు సారించి మహిను నరుల పెంతఁ నా, రాచనాళికనరాహరాకర్ణి

తే. ములు మొదలుగాఁగ వాలమ్ము లలుక నెత్తి, సత్వరమ్మున గుప్పె నాశరము లెల్ల
మొత్తమై సంజకడ నవా గ్నిఖములుగుచు, నగముఁ జనుఁ బోలుబలుఁ నాఁ చ్చెనతనిరథము.

వ. రాధేయుండును వాని నన్నింటిని బ్రతిశరంబుల నుపసంహరించి సంత నివాతకవ
చాంతకుండు. 257

శా. ఆగ్నేయాస్త్ర మమిత్రసాదనము మంత్రోపసంతేక్షి ఘను
ర్లగ్నంబుం బొనరించి సూతతినయుఁ లక్షించి యేసెం బ్రభా
మగ్నంబై యది మింట మింట లెగయ నాగ్నేయాండవీరంబు ను
ద్వగ్నంబై చనఁ జేయుచుం బగతు లుద్వేగిల్లఁ బల్లార్చుచున్. 258

ము. కురుదోధాఁ విదగ్ధుఁడహా మనుచుఁ గూరాస్త్రసిద్ధాస్త్ర ము
ద్ధురమై పర్వఁగ గాండశీక మయి పోఁ దొత్తుచి సూతాత్మజున్
బ్రతికప్రాప్తిగ నావరించుటయు నాబాహాబలాఢ్యుండు త
ద్గతిమ్ మాన్పెను వారుణాస్త్రమున లోకంబుల్ ప్రశంసింపఁగన్. 259

మ. తనవహ్న్యస్త్రము వారుణాస్త్రమున వ్యర్థం బైనఁ గ్రుద్ధాత్ముఁడై
ప్రణుతప్రాభవుఁ డాధనంజయుఁడు పర్జన్యాస్త్రము న్నారిఁ బో
సి సయం బేర్పడ నేసి నేసినఁ గడుం జీకట్లు గ్రమ్మ న్మహా
స్తనయిత్నుప్రతతుల్ నభస్థలి సమస్తం బాక్రమించ న్మొగిన్. 260

ఆ. కన్ను మిన్నుఁ జెలియఁ గా రాక భయమొప్పఁ, గాధతేమన మెల్లకడల నిండ
నంగపతియు దాన నసిలాస్త్రమునఁ జేసి, పెద్దలఁ జేసెఁ జెరలఁ జెలివి నేర. 261

ఉ. అప్రతిమప్రభావ మగునైంద్రమహాస్త్రము గాండివంబునఁ
సుప్రతిభం బవర్తిలెడుఁ బో ప్పరుదే నధిమాత్రితంబు గా
తీవ్ర మొనర్చి విక్రయులు చెప్పడి పోవఁగ నర్జునుండు ని
ద్రప్రియనందనుండు భుజవర్యము పేర్పులు నేసె నేసినన్. 262

తరునోజ. అమ్మహాసేయదివ్యాస్త్రంబు మహిమ, నంబరికాగ్ధచంద్రాదికీలము
ఖమ్మాలు వేనవే ర్లాండీవకార్ముక, కమ్మావలనఁ బట్టి కర్ణునివ్రగ
హమ్మాను సూతిహాయశరాసనధ్వ, జాదుల విదళించి యంత సరీస్య
పమ్మాలు బిలమునఁ బడునట్లు భూమిఁ, బగిలించుకొని చొచ్చె బహువేగగతులు. 263

ఉ నెత్తుట నత్తనిల్లు నొడ లంతియు రోపవివృత్తనేత్రుఁ డై
మెత్తనఁ గాక సూతసుఁడమేయపరాక్రమ మేర్పడంగఁ దా
నత్తతి భార్గవాస్త్రము శిరాసనమం దమరించి యేయుచుం
దుత్తుమురయ్యె నైన్ర మది తూపుగముల్ వితతలయ్యె నయ్యెడ. 264

ఆ. మఱియు భార్గవాస్త్రమహిమంబునం గర్ణు, డొరసి సోమకప్రవరుల నెల్ల
వివిధబాధలఁ బీడించుటయు వారు, గూడి వాని నతిమి రీడఁ బోక. 265

వ. సూతసూనుండును. 266

సుగంధి. వారి నెల్ల సూతపతివారణాళితోడఁ బె
ల్లీరసించి నారిసంబు లేసి నొంచి స్రుంచె న
వ్వారు భీన్నదేహు లై రనంబు మాఱు సింగపూ
బాడిఁ బట్టఁజేసి రట్లు స్రావి రారణోర్వరన్. 267

వ. ఇట్లనక్రవిక్రమంబునఁ బంచాలవీరులఁ బెక్కండ్రఁ నుక్కడంచి రంగమధ్యంబున
మధ్యందినమార్తాండునిమాడ్కి మండించుచున్నమానసధనుం డగుసంగమహీవల్ల
భుం దలకించి మనమా రందఱును గృష్ణాస్యులు లగిర కా సిచ్చియుంచి వానివిజ
యం బెంచి సంతసింపుచు సింహానాదంబులు గావించి ర ట్లుండ్రాస్త్రము ప్రతిహతం
బగుటయుఁ బొంచా పీరులు న్రాలుటయుఁ గ్రుంకించి వాయుపుత్రుండు క్రోధసంరం
భోత్సుండై కరతలాస్ఫాలనంబు సేయుచు నట్టనడిక్కు మొగం బై నిట్టూర్పు నిగిడిం
చుచు ని ట్లనియె. 268

— భీముఁడు స్మృతు లజ్జుమం బరికొల్పుట. —

మత్త. పోలు నే యిటు నీకు నీప్రను బుండరీకదృశుండునుం
బోలఁ జూచుచునుండ సూతునిపుత్రుఁ డీశుఁడు పట్టి పాం
చాలదోధుల నేల పాలుగ సల్పఁ బెక్కుఁర నక్కటా!
కాలకేయులఁ గూల నేసినకర్మఠుండ వలంతివే. 269

క. ఎక్కటికాసం డీకొని, యుక్కటిని గెల్చినట్టిపోటరివి నినున్

స్రుక్కఁడి యగువృషలుఁడు తా, నక్కట స్రుక్కించె నట్టి నై వైదింటఁ. 270

క. నీయేసెడునస్త్రంబులు, వోయెడు నూఱకయ యిట్లు పొనుపడి యిట ము
న్నియెడల నిట్లు కనుఁగో, బ్రాయది చోద్యంబు వోలె నెఱుఁగఁగ నయ్యెన్. 271

వ. అని మఱియును. 272

చ. అలసభ ద్రౌపదిం దిగిచినప్పుడు వీఁడు దురాత్ముఁడై కడుం
బలమున నోసి! నీపతులు పాండవతిలోపము లంచు నవ్వుచుం
బలికిన ప్రల్లదంబులును బొటిలో జేసినయెగ్గులు స్మరిం
చి లఁచి యొకింతయుం గడ వోసర్పక ప్రాల్లఁగ నేయు మిప్పుడున్. 273

తే. ఏల యొప్పుకొకించెద విది యుపెఱ, కదను గాదు ఖాండవదాహమపుడు కలిగి
నట్టిధృతి నేఁడు గలనయి గిట్టు మితని.నెల్లవారికి సంతస మెసక మెసఁగ 274

క. అది యట్లు కాదయేనిం, దుదిమాటగఁ జెప్ప మేను దోర్బల మెసఁగన్
గద ఫూని వీనిశిరమున్, బిడుగుపడై పోవ నడతుఁ బిట్టుకుమనఁగన్. 275

న. అనుచున్నంత మురాంతకుఁడనుచు. 276

సీ. ఇది యేమి సవ్యసాచీ! నీదునస్త్రంబు, లన్నియు నిపుడు ప్రత్యస్త్రములను
దూలపుచ్చెను కర్ణుఁ డోలి యీమోహంబు, మఱచిన ట్లుంటి ప్రమాద మేమొ
మదితములై కౌరవుల్ మొనసి చూచుచునుండి, గితని మున్నొచి గర్వ మెసక మెసఁగఁ
బిఱుసనివాంచాలు రతిమాతికడియును, గలగుండువడియును గడలు సనిరి

తే. యుగయుగంబున బేర్చి దంభోద్భవు లగు,దుష్టరాక్షసులం స్రుంపఁ దోచునట్టి
చక్రరాజము నీ కిష్ట మిక్రమించి, వృషలుఁ బరిమార్చు మిపుడ తద్వీర్యమునను.

మత్త. మాయబోయకు మాఱు వన్నుచు మార్గణప్రతిమార్గణా
మేయశక్తిసమున్నతిం దనిమాటి దారుణసంఖ్యముం
జేయఁ జాలి జగంబులందుఁ బ్రసిద్ధిఁ గాంచినవాఁడ వీ
వీయెడం గొని తద్ధృతిం బడ నేయు మీవృషలాత్మజున్. 278

వ. అని యుత్సేజంబు గలిగించుచుం బలికిన వృకోదరదామోదరులపలుకు లాకర్ణించి
కర్ణుం దలంచి సర్వంబునుం దిలకించి నిజాగమప్రయోజనం బెంచి జనార్దనుఁ గాంచి
యి ట్లనియె. 279

మ. భువనశ్రేయము గోరి క్రూరుఁడగుచుం బొంగారునీసాతి నే
నవలీలం దనుమాడువాఁడ నయు బ్రహ్మాస్త్రంబు సంధించెదన్
భువనేనుఁడు భవత్ప్రసాదమహిమన్ లీలన్ నాఁ కనుష్టాఁ నను
త్పవమున్ మార్పుఁ బటంచు ధాతకు నమస్కారంబు లర్పించుచున్. 280

వ. మంత్రపూతంబు గావించి ప్రయోగించుటయును. 281

—కర్ణార్జునులు విజృంభించి యస్త్రాలు ప్రయోగించుకొనుట—

క. తనపై నచ్చెదుదానిం, గని దవుదవ్వులన తలఁకు గానిచ్చం
బున నరుమేణుఁడు శరచయ,మున మ్రోల్మిడిఁ బండ నడంచి మదమున మించెన్.

క. సూలిసుతాస్త్రశ్రేణిశం, బై తీవ్రవిజిష్ణుదస్త్ర మారసి భీముం
జాతనకోపాగ్ని జ్వాలాతురమతి యగుచు నిట్టి లనుజున కనియెన్. 283

తే. ఈవు బ్రహ్మాస్త్రసంధ నఁ చెల్లజనులు, చెప్పకొందురు నీయస్త్ర మిప్పు డరిగె
నవ్య మస్త్రము మోచాలఁ బనిన నరుఁడు, పరఁగు సిద్ధము గోపంబు పరులఁ గనిని.

తఁపోజ. పరమేశ్వరుఁ గలంగి పరమాస్త్ర మొండు,ప్రస్ఫురితము చేసి పరగించె దాన
శరపరంపరలు పంజనినంగులై దినిల్, సగ్గనర్వాసహాచక్రంబు దివియుఁ
బరికింప రా నట్లు ప్రసరించి మునుఁగు, వఱఁ జేసి చీఁకట్లు బహుళములు గాఁగ
నెరపి నిర్ణిరధంబు నిలుపెల్లఁ గప్పె, నీరసత్రేముఁగఁ గము న్వీఁకఁగు పుట్టంగ. 285

సీ. అపుడు యుగాంతవహ్న్యర్క-కరప్రకాశములు భూలవరశ్వములు తోమ
రములు చక్రములు నానాచమత్కారములు నేసఁ జేసి, గాండీవంబునందుఁ జొనుపుకొనఁగ
నావిష్కనించి రణాగతరంబునఁగని, బోడుఁ బరంతపుఁ బుట్టి మొట్టి
పటుకి శిరంబులు విసిచి కాల్పోతులు, ప్రచ్ఛి నఁటంబులు ప్రుచ్చి యుసురు

తే. లస్మాయబాణంబులఁ బడఁచి పైకు,చుమిటి గానని పైక్షనుఁడు కాల
పృష్ఠమునందుండి కాండములఁ వేలకొండఁ,విపరి విజృంభాస్త్రకల్పంబు విరియఁజేసి.

తే. కృష్ణభీమార్జునులను మూఁజేసి వాడి, తూపులు గాఁడ నేసి సుపుస్సహాస్వ
రమ్మునఁక మాఱు మ్రోయ నోర్వను మ్మనెల్ల, భీముఁడుగ నాచ్చె దేవళ్లు పిచ్చలింప.

తే. కర్ణబాణాభిహతుఁడు గగుకట్టి నొమ్ము,సమ్యగాసక్తకోపకుఁడు నూచి యలుక మొలక
లెత్తఁబదియునెన్మిదితూపులెత్తినృపులుఁబు,మునొగిలిసూతుఁగా స్రుచ్చిమాఱియునపుడు.

చ. ఒకప్రదరంబునం బడగ నూడఁగఁ జేసి చతుర్ణ్ణాతసా
యకములు మద్రభూవిభునియంగము దాకఁగ నేసి పెండి యొ
కొకటియు రెండు మార్గణము లొయ్యన నయ్యసరాస్వవాయునం
గకముల నోవ్వ రాఁ బఱపి ్కైవడికిం బ్రజ లెల్ల మెచ్చఁగన్. 289

చ. పగ గొని త న్నెదిర్చినసధాపతినాముఁ డొకండు వాని నా
మగదళకంఠు నం దునిమెఁ జూచుచునుండఁగ నాసుతుం డశ్వ

డగమునఁ జెక్క ధగధగ బిరిమె నప్పు విభాహాయమ వీరసూత్రుండున్
విగతదనుర్ధ్వజుండును నినీషితపుష్కరమ వీరశేష్ఠుఁ డై. 290

తే. వెండియు గర్ణుపై మూఁడు రెండు నార్లు, పదియు నెన్మిది హేపులు బాహుబలము
మెఱయఁ బరఁగించి వేదన నెఱయఁ జేసె, నగ్గునుఁడు మిట్ట దేవత లభినుతింప.

వ. మఱియు నతం డంతలోనన దనపయిం గవిసిననన్నూఁగ్వకు సాయుధయోధులను నె
నమన్నూఱు రథంబులను వేయును గుఱ్ఱపుదాన్యములను నెనిమిదిసేలపదాతి వర్గంబు
లను స్వర్గంబునకుం బుచ్చి హెచ్చి సూతకేతుపీఠిసమేతంబుగా సూతసూతి శతాం
గంబు శరపూగంబుల గాపించి వానవ్రులం గనుపుర్వొట్టుటయు వాసు వానిమునుముం
దఁ బడఁ జాలు తాక్ష్యకేతనుని వానిరథమంబు వాచ్చిరుగుబాలుబిరవతోడుఁ బగు
చున్న దాఁటింప కర్ణుఁడు మాలు చేయు మనిన నతం డంత కుమ్మడి వచ్చి ప్రచం
డకాండపరంపరలు లడరించి పాం చాలాప్తయోధులు మూఁడనూఱ్ఱతిరథద్విపాశ్వంబులం జేసి న
వ్యసాచితోడ డీకొని పెనంగుచుండె నట్టియెడ యుద్ధిష్ఠిరుం డప్పాగము బగుపైద్య
శాస్త్రంబున వరిష్ఠులయిన నానవ్యులం బోలిన పైద్యోత్తములు మంత్రాదిచికి
త్సం జేసి విశేష్యుండును విగతశుచుండును ప్రాణాపేక్షబడ్డవాఁడు నై సువర్ణకవచంబు దొ
డిగి కొని రథం బెక్కి రణంబరణాలనకు వచ్చి రాహుగ్రహావిముక్తుం డయినచంద్రుం
డు పోలె వర్షం బిచ్చి సర్వభూతంబులు కాపాడం బూనుచు వరస్పరవధాభిలా
షులై పిలుతియిక పోవుమన్న కర్ణాగ్నులం గాంచి పోక మాని వారిం జూచుచు
న్నభూపాలకులు నానూఱించి క్రమ్మఱి నిజశిబిరంబునకు నిర్గమించె నంతఁ గిర్ణుం
గండుమిగిలి. 292

సీ. గాండీవపాణ్యర్జునికర్ణ మొనరించి, కట్టి శైతవ్యప్రకటము లొంచి
యనువది ప్రదరంబు లమ్యుతుమెయిఁ ద్రుంచి, నకు నెన్మిదమ్ముల మరల నొంచి
యయుతభల్లంబుల ననిలాఁ జోనేసి, వేనవే లమ్ములు వెస నిగిడ్చి
కృష్ణాగ్నిజనులమీఁదఁ గీలించి వెండియు, సోమకాదుల సంహరించె మించి

తే. బహులచతురంగబలము లబలుసఱచె,నపుడు మనవారులుపక్కి రనుచుఁ దలఁచి
విజయమును నిశ్చయించి లోనృపుని మెచ్చి,చిందములు నూఁదినాదముల్ చేసి రెలమి.

స్రగ్ధర. అంతం గాంతేయుఁ డైతే నలుకమెయి ధనుర్జ్యానినగంబు గా దు
ర్దాంతానంతోగ్రబాణప్రతతుల వృషలారంభమూ మాన్చి పై పైఁ
బంతం బాగుబ్బితిల్లఁ బరిపరిగతులం బర్వి సర్వారిసేనన్
ధ్వాంతస్తోమంబునంయం ధగధగులువడి వడిఁ దల్లడిల్లంగఁ జేసెన్, 294

తే. పటుబుం బాఱ వయ్యె నప్పట్ల నంత,రిక్షమున వాని మెచ్చుచు నక్షయముగ
సురభివాతము వీచె నగ్గనున కెలమి, గలుగునట్లుగ భూతనంసుంబు లెల్ల. 295

వ. అంత. 296

మాలిని. విజితవిబుధలోకద్వేషసంభూతకుం డా
విజయుఁడు పదితూపుల్ వేసి మద్రేశుమీఁదఁ
గజినిభిషడఁ జేసెం గగ్గనిఁ ద్వాదశేషు
వ్రజమున మటియుఁ నస్తస్ఫుటాజిహ్వాగ్రాళి. 297

వ. సూతపుత్రుండు రక్షసిక్షగాత్రుండై రౌద్రముహూర్తంబున శ్మశానమధ్యంబునం గ్రీడించురుద్రునిమాద్రి రౌద్రంబు వెంచుచుఁ గ్రీడని మూఁడునాడితూపులను వాసుదేవు నేనుసర్పశరంబులం దూలించుటయు నవి వారివర్మంబులం బెట్టుతాఁకి మిట్టిపడినం గని తక్షపుత్రషడంబు లగువాని నవ్వాసవాత్మజుండు పదియునైను ప్రదరంబుల మూఁడు మూఁడు శకలంబులు గావించి శుష్కతృణపుంజంబునం దరికొనుదవానలంబుచందంబునఁ బ్రజ్వరిల్లుచు నాకర్ణపూర్ణముక్తంబు లగుదివ్యశరంబులఁ రాధేయునిమర్మంబులు గాఢంబుగ నేసి తుషారనీహారావృతం బయినవిహాయసంబునుంబోలె నాతనిరథంబు శరచ్ఛన్నంబు గావించి వానిచక్రరక్షకులను భార్ష్ణిరక్షకులను బృష్ఠరక్షకులనుం బిలుకుమార్చి మఱియు దుర్యోధనానుమతు లగురెండువేలరథంబులవారి సరథాశ్వసూతంబుగాఁ బ్రేతరాజక్షయంబున కగ్రక్షణంబునం బుచ్చుటయు హతశేషులు రాధేయరక్షణం బపేక్షింపక నిహతు లయినతమవారిం బ్రతీక్షింపక యథాయథలై విజయాస్త్రోద్దీపనంబునకు వెఱచి పఱచి బాణపాతమాత్రదూరదేశంబున నిలిచి చూచుచుండి రంతఁ గగ్గండును. 298

సీ. ఉర్వీస్థలం బెల్లనుల్లూతలూఁగంగ, మహార్వీనినాదంబు పర్వఁ జేసి
గర్వవిస్ఫూర్జితగాస్త్రుఁ డై జృంభించి, సర్వాశలుఁ నిండుసరణి దోఁప
ధూర్వహం బగుతనదోర్వీర్యమునకు సుపర్వవర్యులు దివిఁ బ్రస్తుతింపఁ
బర్వాంచితము లగుబహుబాణశబ్దాళు, సర్వతోముఖముగా సాఁగ నడిపి

తే. యంతలో భార్గవాస్త్రప్రభావోత్తమగుచు, నడరునాథర్వణాస్త్రము నమ్మునందు
సంప్రదీపితముగఁ జేసి సవ్యసాచి, సంధితోగ్రాస్త్రబల ముపసంహరించి. 299

చ. ఘనశిలిభల్లములఁ విసగుమఁ గురరాజకుమారు మాఱు కొం
చనితరసాధ్యవిక్రమసమంచితగాహబలప్రదీప్తుఁ డై
కొనకొని సూతసంగనుఁడు కో యని యార్చుచుఁ బేర్చి తద్రణం
బున నిజపాటితిమహిమ ముర్వి ప్రకటించెను జూడ నెచ్చరగఁ. 300

శా. విచ్చుండును జిచ్చుటుపటి గడునో పెగ్గొంద సంఘంబుచం
చెచ్చం బోనిధనుఃప్రభావగరిమ్ణ దీపించి యూపించుచున్
నచ్చా జాలు మొనర్చె నమ్మ్రొగములో చెల్వారి నల్వాకలుం
గవ్వ న్నెన్నగ నివ్వటిల్లునటు లై కస్పట్ట మోధాలికిన్. 301

వ. అమ్మహాయుద్ధంబున. 302

క. ఒకఁ డస్త్రము సంధించిన, నొకఁ డుది ఖండించి వుర్వు నొకఁ డేసి యై
నొకఁ డేయు నొకని నొకఁ డిం,చుక నిఁగక వారు పోరఁ జొచ్చిరి పెఱఁగా. 303

క. ఎటు చూచినఁ గర్ణార్జున,పటుశరజాలంబు కాని పరికింపఁగ న
చ్చోటఁ దోఁపఁ దొంటి శరసం,ఘటితంబులు వారిశరణంబు గదుమ్రొయ్యఁగన్. 304

మ. కృతహస్తుల్ పరమాస్త్రవిద్వరులు వా రీరీతి సంత్యాగ్నిహో
త్రమ్మున్ బోనిడుచు న్రొక్కమాఱు నరుఁడై రొక్కమా ఱంగభూ
పతియై హెచ్చిన వార లై మడకి దోఁపం దారతమ్యం బెఱుం
గి తగం బోల్పఁగ లేనివా రయి దొరల్ కంపాకు లై రయ్యెడన్. 305

ఆ. అంతరిక్షమందు నలరుభూతము లెల్ల, బళిర కర్ణ!బళిర పార్థ!యనుచు
బొగడుచుండులు ధరణి నగువారిచెప్పులకు, వినఁగ వచ్చె నపుడు విస్మయ ముగి. 306

ఉ. భూతలమందు న ల్లెసఁగుభూరిరణంబు రసాంతలంబునం
బ్రాతగుణశ్వసేనుఁ డనుపన్యగకుమారకుఁ డాలకించి ముఁ
మాతను జంపఁ బొమ్మఁడని మానసమందు వినోద మంద యై
కాతతి వచ్చి పోరకొనునన్నరికర్ణులఁ గాంచి క్రన్నన్. 307

క. పగ పెచ్చుకొనుట కియ్యది, తగు తఱి యని తలఁచి సూతతనయుసమీపం
బగునొకనాగాస్త్రంబున, దగులుకొనఁ బోనమొనసి తఱిమెఁ దలయుఱన్. 308

—కర్ణుం డశ్వసేనునిపై నాగాస్త్రం బేయుట.—

స. ఇవ్విధంబునఁ గర్ణార్జునులు లెక్కవతక్కువలు లేక యొక్కముగిం చేయంగుచుఁ బర
స్పరప్రహారంబుల నొచ్చియు మచ్చరంబునఁ బెచ్చుపెరిగి పోయి మఱుసటి సూత
సునానీరులపంపున సురలు మలయమారుతాదిశిశిరోపచారంబు లొనర్చి నేదఁదేర్చు
చుండఁ గర్ణుండు పాండవకాండాభిహతప్రపుం డై పరితపించుచుం దద్వధార్థంబు తనచే
నర్చింపఁబడుచున్నసర్పశరంబుం దలంచి దానిచే వానిం జంపి నెంచి తూణీరంబు
నుండి గ్రహించి నారి సారించి నియతచిత్తంబున నభిమంత్రించి దాని నం దనుసం
ధించి కర్ణాంతాకృష్టంబుగా మూర్వి నలవరించి ఫీధత్సుశీర్షం బభిమతీంచి ప్రయో

గిపె నెందుమండె నప్పాము చప్పుళ్లపటను మింటను మంటలప్పటిల్లె నెల్లెడల
నుక్కులు లలె జేటలు హాహాకారంబు గావించి రల్లు సహస్రశీర్షుం డగునైరావ
తాన్వయాయుతు యోగబలంబున నం దుపలక్షించి యుపలక్షింపుచు సహస్రాక్షుం డుపలక్షించి
నిజపుత్రుండు సహస్రాక్షుం డగునో యని త్రిస్థగాత్రుం డై యూర్ధ్వంబు వడుచుండఁ
బరమేష్ఠి వాని నుపలక్షించి నీకొమకు సహస్రాక్షుం డగాడు వానికి జయంబు నిశ్చయం
బని యనూఱడించె నయ్యవసరంబున మద్రనాథుండు రాధేయుం గాంచి యి ట్లనియె.

ఆ. లక్ష్యశుద్ధి లేనిలాగగు సంధాన, మిది గళింబు దానుమనదగ లేదు
తలను దీయుసంవిధానము తగునట్లు, వెదకి గుఱిని జూచి విడుము కర్ణ 310

క. నా సతీడు కనులు మంటల, సీనఁగ ననుఁ గన్నఁ డెపుడు నిసుమాఱులు సం
ధానము సేయఁడు మాద్యను, లేనాఁటికిఁ గులిలయుద్ధ మిఁకొందు రొకో. 311

వ. అని పలికి పలుకుటంతయు. 312

చ. పొలిసతి ఫాల్గునా! యని నభోభరితంబుగ నార్చి పల్కునొ
జ్వలనసమంచితాగ్నివలె నాఁకులఁ గ్రోయుము నారిసంబునం
బొలిచినదాని నిర్వగణపూజితఁ మై తగుదాని వాసిఁ మై
నొలయుఁగ నేను నాతిఁడు నముచ్యతుఁ డై విడుమీ ఫలంబు మై. 313

ఆ. కర్ణికాప్రయోగకౌశల్యసంపన్నత, మైసనర్చబోఁ మాసమును
వేవెలంగు నాలె వెలుఁగుము నళినుఁడు, బలుసు నిలుఁ గిరీటి సమ్యతుండు. 314

చ. కని కనినంత సర్వనరతేఁ గొని రిపుఁబు పరవ్యమంబుపాఁ
దున దనుజాంతకుం డగిచి త్రొక్కెను త్రొక్కినఁ దత్ప్రభుఁడు మీ
దని కినుమంతఁగా నడుఁగ డిగ్గెను డిగ్గినఁ దోడ వాహనంబు లో
నని హరి యిచ్చుచుం గురిసి రర్చన గాఁగ సురల్ సుమంబులన్. 315

ఆ మురిపాటు పోనిచ్చి పరమయత్నంబున, నట్లు రిపుఁ గ్రుంగినవ్వ డస్త్ర
రాజ మిది సుపర్వరాట్సుతులఁ దాఁక, లేక చూచియిఁకంబు దాఁకె నపుడు. 316

—నాగాస్త్రంబున నర్జునుఁ డంబు ఘాతమైన విధము.—

వ. అల్లు తాఁకుటంజేసి. 317

చ. నలువ పురందరార్థము సనాతనతేజము మూఁడు జేసి వే
ల్పులదొం కియ నాతఁడు రిపుప్రకరంబులఁ ద్రుంగఁ జేయునాఁ
డలరి కిరీటి కిచ్చినమహామణిభూషితదివ్యభూషణం
బలఘుశరప్రభావసలయంబు కిరీటము రిత్నఁ జూటయున్. 318

చ. జ్వలనదివాకరేందురుచిజాలసమంచిత ముత్తరోత్తరా
ఖిలభువనప్రసిద్ధము ప్రకృష్టలరారిభయంకరాకృతి
జ్వలితము గంధబంధురము వాసవనందనశీర్షభూషణ మై
పొలిచెడురత్నరాజ మది భూమిపయిం బడె నద్భుతంబుగన్.

క. శరమథిత మగుచు మకుటము, కురుకులపతి శిరమునుండి గొబ్బునఁ గూలెన్
జరమగిరినుండి కూలిన, హరిదశ్వుఁడు నాఁగ మంట లడరఁగ మింటన్. 320

మ. చిగురుల్ పుష్పములు గల్గి చెప్పనగుచున్ శృంగాగ్రభాగంబునం
దగువృక్షం బశనిప్రభిన్న మయి మాయన్ నీలశైలంబు నా
నగభిన్నందనుఁ డుత్తమాంగకలితం బాభూషణం బట్లు వో
వగఁ జెల్వొందియుఁ దెల్లయొల్లియ తలన్ వట్రిల్లఁ జూచెన్ వడిన్. 321

క. శ్వేతోష్ణీషంబున వి,ఖ్యాతుం డై నరుఁడు పూర్ణిమాబ్జోదయనం
ప్రీత మగుపూర్వశైలము, భాతిం జెలువారె నపుడు పరికింపంగన్. 322

వ. అట్టియెడ నట్లు కిరీటికిరీటంబు నిర్దహించినసర్వశ్రేష్ఠంబు హుతాశనార్కప్రతిమం
బై ప్రజ్వరిల్లుచు నుగ్రరూపంబునఁ గర్ణునకుం బొడసూపి నీవు లక్ష్యశుద్ధి నెఱుఁగ
కేయుటంజేసి నా కర్జునశిరంబు హరింప వలను గాదయ్యె నిం కొక్కమాఱు పరి
కించి ప్రయోగింపుము నే నింద్రుం డడ్డువడినను నీపరిపంథు బరిమార్చి వత్తు ననిన
నతం డుగ్రరూపుండ వగునీవెవ్వరు నీవృత్తాంతం బెట్టిది చెప్పు మనిన నప్పాపతో
డతని కిట్లనియె 323

క. నే నైరావతకులస, మ్మానితుఁడను నశ్వసేనమహితాత్ముఁడ ము
న్నీ నరుఁడు ఖాండవంబున, మానిని మాజననిఁ జంపె మా కెగ్గొదవన్. 324

వ. ఆవైరంబు మనంబునం బెట్టుకొని యిట్లు వచ్చినవాఁడ న న్నీయర్థంబునం దుపయో
గించుకొ మ్మనిన నతం డతని కిట్లనియె. 325

ఉ. నూర్వురు సవ్యసాచులను నొంచెముపట్టున నైన నొక్కమా
ర్పర్వఁగఁ జేయునస్త్రమును బర్వఁగఁ జేయఁడు వెండి కర్ణుఁ డీ
యుర్వర నొడ్డప్రాపునకు నుల్లము చేసి జయంబు గోరఁ డీ
గర్వము మాను మే హతుఁడఁ గాచె భుజంగమశస్త్రసంగతిన్. 326

తే. చాలు పదివేలు వచ్చె నీసఖ్యమునను,సుముఖతం గాంచి నీయిచ్చఁ జొచ్చి నట్టి
కట్టి కడకేని మఱియొక్కకడకుఁ గాని, చనుము పొమ్మంటి వలుకక నర్జు ని

వ. అనిప్రత్యాఖ్యానంబు చేసినసది చేయుపదిలేకరోషంబునంజేసి గోడ్రు ను ని

దాన తీర్చుకొన నెంచి ధనంజయవధం బెంచి శస్త్రరూపంబు ధరించి వచ్చుచున్నం గాంచి కృతవైరం బగునిమ్మహోరగంబుఁ దెగ నేయుమనునచ్యుతున కవ్విచ్చుండి ట్లనియె. 328

—శ్రీకృష్ణుం డర్జునునకు సర్పవృత్తాంతము చెప్పుట—

ఉ. ఎక్కడిపామొకో యిది యి లేటికి వచ్చుచునుండెనో ననుం
దక్కక వైరముం గలిగి తాఁ కెడుబుద్ధి యదేల చేసెనో
మిక్కిలిమాట లేల యిది మీఁదు లెఱుంగనివేదు రయ్యో దా
నిక్కడి కేగుదెంచుట ఖగేశ్వరువక్త్రిము సొచ్చుటే సుమీ. 329

వ. అనిన నప్పండరీకాక్షుండు. 330

ఉత్సాహము. ఖాండవంబు నేర్చుచుండుకాలమందుఁ బొంద ని
య్యండజంబుతల్లి వీని నడఁచిపెట్టె నట్టిచో
నుండె నొక్కఁ డనుచు దాని నుక్కడంచి నీవు నీ
కాండనమితి కెఱుఁగ వీనిఁ గట్ట వట్టిపట్టునన్. 331

వ. అక్కారణంబునం జేసి వీఁడు నీపయిం బగవట్టి గగనచ్యుతం బగునుల్కగతిఁ గ్రాలుచు వచ్చుచున్నవాఁ డశ్వసేనుం డనువాఁడు వీనిం దెగటార్పు మనిన నప్పార్థుం డాఱు నారసంబుల నప్పపఱెనికాయంబు ఖండించి పుచ్చె నప్పు డప్పండరీకాక్షుం డరదంబు డిగ్గి భుజంబులం బట్టి యెత్తి దాని నెప్పటి యొప్పఁ జేసె రాధేయుండును. 332

సీ. ఓరచూపులఁ గోప మొలుక నర్జునుఁ జూచి, దశశిలాశితపృషత్కములు నొంచె
నరుఁడు వరాహకర్ణశరముల్ పండ్రెండు, తొడిగి కర్ణునిపయిఁ విడిచి మఱియు
నాశీవిషోపమం బగుదొడ్డశర మొండు, వీనుఁ దాఁకగ నీడ్చి విసరె నదియు
నసువు దీసెడునట్టి దై వానివర్మము, వ్రచ్చి తా దనివాఱఁ ద్రావె నెత్రు

తే. కర్ణుఁడును దండతాడితకాలసర్ప, విధమునం గ్రోధవిషమెల్ల వెడలఁ గ్రక్కి
హరినిఁ బండ్రెండుతూపుల నడచి పాండు, పుత్రు నేకోనశతశరంబుల నొగిల్చి. 333

చ. వడి గలయొక్కనారసము వాసవనందనుదేహ ముచ్చి పో
నడపి కడంక నార్చియును నవ్వెను నవ్విన నోర్వ కర్జునుం
డెడఁద నహంకరించుచు నొకింతటిలో వృషలాంగమర్మముల్
బెడిదపుఁ బాటునన్ నవయ వ్రేసెఁ బరశ్శతసాయకంబులన్. 334

ఉ. వ్రేసియు నంతబోవక సువిశ్రుతముల్ నవతీషువుల్ వడిం
బోసి యరి న్నిగిడ్చి నవి పోయి తదంగము గాఁడఁ దాఁకినన్

వానవశత్రుభిన్నగిరి నా నతఁ డారయ నయ్యె నయ్యెడన్
భూనతిపాల వ్రాలె మణిపుంజిత కుండలముల్ కిరీటముల్. 335

మ. బరిమై నుండియు బెండు వోక కడిమిన్ భాసిల్లునక్కర్ణునిన్
నరుఁ డొండొక్కచతుష్టయంబున వడిన్ మర్దించె నద్దాన న
వ్వరధానుష్కుఁడు వాతపిత్తకఫసువ్యక్తజ్వరుం డట్లు లా
తురతం బొందుచు నుండ వెండియును సంధుల్ నొంచెఁ గాండంబులన్. 336

క. శరసంచ్ఛిన్నశరీరుఁడు, ధరణీశ్వవసఖుఁడు రక్తధారలు వాఱన్
బరఁగెన్ గైరికధాతువు, లురలం దగునగమునాఁగ నూహింపఁగ నై. 337

తే. అపుడు వివ్వచ్చు డెంతయునతిశయించి, బాహులేయుఁడు క్రొంచాద్రి వ్రక్కలించు
నట్లు బెట్టుగ ఘోరశరాళి వాని, బాహుమధ్యము భేదించె బాహుశక్తి. 338

చ. పిడికిలి వీడ సూతజుఁడు నీడి శరాసనముఁ శరంబులుఁ
వడిచెడి సొమ్మసిల్లి రథభాగమునం బడి యొంఁ డొఱుంగన
ట్టిడ యయి యుండె నట్టియెడ శేవ నెసంగియు నద్రవత్థుఁ డై
కడఁగి నరుండు వానిపయి కాండము లేయుట మాని మానినన్. 339

చ. మురహరుఁ డేటి చైద మిది ముందు లెఱుంగనివాఁడ వైతివో
వెరవరి యైనవాఁ డవని వీతబలుల్ వ్యసనప్రసక్తు లై
పరఁగెడుశత్రులం దెలిసి వారినిఁ జూచుచు మిన్నకుండునే
యరనిమునంబునంద తెగటార్చి యశంబును ధర్మ మొందెదున్. 340

మత్త. ఏకవీరుని వీని నేయక యిట్టు లొప్పరికించుచున్
వీఁకఁ గైకొనకుండుటన్ తగవే యితం డొకయింతలో
మైకమేగఁగ నేచి నీపయి మాఱువన్నెడుఁ గాన మే
ల్సేకుఱు న్వడి నేసి చంపుము జిష్ణుఁ డానముచిం బలెన్. 341

ఉ. నావుడు సత్వరుం డయి ధనంజయుఁ డిత్వరవత్స దంతరో
పావళి నమ్మహారథు మహారథరథ్యరథాంగసారథి
ప్రావరణంబు గా నటిమి పర్వఁగ నేసినదానఁ గర్ణికా
రావృతభూరిభూధరము నట్లతఁ డారయ నయ్యె నయ్యెడన్. 342

ఉ. నెత్తురు మొత్తమై పఱవ నెమ్మెయి నమ్మెయి సొమ్మ దీఱ రా
జోత్తమమిత్రుఁ డత్తఱిఁ గ్రమోచితరీతిఁ దలిర్చి పేర్చి వి
ల్లెత్తి శరాంశుజాల మెలయించుచు నస్తముఖార్కబింబసం

వత్తికి నెత్తువచ్చి రిపుబాణపరంపర డుల్చి వెల్చునట్. 343

ఆ. ధైర్య మూని నరుని దశవిశిఖంబులఁ, ద్రుళ్లడించి కృష్ణుఁ దోడన యిరు
మూఁడు వేఁడివాఁడి ములుకుల నొప్పించి, మించె నలుక మేను గాంచె నసఁగ. 344

వ. అయ్యెడ నర్జునుం డుగ్రనిస్వనంబును సర్పవిషానలోపమంబును నయస్మయంబు నగు
రౌద్రమహాస్త్రంబు సంధింపం దలంచి యున్న కాలంబునఁ గాలుం డదృశ్యాకారుం
డై పొడసూపి. 345

—కృష్ణనిరథునకొఱకుఁబు భూమిం గ్రుంగుట—

తే. ఆధిరథిరథచక్ర మియ్యాననిఁ గ్రుంగు, విప్రశాపమునఁజేసి వీని కిపుడు
భార్గవప్రాప్త మస్త్రము పట్టువడదు, కాల మాసన్న మయ్యె నీసునభుజునకు. 346

వ. అని యెల్లరు వినం బలికె నంతలో ఘూర్ణిల్లుచుఁ గర్ణునిశితాంగంబుడాఁపలికల్లు
నేలం గ్రుంగెఁ గ్రుంగినంత భార్గవాస్త్రంబును బ్రస్ఫురితంబు గా దయ్యె నట్లగుట
కును నాగాస్త్రమ్ము వ మ్మగుటకు నమ్మహారథుఁ డుమ్మలించుచుఁ దన్నుం దాన
విగర్హించుకొని విషాదమ్మునఁ జేతులు విసుర్చుచు. 347

క. ధర్మాత్ము లైనవారల, ధర్మము పాలించు నంత్ర ధర్మవిదుల్ నే
నిర్మలమతి సతతంబున్, ధర్మమున న్నిలుతు నిట్టిధర్మ కిట్లయ్యెన్. 348

కావున ధర్మము భక్తులం బ్రోలించు ననుట కల్ల యీ ధర్మంబు జెందనాడుచుఁ
గర్ణబాణప్రహారపీడితుండును బ్రహ్మశిరాస్త్రసూత్రుండు నై పెద్దయు నొచ్చి శిథిల
ధ్వనిఁ డయ్యో నోయ్యన మగఁటిమిం దెచ్చుకొని. 349

క. భీమశరేషుప్రయమున, దామోదరుకరతలంబు తద్దయు నొవ్వం
గా మెలఁగఁ జేసి వాసవి, పై మూఁడును నాల్గు వాఁడిప్రదరము లనిచెన్. 350

క. ఇంద్రావరసుం డంతట, నింద్రాశనిసమము లైనయిద్ధానుగముల్
సాంద్రముగ నష్టదశక మతంద్రుండై విసరె సూతతనయునిమీఁదన్. 351

శా. శస్త్రాస్త్రజ్ఞుఁడు కర్ణుఁ డట్లగుచు నిశ్శ్వాంచల్యుఁడై పేర్చి బ్ర
హ్మాస్త్రం బమ్మునఁ గూర్చి యేయుటయు నింద్రాగ్నేయోద్భవుం డప్పు డై
ద్రాస్త్రంబు న్నిగిడించె నందునఁ గలంబాసార మేతేర న
య్యస్త్రంబుల్ వసుమేణుఁ డింతటన పోకార్చె న్నిజాస్త్రంబునన్. 352

ఉత్సాహము. అపుడు వాసుదేవుఁ డిట్టు లనియె నీదునస్త్ర మీ
నృపసభాస్త్రమున నడంగె నీ వికోక్కయస్త్రముల్
సుపరిశుద్ధముగ నొనర్చి సుడివడన్ నిగిడ్పు మీ

యిపుడు నాఁగ బ్రాహ్మ మస్త్ర మేసె నాతఁ డీసునన్. 353

సీ. అది మంట లెగయంగ నటిమి కర్ణాస్త్ర ప్రశమనం బొనర్చె నాసమయమందు
నరుఁడు తద్రథముపై నారాచవర్షంబు, కురిసిన గర్ణుఁడు కుపితుఁ డగుచు
శితశరంబుల వానిశింజినిం దెగనేసి, తగ నమర్చెడునంత దానిఁ ద్రుంచి
మతియును సవరింప నటుకి రెండవదాని, నట్లు మూఁడును నాలు గైదు నాఱు

తే. నేఁడు నెనిమిది తొమ్మి దీరేను బదునో, కండునుం దొట్టి వరుస లెక్కఁ గను నూటి
వటుకు సమకూర్చునారుల నటుకి వైచెఁ, గాని యాకూర్చుచుం జెఱుంగడ యతండు. 354

ఉ. కైవడి నల్లెత్రాసును గట్టుమనర్జును నేర్పు కూర్చునం
దేనత లంతరిక్షమునఁ దేఱి కనుంగొని విస్మయంబునం
బోవుచు వేయినోళ్ల స్తవము ల్పచరించిరి కర్ణుచేతకున్
దేవకిపట్టి కట్టుకొనె నివ్వెఱపాటును వీచ్చపాటునన్. 355

వ. ఇట్లస్త్రంబులు ప్రత్యస్త్రంబుల నుపశమిల్లం జేయుచు నర్జును నతిక్రమించుకర్ణుం
గాంచి కాంచనాంబరధరుండు కర్ణాస్త్రపీడితుం డగుక్రీడిచెన మొగంబై యి
ట్లనియె. 356

తే. కాలయాపనమున కిది కాదు కాల, మురక చూచుచు నుండక యుగ్రశరము
తొడిగి విడువుము నా నర్జునుఁడు గడంగి, చక్క సవరించి గాండివజ్యాగుణంబు.

—కర్ణుండు కురింగినతనరథంబెత్త నుంకింమట—

వ. వైశ్వానరనదృక్కుం బగునొక్కరూపుప్రజ్వోడసంబున నౌద్రాస్త్రం బభిమంత్రించి
గాండీవంబున సంధించి ప్రయోగింప నున్నసమయంబున నంతకు మున్న కొండొక
క్రుంగంబడినరాధేయురథచక్రంబు కుండ నునుఁగం గ్రుంగి నొడ్డగడయైన దాని
నుండి క్రిందికి దిగి యతఁడు భుజాబలం బట్టి చక్రం బెత్తం గడంగిన నది మీఁది
కింతయు నెగయ దయ్యెం గాని నశైలవనకాననం బైనసర్వసర్వంసహాచక్రంబు
చతురంగులప్రమాణంబుగ మీఁది కెగసె నట్టియెడ సంరంభసముద్రిక్తుం డగునవ్య
సాచిం జూచి రోషవిషాదంబులఁ గన్నీరు చాలువాఱఁ గర్ణుం డి ట్లనియె. 358

సీ. ఓధనుర్ధరవర! యోపార్థ! నాబండి,క ల్లొండు దైవంబు కారణమున
నుర్వీ గ్రుంగెం దాని నుద్ధరించెద నిప్ప, డొకముహూర్తం బేయు టుడుగు మీవు
రథసంస్థితుండ వే బృధివీస్థితుండ ని,ప్పట్లనేధించు టొప్పనివిధంబు
కాపురుషులు సేయుకార్య మియ్యది నీకుఁ, గాపురుషాచార మేపుగాదు

తే. దివ్య శస్త్రాస్త్ర వేత్తవు నీరవకుఁడ, వుత్తమక్షత్రియుండ వత్యుర్జితుఁడవు

నీవు రణధర్మ విజ్ఞుఁడవ్ నెటికి నైతి, ధర్మమును మీఱు టొప్ప దెంత లవి యైన.

వ. మఱియును. 360

చ. విరిదలవాని నాయుధము వీడినవాని వినష్టవహ్నిన్
శర ణనువాని బ్రాహ్మణుని శస్త్రవిహీనుని మ్రొక్కువానిన్
విరథుని యాచకు న్విముఖు వీరులు పోరుల నేయ నొల్ల రో
వరమతి! నీవు ధీరవరవర్ణితవీరుఁడ వౌటఁ జెప్పితిన్. 361

తే. ఇంతియే కాని నీకు నీ కృష్ణునకును, వెఱచి కా దని యెఱుఁగు మీవిధము నాకుఁ
దల్లి గురుఁడును విప్రుండు ధరణి వీరి, వలన నైనది గాని మీ వలనఁ గాదు. 362

వ. అనుటయు జనార్దనుం డతని కిట్లనియె. 363

క. హా హా! కర్ణుఁడ! నేటికి, నీహృదయము ధర్మమందు నిలిచెనె దిష్టా
పోహ మిది నీచు లెఱరుల, ద్రోహము విధిఁ బెట్టి దూఱుదురు తమ దనరున్. 364

వ. ఆకర్ణింపుము. 365

సీ. విష మన్నమునఁ బెట్టి విషధరంబులఁ గఱి, పించి సోదరు నీట వేసినపుడు
జతుగృహంబునఁ బెట్టి జననితో నార్వుఱఁ, గొంచ కగ్నిం గాలి పించినపుడు
దుర్ద్యూతమున సిరుల్ దోఁచి రజన్వల, సభ కీడ్చి యవమతి నలిపినపుడు
పలువురు పోటరుల్ పట్టి బాలకు నొక్క, రునిఁ జేసి చాటునఁ దునిమినపుడు

తే. నీదుధర్మము నీతియు నీదుసత్య, మెందుఁ బోయెనో నో రెండ నేటి కిట్లు
ధర్మపన్నంబు లొలికెదు ధార్మికునకుఁ, బోలి ని న్నేఁ డెఱుంగఁడు చాలు కర్ణ. 366

క. నలుఁ డడుఁవిజితుఁ డై కా,నలఁ బడియుం బిదప నరుల నలిపి విజయమున్
గలిగికొనినట్లు పాండవు, లలఁతులఁ గౌరవులఁ జంపి యందెదరు సిరుల్. 367

వ. అనిన సూతసూనుండు లజ్జావనతవదనుం డై నో రెత్త కత్తఱిఁ గటంబు లదర నౌ
డు గఱచి తత్తఱంబున వి ల్లెత్తి భల్లంబు లడరించె నపుడు హృషీకేశుండు గుడా
కేశుం గాంచి నీ వింక నుపేక్షింప కీక్షణంబున వీని నేలం గూల నేయు మనుడు
నతండు నౌఁ గాత మని స్రోతోమార్గంబులఁ గ్రోధాగ్నిజ్వాలలు నిగుడ సూతసూ
తిదిక్కు మొగం బయ్యె నయ్యెడఁ గర్ణుండును. 368

సీ. బ్రహ్మాస్త్రమున బాణ వర్షము వరఁగించి, బండిక ల్లెత్తెడు పనికిఁ గడఁగె
నరుఁడు బ్రహ్మాస్త్రము నన దాని నుడిగించి, చిత్త జల్లుగఁ దూపు లెత్తి వైచి
పావకాస్త్రము కర్ణుపయిఁ బడ నేయుఁడు, నతఁడు వారుణమున నడఁచి దాని
జీమూతమునఁ జేసి చిమ్మచీఁకట్లను, మోపించె దిక్కుల దళముగాఁగ

తే. మారుతాస్త్రమున న్మబ్బు మాయఁజేసి, విజయుఁ డలరారె దానికి విసివి వృషుఁడు
వానిఁ దునుమాడుతలఁపున వహ్ని ఎోలె, నెసఁగుశరమొక్కఁ డరిఎోసె నీసు: జేసి.

చ. సహాగిరిసాగరాద్రిగను సర్వవసుంధర సంచలించె దు
స్సహముగ శక్రానిలము సారెకు వీచె దెసల్ రజశ్చయో
ద్వహముల యయ్యె హా! యని దివంబున వేఖ్ఖులు తల్లడిల్లి రా
స్పృహ చెడి పాండవుల్ బెగడి రి ట్లరి య మ్మరి ఎోసినంతటన్. 370

తే. కర్ణకరముక్త మైనయక్కాండ మపుడు, పుట్టలోఁ బడు పా మన నట్టె వచ్చి
వ్రచ్చి నరభుజాంతరమునఁ జొచ్చె నతఁడు, సోలెఁ జలియించి విలు జాఱఁ గేలనుండి.

చ. అది సమయంబుగాఁ గొని మహారథుఁ డావృషలుండు చక్రమె
త్తెద నని పూని రిత్త వడె దిష్టము దుష్టమ యయ్యెఁ గావునం
బదపడి కొంతలోఁ దెలిపి పార్థుఁడు ప్రాంజలికాస్త్రుఁగంబు కై
బూదలఁగఁ జేసి కొన్నపుడు పూరుషసింహుఁడు కృష్ణుఁ డి ట్లన్నన్. 372

తే. ఆలసింతకు మయ్య వీఁ డరద మెక్క, కుఁడు నంతటిలో వీని గండడంచి
శిరము ఖండింపు మనుటయు, నరుఁడు వాని, వచనమునఁజేసి వడి త్తురప్రమును బట్టి.

సీ. స్వర్ణముక్తామణి వజ్రపృష్ఠంబు న, నుత్తమశిల్పసంయుక్తతలము
తపనీయకలితచిత్రము చిత్రభానుప్ర, భాభాసమానము భారవహము
హస్తికక్ష్యాంచిత మమలార్కవర్ణము, సర్వలోకఖ్యాతసారయుతము
స్వర్ణ పుంఖము భవత్సైన్యజయాస్పద, మఖిలాభిభూతిభయంకరమ్ము

తే. సూతకేతువు లక్షించి చూప నెన్న, నేయుటయు నేటులో నరి యిచ్చి పడియె
నపుడు మనవారిదర్పముయశమ్ప్రియము, స్వాంతములు గూలఁబడినట్టులయ్యెనధిప.

క. హాహాకారము నీయుము, ప్యూహాము లగునిదుప్రజలు పోడిమి చెడి మం
దేహులయి కర్ణజయనం, దేహమునన్ నిశ్చయంబు దెలిసిరి దానన్. 375

వ. అంతరయంబునం బేర్చి భీభత్సుండు. 376

—అర్జునపర్యుక్తంబగుశరంబునఁ గర్ణశిరంబుదెగుట—

మ. పురుహూతాయుధతుల్యవీర్యము జ్వల త్పూర్ణాంశుజాలాంచితం
బరుణాగ్నిప్రతిమానరూపము యమవ్యాత్తాననోగ్రాంగ మీ
శ్వరనారాయణచక్రసన్నిభము షడ్వ్యాజం బరత్నిత్రయో
త్తర ముత్తేజిత ముత్తమాంజలిక మస్త్రం బెత్తి మంత్రించుడున్. 377

క. సచరాచరజగమంతయుఁ, బ్రచలించెఁ ఋషులు స్వస్తి వలికిరి రణమం

దచలుఁ డయి కాలదండ,స్ప్రచురం బగునమ్మొదొడుగ పార్థునిఁ గనుచున్. 378

వ. అ ట్లభిమంత్రితం బగునంజలికంబు నప్పాండవేయుండు గాండీవగుణంబునం దనుసం
ధించి ధనుష్టంకారంబు సేయుచు గాండీవంబు నుద్దేశించి. 379

ఉ. ఏ నియమవ్రతంబు వహియించి తపించినవాఁడ నేని నా
మానస మెప్పుడున్ గురుల మాన్యులఁ గొల్చెడునట్టిదేని సం
ధానము చేసినాఁడ మహితం బగుదివ్యశరంబు దీన నా
ప్రాణవిరోధి వీనిఁ దెగటాఱుతు గావుత దివ్యధన్వమా. 380

తే. అనుచుఁ దెగనిండఁదిగిచిహుమ్మనుచు నార్చి,శత్రువధమెంచివిడిచెనస్త్రంబు మృత్యు
వెసఁగ నొప్పినధర్వాంగిరసము నుగ్ర,విగ్రహం బైనకృత్యను విడిచినట్లు. 381

చ. అదియును భూనభోంతరము నంతర మింతయు లేక మంటలం
గదురఁగ జేసి మండుచు నఖండజవంబున నంబరంబు బి
ట్టదుముచు నార్చుచుం గదియ నై కనుచుండెడునంతలోపలం
బొదివి ధనంజయారిగళముం దునుమాఁ మహోగ్రభంగిగన్. 382

తే. సురవిభుఁడు వజ్రమున వృత్రుశిరము నట్లు,కవ్వడి నిజాంజలికమునఁ గగ్గుశిరముఁ
దునిమె నపరాహ్ణమునఁగురుజనులకుందు,చుండఁ దనవారు సంతసమొందుచుండ. 383

మ. శరసంచ్ఛిన్నము రక్తసంభృతము భాస్వత్కుండలాలంకృతం
బురుదీప్తిస్ఫురితంబు కర్ణశిర మప్పుర్వీస్థలిన్ వ్రాలె న
చ్చరమాంగీమునుండి స్రస్త మగుచున్ సాంద్రారుణాత్మాస్యతుల్
తెరలన్ జండగభస్తిమండలము వార్ధిం గూలుచందంబునన్. 384

ఉ. అట్టయు నాడి యూసి నిమిషార్ధములో నిలునెల్ల నెత్తురుల్
బెట్టి స్రవింప నార్చుచు గబెల్లున గూలె నిలాతలంబునన్
జట్టుపలం బురందరుఁడు జర్జరితంబులు గాఁగ వజ్రపు
బెట్టున నేయ గైరికసువిస్రుత మైనమహాద్రి యో యనన్. 385

వ. అప్పుడు. 386

క. ఇరువాఁగుమోఁదు లందఱుఁ, బరికించుచునుండ నంగపతిదేహమునన్
వరతేజ మొండు వెలువడి, పరిణతరవిలోనఁ జొచ్చెఁ బరమాద్భుత మై. 387

ఉ. పాతితుఁ డైనకర్ణుఁ గని పాండవసైన్యము సంకు లూఁదుచో
శ్వేతహయుండుఁ గృష్ణుడును జిందము లొత్తిరి సోమకాదులున్
భీతమనస్కు లై మురజభేరులు మ్రోయఁగ సింహనాదముల్
కౌతక మావహిల్లఁగ నఖండగతిం బొనరించి రొచ్చెఁగన్. 388

తే. సైనికులు తూర్యనాదముల్ సంసుటిల్లఁ, దెల్లముగఁ బుట్టములను విదిర్చికొనుచు
నప్పళించుచు భుజముల నంత నంత, నృత్యములు సేయుచును బొంగి రెంతయేని. 389

మ. వసుషేణాస్కుఁడు సాయకాంశుప్రతతిన్ వెల్వొల్లి భీభత్సకా
లసమావేశముకల్మి నస్తగతుఁ డై లక్ష్మింపఁగా నైనయ
ప్పు డసమోరాత్మజుఁ డుల్లసిల్లి యెడ లుప్పొంగంగ బా హాప్పళిం
చి సమీచీనగతిన్ జగం బబ్రువఁ జేసెఁ సింహనాదార్భటిన్. 390

మ. అపరాహ్ణంబు పరార్ధమందు నరశస్త్రాస్త్రప్రభిన్నాంగుఁ డై
నృపతిప్రాణముఁ బోసికర్ణుఁడు వడన్ వీక్షించి నీసైనికుల్
త్రప యింతేనియును లేదుఃఖమున సంత్రస్తాత్ములై బాణపా
తపరీతాంగులు గానఁ బాఱిరి వెఱఁ దర్కించి మాఁకొల్పఁగన్. 391

క. ధరణిసురశాపము తన్మరణాంతము లేద యేమొ మహిఁ గ్రుంగినక
ర్ణరథం బెప్పటి యొప్పెనొ, దురగములకు వహనశక్తి తోడన కలిగెన్. 392

చ. రథికుఁడు కేతనంబు తెగి రాలుట మ్రోడయి యున్నతన్మహా
రథమున నున్నమద్రపతి రథ్యములన్ సవరించి మొండె మై
పృథివి నసృక్ప్రవాహమునఁ బెంపఱి గ్రుంగినయంగనాథునిం
బ్రథనపరాఙ్ముఖుం డగుచుఁ బోఁటఁ గనుంగొని రాజ్ఞ నశ్రువుల్. 393

మ. మనదుర్యోధనుఁ డప్రపూర్ణముఖుఁ డై స్వామిన్ను గొన్నట్టు లుం
డి నితాంతార్తిఁ హతాత్ముఁ డై సరునివాఁడొం క్రీలి పెన్నెత్తుటం
దను వాడం బడియున్నకర్ణుఁ గని సైన్యం బౌస్యమం దున్నతిం
గొనఁ గన్నీళ్ళులు చాలువాఱ నొకవో ఘూలె న్నిటూ ర్వీశకా. 394

—కర్ణవధానంతరము శల్యుండు దుర్యోధనుం గని సంభాషించుట—

వ. అ ట్లున్నసమయంబున మద్రేశ్వరుండు రథంబు దోలుకొని వచ్చి కంట నీరు
గ్రుక్కుకొనుచు గద్గదకంఠుం డై యి ట్లనియె. 395

తే. కర్ణసూర్యుఁడు పాండవ గణముచందుఁ, దనస్ఫోతాతపము గాచి సైనమునను
గాలగతి నొంచె దాని కిగ్గతిని నీవు, బేల వై జాలి నొందుట పోలు నొక్కొ. 396

ఉ. చూచితి నెన్ని యో భయదసూచకముల్ సమరంబు లోన నే
జూచి యెఱుంగ నగ్గునుఁడు సూతసుతుండు నొనర్చినట్టివే
ర్ష్యోచితకార్య మై పొగడ నొప్పెడునీసమరంబు సాటి రా
వోచెల! ప్రాణికోటికి మహోగ్ర మకాండము కల్ప మట్లగున్. 397

క. వ్యాత్తాననుఁ డై శమకు, డెత్తినగతి సూతసూతి యేఁ జెఱు మెయ్య

హత్తి పగఱ నేర్చె ననం, జిత్తము గడుఁ దత్తఱంబు జెందెడు నిపుడున్. 398

క. ఆతనివడికిఁ లోకులు, భీతిల్లిరి నాఁగ నేలఁ వృష్ణివరనరుల్
భీతిల్లి రేమి చెప్పుదు, నాతం డొకప్రళయకాలుఁ డన నయ్యె ననిన్. 399

క. ఇట్టిఁడు కర్ణుం డైనం, గట్టిఁడిదైవంబుచేత గలిగినదానం
గిట్టించె నతని నర్జునుఁ, డట్టె మనుఁ జెప్ప నేల యని యది యసదే. 400

శా. నీకార్యార్థమ పూచి వచ్చి ధరణిం దీపించుభూపాలు రా
పాకారిప్రతి మానవైభవు లనిం బ్రాణంబు లాశింప కి
ట్లీకయ్యంబున నొంద ట్లోర్గఁ బఱిరో వీక్షింపు మీమాయంతకున్
లోకాతీతము దయ్యపుంజెయిది యేలో నీకుఁ జింతింపఁగన్. 401

క. అని చెప్పిన విని దుర్యో,ధనుఁ డింతయు మనమునంకు దా సరసియు స
జ్జనకుం బోలె విసంజ్ఞం,డును దీనుఁడు నాస్తఁ డై కముంగడు నూర్చెన్. 402

వ. అనిన విని ధృతరాష్ట్రుండు సంజయునిదిక్కు మొగం బై కర్ణుండు వడినపదంపడిఁ
గుపాండవు లెవ్విధంబునం బ్రవర్తిల్లిరి చెప్ప మనిన నతం డతని కి ట్లనియె. 403

సీ. కర్ణుండు దెగినంతఁ గౌరవుల్ దేవద,త్తారావమాలించి యడలు గుడిచి
కడలిమధ్యమ్మునఁ గల మవియం బేరు, లట్లు సింగముఁ గన్నహరిణము లటు
శృంగముల్ విఱిగినవృషభంబు లట్లును, భగ్నదంష్ట్రము లైనపాము లట్లు
చెయ్వాలు దక్కి వాసిం బాసి విస్రస్తు, లై జాఱఁ గవచంబు లాత్రపడుచుఁ

తే. బార్థుఁడో భీముఁడో వచ్చి పడుపు రనుచు, వెఱఁగుపాటున నటు నిటు బెగడి కనుచు
సర్పసంకీర్ణవనమందు సాతుఁ బాసి, నట్టిపాంథులు నాఁ బాటి రనిఁ దొఱంగి. 404

వ. లోకం బంయుఁ బార్థమయంబు గా నాలోకించుచు నట్లు భయోద్రేకంబునంజేసి
పఱచునిజసైనికులం గాంచి సుయోధనుండు సారథిం బిలిచి చూచితే మనమూఁక
పార్థునిం బ్రతిఘటింపం జాలక భయార్దితం బై పాఱుచున్నది నే నిప్పుడు కృష్ణార్జున
వృకోదరులం దొట్టిపాండవపక్షపాతు లగుశాత్రవులం దెగ నేసి మిత్రం బగుసూత
పుత్రుని ఋణంబు దీర్చెదం గాక రథంబు వోవని మ్మనిన నతం డట్లు చేయు
టయు నంతఁ బంచవింశతిసహస్రపాదాతవ్రాతంబును బెక్కు వేలరథమాతంగతురం
గంబులును వానికిం బాసట యై పోవుటయుం గని భీమసేనధృష్టద్యుమ్నులు చతు
రంగబలసమేతు లై చని వారిమార్కొ నినంబోరు ఘోరం బయ్యె నయ్యెడ. 405

—కురుబలంబు భీకార్జునులబాటి నిలువ లేక విఱిగి పఱచుట—

చ. అరదము నెక్కి నేల నగునట్టిరఁ గిట్టుట పాడిగా దటం
చరదము డిగ్గి భీముఁడు గదాయుధముం గొని సాలువంబునాఁ

దిరుగుచు నొక్కఁ డేల్మిడి మథించి మథించి వధించి నొంచె న
య్యిరువదినైదువేలజను లింతటిలో నశియించి రెంచఁగఁ. 406

సీ. గాండీవి గాండీవకార్ముకనిష్ఠ్యూత, కాండంబుల రథాళి గండడంచె
మాద్రేయసాత్యకుల్ మార్కొని శకునిరా,వుతుల నందఱఁ గూల్చి రతులశక్తి
ద్రౌపదేయులు చేకితానశిఖండులు, చేతఁ జిక్కినవారిఁ జెండి రేచి
పార్షతుండును భీమపరిసరవర్తి యై, వానితో నేటునఁ బాలు గొనియె

తే. వితిగి మనసేన వెన్నిచ్చి పఱపఁ జొచ్చె, నపు డెలుం గెత్తి నీపుత్రుఁ డగునె పఱవఁ
బఱచి మీ రెడ్డుఁ జావక బ్రదుకఁ గలరె, మరలుఁ డే గల నరిసేన మాఱుకొందు. 407

ఉ. మిత్తికి డాగి యుండు మని మిమ్ము దలంచుచు బోవఁ జొచ్చినఁ
మిత్తికి నెత్తు వచ్చి మిము మీఁదఁట భీముఁడు వోవ నిచ్చునే
మిత్తి యశస్కరం బగును మీకు రణంబున మాఱుకొండు నే
నిత్తఱి నల్పసత్త్వు లగుకృష్ణులఁ గ్రుంచి జయంబు గాంచెదఁ. 408

వ. అని నీకొడు కెంత చెప్పినను గాఢవిషాదులు గాన మహిష్మతీపు లెల్లరును వాని
మాట పాటింపక పాఱం జొచ్చి రప్పుడు శల్యుండు దుర్యోధనుం జేర నరిగి యి
ట్లనియె. 409

సీ. పాఱఁ జూచుము రాజ! భండనావని యెల్ల, వైతరణిం బోలె వఱలుచుండెఁ
జతురంగబలగాత్రశకలంబులును ఛత్ర, చామరధ్వజశస్త్రశకలములును
వేలకు వే లయి పోలింప రానివై, కుప్పలై తిప్పలై కూడికొనియె
రక్తప్రవాహంబు వక్తమై ప్రవహించె, మృతకళేబర కూల మీఁద నెక్కి

తే. స్వర్ణరత్నవిరాజితచారుమకుట, కవచకుండలాదివిభూషణవరరజము
రేగి సాంధ్యరాగభ్రమ రెక్కొనంగఁ, జేసె వీక్షింపు మయ్య యోక్షితలేశ. 410

క. ఈరౌద్రముహూర్తమునఁ, భూరిరజోరక్తపుంజభూషిత యగునీ
ధారణి ఘనరక్తాంబర, ధారిణి యగుతరుణి వోలెఁ దలఁపఁగ నయ్యెన్. 411

తే. కటకటా! కంటివే రాజ! కర్ణుఁ డిపుడు, గాండివచ్యుతశరసక్తగాత్రుఁ డగుచుఁ
గూలి నెత్తుటివఱ్ఱునఁ దేలుచుండి, యును దివాకరుగరిమఁ గన్గొనఁగ నయ్యె. 412

వ. అని చెప్పి దివాకరుండు నస్తమింపఁ బోవుచున్నవాఁడు గావున నేటి కీకయ్యంబు
సాలించి సైన్యంబు మరలించి శిబిరంబులకుం జను టుచితంబనుచున్నంతఁ గృపకృప
వర్మాశ్వత్థామసౌబలసుశర్మప్రముఖులును వచ్చి రారాజు నాశ్వాసించి శ్వేతాశ్వ
ధ్వజప్రజ్వలనంబుం బ్రతీక్షించుచుం జని రంత నంతరితచరు లగునిర్దలునుగృష్ణద్యుమ్నుల
లం బ్రశంసించుచు స్వర్గంబునకు నిర్గమించి రనంతరంబ. 413

—మూర్ఖాస్తమయనగ్నము.—

మ. ఖగవిద్ధం బయి రక్తసిక్త మగుచుం గన్పట్టుకర్ణాంగ మ
మ్మొగి రంగస్థలి ధూళి బ్రుంగి పడుటం బోలించి భక్తప్రియుం
డగుభానుం డరుణప్రభాభగితుఁ డై స్వాంశూన్నతిన్ ముట్టుటం
దగ నీరాడఁగ నో యనం జనె సముద్రప్రాంతముం జేరఁగన్. 414

చ. అరదము గ్రుంగి శస్త్రములు నస్త్రములుల్ స్మరియింప కార్ష్ణు డై
తిరపడ కున్నకర్ణు సముగీర్ణపరాక్రము సత్యవాజ్ఞిధిన్
దురమునఁ జంపెఁ బార్థు డని తోరపుఁగిన్కఁ ఖగుండు గాంచె నా
నరుణిమ దోచె నాకసమునందు సమంతత మాక్రమించుచున్. 415

తే. దాననిరతుఁడు ధర్మాత్ముఁ డైనవాఁడు, కొమకు చచ్చినశోకంబు గుడిచి కుడిచి
దైవవాతి నీర్లై నను చు వాపోవ నసఁగఁ, గొనరి చూర్చుచు ద్విజకోటి గూళ్లు సేరె.

సీ. అపుడు జీవించినయ ట్లున్నకర్ణుఁడు, బరికించి భూతము ల్భయము నొందె
నమలభూషణభూషిత మగునాతనిమోము, పూర్ణచంద్రద్యుతిం బోలుపుమిగిలెఁ
గనకభూషాంబరకలితదేహుఁ డతఁడు, చివురు వెట్టినచెట్టుచెలువు గాంచె
నరునిబాణాబ్దమునను జ్వలించుట మాని, నృపుఁ డాఖునగ్నినా నరయ నయ్యె

తే. నర్థిషట్కసమూహ కల్పావనిజము, లే దొసంగుట కనుమాట లేనివాఁడు
తనదుసర్వస్వమును విప్రతతి కొసఁగిన,ఘనుఁడు తా నట్లు లెగి పడెఁ గాలవశత.

తే. కర్ణుతల భారతం బని నిర్ణయించి, వేని నమ్మి నీతనయుఁడు వేర మిట్లు
పెట్టుకొనియెనో నేఁడు నా నట్టిమేటి, పోకడం గాంచె మీయాశ బోకడంచి. 418

వ. అట్లు కర్ణుండు వడినప్పుడు ప్రభాకరుం డస్తమించె నేఱులు పాఱకుండె బుధగ్రహ
మ్మార్కవర్ణంబు గలిగి తిర్యగ్గమనంబు నొందె బృహస్పతి రోహిణిం బీడించె నభం
బు ప్రేలినట్లు తోఁచెఁ బరుషవాయువులు వీచె భూమి కంపించె దిగ్దాహంబు దీపిం
చె నర్ణవంబులు ఘూర్ణిల్లె నుల్కాపాతంబులు ప్రస్ఫోటంబు లయ్యె నిశాచరభూతం
బులు సంప్రహ్వష్టంబు లయ్యె నుఱియు ననేకోత్పాతంబులు భూతంబునఁ బొడ
కట్టె నంతరిక్షంబున దేవతలు హాహాకారంబు గావించి కృష్ణసారథి నరనారాయణు లి
ద్దఱను భూమ్యాకాశంబులు మాఱుమ్రోయ దేవదత్తపాంచజన్యంబు లొత్తి నీ
సైనికు లెల్లరు నాస్వనంబు విని విత్రస్తులై సుయోధనాదులం బెట్టి చొచ్చుకొనఁ బట్టి
రట్లు తనబలంబు తుతవిగ్రహంబై కాందిశీకం బగుటు గాంచి నీసుతుండు శల్యాను
మతంబున సేనలం దివియించఁ బంపుటయు ననశిష్టనారాయణగోపాలపరివృతుం డై
కృతవర్మయు గాంధారసహస్రపరీతుం డై శకునియు నాగానీకపరివేష్టితు లై కృపా

శ్వత్థామలును సంశప్తకావశిష్టసమన్వితుం డై సుశర్మయు హతశేషు లయినదుర్యో
ధనాదికురుకుమారులును మ్రోడువడి యున్నరథంబు దోలుకొని శల్యుండును ద
క్కు-నుంగలసైనికులును భయభీతులు లినుమడింప వేపమానులును విచేతస్కులు
నయి కొంద ఱర్జునుం బ్రశంసించువారును గర్ణు నగ్గించువారును విధివిధానం బను
ల్లఘ్యం బనువారును ధనదారరాజ్యంబుల నిరాశం జెందువారును బాండవుల నింక
జయించు టరిది యనువారును నై యున్నవారి నెల్ల దుఃఖాక్రాంతచిత్తుం డగుదు
ర్యోధనుం డుపశమిల్లం జేయుచు విడిదలకుం బుచ్చి తాను దనశిబిరంబునకుం జని
శోకసాగరమగ్నుం డై యుండె నంత నక్కడ. 419

ఉ. అంజలికాస్రుహూతమున నావసుషేణుఁడు మూలినంత వి
శ్వంజయు డైనకేశవుఁడు వాసవిఁ గౌఁగిటఁ జేర్చి గాఢము
త్సంజనకోత్కుఁ డై మదికి సంతసము న్మొలపించుచుం బ్రియ
వ్యంజకపూర్వకంబుగ యథార్థవిధంబునఁ బల్కె నిట్లుగన్. 420

శా. వృత్రుం దొల్లి మహేంద్రుఁ డాహవమున న్వేటాడిన ట్లీవు నే
డా త్రం బందక డింద కీవృషలవంశాచారునిం గూల్చి తా
వృత్రుం జీల్చుట కర్ణు గూల్చుటయు నుర్విం దుల్యరూపంబుగా
స్తోత్రంబు ల్పచరింతు రెల్లపుడు నీశూరత్వ మగ్గించుచున్. 421

ఆ. నీపరాక్రమంబు నీసారు నీలావు, తేటపడెడురీతి మేటి యైన
కర్ణవధము దెలిపి ఘనుఁడు ధర్మజునకు, నప్ప దీర్చుకొనుట లొప్ప నీకు. 422

ఉ. గేలు బవళ్లు కర్ణవధరీతియె చేతమునం దలంచుచుం
బోలనిపోకలం బడుచుఁ బొక్కుచునుండు నతండు నేఁడు నీ
యాలముఁ జూడ వచ్చియు శరార్దితగాత్రుఁడు గాన నుండ లే
కేలిద మైన నేగెఁ దనయింటికి వెంటన నీవు గంటివే. 423

—కృష్ణార్జునులు ధర్మరాజుపాలికిం జని కర్ణమృతిం దెలుపుట—

వ. అనుడు నర్జునుం డట్లు యగుం గాకృత మనుటయు నతండు రథంబు మరలించి ధృ
ష్టద్యుమ్నయుధామన్యులను భీమసేననకులసాత్యకులం బిలిచి మీ మిదె ధర్మరాజు
సకు నంగరాజవధం బెఱింగింపఁ బోవుచున్నవారము మీరిందుఁ గలచందంబెల్లఁ
జూచుకొని లేచిరం డని చెప్పి యప్పుడ కదలి రాజసదనంబునకుఁ బార్థసహితుం
డయి పోయి కాంచనశయనోత్తమంబున శయించినవానిం గాంచి వానిపాదారవిం
దంబులకుఁ దానును దనమిత్రుండును నభివాదనంబు గావించుటయు నతండు వారి
హర్షోత్కర్షం బుపలక్షించి రాధేయుండుహతుండ కాఁదలంచిహర్షాశ్రుపూర్ణలోచనుం

డై లేచి వారిం బిగియూరఁ గౌఁగిలించుకొని మించినవేడ్క నాదరించె నం
తఁ గొంతేయూవరజసహితుం డగుగోవిందుండు మందస్మితసుందరవదనారవిందుం డై
చేతులు దోయిలించుకొని యి ట్లనియె. 424

మ. మనభాగ్యమ్మున నిమ్మహారణమునఁ మాఱొడ్డి గాండీవి క
ర్ణునిఁ గాలఱుయ మందఁ జేసె నిపు డాక్రూరోత్తమాంగంబు మే
దనిపై వ్రాలెఁ దదీయరక్తమునఁ దృష్టిం గాంచె నీభూతలం
బని నేకీడును బొంద రీవు మఱి నీయాత్మీయులు న్వింటివే. 425

మ గరితం గృష్ణఁ బరాభవించి సభలోఁ గాఱుల్ ప్రసంగించి మీ
కరి యై యెగ్గులు నట్టఁ జేసినఖలుం డాసూతపుత్రుం డనిఁ
శరపూర్ణాంగకుఁ డై శయించె ధరణీచక్రంబుపై నేఁ డనం
తరకర్తవ్యము సూడు మీవు దొర వేతెద్భూమిభాగంబునఁ. 426

వ. అనినం బరమానందభరితాంతరంగుం డై కుంతీపుత్రుం డాదేవకీపుత్రుం గాంచి యి
ట్లనియె. 427

చ. ఇది యొకవింతలోని దన నేమిటి కోమహితాత్మ! మాకు నె
య్యుదనునఁ గూర్చునేడుగడ వైనపుడే భవికంబు లన్నియుం
గదిరెడు నీవు సారథివి గా నెద నియ్యకొనంగఁ గాదె యి
క్కదనమునఁ జయంబు గొనఁ గల్గె ధనంజయుఁ డేల చెప్పఁగఁ. 428

ఆ. అనఘ! నీయనుగ్రహమునకు నీనిగ్రహమున కెందునేని యడ్డు గలదె
యీవు నడఁచితేని యెంత లెంతలు నైన, సమకుఁ దెడు నటంచుఁ జదువ నేల. 429

వ. అని వానికేలుఁ గేలుం గీలించి కృష్ణార్జునులం దలకించి. 430

మ. అరయఁ మీరు పురాణమానివరు లుద్యత్తేజు లై యొప్పన
న్నరనారాయణు లంచు నారదుఁడు మున్నాక్రొచ్చె వ్యాసుండ మీ
పరగాధల్ వచియించెఁ బెక్కుపరు లోవైకుంఠమూర్తీ! భవ
త్పరమానుగ్రహమే ధనంజయజయప్రాప్తిప్రధానం బగుఁ. 431

ఆ. ఇట్టినీవు గలుగ నెపుడు మాకు జయంబ, యగును గాని కాద యపజయంబు
నీగుబుద్ధిమహిమఁ గాదె భీష్మద్రోణముఖ్యు లెల్లఁ బడుట మురవిదారి. 432

వ. అని పలికి పొలికలనం బడినకర్ణుం గాంచ నెంచి తదనుమతంబు వడసి కాలవాలంబు
లును శ్వేతాంగంబులు నగుతురగంబులం బూన్చినశతాంగం బెక్కి కృష్ణార్జుననహి
తుం డై కరదీపికాసహస్రంబులు వెలుంగ నిజపరివారంబు పరివేష్టింపం గదలి కయ్యం
పునేలకుం జని కేసరావృతం బగుకదంబకుసుమంబు వోలె శరశతాంచితుండును

వీచ్చిన్నకవచుండును విభిన్నగాత్రుండు నగునాసూతపుత్రుకళేబరంబు సారెకుం
జూచి సంజాతప్రత్యయుం డై తన్నప్పుడు వెండియుం బుట్టినవానిఁ గా మానసంబు
నం దలంచి వాసుదేవార్జునుల నెంతయుం బ్రశంసించి కృష్ణుం గాంచి. 433

సీ. ఓజనార్దన! యిట్టి రాజ నైతిని నేను, నాతమ్ములును నీదు బ్రోతివలన
సామ్రాజ్యసుఖ మందఁ జాలి కృతార్థుల, మైతిమి లోకంబు రీతి గలుగ
నతిమాని యగుసూతసుతునిమృతి న్వని, ధార్తరాష్ట్రుఁడు జీవితంబునందు
రాజ్యంబునందు నిరాశుఁ డై పోయెడు, నని నేఁ దలంచెద నంతరాత్మ
తే. నేను గనునింఁక గూర్కును గానకయ త్ర, యోదశాబ్దము లెట్టులో కడపితి
నేఁడు సుఖనిద్ర చేసెద నీప్రసాద, గరిమయే దీని కంతకుఁ గారణంబు. 434

వ అని ప్రశంసించుచున్నసమయంబున భీమసేననకులసహదేవులును సాత్యకిధృష్టద్యు
మ్ననశిఖండి ప్రభృతులును వచ్చి సముచితాలాపంబుల నయ్యుధిష్ఠిరునకు హర్షోత్క
ర్షం బాపాదించి వాసుదేవార్జునులు గీర్తించి వారునుం దామును సంతోషాయత్త
చిత్తంబులు హత్తుకొన సేనాసమూహంబుతోఁ శిబిరంబులకుం జని రని సంజయుం
డాంబికేయుం గాంచి వెండియును. 435

క. నీవలన నిన్నిచేటులు, గావలసిన వయ్యె నీవ కారణ మైతో
భూవర ! వగచిననిప్పుడు, పోవునె ఫల మనుభవింపఁ బోలదె నీకున్ 436

వ. అని కర్ణవధప్రకారం బంతయు సవిస్తరంబుగ నెఱింగించె నని వైశంపాయనుండు
వెండియును. 437

మ. అరుణాబ్జానిలవహ్నియాజ్ఞికము వైశ్వారాతిరూపంబు భా
స్వరమోక్షప్రద మీమహాహవము విశ్వం బెన్నఁ గృష్ణార్జునుల్
పరఁగం జేసిరి భూతలంబునను మున్ ప్రఖ్యాతి కెక్కంగ బా
పరి! తద్భావన సర్వయజ్ఞఫలముం బ్రాపింపఁ బేయుం జమీ. 438

చ. ఇది వినినం బఠించిన నహీనయశంబు ధనంబు ధాన్యమున్
సదమలవైభవం బఖిలసౌఖ్యములుం జిరజీవితంబునుం
గదుర నిహంబునం బొదలఁ గల్గి యనంతరమందు ముక్తిసం
పదయును బొందు భక్తుఁ డగువాఁడు త్రిమూర్తు లనుగ్రహించుటన్. 439

నర్కుటము. ద్విజుఁడు పఠించి దీని శ్రుతిదివ్యఫలంబును బా
హుజుఁడు పఠించి సత్యమును యుద్ధజయంబును నూ
రుజుఁడు పఠించి భూరితరరుక్మచయంబును బా
దజుఁడు పఠించి సౌఖ్యమును దక్కఁగొనున్ ధరణిన్. 440

క. అని కర్ణపర్వ మంతయు, జనమేజయమనుజపతికి సాత్యవతేయో
క్తినిరూఢి వైశంపా,యనమౌనీంద్రుండు వినిచె నని చెప్పటయున్. 441

వ. నైమిశారణ్యవాసు లవ్వలివృత్తాంతంబు సెప్ప మని సూతు నడుగుటయును. 442

—ఆశ్వాసాంతము—

ఉ. తొల్లిట నే నొనర్చినది దోషమ యైనను దత్ఫలంబు సం
ధిల్లఁగ బుత్రశోక మనుతీవ్రదవానలకీల వెట్టి నా
యుల్లముఁ గాల్చివైచితి వయో యిఁక నైనను బుండు మానఁగాఁ
జల్లనిమందు వేసి వెతఁ సాల్పుడఁ జేయనె సర్వరక్షకా. 443

క. శ్రమకోర్వఁ జాల భవబం,ధము వాపి భవత్పదాబ్జదర్శనమున నా
కమితానందసుఖ మొసం,గుము నే నీపాదసేవకుండ నో దేవా. 444

మాలిని. నిరుపమగుణభూషా నిత్యసత్యప్రతోషా
వరకలితమనీషా వాసుదేవాదివేషా
సరసమధురభాషా శాసితాత్మీయదోషా
భరితజగదశేషా భవ్యతేజోవిశేషా. 445

—గద్యము—

ఇది శ్రీమదఘనాతనోభయకవిమిత్ర, వేంకటయజ్వాగ్రపుత్ర,
సమారాధితవిబుధరాజ, శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతం బయిన శ్రీకృష్ణభారతంబునందుఁ
గర్ణపర్వంబున సర్వంబును.
జతుర్థాశ్వాసము.
శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

మ. భృగురామాత్తమహాస్త్రశస్త్రవిభవావిర్భూతబాహాబలుం
డగువైకర్తనుకారణంబునను బే రై యజ్ఞతుల్యంబు నై
జగతిం బొల్చినకర్ణపర్వమును శశ్వద్గద్యపద్యంబులఁ
దగునాంధ్రంబునఁ గృష్ణమూర్తికవి సంధానించె నంచస్మితిఁ.

శ్రీ కృష్ణభారతము

శల్యపర్వము-ప్రథమాశ్వాసము.



మత్కృశికమునిసు
త్రామాన్వయమందు శంకరమతస్థుడ నై
ప్రామాణికుఁ డగునాకున్
నీమహిమం బెఱుఁగు తెఱఁగు నేర్పవె తండ్రీ! 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకిట్లనియె నట్లు కణ్వుండు వడినపదంపడి నల్వా
వశిష్టం బగుబలంబుం గూర్చుకొని సుయోధనుం డేమి చేసె మాపూర్వులచరిత్ర
మెంత విన్ననుం దృప్తి గలుగ దయ్యెం గావున సవిస్తరబుగ నెఱింగింపు మనిన
జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 2

సీ. జననాథ! రాధేయుఁ డనిమొనం బడినంతి, మునిఁగి శోకార్ణవమున నృపుండు
హాకర్ణ! హాకర్ణ! యని మాటి మాటికి, వాపోవుచును బరివారశేష
మంటి రా విడిదల కరిగి సుహృత్సమా,శ్వాసితుం డయి కొంత శాంతి నొంది
భాగధేయము బలవత్తరం బని భవి,తవ్యముం దలపోసి ధైర్య మూఁది

తే. ప్రథననిశ్చయ మొనరించి బాహుశాలి, శల్యు సేనాపతిగఁ జేసి కల్యమందు
మిగిలి యుండినమూఁకతోఁ దగిలి యనికిఁ, జేరి పోరాడె నెంతయు ఘోరముగను.

ఉ. శల్యుఁడు శత్రురాడ్భయదశల్యుఁడు కల్యము గోలె రెండుజాల్
శల్యపరంపరన్ విమతిసైన్యము సైన్యము నొందఁ జేసి సా
కల్యము వేర్పడం దనకుఁ గల్గిననల్లురు ద్రెళ్ళఁ దాను వై
కల్యము దోప భూపశరఖండితుఁ డై పడె నేమి చెప్పుదున్. 4

సీ. అంత దుర్యోధనుఁ డనిపని సాలించి, హతబంధు వగుట భయంబు గుడిచి
వడిఁ బాటి కడ నొక్కమడువునం బడి డాఁగె, డాఁగినఁ బొండవుల్ డాయ నరిగి
పరుసంబు లొలుకుచుఁ బరిపరిఁ బిలువంగ, వెలివచ్చి వడముడివలకుఁ దిరిగి
తఱుఁగనిపగ వట్టి తవిలి పోరుచు వాని, గదఁ ద్రెళ్లిపడె నంజ గదరి నంతఁ

తే. గృపుడు కృతవర్మ గురుపుత్రుఁ డపుడు రేయి, యగుడఁ బొండవశిబిరఁబు లందుఁబొచ్చి
పాండుపాంచాలమత్స్యప్రభద్రకాది, సర్వసైనికులం జంపి రార్వ నార్వ. 5

వ. అంత సమ్మఱునాఁ డరుణోదయంబున సంజయుండు దుఃఖశోకసమన్వితుఁడు దీనా
సనుండు నై కురుక్షేత్రంబునం దుండి కరిపురంబున కరుదెంచి. 6

—సంజయుండు హస్తినాపురమునుండి వచ్చి యుద్ధవృత్తాంతముచెప్పుట—

చ. కనుఁగవ నశ్రుపూరములు గాలువ గట్టఁగ నూర్ధ్వబాహుఁ డై
కనుకనిఁ గాళ్లు దొట్రువడ గద్గదకంఠము మీఱఁ జేరి హా
జననుతనామ! హా నృపతినత్తమ! హా ధృతరాష్ట్రనందనా!
పోనుపతి పోయితే తనువు వోయిన నీవును గాలనిర్మితిన్. 7

తే. అకట నీ పోక మే మెల్ల నల్లల్లఁడంపడఁగ నైతి మే మనుటకును నోరు
రాకయున్నది శక్రప్రాక్రములకుఁ, జావు తప్పనిదయ్యె హా దైవబలము. 8

ఉ. అగ్గతి నార్తనాదముగ నప్పరవీథిని వచ్చుసంజయున్
దగ్గఱి చూచి భూవిభుఁడు తానును దమ్ములు నెల్లభూభుజుల్
మ్రగ్గుట లాలకించి నగరప్రజ లెల్లరు నుల్లము ల్లడిల్ల గాఁ
దగ్గనిదుఃఖభారమున దద్దిఱి యేడ్చిరి చెయ్యి దక్కఁగన్. 9

వ. అట్లు పురం బంతయు సముద్రఘోషంబు వలె నార్తఘోషంబు నిండుకొనుచుండు
నంత సంజయుండు గినవదనుండును వివశుండు నై నృపతిక్షయంబుఁ జేరం జని లో
పలికొలువుకూటంబున గాంధారియుం గోడండ్రను సుహృదులును హితులును జ్ఞా
తులును విదురుండునుం బరివేష్టింపఁ గర్ణనిధనంబునకుం దురపిల్లుచున్న ధృతరాష్ట్రు
నింగని బాష్పగద్గదకంఠుం డై తన్నెఱింగించి సమస్కరించి వెక్కి వ్రెంగుచు నిట్లనియె.

సీ. శల్యుండు హతుఁ డయ్యె శకునియుఁ జెగటారె, గీటడంగె నలూకుఁ డేటులోన
సకలసంశప్తకుల్ సమసిరి కాంభోజ, శకయవనమ్లేచ్ఛసైన్య మాత్రఁ
బార్వతీయులతోడఁ బ్రాచ్యులు దాక్షిణాత్యు లుదీచ్యులును బ్రతీచ్యులును దెగిరి
మఱియునుం గలరాజమండలియును రాజ, నందను లందఱు స్రుంది రాజి

తే. నకట భీముఁడు చెప్పనయట్లు వాని, పృథుగదాదండమునఁ దొడల్ విఱిగి నీదు
కొడుకు దుర్యోధనుఁడు నేలఁ గూలి పెలుచ, నూళిదూసరితాంగుఁ డై త్రుంగె నధిప.

వ. మఱియు ధృష్టద్యుమ్నుండును శిఖండియు నుత్తమౌజుండును యుధామన్యుండును ము
న్నగుద్రుపదపుత్రులును బాంచాలప్రభద్రకచేదిప్రముఖసైనికులునుం బాలిసిరి నీపౌత్ర
లగుప్రతివింధ్యాదు లేవురును నిహతు లైరి రథహస్తిపత్తితురంగచతురంగబలంబు ల
న్నియు గీటడంగె నుభయసంధావారంబులును బాడుపడ డయ్యెఁ గాలవశంబున

జగం బంతయు వనిశావశేషం బయ్యె మనపదునొకండక్షౌహిణులలోఁ గృపకృతవ
ర్మాశ్వత్థామలు మువ్వురును వారియేడక్షౌహిణులలో ధర్మరాజభీమార్జుననకులసహ
దేవవాసుదేవసాత్యకు లేమ్వురును నీసుతుం డైనయయుత్సుండును శేషించి యు
న్నవారు తక్కునుం గలవా రందఱు దుర్యోధనునినిమిత్తంబున మిత్తివాతం బడి
రని చెప్పుటయు నాక్రూరవచనంబు విని ధృతరాష్ట్రుండు గతసత్వుం డై సత్వరం
బున నేలం బడి మూర్ఛిల్లె విలుఠితుఁడు శోకవ్యసనకర్శితుం డై పుడమిం బడియె గాం
ధారి లోనుగాఁ గలకురుకులాంగన లవ్వాఁడిపలుకులు విని నేలం గూలి విచేష్టి
తలై చిత్రరూపంబులం దాల్చి రంతఁ గొంతవడికతిప్రయత్నంబున నాంబికేయుండు
లబ్ధసంజ్ఞుం డై లేచి నలుగడ జూచి నట్లు మొగంబు ద్రిప్పి పుత్రశోకసంతప్తచి
త్తుండు గావున విదురుం బిలిచి దీనస్వరంబున ని ట్లనియె. 12

తే. పుత్రహీనుఁడ నొక్కింతమాత్ర మేని, లేక యుండినఁగీనుఁడ నాకు నింక
నీవ గతి వైతి తమ్ముఁడ! నే నిఁ కెట్లు,తెర్చుకొనువాఁడ నగుదునో దేహయాత్ర.

వ. అని పలికి పయిపయిం గ్రమ్మువిషాదభరమ్మున వివశుం డై మఱియు మహీతలంబు
నం బడుటయు బంధుజనం బెల్ల శీతలజలసేచనంబునను శిశిరవ్యజనవీజనంబులను
నేద దేర్చిన నతండు పెద్దయుం బ్రొద్దునకుం దెప్పిఱిల్లి పుత్రవ్యసనకర్శితుండు గావు
నఁ గుంభనిష్ఠష్ఠన్నగంబుచందంబున రోఁజుచు నూరకున్నం గని సంజయుండును
గాంధారీప్రభృతిస్త్రీజనంబును రోదనంబు గావించి నంతఁ గొంతవడికి నవ్విచిత్రవీ
ర్యాత్మజుండు విదురుం బిలిచి.

—ధృతరాష్ట్రుఁడు శల్యాదులమృతి విని మూర్ఛించుట—

ఆ. మనము వశము గాదు మానిను లెల్లరు, నంతిపురి వసించు నట్లు తమ
తమనివాసములకుఁ దరలంగఁ బలుకు మీ,వని వచింప నతఁడు నట్లు చేసె. 15

క. తనయునిచావున కేడ్చెడు,జనవల్లభు నెదుటఁ గాంచి సంజయుఁడు కడున్
గనుఁగొనలఁ నశ్రు లొలుకఁ, వినిపింపఁగ నున్నఁ దేర్చె విదురుఁడు వానిఁ. 16

వ. అంతఁ గొండొక సేపున కవిచిత్రవీర్యాత్మజుండు చిత్తంబునఁ బుత్రశోకానలంబు
దటికొనఁ మాటిమాటికిం ధూమంబు లోనివేఁడినిట్టూర్పు నిగుడం జేతులు విదిర్చు
కొనుచు సంజయు దిక్కు మొగం బై.

సుగంధి. ఎంతకష్ట మెంతకష్ట మేవు రాపృథాసుతుల్
కొంత యైన నొవ్వు గల్గికోరు చావ రంచు నీ
వింతమాత్ర మెప్ప వింటి నిట్లు రాజపుత్రు ల
య్యంతకాయుయంబుఁ జేరి రయ్య! యేమి చెప్పఁగన్. 18

క. కొడుకులు నూర్వురు చెగుటం, బెడిదంబుగ వినియు నిపుడు పెక్కుపటీయ లై
చెడని దగు నాదుహృదయము, కడిమిఁ వజ్రమున నయ్యెఁ గదె సూతసుతా. 19

ఉ. చీఁ కయి నేను బుత్రకులఁ జెందియు రూపనిదర్శనంబు లో
జేకొకలేక పోయినను జిన్నెలు వన్నె లెఱుంగ కుండినఁ
వాకుల నాలకించుటలు వారలబాల్యవయోవిలాసముల్
నాకుఁ గడుంగడుం బ్రియ మొనర్చెడు నట్టివ యయ్యె నయ్యయో. 20

ఆ. అట్టికొడుకు లెల్ల నిట్టయి రని విన్న, యుల్ల మిపుడు తల్లడిల్లు చుండెఁ
దలఁపు రాఁగ నెల్లఁ దహతహ వొడమెడు, నింక నాకు శాంతి యెట్లొ చెపుమ. 22

వ. అని దుర్యోధనుం దలంచుకొని. 22

సీ. నాతండ్రి! రావోయి నన్నుఁ గౌఁగిటఁ జేర్చ, మీయమ్మ మిడికెడు మేరలేక
మాకు ది క్కెవ్వరు రాకుమారక! మే మిఁ, కేగతిఁ బోవుమ మెఱుఁగఁ జెపుమ
పృథివీపతుల నెల్ల విడి యెంటిఁ గునృపాలు, నట్లు భూతలమునయందుఁ బడితె
చీఁకుల మగుమాకు నీకంఱె గతి లేదు, ముదునళ్లమము వీడి పోయి తెందు

తే. మాపయిం గలప్రీతి సమ్మానము కృప, యెచ్చొటికిఁ బోయె లో టొకింతేని లేని
నీకు నిప్పాటు వచ్చెనే రాకుమార!, వేరు ననుఁ దండ్రి యని పిల్చువార లింక. 23

ఉ. ప్రేముడి నాదుకంరమును బిగ్గ కవుంగిటఁ జేర్చి చేర్చి తా
తా! మహినేత! నాపయి దయం గలవై పని గొమ్ము నీవు నా
స్వామివి నేను భృత్యుఁడను సాఁకు మటందువు తొల్లి యిప్ప డా
నీమృదులస్వభావమును నెయ్యము తియ్యను నెందుఁ బోయె నో. 24

క. కురుభూము లెల్ల నేనే, పరిపాలించెదను నాకు బాహుబలాభ్యుల్
పరికింపఁ గలరు పెక్కురు, పరిపంథుల గెలుతు సంచుఁ బలుకుదు తండ్రీ. 25

వ. అయ్యో దుర్యోధనా! కయ్యంపుమాట గలిగినప్ప డెల్ల నీవు నాకు భీష్మద్రోణ
కృపాశ్వత్థామాదులును బాహ్లికసోమదత్తభూరిశ్రవోభగదత్తాదులును దుశ్శా
సనాదు లగునాతమ్ములును నాకు బాసటయై యున్నవారు నేను బాండవులన్
జయించుట దుర్లభంబు లోనిది కా దని తఱిమి చెప్పుచు. 26

మ. కృతవైరుల్ కృతహస్తు లెల్ల మనవా రిం దొక్కఁ డొక్కండె పో
రిత మైనఁ సబలంబుగాఁ బగఱ వారిం గూల్చు ని ట్లిందఱుఁ
జల మైనప్పుడు చెప్పనేమిటికిఁ దత్సామర్థ్య మోతండ్రి! స
న్నుత చారిత్రుఁడు కర్ణుఁ డొక్కరుఁడె నన్నుం గెల్వఁ జేయుం జుమీ. 27

మత్త. కత్తి వట్టనివాసుదేవ్రుడు గల్లె వారికిఁ బోరి క
త్యుత్తమోజుఁడ యైనవానిభయోద్ధతుల్ పొడసూపఁ బో
వెత్తివోయి జయింతు నే నని యెన్నియో పరు లంటి వేఁ
జిత్తము దది నమ్మి పార్థులచేటు లోనఁ దలంచితిఁ. 28

క. హతవిధికతమున నంతయు, విత యయ్యె న్నాతలంపు విపరీతమ యై
సుతశతకం బనిఁ ద్రెళ్లెను, సుతుఁడా! కాలంబు గతికిఁ జోద్యము గలదే. 29

ఉ. సింగము గాక భీష్ముఁ డొక చెప్పెడుపాటిప్రతాపవంతుఁడే
సంగరరంగమం దయిన సంయమనీపతి కాలదండముం
ద్రుంగఁగఁ జేసి వాసి చెడఁ ద్రోలఁగఁ జాలఁ డఁటే శిఖండిచే
భంగము నొందె నాఁగ మృగనల్లభు నక్క వధించుటే సుమీ. 30

సీ. ప్రథితశస్త్రాస్త్రపారగుఁడు ధనుర్ధరుఁ, డలఁతి యే యతఁడు గీటడఁగె నట్టె
మత్తమాతంగముల్ మనసోమదత్తబా, హ్లీకభూరిశ్రవు లీల్గి రట్టె
గజయుద్ధనిపుణు లుగ్రంపశ్యు లగుభగ, దత్తజయద్రథుల్ తరలి రట్టె
శస్త్రభృద్వర్యులు జలసంభమాగధో, గ్రాయుధశకునులు ఓయి రట్టె
తే. భూరికీర్తులు త్రైగర్త పౌరవ సుదంత పాండ్య శ్రుతాయు స్రుదక్షి ణాచ్యు
తాయు రావంత్యముఖులు ఓ కాతి రట్టె, యకట దైవంబుకన్న నన్యంబు గలదె. 31

క. నారాయణగోపాలురు, నారాయణచక్రతుల్యనానాస్త్రవిదుల్
భూరియశుల్ సంశప్తక, వీరులునుం ద్రెగిరె కాలవిపరీతగతిఁ. 32

క. అలఘుపరాక్రము లగున, య్యలంబుసాలాయుధు లకటా శకయవనా
దులు నీల్గిరె శల్యుండును, గలనం దెగిపడెనె కాలగతిపా లగుచున్. 33

ఉ. నమ్మినబంటు కర్ణుఁ డని నాకుఁ గలం డతఁ డొక్కరుండె శౌ
ర్యమ్మున నెల్లపాండవుల నాహవరంగమునం దెదిర్చి పా
రమ్మును ముట్టఁ జేయును ధరారమ యంతయు నాకుఁ దక్కు నం
చెమ్మొయిఁ జెప్పచుందు వది యంతయు నింతయి పోయె నయ్యెయో. 34

క. పుత్రులు పౌత్రులు భ్రాతలు, మిత్రులునుం దెగిన మీఁద మిడుకుచు నీవుం
ధాత్రిఁ బడి యెట్లుతలఁచితో, గాత్రోద్భవ! దైవఘటన గా కొం డగునే. 35

వ. అని పలుదెఱంగులం బలవించి. 36

మత్త. భాగధేయసమంచితుం డగు భద్రము ల్వడయంగ నే
భాగధేయము లేనివాఁడను బట్టు నెట్టులు భద్రముల్

స్వాగతం బిడ లేరు పుత్రులు శత్రుమధ్యమునందు నిం
కే గతి న్వసియింతు నంధుఁడ వృద్ధుఁడ గతబంధుఁడన్. 37

ఉ. పెక్కులు లేనపుత్రులలె బ్రీతులు మాపులు దుఃఖభాజి నై
పొక్కుచు నున్ననన్నుఁ గని పోటరి యైనవృకోదరుండు నీ
వెక్కడిసంగడీఁడ విట నేమిటి కుంటివి నీదుపుత్రులుం
జక్కఁబడంగ నై రనుచు సారెకు నాడుచుఁ జూడకుండుఁ నే. 38

చ. కొడుకులు నూర్వ్వురుం దెగుటకుం గడుఁ గుందెదనన్ను దెప్పచూ
వడముడి నిచ్చచాపుగను బల్కెడుపల్కులు నాలకించుచున్
జడమతినై యిట న్నిలువఁ జాల ఋణార్ధము నేని సంజయా
యడవుల కేగి యాకలము లానుచు జీవనయాత్ర దీర్చెదఁ. 39

వ. అని నితాంతశోకసంతాపసంతప్తచిత్తుం డై మాటిమాటికిని మూర్ఛిల్లియుఁ దెప్పి
తిల్లియుఁ బెద్దయుంప్రొద్దు పేరెలుంగున నేడ్చి రోడ్చి నిట్టూర్పు నిగిడించి నిగిడించి
గావ్గణిదిక్కు మొగం బై మఱియు ని ట్లనియె. 40

ఉ. ఆమరణాంతదుఃఖమున కాఱడి నొందుచు నుందుఁ గాని నం
గ్రామమునందు మామకులు కట్టడ చేసినయట్టిసైనిక
గ్రామణులం బ్రశాసుతులు గండడఁగించుచు నుండి రింతలో
నామెయి భీష్ముఁడున్ గురుఁడు నానృపమిత్రుఁడుఁ బ్రెళ్లి రక్కటా. 41

చ. విదురుఁడు మున్న నా కెఱుగ వించె సుయోధనుకారణంబునఁ
సదమద మై జగజ్జనము నాశన మౌ నని కొంద ఱిమ్మహా
హృదయుని మాట పాటిగ సహింపక పోయిరి మూఢచిత్తతఁ
గడిరిన నేనును స్వనికట్టిడి నైతి నిఁ కేమి చెప్పఁగఁ. 42

ఆ. ఎంత చెప్పె నాతఁ డంతయు నయ్యె ద్రైవోపహతుఁడ నైతి నొరుల ననఁగ
నేల నాదుననయమే యిట్లు ఫలియించె, నింత కన్నఁ జెప్ప నేమి కలదు. 43

వ. గావ్గణీ! రాధేయవధానంతర మెవ్వం డసీకినీముఖంబై కృష్ణార్జునుల నెదిర్చె వా
నిఁ జక్రరక్షకు లెవ్వరు పృష్ఠరక్షకు లెవ్వ రెవ్విధంబున నాయోధనంబు సెల్లె
శల్యుం డెట్లు ద్రెళ్లె దుర్యోధనుండు ద్రుంగుటకుం గతం బెయ్యది ధృష్టద్యుమ్నశిఖం
డిప్రభృతులును ద్రౌపదేయులు నెట్లు తెగటాఱి పాండవులును వాసుదేవసాత్యకు
కులు నెట్లు తెగకుండిరి కృపకృతవర్మాశ్వత్థామలు జీవించి యుండుఁ ట్లిది యం
తయు సవిస్తరంబుగ విన నెంచితిం గావునఁ దేటతెల్లంబుగం దెలియఁ జెప్ప మనిన
నతం డతని కి ట్లనియె. 44

సీ. సూతపుత్రుఁడు రణక్షోణిస్థలిం బడి, నంతఁ గౌంతేయసింహారవంబు
శ్రవణకఠోరమై చాఁగుదెంచిన నీదు, దడకు లన్నియును విత్రస్తములయి
సింగముం గన్నసారంగము లట్లులు, విఱిగి చెట్టొకఁడు గాఁ బఱచుటయును
నీసుతుం డెవ్వరి నిలువరింపఁగ లేక, శల్యానుమతమున సైన్యసమితిఁ

తే. దివిచి విడిదలకుం బోయి వివశుఁ డగుచుఁ, బరిజనులు తన్ను వేష్టింప బయల నిలిచి
వగచుచుండినతఱిఁగృపాస్వాంతుఁడయిన, కృపుఁడరుగుదెంచియూరార్చియిట్టులనియె.

—కృపాచార్యుఁడు దుర్యోధనునకు హితోపదేశంబు చేయుట—

క. ఏ నొకఁడు నీకుఁ జెప్పెద, దాని స్మరి నాటునట్లు తగ విని తగు నఁ
మానస మైనం జేయఁగఁ, గా నట్లుల యైన మానఁ గాఁ దలఁపు మెదఁ. 46

ఉ. ఆలము కన్న శ్రేయ మగునట్టిది ధర్మ మొకానొకండు లే
దాలమునందుఁ దండ్రి కొడు కన్నయుఁ దమ్ముఁడు నాక చంపుటల్
చాలనికర్జ మైనను బలాయసముం బొనరింప కుండుటల్
పోలును క్షత్రజీవి యగుపూరుషవర్యునకుం దలంపఁగ. 47

మ. అది య ట్లైనను జీవితార్థులకు దేహభ్రాంతి పోఁ జాల దే
పదమందు న్మన మేరిపై భరము మోపం జేసి రాజ్యంబు గో
రుదు మాభీష్ములు ద్రోణకర్ణులును బుత్రుల్ భ్రాతలుం గూలి రి
క్కడనంబం దిఁక నున్న రాజులను జూ డాఁ గావించు టెం తొప్పనే. 48

తే. ఇపుడు బ్రదికి యుండిన మన మిఁకఁబ్రమును,నరునిఁ జెనయంగ నేరము నా వచింప
బలయునే కృష్ణసహితుఁ డవ్వా వాత్మ,జుండు సురలకైన దురాసదుండు సూవె. 49

సీ. సజ్రసారం బగువానరకేతూన్నతుఁడు మూఁపు మనసేన చలన మందఁ
దెవదత్తధ్వని దీర్ఘమై పఱతెంచి, నంత మాగుండియ లవియుచుండఁ
గొఱవి ద్రిప్పినయట్లు వఱలుగాండీవము, మెఱసి చూడ్కికి మిఱుమిట్లు గొలిపె
వెలిమావు లాకాశవీథి నంటెడునాఁగఁ, బెరసి నీవారికి బీ తొసంగెఁ

ఆ. గారుచిచ్చులోలెఁ గవ్వడి గడుహెచ్చి, చొచ్చి మనబలంబు శుష్కకాష్ఠ
సమితి నట్లు కాల్చు సైనికుల్ పులిఁ గన్న,జింక లనఁగఁ బఱచి రంకిలి పడి. 50

క. నాలుగుశ్వేతాశ్వంబుల, నాలుగుదంతముల నొప్ప నాగము నాఁగఁ
గ్రాలుచు నరుఁ డస్మద్బల,నాళీకవనంబు గలఁచి నలిచెం గదవే. 51

ఆ. ఏమఁ బదియు దినములు లేఁగ నీనాఁటికి, నినఁ బ్రానర్వ దొడఁగి మనబలంబు

నాఁడునాఁట నరునినారాచముల గాలి, కెగిరిపోవ నయ్యె మొగులు ఎోలె. 52

ఉ. అక్కట యేమిచెప్పుము నృపాత్మజ! ద్రోణుఁడు శల్యుఁ డేను నీ
కొక్కినసూతనందనుఁడు నీవును నీయనుజన్ము లందఱుం
దక్కినయోధముఖ్యులును దగ్గనిపూన్కిన యుంటి మట్టిచో
నక్కపికేతనుండు దెగటార్పఁడె సైంధవు నీ వెఱుంగవే. 53

తే. క్రీడి నోర్వంగఁ జాలి యెవ్వాఁడు లేఁడు, వానిశస్త్రాస్త్రములును దివ్యములు తలఁప
నాయకుఁడు లేనిమనసేన నష్టచంద్ర, మైనరాతిరి వలె నుండె నవనినాథ. 54

ఉ. అందఱు నున్నకాలమునయందె మహోన్నతతేజఁ డైన సం
క్రందనసూతి విక్రమ మొకానొకనాటికి నేని వక్రతం
బొందదు డింద దిప్డు మనపోటరు లెల్లరుఁ జెల్లిపోవుటం
గొందల మందు చుండుమనకొంచెపుమూఁక నతండు గాల్పఁడే. 55

వ. ఇదియునుం గాక. 56

ఉ. సాత్యకిభీమసేను లొకసామ్యము వారనిఁ జెప్ప నొప్పనే
సత్యపరాక్రమంబున నెసంగినమాత్రన గోత్రపంక్తులం
బ్రత్యయ మెప్ప నిప్పుడమి పాతరతోఁ బెకలించి వేయఁగా
నిత్యమహాసముద్రముల నీ ల్గిరింపగఁ జేయఁ జాలరే. 57

చ. కొలువున నెల్లరు న్విసఁగఁ గోయని యార్చుచు గాడ్పుపట్టి పే
రలుక వచించినట్టినుడు లన్నియు సత్యము లట్లు సల్పియుం
జలుపఁగ నుండెఁ బొండవులు సంకటపాటున కీ రొనర్చునె
గ్గులు ఫలియించువేళ నఘమూఁడెను నేటికిఁ జెప్ప నేటికిన్. 58

స్వాగతము. ఆత్మరక్ష దగు నన్నిటిలో న,న్యాత్మ లేక యవి యన్నియులే వీ
వాత్మఁ గాచుకొనునట్టిఁడ వై స,ర్వాత్మ దాని కగు మయ్య కుమారా. 59

చ. తనకు బలంబుచాలనివిధం బగుదెంచిన సంధి సేయుటల్
తను బలవంతుఁ డైనతటి దారసిలంగ రణంబు సేయుటల్
చను నని నీతిశాస్త్రము పొసంగఁగఁ జేసె గురుండు నీవు ని
య్యనువున సంధి చేసికొనునట్టిఁడ వౌ టుచితంబు చెప్పితిన్. 60

క. కాలోచిత మగురీతిన్, మే లందం గోరునట్టి మేదినిపతి ని
ర్వ్యాలసుఁడు నాఁగఁ బేర్పడి, శీలు బెడ బాసి చెఱుట సిద్ధము సూవే. 61

ఆ. కాన ధర్మరాజు కాళులఁ బడి రాజ్య, విభవ మాఁగికొనుట వెలయుఁ గాని
వెడఁగ వగుచు నిట్లు పడి పరాభవ మొంది, పనికి దిగుట మేల యనఁగ నగునె. 62

తరువోజ. కరుణాళుఁ డాపృథాగ్రప్రోద్భవుఁడు, కా పనం జెపుడు నీకన్నట్టితండ్రి
పరిసరంబునకు రాఁ బలికిన వచ్చుఁ, బాటించి విను వానిపలికిన వెల్ల
హరి నీకు రాజ్య మీ ననుమతి సేయు, నతనిమాటను భీముఁ డర్జునాదులును
నిరతంబు దాఁటరు నీతండ్రిమాట, నిలుచు నాహరియును నీ వట్లు నడుము. 63

తే. ఇట్లు నిక్షేమమును గోరి యింత గాఁగఁ, జెప్పితిని గాని కార్పణ్య మెప్పఁ జేసి
కొనియునోలమునాశించుకొనియుఁగాదు, వినుమువినకున్నఁ జేటగునని యెఱుఁగుము.

వ. అని శోకాయత్తచిత్తుం డై వృద్ధుం డగుశారద్వతుండు వేడినిట్టూర్పు నిగిడించుచున్నం
గని దుర్యోధనుండు పెద్దయుం బ్రొద్దు నిట్టూర్పు నిగిడించి ముహూర్తమాత్రంబు చిం
తించి యవ్విప్రవరునిమోముపై దృష్టి నిలిపి యి ట్లనియె. 65

—♦ దుర్యోధనుండు కృపాచార్యునకుఁ, బనమనోనిశ్చయం బెఱిఁగింపుట ♦—

చ. హితుఁడు వచించినట్లు వచియించితి నాచెడిపోక కిష్టమున్
మతిఁ బొనరింపనట్టిఁడవు మాన్యుఁడ వోమ వొడల్ రణంబునన్
బ్రతిభము వట్టి నాదగువిపత్తుల నోర్చితి వేర్చి లోకస
న్నుతులకు నైతి నీయెడ ననుం బ్రియతం గను నేమి చెప్పఁగన్. 66

తే. కారణము చూచి చెప్పితి కాని నీమ, హితనవోరచనము నాదునుతికి నెక్క
దయ్యె నయ్యె ముమూర్షున కౌషధంబు, పగిది నేమందుఁ జెప్పెదఁ దగిలి వినుము.

సీ. మాయజూదము వన్ని మహిరాజ్యము హరించి, కాఱియంబడఁ జేసి కాననములఁ
జదురున నేకవస్త్రుని రజస్వలఁ దెచ్చి, పరిభవించి
పొందు పొసంగించుబుద్ధి వచ్చినశౌరి, వాకుల నొంచి నిగాకరించి
పలువు రొక్కటి యయి పట్టి సౌభద్రుని, బాలకు నొంటరిఁ గూల నేసి

తే. చేసితిమి వారి కెన్నియేఁ జెడుగు లేము, వార లన్నియు మఱచి కోపంబు విడిచి
పాక మీరీతిఁ దప్పినపట్టునందు, సంధి కీకొందు రెట్టులో చాలనట్లు.

మ. తనమేసల్లునిఁ జంపినా రని పగన్ దామోదరుం డూనుఁ దా
మును గావించిన బాస జేసి కొన భీముం డెంచుఁ బాంచాలికిం
జనుకీ డెంచుచుఁ బాండవేయులును ధృష్టద్యుమ్నముఖ్యుల్ మనం
బున నీ సొత్తును గాని మాపయి దయం బొంచింతురే దేశికా. 69

తే. స్థండిలంబున శయనించి సద్వ్రతంబు, పట్టి పాంచాలపుత్రిక భర్తృకార్య

సిద్ధిగా మద్విసాశనస్థితిని గోరి, తపము గావించు నట్ల సుభద్రయును దానుం. 70

క. స్థితిగతు లిట్లుండఁగఁ బాం, డుతనూజులు రాజ్య మెన్నఁడు న్నా కిడఁ గా
మతి నీయకోలు సేయుట, మతిమంతుఁడ వీవు తలఁతె మాన్యచరిత్రా. 71

ఉ. వారల యియ్యకో లటులు వర్తిలుచుండఁగ నిమ్ము మున్ను నే
సూరుఁడు నా జ్వలించుచును సూరెలరాజుల కెల్ల మోదనై.
ధారణిరాజ్య మేలి కడుదర్పము పేర్పడ నుందు నిప్ప డే
దారిని బాండవేయులకు దాస్యము నేయఁ గలాఁడఁ జెప్పవే. 72

ఆ. ఒరుల కిచ్చి కుడిచి యుపతరభోగము, లనుభవించి యిప్ప డడుగులఁ గొలిచి
కృపణునట్లు నేను గృపణజీవనమును, జేయ నొల్ల నింక సిద్ధ మిట్లు 73

మ. హితముం గూర్చెడునీదువాక్యముల కే నింతేని గర్వింప నో
ర్తీతిదేవాగ్రణి! సంధిమాటలను జర్చింపంగఁ గాలంబు గా
దతిలోకార్థము లయ్యె నయ్యవి యిఁకన్ వ్యర్థంబుగాఁ బుచ్చ కీ
గతిఁ గాలంబు రణప్రవర్తనమునం గావింప మిం తేటికిఁ. 74

సీ. బహుళయజ్ఞంబులు పచరించితిని భూరి, దక్షిణల్ భూసురతతికి నిడితి
ననుభవించితిఁ గోర్కు లన్నియు రాజుల, తలమానికంబ నై నిలిచియుంటి
భరియించితిని భృత్యవరుల దీనులఁ బ్రోచి, తిని బరరాష్ట్రముల్ తిగిచికొంటి
మనిచితి స్వరాష్ట్రమును ధర్మమ్ము నే, వించి పితృఋణ మేగించుకొంటి

తే. క్షత్రధర్మము నెఱపితిఁ గ్రమ మెసంగ, రాజ్యసౌఖ్యము లెల్లఁ దిరములు గావు
యశ మదొక్కఁడుసాధనీయంబయగును, దలఁపనదియనిఁగాని కాదొక్కఁ దానివలన.

ఉ. క్షత్రియుఁ డైనవాఁడు తనకల్గిన రాజ్యభరం బడాతియుం
బుత్రులమీఁదఁ బెట్టి వనభూముల కేగి యటం దపంచుచున్
గాత్రము వీఁటలో రణముఖంబున నీల్గుటయో లభించినన్
ధాత్రి మహాధ్వరంబుల నొనర్చినయట్లు పరంబు గాంచెడున్. 76

మ. జర బాధింపఁగ రోగి యై తుదకు మంచం బే శరణ్యంబు గాఁ
బరితాపంబుగఁ గల్లె కుత్తుకకు రా బంధువ్రజం బేడ్వ డే
వారతి బాయఁగ లేక గేహమునయం దై ప్రాణముం బాయుటల్
పురుషుం డై తగువాని కొప్ప దని చెప్పన్ క్షత్రధర్మార్థముల్. 77

ఉ. కావున నేను యుద్ధమునఁ గాయము వాసి మఖప్రచారకుల్
పోవుమహోన్నతాధ్వమునఁ బోయి త్రివిష్టపమందు నప్సర

స్నేవల నందుచుఁ గురలచెల్మినిఁ బొందుచు నుందు నన్నటఁ
దేవునిఁ బోలెఁ జూచి పితృదేవత లెల్లరు నంతసింపరో. 78

తే. కురుపితామహాసైంధవుల్ గరుఁడు దుస్స, సేనుఁడును గర్ణుఁడును లోనిశ్రేష్ఠు లెల్ల
నాకు గాఁ డ్రెల్లి యిట నుండి నాకమునకు, మంచిమార్గము గావించుకొంచుఁ జనిరి.

క. ఆమార్గమ్ము సుదుర్గమ, మై మించక యుండ నేను నశ్రమమున నం
గ్రామమున మేను విడి సు, త్రామపదం బండి ఋణము తద్దయుఁ దీర్తున్. 80

వ. ఇదియుం గాక. 81

ఉ. తాతలఁ దండ్రులఁ గురుల దగ్గఱచుట్టములఁ వయస్యులఁ
భ్రాతల బిడ్డలఁ రణమునం చెగునట్లుగఁ జేసి ప్రాణముల్
బ్రాతిగఁ గొంచుఁ బాండవులపంచకుఁ జేరిన బ్రయ్యఁ దిట్టవే
భూతము లెల్ల నే బ్రగికి పొందఁ గలాఁడనె నింద లక్కటా. 82

తే. బంధుహీనుఁడ నగునాకుఁ బొండురాజ, పుత్రకులకాళ్లులం బడి పుడమి వేఁడి
కో లనుచిత మ్మనుచుఁ దోచె గురువరేణ్య !, పోరి చచ్చి యశమ్మునఁ బోవ నుంటి.

—♦ దుర్యోధనుండు సరస్వతీతీరంబునకుం జని కార్యాలోచనంబు నేయుట ♦—

వ. అనిన విని రాజు లందఱు మేలు మే లని యమ్మహీపాలునివచనం బభినందించి పరా
జయశోకంబు పరిత్యజించి పరాక్రమించి ప్రథనంబు గావింప నిశ్చయించి సేన కుత్సా
హంబు గల్పించి దుర్యోధనానుమతంబున నారేయి శిబిరంబులం దున్న సేగి యగు
ననుతలంపునం జేసి యచ్చటికి రెండుయోజనంబుల దూరంబులోనన యున్న హిమ
వత్ప్రస్థంబునకు బలంబులం గొని చని యట సరస్వతీజలంబుల స్నానపానాదు లొన
రించి కృతాహారులై యున్నంత శల్యకృపాశ్వత్థామకృతవర్మశకునులును గర్ణపుత్ర
లగుచిత్రసేన సుషేణారిష్టసేన జయత్సేనులును గొంకొక విచారించి నీకొడుకుం
గాంచి మన కొక్కసేనానాయకుని నియమించుకొను టొప్పు ననిన నతండు సర్వ
యుద్ధవిభావజ్ఞుండును సర్వలక్షణలక్షితుండును వైనతేయవాతజవబలసంపన్నుండును
వేదవేదాంగాదివివిధవిద్యావిశారదుండును నయోనిజుండును భార్గవవరలబ్ధజన్ముండును
నగునశ్వత్థామచేఁగటికిం జని యి ట్లనియె. 84

ఆ. అడుగుచుంటి నిన్ను నాచార్యనందన !, నీవ మాకు గతివి నేర్పుమీఱ
నేర్పరించి చెప్పు మెవ్వని సేనాని, జేసికొనిన మనకు వాసి గలదొ, 85

వ. అనిన నతం డతని కిట్లనియె, 86

చ. కులబలవీర్యశౌర్యములకుం గుదురై పరమోన్నతార్జవో
జ్జ్వలుఁ డగు శత్రుశల్యుఁ డగుశల్యుని నేఁడు చమూవిభుత్వసం
కలితునిఁ జేయు టొప్పెసఁగుఁ గాని మఱొక్కనిఁ జేయ నొప్ప దీ
వలఁతికతంబునన్ మన కవశ్యముగా విజయంబు చేకుఱున్. 87

చ. సకలగుణాభిరాముఁ డగుశల్యుఁ డితం డలభాగినేయులన్
బ్రకటముగాఁ దొఱంగి నినుఁ బట్టి మెలంగు నిటం గృతజ్ఞుఁ డై
వికృతివిహీనుఁ డున్నతుఁడు వీని విశాఖుని వేల్పులుం బలెన్
సకలవరూథినీపతిగ సల్పితి మేని జయంబు నేకుఱున్. 88

వ. అని చెప్పిన నప్పుడు మహారథు లందఱు జయజయశబ్దంబులు వలుకుచు శల్యుం బరి
వేష్టించి రప్పుడు దుర్యోధనుండు రథంబు డిగి రథస్థుం డైనశల్యునొద్దకుం జని ప్రాం
జలి యై యిట్లనియె. 89

—♦ దుర్యోధనుఁడు శల్యునిం బ్రార్థించి సేనానాయకుం జేయుట ♦—

తే. మిత్రవత్సల! మిత్రు సమిత్రుఁ డెలియు, నట్టికాలము సంప్రాప్త మయ్యె నేఁడు
ద్రోణభీష్మసముండ వీదురమునందు, నీవు దళవాయివై మమ్ముఁ గావ వయ్య. 90

చ. అనిమొన నీవు నిల్తు వటు లైనను బాండుచమూసమూహముల్
నినుఁ గని చెయ్వులం దొఱఁగి నివ్వెఱపాటును జిచ్చపాటునుం
బొనరఁగ నుద్యమంబు విడి పోయెడు నేఁడు భవద్వచోగతిం
గొని మెలఁగం గలార మని కోరిక లీరిక లెత్తఁ బల్కఁ జున్. 91

తే. మాతులా! బాహులేయుఁ డేమాడ్కిఁ దొల్లిఁ, దేవసేనానియై పూర్వదేవసమితిఁ
జించి చెండాడె నామాడ్కి మించి నీవు, పాండవులఁ జించి చెండాడఁ బ్రార్థనంబు.

క. నావుడు శల్యుం డిట్లను, నోవసుధానాథ! నాదునురుతరభనమున్
నావరరాజ్యము ప్రాణము, నీవశ మీచెప్పినట్లు నేనొనరింతున్. 93

చ. అని మఱియున్ వచించు వసుధాధిప నేను జమూవిభుండ నై
కొనకొని పార్థసోమకులఁ గొల్లలఁ జేసి జయింతు మొగ్గరం
బును బొనరించి నీబలము పొంపిరివోయి మెలంగఁ జేయుదున్
ఘను లగునచ్యుతార్జునుల నాభుజశక్తి నడంచిపుచ్చెదన్. 94

వ. అని యనుమతించినంత మనసుయోధనుండు సువర్ణకలశంబుల జలంబులం దెప్పించి
సేనామధ్యంబున మద్రనాథుని భద్రాసనాసీనుం జేసి వివిధతూర్యంబులు సైనికసింహా
నాదంబులు జయజయశబ్దంబులును బోరుకలుగ సర్వసేనాధిపత్యంబునం దభిషిక్తుం

జేసినంత సంతసించుచు నందలిజనంబు లాశల్యు నుద్దేశించి జయాశీర్వాదంబులుం బొగడ్తలుం బొసంగం జేయుచు. 95

చ. జయజయ మద్రరాజ! ఘనశౌర్యసమంచితమూర్తి వై ద్విష
చ్చయ మది నీదుబాహుబలసంపదక్రింద నడంగి పోవఁ గా
జయమును గాంచు మీ వని నెసంగినమాత్ర సురాసురాదులుఁ
భయకలితాత్ము లౌదు రనఁ బొండవసేనలఁ జెప్ప నేటికిఁ. 96

వ. ఇట్లు సంస్తూయమానుం డగుశల్యుండు సంతసిల్లుచు నీసుతుని గని మతియు ని ట్లనియె. 97

క. ఏ నిపుడు పాండుపాంచా, లానీకిని యెల్లఁ దెల్లు నట్లొనరింతుఁ
లేనియెడ హతుఁడ నై స్వ, ర్గానందం బనుభవింతు నవనీనాథా. 98

తరువోజ. ఇపుడు లోకులు నన్ను నీక్షింప్రు గాత, మొతయుసంతోష మెసకం బెసఁగ
స్రుపదపుత్రులు ప్రభద్రులు ద్రౌపదీసుతులు పాండుసుతులు యదుప్రవరులును
ద్యుపరిష్ఠితులును నాదుధనుర్బలంబు, దోర్బలంబును గాంచి ద్రోణభీష్మాదు
లుపమింపఁ గా వీని కోపరం చెన్న, నొనరింతు నెల్లి హో రోరాజరాజ. 99

శా. చాపాచార్యునిశౌర్యధైర్యములు భీష్మగ్రీష్మభానుప్రభా
రూపప్రాభవ మంగరాజబలసద్రూక్షేషుతైక్ష్ణ్యముఁ
రూపింపం గని యుంటి మొక్కఁడును నీరుద్రోహమఁ మద్రధా
త్రీపాలుం బ్రతిసారు నా నరుల దోర్వీర్యంబునం దోలెదఁ. 100

వ. అని పలికిన నీపుత్రుండును దక్కునుం గలధరణీకళత్రులును సంతోషాయత్తచిత్తం బులు హత్తుకొనఁ గర్ణవ్యసనం బంత నంతరంగంబునం బరిగణింపక పాండవపాంచాల సైన్యంబు లెల్ల శల్యవశంబు లగు నని తలంచుచు స్వస్థచిత్తంబున నారేయి సుఖ సుప్తిం గాంచి రట ధర్మజుండు శల్యాభిషేకసమయసంజనితతూర్యారావం బాలించి చారులం బుచ్చి యంతయు నెఱింగి వార్ష్ణేయుం బిలిచి సర్వత్రసమయంబున ని ట్లనియె. 101

—♦ శల్యసేనానాయకత్వమును విని ధర్మరాజు కృష్ణునితోఁ బ్రసంగించుట ♦—

మ. పడవా లయ్యెఁ గురుప్రమాపిభుచమూప్రాగ్భారమం దెల్ల ని
ప్పుడు శల్యుం డని విన్నవాఁడ నెడఁదఁ బోలంగ నాలించి పే
ర్పడుకర్ణుం బెది నేయువార మెది యొప్పం జొప్పడున్ జెప్ప మే
ర్పడ దామోదర! నీవు చెప్పినటు లొప్పం జేయ నాచిత్తముఁ. 102

వ. అనిన జనార్దనుం డతని కిట్లనియె. 103

శా. ఆయార్తాయని నే నెఱుంగుదును ధైర్యస్థైర్యమంథాద్రి తే
జోయుక్తుండు నదీసుతాదులకు హెచ్చుం డాదృశుం డౌను గా
కేయింతేని కొఱంతగాఁ డతనితో నేవాఁడునుం బోరువాఁ
డీయుర్విం బ్రభవింప డిద్దు లయకాలేద్ధాగ్నితుల్యుం డనిన్. 104

సీ. భీమార్జునులు వానితో మాఱుకొనఁ జాల, రిక్కవల్ వానికి నెపుడు లొక్కు-
సాత్వతునకు వానిచక్కి నిలఁగ రాదు, పార్షతునకు వానిభయము మెండు
తలఁప శిఖండికిఁ దత్సోదరులకు వా, నినిఁ జూచిన వడంకు లని జనించు
యోధాగ్రగణ్య లీయోజ నుందురు గాన, నన్యులఁ జెప్పంగ నవదు గాదె

తే. కాలకాలునికి త్తయి గ్రాలుమద్ర, భూమిపాలునిఁ జెనక నీభూతలమున
బల్లిదుం డెవ్వఁడును లేఁడు బాహుశక్తిఁ, బాండవాగ్రజ! నీ వొక్కరుండు దక్క. 105

క. ఒండొకఁడు వాని మార్కొన, నుండం డుండినను నాళు లోలిం గడచుఁ
దండు నశించెడు నెల్లియ, చండంగల వీవు మామచెలిమిని విడినన్. 106

తే. క్షాత్రధర్మము పూని నీ వాత్రిదివము, నందు సంద్రుఁడు శంబరు నట్లు శల్యుఁ
దునిమి విజయంబు చేకొని వనధికాంచి, నిజతపోవీర్యమునఁ గీర్తి నిలుపు మనఘ. 107

తే. కర్ణపాతాళము నుదీర్ణ మైన, ద్రోణభీష్మార్ణవంబును దొలఁగ నీది
శల్యగోష్పద మం దిద్దు సరివార, ముగ మునుంగక విక్రమింపుము మహీశ. 108

—♦ కురుసైన్యంబు యుద్ధసన్నద్ధంబై వెడలుట ♦—

వ. అని పలికి ధర్మరాజు నామంత్రించి జనార్దనుఁడు నిజశిబిరంబునకు నిర్గమించె ధర్మ
జుండును దమ్ములం బొంచాలాదుల నంపిపుచ్చి తాను విశల్యకుంజరంబు వోలె
శయ్యాతలంబున సుఖనిద్రం గావించె నెల్లవారును గర్ణవధంబునంజేసి హర్షోత్కర్షం
బునం దేలుచుఁ దమతమశిబిరంబుల నాఁటియి సుఖనిద్రం బొంది రంత నిటఁ బ్రభాత
సమయంబున దుర్యోధనుండు పడవాళ్లం బుచ్చి సైనికులకుం బరవసంబు గల్పింప
బంపిన నెల్లవారునుం దగినసవరణ లెసంగ శతాంగంబులను దురంగంబులను మాతం
గంబుల నధిష్ఠించి వివిధవాద్యత్రంబులరవంబు నింగి ముట్టఁ జతురంగబలసమేతులును
సర్వసన్నాహసన్నద్ధులు నై మహారథులు శల్యు సేనాపతిం జేసికొని వారివారిబల
బుల విభజించుకొనియు నేకీభావంబు గావించుకొని యనుజసహితుం డైయున్న మనుజ
పతిం బరివేష్టించి కదనంబునేలకుఁ గడలి చని రపుడు కృపకృతవర్మశల్యాశ్వత్థామ
శకునులును దక్కునంగలయోధులును వేటిపోరాటంబునఁ బాండవులతో వొక్కఁ

డొక్కండుగాఁ బెనంగ రాదు బెనంగువానికిం బెరవాఁడు తోడుపడుచుండ వలయు నమలకుం దప్పినవాఁడు పంచమహాపాతకంబుల నుపపాతకంబులం బొందినవాఁ డగునని తమచేసినసంకేతం బొండొరులకుం జెప్పికొనుచు నడువ ముప్పిరిగొనుశౌర్యంబున శల్యుండు ముంగలియై నడిచి తనసైన్యంబున సర్వతోభద్రవ్యూహంబు వన్నించి దానిముఖంబున రథప్రవరం బధిష్ఠించి కార్ముకంబు విదుర్చుకొనుచు నభయం బొసంగుచుఁ గర్ణపుత్రమద్రకసహితుండై తానును దక్షిణపార్శ్వంబున శకయవనానీకంబులతోఁ గృపాచార్యుండును నవ్యోత్తరపార్శ్వంబునఁ ద్రిగర్తసైన్యంబుతోఁ గృతవర్మయుఁ బృష్ఠభాగంబునఁ గాంభోజగాంధారబలంబులతో నశ్వత్థామసౌబలులును మధ్యభాగంబున బహులచతురంగబలంబు లనుజన్ములుం బరివేష్టింప దుర్యోధనుండును నిలువ నబ్బలగఁబు చంద్రోదయసమయార్ణవంబుచందంబునం ఘూర్ణిల్లె నట్లు పాండవసైన్యంబులును మూఁడుతెఱంగుల మోహారంబులు వన్నికొని వారలం డాఁకి రందు ధృష్టద్యుమ్నశిఖండిసాత్యకులు శల్యానీకంబుపై నిగిడిరి ధర్మరాజు నిజసేనాసమేతుండై మద్రరాజుమాఱుకొనియెం నర్జునుండు హార్దిక్యుని సంశప్తకులందాకి భీమసేనుండు సోమకసహాయుండై గౌతముం గవిసె మాద్రేయులు సౌబలోలూకులపై వీఁకం జూపిరి ద్రౌపదేయప్రభృతులును దక్కినవారిం డాఁకి వీఁకం బోరి రని చెప్పిన నాంధికేయుండు సంజయున కిట్లనియె. 109

తే. చెప్పులు చిల్లులుపోవంగఁ జెప్పి తీవ్ర, కురుపితామహూపతనంబు గురునిమ్మతియుఁ
గర్ణనధమును మిటి నక్కరణి నింకఁ, జెప్ప శల్యదుర్యోధనుల్ చెలసినచొప్ప. 110

క ఏవిధమున మద్రేశ్వరు, నావసుధాధవుఁడు గూల్చె నారారాజ్ఞా
భావని యెట్లు వధించెను, నావిధమాతనుఁ దెలుపుమా సూతసుతా. 111

తే. అనుడు సంజయుఁ డిట్లను నఖిలలోక, సంస్తుయం బగుసంగ్రామసరణి యెల్లఁ
దేటతెల్లంబు గావింతుఁ దెలియ వినుమి, యూశ బలవత్తరంబేరి కైనఁ గాని. 112

శా. గంగానందనుఁడుం గురుండు వృషుఁడుం గయ్యంబునం గట్టిచే
భంగం బందుట కన్నులారఁ గనియుం బ్రాల్మాలి శల్యుండు త
న్నుం గెల్పించెదు నంచు నాస మిగులం దూఁగాడ శేషధ్వజి
న్యంగంబుం గొని సంగరాంగణము డాయం బోయె జేఁ డయ్యెడన్. 113

ఉ. తమ్ములుఁ దాను నీసుతుఁడు ధారణినాథులతోడ శల్యునిన్
నెమ్మది నెమ్మదిం గయిమ నేర్పును గూర్పను బేర్కొఁగ ని

క్కమ్ముగ రాజ్యలాభ మగుఁ గా యని కర్ణుఁడు లేనియట్టిదుఃఖ మ్మది లో నురాశమెయిఁ గయ్యము సేయఁ గడంగె వింటివే. 114

క. కర్ణుండు వడినపదపడి, నర్ణవమధ్యమునఁనావ యవిసినయట్లై
జీర్ణింప నైనవారి కు, దీర్ణప్లవ మయ్యె మద్ర దేశేశుఁ డనిన్. 115

తే. అనుడు ధృతరాష్ట్రుఁ డిట్లను నాపగాత, నూజముఖ్యులు లోవంగ నోజ చెడిన
మనబలమునందుఁ బొడవఘనబలమునఁ, గొలఁదులు వినంగఁదలఁచితిఁ దెలుపుమనఘ.

—♦ కురుపాండవుల పదునెనిమిదనాఁటియుద్ధప్రారంభము ♦—

వ. అనిన సంజయుం డి ట్లనియె నాకర్ణింపు మట్లనికిం గడంగినమనవారికిఁ బదునొకండు వేల శతాంగంబులును బదివేల యేడునూర్ల మాతంగంబులును రెండులక్షల తురంగంబులును మూఁడుకోట్ల కాలుబంట్లును వారికి నాఱువేలరథంబులును నాఱువేలగజంబులును బదివేలగుఱ్ఱంబులును నూఱువేలపదాతులును నప్పటికి శేషించి యుండె నిట్లు భండనంబు సేయ బలంబులు రెండును నొండొరులం గెలుచునుత్సాహంబున సూర్యోదయసమయంబునందుఁ దలపడుటయుఁ దొల్లి దేవదానవులకుం బోలె ఘోరరూపంబును భయానకంబు నగుమహాయుద్ధంబు సిద్ధించెఁ దత్ప్రకారంబు చెప్పెద నాకర్ణింపుము.

క. అరదం బరదము కరి కరి, హరి హరియుం బంటు బంటు సతీమియు వెనుకన్
గరి హరిని హరియు నరదము, నరదము బంటుం బెనంగె సతతముతో గాఁగన్. 118

ఉ. కొండలఁ బిండిసేయఁ గలకోపులు సూపుచు బృంహితంబులన్
మొండగుగర్జితంబులను మిన్నును మన్నును నిండఁ జేయుచున్
భండనభూమియెల్ల మదవర్షము నించుచుఁ బెల్లుఁ రేగి వే
దండచయంబు కాలజలదక్రియఁ దోచి పెనంగె నత్తఱిన్. 119

సీ. నాగదంతాహతోన్నతరథంబులు రథి, రథ్యసారథులతో రసకుఁ దొఱఁగె
రథికుఁ లొక్కటఁ బొదరథులతో రావు, తులతో హయంబులు దునుఁగ నేసి
రాశ్వికుల్ ప్రాసయష్ట్యాదుల నరగజ, స్యందసంబులఁ గూల్చి రిందు నందుఁ
గాలుమానుసులు పెక్కుం డొక్కరథికుని, మట్టుపెట్టిరి చుట్టుముట్టి పట్టి

తే. చలమునం బట్టి బిట్టెయు చలుకఁ జూపు, పాదచారిసమూహంబుపయిని భద్ర
దంతిసంతతిఁ గొల్పి సమంతముగను, బోటరులు మెట్టి మట్టాడి రోటు లోవ. 120

ఆ. పదుగు రొకని నొకఁడు పదుగురం బొదువుచు, నొడలు తుతజధారలొలుకుచుండ
మనగజంబు లట్లు మాంసాంధు జోచుబు, చలము బలము మెరయ సలిపి రాజి. 121

స్రగ్ధర. ధారాంచద్ఘోరభూరిద్రవదభినుతగంధర్వవారాతిరింఖా
స్ఫారోద్యద్విస్ఫులింగస్థగితగగనభూస్థాన మాస్థావిజృంభ
ప్రారంభప్రజ్వలత్సంప్రణుతసితమహోగ్రక్రియాఖడ్గభీమా
కారం బేకఘ్ని కీలాకలితము నయి సంగ్రామరంగం బెసంగెన్. 122

మ. నడగొడం దలపించునాగము కరన్యస్తాయుధం బై కడున్
వడి సేనం బడి మొత్తుచుండ రథికుల్ నల్మ్రాలలుం జుట్టి పెం
జడిగా నంపగముల్ నిగిడ్చి పొడువం జాకేక కాలంబునన్
బొడిగా నెల్లర మెట్టి పోవునదియై పొల్పొందు నాక్రందునన్. 123

క. గుదె గొని యొక్కఁ డుక్కున, మదనాగచయంబు నటియిం మఱి మఱి దానిన్
సదమదము చేసి పైఁబడి, చిదురలు గావించె మునుము చికమక దీఱన్. 124

ఉ. నాగము నాగముం గదిసి నాలుగుదంతము లొక్కఁ బెట్టునన్
జోగము గాఁగఁ గొట్టుకొనఁ జొబ్బిలునబ్బలువిస్ఫులింగముల్
భూగగనాంతరాళమునఁ బుట్టి జ్వలించెడునుల్కలో యనన్
వేగిరపాటునం బడియె విన్నబడం బెరవారిచిత్తముల్. 125

తే. ఎదుట నరిశతాంగము గని యెత్తి కాల్లు, నోగలఁ పైఁ బెట్టి నీవల నగుతురగము
లవల నగునవి యట్లు సేయుంగ నపుడు, గండభేరుండ మిథునకరణి నొప్పె. 126

చ. ఉభయబలంబులన్ హయము లున్నతచామరభూషణంబు లా
రథటికి స్థాయిగా లయఁ బరంగెడునట్లు ఘురాతిఘట్టన
శుభగతి శబ్దమేర్పడ వసుంధరఁ బాఱెడువేళ హంసముల్
బుధులకొండనుండి ధర కిట్లు ధ్వనించుచువచ్చు నాఁ దగెన్. 127

తే. వాజిఖురశబ్దమున నేమివరరవమున, ద్విపదబృంహితమునఁ బత్తివిక్రమరుతి
భేరిభాంకారమున శంఖభూరినిస్వ, నమున భూతల మఱచునా నలుపు మీఱె. 128

సీ. కరికరోపము లైనకరములు తెగిపడి, పడి మిట్టిపడు నసు రెశల నట్లు
రాలి శిరంబులు తాలువుల్ గదలంగ, మూటామునేమేమొ నోటినుండి
మొండెమై నెత్తుట నిండియుఁ గరవాల, మూడిచుమురు బొట్టు నార్వ లేఁగ
నట్టయుం దలయు వే ఱైన నెఱుంగక, బొణాబు సంధించి పాఱి విసరఁ

తే. దాళఫలములు పడునట్లు తలలు వడియె, తెఱచియుండినకన్నులు దేలఁ బడఁగ
మోముదమ్మలతో నేల పోల్పనయ్యెఁ, బ్రస్తుతాంభోజవననసరోవర మనంగ. 129

తే. సారమశిగణఖచితకేయూరభూష, ణాంచితమహాభుజస్తంభాయతవిశాల

నలుగడన్ వేలకొలఁదినింద్రధ్వజములు, వెలసియుండెకొకోయనఁ దెలియనయ్యె. 130

శా. మాతంగాంగకముల్ తురంగతనువర్ష్మంబుల్ రథాంగంబులున్
స్వీతోద్గ్రాయుధఖండముల్ ప్రవిలసన్నిస్త్రింశముల్ భూషణ
వ్రాతంబుల్ గొడుగుల్ సిడంబులును గుప్పల్ తిప్ప లయ్యె న్సమా
ధూతోర్వీస్థలమందు నాల్గుకడలం గ్రవ్యాదమోదంబుగన్. 131

క. ప్రేతారణ్యమున శవ, స్వీతం బగుచోట రక్తసిక్తాంగకు లై
ఖ్యాతి గలయోధు లొప్పరి, భూతలగతులై పలాశభూరుహము లనన్. 132

మ. గజశైలంబు హయోపలంబును బతాకావల్లిసీరంధ్రము
ధ్వజవృక్షంబు గదోడుపంబును ధనుర్భంగంబు భూషాలస
ద్భుజనక్రంబును ఛత్రహంసమును మేదోమాంసజంబాల మై
నృజియింపం బడి నెత్రువాక పఱచెఁ జేవెట్టఁ గ్రవ్యాదముల్. 133

తే. పరిఘబాహులు వీరులు భయవివర్ధనంబు పరలోకవహ మగునమ్మహోన
దిని విహారంబు సల్పి వాహనము లనెడు, నోడలం జేసి తరియించి రుర్వినాథ. 134

వ. ఇట్లు చతురంగబలయుతంబుగ నతిదారుణరణంబు ప్రవర్తించుచున్నంత భీమార్జునులు
నలిరేగి నానావిధసాయకంబుల మనసైన్యంబు భైన్యంబు నొందించి పౌండ్రకదేవదత్తం
బులొత్తి సింహనాదంబులు గావించుటయు నమ్మహారవంబు విని నెమ్మనమ్మున హర్షిం
చుచు ధృష్టద్యుమ్నశిఖండులును నకులసహదేవులును ధర్మరాజుం బురస్కరించుకొని
మద్రరాజుం దలపడి తదీయబలంబులం బొదివి పోసిక నిలు మని యదల్చుచు వెన్న
డించి తఱుముటయు నోటఱి మనవారు హాహాకారంబు సేయుచుఁ బ్రాణత్రాణపరా
యణు లై ప్రాణబంధుపుఁ నైనం జూడ కూడనిబాడఁ బొచ్చినం గని శల్యుండు
సారథిం బిలిచి యి ట్లనియె. 135

శా. సూతా! వీరుల నింతలోఁ నడుపు మచ్చో ధర్మపుత్రుండు దా
స్వేతచ్ఛత్రవిరాజమానుఁ డగుచు న్వెల్గొందుచున్నాఁడు నీ
ప్రీతిం జూపుచు నన్నుఁ బుచ్చుమట కేరీతిం బ్రవర్తింతునో
నీతోఁ జెప్పఁగ నేల నీవ కనులఁ బ్రీక్షింతు నాసత్వమున్. 136

క. నాయెడట నిలువఁ బార్థుల, కీయెడ సామర్థ్య మింతయే లేమి నిజం
బీయెల్ల నీకుఁ జెల్లం, బై యుండెడు నెయిదు మటకు నతివేగమునన్. 137

వ. అనిన నతం డట్లు ధర్మరాజునవిధంబునకుఁ దేరు వోవ నిచ్చుటయు నచ్చటి బలంబు
రెచ్చి యయిపయి నచ్చిన శల్యుండును మహార్ణవంబు వేలవోలె వారిబలంబుల నెల్లఁ

జలంబున నాఁగియు నడ్డమై నిలిచినం గని విటిగినమనసైనికులు మఱలి మరలం
గూడుకొని మోహరించినం బోరు ఘోరం బయ్యె నయ్యెడ నకులుండును గర్ణ
పుత్రుం డగుచిత్రసేనుండును దలపడి కాలాంబుదంబులచందంబున నొండొరులపై
శరవర్షంబు గురియుచుం బోరుసమయంబునఁ జిత్రసేనుండును. 138

—♦ నకులుండు కర్ణపుత్రు లగుచిత్రసేన సుషేణ సత్యసేనులం గూల్చుట ♦—

మ. సితభల్లంబున మాద్రినందనునివిల్ చెండాడి మూఁడమ్ము లు
ద్ధతి ఫాలంబున నాఁటి ఘోటకములఁ ధాత్రీస్థలిం బెట్టి సూ
తుతలం గోసి సిడంబు గూల్చుటయు నార్తుం డయ్యు మాద్రేయుఁ డం
చితశృంగత్రయపర్వతంబుపగిదిం జెల్వొందె బల్వాందుచున్. 139

తే. ఖడ్గఖేటములను బూని కరయుగమున, విరథుఁ డగుట నహార్యశిఖరమునుండి
ధరకు లంఘించుసింహంబు కరణి నపుడు, స్యందనమునుండి లంఘించి చనెదునంత.

మ. జడివానం బలెఁ చిత్రసేనుఁడు కడుఁ శాతాశుగవ్రాతముల్
వడిమై నేయుఁడు వాని నెల్ల బలకఁ వమ్మై చనం జేయుచుం
గడిమిఁ వానిరథంబుపై కుఱికి ఖడ్గం బెత్తి తచ్ఛీర్షమున్
గడికండ లైడలంగఁ గోసి డిగెఁ దత్కాయంబు గూలెం ధరన్. 141

ఆ. మేలు నకుల మేలు మే లనువచనముల్, సింహనాదములును జెలఁగె నపుడు
సూతపుత్రు లట్లు భ్రాత త్రెళ్లుటఁ గని, శోకరోషధూపితాకృతు లయి. 142

న. సుషేణసత్యసేను లనువారు స్రావృట్పయోధరంబు లట్లు శరాసారంబు నిగిడించుచు
నకులుం బోసిక పొదివిన నతండు నంతలో వేఱొక్కతే రెక్కి కార్ముకాంతరంబు
గ్రహించి కాలాంతకయమోపముండై వారి మార్కొనునంత వారు వానిరథంబు
వితథంబు గావింప నెంచి వివిధప్రదరంబులు పరఁగించుచున్నం గని నవ్వుచు. 143

చ. నకులుఁడు నాల్గుబాణముల నాల్గుతురంగముల న్వధించి కొం
చక యొకవాఁడికోలఁ గొని చయ్యన నయ్యెడ సత్యసేనుచే
తికి నగువిల్లు ద్రుంచుటయుఁ దే రొకఁ డెక్కి యతండు గన్నులు
న్మోకమును గెంపు లీనఁ దనమున్న సుషేణుఁడుఁ గూడఁ గ్రుద్ధుఁ డై. 144

ఆ. అటిమి తటిమె నకులు నతఁ డసంభ్రాంతుఁ డై, రెండు రెండు వాఁడికాండములను
గర్ణసుతుల వారిఁ గడు నొన్వ నేయుఁడు, నలుకమై సుషేణుఁ డందు నడరి. 145

క. మాద్రీసూనునిధను వొక, క్షుద్రకమునఁ ద్రుంచి నవ్వి గ్రోధము గ్రమ్మ
ద్రారస మొలుక నకులుఁ, డద్రినముం డగుచు నిలిచి హుంకారమునన్. 146

ఉ. ఒండొకఁ డల్లు వైరిసుని మహోద్ధతిఁ దోడ సుపేణుఁ డూఁగఁ గాఁ
గాండము లేను వైచి చులుకం ధను వొంటఁ బగిల్చి సత్యసే
నుండు దలంక నత్తెమ ధనుస్సును దత్తము వైరిడ స్వడిం
గొండొక చూపె జూపుటయుఁ గోపము దాపము నేపు సూపఁగన్. 147

సీ. సత్యసేనుఁడు భారసాధన మగునొండు, ధను వంది పాండవు మునుఁగ నేసె
నతఁ డీసున న్వాని నన్నింటి దనుమాడి, రెండేసితూపుల రేఁపె వారి
వా రిగ్వరు న్వాని సాదథి కోనేసి, రంతలో సత్యసేనాహ్వయుండు
కృతహస్తుఁ డై పాండుసుతునిరథాశ్వసమును దెగ నేసె నపుడు
తే. కనలి నకులుండు రథమంద కాలు నిలిపి, నాలుగేసు గ్రోయుసర్పంబునకును దీటు
వచ్చురథశక్తి బి ట్టెత్తి వైచె దాన, గుఱ్ఱ మవియుఁడు సత్యసేనుండు గూలె. 148

ఉ. సోదరు నట్లు సేయుటకు శోకము పైకొన వీఁక జేసి శౌ
ర్యోదయసన్నివిష్టుఁ డయి యుగ్రత జూపుచు నాసుపేణుఁ డా
భూదయితానుజుం బొడివి మూఁడును నాలుగు నైదు తూపులన్
సాదియు వారువంబులు ధ్వజంబును గూలఁగ నేసె నార్చుచున్. 149

క. విరథు డగుతండ్రిఁ గనుఁగొని, సరయమ్మున భీమసుతుఁడు స్యందన సహితుం
డరుదేర నెక్కి నకులుఁడు, బిరబిర సుతసోమురథము బిరుదుమగఁ డై. 150

శా. కోదండంబు మఱొండు గైకొని కడుం గోపంబు దీపింపఁ గా
నాదాయం గొని యేయ నాతఁడు మహోగ్రాకారుఁ డై వానిపై
నైదమ్ముల్ సుతసోమువక్షమున దివ్యాస్త్రంబు లీరైదు నీ
రైదుం బొఱిగ నేసి యుగ్రసునను బెల్లార్చెం గడుం బేర్చుచున్. 151

తరళము. అలుక నానకులుండు కన్నుల నగ్నిమంటలు గ్రాయుచోఁ
జులుకఁ గోటులు మేటు లమ్ములు చుట్టుప్రక్కలు నిండఁ గా
మెలపుచున్ నిశితార్ధచంద్రము మూఁకె మూఁటినఁ దచ్ఛిరం
బిలఁ బడె న్నిమిషార్ధమందు మహీపతుల్ వెఱఁ గందఁగన్. 152

మ. వడి స్రోతస్వినిచెంత వృక్షము బలెన్ వ్యాలోలతం గాంచి కాం
చెడువారల్ వెఱుగందఁ గర్ణసుతుఁ డాశిక్షోణిపై వ్రాలినన్
దడముల్ వాఱఁగ జొచ్చె నీచ్చసడి మద్రక్ష్మావిభుం డంతటం
గడిమిం గైకొని నిల్వరించె బలముం గావించె సింహధ్వనిన్. 153

క. తెరలినమూఁకలు మరలం, దిరిగి సమిద్దండవృత్తిఁ దెగి మద్రపతిం
బరివేష్టించి భయం బఱి, దురమునకుం దిగియె నరులఱ్ఱో భేనఁగొన్నుచున్. 154

వ. అట్టియెడ. 155

మ. శినివీరుండును భీముఁడుం గవలునుఁ సింహధ్వనుల్ పంకజ
ధ్వనులుఁ హూర్వినాదములు సెలఁగ దివ్యప్రాహసంపన్నులై
మును నాధర్మజునిఁ గ్రహించుకొని సంపూర్ణప్రభావంబునఁ
మనసైన్యంబులఁ దాఁకి వీఁకమెయి భీమప్రక్రియం బోరుచుఁ. 156

వ. కపిధ్వజుండు సంశప్తకులం గెలిచి ధృష్టద్యుమ్నప్రభృతులం గూడి వారికిం దోడు
పడుటయు నప్పు డీగువాఁగునంగునుం దొల్లి దేవదానవయుద్ధంబుం బలె భయ
నర్తనం బగుదారుణయుద్ధంబు యమరాష్ట్రవివర్తనం బై సిద్ధించె నాయుద్ధంబునఁ బాం
డవబలార్ణవంబు లగుమనబలాంబులు కలంగి తోలంగి తెచ్చపడుచు హెచ్చుడిగి వర్షా
కాలప్రవాహంబులట్లు వ్యాకులంబులై కార్చిచ్చు మొట్టినమృగకులంబు చందం
బునం బోడిమి దప్పి రొంపిం బ్రుంగిన మొనవులుపింజుచొప్పున వికలం బై యున్నం గని
శల్యుండు వాని నుద్ధరించువాఁ డై చేయంగలసైనికులం గూర్చుకొని వేర్చినపరాక్ర
మంబున హూర్వీగుణధ్వనంబు గావించుచు మార్కొని మార్కొని మార్గణాసారంబు
వరఁగించుచున్నంత. 157

—♦ శల్యుండు పాండవసేనపై విజృంభించుట ♦—

మ. ధర గంపించె సపర్వతంబుగను శబ్దం బిమ్మెఱుఁ బెంచి భా
స్కరబింబంబును దాఁకి రాలె గొఱివుల్ కావ్యోగ్విజుల్ సొమ్ముతో
గురుసేనాగ్రమునందుఁ దోఁచి మిగులఁ గ్రూరంబుగాఁ జూచి రం
బరమెల్లం గలుషప్రకారమునఁ జూపట్టెఁ తీవ్రార్ధంబునఁ. 158

వ. మఱియు మహసేనాంతరంబున మహిషగణంబులు మృగంబులుఁ బక్షులు నపసవ్యంబుగం
దగుగుటయుఁ గైదువులు మండుటయుఁ గాకోలూకములు కేతనాగ్రంబుల వ్రాలు
టయును లోనగునుత్పాతంబులు దోఁచెఁ దోఁచినం దలఁకక శల్యుండు శరాసారంబు
వరఁగించుచుఁ బాండవవీరులం దాఁపడి ధర్మరాజభీమసేనులపై శరవర్షంబు నిగిడించి
మాద్రేయ ద్రౌపదేయ శైనేయ ధృష్టద్యుమ్నశిఖండులపైఁ బడసి బాణంబులు
ప్రయోగించినంత వారిం దలకడచి సోమకులు బలంబుతోఁ వేలకొలంది వచ్చి
మద్రపతిం జుట్టుముట్టుటయు నతండును. 159

మ. హయకాలాంతకునట్టిఁ డై పిడుగులం జాలించువాలమ్ములఁ
భయదప్రక్రియఁ దోప నేయుటయుఁ దత్పాతంబునం బత్తులుఁ

హయములో హత్తులుఁ దేరులుం దెగుట భగ్నాకారమై పార్థసే
న యిలం దోఁగియు వీఁగియుం బఱచె నానారీతులం గూరియున్. 160

తే. వెగడువడి యధాయధ లయి వెనుక కొదిగి, పాండవాగ్రజుమఱుపున నుండ నతఁడు
దొరలఁబురికొల్సుకొనిశల్యుఁదొడరుటయునునాతఁడాశనిఁబొదివెఘోరాస్త్రసమితి.

క. చతురంగబలానిత్వుఁ డై, యతిరయమున వచ్చి పడియునమ్మద్రపతిఁ
సితశరముల వారించెం, బతి మత్తద్విపమువడిని బరగోలబలెన్. 162

సీ. అలిగిశల్యుఁడు ఘోర మాశీవిషోపమ, మగుతూపు విడిఁ బాండవాగ్రజుపయి
నది వానికంకట మఱవఱులుగఁ జేసి, వ్రచ్చి మేన్ బడమిలోఁ జొచ్చె నంత
నంతకోపముఁ డగుననిలాత్మజుఁడు శల్యు, నేడుతూపుల మేను గాఁడ నేసె
నాలోన సహదేవుఁ డయిదును నకులుఁ డీ, రైదుఁ గ్రుచ్చిరి శల్యు నంగకములఁ

తే. ద్రౌపదేయులు పెక్కు లార్తాయనిపయి, నేయఁ గనినచ్చి కృతవర్మ కృపుఁడు ద్రౌణి
శకునియు నులూకుఁడును నీకొడుకులు మద్ర, భూపతికిఁ దోడునూపిరద్భుతముఁ దోప.

తరువోజ. కృతపుంఖుఁ డై మించి కృతవర్మ మూఁడు, కిఱ్ఱికోలల భీముఁ గెరలి నోనేసె
నతిబలుఁ డగుకృపుఁ డంపఱ ద్రుపదు, నాత్మజు నతిమె ఘోరాజి నాసుబా
హుఁడును ద్రౌపదీసుతుల మారొక్కనియె, సునిశితాస్త్రమ్ములసోనల ద్రౌణి
ప్రతిభమైఁ గవలకుం బ్రత్యర్థి యయ్యెఁ, బ్రభువు ధనంజయుపయి కేగి కవిసె. 164

వ. ఇట్లు ద్వంద్వంబులై పోరునెడ హార్దిక్యుండు. 165

చ. వడముడి బుఱ్ఱవర్ణముల వార్ష్ణములం దెగ నేయుఁ గ్రుద్ధ రయం
బడర నతండు దండధరుఁ డై ధరకుం డిగి పో రొనర్చె నె
క్కుడువడి మద్రరా జెదురుకో సహదేవుహయాళిఁ గూల్చె నా
త డు కడిమిన్ నరాజిఁ గొని తత్సుతునిం దెగ నేసె నీసునన్. 166

సీ. కృపపార్ష్ణులపోరు విపులమై వెలయువో, సాబలుండు పదేసిసాయకముల
ద్రౌపదేయుల నేసె నేపున గురుసూతి, మఱియు భీమతురంగమములఁ ద్రుంచె
నతఁ డేచి గదఁ గొని కృతవర్మరథరథ్య, ములఁ ద్రుంప నాతండు తొలఁగి చనియె
మద్రేశ్వరుండు సోమకపాండవులఁ బోరి, పుచ్చు చమ్ముల ధర్మపుత్రు నతిమె

—♦ శల్యభీమసేనుల గదాయుద్ధము ♦—

తే. నతిపిసం గ్రుద్ధుఁ డై భీముఁ డవుడు గఱచి, కాళరాత్రికి నెనవచ్చుగదను బూని
శల్యునాల్గుహయంబులఁ జదియ మోదె, గంధమాదనమున గుహ్యగణము భళె,

ఉ. మద్రవిభుండు వహ్నినలె మండెడుతోమర మెత్తి యొండొకం
డద్రిసమానధీరుఁ డగు నమ్మరుదాత్మజు వేరురమ్మునన్

రౌద్రమునం బడ నిర్వసరె రావముతో నది వచ్చి హెచ్చి ని
ర్నిద్రరయంబునఁ మఱుపు నిల్వునఁ జంపఁగ భీముఁ డుగ్రుఁడై. 168

ఆ. దానిఁ బూని మద్రమానవేంద్రునిసాది, వఱిమందుఁ బడఁగ వైచుటయును
దాన గుండె లవియ దక్షిణస్థుఁడు గూలె, ముక్కు-దోయి నెత్రు గ్రక్కు-కొనుచు.

ఏ. శల్యుండు నట్టికృతప్రతిక్రియాకార్యంబున కద్భుతంబు నొంది ధీరస్వాంతుండు గావున
గదాదండంబు భుజదండమండితంబు గావించుకొని ధరణికిం డిగ్గి కొండవోలె నచ
లుండై నిల్చి ప్రళయానిలునిపగిదిఁ బ్రజ్వరిల్లి పాశహస్తు డగునంతకునితెఱంగున
భయంకరుండై వజ్రపాణి యగువాసవునివమువునం బ్రతాపించుచు వృకోదరుని
మార్కొ-నుటయు నతండు నతని కభిముఖుం డయ్యె నప్పుడు శంఖభేరీమృదంగాది
నిస్వనంబులును సింహానాదంబులును శూరజనప్రమోదసంపాదకంబు లయ్యె నయ్యెడ
నిరువాఁగుయోధులును గదాయోధననిపుణు లగువారిపోరు చూచి మేలు మే లని
మెచ్చుచు గదాయుద్ధంబున భీమసేనుం దాఁక మద్రేశ్వరుండును బలరాముండునుం
గాక తక్కి-నవారు చాల రనియు మద్రరాజుగదావేగంబు సైరింప వృకోదరుండు
గాక లే డనియుఁ బ్రశంసించు చుండి రనంతరంబ. 170

తే. వార లిరువురు నుడివోనిబీర మెసఁగఁ, జలము బలమును దళ మయి వెలయ మండ
లప్రచారము లొనరించి సుప్రసిద్ధ, వృషభములరీతిఁ గవిసి గర్జిల్లి రపుడు. 171

సీ. ఆవల్లితులు గదాహస్తులు మద్రరా, జవృకోదరులు పోరు సలుపుచుండ
మండలావర్తకమార్గంబుల గదాది, హరణంబులు స్ఫులింగభర మెసంగె
భీమసేనునిగద భీమ మై విద్యు త్ప్ర, భాభాసమాన మై పరఁగఁ జొచ్చె
మద్రేశ్వరునిగుదె మండు చలాతచ, క్రక్రమంబున భయప్రథిత మయ్యె

తే. నట్లొక ళ్ళొక ళ్ళ జయించునాసఁ జేసి, వారు బెట్టిదముగ వ్రేయుఘోరగదలు
భూరినిధ్వానమునఁ దాఁకి పుష్కరమునఁ, గురిసె నంగారవర్ష మచ్చెరువు గాఁగ.

ఉ. కొమ్ములఁ గుమ్మలాడుకొనుకుంజరయుగ్మము పోల్కి- వార లు
గ్రమ్ముగఁ బోరి పోరి ఘనఘూతములన్ నిలువెల్ల నెత్తుటన్
గ్రమ్ముకొనం బొసంగి ననకారునఁ బూచినకింశుకావనీ
జమ్ములు నా నెసంగుచుఁ బ్రశంసకు నెక్కి- రి యక్క-జంబుగన్. 173

చ. కుడి యెడమల్ ప్రహారములకుం గుతి సేయుచు వార లిద్దఱున్
విమువక పోరుకొం చెడరు వేచి గదావినిపాతనిస్వనం

భెడ మొకయింత లేక నభ మెల్లెడ నిండగ మొండుకోఁ గడుం
గడువడి ధాత్రి దద్దఱిలఁ గానని నేచిరి తూచినట్లు గఁ. 174

ఆ. వెనుక వెనుక కొదిగి యెనిమిదిపదముల, కొలఁది యొక్కపెట్టఁ గూడి నిగిడి
గుదెల బెట్టడంచుకొని మండల ప్రచా, రములఁ జూపి రిర్వు రమితశక్తి. 175

—♦ గదాయుద్ధమున మూర్ఛిల్లినశల్యుని గృహుఁడు దోలంగం గొనిపోవుట ♦—

చ. అచల చలించునప్పుడు మహోగిరు లొక్కఁడు నొక్కఁ డూఁగి తాఁ
కుచు వడిఁ గొట్టుకొన్నగతి ఘోరగదాభిహతుల్ సెలంగఁ బో
రుచుఁ గడు నాగ్రహంబున మరుత్సుతమద్రమహీశ్వరుల్ భయ
ప్రచురము గాఁగఁ గొట్టుకొని వ్రాలిరి నేలకు నిద్ద ఱిద్దరిన్. 176

తే. ఇట్టు లొండొరులు గదఁ బట్టు దాఁకి, పడినవారలఁ జూచి యుభయబలములఁ
గలుగువారు హాహాకారములు పొనర్చి, రార్తనాదంబు లోదసి నంటుకొనఁగ. 177

తే. అంతలో వచ్చి గౌతముఁ డలసి పడిన, శల్యు నెక్కించుకొని తనస్యందనమున
ననికిఁ దోలఁగించె బలవంతు డగుట భీముఁ, డరసి మేషమునఁ మూర్ఛ యరుగ లేచి.

వ. ఉద్దండగదాదండమండితికరుం డై మద్రపతిం దిలకించి పోకుపోకు మని పిలుచునంత దుర్యోధనపురస్సరు లగునీసైనికు లెల్లరు మ్రొగ్గుం బై వివిధవాద్యధ్వనులు భోరు కలుగఁ బొండవబలంబులపైఁ బడి కడిమిం జూపుచున్నం గని తత్సైనికులు చేకితాన పురస్సరులై భీమసేనుం దలకడచి సింహనాదంబులు సేయుచు దుర్యోధనపుత్రోగము లగువారి మాఱుకొని పోరుటయును. 179

శా. ప్రాసం బెత్తి సుయోధనుండు భుజదర్పం బేర్పడఁ శాత్రవుల్
త్రాసం బంద నెదిర్చి వేర్చినబలశ్రీఁ బ్రబీపించి య
త్యాసన్నుం డగుచేకితానుహృదయంబందుం బడన్ సైసి వీ
రాసుం డై రుధిరంబు గ్రక్కుకొనువాఁ డై కూలెనుర్వీస్థలిన్. 180

వ. అట్లు చేకితానుండు గూలినం గని కోపాటోపవేపితులై పాండవపీకు లొక్కుమ్మడి మారొక్కని మనబలంబుపై శూర్పణాసారంబు గురియుచున్నంత మద్రరాజపుర స్కృతు లగుకృపకృత వర్మసౌబలులు ధర్మరాజుం దలపడిరి దుర్యోధనుండు ధృష్ట ద్యుమ్నుం నెదిరించె ద్రోణపుత్రపురస్కృతు లగుమూఁడువేలరథంబులవాఁ కౌర వేశ్వరచోదితులై సవ్యసాచిపయిం గవిసి రంత. 181

చ. తఱుగక వారికిం బరమదారుణ మైనరణంబు సెల్లె న
త్తఱి ధరణీపరాగము తతంబుగ రేఁగి కడింది చీఁకటుల్

పటువగ నామధేయములఁ బట్టి పెనంగిరి జోదు లంతలో
నెఱసినసెత్రు మొత్త మయి నిండినధూళి నడంచె నంతటన్. 182

ఉ. భీకుభయంకరం బగుచుఁ బేర్మికి నెక్కినతద్రణంబునన్
భీరుత యింతయుం గొనక బీరము తోరము గాఁగఁ బోరి రా
వీరులు స్వర్గలోకపదవిం గొనువారును బోలె నాలమున్
దీరుచుఁ డేయుఁ డేడ్డెఱి మదిం గొనుఁ డంచు నెలుంగు లేర్పడన్. 183

సీ. శల్యుఁ డప్ప డజాతశత్రుని మారొక్కని, నిశితసాయకములు నిగుడఁ జేసె
నీసునం బొండవుఁ డీక్షించి పదునాల్గు, నారసంబుల వాని నవయ నేసె
బహుకంకపత్రముల్ పరఁగించి మద్రేశుఁ, డొక్కతూపున రాజు నుక్కడంచె
నందుల కెంతయు నలిగి ధర్మసుతుండు, శతిశరంబుల మద్రపతి నొగిల్చి

తే. వానికిం జక్రరక్షకు లైనచంద్ర, సేను డెబ్బదింటను ద్రుమసేను సర్వ
దింటఁ దెగటార్చి తత్సూతు వెంటఁ దొమ్మి, దింట నోసేసె మెచ్చంగ మింట సురలు,

వ. దానికిం గోపించి మద్రనాథుండు. 185

—శల్యుండు ధర్మరాజు నొగిలించుట—

మత్త. పంచవింశతిచేదియోధులఁ బట్టి కూల్చియు సాత్యకిం
బంచవింశతిసాయకంబులఁ బొవని న్నరుసఁ జేసి
నొంచి మాద్రికుమారులన్ శతనూత్నమార్గణపంక్తులం
గొంచ కేసి యదల్చి పుచ్చెను గో యటం చెలుఁ గిచ్చుచున్. 186

తే. ఇల్లు కోలుపుసంగు మద్రేశ్వరుఁ గని, కోపభరాన్వితనేత్రుఁ డై గొంతికొడుకు
కడఁక నాశీవిషోపమకాండసమితి, నిబిడ శల్యునిఁ దొక్కుచు వితిచె నధిప 187

చ. ధ్వజ మటు పాండవాగ్రజనిభగ్నముసం బెగి నేల ప్రేల్మిఱిన్
ధ్వజనివిభుండు క్రుగ్ధుఁ డయి నాలికితూపులవాన శాత్రవ
ప్రజ తలఁకన్ నిగిడ్చి శినివర్యుని భీమునిఁ మాద్రిపుత్రులన్
నిజజన మెన్న నొక్కొకరుని న్వడి నొంచి పడేసితూపులన్. 188

తే. దిశలు ప్రదిశలు నిండంగ దివ్యశరము, లొలుకుచును బాండవాగ్రజునురమునందుఁ
గొంచ కెన్నేశరములు గీలించుటయు న, తండు హాతవిక్రముం డయి తత్తఱిల్లె. 189

వ. అయ్యవసరంబున. 190

ఉ. శౌర్య మవార్య మై పరఁగ సాత్యకి భీముఁడు మాద్రినందనుల్
భూర్యచలంబులో యనఁగ ముట్టడి పెట్టుచు బెట్టు నొంచినన్

ధైర్యహిమాద్రి మద్రపతి తద్రథికోత్తములం దెరల్చె నా
శ్చర్యము నొంది దేవతలు చాగు బురే యని సన్నుతింపఁగన్. 191

సీ. అపుడు శల్యస్రాయుఁ డైనశల్యుని భీముఁ, డొక్కవాలమ్మున స్రుక్క జేసి
మఱియు నేడమ్ములు పఱపె శైనేయుఁడు, నూఱమ్ము లతనిపైఁ బాఱ నేసె
నకులుఁ డైదమ్ముల నవయఁ జేసెఁ సహ, దేవుఁ డేడింట మర్దించి మఱియు
నేనమ్ము లడరించె నౌ నని జను లెల్ల, మద్రేశ్వరుండును మట్టుమీఱి
తే. సాత్యకిం బంచవింశతిసాయకముల, భీమసేను ద్రిసప్తతివిశిఖములను
నకులు సప్తాగ్రగమ్ముల నవయఁ జేసి, కోపఘూర్ణితనేత్రుఁ డై యేపుమీఱి 192

క. సహదేవుని ల్లోకభ, ల్లహతిం దునుమాడి శౌర్యలక్ష్మీనృతవి
గ్రహుఁడై ముయ్యేడింటన్, దహతహ యొడమంగఁ జేసెఁ దనమేనల్లున్. 193

వ. సహదేవుండు నొంకువిల్లు సజ్యంబు గావించుకొని కొంచ కమ్మాతులుని మార్గణ
పంచకమ్మున నొంచి సూతు నొంకును మూఁడు వాఁడికోలలం దూల నేసి కోలు
మసంగె నంత వృకోదరుండు డెబ్బదియు వాసుదేవసోదరుండు తొమ్మిదియు ధర్మ
రా జఱువదియు శరంబు లామద్రపతి గాత్రంబునం గీలించుటయు నతండును. 194

ఉ. గైరికధాతుపూత మగుగ్రావము పోలె నసృక్ప్రదిగ్ధుఁ డై
వారల నైదు నై దయినవాఁడిశరంబుల గాఁడ నేయుచున్
స్థిరశరం బొకండు గొని గొబ్బునఁ గూలఁగ నేసె ధర్మరా
జోరుశరాసనంబు తనయున్నతికిం బ్రజ యెల్ల నెన్నఁగన్. 195

మ. యమరాణ్మందనుఁ డన్యకార్ముకకరుం డై శల్యభూనాథుదే
హమునం దూఱఁగ నేసి భూరితరశల్యంబుల్ శతాంగంబు ర
థ్యములుల్ సారథియున్ ధ్వజంబు శరబృందవ్యాప్తి పుట్టంగ ద
ట్టముగాఁ గప్పుచు దృష్టికిం దెలియకుండం జేసెఁ బెల్లీసునన్. 196

ఆ. మునిఁగి యుండి ధర్మపుత్రునిశరముల, నింతమాత్రలోన నెసక మెసఁగి
మద్రభూవిభుండు మార్గణపశకంబు, ధర్మరాజుమేనఁ దవుల నేసె. 197

ఉ. వాఁడిమొఱుంగుటమ్ము లటు వాఱఁగ నేసిన సీసుపెంపునం
గూడినసత్యకాత్మజుఁడు కోటులు మేటులు మేటితూపు లా
ప్రోడమయి నిగుడ్చుటయుఁ బ్రాపిడినోయి యటంచు వాని వి
ల్వీడుకకుం బలె న్నిటఁచె విన్ననుఁ బొంపు తూర్పుసంగతిన్. 198

ఆ. అంతఁ బోక మాద్రతాత్మజుమఖ్యులు, మూఁడు మూఁడు వాఁడిపోడిమి గల
కాండములను నొంపఁ గనలి సాత్యకి మద్ర, రాజుమోఁగఁ దోమరంబు వైచె. 199

—భీమసేనాదు లొక్కపెట్ట శల్యునిపయిం బడి పోరుట—

సీ. భీమసేనుం డొక్క భీమనారాచము, నకులుండు తా నొక్కప్రకటశక్తి
సహదేవుఁ డొకశక్తినంపన్నమగుగద, ధర్మరా జొకమహోద్ధతశతఘ్ని
శల్యునిపై నేయఁ జాలినం గృతహస్తు, డగునతం డెంతయు నాగ్రహమునఁ
దోమరం బొకకోలఁ దూలించి నారాచ, మును రెండుగాఁ జెండి కనలుశక్తి

ఆ. నత్తమిల్లఁ జేసి యగ్గద నడఁచి శ, తఘ్నిఁ దూపుదోయిఁ దఱుఁగ నేసి
వార లేవురొల్లఁ బోరణమొనరించి, సింహనాద మపుడు చేసె నెగిచి. 200

మత్త. దానికిఁ మది సైఁప కాహారితమ్ముఁ డొండొకవిల్లు చేఁ
బూని శల్యుని రెండుతూపుల మూఁడుతూపుల సారథిఁ
మేను లుచ్చిచనంగ నేసిన మించి మద్రవిభుండు క్రో
ధానుగుం డయి నేయి వేల్చిననగ్ని నా వెలుఁగొందుచున్. 201

ఉ. తోత్రములఁ గజంబులను ద్రుళ్లడగించినరీతి వారలం
బత్రిచయంబునఁ నవయుఁ డొనర్చిన వార లందఱున్
ధాత్రి నృపాగ్రభాగమునఁ దాళుకొనంగ నశక్తు లైరి నీ
పుత్రకుఁ డెంచె మద్రపతిపోడిమికిం దెగి రంచు శాత్రవుల్. 202

వ. అప్పు డప్పవమానపుత్రుండు ప్రాణంబులకుం దెగించి మద్రానీకపతియుం గవియుటయు నకులసహదేవసాత్యకులును వానికి బాసటయై బాణపరంపరం బరఁగించిన నతండు కొండొక సరకుగొనక వారల నందఱ మార్కొని పెనంగుచుండె నంతఁ బాండవాగ్రజుం డొక్కతూర్పమున మద్రరాజచక్రరక్షకు నుక్కడించిన నుడివోనిబీరంబు తోరంబుగా నమ్మహారథుండు సటాసముత్పాటనామర్షితహార్యక్షుంబు చందంబునం బొందుపడి పాండవసైన్యంబు దైన్యంబు నొందించుచుండం గని కొంతేమాగ్రజుండు గదాగ్రజు వచనం బెట్లు సత్యంబగునో యితండు నాబలంబుల నెల్ల నొల్లఁబోఁ జేయుచున్నవాఁ డని మనంబునం దలపోయుచున్నంత నెంతయు సమంతంబుగ మూఁగినమూఁకల నెల్ల ముసుంగు వెట్టి మద్రేశ్వరుండు నిజమార్గణాసారంబున నింగి నీరంధ్రంబు గావించి సింహనాదంబు గావించుటయు ధర్మరాజపురోగము లగుభీమసేనప్రముఖు లందఱు నతనిఁ గడవ నేరకున్నంత నంతరాళంబునం గలదేవదానవులాశల్యుపరాక్రమం బగ్గించుచుండి రంత నక్కడ సవ్యసాచి త్రిగర్తసైన్యపరివృతుండైనయశ్వత్థామం దవిలి. 203

ఉ. మూఁడు శిలీముఖంబులను గుందఁగ మట్టుగ నీడ్చి వ్రాణమై
గాఢముగ నేసి శల్యునుఁ గాసమగంబున వేఱు నేఁడు జే

వాఁడి యెసంగ నేసి శరవర్షమునఁ మఱియు న్మనుంగఁగా
నోడక దోయుముం దెఱలకుండియు భండనముం బొనర్చుచున్. 204

మత్త. ద్రోణపుత్రరోగవ ల్ రణదుర్మదుల్ భవదీయు లం
స్థాణు నోర్చినబల్లిదుం డగునవ్యసాచిరథంబుపై
బాణవర్షము నొల్కుచుం గదువాఁడిపోడిమిఁ జూపఁ ద
ద్బాణపంక్తులఁ గప్పఁగాఁ బడఁ దద్రథం బపు డెంతయున్. 205

క. సావయవంబుగ శరమయ మై వెలయుచు భాకశాసనాత్మజు రథ ము
ల్కావృతదివ్యవిమానము, లేవగ బాలుపొందె వెఱ్ఱి గడిందిగఁ దోఁపన్ 206

వ. అంత నయ్యర్జునుండు 207

ఉ. సన్నతపర్వదుర్విషమసాయకపంక్తులఁ శాలమేఘవ్య
ష్టి న్నిరసించుచుఁదనుఁనఁ జిక్కనయై భవదీయసైన్యము
దు న్నెఱయంగ నేసి కడు నూలొక్కని కొక్కని సాహ్వసంబు సం
పన్నముగా నొనర్చె రణభాగమునం గలప్రాణికోటికిన్. 208

ఆ. పార్థపావకంబు బహులబాణానన, ప్రచలనాదిమునఁ బ్రజ్వరిల్లి
యురుతరాస్త్రకీల లొలయ సీసైన్యేంధ, నమ్ములన్ దహించె ముమ్మరించి. 209

వ. అయ్యవసరంబున నర్జుననామాంకితంబు లగునాశుగంబులం జేసి మనబలంబున నేనుం
గులు పీనుంగులై శతాంగంబులు వికలాంగంబులై వారువమ్ములు వమ్మె కాలుమాని
సులు నుసియై పోవం బూడి యైనతూణీరంబులునుం బఱిమె లైనపతాకములును గడి
కండ లైనకైదువులును నఱవఱ లైనమైమఱుపులును దుమ్ము లైనకేయూరకుండలాది
విభూషణంబులును దుత్తుము లైనచామరంబులును చెగినశాలుసేతులును దునిసిన
శిరంబులును గుప్పలై తిప్పలై యుప్పరం బంటుచొప్పున నొప్ప నప్ప డప్పడమి యం
తయు మాంసశోణితకర్దమం బై ప్రళయకాలరుద్రాక్రీడనంబు పోలె భీరులకుం
ద్రాసజనకంబును శూరులకు హర్షవర్ధనంబు నై యొప్పె నప్పట్టున నప్పగుహాంత
ర్మజుండు ద్విషాహస్రరథికవరులం బరిమార్చి ప్రళయంబునఁ జరాచరజగంబుల
నేర్చువిధూమపావకుండు పోలె వెలుంగుచు నిరుపమానతేజోవిరాజితుండై యుండ
నాచార్యనందనుండు వానిం దాకి వీక మెయిఁ బ్రావృట్పయోధరంబు పోలె శరా
సారంబు వరఁగించుచు విజృంభించి. 210

శా. పండ్రెండమ్ములు ఫాల్గునాంగకమునై బాఱించి కారించి వి
ల్లాఁడ్రెన్నం బదితూపులన్ హరియొడల్ గాఁడం బ్రయోగించినం

దీండ్రం గల్గియు ఫాల్గుణుండు నగి గాండీవంబు సారించుచుం
డండ్రిం బోనిగుమండు గన్నసుతుఁడ్ తాత్పర్యముం జేయుచున్. 211

ఉ. ఒక్కముహూర్తమాత్ర మగ్గ డుండియు మెండుగ నేయ నొల్ల కి
సెక్కినచిత్తముం గలిగి యింతటిలో మృదుపూర్వ మట్లు గా
నెక్కొని దేశికాత్మభవునిం గొని వానిరథాశ్వసూతులం
జక్కడఁ చెఁ నిశాతశరసంతతులం బరఁగించి మించఁగన్. 212

తే. మ్రోడువడియున్న తేరిపై ద్రోణసుతుఁడు, నిలిచి యెలనవ్వు మొలకెత్త నలు కఁబూని
పరిఘమును బోనిముసలంబు పట్టి విసరె, భరకులదీపకునితేరిపైఁ బడంగ. 213

చ. వడివడి వచ్చుదానిఁ గని వాసవనందను డింతలోపునం
గడిమిని నష్టఖండములుగా నొనరించి హసించినం గడుం
గడు నలుకం గ్రహించి పరిఘంబు గురూద్భవుఁ డూర్ధ్వ హస్తుఁ డై
వ్వడియును దాని నేలఁ బడ వైచి శితాశుగపంచకంబునన్. 214

క. నృపు లెల్లఁ దల్లడిల్లఁగ, నపు డాగురుసూతి నడఁచె నమ్మూఁ మూఁటం
గృప లేనియట్టిఁ డగుచుం, గృపికొమ కమ్మునుము ఏఁగి యేగె సురథుపైఁ. 215

—ఆశ్వత్థామ సురథుఁ డెనుపాంచాలకుమారుం జంపుట—

ఆ. సురథుఁ డఱుమ వచ్చుగురునందనునిఁ గాంచి, సరభసమున వాఁడి శరము లతని
పయిఁ బరంపరలుగఁ బరఁగింపఁ బాంచాల, సుతున కలిగి ద్రోణసుతుఁడు నగుచు.

మ. కుటిలభ్రూకుటిమై పదాహతపృథాకుప్రక్రియ్ రోఁజుచున్
గుటకల్ వేయుచు నాకుచుం జెలవు లుగ్రుండో యనన్ మండుచున్
రటనం బేర్పడ భూనభోంతరమునఁ జ్యావల్లి మ్రోయించుచున్
బటువై కాలకరోగ్రదండ మన నొ బాణంబు వైచె న్వడిన్. 217

చ. అది పిడుగట్లు వానిహృదయంబు వగిల్చి నిమేషమాత్రలో
విదితము గాఁగ నారణభువిం జొరఁ బాఱె నొకింతలోపలన్
భిదురహతాద్రిశృంగమనఁ బృథ్వికి వ్రాలి గతాసు నయ్యె ద్రో
వదియనుజన్మ లెల్లరును బమ్మెరపోయి చలించి రమ్మెయిన్. 218

క. గురుసుతుఁ డంతన్ సురథుని, వరరథమున నెక్కి రథికవర్యుం డగుచుం
గరమరుదుగ సంశ్లథక, పరివృతుఁ డై మటియు వీఁకఁ బార్థుం దాఁకెన్. 219

క. అపు డర్జునునకు వీరికి, నపరిమితాస్త్రములయుద్ధ మతిభర మయ్యెన్
సుపరిష్కృతమై ము న్నమ, రపతికిని దైత్యతతికిఁ బ్రబలినపగిదిన్, 220

వ. అమ్మధ్యాహ్నసమయమ్మున దుర్యోధనుండు ధృష్టద్యుమ్ను నెదిరించి శరసహస్రంబు నిగిడించుచు. 221

ఉ. ఈరస మెచ్చఁ బార్థతుని కేడ్తెఱఁ జూపుచు నైదువాఁడివా
నారసముల్ శరీరమున నాటఁగ నేసియు నంత వింత లై
తీరినడెబ్బదమ్ములు విదిర్చినఁ బేర్చి యతండు సప్తతి
స్ఫారశిలీముఖంబులను సాల్వఅచెక్ భవదగ్రనందనున్. 222

క. పీడితు నన్నం గని సై, రోడులు గుమిగూడి పార్థతునిపైఁ గడిమిన్
వాఁడిశరంబులు గురిసినఁ, బ్రోఁడ యతం డాఁగి వారిఁ బో రొనరించెన్. 223

సీ. దారుణంబుగఁ బ్రభద్రకులతోఁ బోరెడు, కృపకృతవర్మల నపుడు తాఁకి
ఘనుఁడు శిఖండి మార్గణగణంబులు గుప్పి, కడుఘోరసమరంబు గ్రాలఁ జేసె
నంత శల్యుండు సాత్యకితోఁడఁ బాండుపు, త్రుల నర్మి బిట్టేసి త్రుళ్లడంచె
నన్న నొచ్చుటకు నశాగ్రహంబున నేచి, నకులుండు మామపై నవనములు

ఆ క్రూరశరము లేసి కొంచ కీరైనమ్ము, లతనిబాహుమధ్యమందుఁ గ్రుచ్చి
హెచ్చి నవ్వుటయును నొచ్చి శల్యుం డట్లు, గాఁడ నేసె మూఁడుకాండములను.

వ. అంత ధర్మరాజభీమసేనసహదేవసాత్యకు లొక్కుమ్మడి నమ్మద్రరాజు పయిం గవియుటయు నతండు బెండువోక. 225

తే. మూఁడుతూపుల ధర్మజు మూఁడు రెండు, కాండముల భీము నూఁటప్రచండమార్గ
ణముల సాత్యకి మూఁడుశరముల మాద్రి, పిన్నకొడుకును నోనేసె నెన్న సురలు.

చ. నకులుఁడు వెండి గండడరినం గని కర్ణవ నిష్ప లొల్క న
ల్కకుఁ దగ శల్యుఁ డాతనికలంబయుతంబగుకార్ముకంబు గ
త్తికి నెనయైనతూపునను ద్రెస్సి పడం బొనరింప నాతఁ డొం
డొకధను వెత్తి వానిరథ మొయ్యన ముంచెఁ బవిత్రిపంక్తుల. 227

చ. పదిపదితూపులం దొడిగి పార్థివుఁడున్ సహదేవసాత్యకుల్
చదియఁగ మోది రాన్యపతి షష్టిశరంబుల భీమసేనుఁడున్
గదనపరాఙ్ముఖుం డగును గావుత మంచుఁ దలంచి వానిపైఁ
గదియఁగ నేసె నేసినను గన్నుల నీసు జనింప నాతఁడున్. 228

సీ. నవసప్తతిశరాళి నవయించి సాత్యకి, సశరచాపము ముష్టిచక్కి విఱిచి
నాల్గుగుఱ్ఱంబుల నీల్గించి విరథు నా, తని నూఱుతూపులఁ దగిలి నొంచి
వే ర్వేఱఁ బాండవవీరుల నలువుర, బదిపదిశరములఁ బడలుపఱచి
విక్రమించిన శినిప్రవీరుఁడు వేఱొక్క, రథ మెక్కి వడి మద్రరాజుఁ డాఁకి

తే. పదనుఁగోలలు పది వానిపయి నిగిడ్చి, నిలుము నిలు మంచు నదలించిపలుకుటయు న
తండు గాఢవిద్ధుం డయి చండకాండ, సమితి వర్షించె శైనేయుస్యందనమున. 229

క. పాండవు లద నని మాధవు, నండం గొని మద్రరాజు నడఁచెడునిచ్చా
గాండములు గురిసి రప్పుడు, భండన మతితుముల మగుచుఁ బ్రస్తుతి కెక్కన్. 230

తే. ఆమిషేప్సువు లయిననసింహాన్ము లట్లు, వార లాచ్ఛుచుఁ బోరిరి ఘోరముగను
బాణమయ మయ్యె నప్పు నభంబు భూమి, ఘనము వాతినయట్లు చీఁకట్లు గ్రమ్మె.

ఉ. ఏపురతోడ శల్యుఁ డటు లేడ్తెఱఁ జూపుచుఁ బోరుచుండుటల్
దేవత లంతరిక్షమునఁ దేరి కనుంగొని మెచ్చి రయ్యెడం
జేవమెయిన్ భవద్బలము చేరఁగ వచ్చి యెదిర్చెఁ బార్థసై
న్యావళి పీడితఁ బగుచు నట్టిటు లయ్యె నొకింతమాత్రలోఁ. 232

తే. భీమసేనుఁడు వారింప బిరుదుమగలు, నిలక పఱవంగఁ జొచ్చిరి కలను విడిచి
కృష్ణపాగ్థులు చూచుచుఁ గ్రేవనుండఁ, బెదరి ప్రాణము లరచేతఁ బెట్టుకొనుచు 233

వ. అంతఁ గొంతవడికిఁ గొంతేయు లామూఁక నేకముఖంబు గావించి కయ్యంబున
కియ్యకొన్ని రప్పు డప్పురుహూతపుత్రుండు కృపకృతవర్మలం దానకె సహాదేవుండు
సౌబలు నెదిరించె నకులుఁ డొండొక్కనిపైఁ గవిసియుఁ బ్రక్క నున్నశల్యునిదిక్కు
మొగంబు వెట్టె ద్రౌపదేయులు పెక్కండ్రు నశేషద్రుల నతిమిరి శిఖండి గండుమిగిలి
ద్రోణపుత్రునిపై నురవడించె భీమసేనుండు గదాపాణియై రాజు నెదిర్చె యుధిష్ఠి
రుండు మద్రరాజు మార్కొనియె నిట్లు మొనసి బలంబులు రెండును దండికెక్కి
భండనంబు పరమోద్దండంబు గావించె నప్పుడు. 234

—శల్యగర్మనందనుల ద్వంద్వయుద్ధము—

ఉ. మద్రమహీమహేశ్వరుఁడు మానవనాథునిఁ జూచి వెనంగుచుఁ
గౌంద్రము మూర్ధమయ్యె ననఁ గ్రాలి శశాంకుని రాహు వట్లు ని
ద్రబలంబునం జెరుక నేర్చి యెట్టు గనుఁగొన్నఁ దానయై
యద్రితెఱంగునం గలఁచె నాశుగసూనుముఖారిసైన్యమున్. 235

తే. వలదు నిలుఁ డని వారించి పలుకుచున్న, ధర్మజునిపయిఁ గ్రేడించి తద్బలమ్ము
విఱిగి పఱవంగఁ జొచ్చె నవ్వేళ మేలు, మే లనుచు మెచ్చి రమ్మద్ర మేదినీశు. 236

వ. ఇట్లు విజృంభించినమద్రమహీమండలేశ్వరునిం గని యుధిష్ఠిరుం డత్యంతామర్షవశుం
డై పౌరుషంబు పెంపునఁ దనకు జయంబ కాని మరణంబ కాని యగుఁ గావుత మని
నిశ్చయించుకొని తమ్ములం గృష్ణసాత్యకులం దక్కినరాజలోకంబునుం దనపాలికిం
బిలిచి యి ట్లనియె.

శా. భీష్మద్రోణులు కర్ణముఖ్యులును బృథ్వీనాథు లన్యు ల్భవ
ద్భీష్మప్రజ్ఞకుఁ బాలుగానయి రణోద్వృ ద్రైల్లి రీశల్యుఁ డా
గ్రీష్మాదిత్యునిరీతి మండెడిని శక్తిం జేసి నాపాల న
ర్చిష్మంతుం డగునీనృపాలుఁ డితనిం జెండాడెద న్నేఁ డనిన్. 238

తే. శల్యుఁ జంపుదు నొండె నేఁ జత్తు నొండె, నేఁడు రణరంగమునయందు నిక్కువ మిది
చెప్పచుంటిని మీ రెల్లఁ జిత్తగించి, చెప్పినట్లులు కర్జంబు నేయుఁ డిపుడు. 239

వ. నకులసహదేవులు నాకుఁ జక్రరక్షకులుగను శైనేయధృష్టద్యుమ్నులు దక్షిణోత్తర
పక్షరక్షకులుగను ధనంజయుండు పృష్ఠరక్షకుండుగను భీమసేనుండు పురోభాగరక్ష
కుండుగను నడువవలయు నారధంబున సరోపకరణంబులును సమృద్ధంబులు గావల
యునని న నట్లు కావించి పాంచాల సోమక మత్స్య చేదిప్రభృతివీరవరేణ్యు లమ్మహా
రాజుప్రతిజ్ఞం దెలిసి హర్షోత్కర్షంబున శంఖభేర్యాదిప్రముఖవాద్యంబులు మొఱయించి
సింహనాదంబులు గావించి రంత నంతకాత్మజుండు కరిఘంటాదినినాదంబు భూనభో
తరం బెల్లఁ బూరటిల్ల బహులసేనాసమేతుం డై శల్యునిపయిం గవియుదెంచుటయు
నమరశ్లాఘి యగునతం డతనిపయిం గవిసి శరవర్షంబు వర్షించె యుధిష్ఠిరుండును
ధనుర్గ్రహణంబు గావించి ద్రోణోపదిష్టము లగువివిధప్రకారంబులం జూపుచుఁ బ్రతి
ఘటించి వివరంబు లేకుండ బాణాసారంబు గురియుచుం బోరుకొనియె సయ్యననరం
బున ధృష్టద్యుమ్నసాత్యకులును మాద్రేయులును సౌభద్రప్రభృతివీరా
గ్రేసరులు నతనిం దురంబు గావించిరి వృకోదరుండు రోదసీకుహరంబు నిండ మొండుగ
నార్చుచుం బేర్చి దుర్యోధనుం డాకి వీకం జూపుటయు నతండును. 240

ఉ. ఆనతపర్వ మైనపరమాశుగ మొక్కఁడు పూని పూసికన్
మానధనుండు మారుతకుమారుని హేమపరిష్కృతాంశుకం
బైనపతాక ధాత్రిఁ బడునట్లొనరించి శితక్షురప్రసం
ధానమునం దెగన్ సలిపెఁ దాండవ మాడెమవిల్లు రెండుగన్. 241

మ. ప్రథితౌజుం డగుఫాల్గునాగ్రజుండు కోపప్రస్ఫురన్నేత్రుఁ డై
రథశక్తిం గొని నీకుమారునురమున్ వ్రయ్యంగ నేయ న్వసీ
రథమందుం బడి సొమ్మసిల్లె నతఁ డారాటించునాలోన సా
రథిశీర్షం బొకకుప్పికోల నఱకెన్ రాకొట్టుచుం బెట్టుగన్. 242

క. హతసూతం బగునరదం, బతిరయమున నీడ్చుకొంచు హయములు జన్య
క్షితికిం దవ్వుగఁ బాఱెన్, దతమై హాహారవంబు దగె నీసేనన్. 243

తే. అపుడు కృపుఁడును గృతవర్మ కృపిసుతుండు, నృపతిసంరక్షణముఁ గోరి సపరివార
ముగఁ బయింబయి గవిసిన మొనసి నరుఁడు, గాండివంబున నెల్లర గండడంచె. 244

చ. అపుడు యుధిష్ఠిరుండు రభసాతిశయంబున మద్రరాజుపై
నపరిమితాంబకంబు లనయంబు నిగుడ్చుచు నేచి మన్యువే
గపరిచితాంతరంగుఁ డయి కన్నులు నిప్పలు గ్రక్కఁ గాఁబె డై
కృప విడి కూల్చెఁ బెక్కుఁర గిరీంద్రములఁ శతకోటి పాటికన్. 245

క. మృదుపూర్వంబుగఁ గైకొని, కదనము భీమోత్తరంబుగాఁ జేయుచు బ
ల్లిదుఁడై యమనందనుఁ డం, బుదములఁ బెనుగాలి వోలె మూఁకం దోలెన్. 246

క. లయకాలరుద్రుఁడుం బలె, హయహస్తిశతాంగభటమహాసైన్యంబున్
భయదగతిఁ గూల్చి పాండు, ప్రియసుతుఁ డామోఘనోద్విరిత్తఁ గఁ జేసెన్. 247

క. తనమును మది బయ లైనం, గని కన్నులఁ గ్రోధరసము గ్రక్కుచు శల్యుం
డను వెఱఁగి ధర్మనందను, తనువున నతిగతిఁ బాణతతులఁ నాఁటెన్. 248

చ. అలుకఁ బృథాసుతుం డపు డహార్పితచాపమున నుగ్రమూర్తి యై
నిలునిలు మద్రభూమిధవ! నేనని గోరితి నంచు సారెకుం
బలుకుచుఁ దీవ్రబాణముల బాధతరంబుగ నేయ నాతఁడుం
దళముగ బాణవర్షము నుదగ్రతఁ బర్వఁగ జేసె నీసునన్. 249

ఉ. మామయు నల్లుఁ డిప్పగిది మార్గణకోటుల మాఱుకొంచు సం
గ్రాను మొనర్చుచుం బ్రసృతరక్తసముచ్ఛ్రయసిక్తగాత్రు లై
యామనికారున న్వరియునట్లుగఁ బూచినకింశుకంబులో
నా మహితారుణద్యుతిఁ గనం దగి రబ్బురపాటు ప్రబ్బఁగన్. 250

తరళము. జనులు తుల్యపరాక్రమంబున జన్యముం బొనరించున
మ్మనుజనాథులఁ గాంచి యెట్లును మానసంబున నిశ్చయం
బొనరుపం దగ నైరి రాజ్యము నొందుఁ బార్థుఁడు శల్యునిం
దునిమి శల్యుఁ డొసంగుఁ జేనికిఁ దున్మి పార్థు నటం చటన్. 251

—ధర్మరాజు బాణంబుల శల్యుండు మూర్ఛిసుం మటుట—

సీ. అపు డంతయును సవ్య మై కనుపట్టుగ, జనుపట్టి పెనకువం బలుపుచుండ
శరశతంబు నిగిడ్చి శల్యుండు ధర్మజు, కార్ముకము క్షురప్రకమునఁ దునిమె
నతఁడు వేఱొకవింటి నంది మున్నూఅమ్ము, లడరించి కత్తివాయమ్ము వెట్టి
విశిచిమద్రేశ్వరువి ల్లొంటఁ డెక్కి-ముం, చెగ నేసి నాల్గింటఁ దేరికరుల

తే. బడలుపడఁ జేసి రెండింటఁ బార్ష్ణిసార, ధులను జక్కాడి మొక్కఁటో సలుపుటయును
భయ మెఱిఁగి ద్రౌణి చనుదెంచి రయమెసంగ, శల్యురథమునడిగొని చనియెఁదొలఁగి. 253

క. మనబలఁగ మెల్లఁ గోల్పులిఁ, గని పఱిచెడులేళ్లగుంపు కరణిం బఱిచెం
గనుచుండునంత శల్యుఁడు, చనుదెంచె రథంబు నెక్కి సరభస మెనఁగన్. 253

ఉ. చాప మలాతచక్రగతిఁ జంక్రమణం బొనరింపఁ జేయుచుం
జూపఱు మెచ్చ మద్రపతి జోరున వెల్లిగ నంపసోనలన్
భూపతిపై నిగిడ్చి చెఱిమూఁడిటితో సహదేవభీములన్
గోపము దీఱ నేసి పదికోలల సాత్యకి నొంచి నవ్వుచున్. 254

క. తక్కినవారల నెల్లన్, మొక్కలముగ బాణపంక్తి పొదలించి వడిం
దక్కక నొగిలించెం బే, రుక్కున శల్యుండు గరుల నుల్కలఁ బోలెన్. 255

వ. మఱియుఁ గుంజరంబులతోడఁ గుంజరారోహకులను హయంబులతోడ హయారోహకులను రథంబులతోడ రథికులను బెక్కువేల నొక్కమ్మడి నుక్కడంచి కరవాలాద్యాయుధంబులతోడ బాహువులం ద్రుంచి ధ్వజంబులతోడఁ గేతువులం ద్రెంచి జోదులకళేబరంబులం జేసి రణాంగణంబు సమిత్కుశచయంబున యజ్ఞవేదిం బలె నలంకరించె నిట్లంతకాకారంబునఁ గోలుతల సేయుచుం గోలుమసంగి బలంగంబుల నెల్లఁ గసిమనంగించుచున్నం గని భీమసేన శైనేయ మాద్రేయ సహితుం డగుధర్మసుతుండు పాండుపాంచాలసోమకానీకపరివృతుండై మద్రపతి న్మార్కొని మార్గణగణంబు వరఁగించుచు నురంబు గాడ నేసి బరవసంబు సేయుచున్నంత నీతనయుండు వానికోలుతల కోహటించి శల్యునకుం దోడు సూపఁ బెక్కురథంబులవారిం బుచ్చుటయుఁ దత్సహాయుం డగుమద్రమహీమండలాఖండలుండు గండుమిగిలి. 256

మత్త. ఏడుతూపుల ధర్మనందను నేయఁ బాయనికిన్క నా
తోడు తొమ్మిదినారసంబుల నీచ్చవోఁ దనమామకున్
వేడిఁ జూపె నతండు నాతఁడు వీగ కీరన మెచ్చ నీ
డాడి రామిషలోలుపంబులు వ్యాఘ్రరాజము లట్లుగన్. 257

వ. ఇ ట్లెక్కువతక్కువలు లేక మహేంద్రవజ్రాశనితుల్యనిస్వనంబు లగుజ్యాతలనిస్వనంబుల దిశావలయం బెల్లఁ బగిలించుచుం గోపాటోపంబునం బోరుచున్నంత మద్రభూకాంతుం డు ద్రేకించి. 258

ఉ. అగ్నితెఱంగునన్ వెలుఁగునాశుగ మొక్కఁడు దీసి రోసముం
దగ్గుపడంగ నీక వడి ధర్మతనూజునిపేరురమ్మునన్
బిగ్గర నాఁడె నాడినను వీరశిఖామణి నొవ్వ కాతఁ డి
ల్లిగ్గులు గాఁగ మద్రవిభు నేసె నిశాతశిలీముఖంబునన్. 259

—శల్యుండు ధర్మజుని విరథుం జేయుట—

సీ. సొమ్మ లో నింతలో నమ్మహీవిభుఁ డేచి, కందోయి నెత్తురు గ్రక్కుచుండ
శరశతంబున నతిత్వరితుఁ డై పార్థునిఁ, బ్రహరించె నతఁడును బ్రదరనవక
మేసి ఱో మ్మాడఁగఁ జేసి శల్యునికత్త, ళ మ్మాఱువాలమ్ములం బగిల్చె
దాని కల్లియు నవ్వి ధనువు సారించుచు, మద్రేశ్వరుఁడు రెండుమార్గణములఁ
తే. బాండవునివిల్లు త్రుంప నాతండు కొండొ, కండు కార్ముకముం గొని గండుమిగిలి
నముచి నింద్రుఁడు బలెఁ బెక్కునారసములు, రౌద్రమున నేసి నొప్పించె మద్రవిభుని. 260

చ. అతఁడును భీమధర్మజులయంగములం దగుబొందళంబులం
జితుకఁగఁ జేసి తొమ్మిదిటఁ జేవడిఁ జూపుచుఁ దద్భుజంబులన్
శితశరముల్ నిగిడ్చి కురుశేఖరు కార్ముక మెంటఁ ద్రుంచె న
ప్పతనినియంతఁ జంపె నృపుఁ డాఱుశరంబులు వాఱఁ జేయుచున్. 261

క. తానే రథచోదకుఁ డై పూని యనిం జేయుధర్మపుత్రుని తేజీల్
ప్రాణములు వాయ నేసెఁ, మానవనాథుండు నిశితమార్గణపంక్తిన్. 262

ఉ. ఒత్తొర వట్టు లన్న కగు టొప్పనిచిత్తముతోడ భీముఁ మ
వ్వెత్తుగఁ దీర్చి పుత్తు నని యెల్ల నటంచుఁ దలంచు చుగ్రుఁ డై
మెత్తన గాక మద్రపతిమే శరయుగ్మము నాటి మేటివిల్
తుత్తుమురై పడం జలిపి తూ ఫాకఁ జేసి నియంతఁ ద్రోసియున్. 263

చ. తురగముల న్వధించి వడితోఁ గడుఁ దూపుల మద్రరాజుమేఁ
బరియలు వాఱఁ జేసి గరువంబున వర్మువు సించె నంత న
ద్దొరపయి మాద్రిపుత్రులును దూపులవాన నిగిడ్చి రేపునన్
హరియనుజుండు పిట్టపని గట్టిశరంబునఁ గొట్టె నాతనిన్. 264

తే. విరథుఁడును వీతవర్ముఁ డై వెగడుపడక, కడఁక వాలును బలకయు వడిగఁ బూని
మద్రభూజాని రథ మీఁగి మాద్రి పెద్ద, కొడుకునరదంబు కాడిని బెడియ నఱికి. 265

తే. అంతకాకారుఁ డై శమనాత్మభవుని, మీఁది కురుకంగ ద్రౌపదేయాదులును శి
ఖండిపార్షతసాత్యకుల్ కనిసి రతని, పయికి ధర్మజనకుఁ ధోడుపాటు గూర్పి, 266

వ. అంతలోన భీమసేనుండు. 267

ఉ. కేడెము తొమ్మిదమ్ముల నికృత్తము చేయుచుఁ జేత నట్టువం
బాడెడువాలు ముష్టికడ నట్టిటులై తెగఁ జేసి శల్యుమేఁ
గాడగ నేయఁ దజ్జనము కౌతుక మావహిలంగఁ బొంగుచున్
వేడుక సంకు లూఁది యెదవించిరి మించఁగ సింహనాదముల్. 268

క. రుధిరోక్షితాంగ మగుచున్, మథియింపం బడిననీకుమారునిబల మా
మృథ మీఁగి యధాయధ లై, న్యధకై పఱవంగఁ జొచ్చె నాసమయమునన్. 269

ఉ. మద్రవిభుం డమర్ష మది మానస మేర్చినఁ బేర్చి పెల్చునన్
మాద్రికి మీఱురౌద్రమున మండుచుఁ బాండవు తేరిమీఁదికిన్
రుద్రుఁడు కల్పమంసు బలె రూక్షతఁ జూపుచుఁ బింగదృష్టి తా
త్రుద్రమృగంబుపై కడరు చొప్పున రొప్పె రయంబు చొప్పడన్. 270

—ధర్మరాజు శక్తిం బ్రయోగించి శల్యుం జంపుట—

వ. ధర్మజుండును నిహతాశ్వసూతం బయినరథంబునందఁ యుండి క్రోధతామ్రాక్షుం డై
పరమసంరంభంబున సముజ్జ్వలజ్జ్వలనుచందంబునం దనమీఁదికిఁ వచ్చునమ్మద్ర దేశాధి
నాథుం గాంచి కాంచనాంబరధరునివచనంబులం దలంచి తనమనంబున నిజభాగం
బయి నిలిచియున్నయిన్నరనాథునివధం బవశ్యకర్తవ్యం బని నిశ్చయించి సువర్ణ
మాణిక్యదండానుషక్తం బయినశక్తిం గ్రహించి కోపఘూర్ణమానమానసుండై నిప్ప
లొలుకం గన్ను విప్పి తెప్పునం జూచె నప్పుడు. 271

తే. చూచినంతన శల్యుండు సొంపు దక్కి, భస్మసాత్కృతుఁ డగు నని భయము నాకుఁ
బుట్టె నే కాని యది యేమి బూమె యొక్కొ, క్రాఁగి పోఁ డయ్యెనదివజ్రకాయమేమొ. 272

వ. అంత నంతకాత్మజుండును. 273

సీ. రుచిరోగ్రదండము ప్రచురమణిప్రవే, కోజ్వలితమ్ము మృత్యూపమమ్ము
బ్రహ్మదండప్రభాభాసమానము మహో, ల్కాసదృక్ష మ్మమోఘసమాన
బలసంప్రదీప్తము జ్వలనార్కసంకాశ, ముగ్రరూపమ్ము పాశోచ్ఛ్రితమ్ము
విస్ఫులింగసహస్రవిస్తృతప్రభము ప, తాకామణీఘంటికాకలితము

తే. త్వష్టృనిర్మిత మీశహస్తప్రశస్త, భూషణము శత్రుసంహారభీషణమ్ము
గంధపుష్పార్చితము శక్తిఁ గడఁకఁ బట్టి, మంత్రపూతముఁ గావించి మహితశక్తి.

ము. నిజపీనాయతబాహుదండము వడిఁ దీపించుచో శాత్రవ
ధ్వజినీచక్రము తల్లడిల్లునటు నృత్యం బొడుచుం బాండవా

గ్రజుఁ డామద్రధరాధినాథుపయి నుగ్రంపశ్యుఁడై వ్రేసె భూ
భుజు. లార్తధ్వను లాచరించుచును బెంపుం దక్కి- వీక్షింపఁగన్. 275

ఉ. ఆజ్యము వేల్వఁ బ్రజ్వరిలునగ్ని తెఱంగున మండుచుఁ జగ
త్సూజ్యమహోగ్రశక్తి యది పోయి కడుఁ వడి మద్రనాథుపైఁ
బ్రాజ్యరవం బెసంగఁ బడి బాహుయుగాంతరముం బగిల్చి స్వా
రాజ్య మొసంగ బాస యిడి రంహగతిం జనె భూమిలోనికిన్. 276

తే. శక్తి తాఁకున శల్యుండు సంఘిబంధ,నులు దెగఁ ద్రొమ్మ్ల దీర్ణమై పోవ నెత్రు
ముక్కు-లను నోటఁ గన్నులఁ గ్రక్కు-కొనుచు,భోరగిలఁ బడె కొండనా భూతలమున.

తే. చాచి చేదోయి శల్యుఁడు సాఁగిలఁ బడి,పెద్దకాలము ప్రేమించిపేర్మిఁ గన్న
పుడమిపడఁతిని సర్వాంగములను విభుఁడు,గౌఁగిలించి శయించెనాఁ గాన వచ్చె. 278

తే. ధర్మయుద్ధమునఁ ధర్మతనయుచేత,నట్లు హతుఁ డైనశల్యుండు ప్రాణములను
విడిచి హోమాంతమున యజ్ఞవేదియందు,శాంతుఁ డగునగ్ని హోత్రునిసరణిఁ దనరె.

—శల్యానుజుండు ధర్మరాజుం దాఁకి హతుఁడగుట—

వ. ఇట్లు మద్రరాజుం బరిమర్దించి ధర్మరా జింద్రధనుఃప్రభం బగు ధనూరాజంబు
రాజిల్లం గొని గరుత్మంతుండు పన్నగంబులం బోలె మనమూకలం జీకాకుపఱచు
చున్నం గని శల్యానుజుండు కోపాటోపాతిశయంబునఁ బాండవాగ్రజపయిం గవిసి
శరవర్షంబు పరఁగించుటయు నతండును. 280

మ. అలుకం గార్ముకముఁ విదిర్చుచు మహోగ్రాకారుఁడై షట్చరం
బులు శల్యానుజుపై నిగిడ్చియు ఱుర౦బుల్ రెండు చేఁ బూని వా
ని లసత్కార్ముక మొంట నొంట సిడముఁ ఛేదించి వేఱొంటఁ గుం
డలగండస్థలమండితంబు శిరముఁ ఖండించె మొండెంబుగన్. 281

శా. ఆమద్రేశ్వరునగ్రసోదరుఁడు పుణ్యం బెల్లఁ జెల్లంగఁ బై
పైహార్దంబుననుండి క్రిందఁ బడు తేవఁ రక్తసిక్తాంగుఁ డై
భూమిం జేరె రథంబునుండి బలగంబుల్ సూచి హాహారవం
బామోఁ జేయుచు విచ్చి పాఱె రిపులోకానందమున్ గూర్చుచున్. 282

ఉ. వారల వెన్నడించి యదువర్యసహోదరుఁ డుగ్రమార్గణా
సారము పర్వఁ జేయుచు వెసం దఱుమం గృతనర్మ్మ డడ్డి మేల్
నారసములు నిగిడ్చి జతనం బొనరించుచు వృష్ణి వీరు ల

వ్వారలపోరు ఘోర మయి ప్రస్తుతి కెక్కఁగ నయ్యె నయ్యెడ. 283

శా. హార్దిక్యుం డపు డేచి నత్యకసుతుఁ హా పుట్ట బిట్టేయుచున్
నిర్దాక్షిణ్యము గా దశాంబకముల స్వేధించి రథ్యంబులఁ
మర్దించెం దిగతూపులఁ మఱియు విల్ మాయించె నొక్కమ్మునఁ
దుర్దాంతప్రతిభా ప్రభావనిధి యై దోర్దర్పముం జూపుచున్. 284

తే. అపుడు సాత్యకి యొఁడువి ల్లంది హృదిక,నందనుని వక్షమునఁ బది నారసములు
నాటి మేటిశరంబుల న్వానిరథము,రథ్యముల ద్రెంచి పార్ష్ణిసారథులఁ ద్రుంచె. 285

మ. విరథుం డై వివశత్వ మొంద నగునవ్వృష్ణిప్రవీరుం గృపుం
డరదంబం దిడికొంచుఁ గొంచ కని దవ్వై పోయె నవ్వీడునుఁ
ధరణిం గ్రమ్మినదుమ్మున న్మునిఁగి విత్రాసంబున న్మారొగం
బరుదేఁ బిక్కబలంబు సూపె నపు డేయం డాయఁ బోఁ కయ్యనిఁ. 286

వ. అంత నారజం బంతయు నొక్కింతలో రక్తప్రవాహంబునంజేసి యడంగుటయు
నీనందనుండు తనబలం బంతయుం గాందిశీకం బగుటయు ధృష్టద్యుమ్నాభిరక్షితం
బయినపరబలంబు ప్రబలి యుంటయుం గాంచి తా నొక్కరుండ పాండవులఁగండడంప
నుద్యమించి యుండె నంతహార్దిక్యుం డన్యరథం బెక్కి గౌతమనహితుండై పెచ్చుపె
ఱిగిన మచ్చరంబున ధర్మరాజుం దాఁకుదెంచి ప్రదరప్రకరంబులం బ్రయోగించిన
నతండును. 287

క. హృదికాత్మజు రథ్యంబులఁ బ్రదరంబులు నాలు గేసి వధియించి కృపుం
బదను గలషట్చరంబుల, నదమద మొనరించి మించె సమరక్రీడన్. 288

క. విరథుం డగుహార్దిక్యుని, గురుపుత్రుం డనికి వెలిగఁ గొనిపోయెఁ గృపుం
డురవడి మాఱొక్కని ధర్మజు, శరషట్కము పఱవఁ జేసి సమర మొనర్చెన్. 289

తే. సునిశితాష్టశిలీముఖస్యూతములుగ,నలిపి తనహయంబుల నొంప నలిగి ధర్మ
సుతుఁడు లయకాలరుద్రునిసొంపు దోఁప,గౌతమునితోడ డీకొని కల నొనర్చె. 290

వ అట్లు విజృంభించిన పాండవాగ్రజుం గాంచి పాంచాలసోమకప్రభద్రకబలంబులం గల
యోధు లాయోధనంబు సాలించి శంఖంబులు పూరించి సింహనాదంబులు గావించిరి
దేవతలు వృత్రాసురవధానంతరమున దేవేంద్రునిం బోలె మద్రవధానంతర మాధర్మ
రాజుం బ్రశంసించి రని చెప్పిన విని నైమిశారణ్యవాసు లవ్వలి వృత్తాంతంబు సెప్పు
మని సూతు నడిగుటయును. 291

ఆ శ్వా సా ం త ము.

ఉ, పుట్టినదెల్ల గిట్టు నొకపూటక కాక మఱొక్కపూటకే
నిట్టియెడం దిరం బనుచు నెంచుచు నీయెడ లీప్రపంచమా
మట్టినిఁ గట్టి యూయెలల నూఁగెద మంచుఁ దలంత్రు వెఱ్ఱు లీ
చెట్టతలంపు నామడికిఁ జేరఁగ నీకుము లోకరక్షకా. 292

క. భారతము వ్రాయుపనికై, ధారణి జన్మించినాఁడఁ దత్కార్యంబున్
భారంబు ముట్టఁ జేయుచుఁ గారుణ్యముతోడ నన్నుఁ గావుము దేవా. 293

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతం బయినశ్రీకృష్ణభారతంబునందు
శల్యపర్వంబునఁ బ్రథమాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీకృష్ణభారతము

శల్యపర్వము-ద్వితీయాశ్వాసము.



మంత్రమాతృకాదిమ
హామంత్రోపాసనాత్త మగుధీశక్తి
నీమీఁదఁ గృతు లొనర్చితి
నామీఁదం గరుణఁ జేయు న్యాయము దేవా. 1

—శల్యనిబంధువులు లోనగువారు ధర్మరాజుం జుట్టుముట్టుట—

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు మద్రరాజు నిధనంబు నొందుటయు వానిపదానుగు లేనూర్లరథంబులవారు బలంబునుండి పలాయనంబు నొందుటయుఁ బాండవులు గుమిగూడి శంఖభేరీపణవానకంబులు మొఱయించుటయుం గని సైంధవ దుర్యోధనుం డహార్యనిభం బగుమదేభంబు నారోహించి ఛత్ర చామరాదిరాజోపచారంబులు విరాజిల్ల నెల్లవారలం బోవల దిది క్షాత్రధర్మంబు గా దని యెలుఁ గెత్తి పిలుచుచు బలంబుల నేకమొత్తంబు చేసికొని బరవసంబు నేయుచు ధనుశ్శబ్దంబున నభ్రంబు నిండించుచు నజాతశత్రునిపయిం గవియుటయు నర్జునుండు శల్యప్రభృతులు నిహతు లగుటకు సంతసించుచు గాండీవంబు నారి సారించుచు రథధ్వానంబున దిక్కులు పిక్కటిల్ల నల్లనల్లం దలపడినం గని వృకోదర నకుల సహదేవ సాత్యకులును ద్రౌపదేయధృష్టద్యుమ్నశిఖండులును బాండవ పాంచాలసైన్యంబులతో ధర్మరాజరక్షోపరత్వంబునం బయికొని మహామకరప్రకరంబులు మకరాలయంబునుం బోలెఁ గలంచి మహావాతంబులు పాదపసంఘాతంబునుం బోలె నెగురం గొట్టిన నీసైన్యంబు దైన్యంబు నొంది యున్నంత మద్రవీరులు పురోవాతవిధూననంబున గంగాప్రవాహంబుకరణిం బొంగి యుధిష్ఠిరుం డొక్కడ వానితమ్ము లొక్కడ యని యుక్కుమిగిలి పలుకుచుం గవిసినంగని ధృష్టద్యుమ్నశై నేయద్రౌపదేయసాత్యకులు వారలం దాకి తేరుల భంజించియుఁ గేతనంబులుం జించియు ఐహానంబుల రాల్చియుఁ గైదువులం డుల్చియుఁ బెల్చ భీభత్సంబు గావించి నంతఁ గురువల్లభుఁడు బోధించుచున్నయనుగణింపక పోవుచున్నవారిం గని గాంధారవల్లభుం డల్లన నీకుమారుం దరియ వచ్చి యి ట్లనియె. 2

ఉ. రాజబిడౌజ! మద్రుల నశాతులు రాల్చుచునుండఁ జూచుచున్
రోఁజుచు నూరకుంటి తగునో సమయం బొనరింప లేదొ నేఁ
డాజి నొకండు వోరుకొన నందఱుఁ దోడ్పడ నొ నటించు నీ
వే జతనంబు సేయ విది యేటివిధం బన నాతఁ డిట్లనున్.

తే. వలదు వల దని వారించి పలుకుచున్న, నన్నుఁ గా దని మద్రకుల్ తెన్ను వట్టి
రట్టి వారికిఁ దోడ్పడ నగునె యనుచు, నూరకుంటి ననన్ వెండియును నతండు. 4

చ. అని మొన భర్త్యశాసనము నొదలఁ బూన రటించు జోదులం
గనలుచు నుంట రాజునకుఁ గా దిటు లొప్పరికింప నొప్పనే
జనవర! మద్ర కావలికి సాయ మొనర్తము లెమ్ము తజ్జయం
బును మనదే గదే యనుచు బోధనముం బొనరింప నాతఁడున్.

చ. అగు నిది లెన్నమాట యని యాశకునిన్ మది మెచ్చి సర్వసై
న్యగణపరీవృతుం డగుచు నట్టువ మాడుచు సింహనాదముం
దగ నొనరించి పాండవులదండుపయిం బడె నప్ప డెంతయే
మగఁటిమిఁ జూపుఁ డేఁ డుఁ డను మాటలు మాటికి నయ్యె నయ్యెడన్.

సీ అంత మధ్యమగుల్మ మంది పాండవసైన్యకులు పోరుకొనిరి చేతులను గలిపి
తుములమై యుద్ధంబు తోఁచె నొక్కింతలోఁ, దెగిన తేరులును దొఱఁగినకరులు
మడిసినగుట్టము లిడిసినసిడములు, పడినకాల్వురు దెగి పడినతలలు
మొండెంబులును దుండె తుండెంబు లయినకాల్, సేతులు ప్రోవైనహేతిగములు

తే. గలిగి కర్తవ్యపునేల యిచ్చలనఁ బీర్కుఁ, బెంటమై కాన నయ్యె నవ్వెంటఁ బడిన
మద్రకులు పుణ్యముఁ బొయిన మహిమనిఁ బడెడు, సిద్ధజను లట్లు పడి రేమి చెప్ప నధిప.

వ. ఇవ్విధంబున వితథప్రయత్నులైనమన వారిం జూచి పాండవసైనికులు సింహనాదం
బులును శంఖనాదంబులును జ్యాతలనాదంబులును గ్రాలఁ గోలుతల సేయుటయు
నోహాటించి దుర్యోధనబలం బెల్లఁ జెల్లాచెదరయ్యె నయ్యెడ.

సీ. మున్నీటిమధ్యమున న్నావ యవిసిపో, నట్టిట్టు లయినబేహారు లట్లు
సింహార్దితంబు లై చేవ యింతయు లేక, మినువంకఁ జూచెడుమృగము లట్లు
గుమ్మలాడుచునుండఁ గొమ్ములు విఱుగుడు, బమ్మశిల్లిన మహాపోకుమ్ము లట్లు
వింతగా దంతంబు లింతింత లై పోవఁ, దబ్బిబ్బు లాడెడుదంతు లట్లు

తే. నీబలంబులు నీసుతుల్ నీదుహితులు, సైన్యపతి మద్రపతి యట్లు జమునిఁ గొల్వఁ.
బోవ ది క్కింతయును లేక చేవ దక్కి, భయముగదిరినమనులతో బశులువడిరి. 9

ఆ. కురుపితామహుండు గురుఁడును గర్ణుండు, పడినయప్పు డైన భయముకన్న
నధికభయముగలుగ నస్మజ్జనం బాశ, విడిరి మద్ర్పభుఁడు పడినయంత. 10

వ. అప్పుడు మనబలంబులుఁదలి జనంబులు. 11

క. కొందఱు గజముల నెక్కి-యుఁ, గొందఱు తురగముల నెక్కి- కొందఱు రథముల్
కొందఱు గాల్నడ వడిగా, నందఱుఁ బఱవంగఁ జొచ్చి రాసమయమునన్. 12

తే. బాణపాతంబునంజేసి ప్రాణభయము, గదుర గా ద్విషహస్రముల్ కిరులు మరలి
కరము గీపెట్టుచును బాఱఁ గలను విడిచి, మావటీఁడుల గణియింపఁ బోవ కపుడు. 13

వ ఇట్లు పరాజితు లై పాఱునీవారిం జూచి పాంచాలపాండవజనంబులు శంఖంబులు పూరించి సింహనాదంబులు గావించి సంతసించుచు వాఁడిలో వారు. 14

ఉ. నేఁడు గదా యుధిష్ఠిరుఁ డనింద్యచరిత్రుఁడు శత్రుసంతతిన్
బోడిమి దూలపుచ్చి ధరఁ బొందెడువాఁ డగు నింక రాజరా
జోడి సిరుల్ సెడంగఁ దెగ నుండెను నాధృతరాష్ట్ర పుత్రులల్
వీడఁగ వించు దుఃఖమున విహ్వలుఁ డై పడు గిల్బిసంబునన్. 15

వ. మఱియు నాధృతరాష్ట్రుండు. 16

సీ విదురవాక్యంబులు వినక నేనే పాండుసుతులకు గడంగినఖలుఁడ ననుచుఁ
దెలియక కౌంతేయు లలఁతులు భీష్మాదులకు నోడుదు రని తలఁచితి ననుచు
నంధికై వచ్చినశౌరిమాహాత్మ్యమును, దెలియనివాఁడ నై తెగితి ననుచు
నర్జునాస్త్రంబు లింతలా భుజబలమింతయూ కటకట వెట్టి నైతి ననుచుఁ

తే. బిలువనుం బోక లేకుండఁ బిలుకు మాల్చెసుతశతభీముఁడెంతటిశూరుఁడనుచు.
గొసర కోడ్చెడు శోకంబు కొనలుసాగఁ, దనదుగతికిఁ బశ్చాత్తాపపడ్డు డగుచు.

వ. మఱియు దేవతలకు నజేయుం డగునీమ్రగ్రరాజు జాఱుపుట ధర్మరాజునకుం జెల్లెఁ గాని యెయ్యింట్లకుం జెల్లునే? దుశ్శాసనవధంబున భీమసేనుండు చేసినచేత లాతివాని కలవియే నారాయణగోపాలురణోడం గూడ సంశప్తకులం బరిమార్చుట కాలకేయనివాతకవచాంతకుం డగునర్జునునకుం దగుఁ గాని యేవారికిం దగునిట్టిసాహసంబు బరిమార్చి నకులసహదేవులును బ్రశంసకు నెక్కుదురు. మఱియు శైనేయద్రౌపదేయధృష్టద్యుమ్నశిఖండి లక్షింపరాక్రమంబునం బ్రవర్తించి రితరకునుం దేవదేవుం డగువాసుదేవుం డెల్లవేళ లనుగుడ నై యుండఁ బాండవులకు విజయం బేల కాకుండెడిని. భీష్మద్రోణకర్ణశల్యసుయోధనాదుల దొట్టి జెట్టినుగలం గిట్టించు టేమిధర్మము కావునఁ ధర్మనిరతుం డైనధర్మజున కెట్టికీడునుం గాఁ బోవ దని తమలోఁ దారు నం

భాషించుకొనుచుఁ బ్రభగ్నం బైనసైన్యంబు గెన్నుఁ దన్ని నడచిరి. ధనంజయుం డును రథానీకంబు నటిమి తటిమె. నకులసహదేవసాత్యకులు శకునిం దాఁకి రయ్య వసరంబున దుర్యోధనుండు భీమసేనభయార్దితు లై పాఱుచున్ననిజయోధులం గాంచి సారథిం బిలిచి యి ట్లనియె. 18

ఉ. చాప మలాతచక్రగతిఁ జంక్రమణం బొనరింప నర్జునుం
డోపున నన్నుఁ గా దనుచు నెల్లచమూపతులు న్వెలార్చు నీ
వోపి శతాంగముం బిటిది కొయ్యనఁ బోవఁగ నిమ్ము పాగునిఁ
గాపటుబాణపంక్తులఁ బ్రగల్భునిఁ గా నొనరింతు వింతగన్. 19

క. అదె పాంసుపటల మెగయుఁ, బొదివి యటం బొమ్ము మనము పోయిన మాఁకల్
పదిలపడి మరల మారొ్క-ను, గదనంబున కనిన నట్లు గావించుటయున్. 20

వ. ఇట్లు చని దుర్యోధనుండు ధైర్యశౌర్యంబులు చూపుచున్నంత రథాశ్వగజహీను లగునిరువదియొక్క-వేలపదాతు లొక్క-మొగి మొనకట్టి నీపట్టికిం బాసటయై రంత బకాంతకుండును ధృష్టద్యుమ్నుండును వారి మాటుకొనినం బోరు ఘోరం బయ్యె నయ్యెడ. 21

మ. మనయోధుల్ యశముం దలంచుకొని భీమప్రక్రియ భీమసే
నునినానావిధమార్గణంబులు నడి నొ్నప్పించుచుం గప్పి వే
ర్మిని దొప్పొందుచు మాటుకో బలియుఁ డామేల్చేయి మైనాగమో
యన వింతేని చలింప కాగ్రహము నేత్రాంతంబుఁ గ్రక్కు-చున్. 22

చ. అరదము డిగ్గి డిగ్గున మహాగద నైకొని దండపాణి నా
బరఁగుచు విక్రమించి తనపైఁ బడవచ్చినయిర్వదొం బదిం
గుర మడియింప వారు ధరకుం గయిసేతకు నై మహోగ్రతం
బొరసి గుకర్ణికారములపోలిక నొప్పిరి కుప్పతిప్పలై. 23

— ♦ సుయోధనుండు విజృంభించి భీమసేనుని జయించుట ♦ —

వ. ఇట్లు నానాదేశాధిపులు నైనయేకవింశతిసహస్రసంఖ్యాధులును బెనుమంద గుంపుతప్పి జపురోగము లగుపాండవసేనలు వెక్క-ం డ్రుక్కు-మిగిలి దుర్యోధనునిపై నడరుటయు నయ్యేకవీరుండు పొరుషాతిరేకంబునఁ బారావారంబుం జెలియలికట్టవోలె వారి నెల్లఁ బాఱి మహాద్భుతక్రమంబునం బోరుచుం బల్లుచుమనవాఁడు చేయి వీచి పిలిచి
యు ట్లనియె, 24

ఉ. మిత్తికి డాగికొంద మని మీతలఁ పైనది యేమొ పాటి మీ
రిత్తఱిఁ బర్వతంబులకు నేగిన నెచ్చటి కేగిన న్నిమ్మ
మొత్తెడు వెంట నంటి యది పోలనికార్యము మళ్ళఁ డిందఱుఁ
హస్తికొనంగ శాత్రవబలాళి జయింపఁగ సాధ్య మయ్యెడిన్. 25

క. అలసిరి కృష్ణార్జును ల్బల మల్పం బయ్యె మనము బాహాబలముం
గలిగికొని కలిసి పోరిన, సులభము గా విజయ మందఁ జొప్పడు నాఁడిన్. 26

తే. వితిగి పఱచినమిముఁ జూచి వెన్నుఁ దన్ని, చంప కుండరు పాండవుల్ సంగరమునఁ
జావు శ్రేయము క్షత్రియజాతి కింత,కన్న శ్రేయము వే ఱొండు గాన రాదు. 27

ఉ. క్షత్రియుఁ డైనవాఁ డితరసంగతిఁ జచ్చుటకంటె సంగర
క్షేత్రమునందుఁ జచ్చు టది శ్రేష్ఠతరం బగుధర్మ మంచునన్
సత్రము లాచరించినద్విజన్ములు పొందెడునూర్ధ్వలోకముల్
క్షత్రియజాతికిం గలుగు సర్వసుఖంబులు నొందఁ గల్గెడున్. 28

తే. కాన మీరు కులాగత మైనధర్మమును ద్యజింపక మగఁటిమిఁ బూని మరలు
కొండుజయ మొండెఁజా వొండెఁగొనఁ డలంచియాల మొనరింపుఁడిపుడుభూపాలురార.

వ. అని పలికినపలుకు లాలకించి పరాఙ్ముఖు లైనరాజు లెల్లరును మరలి మొగ్గరంబు
ఁదీర్చి పాండవవ్యూహాంబుం బ్రతిఘటించి రపుడు పాండవమధ్యముఁడు గాండీవంబు
మ్రోఁగించుకొనుచుఁ బఱుఁగవయ సకులసహాదేవులును సాత్యకియు సాబలుం
డాఁకి భీకరయుద్ధంబు గావించి రాసమయంబున న్లేచ్ఛగణాధిపుం డగుసాళ్వుండు
రోషసంరభసమున్ద్రిక్కుఁ డై పర్వతోపమంబు నైరావణాఖ్యం బగునత్యుత్తమమత్త
మాతంగంబుపై నధిష్ఠించి పూర్వశిఖరిశిఖరాధిష్ఠితుం డయినబాలభాస్కరుం గ్రేణి
సేయుచుఁ బొండవానీకంబుపయిం గవియ గజరాజంబు గొల్పుకొనుచు వచ్చి మ
హేంద్రవజ్రోపమంబు లగుమహాటోపంబుల నేపు సూపుచు నెందుఁ జూచినం దానయై
సహస్రప్రకారంబులం బ్రవర్తిల్లె నంత శత్రుసైన్యంబు భైన్యంబు నొంది వానిశస్త్ర
స్త్రంబులకును మత్తేభసమ్మర్దంబునకును దాళఁ జాలక విఱిగి పఱవం జొచ్చె నీబ
లంబున శంఖారవంబులు హెచ్చె నచ్చట ధృష్టద్యుమ్నుం డుత్కృష్టశౌర్యద్యు
మ్నుం డై మహామ్నంబున నద్దంతీంద్రంబు నెదిరించి. 30

—• ధృష్టద్యుమ్ననిచే సాళ్వుండు చెడుట. •—

మ. జ్వలనజ్వాలము లట్లు మండునిశితప్రక్ష్వేడనంబు ల్వడిం
గలఁడై మూఁడును నేడు కుంభశతమున్ గాఁడంగ బిట్టేయ న

కక్కలభం బెంతయు నొచ్చి హే చ్చుడిగి ఘీంకారంబు దీనారవ
స్ఖలితం బై పొడమ బరాజ్ముఖము గ్లాం బాఱె. బో రీఁగుచున్. 31

తే. సాళ్వుఁడును దానిఁ దోత్రాంకుశప్రహార,ములను వేధించి మరలించి కొలిపె ద్రుపద
పుత్రునరదంబుపైఁ బడి పొడ వడంప, నదియుఁ బఱతెంచె నతనిపై నతిరయమున,

మ. సరగ న్వచ్చెడుసామజంబుఁ గని ధృష్టద్యుమ్నుఁ డుద్యద్భయ
త్వరితాత్ముం డయి దాఁటె ధాత్రికి గదాదండంబుఁ గైకొంచు న
ద్వీరదేంద్రంబు సవీతిసూతముగ నత్తే రెత్తి హస్తంబునఁ
ధరతో వ్రేసిన వ్రేటుతో నదియుఁ జూర్ణం బయ్యెఁ దూర్ణంబుగన్. 33

సీ. అట్లు చేసినకరి నరసి భీమశిఖండి,సాత్యకు లరుదెంచి సరభసమున
శరపరంపర లేసి సామజవేగంబు, నాఁగిన నాఁగ కయ్యది మదించి
మంథాద్రి యనఁ జమూమధ్యంబునఁ బరిభ్రమించె నాసంచున మించి సాళ్వు
డర్కుఁ డంశువులు నా నాశుగజాలంబు, పరఁగించి పాఱించె బలఁగ మపుడు

తే. దండపాణి యనఁ గదాదండమునను, భార్షతుఁడు భుజాబలము పేర్పడఁగ నడరి
కుంభికుంభస్థలంబుపైఁ గొట్టుఁడు నది, నెత్రు గ్రక్కుచు నార్చుచు నేలఁ గూలె. 34

ఉ. కూలెడువేళ నీకొడుకు కుయ్యిడ నెయ్యెడ నార్తనాద మా
భీలముగా సెలంగ శినివీరుఁడు ధీరుఁడు సాళ్వశీర్షమున్
వాలికతూపునం దునిమె వాఁడు గజేంద్రముతోడ భూమికిన్
వ్రాలెఁ బవిప్రభిన్న మగుపర్వతశృంగముభంగి పర్వఁగన్. 35

వ. ఇట్లు సాళ్వుండుఁ దెగినంత మహావాతంబున మహీరుహంబు లట్లు నీబలం బెల్ల
నల్లకల్లోలం బగుచుండఁ గృతవర్ముండు గండుమిగిలి దండు నిలువరించి సింహనాద
పురస్సరంబుగా నరిసైన్యంబు నతిమి తతిమె నయ్యవసరంబున సత్యకాత్మజుండు
సంరంభించి సాయకసప్తకంబున సత్యకీర్తి యనువాని సమవర్తిపురంబునకుం బుచ్చి
కృతవర్మపయి నడరి శరాసారంబు వరఁగించుటయు నతండును జండకాండంబులు
తండోపతండంబులుగ నింగియు నేలయు నిండ నేయుచు ని నేయుచుండ నయ్యిరు
వురకు నారాచవత్సదంతభల్లప్రదరాదులం జేసి ఘోరయుద్ధంబు సిద్ధం బయ్యె నంత
గొంతవడికి హృదికాత్మజుండు. 36

—♦ సాత్యకి కృతవర్మను మూర్ఛితుం జేయుట. ♦—

ఉ. నాలుగువాలుతూపులను నాల్గుహయంబులఁ జావ నేసినం
గోలుమసంగుకోపమునకుం గుదురై సిడి సూపినసింగ మట్లు పాం

చాలబలాన్వితుం డయినసత్యకసూనుఁడు వానిమేనిపైఁ
గీలుకొనంగ నేసె ననికీలితబాణచతుష్టయద్వయిన్. 37

తే. అంతఁ గృతవర్మ మూఁడుశితాశుగముల, సత్యకాత్మజు నొప్పించి చాప మొక్కఁ
తూపునం ద్రుంచుటయు నతం డేపుమీఱి,చాప మొండొక్కఁ డంది సజ్యంబు చేసి.

తే. పదిశరంబుల నొకపరిఁ బట్టి హృదిక,సుతునిధనువు ధ్వజంబును సూతు ననశ్వ
ములను ద్రుంచుటయును క్రోధమున నతండు, వాసిపై నేసె శూలముం బూని కడఁక.

ఉ. మండుచు వచ్చుశూలమును మార్గమునఁ శతధా సహస్రధా
ఖండము లై పడన్ నలిసి కందొవఁ గెంపు జనింప భల్ల మొ
క్కండు నిగిడ్చి సాత్వతుఁ డొహో యని మెచ్చుగ వృష్ణివీరులిఁ
గుండెలమీఁద మోదెఁ గురుకుంజరు లందఱు డిందు వందఁగన్. 40

ఆ. దాన రథమునుండి ధరణిపైఁ బడియున్న,వాని నరసి కృపుఁడు వడిగ వచ్చి
తనరథంబునందుఁ గొని నిర్గమించె నెల్లరు గనుంగొనంగ మురముఁ దొలఁగి. 41

వ. ఇట్లు కృతవర్మంబు విరథుండై పోవుటయు మనబలం బెల్ల నల్లకల్లడం పడి పలాయ
మానం బయ్యె నయ్యెడ దుర్యోధనుం డొక్కరుం డుక్కుమిగిలి పాండుపాంచాల
సోమకసృంజయకేకయానీకంబులం దాఁకి ధృష్టద్యుమ్నశిఖండిద్రౌపదేయప్రభృతి
మహారథుల నెల్ల నిలువరించి యజ్ఞమధ్యంబున మంత్రపూతం బైనమహాగ్ని
మాడ్కి నిరుపమానతేజోవిభ్రాజితుం డై చూపట్టె నట్టియెడ రథాంతరం బధిష్ఠించి
వచ్చి కృతవర్మ తోడుసూపె నంత. 42

—• దుర్యోధనుండు పాండవయోధులతో ఘోరయుద్ధంబు చేయుట •—

మ. మనదుర్యోధనుఁ డట్లు మార్కొని మదిఁ మాత్సర్య మెచ్చ న్మహా
ధనువుం గైకొని శింజినీధ్వని దిగంతవ్యాప్తి గా మ్రోయ ను
గ్రనిశాతాశుగసంతతుల్ పఱపుచుం గొంతేయసైన్యాళి నె
ల్ల నివే పాంతరమంద ముంచె నృపు లొల్లం బోయి భీతిల్లఁగన్. 43

ఉ. లే దపు డాస్యపాలనసులిప్తశరాహతిపాలు గాని పై
వేదనఁ బొందనట్టిదయి విడ్వఁడి పోయినప్రాణి యొక్కఁ డీ
నాదివసావసానమునయం దరిసైన్యమునఁ రథాశ్వనా
గాదులు నూఁచమై పడియె నాహవగహ్వరి యెల్లఁ గప్పుచున్. 44

ఆ. తీవ్రహస్తుఁ డగుచు తీక్ష్ణతలం బంతయు, విశిఖమధ్యము గాఁగఁ బెనఁగుమనసు
దుర్యోధనునకుఁ జాలి ధుర్యుఁ డొక్కఁ డిరువాఁగునందు భీఁకు నాఁగనొప్పె. 45

చ. పరుల కజయ్యుఁ డై నృపుఁ డవక్రపరాక్రమ మేర్పడంగ సం
గర మొనరించుచుం బ్రబలి కాండశతంబునఁ బాండవాగ్రజున్
నరశరసస్థితిం బవననందను సాయకసప్తకంబునన్
హరుసముతోడఁ బోరుకొనునాసహదేవునిఁ జెండి వెండియున్. 46

తే. నలువదియు నాల్గు తూపుల నకులు నేడు,శరములం భార్షతుని నేడు సాయకముల
ద్రౌపదేయుల మూఁట సాత్వతుని నొంచి,భల్లమున నొంట సహదేవు విల్లు విఱిచె.

సీ. ధను వొండు గొని మాద్రితనయుండు రారాజు, నెదిరించి పదికోల లేసె నలుక
నకులుండు తొమ్మిది నారసంబులు సుయో,ధనునిపై నిగిడించి తడయ కార్చె
వాల మ్మొకఁడు దీసి వైచె సాత్యకి పాఁడు,పౌత్రు లేసిరి త్రిసప్తిశరములు
చోవంచములుకులు సంధించె ధర్మజుం, డెనుబదితూపుల నేసె భీముఁ

తే. డిందఱును నిట్లు మార్కొని క్రందుకయ్య,మొనరుచుచునున్న నించుకయును జలింప
కవనిపతి లాఘవమును సౌష్ఠవము మెఱయ, మేలు చేయుగఁ బెరఁగె మే ల్మేలనంగ.

క. తెఱఁగొన మనసైనికు ల,త్తెఱపిని గవియంగ వచ్చి తెగువ రణంబుం
బఱపిరి ప్రావృడ్డినములఁ, దఱు చగువార్ధిస్వనంబుఁ దగి స్వన మయ్యెన్. 49

ఉ. అప్పుడు ద్రోణనందనుఁ డహంకృతి మీఱఁగ భీముఁ దాఁకి పే
రొప్పఁగ బెక్కుబాణముల నుక్కడఁగం బరఁగింప లోంగ కా
చోప్పన బాణముల్ వఱపి శూరతఁ జూపె వృకోదరుండు నే
డెప్పఁగఁ జాల గుండె లవిసెం జుమి వారల వింటిమ్రోతలన్. 50

మత్త. నీమఱంది యుధిష్ఠిరుం గొని నిర్దయం బ్రహరించి సం
గ్రామముం బొనరించుచున్ వడి వ్రాల్చి వానిహయంబులన్
భూమి దద్దిఱి నార్చె వేర్చిన పోమిడిన్ సహదేవుఁ డా
భూమిపుం దనతేరిపై గొని పోయె నాఁటికి దవ్వుగన్. 51

తే. ఒండుతే రెక్కి ధర్మజుం డొయ్య వచ్చి, సొబలునిఁ దొమ్మిదియు నైదు సాయకముల
నొంచి సింహనాదంబు గావించె నపుడు, సైరమై చూడఁ గా నోపె వారిపోరు.

క. శకునికొమారుఁ డులూకుఁడు, నకులుఁడును విక్రమంబునం దాఁకి శర
ప్రకరముల ముంచి కొంచుం, బ్రకటగతిం బోరి రమరవర్యులు మెచ్చన్. 53

సీ. కృతవర్మయును సాత్యకియును బెనంగిరి, బలివాసవులయట్లు బరవసమున
దుర్యోధనుఁడు విలు ద్రుంచి ధృష్టద్యుమ్ను, నిశితశరంబులు నిగుడఁ జేసె
నతఁ డొండుకోదండ మంది కడఁగిన న,క్కజ మయ్యె నాపోరు కరులకు బలె

ద్రౌపదేయులు గృపుఁ దాఁకి బాలిశు నింద్రియములట్లు కలఁచి కయ్యముఁ బూనఁ జ్చి
తే. రప్పు డిరుపాఁగునం గలయట్టిబిరుదు,మగలు ద్వంద్వముులై తమ కగుతెఱఁగున
సంకులంబుగ సమరంబు నలిపి రది ము, హోద్భుతంబును నాభీల మయ్యె నధిప. 54

మ. అసిధారాహతి నుద్గతం బగురజం బశ్వాదినంఘట్టన
ప్రసరద్ధూళి రథాంగసంచలననిర్యద్రేణుప్రుం బత్తిపా
దనముద్భూతపరాగముం గలిసి వాతప్రోత్థితం బై వడిఁ
దెనలం గప్పుచు నుప్పరంబుఁ జని దీప్తి న్మాపె మాపో యనఁ. 55

ఆ. వెదురుటడవి గాలునదనున నగునట్టు, లులివు గా శిరంబు లిలఁ బడంగఁ
బొడముసెత్రు రజముపొడ వడంగించినఁ, గన్నుఁగవకుఁ దెలివి గాన నయ్యె. 56

ఆ. అరుల కోహటించి మరలినదొరలను, గూర్చుకొనుచు నీదుకొడుకు కడఁక
ననిఁ బానర్చుచుండు నయ్యవసరమునఁ, బొండవాగ్రజుండు గంటుమిగిలి. 57

క. మూఁడమ్ముల శారద్వతు, గాఁడం గా నేసి నాల్గుకాండంబులఁ జె
డాడెఁ గృతవర్మహయములు, వేడుకకుం బోలె నొక్కవ్రేల్మిడి లోనఁ. 58

క. విరథుని హార్దిక్యునిఁ దన, యరదముపైఁ బెట్టుకొనుచు నతిరయమున నా
గురుసుతుఁడు దొలఁచెఁ గృపుఁ డ, ద్దొర నేసెన్ రెండుతొమ్మిదుల బాణములన్. 59

చ. కనుఁగొని కంట మంట లెసఁగఁ భవదగ్రసుతుండు ధర్మనం
దనుపయి నేడునూ ర్లగురథంబులవారినిఁ గొల్వ వా రన
ల్పనిశితసాయకంబులను బైకొని తేకువఁ జుట్టుముట్టి నె
ట్టన నృపతిఁ ముసుంగిడి రెడఁ జడదంబులు భాస్కరుం బలెఁ. 60

ఆ. అట్లు వారిశరసహస్రంబులం గప్పు,వడినధర్మసుతునిమెడ రెఱింగి
వడి శిఖండిముఖ్యు లడరి రథాళితో,నరుగుదెంచి కవిసి రాహవమున. 61

క. యమరాష్ట్రీవివర్ధనమై, యమితం బగునమర మయ్యె నయ్యెడ వారల్
సమయించి రొక్కపెట్టున, యమరులు మెచ్చంగ నారథావళి నెల్లఁ. 62

ఉ. ఆతతి నెన్నఁడు న్వినని యట్టిసుదారుణయుద్ధ మొప్పఁ జో
భూతలమందు వ్యోమమునఁ బుట్టెను బెట్టిద మైనవై మహో
త్పాపము లెన్ని యేనియును దాని కొకింతయుఁ గొంక నట్టిరై
భీతతి పోరి రాదొరలు బీరము గూరఁగ స్వర్గకాము లై. 63

వ. అయ్యవసరంబున సౌబలుండు మనసైనికులం బిలిచి మీ రెల్లరు నగ్రభాగంబున
నుండి పాండవబలంబున నటుముం డేను బశ్చాద్భాగమం దటిమెద ననిన నొఁ

గాత మని మనమద్ర యోధులు కిలకిలారవంబు లెసంగ సంగ్రామంబునకుం గడంగి శత్రుశరపీడితు లై మరల బరాఙ్ముఖంబు వెట్టినంత నింతలోఁ గొంత బరవసంబుఁ బాసంగించుచు గాంధారధారణీశ్వరుండు వెండియుం జీవీచి పిలుచుచు నిట్లనియె

—శకుని పాండవసైన్యములో మహాయుద్ధము చేయుట.—

ఉ. పాతెన రేల ధర్మమును బాయఁగఁ బెట్టి విరాట్సుతార ! మీ
రాఱడి వోక క్రమ్మఱుఁ డవాంకృతి మీఱఁగ శత్రుసైన్యముఁ
మూఱుకొనుండు నే నివల మారొక్కని పేర్చెద నంచు మించి నూ
ర్నూఱులగుట్టములో గలుగ నూఁకిచిన ట్లొనరించె వైరుల. 65

వ. అట్లు భగ్నం బైననిజబలంబుం గని యుధిష్ఠిరుండు నహదేవుం బిలిచి యి ట్లనియె.

తే. వీఁడె సుబలాత్మజుఁడు నేన వెన్నఁదన్ని, నుఱుచుచున్నాఁడు చూ తె నీవఱిముఱి విడి
ద్రౌపదీయులతోఁ బోయి దాయ యైన, వాని నెదిరించి గెలుము చేవాఁడి మెఱయ.

వ. నీ నిదె నీవెంట నేమహాబలురయేనుగులును నైనవేలతురగంబులును మూఁపువేల కాలుబంట్లనుం బుచ్చుచుంటి ననిన నతం డవ్విధంబునం జని సౌబలానీకంబుపయిం గవిసి బాణవర్షంబు గురియించుచుండె నతనిరాహుత్తులును మొత్తంబు లై శత్రుసైన్యం బులపయిం బడి కడిమిం జూపుటయు నప్పు డిరువాఁగుబలంబులకును గదాప్రాసతో మరకుంతాద్యాయుధంబులంజేసి మహాయుద్ధంబు సిద్ధం బయ్యె నయ్యెడ. 68

సీ. శూరబాహువిసృష్టఘోరశక్తులు నేల, జ్యోతిర్గణము గూలు భాతి నొప్పె
విమలయష్టిప్రాసవితతి వియత్తల, మున శలభంబులపోల్కి నాడెఁ
గరవాలశూలాదికమహాద్యుతులు నింగి, విద్యుల్లతలు వోలె వెలుఁగ నయ్యె
సంతతాశుగపాతసంజాతశబ్దముల్, పిడుగులు పడునట్లు భీతిఁ గొలిపెఁ

తే. దలలు నట్టలు నాసార మొలయుపగిది, నయ్యె రక్తప్రవాహ మయ్యవనిఁ బాఱె
రావుతుల కందుఁ దలమున్క లై వెలువడ, వలను గాకుండె నమ్మహాశలభమందు.

సీ. ఏటూడి రావుతు లేకమై పడి మల్లు, లట్లు పెనంగి రిట్టట్లు వడుచుఁ
దుండముల్ చుట్టి వేదండంబు లొండొండ, నడగొండ లట్లాడె నట్టువంబు
నరులు ముష్టాముష్టి నడపి కేశాకేశి, గాఁ గట్టుకొని పోరి రీగకుండఁ
గరి కరియును గాఁక కరితోడ హయమును, హయముతోఁ గరియు నై యనిఁ బొనర్చె

తే. ని ట్లాకమహాభూర్తమాత్ర మొనరఁ గా, ఘోరరూపమై యొప్పె సంగ్రామ మేపు మీఱి
ఛిన్నభుజశీర్షములఁ జేసి ఛిన్నతలంబు, కీర్ణమై నెత్రువాకనాఁ గీర్తి కెక్కె. 70

వ. ఆసంకులసమరంబున సౌబలుం డోహాటించి హతశేషం బగుపట్టసహస్రాశ్వికదళంబు
తో మొనఁ దిరుగుటయుఁ బాండవబలంబు రుధిరసముక్షితంబును శ్రాంతంబు నయ్యె
జీవితాశం ద్యజించి కయ్యంబునకుఁ గట్టాయితం బై రథంబు రథంబును గుట్టంబు
గుట్టంబును ద్విరదంబు ద్విరదంబునుం బోరకొనునట్లు కట్టడిం జేసికొని సుబలాత్మ
జునిబలంబు వెండియు రాకుండ దని ప్రతీక్షించుచుండునంత ద్రౌపదీపుత్రులు నిజ
గజానీకంబుతో ధృష్టద్యుమ్నుండును దరియ నేగిరి సహదేవుండును రజోమేఘంబున
మిన్ను మన్నుం గానఁ బడకున్నయప్పుడు తా నేకాకియై యుధిష్ఠిరునిపరిసరంబు
నకుం జనియె నట్టినమయంబున సౌబలుండు నెండియుం గడంగి పార్శ్వంబునుండి
పార్వతవాహినిపయిం గవియుటయు నుభయసైనికులు మాంసలోలుపంబు లగుశ్యేనం
బులచందంబున నహమహమికం బొదివిరోయి కోపంబు రూపంబుఁ గొన్నకైవడిం
బొదలి యన్నలు దమ్ములు దండ్రులు గొడుకు లని చూడక వేఱుకకుం బోలెఁ గో
లుమసంగి నానావిధాస్త్రశస్త్రంబులం బోరునప్పు డుప్పరంబునుండి తాళఫలంబులు
వడునట్లు పడినశిరంబులయు శరీరంబులయు శబ్దంబులును బక్కెరలనుండి పట్టి పడ
నెట్టినం బుట్టినశబ్దంబులును నిక్కృత్తపాదంబులై నేలం గూలువారువంబులశబ్దంబులు
ను శక్త్యాద్యాయుధంబు లొండొంటిం దాఁకి విఱిగినశబ్దంబులును నరతురగాస్థికపా
లంబులు పగులునెడం బుడమినశబ్దంబులును నొక్కటి యై పిక్కటిల్లి దిక్కులవియం
దేయుటయు నీసైనికులు నీరువట్టున వారువంబు లలయుటంజేసియు రుధిరగంధం బుద
గ్రంబై సహింపఁ దలంబు గాకుండుటయు నెండవేడిమి పోడిమిం దూలించుటంజేసి
యుఁ గాయమ్ములందలిగాయమ్ములామంట లెగయుటంజేసియు విచేతసులు గాన నెది
రిం దమ్మెంగ కెదురుపడినవారిం బొరిపుచ్చుచుం జచ్చియుం జావనిమచ్చున సై
కాకకంకగృధ్రశృగాలవృకాదిమోదావహం బగునయ్యాహవంబునఁ దెగినపెరవాని
తల కేశంబులంబట్టి యీడునట్లును నెత్తుట నత్తమిల్లినకరవాలంబులఁ గరంబుల
నెత్తి పఱచుకబంధంబులును రెండురెండుచేతుల నొండొకరిం గట్టుకొని బిట్టుకూలు
మొండెంబులును నిండుకొన జెండువడి పెనంగలాడుచుండ నల్పావశిష్టతురంగసైన్యం
బుతో సౌబలుండు కాందిశీకుం డయ్యుకు బ్రవిదారణాంతంబుగోరి కెన్నుదన్నిన
పాండవచతురంగబలంబులఁ జలంబున నెదిర్చి తదీయశరపాతంబునఁ బరిక్షీణబలుం
డై మివిలినసప్తశతసాదులు దన్నంటి రాఁ దప్పించుకొని పోయి నీకుఁ బగారునిబలంగం
బునఁ జొచ్చి యచ్చటిరాజులం గాంచి యిట్లనియె. 71

—శకుని దుర్యోధనునికడకు వచ్చి తనపరాక్రమం బభివర్ణించుకొనుట.—

క. కురురా జెందున్నాఁ డో, నరయంగా వలయుఁ జెప్పఁ డనుటయు వా రా
పరమార్థుఁ డయినశకునిం, బరికించి వచించి రిట్లు ప్రత్యయ మెనఁగన్. 72

ఉ. అల్లతఁడే సుయోధనమహారథుఁ డారథబృందమధ్యమం
దుల్లసదారవం బులుమునొ జెసంగుచు నున్నచోట శో
భిల్లుచునున్నవాఁడు శశిబింబసమప్రభ మైనవాని పే
రెల్లి వెలుంగుచుండె నట కేగినఁ జూతువు గాత మాతనిన్. 73

వ. అనిన నతం డతిరయంబున రథానీకపరివృతుం డై యున్ననీకొడుకుపాలికిం జని త
న్నుఁ గృతకృత్యునిఁ గా నెన్నుకొనుచు నీవారి నందఱ నానందంబునం దేల్చువాఁ
డై యిట్లనియె. 74

క. పడి సే గుట్టపుదడములఁ, మడియించితి నీవు రథికమండిలి నెల్లన్
మడియింపు మాజిఁ బ్రాణము, లడఁచినఁ బొండవుల గెల్చు టరిది సఖేంద్రా! 75

క. అరదములు దెగినపదపడి, ద్విరదంబులు గాలుబంట్లు దెగినన యనుమున్
గురువిభుఁడు సంతసించుచు, నరదంబులతోడ నరిగె నార్పు లెసంగన్. 76

వ. ఇట్లురవడించి శరాసారంబు నిగిడించుచు సమాపించుసుయోధనసేనాసందోహమం
జూచి సవ్యసాచి సముత్సాహదోహలి యై దేవకీనందనుం బిలిచి యిట్లనియె. 77

చ. అరిబల మేగుదెంచెడి మహాహవముం బొనరించునిచ్చమై
మురహర! తేరి నద్దెసకుఁ బోవఁగ నిమ్ము శితాశుగమ్ములం
గరమరు దంది నీవు ననుఁ గాఁగిటఁ జేర్చెదునట్లు వేర్చి యి
ట్టరనిమిషసంబునం దొరల నందఱఁ జిందఱ సేసి పుచ్చెదన్. 78

వ. అని మఱియును. 79

—కృష్ణార్జునులు దుర్యోధనునిచేతకు సంభాషింపుట.—

క. పదునెనిమిదిదివసంబులు, కదనం బెడతెగక చెల్లెఁ గౌరవసైన్యం
బుదధిసలె మొదలఁ బఱపగుఁ, గద గోష్పదమట్టు లిపుడు గానఁగ నయ్యెన్. 80

సీ. కలఁచె దైవం బిట్లు కాదేని సురనదీసూతి నేలం గూలఁ జూచి నైన
మే ల్గాఁగ సంధికి మేకోడుఁ జేకురా,జాతనిసుతుఁడు సయ్యనఘుమాట
పాటింపఁ డయ్యె దుర్భావుండు గావున, నొం డేమి యెఱుఁగనిమొండి యగుమఁ
గలఁడు ద్రోణుఁ డది కత మనుకొందు మే, నతఁడు ద్రెళ్లినమీఁద నైనఁ గాని

తే. శాంతి యుండఁ డయ్యుఁ గలిగినజాడఁ గనఁడు, కయ్య మొనరింపఁ గా నిట్లు కాలు ద్రవ్వ

నిన్న రాధము నె ల్లించుకొన్న యేని, బుద్ధిహీనుఁడు హీనుఁ డ బుద్ధి వొ ప్పుము. 81

ఉ. అమ్మొయిఁ గావ సింధువిభుఁ డాఱుడివోవుటఁ గంటఁ జూచియున్
నమ్మినబంటు సూతకులనందనుఁ డ ట్లయిపోవఁ జూచియున్
దమ్ముఁడు దుస్సనేనుఁ నెడఁదం గలనెత్తురు ద్రావఁ జూచియున్
నెమ్మది సమ్మతించెడి ననిం బొనరింపఁగ నెంతవింతయో. 82

క. కర్ణునకు దీటు వచ్చువి,కర్ణుండు నలాయుధుండుఁ గాంభోజుండున్
వర్ణితభుజుఁ డగుసాళ్వుఁడు, ఘూర్ణిల్లుచు నాజిఁ బడుటకుం దలఁకఁ డయో. 83

మ. పరిచర్యం బొనరించి దారినడుమ న్వంచించి లో నెంచియున్
వరముం గాంచి స్వపక్షమందు ననిసల్ప న్నిల్పుకొన్నట్టిబం
ధురబాహాబలుఁ డైనమద్రమహినాథుం డిట్లు పెన్నిద్రకై
ధరణిం ద్రెళ్లుట యెల్ల మైన నితఁ డంధప్రక్రియం దోఁగెడిఁ. 84

వ. మఱియు భూరిశ్రవ స్సోమదత్త భగదత్త బాహ్లీ కావంతిక శ్రుతాయు శ్రుతాయుధ పౌరవ జలసంధాదులును దక్కినరాజలోకంబునుం జక్కఁ బడిపోయినను మొక్కలీఁ డై వీఁడు లోభమోహాంబులఁ బెనంగులాడుచున్న వాఁడు రాజవంశంబునం బొడమినవాఁ డిట్టివైరంబు పాటించునే హితాహితంబు లెఱింగినప్రాజ్ఞుండు బలశౌర్య గుణంబులఁ దనకు నెదిరికిం గలతారతమ్యంబు విచారింప కూరక పోరికిం దిగునే వీఁడు మూఢుండ కానిచో సర్వలోకాభిగమ్యుండ వైననీవు సర్వక్షేమంబు గోరి సంధిగావింపం జని చేసినహితోపదేశంబు విననివీఁకిఁడి వీని నేమనంగలదు తల్లిదండ్రులును విదురుండును భీష్మద్రోణాదులుం జెప్పినచొ ప్పెఱుంగక ప్రత్యాఖ్యానంబు చేసిన యిప్పసుప్రాయుని పరాధ్యదోగంబునకు మందు గలదే వీఁడు కులాంతకుం డై పుట్టి ననుట విస్పష్టం బయ్యె నన్ని పాట్లం బడుచున్నవీఁకిఁడి వీఁడు మాటలంజేసి మాకు మారాజ్యం బిచ్చునే యనుచున్నంత మురాంతకుం డిట్లనియె. 85

చ. ఖలుఁడు సుయోధనుండు తనకంతమునం దుసురాఁచుండ నెం
తలు పయి వచ్చెనేని వసుధాతలభాగ మొసంగఁ డాజి గా
కెలర దొకం డటంచు వచియించెఁ దగ న్వాదురుండు నాఁటియ
ప్పలుకులు నేఁటికిం దెలియ వచ్చెను సత్యము లంచు నర్జునా. 86

ఆ. అతఁడు సెప్పినట్ల యయ్యె నీతనివ్యవ,సాయ మెల్ల మఱియు జాముదగ్న్యఁ
డనిననుడు లప్ప డవమతిఁ జూపిన, దాన నాశ మిట్లు గాన నయ్యెఁ. 87

వ. అనిన నగ్గురుండు మెండియు. 88

ఉ. ఱొక్కి-వుఁ డైనవీఁడు జని నొందిననాఁడ మహాత్ము లెండలో
తక్క-క చెప్పి రీతనికతమ్మున నిమ్మహి ఘ్నత్రియఘ్నయం
బొక్క-టఁ గల్గు నంచు నదియు న్నిజ మయ్యెఁ దలంప నయ్యయో
మిక్కి-లికష్ట మే మనుచు మీఁద వచించెద సయ్య మాధవా. 88

క. శిబిరము శూన్యం బైనఁ, సుబలసుతుం డోడుకొనుచు శూరంమన్యుం
డబలుఁ డగుధార్తరాష్ట్రుఁడు, కబళింపం జూచు మనలఁ గల నొడ్డి కటా. 89

చ. విదురునివాక్యముఁ మఱియు వీనిదురాకృతముం దలంపఁగాఁ
గదనము వీనితో ముగియుఁ గాని మఱొక్క-టఁ గాదు గాన నీ
వదలిచి వాజులన్నడపు మాతనిచెంతకుఁ దేరు తద్బలం
బడవడఁ జై పడంగఁ దెగటాఱిచి యన్నకు మేలు గూర్చెదన్. 90

వ. అనిన నోఁ గాత మని ప్రగ్రహహస్తుఁ డగుచక్రహస్తుండు వానిచెప్పినచొప్పున రథంబు వోవ నిచ్చి నిస్త్రింశశరఘోరంబును శక్తికంటకసంకులంబును గదాపరిఘపథంబును రథనాగమహాద్రుమంబును హయపత్తిలతాకీర్ణంబును నగుసుయోధనసైన్యాటవిం దఱిసి యెందుఁ జూచినం దనవెల్లమావులశతాంగంబ చూపట్టునట్లు బెట్టుగ విహరణంబు గావించుటయును. 91

సీ. గాండీవికోదండఘనశింజినీధ్వని, భూనభోంతర మెల్ల బూరటిల్లఁ
వాసవాశని కీడు వచ్చుకాండంబులు, ధారాధరము వారిధార లట్లు
కురియుచుం గవిసిన నరనాగరథహయ,పత్తిసంతతి గప్పవడియె నపుడు
పార్థనామాంకితబాణమయం బయ్యె, సంగరాంగణ మెల్ల నింగి నేల
తే. దిక్కు-లు విదిక్కు-లును జూడఁ దెలియ నయ్యె, వేనవేలుగఁ దెగి పడె సేన లెల్ల
వెల్లువగఁ బాతెఁ గీలాల మెల్లకడల, నేచె నార్తనినాద మ దెంతయేని. 92

క. శరచాపధరుం డగుని,త్వరుఁ డాపాల్గుణుఁడు బాలభానునిభగిదిం
బరఁగి గురుసేనఁ గాల్చెం, గర మరుదుగఁ గఱు మగ్నికరణి నరేంద్రా! 93

తే. రుక్మపుంఖము లగువానిరూపము లొకఁ,డొకఁడు గా వచ్చి నరగజాతికము నెల్లఁ
గప్పఁగూలిచె నిట్లు నీకొడుకుబలము, నరుఁడు మంద్రించె నింద్రుఁ డసురుల నట్లు.

వ. ఇట్లవక్రపరాక్రమంబున శక్రనందనుం డానందంబునం గ్రందుకయ్యం బోనర్చి నప్పు డాతనిమునుముందఱ నిలఁ జాలక సేసైనికులు దురోగ్రనుండు సూచుచుండ బెడుదవడి హతరథాశ్వకేతుహేతిసూతంబుగాఁ బితృపుత్రభ్రాతృమిత్రాదులం బరిత్యజించి పఱచువాసును బొమటి తొగ్గంబుగా వనునభిమానంబునం బట్టి పెనంగి గిట్టి

నిట్టూర్పు నిగిడించు వారును మూర్ఛిల్లినవారి నపసరిల్లం జేయుచు సాంపరాయికం బునకుంగానివారును దప్పిగొని నీళ్లాని తెప్పిఱిల్లి దుర్యోధనునిపంపునం దెంపుచేసి తెగువారును దొంగియుం దమతమపితృపుత్రాదుల శిబిరంబులకుం బుచ్చి కట్టాయి తంబై వచ్చి వివ్వచ్చు నెదర్చియు వానికోల్తల కోహాటించి క్రీడించువారును నై కొందఱు కొందఱుగ నందఱు సమందగతి ధృష్టద్యుమ్ను నతిమిన నతండును శిఖం డియు శతానీకుమును నెల్లవారి నెదిరించి రప్పుడు దుర్యోధనుండు ధృష్టద్యుమ్ను నెదర్కొని. 95

శా. నారాచంబులు వత్సదంతములు బాణంబుల్ ప్రయోగించి దో
స్సారం బేర్పడ వానితేరిహరులం జక్కాడి గాడంగ బా
హూరస్థానములందు శాతశరముల్ యోజించి యేయంగ నా
వీరోత్తంసుడు సిళ్ళు సూపిన మహావేదండ మట్లొప్పుచున్. 96

—ధృష్టద్యుమ్నుండు సుయోధనుని విరథుం జేయుట.—

మ. అలుకంజేసి భవత్కుమారరథధర్మశ్రేణి నార్గిమ్మలాం
బులకం దున్మి తదీయసారథిశిరస్సున్ మేనికిం గానియ
ట్టులు గావించి యలంచినన్ నృపతిపట్టుం దప్పి యప్పోగె సా
బలసైన్యం బగుచోటు నేరుకొన బాబా నెక్కి యొక్కింతలోన్. 97

ఆ. తేరిదడము లట్లు తీఱిన పదపడి, మూఁడువేలయేన్గు లోడ కపుడు
పంచపాండవులను బ్రహరిచుట్టుఁడు వార, లైరి ఘనవృతగ్రహంబు లనఁగ. 98

ఉ. అప్పుడు సవ్యసాచి గొనయంబు రయంబున మ్రోయ గాండివం
బప్పతిపాశ మట్లుగ మహాశుగసంతతిఁ బర్వఁ జేయుచుం
గుప్పలు తిప్పలై పడఁగఁ గూల్చె గజావలి భీమసేనుఁడుఁ
గుప్పన తేరు డిగ్గి గద గొంచుఁ జరించె లయాంతకుండు నాఁ. 99

సీ. వానిఁ గన్గొని నీచమూనిచయం బెల్ల, నాత్రమునఁ శక్యన్మాత్రము విడి
గుదె తాఁకులఁ భిన్నకుంభములై నెత్రు, వాఱి వారణములు వాఱెఁ గొన్ని
కొమ్ములు విఱిగియు ఱొమ్ములు వగిలియుఁ, దొండములు దునిసియుఁ దోరెఁ గొన్ని
పిడుగుపాటునఁ గొండ వడినట్లు పడి నేల, నార్తస్వరంబున నడలెఁ గొన్ని

తే. యట్లు పడుచున్నతఱిఁ బాండవాగ్రజుండు, నకులసహదేవులును భయప్రకటితమతిఁ
బఱచుమనసైనికులపయి బహుశరాళి, పఱపి రప్పార్థసూనితోడుపాటు గలుగ. 100

వ. ఇట్లు మనమూఁక చీఁకాకుపడుచున్నసమయంబునఁ గృపాశ్వత్థామకృతవర్మలురథా
నీకంబున దుర్యోధనుం గాన కతండు హతుండు కా వలయు నని తలంచి వగచుచు

నట నున్న పోటులం గాంచి సుయోధనుం డిం దున్నవాఁ డని యడిగిన వానికి.

మ. విరథుం డై సుబలాత్మజధ్వజనికి న్వి త్రస్తుఁ డై పోయె నా
నరనాథుం డని కొందఱుం బగఱు బాణవ్రాతఘాతంబులం
బరిమర్దించుచు నున్నవా రిపుఁడు జీవం బుండినం జూత మ
ద్దొరతో నే మని కొందఱు బలికి రార్తుల్ గానఁ దొట్రిల్లుచున్. 102

శా. ఆతం డుండిన నేమి చేయఁ గలవాఁ డాభీల మాలం బరి
వ్రాతం బేర్చి వెలార్చు బ్రాణములు నిల్వం జాల మీ రింతలో
మాతో నుండి దురం బనర్చు డనుచు న్మాటాటగా గొందఱుం
భీతిం దక్కి వచింప నాముగురు దోర్వీర్యాఢ్యులం బర్వుచున్. 103

వ. ఇంచుక పోరి రాజదర్శనలాలసులై వారిం బాసి సౌబలానీకంబునకుం బోయి రంతఁ
బ్రాగ్వితపురస్కృతు లగుపాండుపుత్రులు ప్రకృష్టచిత్తులై నీబలంబుపై నురవడించిన
వివర్ణముఖభూయిష్ఠు లయి నీవారు జీవితాశం బరిత్యజించుకొని పెడమొగవడి యుండి
రప్పు డేను బరిక్షీణాయుధు లై పగఱకుం జిక్కియున్నవారిం గాంచి బిక్కమొగం
బు లైచికొని విన్నబోయి చానునకుం దలంకక మున్ను శారద్వతుం డున్నచోట
నంగద్వయసేనానమేతులై నలుపుగు బోటుమానుసులమాటున నిలిచి పాంచాల
బలంబుతోడం బెనంకువకుం దిగినంత నంతకాకారుం డగునగ్నిశరంబులు కరం
బు పీడింప బెంపు దఱిగి సాంపరాయికంబునకుం దొలంగి ధృష్టద్యుమ్ననకు మ
లంగి పోవుచున్నంతఁ జతుశ్శతరథపరివృతుండై సాత్వతేయుండు పఱతెంచి వచ్చి
న న్నెదుర్చుటయు నేను జేయునది లేక దుష్కృతి నరకంబునం బోలెఁ దదనీకంబు
నం జొచ్చి చిచ్ఛిపిడుగున కెత్తువచ్చునయ్యచ్యుతానుజునితో నుహూర్తమాత్రం
బు మహాహవంబు గావించి తదీయశరప్రహారంబుల మూర్ఛితుండనై పడిన న న్నతం
డు జీవగ్రాహంబుగం గ్రహించి పట్టుకొనియె నట్టియెడ భీమసేనుం డట్లు వేదండతం
డంబుల నుగ్గునూచంబు గావించుచున్నంత హతశేషు లగునీసుతులు దుర్మర్షణ
శ్రుతాంత జైత్ర భూరిబల రవి జయత్సేన సుజాత దుర్వారు హరిహా దుర్విమోచన
దుష్ప్రధర్ష శ్రుతర్వ లనువారు నిశితవిశిఖంబులం గురియుచు నలుగడం జుట్టుముట్టి
గాడ్పుపట్టిపయిం గవిసిన నబ్బలుమగం డుబ్బి గొబ్బున నరదం బెక్కి మొక్కవోని
పరాక్రమంబున నిశాతసాయకంబులు నిగిడించుచు. 104

—దుర్విషహాప్రభృతికురుకుమారులు భీమునిచే జచ్చుట —

సీ. ధనలి యొక్కటుఁ దూర్ప్రమునను దుర్మర్షణఁ, శిరము డొల్లిపడంగఁ జేసి భల్ల
మున శ్రుతాంతుని నంతకునిఁ గొల్వఁ గాఁ బుచ్చి, శితశరంబున జయత్సేనుఁ గూల్చి

తనమీఁద నూఱమ్ముల నిగిడ్చినశ్రుతర్వు, నొక్కనారసమున నుక్కడంచి
మూఁడుతూపుల జ్యేష్ఠపుత్రకునిన్ రవిఁ, బృథ్వీపతిం బడ బిట్టు మోఁది
తే. భల్లమున దుర్విలోచను ద్రెళ్ళ నేసి, రెండురెండు శిలీముఖకాండములను
దుష్ప్రధర్ష సుజాతులఁ దునిమివైచి, శాతసాయకమున దుష్విషహునిఁ జంపె. 105

మ. తనసోదర్యుల నట్లుచంపుటకు, జిత్తంబందు రేకెత్తవ
చ్చినక్రోధంబున బోధ మాఱఁ బగయుం జేర్చ శ్రుతర్వుండు భీ
మునిపైఁ బాఱి సుహూపచాపగుణముఁ ద్రోఁగించి దీవ్యద్ధుతా
శనతుల్యాశుగసంతతిం గురిసి పెల్చం బేర్చి పెల్లార్చుచున్. 106

క. విలు దునిమి తునిమినంతన, బలుతూపులు రెండుపదులు పావనిమేనన్
జిలుకుటయు నతఁడు నొండొక, విలు గైకొని యేసె నతని విక్రమ మెనఁగన్. 107

ఉ. వారలపోరు పేఱుకొనె వాసవజంభుల కట్లు ఘోరమై
వారిశరాసముక్తశరవారము సూరునితేజు నాఁగ నై
ధారణిఁ గప్పె నప్పుడు క్రుధం గొని సీతనయుండు భీముబా
హూరము లాడ నేసె నిశితోగ్రపృషత్కము లెన్నియేనియున్. 108

ఆ. దాని కలిగి భీమసేనుఁడు పరాస్థి, నా గ మొఱసి సీతనయునిసార
థినిఁ దురంగములను మునిమి యింతన లోమ, వాహిసాయకము వాని నొంచె. 109

క. విరథుఁడు శ్రుతర్వుఁ డంతం, గరవాలము ఖేట మంది కడఁగెదు నో న
మ్మరుదాత్మభవుఁడు తెచ్చిర, మరుదారగ నొకకఠోరప్రహతిఁ దెగ నేసెన్. 110

క. తల దెగి శ్రుతర్వుఁ డుర్వీ,తల మద్రువ రథంబునుండి తల్వారును దా
నిలఁ బడియెఁ బడినఁ దావకు, లలికిరి విభ్రమవిమోహితాత్మకు లగుచున్. 111

వ. ఇట్లు శ్రుతర్వుండు పడినపదంపడి హతశేషబలార్ణవంబునుండి వెలువడి వచ్చి భవ
త్సైన్యంబునకు లోలం బాసగొనక భీమసేనుం జుట్టముట్టి బిట్టెయుటయు నాజగజెట్టి నహ
స్రాక్షుండు రాక్షసులం బోలె వారిం బట్టి పీడించుచు నేనూఱుమహారథంబులను నే
డునూఱు కుంజరంబులను నెనమన్నూఱు ఘోటకంబులను పదివేలపత్తులను మిత్తి
కప్పనంబు వెట్టి తన్నుఁ గృతాస్థునిగను సఫలజన్మునిగను దలంచుకొనుచుఁ దనవం
కం దేరిపాఱం జూడ లేకున్న పదానుగుల నెల్లఁ బరిమర్దించికరతాలశబ్దమాత్రంబున
దంతావళలంబులం బాఱఁ ద్రోలుచున్నంత నీసైన్యంబు హతభూయిష్ఠయోధంబను
నల్పావశిష్టంబునై దైన్యంబు నొందె నయ్యవసరంబున హతశేషం బయినగుట్టపుద
డంబునడుమ దుర్ధర్ష ద్వితీయుండై యున్నదుర్యోధనుం గాంచి శ్రీకృష్ణుండు జిష్ణుని
దిక్కుమొగంబై యిట్లనియె. 112

—: కృష్ణుం డర్జునుం దోడంగు నిష్టనకుం జెప్పుట :—

సీ. పగ తీంతకొఱతగాఁ జెగిరి దాయాదులు, పరివారితులు శినివరుఁ డితండు
సంజయుఁ బట్టె శత్రుత్రోఁ బోరి, పోగి పరిశ్రాంతు లైరి కవలు
కృపుఁడును గురుసూతి కృతవర్మయును జేసి, విడి యెడ మై వేఱుకడకుఁ జనిరి
పాంచాల్యుఁ డదిగొ ప్రభద్రకసహితుఁడై, యరిసేనఁ జెండి మే లంది యుండె

తే. నల్లదె సుయోధనుఁడు ప్రాయోపవేశ మల్లుకొనుచు, హరిసమూహమునందు శ్వేతాతపత్ర
మొనయ మనవంకఁ జూచుచు నున్న వాఁడు, వానిఁడ నే బసి జయ మంద నౌను విజయ.

చ. గజఘట లెల్లఁ జచ్చుటలు కవ్వడి వీ వఱుమంగ వచ్చుటల్
నిజము గ్రహించి దాయలయసీకినిఁ జావఁగ నున్న సైనికుల్
గజిబిజిఁ బాటిపోకమును గౌరవనాథుని గం డడంచి నీ
విజయము చాటగా వలయుఁ బిల్వఁగ నంపుము గెల్వఁ బొ మ్మనుచున్. 115

ఉ. బాలిశుఁ డాసుయోధనుఁడు బాహుబలం బజి వాఁడి వత్తమై
పోలక యుండఁ దప్పుకొని పోవఁగ జాలఁడు మిమ్ముఁ గూల్చి మీ
పాలు హరింపఁగా దలఁచువాఁ డిపు డి ట్లుగఁ జావనెంచి తా
నాలము సేయ నుండెఁడి యథార్థము నావ్రమ నగ్గనుం డనున్.

సీ. ధృతరాష్ట్రసుతు లెల్ల హతు లైరి భీముచేఁ, గొఱవడునిద్దఱుం గూలువార
సురనదీసుతుఁడును గురుఁడు కర్ణుఁడు శల్య,సైంధవముఖ్యులు సమసి రాఁగ
కృపకృతవర్మలుం గృపిసూతియు సుశర్మ,యు నులూకశకును లాతనిహాయంబు
లేనూఱుతేరులు నిన్నూఱుకరులు మూ, ర్నాల్గిబాటులు మూఁడువేలు మిగిలి

తే. యుండెఁ గురుబల మిప్పటి కున్న వారు, గాలగతికిని దప్పిపో జాల రిట్లు
బలము హత మైన రారాజు బయిసిమాలి, తనర నున్నాఁడు చూడు మాతని తెఱంగు.

మ. హతశత్రుం బగు బాహువాగ్రజుఁడు నే డాదుర్హృదుల్ సంగర
క్షితికిం బాయకయుండి రే నొకరుఁడుఁ జీవింపఁ బో రంచు నీ
మతి నూహింపు మమర్త్య లైనఁ గడిమిన్ మార్కొంచు నే నందఱ
శితశస్త్రంబునఁ దీర్చిపుచ్చెద సుహృచ్ఛ్రేణుల్ ప్రశంసింపఁగన్. 118

తే. ఇపుడ గాంధారపతిఁ గూల నేసి యీస,మరమునం దైన రాజుజాగర మె ల్లఁ
బుచ్చి వైచెద దుర్దృశమున నతండు,దిగిచికొన్నధనంబులు దెత్తు మరల. 119

తే. నాగపురకాంత లెల్ల నీనాఁటి సుతులుఁ, బతులునుం బాండవులచేత హతు లయి రని
యెఱిఁగికొందురు నేటికో నెల్లఁదనులు, ముగియు నిస్సీమ రారాజు దెసు నిజంబు

క. జ్యాతలనిర్ఘోషమునన్, మాతంగంబులు దురంగమంబులు దేరులో
పాతరలాడం జాలునె, పాతము నొందెడిని రథము పఱపుముకృష్ణా. 121

వ. అనిన నప్పండరీకాక్షుం డట్టిణజవంబున దద్యోధనబలాభిముఖంబుగా నిజరథంబు
వోవ నిచ్చుటయు భీమసేనుండును సహదేవుండును సింహనాదంబులు నేయుచు
సుయోధనుం జంప నుత్సహించువాని ననుసరించినం గాంచి కొంచక సౌబలప్రభృ
తులు వారి మువ్వుర నెదిరించి రందు నీసుతుం డగుసుదర్శనుండు భీమసేనుని సుశ
ర్మశకునులు శ్వేతవాహనుని హయపృష్ఠగతుం డగుసుయోధనుండు సహదేవుని
నకులి దురమ్మ్ము గావించి రాసమయమ్మున నీయగ్రనందనుండు గండుమీఱి. 122

ఉ. ప్రాసము వట్టి త్రిప్పి యద్రువ సహదేవునిమాడపట్టుపై
నిసునఁ జేసి యేయుటయు నింతటిలోన సతండు సొమ్మ రా
గాసిలి తేరిమీఁద నొరగం బడి రక్తపరిప్లుతాంగుఁడై
కూసము నూడ్చు త్రాఁచుబలెఁ గ్రుద్ధత రోఁజుచు లబ్ధసంజ్ఞుఁ డైన. 123

క. వేడిపిడుగులకు నీడగు, వాఁడిశిలీముఖము లతనివక్షమునందున్
గాఁడంగ నాడి నొంచెన్, వేడుకకుం బోలెఁ బగఱు వెక్కసపడఁగన్. 124

ఉ. కవ్వడి నెవ్వడిం గొని త్రిగర్తలపై నెదిరించి గాండివ
విద్వల నవ్వలం దిరుగ నేర్తెఱ సూపుచు రోపకోటుల
రువ్వుచు గుట్టిపుందడము రూపఱఁ జేసి రణప్రియం బెసర
నివ్వటిలన్ శతాంగతతి నేలకుఁ గూలకుఁ దెచ్చె నచ్చోటన్. 125

—: అర్జునుండు త్రిగర్తులతో సుశర్మం దెగటార్చుట. :—

కం. ఉక్కునఁ బేర్చి త్రిగర్తులు, మిక్కిలికసి జిష్ణురథముమీఁద శరంబుల్
క్రిక్కిఱియ నట్లు గురియుచు, నెక్కటిఁ బోరుటయు విజయుఁ డేర్తెఱ మెఱయన్.

సీ. ఱకొన్నసింగమ ట్లడరి పెల్చుచు సత్య,శర్మని యరదంబుకాడి గూల్చి
యొకశరప్రమున మస్తక మిల డొల్లించి, మూఁడమ్ముల సుశర్మ నాడ నేసి
ప్రళ్ళీపడులఁ దడిమి క్రోధరసంబు, గ్రక్కుచు నూటింటఁ బ్రస్ఖలతి
నొంచి రథ్యంబులఁ ద్రుంచి శరం బూఁడు, సంధించి బిట్టు వడిమున నేసె

తే. నందన సతండు గుండియ లవిసి మాంస,పేశి వెలి వచ్చుటంజేసి ప్రేత మగుచుఁ
గుంద మనవాడు పాండవుల్ కుతుక మంద,నేలపైఁ గూలె బెనుగొండ గూలినట్లు.

వ. ఇట్లు సుశర్మం దెగటార్చి పేర్చినవిక్రమంబునం బెల్లార్చుచు నేడ్వు రైనమండ్రు ము
ప్పిదుండ్రు నగువానిపుత్రుల మిత్త్రివాత్సం బెట్టి పదానుగుల నెల్లఁ ద్రెళ్ళ నేసి పర

మోల్లానంబునం బ్రవర్తిల్లుచున్నంత భీముసేనుండును హల్లోత్కర్షంబున నవ్వుచు సుదర్శననిశీర్ణం బొక్కకుప్పలోలం ద్రెవ్వనేసి తదీయపదానుగులు పరివేష్టింప నింద్రాశనిసమస్పర్శంబు లగునిశాతసాయకంబుల వారి నందఱ మ్రందించినం గినిసి సేనాధ్యక్షు లక్షీణపరాక్రమంబునం గవిసి శరవర్షంబు గురిసినంత నుభయబలంబులకు నొక్కింత సమ్మర్దనమరం బయ్యె నయ్యెడ సౌబలుండు సహదేవుం దాకి శరాసారం బడరించుచుండ నులూకుండు భీమసేనుం దలపడి పది ప్రదరంబులం బ్రహరించి సహదేవునిపైఁ దొంబదివాలంబులు వాటించె నప్పు డప్పాండవేయు లిగువ్రుచును ధారాధరం బంబుధారలం బోలె శరాసారంబు తోరంబు గావించి చీకట్లు వుట్టించిన నీబలం బంతయుఁ దత్సాయకపరిచ్ఛన్నంబై యున్నంత నమ్మోహరంబున దుత్తుమురైనకత్తళంబులును గడికండలైనఖడ్గప్రాసకుంతాదులును ముక్కలైన చెక్కియంబులును జిరిగినశరీరావయవంబులును దెగినకాలుసేతులును జితికినశీర్షంబులునుం గలిగి నేలం గూలినకాలుబంట్లును నిట్టనీలిగినగుట్టంబులపల్యాణంబులనుండి గుండె లవియం బడి యెగిరిపడి మడియురాహుత్తులును గళ్లెంబులం గఱచుకొని కఠారుల ఖండితంబు లైనకాళ్లనుం గంఠంబులును గలిగి కూలి మొత్తంబులైనకత్తలానులును జిత్తజ్జుగ నెల్లెడలం బడి వెల్లువ యైసన్నల్లయు గలిగి సంగ్రామరంగంబు గ్రవ్యాదగణభూయిష్ఠం బై భయావహం బైనంత మనయసీకిని యల్పావశిష్టం బై కానంబడియె నయ్యవసరంబున గాంధారవల్లభుఁడు. 128

శా. మాద్రేయానుజునత్తలంబున శిరోమధ్యంబున న్మోదుఁడున్
నిద్రం బొందినయట్లు మూర్ఛమునుఁగన్ వీక్షించి భీముం డటన్
రుద్రుండో యన రౌద్రమూర్తి యగుచున్ గూపింప నై భూపతుల్
తద్రుత్వంబున నోహటిల్లి కనుఁగో స్రుక్కించి రాణ్మాత్రుఁడున్. 129

క. ఒక్కఁగుఁడ సర్వసైన్యము, మిక్కుటమగుతూపుగముల మేదించి చెసల్
పిక్కటిలి సింహనాదం, బొక్కజముగఁ జేసె నెల్ల రది విని పాఱన్. 130

వ. అట్లు వెఱచి పఱచువారిం జీఱుచుఁ బేరెలుం గెత్తి దుర్యోధనుండు. 131

చ. మరలుఁడు వెన్ను సూపకుఁడు మార్కొని పోరుఁడు పాఱ నేటికిన్
దురమునఁ జత్తు రేనియును దోరపుఁగీర్తి యుహాంబునం దగుం
బరమున సర్వసౌఖ్యము లపారములై చనుదెంచు నావుడున్
దిరిగి చమూసమూహ మది దీనికిఁ జార్ఛచమూనమూహముల్. 132

క. వీరుఁడు వీగి నెదిరింగి పోరఁ గొచ్చి రంతలో నగదేవుఁడు దెప్పఱిల్లి ముప్పిరి

గొన్న బీరంబున గాంధారనాథుం డాఁకి. 133

తే. దశశరంబుల నాతనిఁ దరల నేసి, మూఁట మూవుల నొప్పించి మేటివిల్లు
విఱిచి నవ్వుచు నతఁ డొండువిల్లు గ్రాని, సన్న మొనరించి శర మేయుసమయమందు.

క. అనిలజుఁడు నకులుఁ డటమిన, నిలుచు నేపింట నకులు నర్వదిట నోర్వఁ
దినయవ్వ డులూకుఁడు వడిఁ, దనతండ్రికిఁ దోడుసూపి దర్ప మెలర్పన్. 135

క. పావని నేడమ్ముల సహ, దేవుని నేడ్వదుల నొవ్వ్ దేర నడఁచినం
బావని గినుకం జేయుచుఁ, జేవమెయిం దొమ్మిదింటఁ జెదివియు వానిన్. 136

—; సహదేవుం డులూకుం జంపుట. ;—

చ. అటువదినాల్గుతూపుల రయంబున సొబలుఁ మూల నేసి యే
డ్తెఱఁ గొని మూఁడు మూఁ డయిసతీక్ష్ణశరంబులఁ బార్శ్వవస్తులం
దెఱఁగఱఁ జేసె వారలు మదిం గడు నల్లి రవిఘ్నుఁనాథునం
బటిమినయట్లు ముట్టి నకులానుజు ముంచిరి శస్త్రధారలన్. 137

మ. సహదేవుం డపు డంపతుంపర వెసం జల్లార్చి చెల్లేర్చి దు
స్సహుఁడై వీక నులూకునిం దటిసి తీక్ష్ణం బైనభల్లం బొకం
డహినా రోఁజుచు నేసి తచ్చిరము వాయం జేయ నె ల్లోల్కిచూ
మహిఁకిఁ వ్రాలె నతండు పాండవు లా కాసంబు సంధించుచున్. 138

మ. తనపుత్రుం డటు ధాత్రికిఁ బలిగ సంతాపంబునం దోఁగుచుం
గనులం దన్నులు జాలువాఱుకొన నగ్గాంధారభూనాథుఁ డా
ర్తి నిడూర్పులఁ నిగిడించుచు స్వీదురసూక్తిక్ జ్ఞప్తికిం దెచ్చుకొం
చు నిమేషాంతరమందఁ గుందె నెడఁదఁ శోకంబు పాకంబుగన్. 139

క. అడ లుడిగి కితవ్రుఁ డంతం, గడిమిఁ సహదేవుఁ దాఁకి కాంక్షత్రయమున్
వడిఁ దిగిచి యేసె నాతఁడు, గడికండలు చేసి దానిఁ గడువడి నడుమన్. 140

ఉ. విల్విఱువంగ నేయుటయు వీతశరాసనుఁ డాతఁ డాగ్రుఁ డై
వా ల్వెఱపించుచు స్వీసరి వైచె వెసన్ సహదేవుపై నతం
డల్వున నవ్వి దానిఁ దుమురై పడఁ జేసె నహంకరించుచున్
బల్విడి సొబలుండు గద వట్టి కరంబుల బిట్టు త్రిప్పుచున్. 141

క. విసరిన నదియును వ మ్మయి, వెస నోయెం బొండవా స్త్రవినిహత మగుచుం
గసిమసఁగి కాళరాత్రికిఁ, బస వచ్చెడుశక్తి నెత్తి పైచెం బెలుచన్. 142

ఉ. మండుచు వచ్చుదాని నడుమన్ సహదేవుఁడు నొండు రెండు గా

ఖండము లై పడన్ నరక గా నది నాకమునుండి కాంతులక్
నిండి విశీర్యమాణ మయి నేలపయిం బిడు గట్టి కడ్డయ
ట్లొండొ కశిబ్దముం గలిగి యుద్ధభువిం బడె భీతిదంబుగన్. 143

తే. అట్లు విసహాత మగుశక్తి నరసి సేన,బుగ మంతయు విముఖమై భయము గదుర
విచ్చె శకునియు ననుచరుల్ వెగడు గుడిచి, పంచ చొచ్చిరి పగ తెల్ల నఱచుచుండ.

వ. ఇట్లు పరాఙ్ముఖంబు వెట్టి కదలుచున్న సౌబలప్రభృతులం గని కనలుచు సహాదేవుండు శరాసారంబు గురియించుచు వెన్నఁదన్ని కొన్నియడుగులు చని ముట్టడించి నాఁడు తనపాలికిం బెట్టినజూదరిం దుద ముట్టింప కుండరా దని తలంచి. 145

ఉ. పోవఁగ నీక వీఁకమెయిఁ బోరుచు నూఱులు వేలు కోలలం
జేవమెయిన్ నిగుడ్చుచును శింజినిమ్రోత దిగంతగామి యై
పోవఁగఁ జేయుచున్ ద్విరదముం గొని తోత్రముల స్మగించున
ట్లావిమతాగ్రగణ్యు సుబలాత్మజు నొవ్వఁగ నేసి నీసునన్. 146

వ. ఏసి వాఁడు చేసినచేతలెల్ల స్మరింపఁ జేయువాఁడై యి ట్లనియె. 147

—: సహదేవుండు శకునిం గూలనేయుట. :—

ఉ. పాతెద వేలు సుస్థిరతఁ బట్టి పెనంగుము పూరుషుండ వై
మీఖతి రాజధర్మ మిది మేరయె జూదమునాఁడు నవ్వుచున్
దూఱుచు నుబ్బి బాబ్బ లిడి స్త్రుక్లితి తత్పల మెల్లఁ బొందు దే
నీఖిచిపుత్తు ని న్నిపుడు త్రెళ్ళఁగ నేయుచు భల్లసంహతిన్. 148

తరుణోజ. తొలి మమ్ము నవ్వినదురి తాత్మ లెల్లఁ, ద్రుంగిరి రణమంచు దుర్యోధనుండు
కులనాశకుండును క్రూరుండు వాని,కూర్చుమామవు నీవు క్రూరతరుఁడవు
పెలియంగ మివిలి తిత్తెఱఁగున నిప్డు, తీవ్రశరప్రముం దీసి నే నీదు
తల తాళఫలము క్రిందకు రాల్చునట్లు, తఱిగి రాల్చెద నింత తడవాక నిలుమి. 149

వ. అని నోనాడి సహదేవుండు క్రుద్ధుండై సౌబలు నడ్డగించి. 150

తే. పదిశరంబుల నాతనిఁ బడలుపఱచి, నాలుగమ్ముల వాజులం గూల నేసి
మూఁ పుతూపుల నొగి చాపముం గొమగునను, సిడమునుం గూల్చి వెల్లఁ ర్చెసింగమట్లు.

ఆ. అంత బోక సాయకాసారముం బర్వఁ, జేసి నకులుతమ్ముఁ డీసున సుబ
లాత్మజునిశరీరమందలినంధుల, నింధు లెఱుఁగ నట్లు గా నొనర్చె. 152

ఉ. నొచ్చిగు నల్గి యుక్ శకుని నూలొక్కని మాద్రికుమారుఁ జేరఁగా
వచ్చి కరిద్వయంబునను బ్రాసముఁ ద్రిప్పిన వైన నాతఁడుం

గ్రచ్చఱి మూఁడుభల్లములఁ బ్రాసము జేతులు నొక్కమాఱుగా
వెచ్చనినెత్తుటం దడిసి పృథ్వీ బడం దెగ నేసి యార్చుచున్. 153

క. శాతి మగునొక్కభల్లము, చేతం గొని తిగిచి యేయఁ జెచ్చెఱ నది యా
ద్యుత్పియుశీర్షము చెఱిగి, భూతలమునఁ ద్రెళ్ళి బూఁటె బ్రుంగం జేసెన్. 154

మ. కుపరాజానయమూలమై నికృతికిం గొ ట్టైనగాంధారభూ
వరుమొండెం బది రక్తసిక్త మగుచున్ వైముఖ్యముం గూర్చుచున్
ధరణిం గూలె భయంబు గూరినమదిక్ ధైర్యంబు వోకారఁ బా
ఱి నీసైనికు లెల్లనర్గడలఁ గిట్టింకుల్ ప్రదర్శించుచున్. 155

మత్త. అంకకాఁ డగుసౌబలుం డటు లస్తమించుట కెంతయే
నంకిలిఁ బడనాడి నంతన మంది పొంది ప్రియంబునఁ
సంకు లొత్తిరి పాండుపుత్రులు చక్రపాణియు సైనికుల్
పొంకమేర్పడఁ బ్రస్తుతించిరి పొందుచున్ సహదేవునిన్. 156

—♦ హృదప్రవేశపర్వము ♦—

వ. అయ్యవసరంబున. 157

మ. అరు లిట్లున్నతిఁ గొంటకున్ నిజధరాధ్యక్షుండునుం బుత్రుఁడుం
వరశస్త్రాహతిఁ గూలిపోవుటకు సైరఁ లేక గాంధారచ
క్రమారతుకు లాత్మరక్షణ మెదం గాంక్షింప కప్పాండవా
వరజుం దాఁకఁగ వచ్చిన న్విజయుఁడుఁ వాతాత్మజుండుఁ వడిన్. 158

మ. వరశస్త్రాస్త్రములం దదీయబలము న్వమ్మై చనం జేసి త
చ్చిరముఁ బాహువులున్ ధరాతలమునం జిందాడఁ గావించి సు
స్థిరు లైనం గని పేరెలుంగు వొదలం జేపీచి దుర్యోధనుం
డరులం జంపక పోవు టొప్ప దని నైజాసీకినిం బిల్చుచున్. 159

క. హతశేషు లయినసైనికు, లతని న్మన్నించి మరలి యరిబల మణఁగన్
గర మలిగి నరుఁడు వారల, శిరముల్ తృణమాత్రలోనఁ జెండాడె నృపా. 160

వ. అప్పు డొక్కరుండై దుర్యోధనుండు. 161

క. పదుమూఁ డక్షౌహిణు ల, క్కదనమునం దట్లు వోవఁ గని నిజబల మ
ప్పదమునఁ గానం జాలక, పాదపెడునరిదళము విడిచి పోవం దలఁచెన్. 162

వ. అనిన ధృతరాష్ట్రుండు సంజయునిదిక్కుఁ మొగం బై. 163

కే. మామకసైన్యం బంతయు, నామెయిఁ దెగినపుడు పాండవానీకిని దొరి
తై మనలుచుండె నాకొఱు, కేమెయి వర్తించెఁ జెప్ప మేర్పడ సాకున్. 164

వ. అని యడిగిన సంజయుండు విను మప్పాండవబలంబున రెండువేలరథంబులు నైదు వేలగుజ్జంబులు నేడువందలయేనుంగులుఁ బదివేలకాలిమానిసులును మిగిలి యుండిరి నీదండుం గొని ధృష్టద్యుమ్నుండు రణాంగణంబున మెఱయుచుండె నని చెప్పియు.

—: దుర్యోధనుండు కాంబోజుండై పలాయితుం డగుట. :—

చ. వినుము నరేంద్ర నీకొడుకు వేనిఁ దోడ్పడువాని నొక్కనిం
గనుఁగొనఁ జాలకేపునను గ్రాలెడుశత్రులఁ జూడ నోపక
య్యనిమొన నిల్వ నోడి హత మైనతురంగము వీడి బీతునం
దనమది దద్దఱిల్లఁగ గదం గొని పోయె నొకండు బెండమై. 166

సీ. అక్కట యేకాదశాక్షౌహిణీసేన, కధ్యక్షుఁ డైనరాజాధిరాజు
కాల్నడ నొక్కఁడ కదలి ప్రాఙ్ముఖముగా, నొక్కింతదవ్వేగి యొక్కచక్కి-
సెద దీఱఁగ నిల్చి సేనాక్షయంబున, కెద దురపెల్లుచు విదురుఁ డపుడు
పలికినపలుకులు దూఱపునకుం జెచ్చు,కొని పోరు వైశసంబునకు నయ్యె

తే. నతఁడు ప్రాజ్ఞుఁడు విన నైతి నజ్ఞుఁడ నని, తనదుచేతకు నెంతయుఁ దనకుఁ దాన
తెగడుకొనుచును గడుచింత వెగడుపడుచుఁ, జొత్త మపు వున్న దానిలోఁ జేరఁదలఁచె.

వ ఇట ధృష్టద్యుమ్నపురోగము లగుపాండవసైనికులును హతశేషు లైనసైనికులు బొదివి పోనీక పెనంగుచున్నంత శ్వేతవాహనుండు గాండీవంబున వారి నందఱ స్రుందించి కృష్ణసాక్షికం బైననిజరథంబునఁ గపికేతనంబు గ్రాల లీలానిహారంబు గావించె నిట్లు నిహతం బై ఛిన్నభ్రమం బైనమహావనంబు పోలె నైన నీసైన్యంబున్న గృపకృతవర్మాశ్వత్థామలు ముప్పిరును దక్క నొక్కరుండును గాన రాఁ డయ్యె నయ్యెడ ధృష్టద్యుమ్నుండు కట్టవడి యున్ననన్నుం జూచి తలయూచి సాత్యకిదిక్కు మొగం బై యిట్లనియె. 168

క. ఈతని నేటికిఁ బట్టితి, వీతఁడు జీవించి చేయునె గ్రేమి యగున్
జూతము విను మనఁ గాదని, భూతుకుఁ డయి శినివరుండు క్రౌర్యం బెనఁగన్. 169

వ. ఖడ్గంబు వెఱికి వ్రేయ నున్నంత సాత్యవతేయుండు సన్నిధిం జేసి వీనిం జంపవలదు విడువు మనిన వల్లె యని వాసుదేవానుజుం డమ్మునితల్లజునిపాదారవిందంబులకుం బ్రణమిల్లి నాదుబంధంబు పెడలించి బ్రదికి తెందేని బొ మ్మనిన నమ్మతిం గొని నేను బొందళంబు లేక నిరాయుధుండనై నెత్తుట నత్తమిల్లినమేనితో సాయాహ్నంబున

నగరంబునకుఁ రా నెంచి సుయోధనుండు పోయినదారి వట్టి క్రోశమాత్రదూరంబు పోయి యచ్చట. 170

—: దుర్యోధనుండు ద్వైపాయనప్రవేశంబున డాగియుండుట :—

చ. అలుగులు గ్రుచ్చుట న్మిగుల నారట మొందుచు నిందు నందుఁ జూ
పులు భయసూచకంబు లయి పొందఁగఁ బుచ్చుచు వెచ్చ నూర్చుచున్
బొలసి గదాద్వితీయుఁడయి పొందుకొనం జలపోత వెచ్చినా
వెలసిననీకుమారుకునిగ్రహముం గనుఁగొంటి నొంటివై. 171

తే. అతఁడు నన్నగ్రపూర్ణాక్షుఁ డగుచుఁ దేరి, చూడ నోడియు నోరగాఁ జూచి కొంత
వడికి దీనుఁడ నగునాదువదన మరసి, వగలఁ బొగలెడువిధమునఁ దగియె నధిప. 172

సీ. ఏకాకివై యిట్లు శోకించుటగ్గోరఁ, బలుకరింపఁగ లేక పలవి నేను
నెనఁగించుకొని యెలుం గెట్టకేలకు నవి,రళముగా నించుక పలికి పెదప
ననుఁ బట్టుటయు వ్యాసమునిని విడిపించుట,యును జూప్రు దప్పుటయును దెలిపితి
దెలిపినంత నతండు దెలివిఁ బొందియుకింత, చింతించి తమ్ములఁ జేర నడిగె

తే. నేను బ్రత్యక్షుఁడర్మిని గాన నెల్ల,వారునుఁ బ్రాణ రాకృతవర్మ కృపుఁడు
గురుసుతుండును బ్రతికి పోయిరి మహీశ!, హెలుపఁడే యిట్లువ్యాసుఁడు కలనుమొదల.

వ. అనిన నతండు పెద్దయుఁ బ్రగ్గడ వెట్టబట్టఁజూచ్చు నిగిడించి నన్నుఁ జూచి నామేను
నిమురుచు సంజయా! యిపుడు పాండుపుత్రులు సహాయసంపన్ను లై యెసంగుచు
న్నవారు నాకు సీకన్న మత్ప్రియోక్కరుండు లేడు గావున నీవుమాతండ్రిపాలికింబోయి.

ఉ. నీకొడు కాసుయోధనుఁ డసూ సహజన్ములఁ బుత్రమిత్రులన్
బోకడఁ బెట్టుకొంచుఁ దనభూతలరాజ్యము పాండుపుత్రకుల్
చేకొనిపోవ నుండు టది చెల్లదు గావున నిట్లు సెప్పి తా
నాకడ నొక్కపెన్మడుపుసందు నడంగె నటంచుఁ జెప్పమా. 175

వ. అని చెప్పి యట నున్నవైపాయనప్రాదంబునం బ్రవేశించి తన మాయావిద్యాప్ర
భావంబున జలంబులు తన్నంటకుండ స్తంభనంబు గావించుకొని యుండె నయ్యవస
రంబున శరతల్పాంగు లై డస్సి యున్నకృపకృతవర్మాశ్వత్థామలు మువ్వురును
మూఁడురథంబు లెక్కి పోవుచు నట నన్నుం గని గుఱ్ఱంబులం దఱుముకొనుచు
నాచెంతకుం జనుదెంచి. 176

క. జీవించి యుంటె సంజయ, భూవల్లభుఁ డేడి బ్రదికి పోయెనె చెపుమా
నావుడు నాతనికుశలము, వా విడిచిననుడులఁ దెలియ బలుకుము నంతన్. 177

వ. ఈప్రదంబునం జొచ్చియుండె నని వాక్రుచ్చితి నంత నశ్వత్థామ మడుంగుదికుక్కు
మొగంబు చేసి విషాదంబునం బరిదేవనంబు సేయుచు నిట్లనియె. 178

ఉ. అక్కట మమ్మెఱుంగ కిటు లాఱడిపోవు సుయోధనుండు మే
మిక్కరణిన్ మెలంగుట లొకింత తలంపున కయ్యె నేని తా
నొక్కటఁ బోర శాత్రవుల నేయ సమర్థుఁడు గాక పోవునే
మిక్కిలి కష్ట మే మనుచు మేలు దలంపఁగ వచ్చు సంజయా. 179

వ. ఇట్లు పెద్దయుం బ్రొద్దు పరిదేవనంబు సేయుచుఁ బాండవులు పరిసరవర్తు లగుచుండి
రని మెఱింగి నన్ను శారద్వతునిస్యందనంబుపై నిడుకొని వారు సేనానివేశంబునకుం
బఱతెంచి రక్కడ. 180

సీ. అరుణాస్తమయసమయంబున శిబిరర,క్షకులు సైన్యం బెల్ల సమసి పోవ
వినుచు నెలుం గెత్తి విడకేడ్చుటయు వృద్ధ, లైనయోషిద్రక్షు లడలు గుడిచి
రవ్వార్ద దెలిసి రాజాంతఃపురస్త్రీలు, శిరము లురంబులు కరము మోది
కొని గోళ్ళ మేఁక జీఱుకొని కేశపాశము,లను బీకుకొని త్రెంచుకొని విభూష

తే. లస్రు లురలంగ లాలలు నగుగుదేర, నార్తనాదము లెంతయు నతిశయిల్లఁ
గురరుల ల్లేమ్చుచుండఁగ గుబుజనంబు, వారిఁ దోడ్కొని నగరికి వచ్చె నధిప. 181

తే. ఎండఁగన్నను వానక న్నెఱుఁగకుండ, నగళులం దుండి యోరికి న్గానఁ బడక
సొకుమార్యాంచితలు కులసతులు వారు, పులకంటఁ బడం గమబడలు వడిగి. 182

మత్త. ద్వారపాలుర వేత్రహస్తులు తద్భయంబునఁ ద్రస్తులై
వారియాస్తరణాదులం గొని వాహనాదుల నెక్కి యా
మ్నారుతాత్మజసాధ్వసంబున మానసంబు వడంక గా
నూరుఁ జేరిరి సత్వరంబుగ నూర్చుచుం గమ నార్చుచున్. 183

వ. అయ్యవసరంబున యుయుత్సుండు శోకసంతప్తచిత్తుం డై ప్రాప్తకాలము దలపోయు
చుఁ దనమనంబున. 184

మ. హితవాక్యంబు దలంప కాలమున నై యేకాదశాక్షౌహిణీ
పతి దుర్యోధనుఁడుఁ సహోదరులునుం బొ టంద గా నై రణి
హతు లాభీష్మకుఁడు ద్రోణుఁడున్ మఱియు సైన్యస్తోమముఁ సర్వమున్
స్మృతి నే నొక్కఁడ నుంటి భాగ్యపరిమా ణెట్టిదో నిన్ కేటికిన్. 185

చ. హరిణులు పోలె దగ్ధశిలు చట్టిటుఁ జూచుచు భీతచిత్తులై
కురుకులకాంత లందఱును గు య్యిడుచుఁ శిబిరంబు వీడి పో

దురమునఁ గాని వృద్ధు లదె తోడ్కొని పోవుచునుండి రే యుధి
ష్ఠిరునకుఁ జెప్ప వెటఁ జనఁ జేరుట లొస్స నటంచు నెంచెదన్. 186

వ. అని యప్పుడ వైశ్యాపుత్రు డప్పాండుపుత్రులపాలికిం జని తనయభిప్రాయం బెఱిం
గించిన నజాతశత్రుండు ప్రీతచిత్తుం డై సకలంచినది లెస్సకార్యంబు పోయి ర మ్మని
వాని నక్కుఁసం జేర్చి వీడ్కొల్పుటయు నతండు రథారూఢుం డై రయంబున
రథ్యంబులం దఱుముకొని రాజదారలం గొనిపోవునృద్ధకంచుకులం జేరి వారితో
నమ్మునిమాపున నస్రులోచనుండై పురప్రవేశంబు గావించి రాజమందిరంబునుండి
కంట నీరువెట్టుకొనుచు వచ్చుచున్న విదురుం గాంచి ప్రణతుండై నిలువంబడి యు
న్నంత నతం డతనిం గాంచి యి ట్లనియె. 187

క. కురుకులనాశక మగునీ,దురమునఁ బడ కీవు బ్రదికి తోఁచితి వకటా
నరపతి లేకిట కీవొ,క్కఁడవుఁ గా నేల చెపుమ కలయూ చెల్లన్. 188

మ. అనినఁ నీసుతుఁ డి ట్లనుఁ విను మహాత్మా! పుత్రమిత్రాళితో
నని గాంధారవిభుండు ద్రైళ్యఁ గని సాహాయ్యంబు గావింప నో
క్కఁ డని నెందుం గన లేక వ్యాకులమతిం గారవ్యుఁ డంతేభయం
బునఁ దా నెక్కినవాఁ డోయిను నడన్ బోయె న్వడిం దూర్పుగన్. 189

తే. భూవిభుఁడు స్కంధావారమును దొరంగి, పోయినంతట సాశ్వసంబునను రాజ
వనితలం దోడుకొని వృద్ధజనులు వచ్చు,మండ నచ్చితి వారిఁ గాపుండు నిచ్చ 190

తరళము. అని యుయుత్సుఁడు చెల్లిన న్మనమందు సంతస మంది యి
ట్లను నతండు తగం బొనర్చితి ప్రాప్తకాలమునందు మా
నినులఁ గాచితి లెస్స చేసితి నీవు ఘోరరణంబునన్
దునుఁగ కిట్లపుచెంచుటల్ శుభదోహలంబ తలంపఁ గన్. 191

క. దైవోపహతుం డగునీ,భూవరునకు నూతకోలపును బుత్రుండవున్
నీ వైతి వతఁడు నీశ్రో, జీవించెడువాఁడ యయ్యె క్షితిపయి నింకన్. 192

వ. అని పలికి మఱియును. 193

తే. ఇందు నే డీవు విశ్రాంతి నొంది రేపు,కడన ధర్మజుపాలికి వెడలు మనుచు
సాస్రులోచనుఁడై రోదనావృత మగు,నగరునకుఁ గొనియె నిట్టూర్పు నిగిడికొన, గ.

వ. యుయుత్సుండును నిజమందిరంబునకుం జని కుసకుండుమందిరంబునకుఁ బ్రతిల్లుచున్న
వాఁడు గావునఁ దమవారి ప్రశంసలకుం బ్రహర్షిం కారాత్రి బుచ్చె ననిన ధృత
రాష్ట్రుండు సంజయుం బిలిచి. 195

—, కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుం గని సంభాషించుట. ;—

సీ. సర్వసైన్యంబులు సమసినపదపడి, శిష్టులు మిగురు నాశ్రేష్ఠసుతుండు
నేమి చేసిరి శేష మెట్లు ప్రవర్తించె, నెఱిఁగింపు మన నతం డిట్లు లనియె
న న్ననీసుతు సరయఁ జాలక పాఱ్థ, సేనలు చన నిజశిబిరము లకు
మనమువ్వ రమ్మునిమాపురయందు న, వ్విడిదల నుండంగ నెడఁద నేయ

తే. కపుడు ద్వైపాయనహ్రదమందు సుప్త, డయినరాజు కడ కేగి వానికిఁ దమ
రాక యెఱిఁగించి లే లెమ్మ రాజచంద్ర, మముఁ గాసి పోరఁ బిలుము ధర్మజుని ననికి.

చ. గెలిచినరాజ్యభోగము లకించనత న్వీడనాడి పొందుటో
కలన హతుండ వైనఁ గుతుకంబున స్వర్గిసుఖంబు నొందుటో
కలుగును గాని యిట్లు లిటఁ గాతియ నొందుట కానిమాట త
ద్బలమును డస్సి యున్నది హతం బగు నిప్పుడు సీదుకైవడిన్. 197

వ. అనిన దుర్యోధనుండు. 198

శా. నాపుణ్యంబునఁ జాక యున్నమిముఁ గానం గల్గిరి స్వీరులా
రా! పాటించి వినుండు నానుడులు సంగ్రామంబునం డస్సి నా
మీపట్లన్ మన మింత విశ్రమముగా ని ట్లుండుటల్ పోలెఁ దిం
గోపస్ఫూర్తి ననిం దొడంగుటకు సంకోచించి భాషించుతిన్. 199

క. స్తుతమతియుం బ్రభుభక్తియు, నతులితముగ మీకు నగుట కచ్చెరు వగునే
కృతహస్తులార! సహజస్థితియే యిది కాని కాలచింతయు నాయున్. 200

క. కావున నీరే యొక్కఁ డీ, క్రేవలఁ దగి విశ్రమించి రేపటి భవ
ద్భావముమెయి వర్తించుచు, నావల నని కెక్కే రాంతు నరవ్యగ్రున్. 201

మత్త. నావుడున్ గురునందనుం డను నానుడిన్విని లెమ్మనిన్
నీవు భద్రము లొంద నుటివి నేను సోమకముఖ్యులం
జావ నేసెద నేటిరే యటు సల్పకుండఁగ మాంతళం
బే విడం దలపోయ నిశ్చయ మిట్లు బెస యొనర్చెనన్. 202

సీ. అని వారిలో వార లనుకొనునుండంగఁ, బాండవులకు మాంసభారము లిమ
వేటకాఱులు కొంద తూటవికులు పల్లంపుమోపులమోతఁ బెఱర మగు
దప్పి జనింప నాద్వైపాయనహ్రదంబునకు నీరానెడుబుద్ధి వచ్చి
వారిరహస్యసంభాషణంబు లవెల్ల, విని ధర్మసుతునాజ్ఞ మనుజఋషభుని

తే. నరయు వారలు గావున నం దతండు, దాఁగి యుంటయు నని కిచ్చ దలఁపమియును

ముగురనిర్బంధమును ధృవంబుగ నెఱింగి, బసధనం బిత్తు రెఱిఁగింపఁ బాండవు లని.

ఉ. బోయలు నిశ్చయించుకొని పొంగుచు నంజుడిమోపు లన్నియున్
మోయఁగఁ బూని వేగులను బుచ్చియు నెట్లు సుయోధనస్థితిం
దీయఁగ లేక చింత కయి తీరినపాండవు లున్నచోటికిం
బోయి వృకోదరాంతికముఁ బొందిరి కావలివారిఁ ద్రోయుచున్. 204

వ. వృకోదరుండును వారి నాదరించి వారివలన సర్వవృత్తాంతంబును విని వారికిఁ బసధనం బొసంగి పొంగినసంతసంబున ధర్మరాజునొద్దకుం జని యది యంతయు నెఱిఁగించి. 205

చ. తెలియఁగ వచ్చె లుబ్ధకులు దెల్పుటఁ జేసి సుయోధనుండు తా
సలిలములందు డాఁగికొనె స్తంభనవిద్య నెసంగఁ జేయుచున్
బలుకులచొప్ప నిట్టి దని పల్కఁ బ్రహృష్టమనస్కుఁ డమ్మహీ
తలపతి తమ్ము లంసఱుకు దానవవైరికిఁ దక్కువారికిన్. 206

వ. అది యంతయుం దెలియం జెప్పి యప్ప డప్పురుషోత్తమునిం బురస్కరించుకొని ప్రస్థానంబు ప్రకటించుటయు భీమార్జుననకులసహదేవులును ధృష్టద్యుమ్నశిఖండులును యుధామన్యూత్తమౌజసులును ద్రౌపదేయులును సాత్యకిప్రభృతులును బెక్కండ్రు పాంచాలవీరులును బహులమాతంగతురంగశతాంగపదాతిబలంబులునుం బరివేష్టించి నడువ సైనికులకిలకిలారవంబులును శంఖభేరీమృదంగానకపణవకాహాళాదిరవంబులును సింహనాదంబులును బోరుకలుగఁ బదరేణుజాలంబు మిన్ను ముట్టఁ బదఘట్టనంబున నిలాతలంబు గ్రక్కదల దుర్యోధనాన్వేషణతత్పరుం డై యుధిష్ఠిరుండు చని చని యొక్కచో మాఱుటసముద్రంబు నా నొప్పద్వైపాయనహ్రదంబు నకుం జనుదెంచుటయుఁ గాలనీరదనిస్వనోపమం బగుసేనానిస్వనం బాలించి కృప కృతవర్మాశ్వత్థామలు జలాంతర్గతుం డైనసుయోధనుం బిలిచి. 207

మ. ధృతరాష్ట్రాత్మజ! పాండుపుత్రులదె సంహృష్టాత్ములై సైన్యసం
తతితో వచ్చుచునున్నవా రిచట నుండన్ రాదు మా కిప్డు నీ
మతమే నింత తొలంగి పోవుమము నా మన్నించి మన్నీఁడు నం
తతసంస్తంభన మాచరించుకొని క్రింద న్నిల్చె నీరంబులన్. 208

తే. రాజనామంత్రణము చేసి రధికవరులు, దఱుము కొనుచు రథంబుల దవ్వు లోయి
కానలో నొక్క మఱ్ఱివృక్షంబు క్రింద, విశ్రమించిరి తేజీలఁ వీడఁ జేసి. 209

వ. అప్పుడు వారు మున్నువ్వరుం దమలోన. 210

ఉ. భండన మెట్లు కాఁ గలదొ పార్థివుఁ డెట్టులు కాఁ గలం డొకో
పాండవు లెట్లు కౌరవునిఁ బట్టుకొనం గ వారొ డైవ మె
ట్లుండెఁ నొకో యటుచుఁ గడు సూచ్చుచుఁ బేర్చినచింత వారలం
దుండినయంత నమ్మడువ్రనోవ్వకు వచ్చెను భాగ్యసైన్యముల్. 211

క. అయ్యవసరంబునఁ బాండవాగ్రజుఁడు గదా గ్రజుం గాంచి యిట్లనియె. 212

శా. దైవీమాయనుజేసి కౌరవకులాధ్యక్షుండు డంభన
ప్రావీణ్యంబున నిందు డాఁగె నితరుల్ భంజింపఁగా లేరు దు
ర్భావపుం డీనికృతిజ్ఞుఁ డెట్టినికృతిం బాటించిన స్వీనికిఁ
దేవాధీశుఁడు తోడు సూపిన నరుఁ గ్రేణించి పో వచ్చునే. 213

క. ఒక్కింతలోన నీళులుఁ, డొక్కటిఁ గయ్యమునయందు నీర్గినవాఁడై
దక్కినపుసామిచేతికిఁ, దక్కినవానిగ జగంబు తప్పక చూచున్. 214

వ. అనిన జనార్దనుం డి ట్లనియె. 215

క. మాయావియైనవానిఁ, మాయం గెలువంగ నొప్ప మహితలమున నీ
మాయాత్ము నీవు మాయం, జేయుచు నోడించి జయము చేకొన వలయున్. 216

వ. అని మఱియును. 217

ఉ. మాయకు మాయ మం దనుచు మాన్యులు వల్కుచు నుండ్రు గావున
న్మాయలమాఱి మాయమెయి మార్కొని మాన్పరు ప్రుందఁ జేయుచుం
డ్రాయమకేశ్వరుండు మును నాలమునం దలవ్యక్రముఖ్యుల
మాయ లనేకము ల్గొనిపి మర్దన సేయుట లాలకింపమే. 218

నీ. శ్రీమహావిష్ణు వాశ్రితపక్షపాతియై, బలిని బంధించె నుపాయమునన
హరి హిరణ్యాక్షుని నడఁచి తదగ్రజు, వధియించి పుచ్చె నుపాయమునన
రామచంద్రుఁడు తొల్లి రావణుఁ బరిమార్చెఁ, బ్రభనంబునందు నుపాయమునన
కార్తికేయుఁడు లోకకంటకుం దారకుఁ, బట్టి మర్దించె నుపాయమునన

తే. మఱియు నిల్వలవాతాపిమాంసభుజులు, విప్రచిత్తియుఁ ద్రిశిరుండు వీరు లైన
సుందుఁడుపసుందుఁడును డొట్టియెందఁ జేని, ప్రాణములు వాసిరి క్రియాభ్యుపాయమునన.

తే. ధర్మనందన నీ విష్టు తగునుపాయ, మెద్దియే పన్ని మాయావి నిద్దురాత్మ
ధార్తరాష్ట్రునిఁ దెగటార్చి దలఁపు మనుచు, వెరవుబోధించెఁ గృష్ణుఁడు వెరవరియయి.

వ. ఇట్లు బోధించినంతఁ గౌంతేయాగ్రజుండు జలాంతర్గతుం డైనసుయోధనుని సంబో
ధించుచు ని ట్లనియె. 221

—: ధర్మరాజు మడుగునఁ డాఁగియున్న దుర్యోధనుఁడు వచ్చుట :—

ఉ. క్షత్రియజాతిలోఁ స్వయంవరసంభవులం దుదమట్టఁ జేసియున్
ధాత్రి యుగాంతసంస్థితి గఁ దాఁగిలిమూఁతల నాడుచుం దనూ
యాత్రను వీర్పఁ జొచ్చడుప్రయత్నము సేసి మడుంగునీటిలో
గాత్రము దాఁచుకొంటె యిది కా దనరే జను లోసుయోధనా. 222

మత్త. లెమ్ము లెమ్మిఁక నైన నెమ్మది లేవడిం దిగఁ ద్రావి బీ
రమ్ము సూపుచుఁ బోర నుండుము రాజధర్మము పూని నీ
కమ్మొయిం గలమానదర్పము లవ్వి యెక్కడి కేగె ని
న్నిమ్మహీప్రజ పోటుబంటుగ నెంచు నంతయు వమ్మయే. 223

తే. క్షత్రియుండవు కురుకులసంభవుఁడవు, కులము జన్మముఁ దలపోసి కొనుచు నైన
వెఱపు విడువుము పో రీగి వెడలు టరయ, నార్యజుష్టము స్వర్గదాయకము గాదు.

ఉ. తాతలు తండ్రులుఁ సుతులు దాయలుఁ దమ్ములు మామలుఁ సమా
ఘాతమునందుఁ జచ్చుటలు గన్నులఁ జూచియు ఘాతుకుండవై
భీతిన మేని నోమఁ కొన భీమునిబాఱికిఁ దప్పి వచ్చితే
నీకలపోత నీచ మని నే నన నేటికిఁ జేటతెల్లమే. 225

శా. శూరంమన్యుఁడ వీవు గాని యరయఁ శూరుండవా కావు నే
శూరాగ్రేసరుఁడన్ ఘనుండ ననుచుఁ లోఁజీసథిం జెప్పకొం
దారా శూరులు పాఱిపోవుదురె ప్రత్యర్థిస్థితిం జూచి యే
ధీరత్వంబు దలంచి యి ట్లరిగి తేదీ చూపు మీపట్టునన్. 226

క. తమ్ములు దడములు వోవన్, సమ్మతి పడి యెట్లు బ్రదుకఁ జాలితి విది ధ
ర్మ మ్మని తలఁచితె చా ల్చా, ల్లె మ్మనికిం దిగుము నీకు లివ లేదొకో. 227

మ. శకునిం గర్ణుని నాశ్రయించి తమరే సర్వంబు సాధించువా
రిఁక నే మర్త్యుఁడఁ గా నటంచు ననుఁ నీవే కానఁ గా లేక మో
హకుతారంబునఁ గొట్టుకొంటి వెఱపై నామోహ మేమయ్యె దా
నికిఁ దారాక్షణమె యిప్పలాయన మిసీ నీచెయ్దు కే మందుఁ బో. 228

సీ. నీపౌరుషంబును నీపరాక్రమమును, గంగపా లైసితే కౌరవేంద్ర
నీదుమానంబును నీదుగర్వంబును, మంటలోఁ గలిపితే మానవేంద్ర
నీకృతాస్త్రత్రయమును నీభుజాబలమును, గాలికిఁ బోయెనే కాశ్యపేంద్ర
నీధైర్యగరిమంబు నీగభీరత్వంబు, బూడె పాలయ్యెనే పూరుభేంద్ర

తే. నీదుపేరెల్ల నింగిపూనెఱిగఁ జేసి, నీళులం డాగితే చాలుచాలు నింక
రాజధర్మము దలఁచితే నోజ గలిగి, రమ్ము మాతోడఁ బోరుము రాజరాజ. 229

ఉ. పూజ్యత గన్గి రమ్మనికిఁ బూనుము మమ్ము నెదిర్చి యోర్చి సా
మ్రాజ్యము నొందు మందులకు మూలితివేనియుఁ జచ్చి స్వర్గభూ
రాజ్యసుఖంబు లొందు మిది రాజులధర్మముగా నొనర్చె ముఖ్
బ్రాజ్యపరార్థుఁ డానలువ రాజవ యే నటు సేయ నెంచుమా. 230

—: దుర్యోధనుండు నీటనుండి ధర్మరాజున కుత్తరం బిచ్చుట. :—

వ. అని పలికినపలుకు లాకర్ణించి యవకర్ణించుచు జలాంతర్గతుఁ డగునీతనయుండు ధర్మ
తనయుండు విన ని ట్లనియె. 231

ఉ. ప్రాణభయంబు గల్గు టది ప్రాణికి నైజమ యట్లు లైన నేఁ
బ్రాణభయంబునం దొలఁగి నట్టిఁడ గాను రథంబు నాయుధ
త్రాణము లేనివాఁడ నయి రక్షకు లెవ్వరు లేక యొంటి నై
త్రాణ చెడంగ డయ్యుట ప్రదంబునఁ జేరితి విశ్రమింపఁగన్. 232

ఆ. ఇంతలోన మీరు నిట విశ్రమింపుఁడు, నేఁడ చేఁతి వచ్చి నాదుశక్తి
కొలఁది మీఱి పోరుకొందు మి మ్మందఱఁ, నన యుధిష్ఠిరుండు ననియె నిట్లు. 233

క. నినుఁ దడవుచు మే మింతటి, దనుకన్ విశ్రాంతి గాంచి తగి యుంటిమి నీ
వును దేఱుకొంటి వీక మ,మ్మని గెల్వుము రమ్ము తడయ నది యేమిటికిఁ. 234

క. మము గెలిచి మహీరాజ్యసుఖము నొందెదు కాద యేని కయ్యమునం ద
స్త్రము ఖంబునఁ దెగి పరమో, త్తమవీరస్వర్గ మొందెదవు నిక్కముగన్. 235

వ. అనిన దుర్యోధనుండు. 234

చ. ఎవరికిఁ గాఁగ రాజ్యము వహింపఁ దలంచితి నట్టినాదుబాం
ధవులును దమ్ములున్ రణమునం దెగి రిప్పుడు శూన్యరత్నమై
నృవరవిహీన మైనధరణి న్నిధవం బలేఁ బొందనొల్ల ని
క్కువముగ మిమ్ము నోర్చుటకుఁ గోరుదు మీదగుత్రు ళ్ళడంచుచున్. 237

సీ. అదియుఁ గార్యము గాద యని బుద్ధి యగుదెంచు, ద్రోణభీష్మాదులు త్రుంగు దాన
రిత్తరాజ్యం బెల్ల నిత్తఱి నీనెత్తి,పయిఁ బెట్టుకొనుము నాపట్టు వదలఁ
దాతల భ్రాతలం దండ్రులఁ బుత్రుల, మిత్రుల గోల్పడి మిగిలి నేను
దగుదు నంచును బ్రదుకఁగఁ జాల నైశ్వర్య, ముంది మీ రెంతయు నలరుచుండ

ఆ. రాజ్యకాంక్ష యెల్లఁ బూజ్య మయ్యెను నేఁడ, తోలు దాల్చి నే వనాళి కేగి

కడుతపం బొనర్చి కైవల్య మందెద, జీవితాశ నాకుఁ జెల్లెఁ జూవె. 238

చ. అరదములున్ గజంబులు హయంబులు కాల్వురు నిష్టబాంధవుల్
దొరలును యోధులుం దెగియు దుర్గము పోయియు సర్వశూన్యమై
బరిబయ లైనయిప్పుడమిభార మదంతయు నీవ పూను మో
నరవర ! నీకుఁ దమ్ముల కనామయ మయ్యెడు లెమ్ము పొ మ్మికన్. 239

వ. అని పలికెడువానిపలుకు లాకర్ణించి యుధిష్ఠిరుండు పెండియు. 240

శా. ఆర్తాలాపము లిట్లు నీళ్ళగమిలో నల్లాడుచున్ దైన్యవి
స్ఫూర్తిన్ బల్కనసీదుపల్కు లివి యింపుం గూర్చ వత్తిత్తిరీ
గర్తధ్వానము పోలెఁ జాలు నిక నీగం జాలుదే నీ విలా
భర్తృత్వంబున ధర్మవృత్తి గొన నే భావింప నోతమ్ముఁడా. 241

క. రాజులకుఁ బరిగ్రహమే, రాజద్ధర్మంబు గా దరయ నీ విడుటల్
యోజన చెడి నేఁ గొనుటల్, రాజ్యనిమూట నిన్ను రాల్చియ కొందున్. 242

సీ. ఈశ్వరుండవు గాని యీ పెట్టు లీపృథ్వి, యీఁ దలంచితొ నాకు నిచ్చువాఁడ
వేని నాఁడు శమంబు నెంచి శ్రీకృష్ణుఁడు, యాచింప నిసుమంత యైనఁ గాని
యీనంటివే యిప్ప డిత్తు నం టిది యేమి, చిత్తవిభ్రమ మొకో చెప్ప మయ్య
పగతెత్తి రా నెట్టిపార్థివుండే నేల, నీ నుండునే మూఢుఁ డీవు తలఁప

తే. సూదిమొన మోపునంతటిచోటు నైన, నదల ననునీవు మీఁదికి వచ్చుకతన
ని ట్లనుచునుంటి వె ట్లైన నిపుడు బ్రదికి,పోవఁ జాలవు రా రమ్ము పోరుకొనఁగ. 243

క. నీవును నేనును ధరపై. జీవంబులతోడ నుంట చేకుఱె నేనిన్
మావిజయమందు సంశయ, మావిష్కృత మగును జూవె యఖిలప్రజకున్. 244

క. నీజీవిత మంతయు నా, చేఁ జిక్కిన దిపుడు నిన్ను జీవించెడున
ట్లేఁ జేయనెంతుఁ గానీ, రాజాధమ! నిను జూమింప రా దరి వగుటన్. 245

తరువోజ. జతుగృహంబునఁ గాల్చి సర్పసంతతులఁ జాఁ గఱపించి విషంబు పెట్టించి
గతి దప్ప నీళ్లలం గట్టి త్రోయించి కపటంపుజూదంబు గల్పించి సిరులు
జీతియు హరించి వంచించి నో నాడి చెఱఁ బట్టి సభ కీడ్చిచెట్టలు చేసి
సతము గాతించినశత్రుండ నగుట సంతసింతురు నీదు చావన్న జనులు. 246

ఇందువదన. తప్పదెటులైనను నిఁదాఁకుదుముగానన్, చెప్పననుర మ్మికిఁ దేఱుకొనియంచున్
విస్ఫగలవీర్యమున వీరవిజయోత్సుల్, చొప్పడ వచించె యమసూతి దగుతిరిన్. 247

—గదాయుద్ధపర్వము—

వ. అని ధర్మనందనుం డుల్లసం బొడై నని పలికిన విని ధృతరాష్ట్రుండు సంజయుని దిక్కు మోమై యి ట్లనియె. 248

చ. కొడుకు నిసర్గమన్యువునఁ గూతినవాఁ డతఁ డిట్లు బెట్టిదం
బడర వచించుచుండ నెటు లయ్యెనొ ము న్నెపు డిట్టితగ్గనల్
గడుకొన నాలకించి యెఱుఁగండు నృపత్వమతిన్ జనైకమా
న్యుఁడు ఘనుఁడై ప్రవర్తిలుచు నుండెడువాఁడు శుభప్రసంగతిన్. 249

సీ. తలఁపనే డాతపత్రచ్ఛాయ నర్కుఁడు, ఛాయనుం బలె నెప్డుఁ బాయకుండు
మ్లేచ్ఛాటవికు లాదిమేదినీశ్వరు లెల్ల, జీవింతురో వేనిచెల్మిబలన
సకలావనీనాథసంస్తూయమానమై, వెలయుచునుండునో వేనిపేర్మి
నాయకమణి ఓలె నేమెఱ నెవ్వండు, తమ్ముకుఱ్ఱలలోనఁ దనరువాఁడో

తే. యట్టిరాజాధిరాజు నాయాత్మజుండు, స్వజనబంధువిహీనుఁడై చకలు విడిగి
పడ్డచోట నరుల్ ముట్టి పలుక నట్టు, లెట్టి ప్రత్యుత్తరం బిచ్చు నెఱుఁగఁ జెపుము.
వ. అనుటయు సంజయుం డతని కి ట్లనియె. 251

—దుర్యోధనుండు గనతో హ్రదంబునుండి వెడలి వచ్చుట—

చ. అనుజులతోడఁ గూడి శమనాత్మజుఁ డగ్గతి నిగ్గులోక్తులం
బనివడిఁ బల్కుచుండ జలమధ్యగతుం గయి నీసుతుం డవె
ల్లను విని వాని కుత్తరములుం బచరింపఁగ వెచ్చ నూర్చుచుం
దనకరముల్ విదిర్చుచు హ్రదంబుననుండి హ్యదంకరంబునన్. 252

వ. యుద్ధంబునం గృతనిశ్చయుండై యుధిష్ఠిరుం గూర్చి యి ట్లనియె. 253

ఉ. మీరు నమిత్రబంధుల రమేయపదాదిరథేభసైన్యవ
స్ఫారబలప్రచారుల రపారశరాయుధసాధనోత్కరో
ద్ధారసమంచితౌజుల రుదాసుల రే నొకరుండ నాయుధా
ధారము లేనివాఁడ విరథత్వము నొందినవాఁడఁ గావునన్. 254

క. మీ రందఱు నొక్కుమ్మడిఁ, బోరికి రా నేల నిలిచి పో రొనరింపం
గోరుదురె యొక్కఁ డొకఁడుగఁ, బోరినఁ జూపుదును నాపోటరితనమున్. 255

ఆ. పలువు రొకని నఱుమఁ బాడియుఁ గా దేను, గత్తళంబు లేక కడు నలసియు
సొలసి యుంటిఁ గానఁ బలికితి నిటు గాక, మీకు వెఱచినట్టివాకు లగునె. 256

ఉ. ఏల వచింప జిష్ణుఁడును గృష్ణుఁడు నీవు వృకోదరుండు పాం
చాలురు మా ద్రిబిడ్డలును సాత్యకియుం గలనీదుసైనికుల్
పోలఁగఁ గూడి వచ్చినను బోకడఁ బెట్టెద నొక్కఁ-రుండ నై
యాలములోన జంకు గులమందున లేదు నిజంబు చెప్పెదఁ. 257

తే. సజ్జనులకీర్తి ధర్మము జాడ నడచుఁ, గావునం ధర్మమునఁ గీర్తి గడన సేయఁ
దలఁచి పల్కితి నిట్టు లోధర్మతనయ, చూడు మిపు డెట్లొనర్తునో కూడి మిమ్ము.

చ. ఋతువుల వత్సరంబు వలె నెల్లర మి మ్మిఫు డాక్రమించి దీ
ధితుల దివాకరుం డుడుల తేజ హరించినయట్లు మీబల
ప్రతతుల నెల్ల వ్రేల్మిడిన పాయఁగఁ జేయుదుఁ జక్క- నిల్వు మే
ఖితిపయి నుండి శత్రుమును జేకొన కుండినవాఁడ నయ్యునుఁ. 259

వ. నన్నిట్లు నిష్ఠురవాక్యంబుల నలయించిననిన్నును నీవారి నందఱను నే నిప్పుడ
రూపడంచి నాకై కదనంబునం బెగినభీష్మ ద్రోణ కర్ణ శల్య బాహ్లీక సోమదత్త భగ
దత్త జయద్రథ శకుని భూరిశ్రవఃప్రభృతులఋణంబు గడముట్టం దీర్చెదం జూచు
చుండు మని పలికి యూరకున్నంతఁ గొంతేయాగ్రజుండును. 260

ఉ. ఆడితి శత్రధర్మ మటు లుంచు సుయోధన ! నీదుబుద్ధి యు
ద్దేడిత మయ్యె శూరత వహించి యొకండవ యెల్లవారిఁ బో
రాడుదు నంటి ర మ్మొకని నాఁగి పెనంగుము లాతు లంచఱుఁ
వేడుకఁ జూచుచుండెద రనిం గొను మిచ్చెద శత్రు మిచ్చగన్. 261

వ. మఱియు నొక్క-మాట చెప్పెద నాకర్ణింపుము. 262

క. మాలో నెవరే నొక్క-ని, నాలంబునఁ గూల్చి నట్టి ఘాతివ యేనిన్
నేలఁ గొని యేలు మాతఁడు, కూలిచినఁ స్వర్గ మందుకొనుము నరేంద్రా. 263

వ. అనుటయు సుయోధనుండు. 264

సీ. ఒకఁడ నాతోఁ బోర నుత్సహించినయేని, శూరునితో నాకుఁ బో రొనఁగుము
నీకు సమ్మతమేని నేను గుదెం గొందు, నట్లన్యుఁడుఁ బదాతియై పెనంగ
నగు విచిత్రములు రథాయోధనము లెన్ని, యో చెల్లె నీగదాయుద్ధ మెన్న
నత్యద్భుతం బగునస్త్రపర్యాయము, యుద్ధపర్యాయము నొప్పమీఱు

తే. నేఁడు నాగదతో నిన్ను నీమసోదరులను బాంచాలసృంజయాదులను సైని
కులను దెగటార్తు దేవేంద్రుఁ డలిగి వచ్చి, నేని చలియింప నింతయు మానవేంద్ర.

ఉ. నావుఁ జే నొకండ కదనమ్మునకుం గదఁ బూని వచ్చెదం

జేవ నెదిర్చి పోరుకొనఁ జిత్తము నేయుము పూరుషుండ వై
నీవలనం ద్రినేత్రుఁ డని నిల్చిన నీబ్రతు కింక నుత్తఁడై
పోవు నటంచు ధర్మజుఁ డపూర్వవిధంబునఁ బల్కఁ బల్కినన్. 266

సీ. హ్రదజలాంతర్గతుఁ డగు నీసుతుఁడు విని, బిలమహానాగమువలెను రోఁజి
కశలఁ దాటించినఁ గనలెడు నుత్తమతురగంబుతెఱఁగునఁ గెరలు గుడిచి
జాతరూపపరిష్కృతాతిభారసహంబు, నగుగదాదండము నంసపీఠి
నమరించుకొని స్తంభనము వాయ మడు వెల్ల, వడిఁ గలంచుచు నీరు వెడలి పచ్చి

తే. పట్టపవలింటిసూర్యునిపగిది వెలుఁగు,చున్నపుడు వాని నచ్చట నున్నవారు
శృంగమునఁ బొల్చుభూధ్రముభంగి శూల,పాణి యగునంతకాంతకుపగిదిఁగనిరి.267

వ. అట్లు కాంచి పాంచాలురును బాండవులును హర్షోత్కర్షమునంజేసి చేతు లప్పళిం
చుటయు నప్పరుషాగ్రగణ్యుం డది యపహాసం బని తలంచి కోపారుణితాక్షుండ
గుటిలభ్రూకుటియును దష్టదశనుండు నై యెల్లవారిం గలయఁ బరికించి యి ట్లని

—ధర్మజ దుర్యోధనుల సంభాషణము—

మ. అపహాసంబులకున్ ఫలం బిపుడ మీ రస్మద్గదాభూతపా
తపరిత్యక్తశరీరులై జమునిచెంతం జేరి కైకొందు రం
చపు డెల్లర్పడ గోవృషంబుగతి నుగ్రారావ మేపార నా
ర్చి పరాక్రాంతి నెసంగె నంగమున నీ ర్వె శ్రాంతయుం బొత్తుగన్.

తే. రక్తధాతుపరీతపర్వతముభాతి, రుధిరపరిషిక్తగాత్రుఁడై ప్రథితశక్తి
నంసపీఠి గదాదండ మమర నాడ్చు,నతని నంతకుఁ డని యెంచి రచటివారు.

వ. అట్టియెడ బిట్టార్చుచు ధార్తరాష్ట్రాగ్రజుండు పాండవాగ్రజుం దిలకించి యి ట్ల

చ. ఒకఁ డొకఁడే ననుం జెనక నొయ్యన రండు రణం బొనర్పఁగా
నొకరునితోడఁ బెక్కురకు నొప్పదు పో రిది ధర్మ మే నవ
ర్మకుఁడను శ్రాంతుఁడన్ జలభరప్లుతుఁడన్ ఋతవిగ్రహుండ ధా
ర్మికుఁడవు నీ వెఱుంగుదు వరిందమ యుక్త మయుక్తము న్మదిన్.

చ. అనుడు నజాతశత్రుఁ డను నయ్యరె నీదగుధర్మచింత కే
మన నభిమన్యు నొక్కని మహారథు లండఱుఁ జుట్టుముట్టి చం
పినయపు డెందుఁ బోయె నిరపేక్షము క్రూరము క్షత్రధర్మ మం
చనఁ దగుఁ గాక యున్న నటు లయ్యెడునే నినుబోటు లుడఁగన్.

తే. అఖలధర్మజ్ఞులును శూరు లైనమీరు, పదుగు రొక్కని హింసింపఁ బాడి గాదు

న్యాయమునఁజేసి సంగ్రామ మాచరింతు, ననుచు సమయముచేసి యట్లగునె చేయ.
తే. సకలజనులును సంకటసమయమందుఁ, దడవుచుందురు ధర్మశాస్త్రంబెల్లఁ
బదమునం దుండఁగన్న డెప్పటికిఁ గాని, చావ మని పరంబును గానఁ బోవ రకట.
ఉ. మాటకు నిట్లు చెప్పితిని మాదృశు లెప్పుడు ధర్మసంగతిఁ
దాఁటరు కత్తళం బిదిగొఁ దాల్పుము సల్పుము కేశపాశముం
బోటున కేది యిష్ట మది పొందు మొసంగెద సాధనంబు సీ
వేటికి సంశయింతు వని కెత్తుము మొత్తుము శత్రుసంఘతిఁ. 275
క. ఏపురము వేము పాండు, త్కొన్నరపుత్రులము గలము మాయం దొకనిఁ
నీవలసినట్టివానిని, జేవమెయిన్ గెలిచికొనుము క్షితితల మెల్లఁ. 276
[redacted]బ్రదు కొకఁడ తక్కఁ నీబలమందుఁ, గోరుకొను మెద్దియే నిత్తుఁ గొసరకనుముఁ
[redacted]గవచమును శిరస్త్రాణముఁ గైకొని గద, ద్రిప్పచును వాని కిట్లని చెప్పఁ దొడఁగె.
[redacted]యోయధిష్ఠిర ! నేను మీయన్నదమ్ములలో నేరితోఁ బోర నౌనో చెపుమ
[redacted]హదేవుఁడో సవ్యసాచియో భీముఁడో, నకులుఁడో నీవొ నఁ దాఁకువారు
[redacted]గదాదండమునఁ మిమ్ము నిర్జించి, మించినపగ యడఁగించుకొందు
[redacted]నేన పాఁకఁగ రాదు గాని నా, కుద్ది యెవ్వఁడు గదాయుద్ధమందు
[redacted]మున మీరు పోరిన నపజయంబు, నందెదరు రాదుమాట సత్యంబొ కాదో
[redacted]నయ్యెడు నిప్డు నన్ గలన నోర్చు,మేటి గదఁ గొని రా నొప్పనేటి కొదుగ.
[redacted]ర్యధుర్యం డగుదుర్యోధనుండు మాటిమాటికిం గర్జించి పలుకుచుండ వాసు
[redacted]ము క్రుద్ధుఁడై యతండు వినకుండ ధర్మరాజుం బిలిచి యి ట్లనియె. 279

—శ్రీకృష్ణుండు ధర్మజునితోఁ బ్రసంగించుట—

[redacted]లుఁ బురె ! నరేశ్వర! ప్రశంసకు నెక్కుఁగఁ బల్కినట్టి [redacted]
[redacted]లములోన మ మ్మొక్కని నాఁగితి వేని సమస్తభూతలం
[redacted]లఁగ నిత్తు నంటి విది యేటివివేక మొ నిన్నుఁ గాని [redacted]
[redacted]లనికట్టఁ గాని కవవారల నేనియుఁ గాని పిల్చెడిన్. 280
[redacted]లిచిన నేమి యయ్యెడిని వీరిడి [redacted]తివి యేటిసాహసం
[redacted]లికితి సీకృపారస మయో గుదెపోరుల మీరు వాని కే
[redacted]లందికి రా రయఃపురుషుఁ గూడియితండు త్రయోదశాబ్దముల్
[redacted]కలన వృకోదరుం గెలువఁ గా గద నేర్పరి యయ్యె వింటివే. 281
[redacted]చ. వృకోదరుండు తక్కఁ దక్కువీరుఁ డొక్కఁ డెవ్వం డిం

తకుఁ గదారణంబునందు ధార్తరాష్ట్రు నోర్చుశ
క్తి కల్గి యుంట వింటి మోటు కేవలంబు శక్తియై
వృకోదరుం డెసంగు నేర్చి వేర్చి యీతఁ డొప్పెడున్. 282

క. నేరుపు బల మనురెంట, స్నేరుపె తలమీఱఁ గాన నేర్పరి యగునీ
వీరుని మారుతి మార్కొని, పోరంగా నోపఁ డనెడిబుద్ధియుఁ బొడమున్. 283

తరువోజ. తొలి నీకు సుబలపుత్రునకు జూదంబు, దొడరినట్లలు వీనితో విషమార్థ
మలయింపఁ దెచ్చితి వయ్య! దాయాది, నలరించుమార్గము నక్టె చేబట్టి
తిల నీదుప్రజలకు నెప్పటికప్ప, మెలయింపఁ జేసితి వేమందు నిన్నుఁ
గలన నెల్లర గెల్చి కలఁ డొక్కఁ డతని, కతనఁ గోల్పోవుట గలిగె రాజ్యంబు.284

మ. గద దుర్యోధనుతోడఁ బోరుకొన లోకంబందు లేఁ డెవ్వడుం
ద్రిదశుండే సమరుండు నే నతనికిం డీలు న్నిజం బీవునుం
ద్రిదశేశాత్మజముఖ్యులుం దగరు వీనిం దాఁక వాతాత్మజుం
డెద సందేహము నొందఁ జేసెడిని నీ కీసాహసం బొప్పనే. 285

క. నీయీవరదానం బ,న్యాయం బిద్దానఁ బొండునందనులు మహిన్
శ్రీ యుడిగి భైక్ష్యవృత్తికి, నైయడవుల నిడుమ గుడువ నగు విధివ్రాతన్. 286

వ. అనిన భీమసేనుండు విప్వక్సేనుం గని యి ట్లనియె. 287

చ. వలదు విషాద మే నిపుడ వైరము నంతయుఁ బుచ్చి వైచెదఁ
జలమున ధార్తరాష్ట్రు ననిఁ జంపెద నింపెద సంతసంబు మీ
కిల విజయంబు ధర్మజున కింతటిలోనన చూడ నయ్యెడిన్
దెలియ గుణాధికం బగుమదీయగదం బురుడించునే గదల్. 288

తే. అచ్యుతా! నే గదాయుద్ధమందు మందు,ధార్తరాష్ట్రాగ్రజుం దాకఁ దలఁతు మీరు
వేడుకం జూచుచుండుఁడు మూఁడుజగము, లెత్తి వచ్చిన సురలతో నిపుడ కూల్తు.

—శ్రీకృష్ణుండు భీమసేనుని దుర్యోధనునితో గదాయుద్ధంబునకుఁ బుచ్చుట—

క. అలఁతి యగునీసుయోధనుఁ, బలుకంగా నేల యనుదు వసుదేవసుతుం
డలరి బకారి న్మెచ్చుచుఁ, బలికె న్వీ పప్పళించి బరవస మెసఁగన్. 290

మ. బకవిధ్వంసక! నే నెఱుంగుదును నీప్రాగల్భ్య మెల్లఁ భవ
త్కటకుబంతావృతబాహుసార యశముం గైకొంచుఁ గాదే లయాం
తకసూనుఁడు హతాభియాతి యగచుం డళొక్కిత్తి ధాత్రి న్మహో
త్కటకర్ణ రాజ్యనుహవిభూతిఁ బడయం జూడట్టి యుండెం బుమీ. 291

మ. తలఁపం జాలదె లోక మారణమునఁ దర్పంబునం ధార్తరా
ష్ట్రుల నెల్లం గడతేర్చి పేర్చినబలాస్తోమంబుతోడం గళిం
గుల గాంధారుల మాగధాదులను గగ్గో ల్వాట గిట్టించి నీ
బలుపుం జూపితి వెల్లవారలకు నీబాహాబలం బల్పమే. 292

శా. సాంద్రావక్ర పరాక్రమక్రముఁడ వో సామీ! వేమాఱు భూ
మీంద్రు ల్మే లని మెచ్చుమచ్చునను నీ వీధార్తరాష్ట్రాగ్రజున్
దంద్రం జెందక ప్రుందఁ జేసి ప్రతినం దర్కించి మీయన్న కు
ర్వీంద్రత్వం బిడు మయ్యు పేంద్రుఁడు సుఖ శ్వేంద్రుం బలెం గొల్చుచున్. 293

క. కృతి గాన సుయోధనునిఁ, జతనించి ప్రతిజ్ఞ నెంచి సక్థులు విఱుఁగఁ
మృతి నొందఁ జేయు మాతఁడు, ప్రతి యగుచు న్నేఁడు చెఱిసినవాఁ డగు నీకున్.

క. అని పురికొల్పిన సాత్యకి,యును వాని న్మెచ్చె సృంజయులుఁ బొండవులున్
గొనియాడి రంత మాధవి,యును నగ్రజుఁ గాంచి పలికె నుత్సుకుఁ డగుచున్. 295

సీ. అనఘ! నే నీసుయోధనునితో నని నేయ, నుత్సహించుచునుంటి నుల్లమందుఁ
బురుషాధముఁడు వీఁడు దురమున ననుఁ నోర్వ, నోపఁడు నాలోన నున్నకోప
మంతయు ఖాండవమం దర్జునుం డగ్నిఁ, బో లె వీనిపై నిగుడఁ జేసి
నాగదాదండమునం బిండిపెట్టి నీ, హృదయశల్యము పుచ్చి ముద మొనర్తు

తే. మత్సమర్పిత మగుకీర్తిమాలఁ దాల్చి, యెడఁద సుఖయింపుమీ ఖలుం డిపుడ వీఁడు
బ్రాణములతోడ సీయు రాజ్యంబుఁ జేకు, రాజు వగలొందు శకునికర్మంబు దలఁచి.

వ. అని పలికి గదాదండమండితకరుండై లేచి సుత్రాముండు వృత్రుం బోలె నీపుత్రు
బోరికిం జీరుటయు నతం డయ్యాహ్వానంబున కలుకం జేసి మత్తమాతంగంబు
మాడ్కి మారొక్కనం దలంచె నంత శృంగవంతం బగుకైలాసశైలంబుబోలె నేకాకి
యయ్యు భయసంభ్రమంబు లెఱుంగక వీకంజూప నున్నసుయోధనునిం జూచి
పాండుసూనులు సంతసించుచుండ భీమసేనుండు వానిదిక్కు మొగం బై పేరెలుం
గున ని ట్లనియె. 297

క. నీవును నీతండ్రియు మా,పై వేరము చేసి చేయుపాపము లెల్లన్
భావించుకొనుము దుర్మతి, యీవేళకు నైన మదికి నేర్పుడు నేమో. 298

తే. జతుగృహంబునఁ గాల్పించి సాధ్వి యైన, ద్రౌపతినిఁ బట్టి సభ కీడ్చి దొసఁగుగూర్చి
శకునికైతవమున జూద మకట పన్ని, మాకుఁ జేసినకీడులు మఱువ నగునె. 299

తాత్పర్యము. నిరపరాధులమైనమా కిట్లు నీ వనర్చిసయొగ్గు లీ

వరున నన్నియుఁ బేరి చేరఁగ వచ్చెడిఁ ఫలరూప మై
కురుకులాధమ! నీకతంబునఁ గూలె నమ్ములసెజ్జపైఁ
గురుపితామహునంతవాఁడును ఘోరజన్యముఖమ్మునఁ. 300

తే. మఱియు ద్రోణుఁడు కర్ణుఁడు మద్రవిభుఁడు, వైరమున శాదికర్త సౌబలుఁడు నీదు
భ్రాతలును బుత్రపౌత్రులుఁ బ్రాతికామి, రాజులును సైనికులు ద్రెళ్ళి రాజిలోన. 301

ఉ. నీ యొకరుండ వింతకును నిల్చితి వోరి కులఘ్న! నిన్ను నీ
భూవలయాభికాంక్షయును భూరితరం బగునీదుదర్పముఁ
బోవఁగఁ జేసి మాయెడలఁ బ్రోఁగులు వెట్టినదుష్కృతంబుతో
నీవపు వగ్ని కొనటులు నే నిదె చేసెద నాగదావాతిఁ. 302

చ. అనవుడు నీకుమారుఁ డను నార ప్రశంసకు వత్తు విట్లు నీ
ఘతనను నీవ మెచ్చుకొనఁ గల్గితి దీనఁ బ్రయోజనంబు లే
దనిమొన నిల్చి పోరుకొను మప్పటి కేఁ గనుగొంటు నీదుశ
క్తిని గిరిశృంగ మట్టిగదఁ గేల వహించిననన్నుఁ జూడవో. 303

చ. గదఁ గొని పోరుచున్ననను గన్గొనఁ జాలి పురందరుండునే
విదితుఁడు గాఁడు నీ వనఁగ వేఁడవు వెంబరవిత్త! రిత్త శా
రదఘనమో యన న్మ్రొఱయ రాకుము వీకయ కల్గెనేని రా
కదన మొనర్పు మెంతమొనగాఁడవొ కందురు గాత మిందఱున్. 304

తే. అనుచు బీరము లాడునాతనికి నుబ్బు, వొడమఁ బొగడిరి తలశబ్దముల మదేభ
మును బలెన్ హర్షమునఁ దేల్చుచునుగడంకఁ, బొండవులును బొంచాలురుబలిసికవిసి.

తే. అపుడు పాండవులకు విజయమ్ము దెలుపు, నట్లు గజబృంహితమ్ములు నశ్వహేషి
తమ్ములుం దలశబ్దముఁ దవిలి పర్వె, శస్త్రసందీపనమ్మును జదలు ముట్టె. 306

—బలరాముఁడు భీమదుర్యోధనులగదాయుద్ధంబుఁ జూడనిచ్చట—

వ. అట్లాం డొకం బలుకుకొని గదాయుద్ధవిశారదు లగువా రిద్దఱుం దలపడ నున్న
యప్ప డెల్లరు నెడగలుగం గూరుచుండి చూచుచుండి రయ్యవసరంబున నది యం
తయుం దెలిసి బలరాముండు భీమసేనదుర్యోధనులు తనశిష్యులు గావున వారియు
ద్ధంబుచూడ వేడుకం జేసి యచ్చోటికి వచ్చుటయుం జూచివాసుదేవసహితు లగునం
దఱుం బ్రత్యుత్థానాభివందనాదు లొనరించి పూజించి రంతఁ గాతేయాగ్రజుండు
కృష్ణాగ్రజుం బరిరంభణంబున నాదరించి స్వాగతంబు వలికె వాసుదేవార్జును లభి
వందనంబు గావించిరి మాద్రేయులుం ద్రౌపదేయులును దండప్రణామంబు లొనరిం

చిరి సాత్యకియుం బ్రణమిల్లె గదాపాణు లగుభీమసేనదుర్యోధనులుఁ గే ల్మొగిచి రప్ప డప్పరుషోత్తముం డెల్లవారి నాదరించి ధర్మరాజుం గ్రుచ్చి కౌఁగిలించుకొని వాసుదేవార్జునులు నాలింగనంబు చేసి తక్కినవారి సాదరావలోకనంబుల మన్నించి యెల్లవారికుశలం బడిగి వారిమధ్యంబున నక్షత్రగణపరివృతుం డగుమృగలాంఛనుని చందంబునం బొందుపడి విశ్రమించి పాండవసహితుం డగుకృష్ణుం గాంచి నేను దీర్థ యాత్రాచరణశీలుండనై పోయి నేటి కిరువదియాఱునాళు లయ్యె నేఁడు శిష్యులగదా యుద్ధవృత్తాంతంబు విని చూడ వచ్చితి ననిన యుధిష్ఠిరుఁడు దేవా! నీశిష్యులగదా యుద్ధం బెంతయు వింతగొలుపుం గాని చూపు మనియె ననిన సంజయుండు ధృతరా ష్ట్రునకుం జెప్పె నని చెప్పటయును. 307

ఆశ్వాసాంతము.

మ ఇది విహితంబు కృత్య మన హీ యను వారును వేదశాస్త్రములో
పొదలవు పొల్లమాట లనఁ బోయెడువారును జూచుచుండఁ గాఁ
జదువుల మానగించి కొనఁ జాలినవారును దల్లి పిల్ల నా
కొదవినకాంతలం దడవ నుండినవారును గల్గి రక్కటా. 308

క. మనుగడ కష్టం బయ్యెఁ, మనుజేంద్రులు స్వార్థపరులు మత్సరయుక్తుల్
కనుఁగాన రిట్టిపట్టున, ననుఁ నీకడఁ జేర్చుకొనుము ననుపున నీశా. 309

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతంబయిన శ్రీకృష్ణభారతంబునఁ శాంత్య
పర్వంబున ద్వితీయాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః

శ్రీకృష్ణభారతము.

శల్యపర్వము-తృతీయాశ్వాసము.



గలవారని విద్యా
యోగము గలవారు వారియుడుగర లందం
గాఁ గోర్కి నేత హీనము
గాఁ గని నిన్నుఁ భజింతుఁ గరుణావార్ధీ. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు చెప్పిన విని జనమేజయుండు వైశంపాయనుం గాంచి యిట్లనియె. 2

మ. కలహోద్యోగమునందు రాముఁడు బాంధవంబుల్ సమావేశ మై
మెలఁగం జొచ్చిననాఁడు తా నిరుగడ న్మిత్రత్వబంధుత్వముల్
కల వౌటఁ రణమందు నేపెడకు మ్రొగ్గం జిత్తముం జేయ క
గ్గలికం గృష్ణునితోడఁ జెప్పి చనె నాఁగ న్వింటి మాలాగునన్. 3

తే. అతనియాత్రాక్రమంబు ప్రత్యాగమనవి, ధర్మ్మ భీమదుర్యోధనుల్ తనిలి గదలఁ
బోరినప్రకారమును నానుపూర్విక ముగ, నెఱుఁగఁ జెప్పము నా నతం డిట్టు లనియె.

సీ. పాండునందను లుపప్లావ్యంబునం దుండి, వనజోదరుని సంధి కనుచుటయును
బొత్తు పొసంగమిఁ బురుషోత్తముఁడు వచ్చి, సర్వ మెఱింగించి సమరయాత్ర
ప్రకటించుటయు మున్ను పలికితిఁ దెలియంగ, బలములఁ గూర్చునప్పట్టునందు
బలభద్రుఁ డనుజన్మఁ బరికించి ధార్త రాష్ట్రులకును సాయంబు సలుపు టొప్పు

తే. ననిన దానికి సమ్మతింపనిముఖారి, కలిగి బలుఁ డేగె దీర్థయాత్రలు పొనర్ప
భోజుఁడు సుయోధనునిఁ జేరఁ బోయెఁ గృష్ణ, సాత్యకులుపాండవేయులసరసఁజనిరి.

వ. అట్లు రోహిణేయుండు పుష్యయోగంబున ద్వారకానగరంబున సర్వసంభారంబులు సరోపకరణంబులును సమకూర్చుకొని సువర్ణ రజత రత్న కుంజర ధేను రథోష్ట్ర వాహన వస్త్ర సముదాయంబుతో వెన్నంటి రా భృత్యుల నియోగించి శ్రోత్రాగ్నులం దేర యాజకులకుం జెప్పి ఋత్విజులును ద్విజోత్తములును సుహృద్వరులనుం బరివేష్టింపఁ బయనం బయి పథిశ్రాంతులకు బాలురకును వృద్ధులకును వాహ

నంబు లొసంగి నపరివారుం డై తరలి పోవుచు సరస్వతీతీర్థంబుల నందు నందు బ్రాహ్మణోత్తములకు గోభూహిరణ్యాదిదానంబు లొసంగి యెల్లవారల నిష్టాన్న పానీయంబులం దనుపుచు సర్వలోకసుఖావహంబుగఁ దీర్థయాత్రం గావించుచుఁ గ్రమక్రమప్రయాణంబులఁ గురుక్షేత్రంబునకుం జనుదెంచె ననిన జనమేజయుండు సారస్వతతీర్థంబు లెవ్వి యెవ్వి యె ట్లెట్లు సేవించె వివరించి చెప్ప మనిన వైశంపాయనుం డాకర్ణింపు మాసంకర్షణుండు మునుమున్న సరస్వతీసముద్రసంగమస్థానం బైనప్రభాసతీర్థంబున కరిగి యందుఁ గృతావగాహనుం డై యనేకదానంబు లాచరించె నాకర్ణింపుము. 6

—బలరాముని తీర్థయాత్రాప్రకారాభివర్ణనము—

తే. తొల్లి చంద్రుఁడు క్షయరోగదూషితుఁ డయి, యాప్రభాసమునం దీర్థమాడియఱువఁ
దెవ్వు లరుగఁ దొంటియట్టులు తేజరిల్లి, జగము భాసిల్లఁ జేసె విశాపుఁ డగుచు. 7

చ. అన జనమేజయుం డను మహాత్మ! హిమాంశుని కట్లు యక్ష్మ రాఁ
బని యెది మజ్జనం బొనరుపం గత మెయ్యది యెట్లు మజ్జనం
బొనరించెఁ దత్ప్రభావమున నున్నతరోగము నెట్లు వాసె నే
విన మది చేసితిం దెలుపవే యన నాతని కాతఁ డిట్లనున్. 8

ఉ. దక్షుఁడు తొల్లి చంద్రున కుదాతర నిచ్చి పొనర్చెఁ బెండిలిఁ
బుత్రసమాఖ్య నొప్పెసఁగు నిర్వది యేఁడ్వురఁ గన్నకన్నెలఁ
లక్షణలక్షితాంగు లయి నల్వగువారల నొంది యిందుఁ డం
దక్షయ మైనప్రీతి గలఁ డై యిడె రోహిణియందు డెందమున్. 9

మత్త. తక్కు నిర్వదియార్వు రగ్గతిఁ దమ్ము జూడక యున్నయ
చ్చుక్కరాయని కల్గి కల్గినశోకపాకముపెంపునం
బొక్కుచుం జని తండ్రి కంతయుఁ బూస గ్రుచ్చినమచ్చునఁ
జొక్కి చెప్పి వచించి రి ట్లని నుచ్చిభుల్ గడుఁ బోచ్చెఁగఁ. 10

క. పతి యొల్లనిజీవన మని, సతికిఁ నిష్ఫలము గానఁ జంద్రుని విడి మే
మతినిష్ఠ నిరశనవ్రత, మతుకం దపియింతు మింద యై నీకరుణన్. 11

తే. అని నివేదింప నాదక్షుఁ డాగ్రహమునఁ, బిలిచి జాబిల్లి నీ వెల్లవెలఁదులందు
సమత వర్తింపు మట్లుగా నలుపవేని ,నిను స్పృశింప వచ్చు నధర్మ మనుచుఁ జెప్పి.

వ. బోమరిగలం గని శశాంకుండు నాశాసనంబునం జేసి మి మ్మింతటి నొక్కచందంబున

నట్లు సేయ కెప్పటియ ట్లున్న వారు మరలఁ దండ్రిపాలికిం జనుదెంచి రోహిణీ
ప్రియుండు నీమాట నిరాకరించె మీ మింక నందుఁ బో నెల్ల మనిన నతండు మఱి
యు జామాతం బిలిచి నీవు నీనెలంతల నెల్ల నొక్కరూప నా జూడకున్న శపించి
పుత్తునని పుత్రికల వానితో నంపిపుచ్చె నతండు నెప్పటియట్లు రోహిణీసక్తచిత్తుం
డై యుండె నశ్వినీన్యాదు లందుల కలిగి మగిడి జనకునికడకుఁ జని విన్నవించుటయు
నతండును. 13

శా. ప్రాంచత్కోకధభరంబున న్విధునిపై నారాజయక్ష్మం బ్రయో
గించె న్నాఁడుసుతం దదామయమునన్ తీఱించి తచ్ఛాంతికై
కిం చాతం డధికేష్టులం జలిపియుం గించిత్ఫలం బేనియుం
గాంచం జాలక నాఁడునాఁటఁ గృశుఁడై కన్పట్టె నప్పట్టునన్. 14

క. అఱుఁదెవులున నబ్జం డ,త్తెఱఁగునఁ దఱుగుటయు నోషధీపతి యెల్లం
దఱిగె న్నీరసమై తినఁ,దొఱయక ప్రజయును జుయించెఁ దోరము గాఁగన్. 15

తఱుఁవోజ అంతవేలుపులెల్ల నబ్జునికడకు నరుదెంచి నీకూప మలఁతి యై పోవు
నంతకంత కి దేమి యున నాతఁ డిట్టు లనియె దఱుణశాప మది నాకృశత్వ
మంతకుఁ గారణం బయ్యె నా నెల్ల రాప్రజాపతిచెంత కరికి మహాత్మ!
శాంతించి శశి కైనశాపంబు వాపు సన్నగించె నతండు స్వల్పశిష్టుండు. 16

చ. అతఁడు జుయింప నోషధు ల వన్ని జుయించుఁ బ్రజాజుయంబు నౌ
జీతిఁ బ్రజ లేనిమాయునికిక్ ఫల మెయ్యది లోక మెద్ది నీ
మతి నిది యంతయుం దెలిసి మాదెనఁ గూర్మి పొసంగ యామినీ
పతిఁ గరుణింపవే యనుచుఁ బ్రార్థనముం బచరించి రెంతయున్. 17

వ. ఇట్లు ప్రార్థించినఁ బ్రజాపతియును. 18

ఉ. నావచనం బమోఘు మది నాకును మీకును గ్రమ్మఱింపఁ గా
బోవ దుపాయ మొం డొకఁడు పోహాణ చేసి వచింతు నింక నీ
శేషులుఁ గెల్లపఱ్ఱుల వరించి సమప్రియతం జరింపఁ గా
భావ మొసంగినంతపిదపం బొసరించెదుచొప్ప చెప్పెదన్. 19

సీ. అమరుఁ బశ్చిమసముద్రమున సరస్వతీనది సంగమించినపదమునందు
సదమలతీర్థరాజము ప్రభాసము నాఁగ, నందు జలంబొడి చందురుండు
దేవదేవుని మహాదేవు నారాధించి, మరల నెప్పటియట్లు మనఁగ గలఁడు
ప్రతిమాసమును బూర్వపక్షమున వృద్ధి,నపరపక్షమున జుయంబు నొందు

తే. నినిన దేవళ్లు చంద్రున కది వచించి, యతనితోడ సరస్వతి కనుగమించి
రిందుఁ డత్తీర్థరాజమునం దమాన, నాడి శీతాంశుఁ డై లోక మరలఁ జేసె. 20

వ. జేజేలును జాబిల్లిం తోడ్కొని వచ్చి దక్షునకు నివేదించుటయు నతండు సంతసిం
చుచు నెల్లవారి నామంత్రణంబు చేసి యల్లుని బిలిచి యి ట్లనియె. 21

తే. వత్స నీ వెప్డు విప్రులవలనఁ గాని, వారి జాతులవలనఁ గానీ రవంత
యేని యవమతిఁ దలఁపకు మింక నునికి, కరిగి నాశాసనంబున నలరవయ్య. 22

వ. అనిన నతం డమ్మహాత్ము నామంత్రణంబు చేసి నిజనివాసంబునకు నిర్గమించె నోష
ధులు నెప్పటియ ట్లాప్పె న ట్లత్తీర్థంబు ప్రభాసంబు గలిగించుటంజేసి ప్రభాసంబు
నా భాసిల్లె నప్పటినుండి చందురుం డెప్పుడు నమావాస్యలయం దాప్రభాసంబున
నాడి భాసమానుం డగుచుండు నిది ప్రభాసతీర్థప్రభావం బనంతరం బాలోహితీనం
దనుం డం దుండి చమసోద్భేదంబున కరిగి యత్తీర్థంబునఁ గృతస్నానుం డై విశిష్ట
దానంబు లొనరించి యొక్కరే యక్కడ నివసించి యంతం గదలి యుదపానతీర్థం
బునకు స్వస్త్యయనపూర్వకంబుగం జని స్నానదానాదికం బాచరించె నాకర్ణింపుము.

తే. అచటి నేలయు నోషధు లధికమస్మణ, ము లయి యుండుట నష్టమై పోవు నాస
రస్వతిని గాంత్రు సిద్ధు లాప్రాంత మెల్లఁ, దెలియ నత్యంతఫలద మై వెలయుచుండు.

క. త్రితుఁ డనుబ్రాహ్మణుఁ డొకఁ డా, క్షితి నూతం ద్రోయఁ బడియ సెపియించి రుషా
మతి వంచకు లగునన్నల, నతిభక్తి సోమపాన మం దొనరించెన్. 25

వ. అనిన జననమేజయుం డాతీర్థం బుదపానంబెట్లయ్యెఁ ద్రితుం డేటి కన్నలచే నూతం
ద్రోయఁ బడియె నతనిసోమపానప్రకారం బెట్టిది చెప్మ మనిన వైశంపాయనుండు.26

తే. గౌతముఁ డనునొక్కమునికేకతఁడుద్వితుఁడు, త్రితుఁడునాముల్వురొప్పిరిసుతులువారు
బ్రహ్మవాదులను దపస్వివర్యు లార్యులను బ్రజావంతులును దొంటిదనములందు.

ఉ. వారి లొనర్చుపూజలకు వారితపోనియమవ్రతాదిన
త్కారవిధానసంగతికి గౌతముఁ డెంతయు సంతసించుచున్
దూరము శాల మేగ మని నుగ్గగు మేను దొఱంగి స్వర్గముం
జేరుడు వాని యాజ్య లయి చెన్నలరారెఁ గురాజు లందఱున్. 28

ఆ. అతనియందుఁ బోలె నతనిసుతులయందు, భక్తి చేసి రందుఁ బ్రస్తుతింప
నయ్యెఁ ద్రితుఁడు తపమునందు నధ్యయనంబు, నందు యాజకత్వమందుఁ బ్రబలి. 29

చ. యతులును రాజు లాత్రితుని నోదలఁ గొంచు భజించు చుండి రే
కతుఁడు ద్వితుండు నంత నొకకాలమునందు మఖం బొనర్పఁ గా

మతిఁ దలపోసి తద్ధననసమార్జకులై త్రితుతోడఁ బోయి భూ
పతులను వేఁడి యాజకత పర్వఁగఁ దెచ్చిరి గోసమూహమున్. 30

వ. ఇట్లు యాజ్య లయినరాజులకడఁ దమయాజకత్వంబునఁ బశుప్రతిగ్రహణంబుచేసి.

సీ. పెద్దమొత్తం బయి పెఱిగినయప్పసి, మందముందఱఁ ద్రితుం బొందుపఱచి
యేకతద్వితులు వె న్నేలి తూఁపుదిక్కు, గాఁ దోలుకొనివచ్చుకాలమందుఁ
ద్రితుఁ డధ్వరములందుఁ గృతి యెన్నఁడే నిట్టి, గోవుల నార్జించుకొనఁ గలండు
వీఁడు లేకుండిన వేళ నిన్నింటిని, మన మొందఁ జాలనిమాట నిజము

తే. గాన వీనిని వంచించి గోనివహము, మనము గొనిపోద మని తమ మదిఁ దలంచి
వారు మోవుచు నుండ నాదారి నెడరు, పడియె వృక మొంటమెండగుభయముదోప.

తే. త్రితుఁడు వృకదర్శనమున భీతిల్లి తొలఁగి, పోవుచు సరస్వతీతీరభూమిఁ దృణల
తావృతం బగునొకకూపమందుఁ గూలి, దశదిశలు ప్రోయ నార్తనాదం బొనర్చె.

మ. అతిఘోరమ్ము నగాధమ్ము భయద వీనానూతిలోఁ గూలి దీ
నత ఘోషించెడు తమ్మునిం దెలిసి యన్న ల్వానితె న్నారయన్
మతి గావింపక పాసి పోయిరి వెన స్మన్నించి సాలావృక
ప్రతిపన్నాన్నతభీతి లోభమును గప్పం గోతతిం దర్మచున్. 34

వ. త్రితుండును దృణలతావృతంబును భాంసుసహితంబును నిర్జలంబు నగునయ్యుదపా
నంబునం బడి నరకంబునం బడిన దుష్కృతునింబోలెఁ దన్నుం దలంచుకొనుచు
సోమపానఁబు నేయక తా నచ్చోఁ జావఁసివచ్చె ననిచెప్పనూర్చుచు. 35

సీ. ఒకచోట వ్రేలుచునున్నతివను గాంచి, దానిని సోమలతగఁ దలంచి
కల్పించి తాల శర్కరలుగాఁ దలఁచునం, తన జలాగ్నుల నందుఁ దనరఁ జేసి
జల మాజ్యముగ నల్పి సవసనంకల్పము, గావించి తా హోత గా నెనంగి
మది ఋగ్యజుస్సామమంత్రముల్ చింతించి, బర్హిర్ముఖుల కాజ్య భాగము లిడి

తే. నఱిపి సోమాభిషవము తుములనినాద, మాచరించుటయును దాని నాలకించి
త్రిదివమునయందు గీష్పతి దేవసమితి, నెల్ల నాహ్వాన మొనరించి యిట్టు లనియె.

చ. త్రితుఁ డనువాఁడు నేఁడు జగతిం బొనరించుచునుండె జన్న మా
క్రతువున కెల్లలేళ్ళలును గ్రన్ననఁ బోవుట లొప్పఁ గాని చో
నతఁ డలుకన్ సృజింపఁ గలఁ డన్యుల వేల్పుల నాఁగ నెల్లరున్
క్షితిపయి కేగి కాంచిరి యజించెడు దీక్షితు నూతిలోపలన్. 37

వ. కాంచి వాని నాహ్వానించి. 38

తే. అమరులము మేము యజ్ఞభాగార్థ మరుగు,దెంచినారము నావుడుఁ దెలిసి త్రితుఁడు
తనదకూపస్థితిం జెప్పి తగ నొసంగె,వారికి న్మంత్రయుతహవిర్భాగములను. 39

వ. ఇంద్రాదిబృందారకబృందంబు పరమానందంబునం బొంది మునీంద్రావరంబు లర్థింపు మనిన నతండు న న్నీకూపంబునుండి వెలువరించుటయు నిందలిజలంబు లాచమించు వారికి సోమపులగతి లభించు నట్లు ననుగ్రహింపుఁ డనుచున్నంత సరస్వతీనది తరంగంబులతో నయ్యుదపానంబునుండి యుబ్బొంగి త్రితునిం దెచ్చి భూభాగంబునం బెట్టె నట్టియెడ నమృతాంధసులు వానికోరినవరంబు ననుగ్రహించి యథాగతకృత గమను లయి రనంతరంబ త్రితుండునుం గృతకృత్యుండై నిజనివాసంబునకుం జని పశులోభంబునం దన్నట్లు చేసిననిజభ్రాతలం గని మీరు మీకృత్యంబునం జేసి సాలావృకంబు లగుదు రనియు మీకు గోలాంగూలర్క్షవానరులు జన్మింతు రనియు నమర్షంబున శాపం బొసంగె నానత్యవచనంబున వారాకృణంబున నదృశ్యాకారులై రిది యుదపానతీర్థమహాత్వం బాతీర్థంబున హులాయుధుండు స్నానసంధ్యాద్యను ష్ఠానంబులు నసేకదానంబు లొనరించి యటనుండి వినశనంబునకుం జనియె. 40

క. అందు సరస్వతి శూద్రుల,యం దాభీరుకులయందు నలిగి ప్రణష్టిం
బొందుట వినశన మనుపే, రందెం దీర్థంబు సార్థకాభిఖ్యమెయిన్. 41

వ. రోహిణీనందనుం డందు జలోపస్పర్శనంబుచేసి సుభూమికంబునకుంజనియె నదియును.

తే. అప్సరోగణములకు విహారభూమి, యై సుభూమికాభిఖ్యఁ బెంపలరె నటకు
దేవగంధర్వ లరుదెంచి దివ్యపుష్ప,ములను గ్రీడింత్రు ప్రతిమాన మెలమి గలిగి. 43

వ. బలరాముం డాతీర్థంబున దేవగంధర్వాదుల దివ్యవాదిత్రనిస్వనం బాకర్ణించియు వారిక్రీడలం గనియు విస్మితుండై స్నానదానాదులంజేసి విశ్వావసుప్రముఖగంధర్వత పస్థానంబను నృత్యగీతవాద్యమనోహరంబు నగుగంధర్వతీర్థంబునకుం జని యందు నజావికగజోష్ట్రిసువర్ణాన్నదానంబు లొసంగి గర్గస్రోతంబునకుం జనియె. 44

శా. ఆతీర్థంబున గర్గుఁ డిమ్మని ఘనుండై కాలయోగంబులున్
జ్యోతిర్భాగములున్ శుభాశుభము లుద్యోత్పాతజాతంబులున్
జేతోవీథి నెఱింగి యుండె మును లాసిద్ధర్షి సేవించి లో
కాతీత ప్రతిభావిశాలమతు లై హారొందిరి ర్వీస్థలిన్. 45

వ. తాలాకుం డత్తలంబునం గలమునితల్లజుల నారాధించి వారి నుచ్చావచంబు లగు భోజ్యంబులం దనిపి బసధనం బొసంగి శంఖతీర్థంబునకుం గదలి పోయి యట శ్వేత పర్వతసంకాశం బగుమహాశంఖంబును దత్తటంబున నొక్కమహావృక్షంబునుం గాంచి హర్షించె. 46

క. మనుజులకు గోచరింపక, యనిశము యతులునుం రాక్షసాదులు సిద్ధుల్
తిన కొండ్లు గత్పలంబులఁ, దినుచు న్నియమవ్రతంబు దిద్దుదు రచటన్. 47

వ. అత్తీర్థంబునఁ గృష్ణాగ్రజుండు ద్విజులం బూజించి నిర్వర్తితాహ్నికుండై గోధేనుదానంబులును దామ్రాయసభాండవస్త్రాదిదానంబులు నొనరించి శ్వేతవనంబునకుం బోయి యచ్చట నిత్యకృత్యంబులు నిర్వర్తించి నానావేషధరులగుమునులం జూచి పూజించి సరస్వతీదక్షిణతటంబున నున్న నాగవర్మతీర్థంబునకుం జనియెనాకర్ణింపుము.

ఉ. పన్నగరాజు వాసుకి నివాసము సేయుచునుండు నచ్చటం
బన్నగముల్ సహస్రములు భక్తి భజింపఁగ నందు నెందునున్
బన్నగభీతి లేదు పదునాలుగువేలబుషీంద్రు లుం ద్రటన్
బన్నగరాజ్యమందు మును వాసుకి నిల్పిరి వేల్పు లుల్పలన్. 49

వ. రోహిణీనందనుం డందు విధిదానంబు లొనరించి పశ్చిమ్ముఖంబు వట్టి పోవుచు నందందుఁ గలశతసహస్రసంఖ్యాకంబు లగుతీర్థంబుల బుషిప్రోక్తప్రకారంబున నుపవాసాదినియమవ్రతంబులం దీర్చి నానావిధదానంబు లొనర్చి నైమిషేయబుషిదర్శనార్థియై వని చని యొక్కచోఁ బ్రాఙ్ముఖనివృత్తయైనసరస్వతిం గాంచి వినతుం డయ్యె ననినజనమేజయుం డల్లీమికారణంబున సరస్వతి నివృత్త యయ్యె బలభద్రుం డేమిటికి విస్మితుం డయ్యె నెఱింగింపు మనిన వైశంపాయనుం డిట్లనియె.

సీ. కృతయుగంబున మున్ను క్రతువు ద్వాదశవార్షి,కమొనర్చి దానత్రకాలమందు
నిలఁ గలబుషు లెల్ల నేతెంచి నివసించి,రచ్చోట సత్రసమాప్తి యైన
వెనుక నైనను వీడి వెడలఁ జాలరు తీర్థ, కారణంబున నొండుకడకు దాన
జనబహుత్వమునఁ దక్కినమునను స్యమంత,పంచకముదనుకఁ బరఁగుచున్న

తే. వరసరస్వతితీర్థముల్ పురము లట్లు, లయ్యె నయ్యవి సతము స్వాధ్యాయపఠన
పాఠసుస్వరనిస్వానభారముఖరి,తమ్ములై యొప్పె నేత్రపర్వమ్ము లగుచు. 51

వ. అందు వాలఖిల్యులు నశ్మకుట్టులు దంలోలూఖలులు స్థండిలశాయులు నగుమహామును లనేకు లనేకసత్రంబు లాచరించుచుఁ గ్రిక్కిఱిసి యుండి రందునంజేసి నిర్మలోదకంబు లభింపమి నెఱింగి వా రందఱునుం జింతించి యజ్ఞోపవీతంబుల వేల్చి నిర్మలార్థం బిష్టులం గానించి రంత సరస్వతి వారియెడం బ్రసాదించి ప్రాఙ్ముఖంబుగం బ్రతినివృత్తయై నైమిశీయకుంజంబులు నిండం బ్రవహించి మరలఁ బ్రతీచీముఖంబై చనియె నానక్రమనంబునకు విస్మయంబు నొంది ప్రలంబాంతకుం డత్తీర్థంబున నవగాహనంబును ధాండాదివిధదానంబులు నొనరించి నానాద్విజ

గణాన్వితంబును బదరేంగుదకాశ్వత్థబిల్వామ్రాతకపారిజాతాదివివిధతరువృతంబును గదళీవనభూయిష్ఠంబును వాలఖిల్యాదిమహామునీంద్రసాంద్రంబును నిరంతరస్వాధ్యాయఘోషసంఘుష్టంబును మృగయూథశతాకులంబు నగునప్తసారస్వతతీర్థంబునకుం జనియె నదియునుం దొల్లి సరస్వతి పుష్కరంబుల నధ్వరంబు సొనర్చుచుం దలంచిన నటసుప్రభ యనియు నైమిశంబున ఋషులనత్రంబున స్మరించునంతఁ గామాక్షి యనియు గయాక్షేత్రంబున గయుండు సేయునవనంబున నాహూతయై విశాల యనియు నుత్తరకోసలాభాగంబున నుద్దాలకునధ్వరంబున ధ్యానించుటఁ జేసి మనోరమ యనియుఁ గురుక్షేత్రంబునఁ గురునిమఖంబున వసిష్ఠునాహ్వానంబునం బోయి మోఘవతి యనియు గంగాద్వారంబున దక్షప్రజాపతియాగంబున సురేణు వనియు మతియుం బరమేష్ఠి చేసినహిమాలయంబునందలిసవనంబున విమలోద యనియు నేడు తెఱంగులం బ్రవహించి పోయి ప్రఖ్యాతిం గాంచి మరల నచ్చో నేకీభవించుటంజేసి సప్తసారస్వతసమాఖ్యం గాంచె నత్తీర్థంబున. 52

తే. అనిలదేవునకు సుకన్య యనెడుసాధ్వి,యందు మంకణకుం డనుననఘమూర్తి పుత్రుఁడై పుట్టి లోకైకపూజ్యుఁ డగుచుఁ, దపమునంజేసి సిద్ధుఁడై తనరె మున్ను.

వ. జగత్త్రయవిశ్రుతం బయినయమ్మహామునిపవిత్రచరిత్రంబు చెప్పెద నాకర్ణింపుము.

—మంకణమహాముని మాహాత్మ్యాభివర్ణనము—

సీ. పరమతపస్వియై పరఁగునామంకణ,కోర్వీసురుఁ డొకానొకదినమున నది కేగి యవగాహనము సొనర్చునొకింత,చెంతఁ దనుపుగట్ట కంతలోన నీరాడునొకసుందరీరత్నమును జూచి,కలఁగుడు నింద్రియస్థలన మయ్యె నది వృథ యోకుండ నాతఁడు తనకమండలువునఁ గొని చనె నిలయమునకు

తే. సప్తభాగములై కలశంబునందు, వెలుఁగుచుండినవీర్యంబువలన నేడ్గురు మును లుదయించి సప్తమహర్గణమ్ములకు జనకులై వెలసిరి కాలక్రమమున. 55

వ. కలశీపుత్రులగువా రేడ్వురును వాయువేగుఁడు వాయుబలుఁడు వాయుహుఁడు వాయుమండలుఁడు వాయుజ్వలుఁడు వాయురేణుఁడు వాయుచక్రుఁడు ననువారు వారిజనకుండ మంకణుఁడు. 56

చ. మును పొకనాఁడు మంకణునిసుంబెయి శాతకుశాగ్రసంగతిం గొన విడి గంటివోయి యటఁ గూరరసంబు స్రవించె దానిఁ గనుఁగొని యమ్మహర్షి తనకౌతుకమున్ వెలిబుచ్చి యిచ్చపొ పునఁ బొనరించె నృత్య మది పోలఁ గనుంగొని భూతజాతముల్. 57

ఆ. తన్మహత్వమోహితమ్ములై తామును, నృత్య మాచరించె నెఱిగి సురలు
మునులుఁ దమ్మిచూలి మునుకొని హరుపాలి,కరిగి విన్నవించి రట్టియెడను. 58

వ. హరుం డానందక్షోభం బుడుపనెంచి బ్రాహ్మణరూపంబున మంకణునిచెంత కరుదెంచి
యి ట్లనియె. 59

శా. ఓధర్మజ్ఞుఁడ ! బ్రాహ్మణోత్తముఁడ ! నే నూహింప లేకుంటి నా
యాధర్మంబుల నుండి సత్ఫలమునఁ హర్షించునీ వేటికో
బోధాధిక్యము గల్గినట్లు ముదముం బోషించి నర్తింతు హ
ర్షాధేయం బెది చెప్పవే యన సతం డమ్మేటితో ని ట్లనున్. 60

ఉ. నాకరమందు గంటె నట నల్ల స్రవింపక సంశయంబు గా
శాకరసంబు గాఁ దెలిసిఁ బ్రశంసకు నెక్కఁగఁ జూడకుంటిమో
నా కిది హర్షహేతు వయి నాట్యము సేయుచునుంటి నావుఁడ
లోకగురుండు నవ్వి యనులోమగతి న్వచియించె వానికిఁ. 61

క. దీనికి విస్మయ మొందం, బో నేలిది మేటినాఁగ భోఁ బనె నన్నుం
గానవె యని తనపొట్టఁ జే, లాంచిన నేలిగోట నరుఁ బుమ్ము గీఱెఁ. 62

ఉ. గీఱిన దానఁ దెల్ల నయి కీటితి నెక్కినభస్మ మెంతయేఁ
గాఱఁగఁ బొచ్చె నచ్చెరువు గన్గొని మంకణకుండు సిగ్గునం
బాఱిన చిత్తవృత్తిమెయిఁ బాతరలాఁపట మాని లోఁ దన
ప్పాఱుని దేవదేవునిఁగఁ బ్రస్తుతి సేయుచు మ్రొక్కి యి ట్లనున్. 63

నీ. ఈ వెన్న దేవాదిదేవుఁడ నగుమఁ, దో, దేవుఁడవే కాని కా వొగుఁడవు
సచరాచరము లగుసకలలోకములకు, దేవదానవులకు నీవ గతివ
యీవిశ్వమంతయు నీవలనం బుట్టుఁ, బ్రాయంబున న్ని న్నె ఱిఁగి మరల
దేవళ్ళకైన నిం దెలియ శక్యము గాదు, నా నేల నాఁగోటివానిఁ దడవ

తే. లోకభ యము లెల్ల నీలోనఁ దోఁచు, ని న్ను పాసింత్రు బ్రహ్మాదు లెన్నఁ డేని
కర్తవును గారయితవు నీ వార్తిదక్కి, సురలు మోదింత్రు నీక్పాభరము గలిమి. 64

వ. అని యనేకవిధంబులం బ్రస్తుతించి ప్రసన్నుం డయినవానిపదంబులఁ జాగిలిపడి
వినమ్రుండై. 65

ఆ. నాదుచాపలంబు నాస్మయాదికమున, నయిచి నాదుతపము తీరము లేక
యుండునట్లు సేయు మోదేవ యన్నింపు,మనుడుఁ బ్రీతచిత్తుఁ డయి హరుండు. 66

తే. మత్ప్రసాదమున నీ వీదుమహితతపము, వేమఱుంగులు వర్ధిల్లి వెలయుచుండు

నేను సీతోడ నిచ్చట నే వసింతు,భుక్తిముక్తుల నొసఁగుము బుగవకీర్త్య. 67

తే. సప్తసారస్వతమున నేజనుఁడు నన్ను, భక్తినర్చించుచో వాఁడు పరమసౌఖ్య
మంది పరమందు సారస్వతాఖ్యలోక,మం దధివసించు నని శివుం డానతిచ్చె. 68

వ. ఇది మంకణకునివృత్తాంతం బమ్మహాత్మునినివాసం బైనసప్తసారస్వత తీర్థంబున రేవతీరమణుండు నియమపరుండై యొక్కరే యుపవసించి ద్విజాతులకు వివిధార్థంబు లొసంగి మఱునాఁ డరుణోదయంబున లేచి కపాలమోచనం బను నౌశనసతీర్థంబునకుం జనియె నట శుక్రుండు తొల్లి నిర్వక్రప్రభావంబునఁ దపంబు గావించుటంజేసి యౌశనసం బనియును మహోదరుం డనుమహాముని తన పిక్కం గ్రుచ్చుకొనినరక్కసికపాలంబు వాయఁ గలుగుటంజేసి కపాలమోచనం బనియును దీర్థంబు సార్థకం బయ్యె ననిన జనమేజయుం డక్కపాలవృత్తాంతంబు సెప్పుమనిన వైశంపాయనుండు. 69

సీ మునుదండకారణ్యమున రాఘవుఁడు రాక్షసుల సంహరించెడునమయమందుఁ
గత్తివాయమ్మునఁ గాయమ్ము వాసిన,యొకరక్కసునిశిరం బురుజవమునఁ
దెగిపడి వనములోఁ దిరుగుమహోదరు,పిక్కలో నెమ్మంటఁ జిక్కుకొనియెఁ
దద్బాధ కోర్వ కాతండు వాచియుఁ జీము, గట్టికం పెత్తినకాలు గదిపి

తే. మెట్టఁ జాలక మెట్టుచు మేదినిఁ గల,యెల్లనదులును దీర్థము లేగి చూచి
యెందునుం బుక్క విడమికి ,నెడరు గుడిచి,సంయములు సెప్పనౌశనసమున కరిగి.

ఉ. నీళులఁ గాలు వెట్టుటయు నెంజిలి యంతయు వింతగాఁ జనం
గాలను దూరియున్నతల గన్గొనుచుండఁగ నూడి నీళులం
గూలి యదృశ్యె మయ్యె మునికుంజరుఁ డంతయు మూనికోటికిం
బోల వచింప వారటకుఁ బోయి భజించిరి తీర్థరాజమున్. 71

వ. నాఁటంగోలె నౌశనసంబునకుఁ గపాలమోచనం బనునామంబు నంకితం బయ్యె నం
దచ్యుతాగ్రజుం డనేకదానంబు లొనర్చి పృథూదకంబునకుం బోయె నందు రుషం
గుం డనువృద్ధబ్రాహ్మణుండు తనపుత్రులకుం జెప్పి మరణకాలంబున కటఁ జేర్చంబడి
దేహత్యాగంబు నేసి సిద్ధుం డయ్యె మఱియు నాష్టిషేణుం డనుద్విజోత్తముం డత్తీర్థం
బునం దాదియుగంబునఁ బెద్దకాలంబు గురుకులవాసంబు చేసియు వేదంబులు
సమాప్తి నొందింపం జాలమి విసివి నిర్వేదంబు నొంది యందు ఘోరతపంబు గా
వించి తత్ప్రభావంబున దేవళ్ళదర్శనంబు గలిగించుకొని సంపూర్ణవిద్వాంసుండును
దపస్సిద్ధుండునై యిందలిజలంబులు నవగాహనం బొనర్చినవాఁడు నేఁడు మొదలు

వాజిమేధఫలంబు నొందునట్లును సర్వభయం బందు లేకుండునట్లును నటఁ గావించిన సత్కర్మం బల్పకాలంబునన ఫలించునట్లును మూఁడువరంబులు వడసి త్రిదివంబునకుం జనియె నల్పకాలసిద్ధిదం బగునచ్చోట సింధుద్వీపుండును దేవాపియు విశ్వామిత్రుండును బ్రాహ్మ్యంబు నొంది రనిన జనమేజయుండు విశ్వామిత్రుండు విప్రత్వంబు నొందిన విధంబు చెప్ప మనిన వైశంపాయనుం డిట్లనియె. 72

—విశ్వామిత్రుని చరిత్రము—

సీ. క్షత్రియతిలకుండు గాధియన్ భూపతి, గనియె విశ్వామిత్రుఁ డనెడుతనయు
నాతఁడు సంపూర్ణయౌవనుం డగునంతఁ, దనయునిఁ బట్టభద్రునిగఁ జేసి
తాఁ దపోవని కేగఁ దలఁచిన బ్రజ లెల్ల, మూఁగి పోవల దని మ్రొక్కి కొనఁగ
గాధియుఁ బ్రజలార! కలమిభయం బెల్లఁ, బుచ్చి వైచెడి నాదుపుత్రుఁ డనుచు
తే. నతనిసామ్రాజ్యమున నిచ్చి యరిగె నంతఁ, గౌశికుండు చక్రవర్తియై మ్లేచ్ఛతలమున
రాక్షసులబాధ కలఁ దని ప్రజలు దెలుప, నధికసైన్యముతోఁ దండయాత్ర వెడలి. 73

ఆ. పెద్దదవ్వు వోయి పిదప వసిష్ఠాశ్రమంబు పొంత దళము మనల నిలిపెఁ
దజ్జనాళి యందుఁ దగి వనభంగము, నలుపఁ గాంచి మౌని యలుకఁ జేసి. 74

వ. తనహోమధేనువుం బిలిచి ఘోరదర్శను లగుశబరులం బుట్టింపు మనిన నది యట్ల కావించుటయు నంత వా రాక్షణంబ విశ్వామిత్రసైనికులం బొడవి పొరివుచ్చిరచ్చెడు గాకింగి విశ్వామిత్రుండు. 75

క. సీ సీ క్షత్రియబల మిది, తీసి నశించెడిని బ్రహ్మతేజోబల మే
వాసిం గాంచి నశింపక, భాసిల్లెడి నధిక మగుచు బలముల కెల్లన్. 76

వ. అని చింతించి పృథూదకంబున నియమోపవాసవ్రతంబుల శరీరంబు కృశింపం జేయుచు జలాహారుండును బర్ణాహారుండును వాయ్వాహారుండును స్థండిలశాయియు నై దివౌకసులు సేయునంతరాయంబుల కింతయును జింతింపక నిశాతంకం బగుపర మప్రయత్నంబున బహులతపంబు గావించి బ్రహ్మసన్నిధానంబు గల్పించుకొని బ్రాహ్మ్యంబు సాధించి సురోషముం డై కృతకాముం డయ్యె నయ్యెడఁ గామసా లుండు స్నానదానాదిసత్క్రియాకలాపంబు లాచరించి బకదాల్భ్యునాశ్రమంబునకుం జనియె దానివృత్తాంతంబు సెప్పెద నవధరింపుము. 77

క. బకుఁ డనుదాల్భ్యుం డచ్చోట, నకలంకమతిం దపించి యధికుం డగుటఁ
బకదాల్భ్యతీర్థ మయ్యెన్, సకలఫలప్రదము మౌని సన్నుత మగుచున్. 78

తే. మున్న నైనిశేయమానుల్ సమున్నతగతి, విశ్వజిద్యాగ మొనరించి పిదప బదియు

రెండు నేండ్లగునత్రం బొకాండొనర్పు, గడఁగి పాంచాలనాథునికడకుఁ బోయి. 79

వ. దక్షిణార్థం బేకవింశతిసహస్రగోసంబులయాచించునంత నీకున్న నాబకదాల్బ్యుండు నాయొద్దనున్న కోడెలం గొని పొండు నేను మరల నేరాజునే నడిగి తెచ్చుకొందు నని వారికాకోడెలు నిచ్చి తాను ధృతరాష్ట్రుం డనునొకానొకరాజుపాలికిం బోయి యాచించిన నతం డిష్టు చెచ్చియున్న గోసహస్రంబులు దెప్పించి వీనిం గొనిపో మ్మనిన బహుసంతానికిం గినిసి సరస్వతితీరంబునకుం జని పాకుం బ్రజ్వలింపం జేసి ధృతరాష్ట్రుని రాష్ట్రి బంతరిక్షం బేగు నెంచి మృతకళేబరంబులనుండి మాంసంబు గ్రహించి వెల్చుటయు నగమ్యాభిచారికంబునంజేసి గొడ్డంట నటకినవనంబు వోలె ధృతరాష్ట్రు రాష్ట్రి యంతర్ధానం బొందిన దొడనంగె నది యెఱింగి యతండు బకునిచెంతకుం బనిచెఁ బ్రకృష్టప్రాణుం బ్రహరించి యపహరింపు మిమించి రక్షింపు మని ప్రార్థించిన నతండు కరుణించి తదపనోదార్థంబు హోమంబు గావించి రాష్ట్రోద్రవంబు శాంతి గావించి ధృతరాష్ట్రునిం బనిచిన బహుసమూహంబుం బడసి నైమిశంబునకుం జనియె సతీర్థ్యుండు దొల్లి బృహస్పతి దైత్యదానవవినాశనంబు నెంచి మాంసంబు వేల్చి యిష్టిం గావించె నందున సురలసురులన్నెల్ల నిర్జించి రందు ముకుందాగ్రజుం డగ్రజన్మలకు నానావిధదానంబు లొనరించి యాయాతతీర్థంబునకుం బోయె. 80

ఉ. నాహుషుఁ డీయయాతి యలనాఁడు తపించుచునుండువేళ ను
త్సాహముతోఁ బరస్వతి రసావలయాధిపు మెచ్చి యచ్చటన్
దేహులఁ బ్రోవఁ బొ మ్మెగుఁగు నేయియుఁ గూరలు వంటకంబులుం
దోహన మాచరించునటు దొప్పలు దోర లొసంగు చుండెడిన్. 81

ఆ. ఆయయాతి దాన మఖిలసితార్థము, లెల్ల నెల్లవారి కిడుచు నచట
నధ్వరములు సలిపి యఖిలసన్నుతుఁ డయి, యూర్ధ్వలోకములను నొందఁ గలిగె. 82

వ. అందు ధర్మకేతుం డగుతాళకేతుండు నానావిధదానంబు లొనరించి వసిష్ఠావాహంబను తీర్థంబునకు నిర్గమించె నమ్మార్గంబున స్థాణుం డధ్వరంబు లొనర్చినదాన స్థాణుతీర్థంబు కీర్తితం బయ్యె నందుఁ గుమారస్వామి దేవసేనానాయకత్వంబున కభిషిక్తుం డయ్యె నయ్యంతికంబున వసిష్ఠాశ్రమంబును దానికిఁ బూర్వపార్శ్వంబున విశ్వామిత్రాశ్రమంబు నుగలవు వసిష్ఠవిశ్వామిత్రు లయ్యాశ్రమంబులఁ దపశ్శత్రుత్వంబు ప్రవర్తిల్లఁ బరస్పరస్పర్ధాసమన్వితు లై యుండ రప్పు డొకనాఁడు విశ్వామిత్రుండు వసిష్ఠనితపఃప్రభావంబునకు సహింపనిచిత్తంబున వాని వధింప నెంచి. 83

టె. క్రోధసంరక్తలోచనుఁ డై ధరిత్రి, నిలిచి ధ్యానించె నెడఁద వాణీమహస్ర

వంతి నెంతయుఁ బంతంబు వంతుకెక్క, నదియుఁ గోపనుఁ డని వాని మది నెఱింగి.

ఉ. వ్యాకులతావధూతమతి మై హతభర్తృక మైనకాంతనా
శోకము పాఱ మై కడుపు చుమ్మలు చుట్టి భయంబు పుట్టఁగా
నాకుశికాత్మజాతికము నంది కరంబులు మోడ్చి కర్జుఁడ్
వాకొను మేమి నేయ నగు నావుడు నమ్మునినాథుఁ డిట్లనున్. 85

శా. ఆమైత్రావరుణిఁ వధించుటకు లో నర్థించి లం గాన నీ
వేమో చెప్పితి నాక నాకడకు నాపృథ్వీసురవ్వ న్వడిఁ
నేమంబుం గొని తెమ్ము నావుడు మరున్నిర్ధూతవల్లీగతిఁ
మైమాఁ నేది వడంక డిల్లపడి యున్నం గాంచి గాధేయుఁడున్. 86

క. అవిచారమ్ముగఁ గొని తెమ్ము వసిష్ఠునిఁ బొమ్ము నాఁగఁ బోయెద నని ద్వి
పవతీవతంస మమ్మునిసవిధమ్మున కేగి సాధ్వసం బెదఁ ఁ దలఁక. 87

క. విశ్వామిత్రోక్తం బగు,విశ్వామిత్రోక్తి యెల్ల వినిచి యుభయమా
నీశ్వరశాపభయమ్మున, నిశ్వాసము నిగుడఁ జేయునిమ్నగతోడఁ. 88

వ. మునిశ్రేష్ఠుం డగువసిష్ఠుండు. 89

చ. వగనకు మీవు నన్నతనిపాలికిఁ గైకొని పొమ్ము కానిచో
దగ దన కాతఁ డాగ్రహా మెదం బాదలంగ శపించు నిన్ను నీ
కగువిభవంబు గాచుకొను మమ్మరొ! నెమ్మది నమ్మతింపు మె
ట్లగుటకు వ్రాసి యుండె విధి య ట్లగు దీనికిఁ జింత యేటికిఁ. 90

క. అనుడు సరస్వతి నెమ్మన,ముననఁ దనపై మోసియున్నముని దయ కొఱఁ
దనియుచు నతనికి హితముం, బొనరింపఁగ నెంచి కార్యమునఁ దలపోసెఁ. 91

వ. అంతలో నవ్వసిష్ఠుండు తనతటంబునందుండి తపించుచుండఁ దరుణం బని తలంచి
సరస్వతి నిజవేగంబునం గూలాహరణంబు చేసి గట్టుతోఁ నతనిం దనపయిం బెట్టు
కొని పోవుచుండ నమ్మునీశ్వరుండును. 92

సీ. తల్లి! సరస్వతి తగఁ బితామహసర,స్సునఁ బుట్టి జగమెల్లఁ జుట్టి తీవు
గగనంబునందుండి మొగుల కప్పల నిచ్చి, జనులఁ బోషించెడుజనని వీవు
సకలదిక్కూల నుండుజలము లన్నియు నీవు, స్వాహాస్వధాసరస్వతులు నీవు
బుష్టియుం దుష్టియు బుద్ధియు సిద్ధియు, బుద్ధియుం ద్యుతియుఁ గీర్తియును నీవు
తే. నాల్గుతెఱఁగుల భూతసంతతులయందు, నధివసింతువు నీవు నీయనుఁగుఁజూపు
వలన నర్థిల్లి జగము నీవలన నగుచు, నెనకమెనఁగెడు నిట్టినీ కిదె జోహారు. 93

తే. అని వినుతించుచుండఁగ మహానది యింతటిలోన నమ్మహా
ముని గుశికాత్మజాశ్రమముపాంతకుఁ దోడ్కొనివచ్చి చెప్పినం
గనుఁగొని గాధినందనుఁడు కన్నుల నిప్పుడు రాల నమ్మునిం
దనుమఁగ నాయుశంబునకుఁ దుంపెసలాడుచు నుండె నంతలోన్. 94

వ. సరస్వతీస్రవంతియుఁ దా నాబ్రహ్మహత్యం జేయించినపాతకంబున కయ్యెద నను భయంబున నసిష్ఠుని విశ్వామిత్రునిబారికిం గాకుండ దొలంగం గొనిపోయి ప్రాజ్ముఖంబుగం బాఱ దాని కలిగి విశ్వామిత్రుఁడు తన్నట్లు కన్నుఁబ్రోమినసరస్వతి శోణిత వాహినియై రాక్షసవ్య యగు నని శపించె నాశాపంబునంజేసి యొక్కసంవత్సరం బాస్రోతస్వని నెఱువాల నక్కారణంబున నత్తీర్థంబు వసిష్ఠావాహం బన నొప్పె నప్పు డొక్కనాఁడు దేవర్షులు కొందఱు తీర్థయాత్రలు సేవించుచు నందు వచ్చి రక్తమయం బై రహిస్సేవ్య మయిన సరస్వతిం జూచి నీ వేమి యిట్లు లుంటి వని యడిగి తెఱఁగెఱిం గొంతయుం జెలసి మేము సీశాపమోక్షంబు గావింతు మని చెప్పి తపోనియమోపవాసవ్రతంబుల నీశ్వరు నారాధించి తత్ప్రసాదంబున నన్నది యెప్పటియట్లు ప్రసన్నసలిల యై ప్రకృతిం బొందఁ గావించి రప్పు డందన్న రాక్షసులు క్షుధార్దితు లై మునులం గాంచి ప్రార్థించుచు మే మాకట మటమటలాడుచుంటిమి ధర్మశూన్యంబునంజేసి మా కిట్టియిక్కట్టు సంభవించె నిదిమాయిచ్చానుగ్రహంబు గాదు పురాకృతం బిట్లనుభవనీయం బయ్యె మీప్రసాదంబున మాదుష్కృతం బెల్లఁ బడఁబాయు నని యున్నవారము పాపవర్ధనంబున నిట్లు బ్రహ్మరాక్షసుల మైతిమి యోషిత్పాపంబునను యోనిదోషంబునను బ్రహ్మద్వేషంబునను ఋత్విగాచార్యగురువృద్ధజనావమానంబునను రాక్షసత్వంబు సిద్ధించు నని పెద్దలు పలుకుచుందు రిట్టిమాకు నిష్కృతి ననుగ్రహించి తరింపఁ జేయు మీర తగుదు రని వేఁడుచున్నంత నెంతయుం గరుణాతరంగితాంతరంగు లై దేవర్షులు క్షుతకలితంబును గీటావపన్నంబును నుచ్ఛిష్టాన్వితంబును గేశాన్విష్టంబును రుధిరోపహతంబును బర్యుషితంబును నవధూతంబును నగుననన్నము రాక్షసాహారం బట్టిదుష్టాన్నంబు భుజించుట దోషకారణంబు గావున విద్వాంసుం డగువాఁ డిది యెఱింగి దానిం బరిత్యజించు నది యని నియమించియు నారాక్షసులకు మోక్షంబు ప్రసాదింప నెంచి సరస్వతిం బ్రార్థించిన నమ్మహానది వారియతం బెఱింగినది కావున నిమ్మహాకార్యంబున కరుణానది యొప్పి యుండు నని నిగూఢంబుగ దానిం దనలోనికిం దెచ్చుకొని యి చ్ఛాసన్నసంబు బ్రహ్మహత్యం బడబొప్పు నని చెప్పె నప్పు డారాక్షసు లందుఁ

స్వర్గంకి విగతపాపు లై త్రిదివంబునకుం జని రయ్యర్థం బమహేంద్రు డాకర్ణించి వచ్చి తత్తీర్థంబునఁ గృతస్నానుం డై తనబ్రహ్మహత్యా బాధ నడగిన జనమేజయుం డింద్రున కట్టిపాతకం బోటికి వాటిలై నోలు ముక్తుం డయ్యెం జెప్ప మనిన వైశం పాయనుండు. 95

ఆ. నముచి మున్ను దేవనాథునిభయమున, సూర్యరశ్మిలోనకుఁ బొచ్చి యున్న
నతని జాడఁ దెలిసి శతమన్యు డచ్చోటి, కరిగి కపటమైత్రి నాచరించి. 96

తే. ఆర్ద్రమున శుష్కమున రేయియంగుఁ బగటి,యందు నినుఁజంపనని సమయంబుచేసి
చంపె నాతని నుర్వీస సంజవేళ,నందునం జుట్టుకొనె బ్రహ్మహత్య వానిఁ. 97

ఉ. ఫేననికృత్తశీర్ష మది పెల్లుపుల్ నిగుడంగ బ్రహ్మహా
త్యానుపదాకృతిం దవుల నంటి పురందరు వెన్నడించినఁ
దానిమిముక్తికి న్వెర వతండు జగత్త్రయమందు నెందునుం
గానక తల్లడిల్లుచును గంజభవుం గని చెప్పెఁ జెప్పినన్. 98

క. కరుణించి దేవదేవుం, డరుణాసంగమజలంబు లాడి యజింపన్
దురితంబు వీఁగ గల దనఁ, బురుహూతుం డట్లు చేసి పూతుం డయ్యెన్. 99

క. నముచిశిరం బరుణాసం,గమతీర్థము దాఁకినంతఁ గ్రవ్యాదత్వ
స్ఫురణంబు విడిచి నిర్జర,నరలోకము లంది పొంచెఁ బరమసుఖంబుల్. 100

వ. బలరాముం డాతీర్థంబున జలంబొడి హృద్ధగ్వీశదానంబు లొనరించి సోమతీర్థంబున కరిగె నంత సోముం డత్రిమునిహోతృత్వంబున రాజసూయంబు నిర్వర్తించె నయ్య ధ్వరాంతంబున దేవదానవుల కైనమహాసంగ్రామంబునఁ గార్తికేయుం డుత్తీర్థంబునఁ బ్లక్షవృక్షంబు సమీపంబున దేవసేనాధిపత్యంబున కభిషిక్తుం డై తారకాసురుం బరిమార్చె దద్వృత్తాంతం బంతయుం జెప్పెద నాలకింపు మని మతియునుఁ. 101

—కుమారస్వామి పరిభావాభివర్ణనము—

సీ. గిరిజామహేశ్వరుల్ క్రీడించు చోటికి, నెఱుఁగక పావకుం డేగినంత
సిగ్గుపెంపున గౌరి దిగ్గునం దొలఁగుడు, హరునితేజము స్కన్న మయ్యె నపుడు
శంకరుం డద్దాని సంగ్రహించి కృపీట,యోనినోటం బోసె నోపు మనుచు
సర్వభక్షకుఁ డయ్యు జాతవేదుఁడు దాని, నతిగించుకొనలేమి కఱిగొఱపడి

తే. యఱుఁ దెవులు వుట్ట నలునకు నెఱుఁగఁ జేసి, వానియనుమతి గంగలో దాని విడిచె
నదియు భరియింపఁ జాలనిదై హిమాల,యమున విడనాడె శరసంచయాభ్రమోద్ధ

ఉ. అందుఁ గొమారుఁ డభ్యుదయ మంది నిజాంగకదీప్తి దిక్కులం

దుం దెలిపొందుచందమునఁ దుప్పలుదూలుచు నొప్పచుండె న
క్కందువఁ జూచి కృత్తికలు కన్నకుమారుఁ డటంచు నార్వురుఁ
ముందఱ కేగుదెంచి తమముచ్చట లచ్చుపడంగఁ బల్కఁగన్. 103

క. పాలింప్లు చేపఁ డాసిన, బాలుం డాభావ మెఱిఁగి వారలచన్నుం
బాలెల్లఁ గ్రోలె నొండగు, కాలంబునఁ దనదునార్మొగమ్ములతోడన్. 104

క. కృత్తికలు తత్పభావము, చిత్తము దవులంగ వెఱఁగుఁ జెందుచు నుండం
బుత్తడి యై తత్పాంతన, గోత్తమ మలఁతారె దారకోత్తేజితమై. 105

వ. అవ్విధంబున నభివృద్ధిఁ గాంచినకుమారుం డాగ్నేయుండు గాంగేయుండు కార్తికే
యుండు శరజన్ముండు నా నొప్పి శుక్లపక్షపక్షాకరనిచందంబునఁ బొందుపడి సువర్ణ
శరస్తంబంబునఁ బొలుపొందుచున్నసమయంబు సమాగతులై దేవమునులు స్తోత్ర
పాఠంబులును గంధర్వులు దివ్యగానంబును నప్సరోజనంబు నానావిధవాదిత్రనృత్యం
బులును గావించిరి గంగయుం ధాత్రియు ధాత్రీపూపంబులు దాల్చి వచ్చి సేవించిరి
బృహస్పతి జాతకర్మాదిసత్క్రియాకలాపంబు నిర్వర్తించెఁ జతుర్మార్గి యగు వేదం
బును జతుష్పాదం బగుధనుర్వేదంబును ససంగ్రహం బగుశస్త్రసంగ్రామంబును సాం
గంబులై మూర్తిభవించి వచ్చి సేవించె సరస్వతీదేవి యేతెంచి వాని నాశ్రయించె
హైమవతీసమేతుండు మహాదేవుండు వ్యాఘ్రసింహర్క్ష గజోష్ట్రాదినానావిధవదనులు
వికృతాకారులు నమ్యక్తదర్శనులును భూతసంఘంబులతోనచ్చటికి విచ్చేసె మఱియు
సప్తమాతృగణంబులును సిద్ధులు సాధ్యులు విశ్వదేవులు మరుత్తులు వసువులు
రుద్రులాదిత్యులు పితృదేవతలు భుజంగులు ఖేచరులు బ్రహ్మదేవుండు విష్ణుండు
జిష్ణుండు వీతిహోత్రుండు నారదప్రముఖులు దేవగంధర్వసత్తములు దేవర్షులు బ్రహ్మ
ర్షులు సరోవరంబులు సకలసరిత్సముద్రపర్వతంబులు లోనగువారు కార్తికేయ
దర్శనలాలసులై కైలాసపతి ననుసరించి వచ్చిన నచ్చోటిసాద్రం బయ్యెనయ్యెడ
షడాననుండు బాలుండు మహాయోగబలాన్వితుం డైతక్కుఁ జూడ నచ్చినవారి
కాభిముఖ్యంబు సేయ నెంచుటయును. 106

మ. కని మృత్యుంజయుఁడుఁ మృడానియును గంగాదేవియుఁ వహ్నీయుఁ
మనమం దెంచుచునుండి రీకొడుకు ముఁ మున్నింప నెవ్వానినం
కను జేరం జనుదెంచు వేని నెఱఁగుం గర్జోందు మం చంతలో
ననునన్నించు వినిశ్చయించుకొని రానందంబునం దోగుచున్. 107

శా. అయ్యర్థం బెద రాఁగ భోగముహిమవ్యాపార మేపారుట

నయ్యాటంబుగ నాల్గుమూర్తు లగుచున్ సాహిత్యకృత్తుండై గుహుం
డొయ్య న్నల్వుర కేక కాలమునయం దుల్లంబు రంజిల్లఁ జె
స్తయ్యాశే యని యభ్యుతగ్రడిసవా రైరందఱున్ సందడిన్. 108

వ. అట్లు ప్రతిక్రతం బయిన కుమారునిమూర్ధ్నిచతుర్వయంబు గంగాపార్వతీ పరమేశ్వ
రాగ్నులం డాయం జనినవ్వ డనుక్రమంబుగ నైగమేయ విశాఖ స్కంద శాఖ
నామంబులఁ బ్రసిద్ధంబయ్యె నయ్యెడ వారు నల్వురును బరమేష్ఠిం బ్రస్తుతించి మ
ర్త్రియార్థం బియ్యర్థంబునకు నేదే నభీప్సితాధిపత్యం బొసంగు మనుటయును. 109

చ. అతఁడు ముహూర్తమాత్ర మనమందు విచారము చేసి విష్టప
త్రితయము మేలు గోరుచుఁ దదీయసమర్థత కొప్పి యేమహో
న్నతపద మీ నటంచు నిపుణత్వము పెంపున దేవసేనకుం
బతిగ నొనర్చి దిక్పతులఁ బల్కెఁ దదర్థము సార్థకమ్ముగన్. 110

తే. కార్తికేయునిఁ బిలిచి యౌఘనభుజుండ, దేవసేనాని వైతివి నీవు వీరె
లోకపాలముఖ్యామరుల్ నీకు వీరిఁ, జేకొనం జెల్లు భువనముల్ చెలఁగుపొంచె. 111

వ. అని యెల్లవారు వినం బలికినంతఁ గొంతసేపటి కాదేవేంద్రాది దేవతాసమూహంబు
లెల్ల హరిహరపరమేష్ఠిపురస్సరంబుగాఁ గుమారుం గొని వానికి సైన్యాధిపత్యోత్స
వం బనుసంధింప శమంతపంచకపరిసరంబునందలి సరస్వతీతీరంబునకుం జని సర్వాభి
షేక సంభారంబులును సంతరించి హిమనద్రశ్మరత్నసింహాసనంబున మంగళవిధిమం
త్రపురస్సరంబుగా మహాసేను నాసీనుం గావించినంత బృహస్పతి పుణ్యాహవాచ
నాగ్నికార్యాదిక్రియాకలాపంబు లొనరించుచుండ బ్రహ్మవిష్ణుమహేశ్వరులును
సూర్యచంద్రేంద్రులును బవమానపావకులును ధాత్రవిధాత్రులునుద్వాదశాదిత్యులు
నేకాదశరుద్రులు నష్టవసువులు విశ్వేదేవులు నశ్వినులు మరుద్గణంబును బితృగణంబును
సిద్ధులును సాధ్యులును గంధర్వులు నప్సరసలును యక్షులును గరుడులును విద్యాధ
రులును రాక్షసులును బన్నగులును గిన్నరులును గింపురుషులు దేవర్షులు బ్రహ్మ
ర్షులు వైఖానసులు వాలఖిల్యులు భృగ్వంగిరఃప్రభృతులు యతులును బాలస్యపుల
హవిష్మతుఖ ప్రజాపతులును గశ్యపాత్రినిసిష్ఠప్రముఖమహర్షులును మరీచి ప్రచేతో
మనుదక్షప్రభృతులును నక్షత్రగ్రహతారకాది జ్యోతిర్గణంబులును మూర్తిమంతం
బు లైనసరిత్స్వరంబులును సముద్రంబులును సనాతనంబు లైనవేదంబులును నానా
పుణ్యతీర్థంబులును భూమ్యంతరిక్షంబులును వనస్పత్యౌషధులును శ్రీ హ్రీ స్వాహా
సరస్వత్యది త్యుమా శచీ సినీవా ల్యనుమతీ కుహూ రాకా ధిషణాదులును నైరా

నంతోషైశ్వర్యసమృద్ధులును సంచరత్సంధ్యాయమానసదహోరాత్రములు నంతకలోకాస్థలును హిమవద్వింధ్యమేరుముఖ్యమహీధరంబులును వాసుక్యైరావతాదిసర్పరాజంబులును గరుడానూరులును యమమృత్యుసుఖులును నానావిధదేవగణంబులును సానుచరులై వచ్చి సర్వమంగళంబులు సెలంగ నాభిషేచనికభాండంబులం గొని సరస్వతీసలిలంబుల నసురభీకరుం డగునాసేనాని నభిషేకించి రయ్యభిషేకోత్సవం బల్లనాఁడు వరుణునకుం గావించిన జలేశ్వరాభిషేకోత్సనంబుకంటె వేయిమడుంగు లధికంబై కాన నయ్యె నయ్యెడ నయ్యగ్నిభవునకుఁ బద్మభవుండు బలవంతులును వాతవేగులును గామవీర్యధరులు నగు నందిసేన లోహితాక్ష ఘంటాకర్ణ కుముద మాలి నాము లగు నలుగురు పార్షదులును భగ్గండు దేవదానవసమరంబునఁ జతుర్దశపర్యంత సంఖ్యాకు లగు దైత్యులం బట్టి యొక్కపరి నుక్కడంగించినకామవీర్యబలాన్వితుండు మాయాశతధరుండు కామనామ పార్షదుని నింద్రాదిబృందారకులు జయజయశబ్దంబు గావించుచు దేవశత్రుక్షయకరియు విష్ణుపూషిణియు నగు దేవసేనను గంధర్వయక్షరాక్షసులు విజయాశీర్వాదంబులును యముండు కాలోపము లగునున్మాదప్రమాథు లనుననుచరులను సూర్యుండు సుభాజి భాస్కరులను నిజానుయాయులను సోముండు కైలాసశృంగసంకాశు లగుమణిసుమనులను హుతాశనుండు జ్వాలాజిహ్వాలను సంశుండు పరిఘ పట భీమ దహతి దహనులను వాసవుం డుగ్రోగ్రశవంచకులను విష్ణుదేవుండు చక్రవిక్రమసంక్రములను నాసత్యులు సర్వవిశారదు లగునందనవర్ధనులను ధాతకుందకుసుమకుసుదడంబరాడంబరులను త్వష్ట మేఘచక్రు లగుచక్రానుచక్రులను మిత్రుండు సుప్రతసత్యసంధులను విధాత సుప్రతసుభకర్ములను బూషుండు మహామాయావు లగుపాణితపాణికులను వాయుదేవుండు మహోష్ణ లగుబలాతిబలులను వరుణుండు తిమివక్త్రి లగుయమాతియములను హిమవంతుండు సురోత్తివర్చసులను మేరువు కాంచన మేఘమాల లనుస్థిరాతి స్థిరులను వింధ్యుం పాషాణయోధులగునుచ్ఛ్రుంగాతిశృంగులను సముద్రుండు సంగ్రహవిగ్రహులను పార్వతి యున్మాదపుష్పదంతశంకుకర్ణులను వాసుకి జయమహాజయు లనుపన్నగోత్తములను వసురుద్రాదిత్యఋతృసిద్ధసాధ్యసాగరసరిద్గిరులు దివ్యప్రహరణోపేతులును నానావేషభూషితులు నగుశంఖుకర్ణనికుంభపద్మకుముదాదులను నొనంగిరి మఱియు దేవదానవులొనంగిన స్కందసైనిక ప్రధానులు శంకుకర్ణ నికుంభపద్మకుముదులు ననంత కృష్ణోపకృష్ణులును వ్యాఘ్రుశ్రవుండు ప్రతిస్కంధుండు కాంచనాక్షుండు జలం

ధముఁడు నక్షుఁడు సంతర్జనుఁడు కుసదీశుఁడు తమోన్నతకుఁడు నేకాక్షుఁడు
ద్వాదశాక్షుఁడు ద్వాదశభుజుఁడు నేకజతుఁడు సహస్రబాహుఁడు వికటుఁడు
శ్రీకంఠనుఁడు పుణ్యనామముఁడు సునామముఁడు సుచక్రుఁడు ప్రియదర్శనుఁడు
పరిశ్రుతుఁడు కోకనదుఁడు గజోదరుఁడు గజశిరుఁడు స్కంధాక్షుఁడు శతలోచ
నుఁడు జ్వాలాజిహ్వుఁడు కరాలాక్షుఁడు శితికేశుఁడు జటి పరిశ్రుతుఁడు కోక
నదుఁడు కృష్ణకేశుఁడు జటోదరుఁడు చతుర్దంష్ట్రుఁడు నుష్ట్రజిహ్వుఁడు మేఘ
నాదుఁడు పృథుశ్రీవుఁడు విద్యుతాక్షుఁడు ధనుర్వక్త్రుఁడు జారరుఁడు మారు
తాశనుఁడు నుదరాక్షుఁడు రధాక్షుఁడు వజ్రనాభుఁడు వసుప్రదుఁడు సముద్ర
వేగుఁడు శైలకర్ణి వృషుఁడు మేఘప్రవాహుఁడు నందుఁడు నుపనందుఁడు
భూమ్యశ్వేతుఁడు కలిందుఁడు సిద్ధార్థుఁడు వరదుఁడు ప్రియకుఁడునందుఁడు గోనందుఁ
డు నానందుఁడు ప్రమాథుఁడు స్వస్తికుఁడు ధ్రువకుఁడు క్షేమబాహుఁడు సుబాహుఁ
డు సిద్ధపాస్త్రుఁడు గోవాజుఁడు కనకాపీడుఁడు గాయనుఁడు హాసలుఁడు బాణుఁడు
ఖడ్గుఁడు వైతాళి గతితాళి కథకుఁడు వాతికుఁడు హంసజుఁడు పంకదిగ్ధాంగుఁడు
నముద్రోన్మాదనుఁడు రణోత్కటుఁడు ప్రహాసుఁడు శ్వేతసిద్ధుఁడు నందకుఁడు కా
లకంటుఁడు ప్రభాసుఁడు కుంభాండకుఁడు కాలకాక్షుఁడు శితుఁడు భూతమథనుఁడు
యజ్ఞవాహుఁడు ప్రవాహుఁడు దేవయాజి సోమపుఁడు మజ్జలుఁడు క్రథుఁడు క్రా
థుఁడు తుహానుఁడు తుహారుఁడు చిత్రదేవుఁడు మధురుఁడు సుప్రసాదుఁడు కిరీటి వత్స
లుఁడు మధువర్ణుఁడు కలశోదరుఁడు ధర్మదుఁడు మన్మథకరుఁడు సూచీవక్త్రుఁడు శ్వేత
కరుఁడు సువక్త్రుఁడు చారువక్త్రుఁడు పాండురుఁడు దండబాహుఁడు బాహుఁడు
రజుఁడు కోకిలకుఁడు నజుఁడు కసకాక్షుఁడు బాలానాముఁడు సంచారకుఁడు
గర్ధపత్రుఁడు జంబుకుఁడు లోహాజవక్త్రుఁడు జవనుఁడు కుంభవక్త్రుఁడు కుంభ
కుఁడు స్వర్ణగ్రీవుఁడు కృష్ణకోజుఁడు హంసవక్త్రుఁడు చంద్రభుఁడు పాణికూర్చ
కుఁడు శంబూకుఁడు పంచవక్త్రుఁడు శితికుఁడు చాషవక్త్రుఁడు జంబూకుఁడు శాక
వక్త్రుఁడు కుంజలుఁడు యోగయుక్తుఁడు కూర్మకుక్కుటవక్త్రులు శశోలూఖముఖు
లు ఖరోష్ట్రవదనులు మార్జార దంశవక్త్రులు దీర్ఘవక్త్రులు నకులోలూకకాకకంకవ
క్త్రులు నాఖుబభ్రుకవక్త్రులు మయూరవదనులు మత్స్యమేషాననులు నజావిమహిషా
ననులు బుకుశార్దూలవక్త్రులు దీపిసింహాననులు గజాననులు గరుడాస్యులు వృక
కాకకంకముఖులు గోఖరోష్ట్రముఖులు పృషదంశముఖులు కోకిలాభముఖులు శ్యేనతిత్తి
రాననులు కృకలాసముఖులు విరజోంబరధారులు వ్యాళివక్త్రులు శుకాలముఖులు

చండవక్త్రులు గోనాసావదనులు స్థూలోదరులు కృశాంగులు స్థూలాంగులు కృశోదరులు హ్రస్వగ్రీవులు మహాకర్ణులు నానావ్యాలవిభూషణులు గజేంద్ర చర్మవసనులు కృష్ణాజినాంబరముఖులు స్కంధముఖులు నుదరముఖులు పృష్ఠ ముఖులు హనుముఖులు జంఘాముఖులు పార్శ్వముఖులు నానాదేశముఖులు కీటపతంగసదృశులు నానావ్యాలముఖులు బహుబాహుశిరోదరులు నానా వృషభుజులు కటిశీర్షులు భుజంగభోగవదనులు నానాగుల్మనివాసులు తీర సంవృతగాత్రులు నానాకనకహాసులు నానావేషధరులు నానామాల్యాను లేపనులు నానావస్త్రధరులు చర్మవాసనులు సుగ్రీవులు సువర్చసులు కిరీటులు పంచశిఖులు కాంచనమూర్ధజులు త్రిశిఖులు ద్విశిఖులు సప్తశిఖులు శిఖండు లు ముండులు జటిలులు చిత్రమాలాధరులు రోమాననులు విగ్రహైకరసులు న జేయులు కృష్ణులు నిర్మాంసవక్త్రులు స్థూలపృష్ఠులు తనూదరులు హ్రస్వపృష్ఠులు ప్రలంబోదరమేహనులు మహాభుజులు హ్రస్వభుజులు హ్రస్వగాత్రులు వామనులు కుబ్జులు హ్రస్వజంఘులు హస్తికర్ణశిరోధరులు హస్తినాసులు కూర్మనాసులు వృక నాసులు దీర్ఘోచ్ఛ్వాసులు దీర్ఘజంఘులు కరాళులు నధోముఖులు మహాదంష్ట్రులు హ్రస్వదంష్ట్రులు చతుర్దంష్ట్రులు వారణేంద్రనిభులు సువిభక్తశరీరులు పింగాక్షులు శంకుకర్ణులు రక్తనాసులు స్థూలోష్ఠులు హరిమూర్ధ్వజులు నానాపాదోష్ఠదంష్ట్రులు నానాహస్తిరోధరులు నానాచర్మచ్ఛన్నులు దేవభాషాకుశలులు దీర్ఘగ్రీవులు దీర్ఘ నఖులు గీర్ష్పాదశిరోభుజులు పింగాక్షులు సీసకంఠులు లంబకర్ణులు నృగోదరనిభులు నంజననన్నిభులు శ్వేతాక్షులు లోహితగ్రీవులు పింగాక్షులు కల్మాషులు చిత్రవర్ణు లు చామర పీడకనిభులు నానావర్ణులు మయూరప్రభులు పాశాంచితకరులు వ్యాది తాస్యులు ఖరానసులు కృష్ణాక్షులు నీలకంఠులు పరిఘబాహులు శతఘ్నిచక్రహ స్తులు ముసలపాణులు నసిముద్గరహస్తులు శూలపాణులు మహాబలులుమహావేగులు నగువారలక్కుమారు నర్పించిచేసిన యయ్యభిషేకోత్సవంబు గాంచి హర్షించి ఘం టాజాలపినద్ధాంగులై యాడుచుం బాడుచుం గార్తికేయు నేవించిరి దివ్యాంతరిక్షపార్థి వభూతంబు లయితంబులప్రయుతంబులు నగ్ర్యబంబులన్యర్బుదంబు లవ్విశాఖుం బ వేష్టించి చరలోక త్రయవ్యాపినులగు ప్రభావతివిశాలాక్షీ పాలిత గోస్తని శ్రీ మతి మహాలక్ష్మి బహుపుత్రిక యపోజాత గోపాలి బృహదంబాలిక జయావతి మాల తిక ధృవరక్ష భయంకరి వసుదామ సువిదామ విశోక నందిని యేకచూడమహాచూడ చక్రనేమి యుత్తేజని జయత్సేన కమలాక్షి శోభన శతంజయ శైవక్రోధన శలభీకరి మా

ధవిశుభవక్త్రి తీర్థశేని గీతప్రియ రుద్రకామ యమితాశనమేఘస్వనభోగవతి సుభ్రు
వు కనకావతి యలాతాక్షి వీర్యవతి విద్యుజ్జిహ్వ పద్మావతి సునక్షత్ర కందర బహు
యోజన శతోలూఖలమేఖల శతఘంట శతానంద భద్రకాళి సుమంగళ సుప్రసాద
యేఁడిమేడి సమేడి వేతాళజనని కుక్కుటిక శంఖలిక కుండారిక మహావేగ కేశయంత్రి
మందోదరి ముండి మేఘవాహిని పృథువక్త్ర మణికుట్టిక లంబపయోధర వేణువీణా
ధర శశోలూకముఖి శింశుమారముఖి విభీషణ క్షురకర్ణి చతుష్కర్ణి గోకర్ణి మహి
షానన ఖరకర్ణి మహాకర్ణి శంఖకుంభశ్వీవ లోనగువృకృగృహాశ్మశానవాసిను లగు
నానామాతృకలును గార్తికేయానుయాయినులై సేవించి రట్టియెడ. 112

సీ. ముక్కంటి ఘంటయు నొక్కియంబు నొసంగె, నమరేశ్వరుఁడు శక్త్యస్త్ర మిచ్చె
హరి బలవర్ధని యగుమాల నర్పించె, నగజ మాయనివస్త్రయుగ మొసంగె
గంగ సుధోద్భవకలశంబు కృపచేసె, సమరగురుండు దండము నొసంగె
గరుడి మయూరముఁ గరుణించె నరుణుండు, సుదుచిరం బగుతామ్రచూడము నిడె

తే. వరుణదేవుఁ డున్నతనాగవరము నొసఁగె, నలువ విజయంబు కృష్ణాజినంబు నొసఁగె
మునులు దివ్యోదయాశీర్వచనము లిడిరి, బాహులేయున కానందభరితు లగుచు. 113

శా. సేనానాయకుఁ డై విశాఖుఁ డధికశ్రీదోప వైశ్వానరుం
డో నాఁగ న్వెలుగొందుచున్ దివిజసందోహంబు సేవింపఁ బ్ర
హ్మానందంబునఁ బొందుచున్ దనుజసంహారాభిముఖ్యంబునం
గాన వ్వచ్చిన సవ్వియచ్చరవరుల్ కౌతూహలోపేతులై. 114

వ. బాహులేయుం బరివేష్టించి భేరీ శంఖ మురజ పటహ ఝుర్జర క్రకచ గోవిషాణి
కాడంబర డిండిమ గోముఖ ప్రముఖతూర్యంబులు మొఱయించుచుఁ బ్రస్తుతించి
రప్సరోనృత్యంబును దేవగంధర్వగానంబు ననూనం బయ్యె నయ్యెడ హర్షోత్కర్షం
బు పొంపిరివోవ మహాసేనుండు మీకుం బగఱు లై బల్లిదు లైనదైత్యదానవుల
నెల్లరం దెగ్గిన నేసి మిమ్ము రక్షింతు నని వారికి వరం బొసంగి వ్యవసాయ జయ
ధర్మ సిద్ధి లక్ష్మీ ధృతి స్మృతులు పురోభాగంబున నడచుచుండ మహాసేనానమస్వి
తుం డై తిగ్మదంష్ట్రులపై దండయాత్రి వెడలుటయు నవ్వీరాగ్రేసరుం గాంచి దైత్య
దానవసంఘంబులు వెఱచఱచి దశదిశలకుం బఱవం జొచ్చె నట్టియెడ. 115

తే. గుహుఁడు తనసైన్యమును జుట్టుకొనఁగఁ బుచ్చి
తాను దేజోబలాన్వితుం డైనటి గొని
మఱియు మఱియును శక్త్యస్త్ర మఱిమి తఱిమి

వేయుటయు దాన నుల్కలు వెడలి నిండె. 116

క. పాఱెడుదానవదళములు, నీ అయి పోవుటలు గాంచి నేత్రయుగము నం
గాఱుంగ విస్ఫులింగమ, లాఱునికోపమునఁ దారకాసురుఁ డుర్వీ. 117

శా. శక్త్యుద్రేకమతో ననీకమునకుఁ నన్నద్ధుఁడై వాహినీ
సక్త్యుత్సాహమున న్విశాఖు నెదిరి సంవర్తికాలాకృతిఁ
శక్త్యస్త్రంబును బూని వైవ నతఁ డాశక్త్యస్త్రతేజంబునన్
శక్త్యస్త్రంబులు పుట్టెఁ గోట్లకొలఁదిఁ జాజ్వల్యమానంబు లై. 118

సీ. తారకుఁడు దశాయుతవరూథినీయుతుం, డై మాఱుకొని తెగటాఱి పోయె
మహిపాఖ్యుఁ డష్టపద్మదళావృతుం డయి, సముదాయమున నట్లె సమసి పోయె
దశశతాయుతసైన్యతతిసమన్వితుఁడు దిగ్, పాదంబు రణభూమి బడలుపడియెఁ
బదనిఖర్వులతోఁ బ్రఖ్యాతి గొన్న హ్రదోదరుండు నశించె నొక్కఁ డెట్ట

తే. యిట్లు శస్త్రాస్త్రకోటుల హేతితతులఁ, గొందఱను గొంద ఱార్పులఁ గొందఱు ధ్వజ
హతులఁ గొందఱు ఘటారవాధికక్షితులను హతు లైరి సర్వదైత్యులునుదృటిన.

మత్త. ప్రాణసంకటకారు లాసురవైరు లట్లు రణావనిం
బ్రాణము ల్విడి కూలినం గని పార్షదల్ ముద మందుచున్
రాణ లొప్పఁగ గుప్పిగంతులు గ్రీలఁ బాడుచు భక్తసం
త్రాణులని దారకారిఁ బ్రస్తుతించిరి భక్తిమై. 120

వ. ఇట్లనేకనాకలోకద్వేషులుక్కు డక్కి పోవం బోవఁ గాంచి బలిపుత్రుం డగుబా
ణాసురుండు వెఱచుచుఁ బటుచిదర్వతోత్తమం బగుకొంచంబునం దాఁగి దేవసం
ఘంబులం బాధించుచుండె నంత సవ్వి త్తాంతం బెఱింగి. 121

మత్త. క్రౌంచనాదనినాదితంబును క్రౌర్యహోన్నతశృంగముం
గ్రౌంచపర్వతముం గనం జని కార్తికేయుఁ డజయ్యుఁ డై
యించుకంతటిలోన గుబ్బలియెల్ల దూఁటులు వోవఁ గా
వించి పొల్చినబాణముఖ్యుల వేల్చి పుచ్చె నొకింతలోఁ. 122

వ. అట్లు విజయంబు గాంచి కుమారస్వామి దేవతాస్తోత్రవచనంబు లాలించుచు దేవ
దుందుభిధ్వానంబు లవధరించుచుఁ బుష్పవర్షంబుల మునుంగుచు వెలుంగుచుండె
నయ్యవసరంబునం గొంద ఱాస్థానందునిఁ శతానందనందనుం డగుసనత్కుమారు
ననుజుం డనియుఁ గొందఱు మహేశ్వరపుత్రుం డనియుఁ గొందఱు పార్వతీనం
దనుం డనియుఁ గొందఱు హైశ్వానరసూనుం డనియుఁ గొందఱు గంగాసుతుం

డనియుఁ దలంచి సేవించుచుండి రిట్లు వ్యవస్థితుం డైనయమోఘేశ్వరేశ్వరుఁ డాశి
తులకు నానావిధైశ్వర్యంబు లొనంగుచుండఁ దేజోమయుం డగునతం డనురసైన్యా
ధిపత్యపదాభిషిక్తుం డగుటంజేసి యత్తీర్థంబు దేవతాపరిసాదంబున భుక్తిముక్తిప్ర
దం బయ్యె వరుణాభిషేకంబునం జేసి తేజసంబు నాఁ బే రొందినయత్తీర్థంబునందు
యదునందనుండు స్నానదానాదికం బొనరించి యొక్కరే యధివసించె నిది కుమా
రాభిషేకపరికారం బనిన జనమేజయుండు వరుణాభిషేకప్రకారంబునుం జెప్ప మని
యడిగిన వైశంపాయనుండు వెండియును. 123

సీ. పూర్వకల్పమునందు మొదటికృతంబున, వేలుపుమూకలు నేర్కొఁ జేసి
వరుణునిఁ బూజించి వజ్రిమమ్మం బలె, నీవు సరిత్పతివై వఱలుచు
నీవశంబున నుండునీరధిలో కాపు, రం బుండి నృద్ధిఁయంబు లొంది
చంద్రునితోఁ గూడ సారుమీఱుచు నీవు, పడమటిది క్కేలు పరిభవ వగుము
తే. నావుడుఁ బరిచేశసుఁడు నల్లె నా సురార్చ్య, లతనిఁ దోడ్కొని విధిదృష్ట మైనవిధిని
వరుణదేవున కత్తీర్థవరమునందఁ, దనర నభిషేక మొనరించి చనిరి దివికి 124

వ. హాలాయుధుం డత్తీర్థంబునఁ గృతస్నానదానుండై యగ్నితీర్థంబునకుం జనియె నం
దు నష్టుం డైనయగ్నిభట్టారకుండు శమీగర్భంబునం బుట్టె నావృత్తాంతంబు
వ్వెద వినుము. 125

మ. భృగువంశంబున సర్వభక్షుఁ డగుచుం భీతిల్లి వైశ్వానరుం
డగుఁ బొమ్మంచుఁ బ్రణిష్టుఁ డయ్యె జగమున్ దత్యంతహాహాకృతుల్
దగులం దానికిఁ దల్లడిల్లి సుర లీధాత్రీతలం బంతయున్
మొగి నన్వేషణ మాచరించుచును బోఁ బోఁ గాంచి రచ్చోటునన్. 126

తరువోజ. జమ్మిగర్భమునందుఁ జని డాగి యున్న జ్వలనుని గుర్తించి శాంతవాక్యముల
సమ్మతి గలిగించి సంస్తుతు లెసఁగ సర్వభక్షుఁడ వయ్యు సకలపావనత
నెమ్మెయిఁ గొందు లె మ్మివల ర మ్మన్న నెరగలి వెలి వచ్చి యెల్లరతోడ
నమ్మహితాశ్రమ నాఁటి పూతాత్ముఁ డయ్యె నందునఁ దీర్థ మాగ్నేయ మయ్యె. 127

వ. అందు మున్ను పరిసంబఘ్నుం డఘమర్షణస్నానంబును వివిధదానంబులు నిర్వర్తించి
కౌబేరతీర్థంబునకు నిష్క్రమించె నత్తీర్థంబునం దొల్లి యజ్ఞేశ్వరుండు పరమతపంబు
గావించి ధనేశ్వరత్వంబును భూతేశ్వరసఖ్యంబును లోకపాలత్వంబును గామగమనం
బగుపుష్పకంబును నలకూబరుం డనుకుమారుం బొంది మహద్గణాభిషిక్తుం డయ్యె
నత్తీర్థంబున బలుండు నిత్యకృత్యంబులు నిర్వర్తించి శ్వేతానులేపనం బనుబదరపాచన

తీర్థంబునకుం బోయెఁ దద్వృత్తాంతంబు సెప్పెద నవధరింపుము. 128

సీ. మున్ను భరద్వాజమునిఁ స్మృతాంచి జూచి, నంత నేతన్నకన్న మగుడు దానిఁ
గరమునం బట్టి యక్కడ నున్నయొకపర్ణ, పుటమునం బెట్టె నాపుటమునుండి
బుట్టెఁ గన్యామణి మని యామెకు శ్రుతావతి యను పే రం కించి దినము లరుగ
బుడుత నాశ్రమమున విడి యెంటిఁ దా హిను,వంతమునఁ దపించుచింత నరిగె

తే. నదియు సురపతిఁ బతిని గా నందఁ గోరి, పరమనిష్ఠాగరిష్ఠ యై భవ్యతపము
నూఱుసంవత్సరంబులు దీఱు దాఁక, నెఱపె దుశ్చర మని మునుల్ వెఱఁగుపడఁగ. 129

చ. అటులు తపించుచున్నతఱి నాయమచెంతఁ బురందరుండు ప్ర
స్ఫుటముగ నవ్వసిష్ఠమునిపుంగవరూపము దాల్చి పొల్చినం
దటుకున నామె లేచి యుచితంబుగ నర్చ యొనర్చి నే నొన
ర్చుట కగుకార్య మెద్ది మదిఁ జొచ్చిన వచ్చితిరో వచింపుఁడీ. 130

క. త్రిదశేంద్రుఁ బెండ్లియాడఁగ, మదినెంచుచు నున్నదాన మహనీయగుణా
స్పద ! దానిఁ దక్క నొండొక, హృదయార్థ మెఱుంగఁ జెప్ప మే నొనరింతున్. 131

వ. అనిన నమ్మాయావసిష్ఠుండు నవ్వుచు నామె నూరార్చి యి ట్లనియె. 132

ఉ. ఉగ్రతపంబు సేయుటకు నుంటి వి దేటికొ దీన నీమనో
వ్యగ్రత దీఱ వాంఛిత మవశ్యము నొందెదు నిక్క మూర్వియం
దగ్రియ మై చనం జలుపునట్టి తపంబున కేమసాధ్య మీ
నగ్రిమురాల వీవు నియమాఢ్యతపస్వినులందుఁ దన్విరో. 133

ఆ. దానిమూట కేమి గాని తలోదరి, తిండి కైదుశేఁగుఁ బండు లేరి
తెచ్చినాఁడ వీని నిచ్చమై పక్వంబు,చేసి పెట్టు మనుచుఁ జేతి కిచ్చి. 134

వ. తా నంతలో నింద్రతీర్థంబునకుం బోయి జపపరాయణుఁ డయ్యె నయ్యన్నమి
న్నయు నంతలో నగ్ని రగులొక్కలిపి పండ్ల వండ మొదలువెట్టి కట్టియ లన్ని
యుం జెల్ల దినాంతం బగునంతకును బండ్లురియుమి కెంతయు వంత నొంది యింధ
నంబులు లేక తనపాదంబులు రెండు నాప్రాయ్యిం బెట్టి జాతవేదుం బ్రజ్వరిల్లం
జేయుచుఁ బ్రదక్షపాదయై వైమనస్యంబు గానకున్నంత వాసవుఁడు వచ్చిదానిభక్తి కి
మెచ్చి దర్శనం బిచ్చి మచ్చెకంటీ! భవదీయనియమవ్రతంబునకుఁ బ్రీతుండ నైతి నీ
యభీష్టంబు నెరవేర్చెద నీ వీదేహంబు త్యజించి త్రిదివమ్మునకు రమ్మాతీర్థంబు బదర
పాచనం బనుపేరఁ ద్రిలోకప్రశ్రుతంబై పరమపావనం బగునిమ్మహిం బొల్లి సప్తర్షు లరుంధ
తిం దిగనాఁడి హిమవంతంబునకుం జని తపించుచున్నంత నరుంధతియు నిటఁ దపించె

నంతఁ బండ్రెండు వర్షంబు లనావృష్టిదోషం బానన్నం బయ్యె నప్పు డిందుశేఖరుం డు బ్రాహ్మణరూపంబున నరుంధతికడం బొడసూపి భిక్ష యొసంగు మనుటయు నా యమ్మ యన్నంబు లేదు కొన్ని బదరంబుల నిచ్చెద భక్షింపు మనిన నతండు వీని వండి పెట్టు మనిన సమ్మహాభాగ వాని సమిద్ధాగ్నిం బెట్టి మనోహరంబు లగుదివ్యకథ లాక ర్ణించుచుఁ బండ్రెండేఁడు లాహారంబు వర్జించి రేగుఁబండ్లు వండుచు నశ్రాంతం బొ క్కఁడినంబు ఓలే బో దోలె నంత ననావృష్టి పోయిన పదంపడి సప్తర్షులు ఫలంబు లం గొని హిమవంతంబునుండి వచ్చునంతలో నిట నరుంధతికిఁ బరమేశ్వరుఁడు నిజరూపంబునం బ్రత్యక్షుం బై నీకు మెచ్చితి నీ వెప్పటియట్లు మహర్షుల నుపసర్పి పు మని వారి కయ్యరుంధతిచరిత్రం బెల్ల నెల్లంబుగావించి హిమవంతంబున మీ రాచేసి నతపంబు నాకు సమ్మతంబు గా దియ్యమ చేసినతపంబు తపం బని చెప్పుచు నప్పతి వ్రతదెన మోము పెట్టి వరం బర్థింపు మని తదిష్టక్రమంబున నిత్తీర్థంబున నాఁడి త్రిరా త్రోపవాసవ్రతం బొనరించినవాఁడు ద్వాదశవార్షికోపవాసఫలం బనుభవించు నని యనుగ్రహించి వాఁడి నామంత్రణంబు చేసి నిజనివాసంబునకు నిర్గమించె సప్త ర్షులు నామెతపఃప్రభావంబున కబ్బురంపడిరి శ్రుతావతీ! నీ వరుంధతిం బోలినదా నవు భవదర్థం బే నొక్కవరం బొసంగెద నిత్తీర్థంబునం దాడి యొక్కరే యాహా రంబు వర్జించినవాని కుత్తమలోకంబు ప్రాపించుత మని పురందరుండు వరంబు ప్ర సాదించి స్వర్గంబునకు నిర్గమించె శ్రుతావతీయును దేహంబు త్యజించి శతక్రతువు ననుసరించె బలభద్రుం డం దొక్కదినం బుండి దాని నంటి తొల్లి యింద్రుండు శత క్రతుసమాప్తి గావించినకతనఁ దన్నామంబున నైనయింద్రతీర్థంబు సేవించి రామ తీర్థంబునకుం జనియె నదియును. 135

మ. జగతీనాథుల నెల్లరం దునిమి సంశాంతస్వభావంబునఁ
భృగురాముం డట వాజిమేధశతముం బెంపెక్కఁ గాఁ జేసి యి
జ్జగతీమండల మెల్లఁ గశ్యపునకున్ నద్యక్తి నర్పించె ము
దఁగె నారాముని పేర నొప్పెనఁగి తీర్థం బర్థినంతానమై. 136

వ. బలరాముం డాభృగురామతీర్థంబున నానావిధదానంబు లొనరించి యమునాతీర్థం బు నకుం బోయె నందు వరుణుండు చేసినరాజసూయానంతరంబున దేవదానవులకు ఘోరసంగ్రామం బయ్యె నయ్యాదవోత్తముం డయ్యెడ నవగాహనాదికంబు గా వించి యాదిత్యతీర్థంబునకుం జనియె నం దాదిత్యుం డాదికాలంబున యజించి జ్యోతిఃపతిత్వంబును మహాప్రభావంబునుం బడసె మఱియు నప్పరిసరంబున యజ్ఞ

రక్షోగంధర్వాదులును మరుత్తులు విశ్వదేవులు మొదలగువారు నిద్రింపను ద్వైపాయనుండును శుకుండును గృష్ణుండును లోనగువారు పలువురు యోగసిద్ధిం గాంచిరి శ్రీమహావిష్ణు వందు నవగాహనం బాచరించి మధుకైటభులం బరిమార్చె మతీయు నత్తీర్థంబున. 137

సీ. అసితుండు దేవలుం డనుముని తొల్లిట, గార్హస్థ్యధర్మమం దర్హవృత్తి
నెలగుచు సత్యవ్రతులలో మొదటిలెక్క, కయి బ్రహ్మనిష్ఠుడై యలరుచుండె
నపుడు జైగీషవ్యుం డనుముని చనుదెంచి, వాజ్ఞియమంబున వటలుచుండె
నసితుండు వాని నాహారకాలమునంద, కాంచి సద్భక్తిం బూజించుచుండె

తే. నట్లు పెక్కేండు లేగినయంత నొక్కనాడు దేవలుం డమ్మునినాథుపూన
మునకు నబ్బుర మొందుచు మొయిలుదారి, నరిగె స్నానార్థ మంబుధి కంతలోన. 138

ఉ. జైగీషవ్యుం డమ్మహోదధిం గృతస్నానుండై యుండం గాంచి వానిరాక కంతరం
గంబున నద్భుతంబు నొందుచుం దానును స్నానసంధ్యాదు లొనరించి నిజాశ్రమం
బునకు నిర్గమించి తనకన్న మున్న పోయి సమీపంబున నాసీనుం డయి యున్న
జైగీషవ్యుండు లోచనగోచరుం డగుటయు దేవలుండు పరమాద్భుతభరితుం డై
యిమ్మహాత్మునియోగప్రభావం బత్యంతస్తోత్రపాత్ర మీతనిం బరీక్షింతుం గాక
యని మంత్రపారగుం డగునసితుం డంతరిక్షంబున కెగసి యటసిద్ధసేవ్యుండై యున్న
జైగీషవ్యుం దిలకించి మతింత పరమాద్భుతంబు నొంది యందుండి పితృలోకంబునకును
యామ్యలోకంబునకును సోమలోకంబునకు నగ్నిహోత్రలోకంబునకును దపో
ధనలోకంబునకును మిత్రావరుణలోకంబునకు నాదిత్యలోకంబునకును రుద్రలోకం
బునకును వసులోకంబునకును బృహస్పతిలోకంబునకును గోలోకంబునకును బ్రహ్మ
సత్రిలోకంబునకును బతివ్రతాలోకంబునకును ననుక్రమంబునం బోయి యం దం
దుం దనకన్న ము న్నర్చితుం డై యుండుజైగీషవ్యుం జూచి చూచుచుండ నట
నదృశ్యుం డగువానిజాడం దెలియఁ గోరి యందలిసిద్ధులం జేరఁ జని ప్రణమిల్లి
యి ట్లనియె. 139

శా. జైగీషవ్యునిదివ్యయోగమహిమం జర్చింప సాధ్యంబు గా
దేఁ గన్గొంటిని లోకజాలములయం దీతండు నాకన్న ము
న్నే యోగక్షేమను లంది పోవుట లిట జూపట్టియుం జూడ రా
కే గెం గారణము న్వచింపుఁ డన వారిట్లాడి రాప్రోడకున్. 140

క. భవ్యమతీ ! విను జైగీషవ్యుఁడు శాశ్వతము బ్రహ్మజగమున నరిగెఁ

దివ్య మ్మది నీకున్ గంతవ్యము గా దెఱిఁగి కొంఁకు తద్వృత్తంబున్. 141

ఉ. ఆనఁడు లాలకించి పరమాద్భుత మందుచు దేవలుండు పై
పై నరుగంగ నోడి మును వచ్చినదారిన ధారణీముఖుం
డై నభసంగమంబువలె నయ్యయిలోకము లెల్ల నానుపూ
ర్వ్యానుగతంబుగం దిగుచు నాశ్రమభూమికి వచ్చి యచ్చోట. 142

న. ఎప్పటియ ట్లున్న జైగీషవ్యునిం జూచి వానిప్రభావంబున కబ్బురంపడి వినయవినమి
తోత్తమాంగుండై యుపసర్పించుచు మోక్షధర్మం బుపదేశింపు మని ప్రార్థించిన
నతండు కార్యాకార్యస్వరూపంబును సన్యాసయోగలక్షణంబు నెఱింగించుటయు
నసితుండు సన్యాసంబునం గృతబుద్ధియై యున్నం గని భూతజాతంబును బితృవర్గం
బును హవ్యకవ్యవిభాగంబునకై దుఃఖించుచు మా కెవ్వరు గతి యని విన్నవించిన
నతండు వారికెల్ల యథాయోగ్యంబుగ సంవిభాగంబు గల్పించి గార్హస్థ్యధర్మంబు
పరిత్యజించి మోక్షధర్మంబు స్వీకరించి చరితార్థుం డయ్యె నట నక్కాలంబున బృ
హస్పతిప్రముఖు లచ్చోటికి వచ్చి జైగీషవ్యునిఁ బ్రశంసించుచు గాలవుం డనుమునీ
శ్వరుం డీజైగీషవ్యుఁడు తపస్వి గాకున్న నసితుని మోహింపఁ జేయుచున్న వాఁ డని
వాదించుచుండ వేల్పు లతనిఁ గా దని నిషేధించి తత్ప్రభావం బగ్గించుచు స్వర్గం
బునకు నిర్గమించి రది జైగీషవ్యాసితస్థానం బయి పరమోత్తమం బైనతీర్థం బందు
హాలాయుధుండు నిత్యకర్మనిరతుండై సోమతీర్థంబునకుం జనియె. 143

తే. అచటఁ జంద్రుఁడు రాజసూయం బొనర్చె, నందె తారకాసురయుద్ధ మయ్యెఁ దొల్లి
హలి యటన్ స్నానసంధ్యాదు లాచరించి, తరలె సారస్వతమునితీర్థమున కవల.

సీ. మున్ను దధీచుఁ డఖ్యాముని బ్రహ్మచారి యై, విడనాడి యింద్రియవిషయములను
బరమనిష్ఠఁ దపించువానికి సురపతి, వెఱచి విఘ్నములను బెక్కొనర్చి
వితథప్రయత్నుఁ డై వెసఁ దత్ప్రలోభనార్థ మలంబుస యనంగ నమరునప్స
రోంగనఁ బుచ్చుఁడు యది యమ్మునిసరస్వతిని దేవతర్పణమును బొనర్చు

తే. నపుడు చెంగట దివ్యరూపాతిశయము, మెఱయఁ గఁ జరించుచుండె నత్తఱి దధీచుఁ
డరసినంతన వీర్యము తొరఁగి నీటఁ, బడియె దాని సరస్వతి వడి గ్రహించి. 145

ఉ. గర్భమునఁ ధరించి చిరకాలము మోయుచుఁ బుణ్యలగ్నమం
దర్భకుఁ గాంచి వానిఁ గొని యమ్మునిచెంతకు వచ్చి చూపుచున్
నిర్భరతేజ! యీసుతుఁడు నీదగుతేజము లో ధరించుటన్
గర్భిణి నైననావలనఁ గల్గె గ్రహింపుము నీసుపుత్రునిన్. 146

వ. అని ముందఱం బెట్టిన నమ్మునిసత్తముండు సంప్రీత చిత్తుండై తత్తరంబున వానిం గొని యక్కునం జేర్చి చెక్కిలి ముద్దాడి మూర్ధంబు మూరుకొని లాలించుచు సరస్వతిం గాంచి నీజలతర్పణంబునఁ బితృదేవతలు విశ్వేదేవతలు గంధర్వులు లోన గువా రత్యంతతృప్తిం గాంతు రని వరం బొసంగి నీవు తొల్లి బ్రహ్మసరస్సునం దద్భవిల్లి పరిపహించుచున్న దానవు నిన్ను మహాముసీంద్రులు ప్రశంసింతురు నాకుఁ బరమప్రియం బాచరించిన దానవు నీవు సరిద్వరంబు లన్నింటికన్న నిన్న యైన దాన వికుక్షిమారుండు నీకుఁ బుట్టినవాఁడు గావున సారస్వతుండు నాఁ జెప్ప నొప్పి గొప్పవాఁ డగుం గావుత మని మరల వాని నామె కర్పించి యంపిపుచ్చె నంతఁ గొంతకాలంబునకు. 147

ఆ. దేవతలకుఁ బూర్వదేవతలకు బలవద్విరోధ మేరుపడియె నపుడు
పాకశాసనుండు ప్రహరణాన్వేషియై, విసువఁ దిరిగె మూఁడువిష్టపములు. 148

చ. తిరిగియు నెంతఁగన్ రిపుతతిం దునుమాడఁగఁ జాలునాయుధో
త్కరముల నొంద నోడి విబుధప్రకరంబులఁ బిల్చి శత్రుసం
హరణ మొనర్ప నాయుధము లారయ రావు దధీచుఁ డమ్మనీ
శ్వరుఁ డగు వానియెమ్ము లవి సర్వసమర్థము లాజి గెల్వఁగన్. 149

క. సురలార! మీర లమ్మని, శరణముఁ జని వేఁడుఁ డతఁడు సర్వజ్ఞుఁడు మీ
కరమరి సేయఁడు నా సుర, వరు లాతనిపాలి కరిగి ప్రార్థించుటయున్. 150

వ. భృగుపుత్రుండును దేజోవంతుండును బరోపకారపరాయణుండు నగు నమ్మునిప్రవరుం డువాని కొండాడక ప్రాణత్యాగంబు గావించుకొని పరంధామంబు నొందె బృందారకులును మునిబృందారకునిశరీరాస్థు లెల్ల సంగ్రహించుకొని పోయినఁ బురుహూతుండు గశేరుకంబున వజ్రాయుధంబును నితరాస్థుల నానావిధాయుధంబులును నిర్మించుకొని శత్రుసంహారంబు గావించె నంతఁ గొంతకాలంబునకు. 151

క. పదిరెండువత్సరంబులు, వదల కనావృష్టిదోషవశమున నై భూ
పద మెల్ల వేఁడిమంగల, మిడి యనువిధమునను వేఁగె నెంతయు వెట్టన్. 152

తే. అయ్యనావృష్టియందు మహర్షు లెల్ల, వృత్తి లేక క్షుధార్తులై వివిధభూము
లందఁ బోవుటఁ గని దధీచాత్మజుండు, తానునుం గమనప్రయత్నం బొనర్చె. 153

వ. అయ్యవసరంబున సరస్వతి సారస్వతునకుం బొడసూపి. 154

ఉ. పోవల దీవు న న్వీడచి పుత్రక నా కిట వృత్తి లే దనం
బోవుదు వేమొ బేడిసల భోజనముం బొనరించుచుండు మే

నావటిలం బొనర్చెద నహర్నిశముం దినఁ జాలినన్ని నా
నావసుధాసుపర్వసుతుఁ డానతి మీఱక నిల్చె నచ్చోటన్. 155

ఆ. అంద యుండి లభ్య మాహారముగఁ గొని, తనియ దేవతాదితర్పణంబు
సలిపి కొనుచుఁ బ్రాణములును వేదంబులుఁ, జిక్కఁ బట్టి యుండె నొక్కమొగిని.

ఉ. ఏడులు ఓ యధాప్రకృతి నెల్లజగంబు సువృష్టి గల్గుటం
బోడిమి నంది యున్నతఱిఁ బుట్టకు లేక తపించునాఁడు పో
నాడిన వోట వేదములయం దిసుమంతయు నేని సంస్మృతిం
గూడమికిం గడు న్వగలఁ గూఱిసచిత్తముఁ గోడ బాడబుల్. 157

క. సారస్వతుఁ డనువిప్రకు,మారుం డొక్కరుఁడు శ్రుతుల మన్నించు సమా
చారము విని యటకుం జని, కోరిరి నిగమములు తమకుఁ గోరిక యనుచున్. 158

తే. అతఁడు శిష్యత్వమును బొందుఁ డనుఁడు వారు, నీవు బాలుఁడ వే మెట్లునీకుశిష్య
తావిధి వెలార్తు మనుడు నత్తాపసాత్మ,సంభవుం డను మఱియు నాసంయములకు 159

ఉ. ధర్మవిరోధముం గలుగుదారి మెలంగుటకే నొడంబడన్
ధర్మము దప్పి చెప్పటలు దాని గ్రహించుటలున్ గణింప దు
ష్కర్మము నాచరించినప్రకారమునన్ దురితప్రదంబు లై
నిర్మలతం దొలంచియును నిత్యవిరోధము లెంచు వానికిన్. 160

తే. ఏండ్లు సెల్లుట వెండ్రుక లెంతయేని, నరయుటయు విత్త మధికంబు పరఁగుటయును
జుట్ట మగుటయు వృద్ధత్వసూచకములు, గా వనూచారుఁ డే వృద్ధుఁ గా నెఱుఁగుఁడు.

వ. అనిన నావచ్చినయఱువదివేవురు భూదేవు లాసారస్వతుండు బాలుండయ్యును వాని
కంతేవాసులై దర్భముష్టులం దెచ్చి సుఖాసనంబు గల్పించి వానితోడ వేదాధ్య
యనంబు గావించి ధర్మంబు ప్రతిష్ఠించి రిది సారస్వతతీర్థవృత్తాంతం బందు రాహి
తేయుండు కృతకృత్యుండై వృద్ధకన్యాశ్రమంబునకుం బోయె నందు. 162

సీ. కుగిగర్గుఁ డనుమునికుంజరుండు మహిత, పస్వియై తనతపఃప్రతిభవలన
మనమునం దలఁచినంతన యొక్కకన్నియఁ, బుట్టించి పెంచుచుఁ ముదము గాంచి
యించుకలో మేఁ ద్యజించి స్వర్గమునకుఁ, దగ నిర్గమించె నత్తలిరుఁబోఁడి
తన కనురూపవరునిఁ గాన కుద్వాహ, మును మాని తప మూని భూరినిష్ఠ

తే. వ్రతము లుపవాసములు దేవపితృసమర్చ, లాచరించుచు నిర్జన మగునరణ్య
మందు నివసించి సుకృశాంగి యగుచుఁ బెద్ద, కాల మేగించె వృద్ధయై కదల లేక.

ఉత్సాహము. అడుగు దీసి యడుగు వెట్టనంత కేని నేర క

ప్పడఁతి యొడలు వాసి పరమపదము వాసి నొందఁ గా
నెడఁ దలంచునంత సురముసీంద్రుఁ డేగుదెంచి నీ
కడరఁ బోదు పుణ్యలోక మతివ! కన్య వగుటచేఁ. 164

వ. అని యాదేశించి చనుటయు నవ్వృద్ధాంగనఁ దనతపంబునం దర్ధం బుంకువగా నొసంగుదు నని చెప్పి యొప్పించి గాలవపుత్రుం డగుప్రాక్ఛృంగవంతుం డనువాని వరించె నతం డేకరాత్రనివాసంబు సమతియుంబు చేసి యుంకువం గ్రహించి విధి దృష్టవిధానంబున వృద్ధాపాణిగ్రహణం బొనర్చి యుద్వాహంబు గావించుకొనియె నారాత్రి. 165

చ. తనదుతపఃప్రభావమునఁ దన్వి మనోహరరూపసంపదం
బొనరి వినూత్నయౌవనసముజ్జ్వలమూర్తియు సౌకుమార్యసం
జనితవిలాసయుక్త విధృతచారువిభూషణవస్త్రదామ యై
మనసిజరాజ్యలక్ష్మి యనుమాడ్కి గనుంగొన నయ్యె నయ్యెడన్. 166

క. గాలవియు నవ్విలాసినిఁ, బోలం గనిప్రీతుఁ డగుచుఁ బుష్పంబోడిఁ
లాలించి కేలిఁ దేలెం, గాలం బొక్కింతలోన కడచనియె నృపా. 167

వ. మఱునాఁ డరణోదయంబున నవ్వరవర్ణిని వానిం గాంచి యి ట్లనియె. 168

క. ఒకరేయి నీదుపాలన్, సుకముఁడగ సమయ మీవ చొనిపితి వయ్యెన్
సుకుమారమూర్తి నే నిఁక, సుకృతగతిం బోవుదాన శుభ మగు నీకున్. 169

వ. అని బయలు వెడలి యాతీర్థంబున దేవర్షిపితృతర్పణంబు చేసి యొక్కరే యున్నవాఁ డఱువదినాలుగు వత్సరంబులు బ్రహ్మచర్యవ్రతం బాచరించినఫలం బందం గలఁడని వరం బనుగ్రహించి దేహంబు త్యజించి త్రిదివంబునకుం జనియెఁ బ్రాక్ఛృంగవంతుఁడును గాంతకై సంతాపించుచుఁ దత్తపోర్ధమహిమంబునంజేసి తానును జేసి వాసి దాని ననుసరించె నిది వృద్ధకన్యాచరిత్రంబు సంకర్షణుం డత్తీర్థంబున స్నానదానాదు లొనరించి సంగ్రామంబున శల్యుండు పాండవులచేతం ద్రెళ్ళుట విని సమీపంబున నున్నశమంతపంచకంబునకుం జని యందలిమునులఁ గురుక్షేత్రప్రభావం బడిగిన వా రీసమంతపంచకంబు ప్రజాపతియుత్తరవేది యని యు నిందు నింద్రాదిబృందారకు లుత్తమసత్రంబులు గావించి రనియు మున్ను కురుం డనురాజు బహువర్షంబులు దీనిం దున్ననకారణంబునఁ గురుక్షేత్ర మయ్యె ననియుం జెప్పిన నప్పురుషవరేణ్యుండు తద్వృత్తాంతంబు చెప్పఁ డనిన నప్పరమమును లి ట్లనిరి. 170

—కురుక్షేత్రవృత్తాంతము—

సీ. కురురాజు నాఁగేలు గొని దున్నుచుండంగ, నిద్రుండు వచ్చి యి ట్లేటి కనియె
నని న నాతం డిందుఁ దను వీఁగినట్టిరు, సుకృతలోకంబులు చూఱలాడ
నొనరింతు నని చెప్ప విని నవ్వి యవ్వాస,పుం డేగె దివికిఁ గురుండు లోన
నిర్వేద మొందక నేల దున్నుచునుండె, మఱియు మఱియు వచ్చి మరుదధీశుఁ
తే. డడిగి పరిహాస మొనరించి యరుగుచుండె, నృపతి విముఖుఁడు గాకట్లు నిష్ఠఁ జేసి
కర్షణ మొనర్చుచుండె నక్కాలమందుఁ, దెలిపెఁ దచ్చిక్కీర్షితము వేల్పులకు వజ్రి. 171

క. వా రనిరి దేవ ! యీభూ,దారుని వాంఛితము దీర్ప దలఁపుము కాదే
ధారణి మానవులెల్ల శ,రీరం బటఁ బాసి వత్తు రే కద దివికిన్. 172

క. కృతువులు వేల్వమి మనకుం, గ్రతుభుజుల కుపాధు లుడుగుఁ గావున నింకన్
మతి వచ్చినట్లు సేయుము, శతమన్యూ ! నా నతండు సదయహృదయుఁడై. 173

వ. అని రాజర్షి చెంగటికిం జని యిట్లనియె. 174

ఉ. ఖేదము మాను మోయి నృపకేసరి నీసరివాఁడు లేఁడు నీ
వాదిన రేంద్రచంద్రులకు నౌదలఁ దాల్పఁగ నైనవాఁడ వే
మూదల నేయుచుంటి నిటఁ బోరులఁ గీఱినవా రుపాసముల్
కాదన కాచరించి మృతిఁ గాంచినవారును గాంత్రు సద్గతిన్. 175

వ. అని వాని నొప్పించి యప్పాకశాసనుండు సపరివారుండై నాకలోకంబునకుం జని
యె బ్రహ్మాదులు నవ్వారం బనుమోదించిరి. 176

సీ. బలభద్ర ! వినుము భూతలమందు నీకును,క్షేత్రమ్ము కంటె వాసిం జెలంగు
క్షేత్ర మొక్కఁడు లేదు చెప్పితి మిచ్చటఁ, దపముండి మే న్వాసి తరలువాఁడు
బ్రహ్మాణ్యం బంది పరఁగు నిందలిదాన, మఱియం బగును సహస్రగుణిత
మగుచు నిందు చసించునంతయు యమలోక, మెప్పఁడేఁ జూడక యెప్పచందు
తే. రిచట యాగము లొనరించి యేగి దివికి, నేలఁ గలయంతకాలము లీల నుండ్రు
దూళిమై దూలె నే నిందు దోషి యైన, నమకుఁ డగు నని మున్నింద్రుఁడానతిచ్చె.

వ. ఇందు సురనత్తములు బ్రాహ్మణోత్తములు నృగుప్రముఖు లగునరదేవముఖ్యులును
నానావిధాధ్వరంబు లొనరించి సుగతిం గాంచిరి తరంతుకారంతుకములకును రామ
హ్రదంబులకును భచక్రంబునకును నంతరం బైనయిక్కుఁగుక్షేత్రంబు స్యమంతపంచ
కంబు నాఁబడు నని విని మనంబున హర్షించుచు సంకర్షణుండు స్నానదానాదు
లొనరించి సంచరించుచు నట నొక్కచో మధూకామ్రప్లక్షన్యగ్రోధబిల్వ పనసాశ్వ

సవనోపేతం బగునొక్కపుణ్యాశ్రమంబుఁ గాంచి యిది యెవ్వరి దని తనవెన్నుఁ
దన్ని యున్నమునీంద్రులు నడిగి పూర్వకాలంబునం బురుషోత్తముం డుత్తమతపంబు
గావించి సనాతనంబు లగుసవనంబు లాచరించుటం జేసి పుణ్యప్రదం బైనయిందు
శాండిల్యమునీంద్రునికూఁతురు కౌమారబ్రహ్మచారిణి యై యోగమహిమంబునఁ
దపస్సిద్ధిం గాంచి త్రిదివంబునకుం జనియె నని యెఱింగి తా నంసం సంధ్యాకార్యం
బులం దీర్చి నాతిదూరంబున నున్నస్ఫటికప్రస్రవణం బను పర్వతంబున నధికోహించి
కారవవనతీర్థంబునకుం జని జలం బాడి దేవర్షి పితృతర్పణం బాచరించి యొక్కచో
యక్కడ నివసించి యున్నచంద్రదివాకరాగ్నుల కానందజనకం బైనమిత్రావరుణా
శ్రమంబునకుం బోయి విశ్రమించి పుణ్యకథాశ్రవణంబు సేయుచుండె నాస
మయంబున. 178

తరువోజ. ఘనజటామండలకలితశీర్షుడు కాషాయచీరాదికల్పితాంగుండు
కనకదండశోభితుండు కమనీయరత్నఘటితకమండలుకరకమలుండు
ఘనుఁ డుత్తరుఁడు నృత్తగానశిక్షితుఁడు కలహాశనుఁడు తన కచ్చపి మీటు
కొనుచు స్రుక్కుల కింపు గూడంగఁ బాడుకొనును నచ్యోటునకు నవ్వెచ్చె నిచ్చ. 179

చ. యదువరుఁ డమ్మహామునికి నల్లనఁ దా నెదురేగి తెచ్చి య
ప్పదమున నిల్పి యర్ఘ్యమును బాద్యము నిచ్చి సపర్యల న్మదం
బెదఁ బాదలంగఁ జేసి యొకయించుక కాలము విశ్రమించున
ప్పిదప వసించె నల్లకురువీరులపో రది యెల్లఁ దెల్లఁగన్. 180

క. వినవలతుఁ జెప్పవే యన, మునిచంద్రుఁడు బలునిదిక్కుఁ మొగ మయి సర్వా
ఖు నివృత్తం బనుచుం బెద,విని విఱుచుచు సంగ్రహించి వినిచె న్మరలన్. 181

వ బలదేవా! విను మక్కుపాండవయుద్ధంబునఁ గౌరవబలంబునఁ గృపకృతవర్మాశ్వ
త్థామలు మువ్వురు తక్కఁ దక్కినభీష్మకోణకర్ణశల్యాదు లెల్లం దెగిల్చి దుర్యో
ధనుండు దుఃఖితుండై ద్వైపాయనహ్రదంబునం డాగి యుండఁ బాండవు లట వచ్చి
వాగాయుధంబుల నొప్పించిన నప్పురుషుఁడు గదాపాణియై హ్రదంబు వెలువడి వచ్చి
భీమసేనునితో నిప్పుడు పోర నుండె నని చెప్పి. 182

ఉ. వారికిఁ బోరు ఘోర మయి వర్ధిల నున్నది నీకు శిష్యు ల
వ్వీరులపోరు సూడ నుది వెట్టినవాఁడన యేని సత్వరం
బారణభూమి కేగుము ముదావహ మయ్యెడు నేఁడు నాపుర్
నారదవాక్యము న్విని జనార్దనుఁ డగ్రజుఁ డగ్రజన్ములన్.

వ. సముచితప్రకారంబున నామంత్రణంబు చేసి యనుచరుల నెల్ల ద్వారావతి కంపిపు
చ్చి శిలోచ్చయంబు డిగ్గి సరస్వతిం దిలకించి. 184

రగడ. దురితము లన్నియుఁ ద్రోచు సరస్వతి పరమసుఖం బలవర్చు సరస్వతి
గురుతరదుఃఖము గూల్చు సరస్వతి నిరతము పుణ్యము నిల్పు సరస్వతి
సురలు వసించెడు చోటు సరస్వతి వరమునితల్లిజవంద్య సరస్వతి
స్థిరగుణకల్పిత తీర్థ సరస్వతి సురుచితవాగ్విధిసూతి సరస్వతి. 185

చ. సకలసరస్వతీసుకృతసారసమంచిత సర్వలక్షణ
ప్రకటితదివ్యతీర్థపరిభర్చితశర్మజకోగ్రసూమ్నత
ప్రకర సరస్వతిం గనినవారి భవారిభ నూర్ధ్వభూములఁ
సుకృము లభించు నెన్నఁటికి స్రుక్కని తక్కని ప్రక్రమంబునన్. 186

క. అని మాటి మాటి కన్నదిఁ, గనుచూఁ బలరాముఁ డెక్కి కనకరథంబుఁ
మును వేఁ జెప్పినచొప్పునఁ, జనుదెంచెఁ బాదంబుకడకు సమరదిదృక్షన్. 187

వ. అప్పు బలదేవుండు శిష్యుల యుద్ధంబు సూడ వచ్చె నని చెప్పిన విని భృతరాష్ట్రుండు
సంజయు దిక్కుఁ మొగం బై. 188

క. నన్నిహితుం డగుగామునిఁ, గన్నుంగవఁ గాంచి నాకుకన్నకొమారుం
డన్నాలిభీము మార్కొని, యెన్నెఱి యుద్ధం బొనరెఁ నెఱిఁగింపఁ గదే. 189

చ. అనవుడు సంజయుం డనియె నాబలరామునిరాకఁ జూచి నీ
తనయుఁడు సంతసించుచు నుదారగతిం గదనం బొనర్ప నె
మ్మనమున నెంచుచుండె నృపమానితుఁ డబ్బలి యప్డు ధర్మపు
త్రునిఁ గని తోరలోకపరిత్రోషకరంబుగఁ బల్కెఁ వాక్యమున్. 190

—బలరామసంభాషణమై దుర్యోధనుడును విడిచి పాలికలనికిఁ బోవుట—

తే. పరమపావన మృష్టసుపదము పుణ్యపదము కురుక్షేత్ర మటఁ బోరి తనువు విడుచు
జనుల కుత్తమగతు లవశ్యముగ వచ్చుఁగాన నటఁ బోయి పోరుట కార్య మనఘ.

మ. అనినం ధర్మజుఁ డట్లు కాక యనుచున్ వ్యాహారముం జేయ నీ
తనయుం డంసమునం దమర్చుకొని ప్రోద్దామప్రభాంచద్గదం
జనియెఁ సంగరకేళిఁ దేలుటకు నిచ్చం జేసి మత్తద్విపం
బనుమాడిఁ న్నడయాడుచుఁ జదల మే లంచున్ సుర ల్మెచ్చఁగఁ. 192

తే. రామకృష్ణులు పాండవుల్ రాణునయును, భూరివాదిత్రముల ధాత్రి పూగటిల్లు
సింహనాదము లొండొంఱఁ జేసి కొనుచు, ధార్తరాష్ట్రుని వెన్నంటి తరలి చనిరి.

వ. ఇ ట్లెల్లరుఁ బ్రతీచీముఖులై చని యల్లంతదవ్వుల సరస్వతీదక్షిణతీరంబునందలికురు క్షేత్రంబు నంటియున్నయదిఘృణ మ్మనుప్రదేశమ్మున విశ్రమించి యున్నంత. 194

తే. కనకవర్మ శిరస్త్రాణ కలితదేహు, లున్నతగదాయుధోచ్చలదుగ్రభుజులు
భీమసేనదుర్యోధనుల్ భీమబలులు, మేరుమందరములు నాఁగ మెఱసి రపుడు. 195

మ. మదమాతంగము లట్లు వా రిరువురుఁ మట్టాడుచుం బెట్టుగఁ
గదలం ద్రిప్పుచు నిప్పులల్ గురియుచుం గందోయి నొండొక్కనిం
దుద ముట్టించెడు నాఁగఁ జూచుకొనుచుం దూఁగాడుచుం గిన్కమైఁ
బెదవుల్ నాకుచు నూర్చుచుం బిలుచుచుం బెల్లార్చి రొక్కుమ్మడిన్. 196

వ. మఱియు నయ్యన్నదమ్ములు సుందోపసుందులచందంబునను వాలిసుగ్రీవులపోలికను వృత్రవాసవులవాసిని రామరావణులతేవను మధుకైటభులక్రమంబునను గయ్యంబునకుఁ గట్టాయితంబై వృషభంబులవలె నంకె లిడుచు భుజంగంబు లట్లు క్రోధవిషంబు గ్రక్కుచు నేనుంగులతెఱంగున ఘీంకరించుచు సింగంబులభంగి బొబ్బరించుచు నార్చుచుం బేర్చుచు గదాదండంబులం ద్రిప్పి యాడించుచుఁ గాలసూర్యులగతిఁ బ్రళయాగ్నులలీలఁ గల్పాంతకాలమృత్యువులమచ్చున నచ్చోటం గన్పట్టి రట్టియెడఁ గౌరవాగ్రజుండు పాండవాగ్రజుం బిలిచి రామకృష్ణులును దక్కునం గలరాజులోకంబును విన గంభీరస్వనంబున ని ట్లనియె. 197

క. ఇక్కరణి నాకు భీమున, కెక్కడిపో రెసఁగు మీర లిందఱు నిచటం
జక్కనయి కూరుచుండియ, మక్కువ నీక్రింత్రు గాక మాభుజబలమున్. 198

వ. అనిన నాఁ గాత మని యెల్లరు నల్లంత దవ్వులం దాసీను లైరి వారిమధ్యంబుననీలాంబరుండు తారకాసహస్రమధ్యంబున మృగాంకుండునుం బోలె విరాజిల్లుచుండె నప్పుడు భీమదుర్యోధను లొండొరుఁ గొండొకవడిఁ బరిహసించుకొని రనిన ధృతరాష్ట్రుండు దుఃఖసమన్వితుండై సంజయునివంక మోము ద్రిప్పి. 199

తే. అకట సంజయ ! యెమందు నవనిజనుల, యత్న మంతయు వ్యర్థమై యరుగుఁ గాదె
పదియు నొకఁ డైనమూఁకలు బలసి కొలువ, సకలనృపతులుతనపంపు సలుప నొప్పి.

చ. సుకలుండై సకలార్ధిమేఖలకు నీశుం డై ప్రజాపాలనో
త్సుకుఁడై ప్రస్తుతి గన్న నాకొడు కనాథుం డట్లు నే డిట్లు తా
నొకచుండై గద చేతఁ బూని యని కుద్యోగించుచుం గాల్నడ
న్వికలస్వాంతత నేగు నా వినుటకంటెన్ దుఃఖ మొం డుండునే. 201

వ. ఇది యంతయు నామరదృష్టం బని పలికి యూరకున్నంత సంజయుండు వెండియు.

క. ఆకర్ణింపుము నీకొడు, కాకరణిక సమరభూమి కరిగి మహోల్లా
సాకలితమూర్తి యగుచుం, జేకొని గద యనికి భీమసేనుం బిలిచెక. 203

వ. అట్లాఁబోతురీతి నాగ్గుచుం బిలుచుచున్నసమయంబున. 204

మ. సహానిర్ఘాతము నైనవాతము లెగ్గొన్ శర్కరావర్షముక
బహులధ్వాంతసమన్వితాశ మయి పర్వ నీచె సాహార్య మై
మహి గంపించె మహోల్క లెల్లెడల భీమప్రక్రియన్ రాలె వి
గ్రహశూన్యంబుగ ఘోరనాద మొదవెం గ్రవ్యాదనాదార్భటిక. 205

క. అపపర్వ మైనరాహువు, సుపరిస్థితిఁ గదిసి పట్టె సూర్య వఱుల
త్యపరిమితంబుగ నఱచె, న్నిపతితము గాఁగఁ దోచె వివిధాశుభముల్. 206

వ. అయ్యవసరంబున భీమసేనుండు యుధిష్ఠిరుం గాంచి యి ట్లనియె. 207

—భీమసేనుండు దుర్యోధనుని గర్వించి పలుకుట—

శా. మందాత్ముం డగునీసుయోధనుఁడు నక మారోక్ష సమర్థుండు గాఁ
డెందుం జూచినవీఁ డలంతి యనియే యెంతు స్మహీకాంత! నా
స్వాంతం బందు నిగూఢమై మెఱయు బాధామర్షము న్వీసిపైఁ
బొందక ఖాండవమందు నగ్నినిబలెం బొంగారగాఁ బోయుదుక. 208

ఉ. ఇప్పుడ నాగదాహతుల నీదురితాత్ముని మేను భిన్నమై
తెప్పునఁ దేలిపోఁ దునిమి దేవరహృద్గత మైనశల్యముం
దప్పక పుచ్చివైచి యఱుతం దగిలించెదఁ గీర్తిమాలికల్
చెప్పితి విశ్వసింపు మిఁక లేదు సుయోధనుఁ డిజ్జగంబునక. 209

సీ. విషమును బెట్టించి విషధరంబులఁ గఱిపించి మున్నీటఁ ద్రోయించి నొంచి
జతుగృహంబునఁ గాల్చి సతిపుట్టముల నొల్చి, కొలువునఁ బరిహాసములఁ గొనర్చి
వనవాస మజ్ఞాతవాసంబు గావింప, బంచి యెంతేని కాటించి మించి
దుష్టుఁడై యున్నయీదుర్యోధనునికార్యమ్మున నైనదుఃఖమ్ము లెల్ల

తే. నంత మొందింపఁ గంటి నీయధమునికి, ముగియు నీనాఁటితో వీని పొడ వడంచి
యే ఋణవిముక్తుఁ డయ్యెద నింక వీఁడు, జనని జనకుని సతిఁ జూడఁ జనఁడునిజము.

క. సిరియును రాజ్యము నుసు రొక,పరి విడిచి ధరిత్రిఁ గూలి పడినకుమారుం
గురుపతి విని తనచేసిన,దురితము స్మరియించుఁ గాక దుఃఖాస్తుండై. 211

వ. అని పలికి పవమాననందనుండు దుర్యోధనునదిక్కు మొగం బై. 212

ఉ. నీవును నీమతంత్రియు ననింద్యచరిత్రులు పాండుపుత్రకుల్

జీవన మీఁగి పోవుటకుఁ జేసినచేత లవెల్లఁ బెల్లఁగా
భావన చేసికోఁ దెలియ వచ్చుచు నుండెనె దుశ్చరిత్ర! నా
దైవముచేతఁ గంటి నినుఁ దత్పల మెల్ల భుజింతు విత్తఱిన్. 213

క. నీకతనఁ గూలె భీష్ముఁడు, నీకతనన్ ద్రోణముఖులు నీయనుజన్ములో
నీ కగువా రందఱునుం, బోకాడిరి నీకు నిలువఁ బోలునె చెపుమా. 214

తే. ఈవు నాబాఱి కగ్గమై తిపుడ నిన్ను, మాఱుకొని మగ్గదాహతి మహినిఁ గూల్తు
నెందుఁ బోయెద వింక రమ్మిదిగో కాల,దండ మనునంతి ధార్తరాష్ట్రుండు గనలి. 215

క. పలుఁదెఱఁగుల కత్తనములు, పలుకంగా నేల నోట వచ్చినయట్లో
తెలుఁ! మెయిలావు గలిగినఁ, గలనం జూపంగ రాదె కల నే నెవఁడన్. 216

ఉ. వాఁడును వీఁడుబోలె నినువంటిసరాధముఁ డాడుమాటలం
బోడిమి వీటిఁబుచ్చి వెఱఁ బోఁడు సుయోధనుఁ డెంత వచ్చెనే
నోడఁడు నేఁడు నిదగునమున్నతి యంతము నొందునట్లనిం
గ్రీడ యొనర్చు నోర్చు నినుఁగ్రిందును మీఁదును గా కెమర్పుమా. 217

క. సితోడ గదాయుద్ధ, చేతకు నే నభిలషింతుఁ జిరకాలము గా
నీతతి నాహార్దతి నగు,ప్రీతిఁ ఫలియింపఁ జేసె విధిబలి మహహా. 218

స్రగ్ధర వాచాలుం బోలి నీ వివరున వచనముల్ వల్కఁగాఁ బోవ కింకన్
నిచత్వం బిట్టి చెయ్దిన్ నెగడెడు గుదెతో సీకు మాఱొడ్డి పోరన్
నాచిత్వం బిచ్చగించున్ నడచెఁ గదుసమల్ నాఁటి కీనాఁడు పుణ్య
ప్రాచుర్యప్రాప్తి కయ్యెం బలుకుల కనురూపంబుగాఁ జేయు మాజిన్. 219

మ. అని నిర్భీకుఁడు నీకుమారుఁడు వడిఁ వ్యాహారముం జేయుచో
విని మే ల్మే లని సోమకాదినృపతుల్ వేభంగుల న్మెచ్చుచున్
ఘనహర్షధ్వనులం బొనర్చి రపు డాకౌరవ్యుఁ డుప్పొంగుచున్
గొని చేతం గద పోరి కాయితపడెం గోపంబు దీపింపఁగన్. 220

క. గుదెదాల్పు నాఁగ భీముఁడు, గద చేతం ద్రిప్పకొనుచుఁ గట్టాయితమై
కదిసి తలపడియె వారికిఁ, గదనము సమకూరె నపుడుఁ గడుభీకర మై. 221

వ. అయ్యవసరంబున సామజబృంహితంబులును హయహేషితంబులును దివ్యాయుధ
ప్రదీపనంబును బొండవజయంబు సూచించె నట్లు తలపడిన భీముం గాంచి నీసూనుం
డార్చుచు నెదిర్చి పేర్చుటయు నంత. 222

—భీమసేనదుర్యోధనుల గదాయుద్ధము—

తే. ఘనగదాదండమండితకరులు వారు, శృంగవంతము లైనగోవృషము లట్లు
దాఁకి పోరాడి రప్పోరు దారుణ మయి, పొలిచెఁ బ్రహ్లాదశక్రులపోరుఁ బోలి. 223

మ. వార లొక ళ్ళొకళ్ళు మెయి బాఢగదాహతి నొవ్వ నేయుచుం
బోరెడువేళ నిర్వురును బూచిసమోదుగ లట్లు రక్తసి
క్తారుణగాత్రులై నభమునం దగువారల కబ్బరంబు రా
నారయ నైరి బీర మటు లాకృతిఁ దాలిచి పొల్చునో యనఁ. 224

ఆ. పెనఁగి పెనఁగి యిస్వారును బ్రిశ్రాంతులై, నేద జెఱ కొంతనేపు నిలిచి
మఱియు వాసితార్థ మఱిమినమత్తేభ,యుగ్మ మట్లు లఱిమి రొక్కమొగిన. 225

క. అంతర మరయుచు నొండొరు, లంతర మింతయును లేనియట్లని సేయఁ
స్వాంతమున భూతకోటికి, వింతయు నందియము నయ్యె విజయము పట్లఁ. 226

ఉ. కొండలు రెండు డొక్కం డొకటఁ గూలినయట్టులు తగ్గదాద్వయం
బొండొకదానిపైఁ బడ మహోగ్రవం బుదయించి యెల్లెడఁ
నిండికొనఁ నభంబుపయి నీరచముల్ కనరాక యుండియుఁ
మొండుగఁ బిట్టపిడ్డ లొగి మేదినిపైఁ బడునట్టు పెట్టుగఁ. 227

తే. ప్రహరి దిరుగుచుఁ బేరెముల్ వాటుకొనుచు, మండలంబులు గట్టుచు మఱియు వివిధ
మార్గముల మెట్టుచున్ వారు మచ్చరించి, రెఱిచికై పోరుపిల్లుల తెఱఁగు దోఁప.

వ. ఇట్లు భీమసేనదుర్యోధను లాగత ప్రత్యాగత మండలాదిపరిభ్రమణంబుల గదా ప్ర
హారంబులం జేసికొనుచుం దప్పించుకొనుచు నావంతేనికొంత లేనిచందంబునం
బొందుపడి క్రందుకయ్యంబు నేయుచుం డాసియుఁ బాసియు రోసియు నేసియుఁ
బూడిచియు విసిచియుఁ జుట్టియు ముట్టియు నెదిరించియు బెదరించియు నాగ్రహించి
యు నిగ్రహించియుఁ దొలంగియు మలంగియు నార్చియుఁ బేర్చియు నొక ళ్ళొకళ్ళ
నొప్పించుకొనుచు నొకండు వలపలించిన నింకొకండు దాపలించుచు దాపలించిన
వలపలించుచుఁ బొంచి వంచించుచుఁ గత్తళంబులు సించుచు సుత్రామవృత్రులతెఱం
గునం బెనంగుచున్నంత దుర్యోధనుండు. 229

చ. వడముఁడిపార్శ్వదేశమున బాఢహతి న్నొగిలింప నాతఁ డే
కుఁడుజవనంబునం బొదలి కోపులు సూపుచుఁ జూప తెన్న నీ
కొడుకుగదాగ్రభాగమునకుం దగులఁ గద ద్రిప్పి వ్రేసినఁ
మిడుఁగురులుఁ మహోగ్ధ్వనియు మిన్నును మన్నును నిండ మెండుగఁ. 230

తే. కనలి దుర్యోధనుఁడు తనగదను బట్టి, గిరగిరం ద్రిప్పుచుం బెట్టు కెరలుపొడిచేఁ
జండమారుత మగ్గదాదండవిభ్రమమునఁ బొడకట్టెఁ బార్థులమది చలింప. 231

సీ. కొమ్ములం గోరాడుకుంజరంబులరీతి, వా రట్లు గుదెలతోఁ బోరునంతఁ
గొంతేయు నల్కమైఁ గొరవ్యుఁ డతిమిన, నాతఁ డాతని గద నట్టె కొట్టి
నవని గంపింపఁగా నది పడుటయు వెండి, గొని క్రోధరసము గ్రక్కుచు నతండు
దాఁటించుచు వాయుతనయునిశిరమ్ముపై, నేయుటయు నతఁ డొకింతయేని

తే. కదల కుగ్రుండు నా నొప్పి గద నడంచె, దానిఁదప్పించుకొనిసుయోధనుఁడు గాడ్పు
పట్టిచే గద నేలపైఁ బడఁగఁ గొట్టి, భీమసేనునివక్షము బిట్టు మోఁదె. 232

తే. మేటిపాటున నొక్కింత మేను పుఱిచి, నిగిడి కర్తవ్య మెఱుఁగక నిలిచియున్న
గాలిపట్టినిఁ గాంచి పాంచాలపాండు, సైనికులు తల్లడిల్లి రాహవమునందు. 233

తరళము. సిడులు సూపినసింధురం బనుచెల్వునం గడు నల్గి పె
ల్లడరి కాననమందు సింహము హస్తినం బలె డాసి నీ
కొడుకు పార్శ్వమునందు బెట్టుగఁ గొట్టుటుం గడు సోలుచుం
బుడమి మోకరిలంబడెం గని పొంగి యార్చిరి పాండవుల్. 234

ఉ. ఆయుధి వాలకించి భవదాత్మభవుం డపు డుగ్రమూర్తియై
పాయనికిక్కఁ బన్నగము భాతిఁ గడుం గడు రోఁజుచుం గనుం
దోయి మిడుంగుఱుల్ పడఁ గనుంగొనుచుం గద నెత్తి నెత్తియై
వ్రేయఁ దలంచియుఁ విసరి వ్రేసె వృకోదరుశంఖదేశమున్. 235

చ. మదగజ మట్లు నె త్రుపుల మానధనుండు వృకోదరుండు పెఁ
గఁగఁ గొని విక్రమించి సరగన్ భవదాత్మజుమీఁద నేయుడున్
వదనదలాడి లేడు మెయి వాఁడి చెడ న్నమితావనీజ మ
ట్లదరుచు వ్రాలె నేల కతిహర్షమునం జని రెల్లపాండవుల్. 236

ఆ. కొంతవడికిఁ దెలిసి కురురాజు రోఁజుచుఁ మడుగు వెడలి వచ్చుమదగజంబు
కరణి లేచి వచ్చి కడుక్రోధమునఁ జేసి, భీమసేను డాసి బిట్టడంచె. 237

వ. దానం జేసి యతండు విహ్వలాంగుండై గహ్వరీతలంబునం బడుటయు సింహనాదం
బు నేయుచు సుయోధనుండు గండుమిగిలి గదాదండంబున వానివర్మంబు వగిలించి
మించినం గని దేవకీ హాహాకారంబు నేయుచు నంతరిక్షంబుననుండి పుష్పవర్షంబు
గురిసి రట్లు భీమసేనుండు ద్రౌపదీసుతకుఁ బాండవులు భీతిల్లుచుండి రంతఁ గొంతసేప
టికో హింసించి యంతకుఁడు సొమ్మ డేరి నెమ్మొగంబు దుడుచుకొనుచు ధైర్యంబు

దెచ్చుకొని పెచ్చుపెఱిగినశౌర్యంబున నలుగడం గలయఁ బరికించి దుర్యోధనుం
దలపడియె నప్ప డప్పాకశాసనాత్మజుండు వసుదేవాత్మజుం దిలకించి వీరిలో నెవ్వఁ
డధికుండు చెప్పుమనిన నప్పుండరీకాక్షుండు. 238

—శ్రీకృష్ణుం డర్జునునితో భీమదుర్యోధనులతారతమ్యము చెప్పుట—

సీ. ఉపదేశ మిర్వుర కొకరూపమై నను, భీముఁడు బలమునం బెద్ద యగును
గౌరవ్యుఁ డధికుండు కౌశలంబున మేనిబలముకన్నను బుద్ధిబలము పెద్ద
మనవృకోదరుఁడు ధర్మమున వీని జయింప, నోపఁడు పెఱదారి నోపు నోర్వ
వినుము మాయం గాదె వేల్పులు దైత్యుల, నిర్జించి రమరాధినేత తొల్లి

తే. వృత్రుని విరోచనునిఁ ద్రెళ్ళ నేసె మాయ, ననిలజుండును మాయామయమగువిక్ర
మమ్ము పూనంగవలయుఁజూడమ్మునాఁడు,తోడలుతునిగింతుననుచుఁబూనఁడెపతిజ్ఞ.

చ. ప్రతినకుఁ బోల వీని నిటఁ బట్టి వధించుట లొప్ప నిప్ప డీ
క్షితిపతి మాయకాఁ డగుటఁ జెల్లును మాయఁ బొనర్ప నట్లు కా
కితఁడు నయంబునన్ గెలుతు నే నని యెంచుచునున్నఁ బొండురా
ట్సుతులకు సైన్యముం దొడరుచో ప్పరుదెంచు నిజంబు చెప్పితిఁ. 240

తే. తెలివి మాలినమీయన్న పలుకుబడిని,మనకు భయ మావహిల్లెనిమ్మాడ్కిమతియు
భీష్ముఖ్యులఁ గూల్చినపిదప జయము,యశమునుం బొంద నుండ నిట్లయ్యె నకట.

ఉ. ఒక్కని గెల్చి రాజ్యరమ నొందుము నీ వని పందె మాఁడఁ దా
నక్కట ధర్మరా జతనియజ్ఞత కే మనువార మాజులం
దక్కఁడికాఁడు ప్రాణములు దాల్పఁ దలంపఁడు ధార్తరాష్ట్రుఁ డీ
చక్కనిఁ దెంపు చేసికొని సంగరముం బొనరించు నెంచఁగఁ. 242

మత్త. ఇట్టివాని శతక్రతుం డగు నేని పోరి నెదుర్వఁగా
దిట్ట గాఁ డని తొల్లి శుక్రుఁడు తేటతెల్లఁగఁ దెల్పె ని
ష్పట్టునం జెడి పాతి పోయిన వాని ద్వంద్వరణంబు చే
పట్టు మంచును బిల్వవచ్చునె పైసిమాలిన చేనికిఁ. 243

వ. ఈదుర్యోధనుండు పదుమూఁడేఁడులు పరిశ్రమంబు చేసి గదాయుద్ధంబు తెఱం గె
ఱింగి కుశలియై యున్నవాఁ డిపు డూర్ధ్వతిర్యగ్గతులం జరించుచుమాయోపాయంబున
మరున్నందను ప్రమదింప నున్నవాఁ డితండు నాచెప్పినట్లు చేయకున్నఁ దాను ని
హతుం డగుటయు మీ కీధార్తరాష్ట్రుండు రా జగుటయుం దప్ప దని చెప్పిన విని
ధనంజయుండు వేగిరంపడి వృకోదరుండు చూచుచుండ నిజోన్నతలంబు కరతలంబున

నప్పళించుటయు భీముండది సంభ్రమాం గొని గదాపాణియై దక్షిణోత్తరమండ
లంబులగోమూత్రకచిత్రక్రమంబుల శత్రుమోహనంబు గావించుచుం బరిభ్రమించె
నీపుత్రుండును లాఘవంబు మెఱయఁ జిత్రత్వంబు నెఱయ భీమసేనజిష్ణుసంజీసి
గదామార్గములం బ్రదర్శించుచుండె నిట్లు వా రిర్వురును సంతకద్వయంబు మాడ్కి-
సముద్దండగదాదండంబులు ద్రిప్పుచు నామిషలోలుపంబు లగుగరుత్మంతుల్లు చిత్ర
మండలప్రచారంబుల నొండొరులం బ్రహరించుకొనుచు సంవర్తనమయజంఝూవా
తసంక్షోభితమహాసాగరంబుల చందంబున ఘూర్ణిల్లుచుఁ బెద్దయుఁ బ్రొద్దు పోరి యి
ద్దఱుం డస్సి ముహూర్తమాత్రం బూఱడిల్లి మరల మార్కొని యితరేతరగదా
ఘాతంబుల గాత్రంబులు చెక్కుకొని పంకస్థితమహిషంబులరీతి రక్తసిక్తాంగులు
జర్జరీకృత సర్వాంగులునై పుష్పి తాశోకంబులవీకం బొలుపొంది రప్పుడు సుయో
ధనుండు. 244

శా. క్రేగంటం గని కోపిసన్న పగతుం గ్రేడించినన్ మోస మం
చీగం పోయినయట్లు వోయి రభసం బేకాళ్ళమై తోఁక బై
రాగం గాంచి వృకోదరుండు గద పర్యం జేసె నయ్యంతలో
వేగ నీ సుతుఁ డోసరిల్లె గద పృథ్వీ వ్రాలె వ్యర్థంబ మై. 245

చ. అది తటిగా గ్రహించి భవదాత్మజుఁ డాపవమానసూనునిఁ
గుచె గొని మొత్తె మొత్తిన వృకోదరుఁ డత్తఱి మూర్ఛ మున్గి యుఁ
గదలనివానిఁ బీడితునిఁ గాఁ దలపోయఁగ లేక నీసుతుం
డదవదకై తొలంగి చనె నత్తఱి మొత్తఁగఁ బోక వెండియున్ 246

—గుగ్యోధనుండు భీమగదాభిఘాతమునఁ గొంతలు విఱిగి పడుట.—

వ. అంతలో నాశ్వాసితుండై పృషదశ్వాత్మజుండు. 247

చ. వడివడి రాజరాజుపయిఁ బోటి ప్రహారము సేయ నుండఁ గా
నడరి యతండు వాని నెటు లైనను మోసము చేసి మోదఁ గా
నెడఁ దలపోసి యై కెగయ నెంచినఁ గాంచి బకాంతకుండు పెం
బొదుగుగ నార్చి వేర్చి పయిపోటున మీటుచు నేసె నాతనిన్. 248

ఉ. భీమగదాభిభూతమునఁ బెందొడదోయి కడిందిభగ్న మై
భూమిపయిం బడెన్ భయదభూరివిరావముతోఁ సుయోధనుం
డామెయిఁ గూలినప్డు వడశాడె ధరిత్రి సగోత్రవృత్త మై
వ్యోమమునుండి యుల్కలు మహోత్కటమై పడె నల్లదిక్కులన్. 249

తే. వాయువులు వీచె వడిఁ బాంసువర్ష రక్త వర్షములను బర్జన్యుఁడు వఱలఁ జేసెఁ
జదల యశుచిపిశాచములయిలివు, వృథివి మృగపక్షిరుతమును బెల్లెనంగె. 250

శా. అంతర్భూమిగతంబులుగ్ బహులబాహోదండదీప్తంబు ల
త్యంతస్థూలపదోదరంబులును ఘోరాకారము ల్గ్గి కా
ష్ఠాంతవ్యాప్తిగ నైకబంధములు నృత్యం బాడుచుం జూడ నై
కాంతల్ గానిభయప్రకంపములు నైకోఁ జేసె మర్త్యాళికిన్. 251

వ. ఇట్లనేకమహోత్పాతంబులు పుట్టినం గని పాండవపాంచాలసైనికు లావేగంబు నొం
ది రంతరిక్షచరులు సయ్యద్భుతసమరప్రకారంబు చెప్పఁగొనుచు యథాగతంబుగం
జని రట్లు బూరువు గూలినట్లు నేలం గూలియున్న దుర్యోధనుం గాంచి పాంచాలపాం
డవులు నంతసించి రంతఁ గిమ్మీరాంతకుండు సుయోధను డాయం జని. 252

—భీముఁడు దుర్యోధనుని దిరస్కరించుట —

ఉ. దోర్వది నేకవస్త్ర నటు మోడ్కొని వచ్చి నభాస్థలంబునన్
గో వని గేలి చేసి కయికోక మకుం బ్రహసించి తాళలం
భీవరుసన్ లభించె నని మెల్లి వడిం గడకాలఁ దన్నె నా
మ్మొనరు నుత్తమాంగమును గా ననుచుం దలపోయు కింతయున్. 253

వ. తన్ని యంతనిలువక కోపాటోపంబున. 254

క. ఆడుచుఁ బసులని మసు నో, నాడితి వపు డుల్లసంబు లాడుచు నిపు డే
మాడుచుఁ బసువా యని ని, న్నాడెద మానవులు డీయు నట్లో మూర్ఖా. 255

క. కా దిది కపటద్యూతము, కా దనలము ముట్టఁ జేసి కాల్చించుటయున్
గాదు విపాన్నము నికృతియుఁ, గాదు భుజాబలజయంబు గాని దురాత్మా. 256

వ. అని పలికి వైరాంతంబు గాంచఁ గలిగితి ననునంతోమాత్రమునఁ జిన్ననవ్వు నవ్వుచు
ధర్మరాజార్జునకులసహదేవకృష్ణసాత్యకిపాంచాలప్రముఖులం గాంచి యిట్లనియె.

ఆ. చెఱఁగు మాయ నొంటిచీఱ గట్టిన సాధ్వి, సభకుఁ దెచ్చి గతవనన గఁ జేసి
నట్టిక్రూరు లెల్ల హతులైరి పాంచాలి, తపమునలనఁ జూడుఁ డిపుడు మీరు. 258

తే. మండలీలకు మనుఁ బోల్చి సారె తెగడి, నట్టి ధృతరాష్ట్రసుల మేము సానుబంధ
ముగ వధించితి మిఁక మాకుఁ బుణ్యసైనఁ, బాపమైన సహించెద మోపి యుండి. 259

వ. అని కోపాటోపాతిశయంబున వెండియు గదాదండంబున ధరణీతలపతితుం డైనసు
యోధనుని కంఠం బదిమి పట్టి నట్టునం బాడుచు శిరంబు వామపాదంబున మరలఁ
దన్నిన ధర్మపరాయణు లగుసోమకాదులు ద్రౌపదికి మార్గింపకున్నంత ధర్మనందనుండు
తురున్నందనుం గాంచి యిట్లనియె, 260

నీ. శుభకర్మమునకో యశుభకర్మమునకో ప్రతినకుఁ బోలం బగఁ దీర్చి పుచ్చి
ఋణవిముక్తుఁడ వైతి వీక నూరకుండుము,హతుఁడు జ్ఞాతియు రాజు నైన వీనిఁ
గాలఁ దాఁచుట పాడి గాదు ధర్మాతిగ, మైనకృత్యము దగునయ్య నీకుఁ
గౌరవనాథుఁ డేకాదశాక్షౌహిణీపతి హతపరివారుఁ డితని కిపుము

తే. వగవనగుఁ గాని దూరంగ నగునె మనకు, భ్రాత యుత్సన్నపిండుఁడు నీతని యెడఁ
జేయు నపచార మన్యాయమై యెసంగు,ధార్మికుం డనునీపేరు తగునె పోవ. 261

వ. అని చెప్పి యొప్పించి సాశ్రుకంఠుండును దీనుండు నై దుర్యోధనుం జేర నరిగి
యి ట్లనియె. 262

—ధర్మరాజు దుర్యోధను నూఱార్చుట.—

నీ. వత్స ! దుర్యోధన ! వగవకు మయ్య నీ;చి త్తంబునం గ్రోధ ముత్తరింపు
మనుభవించు జనుండు తనపూర్వకృతకర్మ,మున కనుగుణఫలంబులను విధిగ
నిన్ను మేమును మమ్ము నీవును జంప నో, టాత్మాపరాధసం ప్రాప్తమ సుమి
మదలోభములు బాల్యమత్సరంబులు నీకు,నింతలు వ్యసనముల్ సంతరించె

తే. భ్రాతల నిశ్శత్రులం బుత్రపౌత్రుల నిటు,చంపుకొంటివి తుద కీవు చచ్చి తకట
నీదు నపరాధమున మాకు నిఖలబంధు,వర్గమును ద్రెళ్ళ నేయంగ నలసి వచ్చె. 263

క. వైనంబు గడన నీఁదఁగ, నేవారికిఁ దరము గామి గేగి నిజ మింకన్
నీ వాత్మశోచనంబునఁ, బోవకు నీమృతి నుతింపఁ బోలుం జుమ్మా. 264

శా. శోచింపం దగువార మే మయితి మీచుట్టాలఁ గోల్పోయి శు
క్లాచిర్యంబునఁ గుందుతత్పతులు నొవ్వం బల్కఁ గా వించు నీ
నీచం బై నరకోపమం బగుధరఁ జీవించి దుఃఖంతు మీ
వా చేసేత సుపర్వ లందుకొన సౌఖ్యం బందు దా స్వర్గతిఁ. 265

వ. అని పలికి దుఃఖాయత్తచిత్తుం డై నిట్టూర్పు నిగిడించుచుండె ననిన విని ధృతరా
ష్ట్రుండు సంజయుదెన మొగంబు వెట్టి యి ట్లనియె. 266

మ. బలభద్రుండు ధరాతలంబున గదాభ్యాసర్దమం దాఢ్యుఁ డం
దలిధర్మంబు లెఱుంగుఁ దెల్లముగ వాత్రోద్భవుం డట్లు ధ
ర్మలఘుప్రక్రియ రాజరాజు వధియింపం గాంచి తా నేమి యేఁ
బలుకం జాలెనో మిన్నకుండెనో వచింపం బూను మోసంజయా. 267

ఉ. నావుడు సూతపుత్రుఁ డను నాలివృకోదరుఁ డట్లు కౌరవ
శ్రేష్ఠవరు నుత్తమాంగమును సవ్యపదంబునఁ దాఁచినంతఁ గ్రో

ధావీలమూర్తి యై బలవదగ్రసరుండు హలాయుధుండు దు
ర్భావముతోడ లేచి గరుపాఱగ నాక్షుచు నూర్ధ్వబాహుఁ డై. 268

—బలరాముండు భీమునిఁ జంప నుంకింప శ్రీకృష్ణుండు శాంతింపఁజేయుట.—

శా. చీచీ ! భీముఁడ ! నాభిక్రిందనడుపం జేవాఁడికిం జెల్లునే
నీచేతల్ దగు నాఁ దలంచితివె కానీ యంచుఁ గన్నెత్తి యీ
సీచుం డిట్టులు ధర్మముం దొలఁచి నిర్మర్యాదుఁడై మానంబునం
దాఁచెం జూచితిరే నృపాలు రని క్రోధజ్వాలలం దేలుచున్. 269

ఉ. లాంగల మట్టె చేకొని ప్రలంబవిపక్షుఁడు తక్షణం బ యు
త్తుంగమనశ్శిలానిచయ ధూర్వహరౌప్యనగంబు చాడ్పునన్
బొంగుచు భీమసేనుఁ దుద ముట్టగఁ జేయఁగ లంగ వేయుడుం
జెంగున వచ్చి యచ్యుతుఁడు చేతుల నాతనిఁ బట్టు గట్టిగన్. 270

క. వినయాన్వితుఁ డై కృష్ణుఁడు, తనచేతులు రెండు గ్రుచ్చి తద్దయు జతనం
బున నాగఁ బట్టె బలభ,ద్రుని దంతిం దంతి వోలె దోర్బలశక్తిన్. 271

తే. శ్వేతనీలాంగు లగుయదుపీరవరులు, సంజప్రొ ద్దగుతతి నాకసమున యందు
వెలయుచున్నట్టిచంద్రసూర్యులవిధమునఁ, జూడఁగా నొప్పి రప్పుడు చూడఁజకును.

వ. ఇ ట్లాగంబట్టి దేవకీపట్టి రోహిణీపట్టికిం గోపాటోపోపశమనంబు సేయుచునిట్లనియె. 273

సీ. వినవయ్య తనవృద్ధియును మిత్రవృద్ధియు, మిత్రమిత్రునివృద్ధి శత్రుహాని
శత్రుమిత్రునిహాని శత్రుమిత్రునిమిత్ర,హానియు సభివృద్ధి యగు రిద్ధములు
దీనికి విపరీత మగునేని తనకు గ్లా,ని యగుఁ గావున శాంతి నెరఁ నొప్ప
మనకు సహాజమిత్రులును మేనయత్తపు,త్రులు పరవంచితుల్ వెలియఁ బాఱు

ఆ లిట్టి వీరివృద్ధియే మనవృద్ధికిఁ, గారణంబు గదవె కామపాల
సంతసిల్ల వలయు సమయంబునం దిట్లు, నీకు నలుక దగునె నెమ్మనమున. 274

మ. ప్రతినం దీర్చుట పాడి క్షత్రియునకున్ రాణ్మధ్యమం దీమరు
త్సుతుఁ డల్లఁడు సుయోధనోరుయుగముఁ ద్రుంతుఁ గద నోర్మిదియఁ
ప్రతినం బట్టినవాఁడు గాన నిటు లొప్పం జేత దోషంబు గా
మతి నూహింపను మాను మీ వలుక రామా ! నామనఃప్రీతిగన్. 275

ఆ. మతియు వినుము మున్ను మైత్రేయుఁ డనుముని, భీముగదకు నితఁడు తొడలు విఱిగి
కూలు నని శపించె నేల వమ్ముగు నది, నీని కింత కినుక మాను మన్న. 276

ఫ. అనిన నీరపాణి చక్రపాణి కి ట్లనియె. 277

మ. తగు నీచెప్పినచెల్లు నిక్క- మయినన్ ధర్మార్థకామంబులన్
మొగి నొండొంట నబాధకంబుగను బెంపుం బూన నేఁగాని ధ
ర్మగతుల్ తప్పక యర్థకామములఁ గోరం జెల్లునే సర్వ మి
ప్పగిదిం బోవఁగ ధర్మపీడనమునం బెట్టించె భీముం డటన్. 278

చ. అనవుడు శౌరి యిట్లనియె నార్య! జగత్త్రయమందు ధర్మవ
ర్తనునిగ రోషహీనునిగఁ దత్త్వవిదుల్వచియింపఁ నిన్ను నీ
మనమునఁ గోపసంగతిని మాని సుశాంతి వహించి పాండవే
యునిఁ బ్రతినం దలంచి కలియుం దలపూఁగ నుంట లెస్సమా. 279

వ. అనిన విని హలాయుధుండు ధర్మచ్ఛలంబునకు సంప్రీతమనస్కుండు గాక వీక విడిచి యిట్లనియె. 280

శా. ధర్మంబుం దిగనాడి గాద్పుకొడు కేతద్దుష్టమార్గస్థితిన్
ధర్మాత్ముం డగు ధార్తరాష్ట్రుని గదాదండంబునం గూల్చి దు
ష్కర్మంబుం బొనరించెఁ గావున జగజ్జాలంబునన్ దుర్యశో
వర్మంబుం దొడి జిహ్వయోధి యన నై వర్తించెడుం గావుతన్. 281

పంచచామరము. సుయోధనుండు ధర్మయుద్ధ శుద్ధయజ్ఞదీక్షితుం
డ యై విపక్షహింసయుం బటన్నిజాంగహోమముల్
నయంబునం బొనర్చి కీర్తి నా నెసంగునీట నా
డి యుండెఁ గాన స్వర్గ మందెడిన్ నిరంతరంబుగన్. 282

వ. అని యలికి రథం బధిష్ఠించి ద్వారకాపురంబునకుం బోయె నంతఁ బొంచాలపాండవ యాదవవీరులెల్ల విన్నఁబోయినవదనంబులతో నప్రసన్నహృదయులై యున్నంగని శోకోపహతసంకల్పుండును దీనుండు నధోముఖుండును జింతాపరుండు నైన పాండవాగ్రజుం డాయ వచ్చి గదాగ్రజుం డిట్లనియె. 283

—శ్రీకృష్ణుండు ధర్మరాజుతో నుచితవాక్యము లాడుట—

చ. మఱుగుచునుంటి వేమిటికి మారుతసూతి సుయోధనోరువ్రల్
దజి గొని యేసి వానితలఁ దన్నె నధర్మ మటంచు నెంతె నీ
తెఱఁ గిటులుండె నా సతఁడు దేవ! వృకోదరునిట్టిచేలకుం
జుఱిచుఱఁ జూడి నామనము చుమ్మలు చుట్టుచు నుండుఁ జూచితే. 284

మ. ధృతరాష్ట్రాత్మజు లెల్లఁ గ్రూరులగుచుం దీపించి వంచించి మ
మ్మతిఁ గష్టశ్లములాలు నేసి రనుచున్ స్వాంతంబునం బెంచుచుం

ప్రతినం జేసినదానికిం దగ నకార్యం బిట్లు గావించె నీ
ప్రతిఘాత్ముం డిది నాకుఁ గ్రీతి కగునే పాపంబు శంకింపనే. 285

క. కుగతకులనాశన మగుతఱిఁ, బరికింపక యిట్లు సేయుపని గా దని యు
ప్పరికించినాఁడఁ బాండవు, లరయఁగ సడి కైరి కామ మర్థించి కటా. 286

వ. అనిన వాసుదేవుండు వెండియు. 287

ఆ సతినిఁ గొప్ప వట్టి సభ కీడ్చి తెచ్చిన, చెనఁటిపట్ల భీమసేనుఁ డిట్లు
తగవు మాలె ననుట తగదు కృచ్ఛ్రంబుల, ధర్మ మిట్ల యెప్ప ధర్మతనయ. 288

వ. అని భీమసేనప్రియంబుగాఁ బలికి ధర్మరాజచిత్తంబునం గలయుత్తలపాటు దీటునం
బుచ్చిన నతండుఁ గాత మని తమ్మునిచేతకు సమ్మతిం జేసె నామయమ్మున
నమిారకుమారుండు మోడ్పుఁగేలు ఫాలంబునం గీలించి నిజాగ్రజుపాలికిం జని హ
ర్షోత్ఫుల్లనయనుం డై యిట్లనియె. 289

తరళము. నిహతకంటక మైనరాజ్యము నీయధీనను యయ్యి నేఁ
డహితుఁడు న్నికృతిప్రియుం డగునాసుయోధనుఁ డేర్చి నై
మహి శయించెను దుశ్శసేనుఁడు మాయలాఁ డగుసౌబలుం
డహ మహ మ్మనుకర్ణుఁడుం దెగి రల్లనాఁడె నరేశ్వరా. 290

క. సకలమహీతలరాజ్యము, సుకరంబుగ నీకుఁ జిక్కె శుభవైభవముల్
ప్రకటించి కులోచితగతి, సుకలుఁడవై యేలుకొనుము సూనృతమూర్తీ. 291

క. పగ దీర్చితి రారాజుం, దెగ నేసితి కృష్ణమతము దెస నుండి మహీ
దగ గెల్చితి మాత్మీయము, మగటిమిఁ దీర్చితివి భాగ్యమహిమమువలనన్. 292

వ. అని యభినందించె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయుదిక్కుఁ మొగంబుచేసి. 293

తే. సూత! దుర్యోధనునిపాటు సూచి పాండవులును బాంచాలురును నేమి సలిపి రెట్లు
సంతసించిరి వినియెద సంశయింప, కంతయును జెప్ప మన నతం డనియె నిట్లు. 294

వ. అట్లు భీమసేనగదాభిఘాతంబునం దొడలు విఱిగిపడినదుర్యోధనుం గాంచి శ్రీకృష్ణు
సహితు లగుపాండవసైనికు లెల్లరును బ్రహ్మాస్త్రమనస్కులై యుత్తరీయంబు లెగిఱిం
చుచు సింహనాదంబులును శంఖనాదంబులుం జేయుచు దుందుభులు మొఱయిం
చుచు వింతల విఱ్ఱిపించుచుఁ గాఱ్ఱేయకంబులు ద్రిప్పుచు నవ్వువారు నాడువారుఁ
బాడువారునై వడముడిం జేర నరిగి. 295

సీ. హరిహరియుం డావృత్రునట్లు శాత్రవుఁ గూల్చి, కడుదుష్కరంబగు కార్య మిపుడు
సల్పితి వివిధమండలగతులఁ జరించు, నృపతి నెదుర్చుట నీకుఁ దక్కఁ

నొండొక్కనికిఁ గాదు దండిమగఁడ వీవు, తన్నఁ గల్గితి కాలఁ దచ్చిరంబు
సింగ మెనుముసెత్రు భంగి ద్రావితి దుస్స,సేనునురముసెత్రు జీల్చి పుచ్చి
తే. ధర్మపుత్రునకుం గీడు దలఁచినట్టి,వారితలలపైఁ గా లిడ్డివాఁడ వైతి
ప్రథనమున నీయశము జగత్ప్రథిత యయ్యెఁ, జెప్పనిన్ను మఱొక్కనిఁ జెప్పవలయు.
తే. వెలుపులు వృత్రవధ మైనవెనుక వాస,వునిబలె నిన్నున్న మే మిష్టు కని భజింతు
మిదిగొ చూడుము రాజరా జీల్గి నపుడు, మొలక లెత్తినపులకలు నిలిచియుండెఁ.

వ. అని ప్రశంసించు చున్నంత ముఠాంతకుండు గురోధనుం జూపుచు నెల్లవారి కిట్లనియె.

సీ. చచ్చినవానినిఁ జంపఁ బాడియె వెండి, పరుషవాగస్త్రము ల్పఱవఁ జేసి
వీఁడు భీష్మానులు వివరించి చెప్పిన, విన నొల్లఁడై పాండవేయులకును
దండ్రిపా లీయ కింతలు దెచ్చుకొని చచ్చెఁ, గాష్ఠభూతుఁడు వీనిఁ గాదు బదరఁ
బుత్రమిత్రామాత్యముఖ్యులతో నశి,యించి పోయినవాని కింతయేల
తే. వీనిపై నింక శత్రుత్వవిధము విడిచి, మనము వచ్చినపని దీఱె మనల కిచటఁ
దేరు లెక్కుఁడు పోదము సూరుఁ డస్తగిరి,వాఱిఁ గ్రుంకకమున్న భూపాలుఁ రార.299

—సేలఁ గూలినదుర్యోధనుఁడు కృష్ణు నాక్షేపించుట.—

వ. అని పలికినపుండరీకాక్షునధిక్షేపవచనంబు లాకర్ణించి సుయోధనుం డవకర్ణించుచు నమర్షవశంబునంజేసి యట్లు నిట్లుఁడుచు నెట్టకేల కించుక లేచి పిఱుఁదు లాన్చి హస్త ద్వయంబున ధరణితలం బదిమి పట్టి యర్ధోన్నతశరీరుండై కూరుచుండి తోఁక దెగిన త్రాచుపగిదిం బూన నొప్ప రోఁజి నిట్టూర్పు నిగిడించుచుఁ గటంబు లదరఁ గుటిలభ్రూకుటియై క్రూరవీక్షణంబున నధోక్షజుం జూచుచుఁ జూచుచుఁ బ్రాణాంత కరం బైనఘోరవేదనం బాటింప కుగ్రవచనంబుల నిట్లనియె. 300

ఉ. నీ వొకయింతయుం దెలియ నేరవు పేరును గౌరవంబు సి
గ్గేవయు లేక ప్రేలెద విహీ యన వచ్చెడు నీదుచేత మే
మీవలఁ బోరుచుండ ననుఁ నిట్లు వధింపన నన్నసేయ నీ
కావరుఁ గట్టిఁ బుచ్చి తొకకంటను గంటిని గంసదాసజా. 301

క. బుజయుద్ధ మొనర్చెదుభూ,భుజులం బెక్కురను బోరుబ్రోద్దుల లోనఁ
వృజినము దలఁపక పాడిం, ద్యజియించి వధింపఁ జేసి తది ధర్మ మొకో. 302

సీ. మును శిఖండిని బెట్టుకొని ధనంజయుసిచేఁ, గూలించితి భీష్ముఁ గుటిలవృత్తిఁ
గొడు కీల్గి ననుసెఱం బఱిచి ద్రోణున్ను, శూను గూయించితి శస్త్ర నారఁ
బెరవాని మూర్కొని పెఱఁగు భూరిశ్రవు,చేయిఁ గున్నించితి బన్ను గూల్చి

తే రిలం గ్రుంగ నెత్తెడువేళఁ గర్ణునిఁ, జంపించితివి పాపశంక విడిచి

తే. యిన్నియును మేర తప్పట లిట్లు కాక,కర్ణుని న్నన్ను భీష్మునిఁ గాఁగ్మకగురు
బుజురణంబునఁ జంపంగ నేరితరము, మమ్ముఁ జంపించి తి ట్లధర్మమున నీవు. 303

వ. అనినం గోపాలదేవుం డాతనివదనం బాలోకించి దుర్యోధనా! దుష్టచిత్తుండ వైనసీ
వును నీపుత్రపౌత్రమిత్రభ్రాతృప్రభుతులునుం ద్రెళ్ళిరి నిదుష్కృతంబునఁజేసి భీష్మ
ద్రోణులు సశీలానువర్తనుం డగువైకర్తనుండునుం దెగిరి నేను వచ్చి ప్రార్థించినను
సాబలనిశ్చయంబునఁజేసి లోభావిష్టుండవై పాండవులపా లియ్య వయితివి భీమసేను
నకు విషంబు పెట్టించితివి జతుగృహంబునఁ జిచ్చు పెట్టి కాల్పించితివి సభకు రజ
స్వలం దెచ్చి పలువిధంబులఁ బరిభవించితివి నిక్షేపాద్యాత్మంబు గల్పించి వారిసిరులు
హరించి వనంబులకుం బుచ్చితివి సైంధవుం బంపి తృణబిందునాశ్రమంబునఁ బొంచా
లిం భంగపెట్టించితి వేకాకి యగునభిమన్యకుమారు సధర్మంబునం జుట్టుముట్టి పదు
గురం బెట్టి గిట్టించితివి మఱియు ననేకాకార్యంబు లాచరించినకష్టుండ వీవు నీదోషంబు
ల్లా లాతులపయిం బెట్టుటకు నీకు సిగ్గు పుట్టకుండె నీచేసినదోషంబులంజేసి నీ
కిట్టి బెట్టిదం బగునిక్కట్టు ఘట్టినది నీవు శుక్రబృహస్పత్యుపదేశంబు లెఱింగినవాఁడ
వును బెద్దల నేవించినవాఁడవును గావు హితవాక్యంబు లాదరింపవు లోభావిష్టుండవు
నీ లోభంబ ని న్నింతకుం దెచ్చె నీచేతలకుం గగ ఘటం బగునవింపు మని నిర
సించి పలికిన దుర్యోధనుండు వెండియును. 304

చ. అది యిది యంచు నేటి కిపు డాడ జనార్దన! యెల్లవేదముల్
చదివితి నిచ్చితిన్ జగతి సర్వమునేలితిశత్రుమూర్ధమం
దొదవఁగఁ జేసితిం బదము నొందితి భోగము లెల్ల నింక ను
త్పదమున కేగెదన్ సకలబంధుజనంబులఁ గూడి వేడుకన్. 305

క. హతసంకల్పులరై మ్మారతగులు బలె నగుచు నధమ మగునిజ్జగతిన్
బ్రతుకుఁము పశ్చాత్తాపప్రతిహతచిత్తమున దుఃఖభారము దోపన్. 306

మ. అని భాషించెడునట్టిచో దివిజపుష్పాసార మేతెంచెఁ జ
ల్లనివాతంబులు వీచె నప్సరస లాలాపించి కీర్తించి రా
యనకీర్తిన్ సురదుందుభుల్ మొఱసె నశ్వాశ లెల్లుంగొంచె మే
లని వాక్కుచ్చిరి సిద్ధు లద్భుతరుచుల్ వ్యాపించె నాకంబునన్. 307

వ. అయ్యద్భుతంబులం దిలకించి పాండవు లదియంతయు దుర్యోధనునిఁ బూజించుటగా
నిశ్చయించి లజ్జించుచు భీష్మద్రోణకర్ణభూరిశ్రవు లధర్మనిహతు లైరని నిశాంత

చింతాక్రాంతస్వాంతంబుల నెంతయు దుఃఖించి రప్పు డప్పండరీకాక్షుండువారివగ
పెఱిగి మేఘగంభీరనిస్వనంబున నెల్లరు విన ని ట్లనియె. 308

ఉ. ఈతఁడు భీష్ముముఖ్యులు మహీనవిభావిభవాభిరాము లీ
భూతలమందు వీరి సరిపోలు జయింపఁగఁ జాలువారు లే
రీతెఱఁ గే నెఱింగి రచియించితి మాయ లుపాయముల్ భళా
ప్రీతిగ దాన గెల్చు పఱతెంచె నటంచు నెఱుంగుఁ డిందఱున్. 309

చ. ఒనరు నుపాయ మే నలుపకుంటినయే నటు ధర్మయుద్ధముం
బూనరిచి మీరు వారిలను బోర వధింపఁగఁ జాల రంచు నే
ననఁ బని యున్నె దిక్పతు లకైన నసాధ్యులు నాఁగ నివ్విధం
బున విజయంబు రాజ్యమును బొందుట లేనిది యొండొకండుగన్. 310

క. వాడికిఁ బోలినవాఁ డిక్కుఁడు,వీఁడుండును ఖండపరుఁడువీనికి నెదురై
పోరి జయింపఁగ నేరఁడు, మీ రిట శంకించుకొనఁగ మేలయె చెపుఁడా. 311

తే. పగతుఱు గెల్చు టది నీతిపథ ముపాయ,మునను దొల్లింటి పెద్దలీ పుంత వట్టి
యున్నవా రట్లు మీరును జన్నవారు, వగలఁ బొగలంగఁ గలదె మీవర్తనములు. 312

వ. మనము కృతకృత్యుల మయితిమి సాయాహ్నంబును జనుదెంచెఁ జతురంగబలంబుల
శ్రోడంబోయి విడిదల విశ్రమించు మాపవ్వ నని చెప్పిన నొప్పదలంజేసి సంతసించుచుఁ
బాంచాలపాండవులు తమతమశంఖంబు లొత్తినం బురుషోత్తముండునిజపాంచజన్యంబు
పూరించె ననంతరంబ వారందఱుం గలసి యచ్చోటు విడి కొంతదూరంబు పో నంత
ద్రౌపదేయధృష్టద్యుమ్నశిఖండిప్రభృతులు పాండవశిబిరంబులఁ దమతమపొందు
పట్లకుం జనిన వెనుకఁ గృష్ణసాత్యకియుయుత్సమేతు లగుపాండవ లేవురును గౌరవశిబి
రంబులకుం జనుదెంచి నాటకజనప్రదర్శనాంతంబున జనశూన్యం బయినరంగస్థలంబు
వలెను హతోత్సవం బైనపురంబుచందంబునను హతనాగం బైనహ్రదంబుతెఱంగునను
హతేశ్వరం బై చెన్ను దఱిగి వృద్ధామాత్యాధిష్ఠితంబును,స్త్రీజనభూయిష్ఠంబునగుదు
ర్యోధన శిబిరంబు దరియ నచ్చి యచ్చటఁ గాషాయమలినాంబరు లగుకుమారాజపుర
స్సరులు కృతాంజలిపుటులై పొడసూపిన వారి నాదరించి రథావతరణంబుగావించు
చున్న సమయంబున హృషీకేశుండు గుడాకేశుఁ గాంచి యి ట్లనియె 313

తే. నీవు తూణీరయుగ్మంబు గాండీవమునుఁగొని,దిగుము మునుమున్ను రథమేనుదిగుదు నెనుక
శ్రేయ మిది నీకు నాపుఁ శ్వేతహయుఁడు, వానిచెప్పినచొప్పున దా నొనర్చె. 314

క. గాండీవి దిగినపదఁపడిఁ, గొండొకవడి కపిధ్వజుండు ఘోటకరశ్ముల్

గుండుగిల విడిచి కుంభిని,కిం డిగ నుతిశ్రే రయంబు శ్రే భృబ్బంగన్. 315

—పాండవులు శిబిరంబుల కరిగినపెనుక యర్జునరథంబు శాలుట—

క. కేతనకపి యంతర్హిత, మై తఱలెం దక్షిణంబ యస్త్రంబులతో
హేతులతో వీతులతో, భ్యాగతం బగురథము దగ్ధ మయ్యె మహాగ్నిన్. 316

వ. అట్లు భస్మీభూతం బయిన శ్వేతవాహనరథంబుం గాంచి పాండవులు పరమోద్భ
తంబు నొందుచుండ గాండీవధరుండు పుండరీకాక్షుం దిలకించి మోమ్మోడేలు ఫా
లంబునం గీలించి యేటికో భ్భర్పించి వినయవినమితోత్తమాంగుం డై యిట్లనియె.

క. దేవా ! నాదివ్యరథం, బీవిధమున దగ్ధ మయ్యె నిది కడునబ్రం
బే వినఁ దగి యుఁటినయే, నావిధ మెఱిఁగింపు మనుము నతఁ డిట్లనియెన్. 318

క. చాపగుణకర్ణదివ్యా,స్త్రాపాదితవహ్ని వలన నపుడే కాలే
నాపట్టి యుంట నీతే, రీపగిదిన్ రూపు మాయ దిస్పటిననుకన్. 319

వ. నీవు కృతకృత్యుండ వైతివి గావున నాపట్టు విడిచితి దానంజేసి యిట్లు దగ్ధం బయ్యె
నని మందహాససుందరవదనారవిందుండై గోవిందుండు ధర్మనందనుం గౌఁగిలించుకొని.

సీ. నీభాగ్యనశముచ నీశాత్రవు లడఁగి, రీవు నీతనుజులు నెమ్మి నుండి
రే నుపప్లావ్యము నీక్షింప వచ్చిన, స్త్రీ విచ్చ మధుపర్క మిచ్చి నాకు
వివ్వచ్చునిం జూపి వీఁడు నీచెలికాఁడు, నీభ్రాత యని రక్షణీయుఁ డనుచు
నప్పన పెట్టి తే నట్ల యగుంగాత, మని యియ్యకొంటి నయ్యజ్ఞనుండు

తే. రక్షితుఁడు వీఁడె విజయి వై రాణ లెసఁగు, రాజచంద్రమ ! యిఁక నొనర్పఁగవలసిన
పనులు నడపింపు మనిన నాఘనభుజుండు, హర్షరోమాంచకంచుకుఁ డగుచు ననియె

మ. గురుకర్ణప్రవిముక్తముల్ త్రిభువనక్రూరక్రియారంభముల్
పరమేష్ఠ్యస్త్రము లీవు గా కొకరుఁ డోర్వం జాలునే నిగ్గరే
శ్వరుఁ డైనం జెడు నీప్రసాదమున నాసంశ్లిష్టకవాతమున్
దురమందుం దుమురుగ నోపి నరుఁ డొందుం బొందఁ బో కోటమిన్. 328

తే. పలికె ద్వైపాయనుఁ డుపప్లావ్యమందు, నేవలనఁ బొల్చునో ధర్మ మావలనను
నిలుచుఁ గృష్ణుఁడు కృష్ణుండు నిలుచువలన, జయము సిద్ధించు ననుచు నోజగదధీశ.

వ. నీప్రాపు గాంచినమాకు దుష్కరం బెయ్యది యని ప్రశంసించి రథరథ్యమోచనం బా
చరించి దుర్యోధనశిబిరంబులం బ్రవేశించి కోశాగారంబునం గలకనకరజతరత్నవ్యూ
హికరంబళాజినాదులును దాసీదాసజనాదిరాజ్యోపకరణంబులును స్వవశంబు చేసి
కొని యున్నంత వాసుదేవుండు మన మీరేయి మంగళార్థము శిబిరబహిఃప్రదేశ

మున శయనింత మని సాత్యకిక్రోడం బొండవులం దొడ్కొని యోఘవతీనదీపరిసరం
బునకుం జని విశ్రమించె నప్పు డజాతశత్రుండు రుక్మిణీకళత్రం గాంచి నీ విప్పుడు నా
గపురంబునకుం బోయి ర మ్మని ప్రార్థించిన నతండు దారుకానీతంబును శైబ్యసుగ్రీ
వమేఘపుష్పబలాహకవాహనమోహ్యంబు నగునిజరథం బధిష్ఠించి చనియె ననిన
జనమేజయుండు వైశంపాయనుం గని ముసీంద్రా ! యుధిష్ఠిరుం డయ్యవసరంబున
వాసుదేవు నేమిటికిం బుచ్చె నెటింగింపు మనిన నతం డతని కిట్లనియె. 324

—శ్రీకృష్ణుఁడు గాంధారి నూఱడింప హస్తినపురి కరుగుట—

తరువోజ. అనయంబునం గౌరవాగ్రజుఁ డట్లు హితుఁ డౌటకుం జిత్తమునం గాంధారి
కనలి శపించెఁగా నోపు నాపె కలితతపశ్శక్తి గలిగి ముజ్జగము
ననలసాత్కృతము చేయం జాలుదాన నగుఁ దమకుం జెడు గనుచుఁ జింతించి
మనమునం గడుభీతు మసలుమును దదమర్షప్రశమనంబు మతిఁ జేసి యపుడు. 325

మ. వసుదేవాత్మజుఁ జేరఁ బిల్చి యను దేవా ! నీప్రసాదంబున
న్వసుధారాజ్యము నిస్సపత్నముగఁ బొందం గల్గె దేవాసురో
గ్రసమూహూతమునందు దేవతల వేడ్కం గాచి న ట్లీయనిం
బ్రసమింపించుచు మమ్ముఁ గాచితివి చెప్పం గాదు ప్రత్యక్షమే. 326

క. నరునకు సారథ్యము నీ,పరమే గాకున్న మాకుఁ బ్రీత్యర్థిజయం
బరుదగు ముంజేకడియము, నరయంగా నద్ద మేటి కవసర మనఘా. 327

తే. అస్త్రశస్త్రప్రహారము లలఁతిజనులు, పరుషవచనములుఁ నీవు పడఁగ నైతి
మానిమిత్తమున శ్రమ మైన సఫల, మయ్యెను బ్రయత్న మని మది కార్తి కాదు.

మ. అది యెల్ల న్నితథంబు గానియటు చేయం జూడు మోకృష్ణ ! నా
హృదయం బాధృతరాష్ట్రదేవియెడ నెంతే భీతి శంకించెడిఁ
దుద కాసాధ్విగుడగ్ని కాహుతులమై స్రుంగాఁ బో నౌదు మో
కద పుత్రాదులచావు విన్న నలుకల్ గాకుండునే యామెకున్. 329

వ. పుత్రవ్యసనకర్శిత యగునగ్గాంధారిం దేర్చుట మన కిప్పుడు కర్తవ్యంబై యున్న
యది దానికి నీవు దక్క సమర్థుం డెవ్వండునుం గాడు కావున నీ వీక్షణంబ పాం
డవహితార్థివై హస్తిపురంబునకుం బోయి కాలోచితంబులును గారణసమన్వితంబు
లు నగువచనంబుల నద్దేవిక్రోధానలంబు చల్లార్ప నర్థించుచుంటి నీతలో నస్మత్పి
తామహుం డగు ద్వైపాయనుం డట సన్నిధిం జేసి యుండు నని తలంచెద ననిన
సాత్వతశ్రేష్ఠుండు పాండవజ్యేష్ఠుని వాక్యంబు లాదరించి దారుకుం బిలువఁ బంచి

రథంబు సజ్జతంబు గావింపు మని నియోగించి సన్నద్ధం బగుదానిపై నధిష్ఠించి యతిత్వరితగతిం గరిపురంబునకుం జని మొగసాల రథంబు డిగ్గి తనరాక ధృతరాష్ట్రున కెఱింగించి పుచ్చి నగరుసొచ్చి యచ్చటఁ దనకన్న మున్న వచ్చియున్న వ్యాసభట్టారకునిం గని వానిపాదారవిందంబుల కభివందనం బాచరించి వెనుకఁ గాంధారీధృతరాష్ట్రులకు నమస్కరించి వారిచెంతం గూరుచుండి విచిత్రవీర్యాత్మజునికరంబు కరంబునం గీలించి కొండొకవడిఁ బ్రాకృతుండువలెఁ బలవించి కలశోదకంబునఁ గన్నులు గడిగికొని యాచమించి సముచితసంభాషణంబుల నమ్మహీనాథుని సంభోధించుచు నిట్లనియె. 330

ఉ. భూతభవిష్యముల్ గతులు పోల నెఱుంగుదు కాలవృత్తముల్
నీతెలియంగ రానియవి లేవు దలంప జగత్త్రయంబునన్
భూతము లెల్ల గిట్టుచును బుట్టుచు నుండుఁ బ్రవాహరూపమై
పాతరలాడు నిగ్గతికిఁ బండితుఁ డెప్పుడు చొప్ప దప్పనే. 331

క. ఈవు గతాగతగతులకు, నేవేళం గాని చిత్త మెఱియఁగ మఱిఖ
వ్యావర్తనమునఁ గా వని, భావించెదఁ దెలిసినట్టివాఁడవు గానన్. 332

సీ. ప్రకృతినిం బట్టినే భాషించునది విన్మ, పాండవుల్ నీమదిఁ బట్టి యెపుడుఁ
గురుకులక్షయమునకున్ సమ్మతింపక, ద్యూతచ్ఛలవినిర్జితు లయి నాఁడు
సమయంబు సలిపి యశక్తు లో యన వన, వాసము నజ్ఞాతవాసమును నొగి
నడపి సంధింగోరి ననుఁ బుచ్చి రే నిటఁ వచ్చి యెల్లరు విన ముచ్చటించి

తే. తుదకు నై దూళ్ళ ని మ్మని తొడరి తొడరి, నిన్ను యాచించితిని గాలనియతి నీవు
దానికిని నియ్యకొన వైతి నీనిమిత్తమునన సర్వక్షయం బయ్యె మనుజనాథ. 333

వ. కాలోపహతచిత్తుండ వగునిపు సోమదత్తబాహ్లీకభీష్మద్రోణవిదురాదులు శమార్థము ప్రార్థించుచు నెంత చెప్పినను వినక మూఢునితెఱంగునఁ బ్రవర్తించితి విది కాలయోగంబు గాని యొండొక్కటి గాదు దేనికిని దైవమే పరాయణం బని యెఱుంగు మని మఱియును. 334

శా. దోషం బేదియు లేనిపాండవులపై దొర్లింపఁగా నెంచ రా
దీషద్దోషము లేదు వారికడ ని న్నెల్లప్డు ధర్మార్థసం
తోషస్నేహము లేర్పడం దలఁచుచున్ భూషింతు రం చిట్లు నే
భాషింతున్ మది నాత్మదోష మనుచున్ భావించుకో నొప్పెడిన్. 335

ఆ. ఇట్టివారినిఁ ద సీ నింతయేని యసూయ నేయ వాఁడు సుతఫలమ్ము

వంశపిండములును వారియందే మీకు, నిలిచి యుండె ననుచుఁ దలఁప నొప్పఁ.

క. ఈవును గాంధారియు మును, గావించినకర్మఫలముగా యిది యనుచున్
భావించి పాండుపుత్రులు, పై వైరము సేయ కోమఁ బ్రార్థింతు మిమ్ముల్. 337

వ. ధర్మపుత్రునకు మీయెడ స్వభావంబున నైనభక్తిస్నేహమ్ము లపారమ్ము లని నీ వె
ఱుంగుదువు శత్రుసంహారంబు గావించి కదనంబున విజయంబు గాంచియు నిన్ను
ను గాంధారిం దలంచుకొని సంతప్తచిత్తంబున దివారాత్రంబులు శాంతియు సుఖమ్ము
నెఱుంగక సంతప్తచిత్తుల రగుమిమ్ముం జూడ సిగ్గుపడుచున్నవాఁ డిది యంతయు
నెఱింగి కరుణాయత్తచిత్తంబున నాతని నాదరించి కాచి రక్షింపు మని నే నిదె నీకు
నమస్కరించి ప్రార్థించుచున్నవాఁడ నని గాంధారిం గాంచి యి ట్లనియె. 338

సీ. నినుఁ బోలుసాధ్వి యీనిఖిలజగంబునఁ, జూపట్ట దానాఁడు భూపతినభఁ
గొడు కని చూడక కూడిన రాజులు, వినుచుండ ధర్మార్థహితగతుల
నుభయపక్షములకు నొప్పెడువిధమునఁ, జెప్పితి నీమాట చెవి నిడండు
మీవాఁ డనకి నెత్తి దీవింపు మన్న నీ, వెందు ధర్మమొ జయ మందు యుండు

తే. నంటి వామాట సఫలం బ యయ్యె ననుచు, నెంచి శోకంబు డుగుమనీయెడఁదలఁప
కెపుడుఁ బాండుపుత్రులకుఁ జే టీవలిగిన, ముజ్జగంబులు భస్మమై పోవు నిజము. 339

తే. అనుడు గాంధారి నీ వన్నయట్లు నిజము, తావకోక్తుల నా మనస్తాపభర మ
డెల్లఁ జల్లాఱెఁ జీకటి వృద్ధీయపుత్ర,కునకు గతి నీవు బాండవులును దలంప. 340

వ. అని పలికి చేలచెఱంగున మోము గప్పుకొని కన్నీరు మున్నీరై పాఱ నేడ్చినం గని
వాసుదేవుండు హేతుభూతంబు లగువాక్యజాతంబుల నామె నూఱడించి తేర్చునం
తలో నశ్వత్థామ దురుద్యోగంబు తలంపువచ్చినం దటాలున లేచి పారాశర్యుని
పాదంబుల కభివాదనం బాచరించి ధృతరాష్ట్రుఁ దిలకించి కుంభసంభవాత్మజుండు
పాండవుల నీరేయిఁ జంపుదు నని ప్రతిన వట్టినవాఁడు నే నిట మనల నొప్పదు
పోయి వచ్చెద నంపి పుచ్చు మనిన గాంధారీధృతరాష్ట్రు లట్లయిన నతిశీఘ్రం
బరిగి పాండవులం గాపాడుము పునర్దర్శనం బయ్యెడుఁ గాక పోయి రమ్మని వీడుకొ
ల్పిన నతండు వారి నామంత్రించి కృతకృత్యుండై యతిత్వరితగమనంబునఁ బాండ
వేయులకడకుం జని తద్వృత్తాంతం బంతయుం జెప్పి వారి ననుసరించెఁ గృష్ణద్వై
పాయనుండును గృష్ణుండు చనినవెనుక ధృతరాష్ట్రు నాశ్వాసించి యంతర్హితుం
డయ్యె నంత ధృతరాష్ట్రుండు సంజయుం బిలిచి యి ట్లనియె. 341

ఆ. తొడలు విఱిగి పుడమిఁ బడిననాతనయుండు, గాలికొడుకు తలను గ లఁ దన్న

వ్యసనకలితుఁ డయ్యె నంటి వనంతర, మేమి చేసె నాతఁ డెఱుఁగఁ జెపుమ. 342

—దుర్యోధనుండు సంజయుం గని విలపించుట—

తరువోజ. అనిన సంజయుఁ డను నట్లు వా రెల్ల, నరిగినపిదప నే నటఁ జేరుకొంటి
విను మట్లు కూలినపృథివీధవుండు వికృతాకృతిం బొల్చి విజీయఁ గెభూళి
దనమోము గప్పినఁ దలవెండ్రుకలను, దలఁగించి ననుఁ గాంచి దశదిశలను
గని యత్నమునఁ ద్రాఁచు కరణి రోఁచుచును,గనులసీర్చించుచుఁగడుదీనుఁ డయ్యె. 343

వ. అయ్యెడ. 344

ఉ. మత్తగజంబు మాడ్కి- పలుమాఱులు చేతుల నేలఁ దట్టుచుం
జిత్తడి నంటి మోముపయిఁ జిక్కులు వడ్డనెఱుల్ విదిర్చుచుఁ
గుత్తుక గాఁగ దంతిములు గొర్కుచుఁ బాండుసుతాగ్రజన్మునిం
జిత్తము వచ్చిన ట్లనుచుఁ జేరి ననుఁ దిలకించి యి ట్లనున్. 345

వ. సంజయా! భీష్మ ద్రోణ కర్ణాశ్వత్థామ కృప కృతవర్మ శకుని శల శల్య ప్రభృ
తులు బాసట గలిగియు నేకాదశాక్షౌహిణీచమూసమేతుండ నయ్యు నే నిట్టియవ
స్థం బొంద వలసినవాఁడ నైతిం గట్టా కాలం బెట్టివారికి దురతిక్రమం బని మ
ఱియును. 346

మ. మనలోఁ జావక యున్న వార లెవఁ డే మట్టాడుచున్నార మే
ననిలోఁ గూల్చె వృకోదరుండు సమయం బాలింప కీలీల న
న్ననియున్ శాంతనవాంగభూమివిభుచాపాచార్యభూరిశ్రవుల్
దునిగింపం బడి రద్ది మోస మనుచుం దోపంబ్రబోధింపుమా. 347

మ. అయశోదాయకముల్ నృశంసములు కర్మారంభముల్ నేసియున్
నయ మింతేనియు లేక పాండుసుతు లన్యాయంబు శంకింప కెం
తయు సంతోషము నొందుచుందు రెద విద్వాంసుల్ సుధర్మచ్యుతిన్
జయముం గాంచినవారి నించుకయు మెచ్చం జూతురే సూతజా. 348

ఆ. జగతి భీమసేనుచందంబున నధర్మవిజయమునకు నెట్టి కుజనుఁ డైనఁ
బొంగిపొఱలు నొక్కొ- భువి తొడల్ దెగిపడ్డ, నన్ను శీర్షమందుఁ దన్నెఁ వాఁడు. 349

క. భూతల మేలెడుజేఁ డను, భ్రాతను సిరు లంది పొంది పరఁగినవాఁడన్
నాతలఁ దన్నుట పాపము, హేతువుగా కనము గూర్చునే భీమునకున్. 350

వ. ఉండనిమ్ము సంజయా! నాతల్లిదండ్రు లఖిలధర్మజ్ఞులు దుఃఖార్తులు వారి కిట్లు నావ
నతనంబు గా విన్నవింపుము. 351

ఉ. జన్నము లాచరించితి విశాలధరాతల మేలితిఁ జగ
త్సన్నుతవైభవంబున నెసంగితి భృత్యుల నెల్లఁ బ్రోచితిన్
న న్నెదిరించు కించుల నణంచితి మిత్రుల నాదరించితిన్
వన్నెకు నెక్కుదానము లొనర్చితిఁ బేర్చితిఁ బేర్మి పెంపునఁ. 352

ఉ. చుట్టల గారవించితిని సూరెలవారల నాజ్ఞ నిల్పితిఁ
బెట్టితి విప్ర కోటికిఁ బవిత్ర కులంబున జన్మ మందితిన్
నెట్టన సర్వసంపదల నిల్పితిఁ బొల్పున నాత్రివర్గముం
బట్టితి వాహనాదికశుభస్థితు లొందితిఁ గీర్తి నందితిఁ. 353

చ. చదివితి వేదశాస్త్రములు సర్వధనంబులు సంగ్రహించితిఁ
విదితయశస్కులఁ సుతులఁ బెక్కురఁ గంటి ననూనమాన మిం
పొదవఁ దలిర్చితిం బ్రభుత నొందితి నాధియు వ్యాధి చైన్యముం
గదుర నియున్నతిం బ్రదుకఁ గంటి జయంబులు గొంటి నాజుల. 354

క. ఇహసౌఖ్యము లన్నియు నే, నహరహముగ ననుభవించినట్టిడ నైతిఁ
మహిఁ గలరాజులలో నే, మహనీయుఁడు గాని నాసమానుం డగునే. 355

ఉ. ఇట్టిప్రభావమున్ గొనినయే నరిచేతికిఁ జిక్కి చైన్యముం
బట్టఁగఁ బ్రేష్యధర్మమును బొందుచు నొండుల నాశ్రయింపఁ బో
కెట్టియెడఁ స్వధర్మమున నేడ్తెఱఁ జూపుచుఁ బోరి పోరి సా
మ్రాట్టులకే నలభ్యము లమానుషలోకములఁ జయించితిఁ. 356

మ. అని మాతోడ్డి జయింపలేక పగ అన్యాయంబునఁ యుద్ధధ
ర్మనిరూఢస్థితి దవ్వు మోవ నిదుర న్నిన్నంచువాని న్వధిం
చినరీతి న్నిషమిచ్చి చంపెనగతిఁ జిచ్చుం బ్రయోగించి కా
ల్చినచందంబున నన్నుఁ గూల్చిరి ధరాశ్రీ గోరి క్రూరాత్ములై. 357

వ. అని చెప్పి కృపకృతవర్మాశ్వత్థామలతో ననేకవిధాధర్మంబులం బ్రవర్తించి నమ
యంబు దప్పినపాపాత్ము లగుపాండుపుత్రుల విశ్వసింప రా దని చెప్ప మనుచున్నప్ప
డచ్చటికి వచ్చినవార్తాహరులం జూచి యిట్లనియె. 358

సీ. ధర్మశూన్యం బనఁ దవిసమృథంబున, భీమసేనునిగద బిట్టు కూలి
యే నిష్టు గురుకర్ణవృషసేనశల్యులు, దుశ్శాసనాదులు తోడఁబుట్లు
జలసంధముఖ్యరాజవరేణ్యులఁ లక్ష్మ,ణాదిసుతుల్ లోఁగ నైనవారు
చున్నలోకములకుఁ జనియెద వెన్నంటి, సాతు దప్పినపాంథుచందమునను

తే. మగఁడు నన్నలు చచ్చినమాట వినుచుఁ, బలవి దున్నల యెట్లు కాఁగలదియొ కట
విధవ లగునాఁడ్రఁ గని దుఃఖవివశు లయిన, తల్లిదండ్రులగతి గుట్లు చెల్లునో కద.

వ. ఇట్లీయుఁ బరివ్రాట్టగుచార్వాకుండు నావృత్తాంతం బెఱింగె నేని నాకు నిశ్చయంబు గ నపచితిం గూర్చక మానండు త్రిలోకవిశ్రుతం బై పుణ్యక్షేత్రం బైనయీశమంత పంచకంబున నిధనంబు నొంది నేను శాశ్వతలోకంబులం బొందఁ గల నని వాక్రుచ్చి నఁ గన్నీరు మున్నీరై పాఱ వా రందఱు నుమ్మలించుచు నమ్మహీపతి కొండఁడ నేర క వాని సమీపమున నుండ నోడి సెలవుగొని పలుదెసలం బట్టి పోయి రందుఁ గొంద ఱు కృపకృతవర్మాశ్వత్థామలం గని గదాయుద్ధంబును బొగ్గినపతనంబు నెఱింగించి చని రంత వారు మువ్వురు నవ్వచనంబునం జేసి మిన్ను విఱిగి మీఁదఁ బడినవారిచం దంబునం గుంది స్యందనంబు లెక్కి సత్వరగమనంబున సంగరాంగణంబునకుం జను దెంచి హాయువేగపరిభగ్నం బైనమహాసాలంబుచాడ్పునను వ్యాధపాతితం బగువన గజంబుతెఱంగునను గాలపర్యయంబునం గూలినసూర్యమండలంబుమచ్చునను భీమ సేనగదాభిభూతపాతితుం డై పుడమిం బడి తుషారావృతం బైనపూర్ణచంద్రమండ లంబు చందంబునఁ జెన్ను దఱిగి ధూళిధూసరితగాత్రుండును రక్తసిక్తాంగుండును గ్రవ్యాదగణావృతుండును భ్రకుటీకృతవక్త్రాంతుండును గ్రోధోద్వృత్తలోచనుండును నై యున్నసుయోధనుం జూచి మోహాపరవశులై రథంబులు డిగ్గి డగ్గఱకుం బఱ తెంచి వానిసమీపంబున నేలం గూలఁబడి రప్పు డాచార్యపుత్రుండు బొప్పపూరిత లోచనుండై నిట్టూర్పు నిగిడించి డగ్గుత్తికం బెట్టి యి ట్లనియె. 360

—కృపకృతవర్మాశ్వత్థాములు దుర్యోధనునికడకు వచ్చి విచారింపుట—

ఉ. అక్కట రాజశేఖరుఁడ వై ధరణీతల మెల్ల యేలి పెం
పెక్కినవాఁడ విప్పు డిటు లీధరణిం బడి ధూళి బ్రుంగియుం
టొక్కఁడవై నృపాలకజనోచితచామరముఖ్యవస్తువుల్
చక్కెరబోండ్లు భృత్యులను సైనికముఖ్యులఁ బాయ నైతివే. 361

శా. ఏడీ కర్ణుఁడు దుస్సహేనుఁడును బృథ్వీశు ల్మహామాత్యులుం
జూడం దోఁపరు లోకయాత్ర తెఱఁగుల్ శోధింపఁగా లేము ము
న్నీడం బోవక దివ్యవైభవమునఁ బెంచ్చిల్లురా రాజ వీ
వీడం దైవగతి న్విపద్దశకు నై హీనుండ వై పోయితే. 362

తే. ఈవు మూర్ధాభిషిక్తుల కెల్ల మొదటి, వాఁడ వయ్యును నేఁ డిట్లవస్థ గుడువ
నైతి వే మందుఁ గాలపర్యయముకంటె, లక్ష్మి చంచల యనుమాట లక్ష్య మయ్యె.

క. అని దుఃఖించుచుఁ గనుఁగొనలఁ బాష్పములు చాలు కొనఁ బల్కుటయుఁ
విని నీసుతుండు కన్నీళ్ళను గరములఁ దుడుచుకొనుచు లలి నిట్లనియెఁ. 364

ఉ. కాలవిపర్యయంబునను గల్గువినాశన మెల్లవానికిఁ
లీల నొకండు నే నిలువ లే డది నా కిపు డావహిల్లె భూ
పాలుఁడ నైననే నెటులు భూ తల మేలితినో రణంబు లే
లీలఁ బొనర్చి శాత్రవులలిబ్బలు గొంటినొ మీ రెఱుంగరే. 365

చ. దళములు లేక యుండిన నుదారతఁ బోరితి నుత్సహించుచుఁ
ఛలమునఁ బాపచిత్తు లగుశత్రులు నన్ను వధించి రిట్లు నా
పాలియుట కీరు నెవ్వగలఁ బొందఁగఁ బోకుఁడు భాగధేయపుం
బలమునఁ జూడఁ గంటి మిము భావుకముం గయికొంటి నియ్యెడఁ. 366

తే. వేదమున ప్రమాణ మగునేని వేదవేద్యులార! సాధింతు నే నశ్వయంబు లైన
లోకముల నెల్ల శ్రీకృష్ణు లోకమాన్యు, నెఱిఁగియుం బోరి చచ్చితి నేను గాన. 367

తే. ఉత్తమపదంబు నొందునా కిత్తఱి వగ, నంగ నొప్పదు మీరు మీ వాసికొలఁది
పోరితిరి గాని జయము చేకూర దయ్యె, జిహ్మ మగుమేటిదైవంబు చెయిదికతన. 368

వ. అని పలికి గదాభిఘాతబాధావిహ్వలుండు గావున బాష్పవ్యాకులలోచనుండై
యూరకుండె నప్పుడు ముప్పిఱిగొన్న క్రోధంబునఁ గల్పాంతకాలానల్పజ్వాలామాలా
కులజాతవేదునిచాడ్పున నెలింగి హస్తనిష్పీడనంబు సేయుచుఁ జే యప్పళించి గురు
నందనుండు రాజేంద్రు నకుఁ మొగంబై బాష్పవిహ్వలవచనంబుల నిట్లనియె 369

ఉ. క్షుద్రులు క్షుద్రకర్మమునఁ గోసిరి నాపితృపాదశీర్ష మా
రౌద్రముహూర్తమం దయిన రాజమహేంద్ర ! వచింతు సత్య మీ
మాద్రి మనోవ్యథల్ గలుగుమాటయు నేని యెఱుంగ నక్కటా
భద్రము గోరువా రిటులు భావి దలంపక నిన్నుఁ గూల్తురే. 370

శా. ఇష్టాపూర్తులు దానధర్మములు పుణ్యేష్టిప్రచారంబులుం
దుష్టిం దోడుగఁ జెప్పచుంటి వినుఁ మీదుఃఖంబు చల్లాఱ నా
దుష్టస్వాంతుల సృంజయప్రభృతులం ద్రుంగింతు నేఁ డెట్టులున్
గష్టం బోర్చి జనార్దనుండు గనుఁగోఁగం జేయు మాజ్ఞాదృతిన్. 371

వ. అనిపలికిన మనఃప్రీతిజనకంబు లగువానివచనంబు లాకర్ణించి కౌరవేశ్వరుండు కృపా
చార్యుం బిలిచి నీవు నాకుం గూర్చువాఁడ వై జలపూర్ణకలశంబు దెచ్చి సైన్యాధిప
త్యంబున నాచార్యపట్టాభిషేకంబునఁ జేసి బ్రాహ్మణుండు

మత్రధర్మప్రవర్తకుండై ప్రధనంబు ప్రవర్తింప జేయ నస్మాండని ధర్మజ్ఞులు సెప్పినను రని చెప్పిన నారదద్వతుండు నీసుతుండు చెప్పినచొప్పునం గావించె నట్లభిమక్తుండైన బ్రాహ్మణనత్తముమునృపోత్తముంగ్రుచ్చి కొంగిలించుకొని దిక్కులు పిక్కటిల్ల సింహనాదంబు సేయుచు నతనిచే ననిపించుకొని కృపకృతవర్మసమేతుండై కృతగమనుండయ్యె దుర్యోధనుండుధూళిధూసరితాంగుండును శోణితపరిప్లుతుండు నైసర్వభూతభయావహం బగునారాత్రి యంతయుం గంతగతప్రాణుండై పడినచోటం బడియుండెనని సంజయుండు ధృతరాష్ట్రున కెఱింగించెనని. 372

క. జనమేజయజననాథున, కనుపమమేధానిధాన మగువైశంపా
యనమౌని శల్యపర్వం, బునఁ గలకథ లెల్ల నానుపూర్వము తెలిపెన్. 373

ఆశ్వాసాంతము.

శా. రారా జైనను రాజతాచలమునన్ రంజిల్లువాఁడైన వి
ద్యారాజీవభవుండు తానయిన నత్యుత్సాహభాభాజితుం
డై రెక్కొన్నను గాలనిర్మితి ద్రోయుం జాలఁడై త్రుంగు నీ
చారిం గాంచియుఁ గన్నుగానరు జనుల్ దొల్పొంబునం గర్వులై. 374

మాలిని. సకల ఖలవిదారీ ! సర్వలోకోపకారీ !
ప్రకటితగుణహారీ ! పండితేంద్రానుసారీ !
నికృతిరహితసూరీ ! నిత్యసత్యప్రసారీ!
సుకవిహృదయధారీ! శుద్ధవిద్యావిహారీ! 375

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్నిపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
పరిణీతం బయిన శ్రీకృష్ణభారతంబునందు
శల్యపర్వంబున సర్వంబును
తృతీయాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.

మ. తనలో నా ల్గుపర్వముల్ గలిగి గంధప్రాయమై భారతం
బనువృత్తంబున సుప్రసిద్ధ మగు శల్యప్రాభవప్రాప్తమై
బ్రణుతిం గాంచినశల్యపర్వ మిది గీర్వాణానుసారంబుగా
నొనరించెం గవిరాజకృష్ణుఁడు మహోద్యోగంబు నంధ్రీకరణ్.

శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః

శ్రీకృష్ణభారతము

సౌప్తికపర్వము-ప్రథమాశ్వాసము.



వేదవ్యాసమునీ
డ్భావగతార్థప్రసూక్తి భావించి నినున్
సేవించుదీనుని న్నను
సీవలనం జేర్చుకొనుము నిఖలాండపతీ. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహాములకు నిట్లనియె నట్లు దుర్యోధనుని వీడ్కొని వారు ముప్పురు నానాయంసమయంబున దక్షిణాభిముఖులై కదలి పాండవశిబిరంబుల సమీపంబునకుం జని శత్రుశస్త్రక్షతవిగ్రహులు గానఁ బాండవులుం దలంచుకొని నిట్టూర్పు నిగిడించుచు విజయు లగుటంజేసి చేయువిద్వేషులపేరెలుంగు లాలించి ముట్ట వత్తు రనుభయంబునం దొలంగి ప్రాజ్ముఖంబుగ నొక్కముహూర్తమాత్ర బు పఱచి తారును వారువంబులు నలసి దప్పి దగిలియుంట నడువ నోపక రాజవ ధామర్షకర్షితహృదయులై పరితపించి రనిన విని ధృతరాష్ట్రుండు. 2

ఉ. నమ్మఁగ బోలకుండెడిని నాగవరాయుశతత్త్వుఁడై సుశౌ
ర్యమ్మునఁ దోఁగునాసుతుని నాపవమానసుతుండు గూల్చె నా
నమ్మకచెల్ల భూతతతి కాతఁ డవధ్యుఁడు వజ్రవిగ్రహు
డిమ్మెయి రిత్తపోయె నన నేరి కలంష్యము దిష్ట మక్కటా. 3

చ. సుతశత మిట్లు కూలె ననుచు న్వినినాహృదయం బి దెట్టిదో
చితుకదు వేయి వ్రక్క లయి చేడ్పడిపోవదు తాత నయ్యెనో
కత మెఱుఁగంగ రాదు నలకంతయు నంతయు నింత గాఁగ నీ
క్షితిపయి నేవిధంబున వసించెదరో కద వృద్ధదంపతుల్. 4

తే. రాజునై రాజతండ్రినై రాజులతల, మానికము నయి మెఱుఁగిన నేను బ్రేష్య
భావమునఁ బాండవుల చెంత బ్రతుకఁ జాలఁ, గలనె సంజయ! నా కింకఁ గలదె దిక్కు.

చ. విదురునిమాటల న్వినక వీఱిడి నాకొడు కింత తెచ్చి నే
బ్రదుకఁగఁ జాల నూర్వరను బట్టి వధించినగాఁపుపట్టిప్ర
ల్లదముల నాలకించుచు నలంతిబలెం బగ లీడ్డకూఁటికిన్
మది పొనరించుచుఁ బిఱుసుమాటలపోటులఁ గుల్లిపోవుచుఁ. 6

వ. కానిమ్ము గావల్గణీ ! కా నున్నది కాక మాన ద ట్లధర్మంబున దుర్యోధనుండు హతుం డగుటకుఁ గృపకృతవర్మాశ్వత్థామ లేమిచేసి రెఱింగింపు మనిన నతం డిట్లనియె నట్లు కొంతదూరంబు వోయి వారు మువ్వుగు నానాస్రమలతావృతంబును నానామృగగణసేవితంబును నానాపక్షిసమాకులంబును నానాపుష్పోపశోభితంబును నానాతోయసమాకీర్ణంబు ను నగునవ్వనంబున నలుగడం బరికించుచు శాఖా సహస్రసంఛన్నం బగునొక్కమఱ్ఱినీడ్రుంబు వీక్షించి దానిక్రింద రథంబులు డిగి రథ్యఁబుల వీడిపించి వార్చి సంధ్యోపాసనంబు గావించుచుండి రంత. 7

కృపకృతవర్మాశ్వత్థామ లారాత్రి యొకమఱ్ఱికడ విశ్రమించుట.

సీ. అరుణాంశుమండలం బస్తంగతం బయ్యె, సాంధ్యరాగం బెల్ల జగము గప్పె
శర్వరీముఖము ప్రశస్తమై చూపట్టె, గ్రహతారకాదులు బ్రబలఁ జొచ్చె
నంబరం బెల్లఁ జిత్రాంబరం బన నొప్పెఁ, జీకట్లు తలసూపి చిక్కఁ బయ్యె
నిఖిలసత్వంబులు నిద్రావశము లయ్యె, రాత్రించరములనిష్టాద మెసఁగె
తే. నట్టిరాత్రిముఖమ్మున నమ్మహార, థులు మగురు దుఃఖభర్మితాత్ములు శ్రమాన్వి
తులును గావున నమ్మఱ్ఱికెలనఁ గూరుచుండి చింతించుచుండి రయ్యిద్ధవిభము. 8

చ. అలయిక నైననిద్దురకు నామెత వెట్టుచుఁ గన్నుదోయి మె
ప్పలు బలు వెక్కి మూఁత లయి పాటునకుం గడకట్టకున్న మే
నులు మఱవంగనై కృపుడునుం గృతవర్మయు నత్తమిల్లి ర
త్తలమునఁ గార్యభారపరతం గలదుఃఖము శాంతి నొందఁగన్. 9

క. మెత్తని పాన్పుల పరవు, ల్మొత్తఁగఁ బాదములు నిద్ర నొందెడు సుకుమా
రోత్తములు వా ర్మొరపుటొ, లొత్తఁగ మిడినేల నిద్ర నొంది రనదలై. 10

వ. ద్రోణపుత్రుండు క్రోధదందహ్యమానమానసుండై మహానాగంబువలె రోజుఁ జనిదు రింపక కూరుచుండి నానాసత్వనిషేవితంబును ఘోరదర్శనంబు నైనకాననంబు నలువంకలఁ గలయఁ బరికించి వలవిటపివిటపంబులఁ గాకసహస్రంబులు తమతమకులాయంబుల సుఖనిద్ర చేయుచుండం జూచుచుండె నంతఁ గొంతవడికి. 11

మ. కొఱవిం ద్రిప్పినరీతి గూడ్రు నగుచుం గ్రుడ్లగ్నినేత్రంబులై

మెఱయం బింగళచేహకొంతులు గడు న్నిన్నెల్లఁ గెంజాయలఁ
నెఱయం జేయుచు ఘోరఘోణనఖముల్ నిర్నిద్రశస్త్రాకృతి
న్వఱుల న్వచ్చె నులూక మొక్కఁడు వడిం దాస్థ్యండు నా యోప్పచున్. 12

ఆశ్వత్థామ యులూకంబు వచ్చి కాకులం జంపుట నాలోకింపుట.

ఉ. చప్పుడు నేయకుండ వటశాఖపయిం గడు నేర్పు మీర్పడన్
గుప్పిన వ్రాలి లీన మయి కొమ్మలసందునఁ గొంతనేపు తా
నప్పు డడంగి వాయసము లన్నియు నిద్దుర నుం జెఱింగి పెం
పుప్పతిలంగఁ బొంగుచు సమున్నతిఁ గైకొని ఘూక మాకటన్. 13

మ. శిరముల్ ద్రుంచియుఁ గొన్నిటిం జరణముల్ చెండాడి కొన్నింటి బే
రురముల్ చీల్చి కొన్నిటిఁ గఱులపట్టూడించి కొన్నింటి న
చ్చెరణాస్త్రంబు లయాంతకాకృతి విలాసం బేర్పడం జంపె న
త్తరుశాఖాగ్రములందుఁ బొందుపడి నిద్రంబోవు కాకంబులన్. 14

తే. నిమిసమున నెల్ల కాకుల నెమకి నెమకి, యిట్లు వధియించి ఘూక మా వృత్తమండ
లాంతరం బెల్లఁ దచ్ఛరీరాంగములను, గప్ప కౌతూహలంబున నొప్పచుండె. 15

చ. పగతుఱఁ బట్టి త్రుంచి గరువంబున మెట్టెడుజోదు పోలికన్
దగినపతంగముం గనియు దానిపొనర్చినచేత లెంచియుం
దగునుపదేశ మయ్యె నిది నా కని డెందమునం దలంచుచున్
మగఁటిమిఁ బూనెఁ గుంభజకుమారుఁడు కార్యవినిశ్చయంబునన్. 16

క. బలవంతులును గృతోత్సాహులు జయశీలురును శత్రుయోధులు వారిం
బొలియింప బ్రతిన పట్టితి, ఛలమునఁ గాకెట్లు కార్యసాధన మెనఁగున్. 17

మ. ఋజుమార్గంబున వారితోఁ బెనఁగ నే నేగం దలంపెట్టినఁ
నిజ మగ్నిఁ శలభంబు ద్రెళ్ళుపగిది స్థిరంబులం బాయనొ
నజతుల్ వార లుపాయ మే యిచటఁ జేయం జెల్లు నియ్యర్థమున్
వృజినం బం చనఁ బోఁడు ధర్మవిదుఁ డీవీరుండు నిర్ధారణిన్. 18

తే. తనకు విజయంబు సిద్ధించుదారి యెద్ది, యైనఁ గైకొని జనుఁడు కార్యం బొనర్ప
నొప్ప నప్పాండవులు విజయోచితములు, ననుచితము లెన్ని యేఁ జేసిరని తెలియమె.

సీ. అలసినప్పుడు వీఁగినప్పుడు విఱిగిన,యప్పుడు పఱచినయప్ప డనికిఁ
గాకున్న యప్పుడుఁ గాఱియపడునప్పు, దళవాయి నష్టుఁడై తఱలినపుడు
నడుఁ దీయిఁ గున్కినప్పుడును బెక్కులుఱుంగు, లయినప్పు చేఁ జిక్కి నయినయప్పు

వీక్రమించి వివక్షుచక్రిముం దునుమాడ, నొప్పెడు నని శాస్త్ర మొప్పఁ జెప్పి

తే. ఈత్ర ధర్మజ్ఞులీరీతి చనున యండ్రు, గాని శా దని పలుకరు గాన నేను
నిద్రితుల శాత్రవుల నెల్ల నేటిరేయిఁ, జంపెద నటంచు నతఁడు నిశ్చయ మొనర్చె.

వ. ఇ ట్లతికౌర్యంబునఁ గ్రూరనిశ్చయంబు గావించి నిద్రితు లై యున్నకృపకృతవర్మ ల మేల్కొలుపుటయు వారు తమనిద్రించుటకు సిగ్గుపడుచు నూరకున్నంత నతం డొక్కముహూర్తమాత్రంబు చింతించి కంట నీరు వెట్టుకొనుచు గద్గదకంఠంబున వారి కి ట్లనియె. 21

సీ. ఏకాదశాక్షౌహిణీశుండు నేకవీరుండు నుద్దండబలుండు నైన
కౌరవేశ్వరు తుదిక్రియాకర్మఁడై భీమసేనుఁడు నృశంసంబుగఁ దొడలు విఱిచి
పొలియించుటయ కాక, మూర్ధాభిషిక్తుఁ డాఘనునిశీర్షము కడకాలఁ దన్నఁ
బడి నేల వేదనాభరమునఁ నే కాక, పరిభవంబున నిప్డు బడలు నృపతి

తే. సంతసించుచుఁ బొంచాలు రెంతయేని, నవ్వ చార్చుచు నాడుచుఁ గెవ్వ మనుచు
నంకు లొత్తుచు మొత్తుచు సతము భేరు,లులివు దెనలెల్ల నిండించుచుండి రకట.

వ. అదిగో దూరుఘున నశ్వహేషితమ్ములునుగజబృంహితమ్ములును శూరులసింహానాద మ్ములును రథనేమినిస్వనమ్ములును విన వచ్చుచున్న వాకర్ణింపుఁడు. 23

శా. ఈయుద్ధంబున ధార్తరాష్ట్రబలమం దిద్ధాస్త్రవిద్వద్వరుల్
వ్యాయామార్జితమత్తవారణశతప్రాణుల్ మహాయోధు లా
దాయదాస్త్రహతాంగు లైరి విపరీతప్రాప్తకాలమ్మునం
గాయమ్ము ల్విడ కుంటి మీముగురముఁ గన్గోఁగ శేషంబుగఁ. 24

ఆ. ఇట్టు లున్నయప్ప డిబ్బంగి కార్యంబు, సేయ నగునొ మనకు శ్రేయ మొదవు
తెలుపుఁ డయ్య మోహకలితంబు గాక మీ,బుద్ధిబలము ప్రకృతిఁ బొంది యున్న.

వ. అనినఁ గృపాచార్యుండు ధనురాచార్యనందనుం దిలకించి నిచెప్పినది వింటిని నీవు నాచెప్పినది విను మని యి ట్లనియె. 26

—కృపాచార్యుం డశ్వత్థామకు నీతివిశేషంబు లెఱిఁగించుట—

ఉ. దైవము పౌరుషంబు ననుద్వంద్వమునం బ్రతిబద్ధ లీజనుల్
కేవలపౌరుషంబునను గేవలదైవమునం గ్రియాఫలం
బీవసుధం బొసంగదు ప్రవృత్తినివృత్తులు రెండు రెండిటన్
గావలెఁ గాని యొండిటను గానఁదెఱంగు నిజంబు సెప్పితిఁ. 27

ఉ. వానలు గల్గినఁ బగము పండదు దున్నిన మంచిక్షేత్రముఁ

వానలు లేకయుండినను బండదు లెస్సగ దున్ని బీజముల్
మానుగఁ జల్లినంతటఁ బొలంబున వానలు గల్గె నేని దై
వానుగతిన్ ఫలించు నరయం బురుషాత్థముసిద్ధి యిట్టిదే. 28

ఉ. దైవబలం బెఱింగి కొని దానిచెసం బురుషప్రయత్నముం
జేవమెయిం బొనర్చినను సేకుర నయ్యెడుఁ గార్యసిద్ధి యా
దైవబలంబు దప్పి పెడదారిని బోయెడునప్డు పౌరుషం
బేవగ నైనఁ గొల్పుటకు నెంచఁగఁ బోవఁడు ప్రాజ్ఞుఁ డెప్పుడున్. 29

ఆ. పురుషకార మెప్డు పొసఁగు దైవము కల్మిఁ, బ్రాజ్ఞు డిట్లు తెలిసి పరఁగఁ జేయుఁ
గార్య మఫలగతికిఁ గా దెయుంగనివాని, చేత విఫల మగుచుఁ జెఱు నిజంబు. 30

తే. శ్రమమొనర్పకయొకఁడుఫలమునుబడయ, మఱియొకండెంతయేశ్రమంపడియుఫలమొ
కింత యేనియుఁ బడయఁ డీయిద్ద తెన్న, దుర్దశులు నాఁగ నొప్పచుందురు ధరిత్రి.

సీ. లాభసుం డయి దక్షుఁ డీలీలనే సుఖముగ జీవనము చేసి పొనరుచుండు
నతఁడు ప్రాయికముగా నఖిలహితార్థియై, కానఁగఁ బడుచుండు హృత్తలమున
నారంభముల దక్షుఁ డగువాఁడు ఫల మందకుండు నేనియు దూఱు నొంద కుండు
నారంభమునఁ గానియతిఁడు దైవమున ఫలము నొందియును నింపలకు నెల వగుఁ

తే గార్యగతు లిట్లు లుండ నిక్కరణిఁ గానఁబడియుండుతెఱఁగున వర్తిం నుండు నతఁడు
పొందెడు ననర్థముల నని బుద్ధిమంతుఁ, లెఱిఁగి నీతిపథంబున నేగుచుండ్రు. 32

తే. దైవపౌరుషము లహీనతం బొసంగఁ, జేయుకార్యము విఫలమై చెడును వేలు
పులకు మొక్కుచు నారంభముల నొనర్చు, నట్టిదక్షుఁడు విఫలత్వ మందఁ డెపుడు.

తే. ధరణి వృద్ధోపసేవయుఁ దన్మతానువర్తనంబును సిద్ధికి వర్త్మము లగుఁ
గావునం బుద్ధిమంతుఁ డగ్గలితి మెలంగి, సాధ్యసాధనపరుఁ డయి సారు మీఱు.

శా. రాగక్రోధభయాన్వితుండు నరుఁ డారంభంబులంజేసి దు
ర్యోగప్రాప్తి ననీశ్వరుండు ననమర్థుం డై పరీభావముఁ
రాఁగఁ సంపద లన్నియుం జెడఁగ శీఘ్రం బెల్లకష్టంబులఁ
మూఁగఁ దుఃఖపరంపరాకలితుఁ డై పోకారు నిక్కంబుగఁ. 35

వ. ఆకర్ణింపుము. 36

మ. మనదుర్యోధనుఁ డగ్గలుండుఁడును గామ క్రోధమోహాన్వితుం
డును మూఢుం డవిచింతితుండును ఖలుఁడుం గావునన్ బుద్ధిమ
త్పనితోక్తుల్ వి నొల్లకల్మి నడల్ పాటించి పాపాత్ముఁ డై

ఘనులం బాండవులన్ ద్యజించి ప్రతిపత్తిత్వంబు గాంచెం గదా. 37

క. ము న్నెఱుఁగఁడు దుర్మోహుఁ, డున్నది తనశక్తి యెట్టిదో యని యిపు డా
పన్నుండై హితవాక్యము, ల్నే వినఁ నైతి ననుచు లావు తపించున్. 38

ఆ. అట్టిపాపపూరుషాధముఁడన్ మన,మనుసరించి వానియనుమతిమెయి
నున్నకతన దారుణోన్నత మనయంబు,దాపరించె మనకుఁ దలను దన్ని. 39

ఉ. ఆవ్యసనోపతాపితుఁడ నై విమనస్కుఁడ నౌట నే నిటన్
భవ్య మెఱింగికోఁ గలుగుప్రజ్ఞ లభింపనివాఁడ నైతి నా
త్మవ్యవసాయమోహితుఁడు తద్విధమెల్ల సుహృజ్జనోక్తి సం
భావ్యముగా నొనర్చుకొని ప్రస్తుతి కెక్కుట లొప్ప నెప్పుడున్. 40

తే. కావున మన మిప్పుడు కరినగరము, జేరి ధృతరాష్ట్రునకును గాంధారికి మతి
మంతుఁ డగువిదురునకు నియ్యంతయు నెఱిఁగించి నడుతము వారు బోధించినట్లు.

క. జగతిం గార్యారంభము, తగ దని నామతము గాదు తగ నెఱిఁగి పొన
ర్పఁగ నగుఁ గాకుండిన దై,వగతిం గొనఁ గలుగ దనుచు వగ పుడుగ నగున్.42

వ. అని కృపాచార్యుండు ధర్మార్థసహితంబుగఁ దెలిపిన విని ధనురాచార్యాత్మజుండు
ప్రజ్వలితాగ్ని తెఱంగునఁ దఱుగనిశోకంబు త న్నెఱియుఁ బ నుత్తలంపడుచిత్తంబునఁ
గృపకృతవర్మలదిక్కు మొగంబై యి ట్లనియె. 43

—అశ్వత్థామ కృపకృతవర్మలతోఁ దననిశ్చయం బెఱింగించుట—

చ. ప్రతిపురుషుఁడునుం దనకుఁ బాటిలుబుద్ధియె బుద్ధి యంచు లో
నితరుల బుద్ధులం దెగడ నెంచును బుద్ధిమదగ్రగణ్యుఁడన్
క్షితిపయి నే ననుం దెలియ నేరఁ డొకింతయుఁ జొత్తఁ జేరి సం
స్తుతు లొనరించువారిఁ దనతో సరి చెప్పను జెప్పఁ డన్యులన్. 44

తే. చిత్తములు చిత్రగతులను జెలఁగుచుండు, దాన వైకల్యమును బొందుఁ గాన బుద్ధు
లనుదదనుకూలముగఁ బుట్టిపోనరుచుండుఁ, గుతలమునయందు మానవకోటులకును.

చ. కృతి యగువైద్యుఁ డామయమురీతి నెఱింగి తదీయశాంతి కం
చితగతి భేషజం బరసి చేయువిధంబునఁ గార్యయోగసం
గతి కగునట్లు బుద్ధి చొరఁగం బొనరింతురు బుద్ధిమంతు లి
ట్లతఁ గొనఁ బో కహంయు వికఁ జాలును బో మ్మని దూరు దానికిన్. 46

చ. మనుజుఁడు బాల్యమందు నొకమాడ్కిని యౌవనమందు మాఱుఁ బో
విని మఱివార్ధకంబునను వేఱొకరీతిని నైజ మైనబు

ద్ధినిఁ గలవాఁడ యయ్యు జగతిఁ వ్యసనాదుల బుద్ధి వైకృతం
బును గొనునట్టిఁడై తనదుబుద్ధికిఁ బోల మెలంగుచుండెడిఁ. 47

క. కృతకృత్యము గామిం దన,మతియే తన కింపు గానిమాఁక్కిం దోఁపం
గతి దప్పి మెలఁగు నన్నరుఁ, డిత మెఱుఁగం జాల కుండు నెపుడున్ జగతిన్. 48

సీ. ప్రజ్ఞానుగతిబుద్ధిఁ బడసి కార్యమ్ము ను,మిాఁక్షించు టుద్యోగలక్షణంబు
తమబుద్ధియే మహోత్తర మని యెల్లరు, మారణాదికకర్మమార్గ లగుదు
రే నిష్ఠు శోకరాహిత్యముఁ గోరుచు, దెలుపుదు నాబుద్ధితెఱఁ గదెల్ల
సృజియించి ప్రజల నయ్యజుఁడు నాకిక నను,గుణముగాఁ గర్మముల్ కూర్చి పెట్టె

తే. బ్రాహ్మణులకు వేదముక్షత్రవరున కోజ,మస్యులకు దాక్ష్యమునుశూద్రవర్యులకుఁ ద్రి
వర్ణహితము ధర్మం బని పలికె నట్లు,కాక యున్నవా రధములు కాక యుండ్రె. 49

మ. ప్రణుతం బైనమహీసురాన్వయమునం బ్రఖ్యాతి కెక్కంగ నే
జననం బందియు మందభాగ్యవశతన్ క్షత్రోక్తధర్మంబు నై
కొని దివ్యాస్త్రములఁ గ్రహించి సమరక్షోణిం బ్రవర్తించి కా
దని దానిం దెగనాడి పెండియును బ్రాహ్మ్యం బొందఁగా నెంతునే. 50

చ. అని మొనసేను శస్త్రములు నస్త్రములుం గొని యుండ నొండొకం
డనయమునఁ మదీయపితృహంతకుఁడై యుసు రూని యుండె వా
నినిఁ గనుఁగొంచు నెట్లు ధరణి న్మన నోపుదు నింక క్షత్రధ
ర్మనిరతి నొప్పి తండ్రియును రాజును బొందినచొప్ప పొందెదఁ. 51

మ. జయహర్షంబున నేఁడు శాత్రవులు విశ్వస్తాత్ములై శస్త్రసం
చయముం బెట్టి తనుత్రముల్ విడి రణశ్రాంతాంగులై యేమఱి
ల్లి యటఁ నిద్దుర వోవుచుండ్రు శిబిరాళిం బొంది నే నందుఁ జే
రి యెడల్ గానక పీన్గు లట్లయినవారిం బట్టి బిట్టేసెదఁ. 52

మ. శతమన్యుం డమరారులన్ బలెను ధృష్టద్యుమ్నముఖ్యారిసం
తతులం దాఁకి హరుండు మున్ను పసులం దర్పించిన ట్లెల్లరఁ
శతకోటిం బరుడించునాదుననసికిన్ సంధించి ప్రమందించి నా
పితృవాదాదిఋణంబు దీర్చి యమరాట్ప్రీతిం బ్రవర్తించెదఁ. 53

చ. అడిదముచేతఁ బూని ప్రళయాంతకునట్టులు బిట్టు రేఁగి పే
ర్చడినపరాక్రమంబున నరాతులకుత్తుక లుత్తఱించి బ
ల్వాడ నయి భూతసంతతు లవుం బళిరే యని పస్తుతింప న

విడిదలఁ బీన్గు పెంటలను వెల్లువయై వన వాటఁ జేయుమున్. 54

వ. అనిన విని కృపాచార్యుఁ డాచార్యనందనున కిట్లనియె. 55

—కృపాచార్యుఁడు నిదాశిష్యులఁ జంప రా దని చెప్పుట—

చ. ప్రతికృతి సేయ నెంచి తది భాగ్యము నిన్ను మరల్చ శక్తుఁడే
శతమఖుఁ డట్టివాఁ డయిన సాధితశాత్రవలోక ! మాకు నీ
మత మిది నమ్మత మ్మిపుడు మాఱొక్కనఁ జాలము గాని రేపు నీ
ప్రతిముకుఁ బోలఁ దోడుపడి వత్తుము చొత్తుము విక్రమింతుమున్. 56

క. మైమఱువు విడిచి నీ వీ, రే మాకడ విశ్రమించి రేపాడి రిపు
స్తోమమ్ముఁ దునుమ సేఁతుము, మేనును దో డరుగుదే నమిత్రధ్వంసీ. 57

ఆ. నిద్ర లేక నీవు నెఱి డప్పియుఁటివి, మేము నటులె కంటిమిఁాది కెక్కి
బరువు దోఁప మూర్ఖ పరవశ మొనరించి, మలఁపుఁ గొనుచునుండె మనల నిపుడు. 58

క. ఈకృతవర్మయు నేనును, నీకుం బ్రియవార మగుచు నిలువఁగ నీవున్
లోకాతీతపరాక్రమ, పాకంబున నదుము టరుదె పాంచాలకులన్. 59

మ. కృతవర్మం డఖలాస్త్రవిద్వరుఁడు నీ వీమాత్రులుం డెట్టిఁడో
మతి నూహింతువు వీర లిర్వురును నీమైమర్వు లై యుండ నిఁ
కృతహస్తుం బ్రగృహీతశస్త్రుఁ నెదురఁ గిగ్గాడిసూ డెంతపా
టి తలంపఁ శతమన్యుఁడు దలఁకెఁకిఁ డీల్పాటునన్ డిందెఁకిఁ. 60

తే. కావున న్మన మీరేయిఁ గడపి యిచట, వేగినంతన కడఁగి యవ్వీళ కేగి
పేరువాడి పాంచలాదినైరినమితిఁ, జంపి వత్తము కాకున్నఁ జత్త మందు. 61

వ. ఈరెండునుఁ గాక మఱియొక్కండు గా నేర దని హితంబు లాడుచున్న శారద్వతు
న కశ్వత్థామ క్రోధనంరక్తలోచనుండై యి ట్లనియె. 62

క. ఆతురున కర్థచింతా, స్వీతునకు నమర్షితునకు విస్రబ్ధకామో
పేతునకు నిద్ర వట్టని, భూతలమున నెఱుఁగకున్న పురుషుఁడు గలఁడే. 63

క. ఇం దొకఁ డొక్కఁడే నిద్రం దొలఁపన్ శక్తి గలిగి తనరెఁ నాకుం
బొందుపడి నీచతుష్టయ, మందున నిపు డిట్లు నిద్ర యగునో చెపుమా. 64

ఉ. ఆ లములోన నాజనకుఁ డట్లయిపోఁ దలంపువచ్చినన్
రేలుఁ బవళ్ళుఁ మది పొరిఁబొరిఁ గాల్చినయట్లు క్రాఁగెఁడిన్
వ్రీలెఁ మర్మముల్ తనువు వీఁపడుం దలపోయఁ బౌరుషో
జ్వ్వలశ గల్గువాని కిఁ దీనికి మించినదుఃఖ ముండునే. 65

క. చాపగురుఁ జంపితి మని, పాపులు పాంచాలసుతులు పలికెడిపలుకుల్
రూపించి వినుచు ననుఁబోల్, వ్యాపకుఁడు నిమేషమాత్ర బ్రదుకం గలఁడే. 66

తే. బ్రాహ్మణోత్తము నాతండ్రిఁ బట్టి కుతికఁ, గోసి నట్టిధృష్టద్యుమ్ను బాసటయగు
నెల్లరం బట్టి వధియింతు నిట్లు నేయ, కేను బ్రదుకంగఁ జాలుదునే ధరిత్రి. 67

వ. ఇదియునుం గాక. 68

ఉ. క్రూరునిచేఁ దొడల్ విఱిగి కూలినయేలికకుయ్యి విన్నచో
నేరికిఁ గాని చిత్తము దహింపదొ కందొవ నీరు నింపదో
భూరమణుం డతండు మముబోఁటులు మేటిమగల్ సజీవులై
ధారణి నుండ నిట్లగుట తల్ప సుఖంబున నిద్ర వట్టునే. 69

మ. నరనారాయణరక్షితం బయిన సేనావారము న్మట్టి కో
దరమే యిట్లున కైన మత్స్యుల కిఁకం దర్కింపఁగా నేల యే
కరణింగాని జయింపఁగాఁ దలఁచి కిన్కఁ బూనియున్నట్టినా
కరవాయిం గొలుపంగ నీ కగునె శౌర్యవ్యంజనం బిట్టిదే. 70

తే. వార్తికులు మిత్రపరిభవ మూర్తిఁ దెలుపు, నప్పటియుఱుకుఁడి నాచిత్త ములజడిపడుఁ
గాన సౌప్తికమున వారి గండడంచి, విశ్రమించి నిద్రించెద వినుము మామ. 71

వ. అని కృతనిశ్చయుం డయినభాగినేయునకుఁ గృపాచార్యుండు వెండియును. 72

—కృపాచార్యుఁ డశ్వత్థామకు హితోపదేశము నేయుట—

చ. హిత మెఱుఁగం దలంపు గలఁడేనియు మేధ యొకింత లేనియీ
క్షితిజనుఁ డింద్రియంబులను జిక్కఁగఁ బట్టఁగ లేమి ధర్మసం
గతి దెలియంగ లేఁ డటులు కన్గొన మేధ గలాఁడ యయ్యు నీ
క్షితి వినయంబు లేనతఁడు చేకొనఁ జాలఁడు ధర్మమార్గమున్. 73

సీ. చిరకాలము జదువు సేవించియును బుధవరుల సూపరనంబు గరిఁచె ఓలే
దగ్రహింపఁగ లేదు ధర్మము ప్రాజ్ఞు డుపాసించి పండితపరిచయమున
నింతలోఁ బడయు జిహ్మక సూపరనమును, బలె ధర్మగతి యెల్ల వసుధయుఁను
నియతేంద్రియుం డయి నెఱిమీఱి శుశ్రూషు, వైనమేధావి సర్వాగమములఁ

తే. దెలిసిగ్రాహ్యార్థములనెప్పుతొలఁగఁ ద్రోయఁ, డనయుఁడవమానియుమఁత్మ్యుఁడైనవాఁడు
తనకుఁ గళ్యాణ మగుదిట్టమును ద్యజించి, పాపకర్మము లొనరింపఁ బాలుపడును.

ఆ. నాఢ్యవంతుఁ డైననరుని సుహృజ్జనుల్, పాకశాసనుండి పాయుఁ గరపు
చుంద్ర దానిలక్ష్మి నొందు వాఁ డొ నరు, ననఁగు లక్ష్మి నొందనట్టివాఁడు. 75

చ. బహువిధవాక్యసంగతులఁ బ్రజ్ఞ గలట్టిరి దిద్దనేర్తు రా
సుహృదులు చెప్పినట్లు విని సూన్యత మెంచుచు దుష్టకార్యముల్
విహితము లంచు నెంచక భువిం దమప్రాజ్ఞత సెల్ల సత్పథ
ప్రహితులు గాఁగ మాఱుదురు వారికి విద్యుతి గల్గ దెప్పుడున్. 76

వ. లోకప్రవృత్తి యిట్టియది కావున. 77

శా. నిశ్చించవ్యము గల్గి నాపలుకలన్ నీచిత్తము స్నీన యీ
దుశ్చారిత్రమునుండి మళ్ళికొనుఁరీతు లొవ్వందఁగాఁ జేసి ప్రా
యశ్చిత్తంబు దలంతువేఁ గొనెదు కళ్యాణంబు లి ట్లైన-చో
బశ్చాత్తాపము నొందఁ బోవు వెనుకన్ బాహాబలభ్రాజితా. 78

సీ. వినుము నిద్రితులను విగతాయుధులను వీ, తరథాశ్వులను భీతిఁ దరలువారి
విరిసినతలవారి శరణన్న వారిని, జంపరా దని ధర్మశాస్త్ర మెసగుఁ
బాంచాలు రిపుదు విశ్వస్తులై కవచాయు, ధమ్ములు విడిచి నిద్రావశమున
నోడ లెఱుంగక చచ్చి పడియున్నవారు నా, నుఁదు నిట్టియవస్థ నున్నవారిఁ
తే. బట్టి వధియించుదుర్మతి పాపరహిత, మై యగాధమై ఘోరము నైననిక
నీరధిం గూలి మునుఁగుట నిక్కువంబు, నిఖిలధర్మార్థవిదుఁడవు నీ వెఱుఁగవె. 79

వ. అశ్వత్థామ! శస్త్రాస్త్రవిదులలోన శ్రేష్ఠుఁడ వని వేరు వడసితి వింతకు ము న్నెన్నఁడు
నే నింతపాపమును జేసి యెఱుంగవు ధర్మజ్ఞప్రవరుఁడ వట్టిసీ వసంభావితరూపం
బైన దుష్కార్యం బాచరించితివ యేని మడుంగు మసి నంటిన ట్లగు సూర్యసం
కాశుండ వగునీవు సూర్యోదయం బగునంత సర్వభూతప్రకాశమానంబుగఁ బరా
క్రమించి శాత్రవుల నుక్కడంపు మనిన మామ కల్లుం డి ట్లనియె. 80

—అశ్వత్థామ కృపునిమాటలు నిరాకరించి కార్యోన్ముఖుం డగుట—

తే. నిజము నీచెప్పినది యెల్ల నే నొకింత, విన్నపము సేయవలసిన విధము కలదు
వినుము మాయెల్లరసమక్షమునన ధర్మ, సేతువునుమున్న ప్రాంచి రా చెనఁటులెకద.

సీ. సన్యస్తశస్త్రి నాజనకునిఁ బాంచాల, కులపాంసనుఁడు గోసె గురువు నాక
రథచక్ర మిలఁ గ్రుంగి రమణ చెడిన నెత్తు, నపుడు కర్ణునిఁ గూల్చె నర్జునుండు
విముఖుఁడై శస్త్రము విడిచిన భీష్మ శిఖండి ము న్నిడుకొని చెండె నరుఁడు
వలదు త ప్పనుచుండఁ బ్రాయోపవిష్ట భూ, రిశ్రవు సాత్యకి ద్రెవ్వనేసె
తే. ధర్మ మెన్నఁక భీముఁడు తనగదాభి, ఘాతమున సుయోధనుఁ గూల్చెనాతఁడిపుడు
తొడలు తెగిభూతలంబునఁబడి మహార్త, గుంపునివి నాదుకర్మముల్ గోయకున్నె.

క. ఇన్నివిధంబుల ధర్మము, భిన్నము గావించి నట్టిపితనుల వారిన్
మన్నింతు విట్టి నన్నున్, మన్నింపవు దూరఁ జొచ్చినాఁడవు తగునే. 83

శా. తండ్రిం జంపినవారి నెల్లరను నేధర్మంబునుం జూడ కే
వాండ్రుం గన్గొనకుండ సొప్పిరమున న్వాల్వెట్టి ఖడింతు నా
చేండ్రంబుం గనుపింతుఁ బుర్వ నయి యుర్వింబుట్టినం బుట్టుదన్
జీడ్రం బైన సహింతుఁ బూనిక నిఁకం జెల్లింప కుండం జుమీ. 84

ఆ. ఊరకుండ నిమిస మోప నే నింకిట, నిద్రవోవుచుండ నేర నిట్లు
వేగిరించుచున్ను వేఁడు నాఁగఁగ లేఁడు, మూఁడుజగములందుఁ బూరుషుఁడయి. 85

వ. అని పలికి సత్వరంబుగం దనతేరు పూన్పించి గురుపుత్రుండు ప్రాఙ్ముఖుం డయి నడు
వం జొచ్చుటయుఁ గృప కృతవర్మ లతనిం బిలిచి యి ట్లనిరి. 86

శా. ఏకార్థంబున నిట్లు వచ్చితిమి నీ వేలయ్య మ మ్మొక్కఁ డై
కాకుండ న్విడిపోవుచుఁటి కట దుఃఖం బైన నేమైన నా
నేకీభూతులమై గమింత మనుడున్ హెచ్చిల్లి ద్రోణాత్మజుం
డాకారంబును గొన్నక్రోధ మన డాయ న్వచ్చి తా నిట్లనున్. 87

మ. శతసాహస్రసపత్న యోధుల ననిం జక్కాడి న్యస్తాస్త్రుఁ డై
జతనుం జేయనినాఁగురూత్తముని ధృష్టద్యుమ్నుఁ డేరీతి నీ
ఖితిపైఁ గూల్చెనో నేను నాఖలమతిం జేకొంచు నారీతి నీ
ఖితిపైఁ గూల్చెద గొడ్డునుం బలె మహాసిం గోసి తత్కంఠమున్. 88

తే. పుణ్యలోకుఁబలం బొందఁ బోనిచాపు, వాసికిం జెల్లు సన్నద్ధవర్మ లాత్త
కార్ముకాధ్యాయుధుల రయి కదలి రండు, పత్తుఁడేనియు రథికుఁ డై పడిగనిపుడు. 89

వ. అని రభంబు దోలుకొని పాండవశిబిరాభిముఖుం డై చనియెఁ గృపకృతవర్మలును
వాని ననుసరించినంత నమ్మువ్వురును మూఁ డిగ్గులఁ దెఱుఁగున వెలుంగుచు నిద్రిత
జనంబైన శిబిరప్రదేశంబునకుం జని రంత గరసుతుం డాశారద్వతభోజుల నామం
త్రణంబు చేసి ద్వారంబు సొచ్చుటయు నచ్చట.

—ఆశ్వత్థామకు శివుఁడు భూరిరూపంబునం దోఁచుట—

సీ. జ్వాలమాలాకులాస్యంబు చంద్రార్కనే, త్రప్రకాశము రూక్షదేహ
మూర్ధ్వకై యాగ్ర చర్మాంతరీయమ్మును, గృష్ణాజినోత్తరీ యేడితంబు
దంష్ట్రాకరాళవక్త్రము నాగయజ్ఞోప, వీతాంగదము లోకభీతిదమ్మ
నానాప్రహరణోద్యతానూనభుజభూమి, తమ్మ నేత్రసహస్ర దర్శితమ్మ

తే. పర్వతోన్నత ముగ్రరూప ప్రభంబు, కోపపూర్ణ మత్యంతరూక్షణంబు
భూత మొక్కఁడు నగ్గురుపుత్రు నెదుటఁ, గానఁగా వచ్చె లోకభీకరము గాఁగ. 91

శా. ఆభూతోన్నతరూపవేషము లశేషవ్యంబుల్ వచింపంగ నె
తే భీమం బగుదానిఁ గాంచినను ధాత్రీధ్రంబులుం బ్రేల నె
నాభూతశ్రవణాక్షిపక్షముల నుగ్రాస్పృ ల్విజృంభించె నం
దాభీలంబుగ శంఖచక్రధరులయి రయ్యింతలో వేన వేల్. 92

వ. ఇ ట్లఖిలలోకభయంకరం బగునమ్మహాభూతంబు లోచనగోచరం బగుటయు నమ్మ
హీసురనందనుండు. 93

చ. వెఱ పొకయింతయే హృదయవీథిఁ దగుల్కొన నీక వీఁక మై
బిఱబిఱ శస్త్రవర్ష మొకపెట్టునఁ బెట్టుగ దానిపైఁ బడన్
దొఱఁగినఁ ద్రావె భూత మది దొడ్డశరంబుల నెల్లఁ బెద్దనో
రైఱచి యుదన్వదంబుసమితిం బడబానల మట్లు వ్రేల్మిడిన్. 94

చ. తనశరజాల మాలలి వితావితమై చనఁ జూచి ద్రోణనం
దనుఁడు రయంబునన్ శుచివిధంబున వెల్లెడుశక్తిఁ బూని హు
మ్మని నిగిడించె మంట లెగయం జని భూతము నంటినం
తన యది త్రెస్సెఁ గల్పదిననాథునిఁ దాఁకి మహోల్కకైవడిన్. 95

మ. గురుపుత్రుం డలుకన్ బిలాంతరగతక్రూరాహిచందంబునం
గరవాలం బొటనుండి తీసి వయివం గా నగ్గ భూతాంగిగ
హ్వారమందున్ నకులంబు రీతిఁ బడివ మ్మయ్యె మ్మహాశ్చర్యమున్
బరఁగం జేయుచు సంతలోనఁ గడుకోపం బెర్వడం ద్రొక్కియిన్. 96

క. తోమరవితతిం జక్ర, స్తోమంబును విసరివైవఁ దోడ్తో నవియున్
గోమఱి పోయిన నశ్వ, త్థామ కడుం గినిసి శౌర్యధైర్యము లెసఁగన్. 97

క. పురుహూతధ్వజనిభమై, వరదీప్తి న్వెలుఁగుగదను వడి గొని వైవన్
బరఁగించునంత భూతం, బరుదారఁగ దాని మ్రింగె నావనునోటన్. 98

ఉ. కైదువు లట్లు వ మ్మగుట గన్గొని యెద్దియుఁ జేయఁ జాలమిన్
మీఁదులు చూచువాఁ డగుచు మిక్కుటమైనజనార్దనాకృతుల్
రోదసి నిండియుండుట గురుప్రభపుండు భయాంతరంగుఁడై
వేదన కయ్యె మాతులుఁడు విన్పినవాక్యము సంస్మరించుచున్. 99

ఆ. సుహృదు లైనవార లహిత మైనను భర్త, మెఱుఁగఁ జేయనవ్య డెఱిఁగి యెఱిఁగి

తద్గతి స్మేలంగఁ దలపోయకుండున,న్నరుఁడు పరితపించు నన్నుఁ బోలి. 100

తే. శాస్త్రదృష్టము లగుధర్మసంగతుల న,తిక్రమించి యెవఁడు హింసఁ దివిరి చేయు
నతఁడు ధర్మ్యపథచ్యుతుం డై కుపథము,నందుఁ బ్రతిహతిఁ బొరసెడు నది నిజంబు.

తే. గోవు విప్రుని నృపతిని గురుని సఖుని, జడునిఁ దల్లినిఁ దండ్రినిఁ బడఁతి భీతు
నంధు నున్మత్తునిఁ బ్రమత్తు నల్పజీవి, నిద్రితునిఁ జంపరా దని నీతికలదు. 102

ఉ. మున్ను గురూపదిష్ట పయి పొల్చినధర్మ మతిక్రమించి నేఁ
దిన్నని గానిమార్గమునఁ దీఱినవాఁ డనయై మహోవిప
త్ఖిన్నుఁడ నైతి నిట్టియెడఁ గేవలపౌరుష మేమి యయ్యెడున్
సన్నుతమై జగంబున నెసంగెడు దైవమ యెన్నిభంగులన్. 103

క. నాదుర్విధాననసంగతి, నీదుర్దశ సంఘటిల్లె నిది యొకభూతం
బా దైవదండ మట్లగు, నేదారియుఁ దోఁపకుండె నిప్పుడు నాకున్. 104

చ. కలుషిత మైననామన మొకానొకధర్మము కానిదానికై
మెలఁగెను దత్ఫలం బగుచు మీఁదఁ బడెన్ భయ మిట్లు దైవమే
కలను దొలంగఁ జేయునది గా నిపు డయ్యె హితంబు గాదు నా
తలఁపున నియ్యెడ న్గిరిసుతాప్రియునే శరణంబు వేఁడెదన్. 105

చ. అతఁడు త్రిలోకరక్షకుఁ డనామయుఁ డజ్యుఁడు డీశ్వరుం డుమా
పతి గిరిశుండు రుద్రుఁడు కపర్ది హరుండు హరీంద్రవంద్యుఁ డం
చితవిభవాభిరాముఁ డగుచిన్మయమూర్తి దయార్ద్రచిత్తుఁ డై
ప్రతిభయ మైననాయెడరుఁ బాయఁగఁ జేసి శుభంబు గూర్చెడున్. 106

—అశ్వత్థామ భూతంబునకు భయ మంది శివుని శరణుఁ జొచ్చుట—

చ. అని కృతనిశ్చయుం డగుచు నగ్గురుపుత్రుఁడు తేరు డిగ్గి నె
మ్మనమున విశ్వభూపుని రమారమణీరమణేష్టమానసున్
మనసిజసంహరున్ హరు సమందగతిన్ స్మరియించి దేహ మ
ప్పన మొనరించువాఁ డగుచుఁ బ్రస్తుతులం బచరించె నెంచఁగన్. 107

ఆ. న న్ననుగ్రహించి నాకు శరణమయి, యిపుడు దొడరినట్టియీవిపత్స
ముద్రముం దరించి పోఁ జేయ హరుఁ డని,ద్రాణిమేఁ యజింపఁ దలఁచె నంత. 108

క. హరుఁ డాతనిన్యనసాయం, బరుదారఁగ నెఱిఁగి చేయు నది యెల్లమదిం
బరఁగఁ దలంచినమాత్ర్ర, వరకాంచనవేది దోచె వారలయెదుటన్. 109

ఏ. ఆమ్మహావేదియందు జాతవేదసుండు జ్వాలామాలాకులుఁ డై నేలయు నింగియు

దిక్కులు విదిక్కులును నిండి పెల్లుగుచుండ నందు దీప్తాశ్వనయనులు నసేకపాదశి
రోభుజులును రత్నచిత్రాంగదధరులును ద్విపశైలప్రతీకాశులును శ్వవరాహోష్ట్రి
రూపులును హయగోమాయుగోముఖులును ఋక్షమార్జారవదనులును వ్యాఘ్రర్క్ష
పిముఖులును దార్వాఘాటముఖులును మహామకరతిమివక్త్రులును నహస్రాక్షులును
బ్రదీప్తనేత్రజిహ్వాలును జ్వాలాకర్ణులును జ్వాలాకేశులును జ్వలద్రోమచతుర్భుజు
లును శంఖమాలాపరికర్ణులును శంఖధ్వనిసమస్వనులును జటాధరులును బంచశిఖు
లును ముండులును గృధ్రోదరులును జతుర్దంష్ట్రిలును జతుర్జిహ్వాలును గుంచితమూ
ర్ధభుజులును శతఘ్నీవజ్రహస్తులును భుశుండీపాశహస్తులును ధ్వజపతాకఘంటాపర
శ్వధులును సర్పోచ్ఛ్రితకిరీటులును సర్వాంగదధరులును జిత్రాభరణధారులును లో
నగువారు వేనవేలు పార్షదు లావిర్భవించి యాదుచుం బొదుచు వివిధవాద్యత్ర ము
లు మొఱయించుచు నెగురుచు దుముకుచు నుఱుకుచు నార్చుచు బొబ్బలి డుచు
శూలపట్టసపాణులు నానావిరాగవననులు శత్రుభీకరులునై దర్శనమాత్రమున నెల్లర
నొల్లఁబోఁ జేయఁ జాలినపరాక్రమంబున నశ్వత్థామ నరికట్టి తన్మాహాత్మ్యజిజ్ఞాసు
వులును సౌప్తికదీక్షితులునై దర్శనమాత్రఁ దైలోక్యంబునకు భయంబుపుట్టించు
బెట్టిదంపుచెయ్యాలం జూపట్టుటయు నమ్మహారథోత్తముండు. 110

—అశ్వత్థామకు శివుఁడు ప్రత్యక్షమై ఖడ్గం బొసంగుట—

మ. తనకుం జుట్టును ముట్టి బిట్టఱుచుచుం దైలోక్యము న్నుట్టనో
పినయట్లుండినవారి నారసి మదిఁ బీ తింతయుం గాన కా
ధనురాచార్యవరాత్మజన్ముఁడు రథస్థుం బైనకోదండముం
గొని మూర్వీనినదం బొనర్చుచు లసద్గోధాంగులిత్రాణుఁడై. 111

చ. శితశరముల్ పవిత్రములు చేతిధనుర్వరముల్ సమిత్తు లు
న్నత మగువేదికాగ్నిసవనప్రధికాగ్ని యటంచు నెంచి న
న్నుతమతి సౌమ్యమంత్రమున నోఁచి శరీరము వేల్చువాఁడ యై
శితిగళునిం దలంచి కలశీసుతసూతి నయంబుపెంపునన్. 112

తే. వేల్తు నియ్యలంబున విశ్వనాథ, యాంగిరసవంశసంభవ మైనయీశ
రీరమును నీవు బలిగాఁ బరిగ్రహింపుమాపదబ్ధి మునింగి నే నయితి నిట్లు. 113

క. భూతములు నీదులోనన, భూతంబులలోన నీవు పొలుపొందుదు వో
భూతేశ ! పావిర్భూతుఁడ, నైతి న్ననుఁ గొనుము పగఱ నడఁగించుమతిన్. 114

క. అనుచు నిజాత్మత్యాగం, బొనరించి గురుప్రభూతుఁ డూర్ధ్వభుజుం డై

కనదనలనమృద్ధం బగు;ఘనవేదికమీాది కుటికి గడుధైర్యమునన్. 115

వ. ఇ ట్లటికి జ్వాలాజాలమధ్యంబున నధిష్ఠించి నిశ్చేష్టుండై కూరుచుండి కొండొక కసు గందకుండినంతఁ గొంతలో నంతకాంతకుం డావిర్భవించి నవ్వుచు నతని కి ట్లనియె.

సీ. వత్స ! ద్రోణాత్మజ ! వర మొసంగెద సత్య,శౌచాద్యవత్యాగజపతపములు
తొంతి మత్యాదుల సతతంబు నీవు న,న్నా రాధనము చేసినట్టివాఁడ
వాకృష్ణుఁడును నన్ను ననిశ మారాధించు,నతనికన్న నాకు ప్రీతితలమున
నిష్టతముఁడు లేమియే నిక్కువము దాన, గలనఁ బొంచాలురఁ గాచినాఁడఁ

తే. గృష్ణనన్నాన మొంతయుఁ గృతమ యయ్యెఁ,జెల్లెఁ బొంచాలురకుఁ గాల మెల్ల నింక
నీవు నెఱవేర్చుకొనలెన్ను నీదుకోర్కి,యని మహోగ్రుడ్డ మొక్కఁ డాతని కొసంగి.

వ. మహాదేవుం డంతర్ధానుండై తనతేజం బతనిదేహంబునం జొనుపుటయు నతండత్యం తతేజోవంతుండై వెలుంగుచు భూతాపహృతాస్త్రశస్త్రంబులు స్యందనంబునం గాం చి యానందించుచు గృపాణపాణియై పాండవశిబిరంబులోనికిం గండుమిగిలి పోవుచు న్నం గని భూతగణం బతనివెన్నంటి పోయి నలుగడ నాక్రమించె ననిన ధృతరా ష్ట్రుండు సంజయుదిక్కు మొగంబై. 118

చ. అపు డటు దీప్తిమంతుఁ డగునగ్గురునందనుఁ డట్లు పోవ నా
కృపకృతవర్మ లిర్వురు నొకించుక ధైర్యము గల్గి యుండి రో
కృపణులయట్లు పాఱవిచికిత్స యెఱుంగక సాధ్వసంబునఁ
వ్యపగతచిత్తులై మరలి నట్టిర యైరొ యెఱుంగఁ జెప్పుమా. 119

క. కావలివా ర్వారింపం, గా వారలు మగుడ కరిగి కొంతేయులసై
న్యావలియెల్లఁ దెగ నని, గావించిరొ లేక తెగిరొ కొంతేయులచేఁ. 120

వ. తత్పరికారంబు సవిస్తరంబుగ నెఱింగింపు మనిన సంజయుండు ధృతరాష్ట్రునిదెస మొగంబై గురుపుత్రుం డట్లు శిబిరంబు సొచ్చి పోవుచుం గృతప్రయత్నులై తనతో డం గూడ రా నున్న కృపకృతవర్మలం గాంచి సంతసించుచు. 112

—అశ్వత్థామ కృపకృతవర్మలతో శిబిరంబులం బ్రవేశించుట—

ఉ. చాలినవారు మీరలు రసం గల తూణీరయుగోటి నెల్ల ను
న్మూలముగా నొనర్పుటకుఁ బూరుషసింహములార యిప్డు ని
ద్రాలసు లైనకొండఱ ఘరాసనముం బొనరించి ఘుచ్చఁ గాఁ
జాల రటంచు నే రనఁగఁ జాలుము రీఫరణీతలంబునన్. 122

తే. వలదు లోనికి రా మీరు ద్వారదేశ,మందయుండుఁడు శిబిరంబులందు నే నొ

కరుఁడ చని యెల్లరం గూల్తుఁ గాలు నట్లు,చెదరి పాఱెము వారలఁ జొరుఁ డీకు.123

వ. ఇట్లు నా నిశ్చయం బనిచెప్పి వారి నొప్పించి యప్పరుషోక్తముం డద్వారంబున భయంబు దక్కి యొక్కరుఁడ లోనికిం జొచ్చి తద్వృత్తాంతం బంతయు నంతకుమున్న సవిస్తరంబుగ నెఱింగియున్నవాఁడ కావున నల్లనల్ల ధృష్టద్యుమ్నుని శిబిరంబునకుం జని. 124

—అశ్వత్థామ ధృష్టద్యుమ్నుం జంపుట.—

క. పగలింటి సంగరంబునఁ,బగఱకు వెన్నిక పెనఁగి బహుళశ్రాంతుల్
మొగిఁ బర్వ నొడ లెఱుంగక,జగతిం బడి పరిజనంబు పరిపరిఁ గూర్కిన్. 125

వ. అట్లున్న ధృష్టద్యుమ్ననికేతనంబున నల్లనం బ్రవేశించి యా దొక్కమోట. 126

చ. పగడంపుఁగోళ్లు హొందభుకుషట్టెలు దట్టపుమేలుకట్లు మేల్
తగటు నిగారంపుదెర తలాడలు పట్టమెఱుంగుకుళ్లనం
దగునునుపాన్పునుం గలిగి నవ్వగపందిరిపట్టెమంచమం
దగురుసుధూపముల్ చెనల కంటఁగ నిద్రిసుఁ డైనపార్షతున్. 127

తే. ఊఁటఁ జొంది తొమ్మునై నునిచి కేలు,గుబ్బ వెట్టుచు సుఖ మెంచుకొనుచు మేను
మఱచి నిద్రించు ద్రుపదకుమారు వానిఁ,జూచి గుసగూతి కడగాఱఁ దాఁచి లేచె. 128

మత్త. కాలితాకున మేలుకాంచి మొగమ్ము నుల్ముచు లేచి పాం
చాలరాజతనూజఁ డాగుసనంభ్రమం దనచెంగట్ట
బోలఁ గన్గొని విక్రమింపఁగఁ బోవనంత రయంబునం
గేలుఁదోయి నతండు పార్షతు కేశ ముల్గొని క్రుచ్చఁడై. 129

చ. బలమున క్రిందికిం దిగిచి పాదతలంబున నేలఁ బెట్టి బి
ట్టలజడి పుట్టఁ గొట్టి యెడ లంతయు వింతగఁ బింకి పిండిగా
నులిమియు ముష్టిఘాతముల నొంచియుఁ గించనియట్లు పట్టి పెం
బూలయును నల్లయుం దొఱఁగి పోఁ బొడిచె న్వడిఁ గాలుసేతులన్. 130

తే. నిద్రచే వివశుం డయి నెఱి దొఱంగి, చేయునది లేక భయమున జెయ్వు దక్కి
యున్నపాంచాల్యశంఖమా దురమునందుఁ,ద్రొక్కి గ్రుద్దియురుద్దియుద్రోణసుతుఁడు.

వ. ఇట్లనేక ప్రకారంబులఁ బశువుం బట్టి నట్లు చిత్రవధంబు సేయుచున్నంతఁ గొంత వడి కెలుంగు వెడలించుకొనుచు జాలకూఁతకుండి యెట్టకేలకు నెట్టులో నోరుపెకలించుకొని ధృష్టద్యుమ్నుం డశ్వత్థామ కెఱుంగ వచ్చునట్లు వికృతస్వరంబున నిట్లనియె. 132

శా. ఆచార్యాత్మజ! యిట్లు చంపు టుచితంబా శస్త్రముం దాల్చి సం
కోచం బింతయు లేక శీఘ్రగతి నాకుం జావు రాఁ జేయు మే
నీచేత సుకృతంపులోకములు నిర్నిద్రప్రభావమ్మునన్
బ్రాచీనోత్తమమార్గగాములు బలెం బ్రాపింతు నొక్కింతలోన్. 133

వ. అనిన వానియవ్యక్తవచనంబుల కాగ్రహించుచు నశ్వత్థామ. 134

ఆ. కలుగ పూర్ధ్వలోకములు గురుఘాతికి, నీవు ఖలుఁడ విట్టినీకు శస్త్ర
మరణ మొప్ప దనుచు మాతంగమును సింగ,మట్లు ద్రుపదపుత్రు నాక్రమించి. 135

క. అతిమానుషవిక్రముఁడై, ధీతిసురుఁ డాద్రుపదసుతుని శితశస్త్రముగ
మృతినొందఁ జేయ నొల్లక, ప్రతిమర్మముఁ బొడిచి తన్ని వడి వధియించెన్. 136

ఆ. అట్లు తన్ని చంపునప్పు డాధ్వని కంతి,పురమువారు మఱియుఁ బరిజనులును
మేలుకాంచి కాంచి మిడికి రూరక పెను,భూతమో యటంచు భీతి వొడమ. 137

ఆ. సప్తతంతుఘనువుఁ జంపినవిధమున, ద్రుపదసుతునిఁ జంపి ద్రోణసుతుఁడు
వెడలి చప్పరంబు వడివడి రథమెక్కి, యరిగె నొండుకడకు నార్పు లెనఁగ. 138

ఉ. క్రూరత నట్లు పాండవులకు న్మొనకాఁ డగువానిఁ జంపి దు
ర్వారబలుండు ద్రౌణి శిబిరంబును వీడినయంతఁ గాంతలున్
ద్వారజనుల్ మహారవము పర్వఁగ నేడ్చిరి జేనిపోకకున్
జేకువ నున్న తోడ్లు విని చేరి యి దే మని పల్కఁ దల్కుచున్. 139

శా. ద్రౌణిం జూచినరాజపత్నులు భయభ్రాంతిన్ బ్రవర్తించుచున్
బ్రాణంబు ల్దెగినట్టిరై బెగడి దైన్యం బేర్పడం బూర్వగీ
ర్వాణుండో మనుజుండొ మే మెఱుఁగ మీరాజేంద్రునిం జంపి యీ
ద్రోణిం బోవుచునున్నవాఁ డడరె రథస్థుండై రయం బేర్పడన్. 140

—అశ్వత్థామ కరితురగాదులతో యూథాపన్యూత్తమోజసులం జంపుట.—

క. ఎయిదుండు పొదివి పోరుం, డయనమునకు నడ్డు దగులుఁ డనవుడు వారల్
రయమున ద్రౌణిం దలసడు,టయు నాతం డెల్లరం గడంక నెదిర్చెన్. 141

వ. శూరాగ్రేసరుం డగునతం డ ల్లెదిర్చి పేర్చి శస్త్రప్రహారంబుల నేర్చుచుం
గొంతటిలోన. 142

శా. రౌద్రాస్త్రం బరివోసి యేసి భుజవీర్యంబుం బ్రదర్శించుచున్
రుద్రుం డాప్రళయంబునం బలెఁ దగెన్ రూపింపనై యప్పు డ
ట్లుద్రస్రాభవ మేర్పడం గవిసి కొంచున్ వారి నెల్లప్పుడున్

నిద్రం బాయనియట్లు చేసె నది నిర్నిద్ర ప్రభావంబునన్. 143

వ. అట్లప్పాండుసుల నెల్లం బరిమార్చి యుత్తమరాజసునివిడిదకుం జని శయనతలంబున సుఖసుప్తుం డై యున్నవాని నరసి ధృష్టద్యుమ్ను నిం జంపి నట్లురంబునను గంఠం బునను గాలు వెట్టి మెట్టి పట్టిపడం గొట్టి చంపుటయునయ్యలికిడిం జేసి చెంతఁ జప్ప రంబునశయనించి నిద్రించి యున్నయుధామన్యుండు లేచి రాజసుండు వచ్చి తనయ న్నంబారిపుచ్చె నని నిశ్చయించి. 144

సీ. గద యెత్తి గురుపుత్రు హృదయంబుపైఁ బడ, బిట్టేయుటయు నాతఁ డట్టె యెగిచి
తప్పించుకొని వాని నప్పుడ వడిఁ బట్టి, ధరణిపైఁ బెట్టి పాదముల మెట్టి
భ్రాతలం జంపినపగిదిని బశుమార, ణప్రకారంబున నలిపి చంపి
యటఁ జని యచ్చోటచ్చోట నిద్రవోయెడు, వీరశేఖరుల మహారథులను

తే. దెలిసి నవమున శమిత పసులనుబోలె, నిశితనిస్త్రింశమునఁ జెండి నిఖిలమార్గ
ములను దిరుగుచు నెల్లరఁ బిలుకుమార్చి, మరలి మధ్యమ మైనగుల్మమునకేగి. 145

మ. అవలం జేరఁగఁ బెట్టి కైదువులు నిద్రాధీనులై యున్న భూ
ధవులం బట్టి వధించి పట్టెమున నేతన్మాత్ర దత్తల్పదే
శవసద్యోధుల సాధులఁ మదగజాశ్వవ్రాతముం గూల్చి పె
ల్చు విహారం బొనరించె మించి లయకాలప్రాప్తకాలుం డనఁ. 146

క. త్రిప్పచు నిస్త్రింశమునం, దెప్పన నటుకుచును గంఠదేశము లాతం
డప్పుడు సర్వాంగంబులఁ, గప్పిన రక్తమున భయదగతి గన్పట్టఁ. 147

అశ్వత్థామ ద్రౌపదీపుత్రులం జంపుట.

వ. ఇట్లు రక్తసిక్తాంగుం డగుటంజేసి పరమభీషణామానుషాకారంబు దాల్చి యున్న భారద్వాజుం జూచియు నతండు గజఘటాదులం దెగనేయునెడం బుట్టిన దారుణారవంబు వినియు విహ్వలించి శిబిరంబులం గలవా రెల్లరునొండొరులం జూ చుకొనుచు నతండు రాజసుండు కాని నరుండు కా డని తలంచుచుఁ బెంపారుసా ధ్వసంబునం జలించుచుఁ గన్నులు మూసికొని వానిబొఱిం బడి మడియుచుండిట్లు సోమకుల నెల్లఁ దెగ్గి నేయుచున్నంత మేలుకాంచి ద్రౌపదేయులును శిఖండిప్ర భృతులును ప్రభద్రకులును ధృష్టద్యుమ్నాదులపథంబు విని క్రోధతామ్రాక్షులై తక్షణంబ ధనురాదిసాధనంబులు గ్రహించి ధనురాచార్యనందనుంజుట్టుముట్టి తెట్టలు గట్టు నల్లు శరపరంపరలం గొట్టి బిట్టార్చుటయు నాజగజెట్టి కట్టల్క- సింహనాదం బు గావించి రథావరోహణంబు చేసి వాలునుం బలుకయుం గొని ద్రౌపదీపుత్రుల సవిధంబునకుం బఱతెంచి. 148

సీ. కుంతీదేశంబునందుఁ గ్రూరఖడ్గంబునఁ, బ్రతివింధ్యుఁ జెగ నేసి మృతునిఁ జేసెఁ
జేసిన సుతసోముఁ డీసునఁ బ్రాసంబు, పఱపియు నసిఁ బూని యతిమె ద్రాణి
ద్రాణియు నయ్యసిపాణిఁ దునుఁగఁ జేసి, పట్టెఁబునం బార్శ్వభాగ మేసె
నేసిన సంఛిన్నహృదయుఁడై భీమసే,నసుతుండు హాతుఁ డయి వసుధ వ్రా లె

తే. వ్రాలినఁ శతానికుఁడు రథము చక్ర,మెత్తి గురుసూతి ఱొమ్మున మొత్తుటయు న
తఁడు గనలి వాని బిట్టేసి పుడమిఁ ద్రోచి, తలయు నట్టయు వేఱుగాఁ దఱిగి వైచె.

మ. శ్రుతకీర్తుం డళు డీరసంబున వడిఁ ద్రోణాయనిం దాఁకి త
న్నతిభీభూన్వితసవ్యబాహువు గుదెన్ నొప్పించినం గోపఘూ
ర్ణితనేత్రుం డయి వాని మో మతఁ డసిం ద్రెక్కోలుగాఁ జెక్కి వై
కృతునిం జేసి ధరిత్రిపైఁ బడ నొనర్చెం బేర్చి పెల్లార్చుచున్. 150

ఉ. అయ్యలి వాలుకించి విజయాత్మజుఁ డాశ్రుతకీర్తి లేచి లో
గ్రయ్యనికిక్క తక్కఁ గడుఁ గ్రూరశరంబుల ద్రోణి నేయుఁడఁ
జయ్యన వానినిం బలుక జర్జరితంబులుగా నొనర్చి తా
నయ్యసి వానిమస్త మిల నాడెడుదానిగఁ జేసె నిసువన్. 151

వ. ఇట్లు ద్రౌపదేయుల నేవురం బంచత్వంబు నొందించినంత శిఖండిప్రభద్రకసమేతుండై
యశ్వత్థామం బొదివి నానాప్రహరణంబులం బ్రహరించి. 152

అశ్వత్థామ శిఖండిప్రభృతిపాంచాలరంబొదివి చంపుట.

తే. భ్రుకుటితలమున నొకశిలీముఖము గ్రుచ్చి, హెచ్చి యార్చిననాగ్రహంబెసకమెసఁగ
ద్రోణనందనుఁ డాతని దొడ్డమేను, రెండుతుండెంబులై పడ గండరించె. 153

ఉ. శాంతసవాంతకుం దునిమి చాపగురుప్రభవుం డొకింతయే
శాంతి వహింప కిట్టు నటు చంక్రమణం బొనరించుచున్ భయ
స్వాంతులు గాన నల్గడలు వాఁకుప్రభద్రకులన్ విరాటసై
న్యాంతరవర్తులన్ ద్రుపదుననన్వయజాతులఁ ద్రుంచె నెల్లరన్. 154

వ. ఇవ్విధంబునఁ బాండుపాంచాలప్రభద్రకసైన్యంబులం గలవారి నెల్ల నసి మార్గవిశా
రదుం డేవి యేఱి చంపుచుండె నట్టియెడ హతశేషు లగువా రంతకుమున్న ప్రథ
నాగంధ ము మొదలు ప్రతిదినంబును నిద్రాసమయంబున రక్తాస్యయు రక్తనయన
యు రక్తమాల్యానులేపనయు రక్తాంబరధరయు నీలవర్ణయుఁ బాశహస్తయు నగు
నొక్కకుటుంబిని కాళరాత్రి తెఱంగున ఘోరాకారయై పాడుచు నాడుచు నిరా
యుధులు : ద్రితులు నగు యోధులను మహాశ్వకుంజరాదులఁ బశింబులం బట్టి

కొట్టి కట్టి గురునందనునిచెంతకుం గొనిపోవునట్లు నతండు వారి నెల్లఁ జంపునట్లు
ను స్వప్నంబు గాంచుచున్నవారు గావున నత్తెఱం గంతయు నంతరంగంబుల స్మ
రించుకొనుచు నిద్యది స్వప్నఫలం బని నిశ్చయించుకొనుచు శిబిరంబునం గలవార
లెల్ల దైవోపహతులు గావున నుడివోనిబీరంబునంజేసి యశ్వత్థామ నెదిరించుటయు
నయ్యుద్ధదుర్మదుండు కొందఱిపాదంబులు దునిమియుఁ గొందఱికరంబులు నఱికియుఁ
గొందఱిజఘనంబులు ద్రుంచియు గొందఱిడొక్కలు ముక్కలు చేసియుఁ గొందఱి
పక్కలు వ్రక్కలించియుఁ గొందఱిశిరంబులు దటిగియు నిట్లు గజాశ్వాదులతో
నందఱఁ జిందువందు సేయుచున్నంత నిది యేమి యిఁక దైవ్వఁ డియ్యది యేమి
శబ్దం బేటి కిట్లు సేయుచున్నవాఁ డితండు కాలాంతకయముండో యని యాక్రోశిం
చువారును శస్త్రాస్త్రంబులు దాల్పకయ నిద్రాపరవశత్వంబున యుద్ధసన్నద్ధు లగు
వారును భయంబు పొరుపునఁ గర్తవ్యం బెఱుంగక నష్టసంజ్ఞలై కరంబుల మోరువు
లం బట్టికొని వెల్లఁబోవ్రుచు బ్రమ్మఱించువారును దూరదూరంబున నుండియు మీఁ
ది కెగిరి పడ నుంకించువారును నోడ లెఱుంగక యసంబద్ధముగ నేమేని పలుకువా
రును గేశపాశంబులు వీడ వసనంబు లెఱుంగ కస్త్రంబులు జార నోడి పాఱువారు
ను మోహావశంబునం జేసి తమ్ముఁ దా మెఱుంగక భ్రమయువారును వికృతంబుగ
నార్చువారును నై యోధులను బంధనంబులు త్రెంచుకొని మూత్రపురీషంబులు వి
డుచుచుఁ బెల్లఱచుచు నిట్టునట్టునట్టుఱవం బాఱుకరితురంగాదులను బూడివి పోనీక వీక
మెయిం దునుముచు భూతప్రేతపిశాచగణంబులకుఁ గరంబు తృప్తి గావించుచుండె
నట్టియెడఁ బెఱిచి పఱచుప్రాణికోటులఁ బాదఘట్టనంబునఁ బుట్టినపరాగంబు భూ
మ్యాకాశంబు లాక్రమించి చీఁకటుల నినుమడింపఁ జేయుటయు శిబిరంబులం గల
జనంబులు పితృభ్రాతృపుత్రాదుల నెఱుంగక తమ్ముం దా మెఱుంగక కాలప్రబోధితులై కూ
ల్చుకొనుచుండఁ గొందఱు హా తాత పుత్రా యని గోత్రనామంబు లుచ్చరించు
కొనుచు హాహాకారంబు చేయుచు ద్వారంబులఁ గుల్మంబులం బాసి యిట్టునట్టుం
బాఱుచుండ గురుపుత్రుండు వారి నారసి వారించి పోరి ప్రాణంబులు వీయుచుండె
నిట్లు భీకరప్రకారంబునఁగోలుమనంగినవానిబాఱిఁ బడకెట్టలో దప్పించుకొని జీవితా
శం బడి శిబిరద్వారంబు చేరినవారిం గృపకృతవర్మ లడ్డగించి ముక్తకేశలుం గృతాం
జలులై శరణంబు వేఁడినను ద్రోణపుత్రప్రియం బభిలషించి పోనీక పొదిగి వధించు
చుండి రిట్లు మువ్వురును మూఁడగ్గు లట్లు వినాశనంబు నొందించినంత నెమ్మఁ
జ్ఞాచిన్నకబంధంబులును మునిగినశిరంబులును దెగినకరంబులును విఱిగినకాళ్లును

ముక్క-లైనడొక్క-లును బూడి యైనతోడలును గజగాత్రఖండంబులును దురంగాంగ
శకలంబులును విశీర్ణాయుధంబులును గలుగ నప్పాండవశిబిరంబు ఘోరదర్శనం
బయ్యె నయ్యెడ. 155

సీ. హతశేషు లగువార లార్తస్వరంబున, నేడ్చుచు నిది ఘోరమిట్లు తగునె
పార్థులు సన్నిధిం బరఁగనియప్పు డీ, క్రూరుఁ డిట్టులు చేయఁగూడఁ గాని
కృష్ణసహాయుఁ డాజిష్ణుఁ డుండినచోట, యాతురత్రోగణ మైన నగునె
పరమధార్మికుఁ డైనపార్థుండు సుప్తుని, న్యస్తశస్త్రుఁ బ్రమత్తు నర్థిజనుని
ఆ. ముక్తకేశుఁ గేలుమోడ్చిన వానిని, బాఱుఁ బోతుఁ జంపఁ బాలుపడునె
యనుచుఁ బలుకుచుండు నాక్రందమున నెల్ల, వారిఁబట్టి తునిమె బాడబుండు. 156

ఆ. నెత్రు వఱ్ఱువాఱ నెగసిన పెందూళ్ళి, నడఁచె నట్లు గురునికొడుకు రెండు
జాలలోన శిబిరపాళియంతయుఁ బీన్గు, పెంటఁ గా నొనర్చెఁ బృథివిసురుఁడు. 157

వ. ఆసమయంబున. 158

శా. భూతప్రేతపిశాచసంఘములు సంపూర్ణానుమోదంబునఁ
బ్రీతిం జేసి సపుత్రమిత్రకముగా విచ్చేసి యచ్చోటికిఁ
మాతంగాదుల నెత్తురాని వసతో మాంసంబు భక్షించి ప్ర
ఖ్యాతాఖ్యుం డగుద్రోణనందనుని కార్యం బెంచె నో నం చెదఁ. 159

మత్త· శైలదంతులు దీర్ఘశంఖులు శంకుకర్ణులు పింగళుల్
నీలకంఠులు భీమనాస్యులు నిత్యభైరవనిస్వనుల్
జాలపాదులు పంచవాదులు సర్వజిహ్వులు రాక్షసుల్
గ్రోలి రాశిరాంతరంబునఁ గ్రొత్త నెత్తురు మొత్తముల్. 160

క. ఇది యీ నిది మే లిదివర, మిది రుచ్యం బనవచించు చెంతయుఁ బ్రీతిం
గదిరినమదుల న్నంజుడు, కొదుగక తిని నల్ల ద్రావికొని రట సోకుల్. 161

వ. ఇట్లు క్రవ్యాదగుణంబులు మేదోమాంసమజ్జాస్థివసారక్తాదులం దృప్తిఁ జెంది
మత్తిల్లి పరమహర్షంబున నృత్యంబు సేయుచుండ నంతసించుచు నాచార్యనంద
నుండు గల్పాంతంబున లోకంబు లెల్లం గాల్చి చల్లారిన ధనంజయుని చందంబున
శిబిరంబు నిరవశేషంబు గావించి శమియించి రక్తసిక్తం బయినతనకృపాణంబు
నెత్తుటం జొత్తిల్లిన తనకరంబుతో నేకీభూతం బయిన చందంబునం బొందుపడ
నిద్రఁజేసి ప్రవేశమందుం బోలె నిశ్శబ్దం బైనపాండవశిబిరంబు
భూతసమయంబు నిర్గమించి ద్వారదేశంబున నున్న భోజగౌతములం గలిసికొని

హర్షించుచుఁ బాంచాలసృంజయాదులు నెల్లం బొలివుచ్చుట లో వగు తన విక్రమ క్రమం బంతయుం దెలియఁ జెప్పినవారు హర్షించుచు వానికిం బ్రియంబుగా భుజా స్ఫాలనసింహనాదంబులు గావించి రని సంజయుండు ధృతరాష్ట్రుం గాంచి యెండియు.

సీ. అట నిద్రితు లైన యాపోమకాదుల, కా రాత్రి దారుణ మయ్యె నట్లు
మహితవిక్రమమున మనవారి నెల్లరఁ, దెగటార్చి నట్టియాధీరవరులు
నేమఱిపాటున నిట్టులుండినదానఁ, దెగటారిపోనైరి పగఱవలన
నేమందు లోకమం దెవ్వారికిని గాల, పర్యాయమును దాట వలనుగాదు

తే. అనిన ధృతరాష్ట్రుఁడనుసంజయాతోలుతనఁ,గురుసుతుఁడునామపుత్రునకుఁ జయంబు
కోరి యిట్లేటికిం జేయ కూరకుండె, నిపుడు చేయఁ గతం బెద్ది యెఱుఁగఁ జెపుమ.

మ. అనినఁ సంజయుఁ డిట్లను న్నురుసుతుం డప్పార్థభీతిం బూన
ర్పన సంకల్పము నేయఁ డెప్పు డచటఁ వారున్ హృషీకేశుఁడుఁ
శినివర్యుండును లేనికాల మనుచు స్వీకించి తా నిద్దాన
ర్చెను గర్జం బిటు తత్సమక్షమున నాజిష్ణుండు నేఁ జాలుఁ జే. 164

—అశ్వత్థామ కృపకృతవర్మలం గూడి దుర్యోధనుని కడకు వచ్చుట.—

వ. ఆకర్ణింపు మిట్లు నిద్రితు లయినవారిం జుపి వచ్చిన గురునందనుం గృపకృతవర్మ లానందంబునంగ్రుచ్చి గాఁగిలించుకొని మెచ్చుకొనుచున్నంత నతండు సంతసించుచు ద్రౌపదేయాదులును బాంచాలసోమకాదులునుం దెగిరి మనము కృతకృత్యుల మైతి మి మనపుణ్యంబున దుర్యోధనుండు సజీవుండై యుండె నేని వాని కిత్తెఱం గెఱిఁగిం పవలయుం దడయక పోవుదము లెం డనిన వారు నిది లెస్సమాటయట్లుచేయుద మని రథంబు లధిష్ఠించి యచ్చోట నదలి దుర్యోధనుండు పడియున్న చోటునకుం జని యచ్చట. 165

సీ. భగ్నవక్షుం డయి పడి భూతలంబున, నొంటూర్పునంజాక యున్న వాని
నోట ముక్కులనెత్ర మాటికిం గ్రక్కుచు, వేదనాభరమున వేగువాని
భక్షణాసక్త శ్వాపదముఖసత్వముల్, మూఁగిన నెట్టకే నాఁగువాని
రుధిరపంకంబున విధివశంబున బ్రుంగి, విగతచేష్టుం డయి వగచువాని

తే. నందడించెడునార్తమై సంతతంబు, మూల్గుచుండెడు వాని వాపోవువానిఁ
గారవేశ్వరుఁ గాంచి రాభూపిభుజులు, మువ్వురుం దవ్వు దవ్వులఁ బోవుచుండి.

వ. ఇట్లు కాంచిరయంబున రథావగోహణంబు గావించి వచ్చి వానిం బరివారించి వేదీ మధ్యంబునఁ ద్రేతాగ్నులు నాఁ గూరుచుండి నిట్టూర్పు నిగిడించి దుఃఖించుచు

నన్నరనాథముఖనిస్సరం బైన రుధిరంబు హస్తతలంబులం దుడుచుచున్నంతఁగొంత
వడికిఁ గృపాచార్యుండు. 167

మ. అకటా దైవము చేయలేనిపని లే దావంతయుం గాని యే
రీక దానిఁ గడవంగ నీఁదఁ గలవా రేకాదశాక్షౌహిణీ
ప్రకటప్రాభవుఁ డీసుయోధనుఁ డనిం బ్రాణంబులం బాయనై
సకలాంగంబులు రక్తసిక్తములు గా శ్మ్మాండలిం గూలునే. 168

ఉ. కాంచితి రయ్య కాంచనవికస్వరవర్ణుఁడు వీని చెంగటఁ
గాంచనభూషితం బగుచుఁ గ్రాలెఁబనిగ్గద స్వఃప్రయాణమం
దెంచఁగ వెంటనంటి చన నిచ్చ పొనర్చి చితాగ్నిఁగాయ మ
ర్పించఁగ నున్నభ ర్యసరివిం గనుపట్టెడు నిట్టిపట్టునన్. 169

సీ. మూర్ధాభిషిక్తుల మొదటిలెక్కకు వచ్చుప్రభువు భూతిం బ్రుంగి పడునె యిట్లు
పగతుఱుం బరిమార్చుమగఁటిమి గలతోడు, పగవారిచే నిట్లు బడలువడునె
భూపాలవృతుఁ డయి మ్రొక్కుఁ లందుఁవిభుండు, క్రవ్యాదవృతుఁడయికానఁబడునె
ద్విజసేవితుం డయి విత్త మిచ్చెడుదొర, యప్రపసేవితుం డగునె నేఁడు

ఆ. కష్ట మింతకంటెఁ గలదె వేఱొక్కఁడు, దైవసంఘటనము దాఁట వశమె
యెంతవారి కైన నిక్కొరవేంద్రుని,మాట దడవ నేల మనకు నిపుము. 170

వ. అని పలవించుచున్నంత నశ్వత్థామ దుర్యోధనుం జూచి. 171

—అశ్వత్థామ దుర్యోధనునితో సంభాషించుట—

మ. అయయో నిన్ను ధనుర్ధరప్రవరులం దాద్యుండు సంకర్షణ
ప్రియశిష్యుండు ధనేశ్వరోపముఁడు దోర్వీర్యంబునం బోఁగు నం
చు యథార్థస్తుతు లాచరింత్రు బుధు లీక్షోణీస్థలంబందు నీ
యయమే వ్రేఁగెడు నిట్టినీ వరులకుం బ్రాణంబు లర్పించితే. 172

క. బలవంతుఁడ వగునీయెడ, నలభీముఁడు వివర మరసినట్టిఁడ యగుచున్
బొలియించె ననఁగఁ గాలమ, బలవత్తర మనుచుఁ దెలియ వలసినదయ్యెన్. 173

సీ. ధర్మజ్ఞుఁ డగుని న్నధర్మమ్మునం జంపెఁ, బాపుఁడై తలఁ దన్ని పవనసుతుఁడు
దగ దని ధర్మనందనుఁడు కృష్ణార్జునులే, వారింప రైరి పాపమని యెఱిఁగి
వారు నిందాపాత్రు లైరి వంచనఁ జేసి, చంపినభీముని జగమ లిట్లు
నిట్టివో రారాజు నేము చంపితి మని, వా రెట్లు చెప్పుకో నేరుతు రొకో

తే. రామ్ము డెప్డు గదాయుద్ధభూమి నాదు,ఛాత్రుఁడు సుయోధనున కేఁడు చాలఁడనుచుఁ

జెప్ప నీవు కురుక్షేత్రసీమయందుఁ, గలనఁ దెగి తుత్తమ మైనగతికి నైతి. 174

శా. నీకై శోకము నొందఁగా వలదు గానీ నీదుమాతాపితల్
చీఁకుల్ వృద్ధులు పుత్రశోకకలితుల్ భిక్షించుచు న్వార లీ
లోకంబం జెటు జీవయాత్ర గడుపఁ లో నెంతురో యంచు నే
నేకాలంబును జింత నేయుదు మదిఁ హీనాతిహీనంబుగన్. 175

—అశ్వత్థామ దుర్యోధనుం గని పలవింపట—

తే. ధన్యుఁడవు నీవు ధర్మయుద్ధంబుచేసి, తెగితి కృష్ణాస్యనులు నిన్నుఁ బ్రేంచుపట్ల
నూరకుండుట నిందార్హ మైరి వారు, సిగ్గు లే కెట్లు జీవింతో క్షితితలమున. 176

మ. మతిఁ గాంక్షించినవెల్లఁ దీర్చి ప్రజలఁ మన్నించి రక్షించు భూ
పతితోఁ బోవఁగ లేక లేఁకుల గుచుం బ్రాణంబు లాశించునీ
కృతవర్మా గృపుని న్ననుం దెగడుదుం గీ డెంచి చీ యంచు నీ
క్షితి మామువ్వురికంటె లే రధము లోగీర్వాణరాడ్వీక్రమా. 177

తరువోజ. నాకు మాతండ్రి కీనామాతులునకు, నవరత్నఖచితముల్ నవ్యభూషలును
రాకేందుభవభవ్యహర్మ్యంబులుం ధనము, రాసు లొసంగి గౌరవబుద్ధిఁ గొలుతు
వీకరణిం బొల్చునే మెప్పు బంధుబృందంబుతోఁ బొంది యెల్లభోగములు
నైకొని యజ్ఞముల్ గావించి పేర్మిఁ, గాంచితి మెప్పుడుఁ ఘనతతో నొప్పి. 178

తే. ఇట్టిమే మిప్డు నినుఁ బాసి యెట్లు బ్రదుకు,వారమో కాని నీ వెల్ల పార్థివులను
మున్న కొనిపోవుచుంటి మేమును భవత్సహాయులము గామి కార్తుల మైతి మహిషు.

చ. నిను బెడఁబాసి మే మవని నిల్చిన దుఃఖము కాక సౌఖ్య మె
ట్లానరెడు శాంతి గల్గుటకు నుండెడుమార్గము లెవ్వి నీ వొన
ర్చినసుకృతంబులం దలఁచి లేలుఁ బవళ్లును గుందు వుట్లుగా
మనియును జచ్చినట్టిరమ మానవనాథ వచింప నేటికిఁ. 180

ఆ. ఈవు స్వర్గమునకు నేగి నామాఱుగాఁ, బూజ చేసి గురుని మ్రొక్కి నీదు
కొడుకుకుఱ్ఱి పిసిగి గొంతు గ్రక్కడ్డుమ్మునఁ, బిలుకుమా ర్చెనను చుఁ బెలుపుమాఁ.

వ. పదండి బాహ్లిక సోమదత్త భూరిశ్రవ సైంధవాదిమహారథులు యథాజ్ఞగబుగ
నాపేర నాలింగనము చేసికొని యనామయం బడుగు మని చెప్పి వానిమొగంబుసై
ద్వస్థి నిగిడించి యశ్వత్థామ మొడియు ని ట్లనియె.

తరళము. బ్రదికియుంటిని గాన నీచెవిసండు వట్లు వలంతు వ
ల్కిది నమోహితచిత్తుఁడై విను మేము మువ్వుర మిద్దెనఁ

బ్రదికి యుంటిమి పాండవేయులు వాసుదేవశినీశ్వరుల్
బ్రబలకీయుండిరి యేమ్వు రద్దైన వాహినీద్వితయంబునన్. 182

సీ. మతీయు నాకర్ణింపు మనుజేంద్ర సౌప్తిక,సమయంబున నేను సాహసమున
నరిశిబిరంబుల కరిగి ధృష్టద్యుమ్ను, మునుమున్న పశువునుం బోలెఁ జంపి
తద్భాతృపుత్రులఁ దదనంతరము కూల్చి, ద్రౌపదేయుల వెక్కఁ రూపుమాపి
పదపడి వడి మత్స్యపాంచాలసైనిక,నరుల నందఱఁ బట్టి వరుస గోసి

తే. చావఁ గా నున్నగజవాజిసంఘములను, పట్టి గిట్టించి విడిచిన పట్టునందుఁ
బ్రాణి యొక్కఁటి లేకుండుపగిది వారి, చేతకుం బ్రతిచేసి వచ్చితి నరేంద్ర. 184

మ. హరియుఁ సాత్యకి పాండుపుత్రకులు నాయాచోటులం బెందునఁ
బరికింపం బడ రెందుఁ బోయిరో ననుం బ్రత్యక్షమృత్యూపమున్
గురుకార్యాచరణైకదక్షు విని గగ్గో లైనతద్దేశమున్
బరివర్జించి యెటేనిఁ బోయిరో భయభ్రాంతాత్ములై డాఁగఁగన్. 185

—దుర్యోధనుఁడు గురుపుత్రునిచేతకు సంతసింపుమ మృతుం డగుట—

వ. అనిన దుర్యోధనుం డాత్మప్రియంబు లగునవ్వచనంబుల కానందించి లేనిళక్తి దెచ్చు
కొని మెల్లన ని ట్లనియె. 186

ఆ. కురుపితామహుండు గురుఁడును గర్ణుఁడు, చేరి మీరు ముగురు చేసినంత
కార్య మెన్నఁడేని గాని చేయనిమాట, నిక్కువం బటంచు నేఁ దలంతు. 187

ఆ. ద్రుద్రుఁ డైనద్రుపదసూనుఁ డాపడవాలు, తా శిఖండితోడ ధరణిఁ ద్రెళ్ళి
నటన నేను జిత్తమం చెంతు నింద్రుని,కెత్తు వత్తు ననుచు నిట్టియెడల. 188

వ. మీకు శివం బయ్యెడుఁ బోయిరండు పునస్సంగమంబు స్వర్గంబున నయ్యెడు గావుత
మని పలికి మఱిపలుక కూరకుండి కొండొకనేపులోనఁ బ్రాణంబులు విడిచి స్వర్గం
బునకు నిర్గమించె నంత వారు మువ్వురు మువ్వగుస నవ్వసుమతీపతి మేదినిం బడి
యున్న మేనుఁ గౌఁగిలించుకొని మరలి మరలి జూచుచుం గదలి కనకరథంబు
లెక్కి కరినగరమార్గంబు పట్టి బెట్టు దుఃఖించుచు నహర్ముఖంబునం జని రివ్వీథం
బున నీదుర్మంత్రంబునంజేసి కురువాండవక్షయం బయ్యెఁ గృష్ణద్వైపాయనుండు నా
కనుగ్రహించినదివ్యదృష్టి నీకొడుకుతోడం బోయినట్టిదయ్యె నని సంజయుండు ధృత
రాష్ట్రునకుం జెప్పె నని చెప్పిన విని నైమిశారణ్యవాసులటమీఁదివృత్తాంతం బెట్లు
ప్రవర్తించె నని సూతుఁ నడుగుటయును, 189

ఆ శ్వా సా ం త ము.

ఉ. భారతధర్మమార్గము లబద్ధము లార్యనిషిద్ధముల్ దురా
చారము లంచు దూఱుచు నిశాచరభావముఁబూని దుర్జనుల్
వారక సంచరింతురిల వారల కేగతి గల్గఁ జేయుదో
ధారణి నుద్ధరింపఁ గదె తద్భవబాధ లడంచి మాధవా. 190

క. సకలచరాచరకర్తవు, సకలేశుఁడ వైన నీకశక్యముగలదే
యిఁక నేమిచెప్ప లోకం,బకలంకస్థితిఁ దలిర్చునటు సేయఁ గదే. 191

గ ద్య ము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్ర పుత్ర
సమాహాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతం బయిన శ్రీకృష్ణభారతంబునందు
సౌప్తికపర్వంబునఁ బ్రథమాశ్వాసము
శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః

శ్రీకృష్ణభారతము

సౌప్తికపర్వము-ద్వితీయాశ్వాసము

—:o:—



యాయజూకకులమం
దై యుండియుఁ బూర్వనిర్మితాచారములం
బాయనివాఁడన యై మదిఁ
జేయుఁగు నీసేవ నన్నుఁ జేకొను మీశా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లారాత్రి వేగుటయునంతి నక్కడ ధృష్టద్యుమ్నసారథి ధర్మరాజుపాలికిం బరతెంచి హరిదేవసంబు సేయుచు నిట్లనియె. 2

—ఐషీకపర్వము.—

సీ. అకట యేమంచు నోసకలేశ కృపకృతవర్మలతో ద్రౌణి వచ్చి రేయి
మనవీఁడు సొచ్చి ప్రమత్తులై నిద్రించు,మనవారి నందఱఁ దునిమి పైచె
ద్రోవదిఁ దండను లేవుగుం జెగిరి ధృ,ష్టద్యుమ్నుఁ డీల్గె తజ్జనులతోఁ శి
ఖండియుఁ జెగటారె గజవాజిగణముతో, మత్స్యపాంచాలురు మడిసిపోయి

తే రెల్ల శిబిరంబు శూన్య మయ్యెం దలంప, గద్రగొడ్డుండ్ల నలుకెను కాననంబు
నంగ బలె నిదసైనికులందు నలుకు,నట్టియెడ ఘోరనాదంబు పుట్టె నధిప. 3

క. కృతవర్మ నేమరించుచు, గతి గానక నే నొకండ కాల్నడ నెట్లో
బ్రతికి యిటు వచ్చినాఁడను, మతిమాలినవాఁడ నగుచు మనుజాధీశా. 4

మ. అని వార్తుచ్చెడునక్కఱోరవచనం బాలించి హాయంచుఁ బా
యనిశోకంబునఁ బొకముం జెడినచిత్తాంభోజుఁ డై ధర్మజుం
డనుతాపంబున సోలి వాలిధర కత్యంతత్వరన్ వాలు నా
తనిఁ జేపట్టిరి సాత్వతుండు ననుజుల్ తాత్పర్యపర్యాకులిత్. 5

వ. కొండొకవడికి లబ్ధచేతస్కుండై వివ్వలించుచు నెలుంగు రాల్పడ ధర్మరాజిట్లని విలపించె. 6

—ధర్మరాజు పుత్రులు లోనగువా రశ్వత్థామచేఁ జచ్చుట విని పలవించుట—

సీ. తెలియ రా దెట్టివారలకేనియుం గార్య,గతుల నెల్లరుఁ బరాజితు లగుదురు
గెల్చి యోడుదు రోడి గెల్తు రర్థ మనర్థ,ముగ ననర్థం బర్థముగను దోఁచు
జయ మజయాకార మయి పరాజయము జ,యము మయి పోవుచు నుండు ననియందు
మేము వైరులఁ బుత్రమిత్రబాంధవసమ,న్వితము జయించియు జితుల మైతి

ఆ. మాజయము దలఁప బరాజయమే కాని, జయము కాదు కలన జయము కాంచి
యమును దుఃఖ మంద నై నది గానున, బరులచే జయింపఁబడితి నేను. 7

క. ధనకాంక్షమై సుహృద్వధ, మొనరించి జయంబు గాంచు టూహింపఁగ ని
ట్లొనరిన దానం బాపఁ,బునకంకెఁ మివు లొకండు పోలునె తలఁపన్. 8

మహా. శరనారాచాతిదంష్ట్రాజ్వలిత మసిరసజ్జమ్ము చాపోన్నతాస్యం
బురుహారీశ్వశబ్దనాదం బుడుతపరమృగప్రాణసంహారచంచ
చ్చరణం బత్యుగ్రకోపాస్పదము భయదమై చాఁగురాధేయసింహే
శ్వరముం గైకోని కృత్తవ్రజి మకట కటా వ్రాలెనే నిదురలోనన్. 9

చ. కనకమహారథప్రహృదము కాండతరంగము శక్తిమీనమున్
ఘనతరకార్ముకభ్రమము గంధగజధ్వజనక్ర మశ్వర
త్ననిచయ మున్నతోన్నతగుణక్వణనారవ మైనద్రోణజీ
వననిధి నీఁది భూధవులు వ్యర్థము గా హతు లైరె నిద్రలోన్. 10

ఉ. కేతనధూమకేతువు పరిక్షీణశరార్చి యమర్షవాతమున్
జ్యాతలనేమిఘోషము విశాలతనుత్రవరాస్త్రహోమ మ
త్యాతతసైన్యకాష్ఠదహనాతిసమృద్ధము భీష్మవహ్నివి
ఖ్యాతరణాటవిం దొలఁగఁ గల్గినయోధులు త్రెళ్ళిరే కటా. 11

ఆ. ధరఁ బ్రమత్తుఁ డైనసరుని విద్యాతప,శ్శీలి యొందఁ బోవు జిష్ణుఁ డప్ర
మత్తు డగుటఁ గాదె మొత్తి శాత్రవకోటి, స్వర్గ మేలుచున్నవాఁడ చూవె. 12

మత్త. ఇన్ని నాళులు కయ్యమం దొకయింత సేసికిఁ గాని వా
రిన్నిశీధిని నిట్లు గూలుట లెన్న సాగర మెల్ల సం
పన్న మైనవణిక్కుమారులు పాయఁ దాటి యొకింతలో
నున్నకయ్య మునింగినట్టుల యుండెఁ గాదె తలంపఁగన్. 13

వ. అని మఱియును. 14

ఉ. ఆక్కట కన్నతండ్రి మను పారడివోయినదాన నెంతయుం

బొక్కిడుయాజ్ఞసేని నిజపుత్రులు భ్రాతలు లోక విన్నచై
మిక్కిలిశోకభారమున మీఁదును గ్రిందు నెఱుంగ కార్తిమై
నెక్కరణిఁ మెలంగెడినో యేమయి పోయెడినో తలంపఁగన్. 15

వ. అని మిక్కిలి పొక్కుచు నకులుం బిలిచి యి ట్లనియె. 16

చ. దురపిలు మందభాగ్య యగుద్రోవది నేఁడు కృశానురూపశో
కరసము పెల్లునన్ నకుల! క్రన్నన నీ వట కేగి యత్తలో
దరి సహమాతృపక్షజనతన్ గొని రమ్ము రయమ్ము పెంపునం
బొరలెడువారువంబులను బూన్చినస్యందన మెక్కి చక్కటిన్. 17

వ. అని చెప్పిన నతం డతండు చెప్పినచొప్పున రథం బెక్కి యుపప్లావ్యంబునకుం జనియె ధర్మనందనుండును భ్రాతృజనపరివృతుండై పరిదేవనంబు సేయుచు భూతగణాను కీర్ణంబు నుగ్రరూపంబు నగునిజశిబిరంబునకుం జని పీనుంగుపెంట లైనయచ్చోటఁ బలుదెఱంగులం బరియలై నెత్తుట నత్తిమిల్లి నేలం బడియున్న పుత్రమిత్ర బాంధవాదిగాత్రంబులు సూచి యేచినశోకంబున నశ్రుపూర్ణలోచనుండై కరం బాక్రందనంబు సేయుచు మూర్ఛిల్లి ధరణిం ద్రెళ్ళినం గని కృష్ణాదు లతని మూతూర్చి లేర్చి లేవ నెత్తి రత్తఱి నకులుండు ద్రోవదిం దోడుకొని వచ్చుటయు నామె యుపప్లావ్యంబున నవ్విప్రియంబు విన్నదిమొదలుకొని కన్నీరు మున్నీరై పాఱ నేడ్చుచు నచ్చటికి వచ్చి తేరు డిగ్గి సమీరసమీరితం బయినకదళివలె గంపించుచుఁ దమోగ్రస్తచంద్రబింబంబు చందంబునఁ జెన్ను దఱిగిన మొగంబుతో ధర్మరాజుం జేర నరిగి కరం బాక్రోశించుచు భూమిపయిం బడియె భీమసేనుం డమ్మానిని నిజబాహుపులం గ్రుచ్చి లేవ నెత్తి యాశ్వాసించుటయు నయ్యమ కన్నీరు కరతలంబున నెత్తుకొనుచు భ్రాతృసహితుండై యున్నధర్మజునిదిక్కు మొగం బై పొక్కుచు ని ట్లనియె. 18

ధర్మరాజు ద్రౌపది మాటాడించుట—

చ. కడుపునఁ గన్నబిడ్డలను గాలున కప్పనచేసి రాజ్యముం
బడసితి పుత్రధర్మమున భాగ్య మటెంతని చెప్పవచ్చు నీ
కడిమియు నీదుసౌఖ్యమునె గాని యొకప్డు సుభద్రఁ బట్టి నే
నెడఁదఁ దలంపఁ గా నెఱుఁగ నెంతటిధన్యుఁడ వీవు చూడఁగన్. 19

ఉ. కన్నకొడుకు లెల్లఁ గడతేరి రొకానిఁ, దలంప నెఱుఁగ విపుడు ఖలుఁడు ద్రౌణి
నిద్రవోవువారి నిం జంపె నన నాదు, కాయ మెటీయ నగ్నిఁ గాల్చినట్లు. 20

క. పుట్టుక విప్రుఁ డయ్యుం బట్టిము చేఁ బట్టి ధర్మసద్గతి విడిచెం

గట్టిఁడి క్రూరకిరాతునియట్టిండై నిద్రఁ జంపె నందఱు నకటా. 21

శతపత్రీము. భూరితరదుఃఖజలపూరమున ముగ్గి పెరఁ బ్రాముఖ్యనే నిపు డనిం
గ్రూరుఁ డగుద్రోణసుతుఁ గూల్చి తనచేత కనుకూల మగునట్టిఫలముఁ
బ్రాప్తారముగఁ గైకొననికొంతయినకాలమునకుఁ సయిఁ గానియెడలన్
మీ రెఱుఁగ నిట్టియెఱ మే న్వడించి ప్రాయమున మీఁదిగతికిం జనియెదఁ. 22

వ. అని పలికి పాంచాలరాజతనయ పాండవాగ్రజునగ్రభాగంబునం గూలఁబడుటయు
నారాజద్వి ప్రియమహిషిం దిలకించి యనునయించుచు ని ట్లనియె. 23

ఉ. నీకు నెఱుంగరాని దవనీస్థలి నింతయు నుండఁ బోవునే
వాకొన నేల ధర్మగతివర్తనము న్వీను నీదుసోదరుల్
నీకొడుకుల్ స్వధర్మమున నిల్చి రణా బొనరించి స్వర్గముం
గైకొని రట్టివారికయి కాంతరొ చింత యెయినర్వ నొప్పనే. 24

ఉ. చెల్లు నటంచ మాద్విజుఁడు చేసినచేతకు మాఱుసేత నా
కెల్ల విధంబులం బ్రియమయే నది సాధ్యము నాఁగ నొప్పనే
త్రెళ్ళగ నేసి తా నిపుడు ద్రిమ్మటితై చనుదూరదేశముం
దెల్ల మెఱుంగ రాని దనిఁ ద్రెక్కొనఁ జూచుట యెట్లు చెప్పుమా. 25

వ. అనినఁ బాంచాలి పాండవాగ్రజున కి ట్లనియె. 26

క. దూరగతుఁ డైనపాపా,చారునిపతనంబు చూడ సాఁగక యున్నన్
బోర వధియించి వానిశిరోరత్నముఁ దెచ్చి చూప రూపనఁ జెల్లున్. 27

ఆ. సహజ మైనదాని సంగ్రహించి భవచ్ఛిరంబునందు భూషణంబుగా న
లంకరించి లోనిసంకటం బిదివోన, బ్రదుకఁ దలఁచియుంటి పార్థివేంద్ర. 28

—ద్రౌపది యశ్వత్థామం బరిభవింప భీమసేను నియోగించుట—

వ. అని చెప్పి యప్పుడ భీమసేనుం దరియ నరిగి. 29

ఉ. రాత్రిం దనుత్రముల్ విడిచి రక్తకవర్ణముఁ దారు నిద్రమై
గాత్ర మెఱుంగకున్నతిఁ గౌర్యమునం దురితం బొనర్చె నా
ధాత్రిపతిప్రియుం డతనిదర్ప మడంప ననుగ్రహింపవే
త్రిత్రియధర్మముం దలఁచి శంబరుని న్మును వాసవుండు నాన్. 30

క. ఆపదలు నిస్తరింపఁగ, నేపురుషుఁడు నిన్నుఁ బోలఁ డిల విక్రమమున్
రూపింప నిన్నుఁ జూపియ, చూపం దగు నేరి నైన శూరవరేణ్యా. 31

స్రీ. జతుగృహోసలమహా సాగరమగ్నుల, కేపుసేంద్రుఁడు ద్వీప మయ్యోఁ

బ్రళయంబువలె నైనబకహిడింబాదులు నేర్చి లోకం బేలె నేనునుండు
కోచకార్దిత నయి నీచత్వమున నైన, నాగతి కయ్యె నేనాగబలుండు
నను సభ కీడ్చిననాలిదుశ్శాసను, జంపి నన్నేలె నేసారభుజుండు. 32

తే. మఖియు నెన్నేనిబన్నముల్ మాన్పె నేమ,హామహుం డట్టనీ విట్టిచో మదీయ
తాప మాఱుంగ ద్రోణపుత్రకుని నేడు, పట్టి గిట్టించి సుఖ వయి పరఁగు మఘు.

వ. అని పాంచాలి పరిపరివిధంబులఁ బరిదేవనంబు సేయుచుం జెప్పినయప్పలుకు లాలించి కోపభూర్ణితనయనుండై భీమసేనుండు కాంచనరథం బొండు పూన్పఁ బంచి నకులుని సారథ్యంబున నియమించి ధనుర్బాణ పాణియై దానిపై నధిరోహించి సజ్యం బైన కార్ముకంబు మ్రోయించుచు నశ్వత్థామ రథమార్గంబు పట్టి యతిత్వరితగతిం దేరు మరలించుచుం బోయె నట్లు భీమసేనుండు పోయినంత గదాగ్రజుండు పాండవాగ్రజుం గాంచి యి ట్లనియె. 34

అలసము. కొడుకులను జంపె నతిఘోరగతి నంచుఁ
గడుకొనినశోకమున గాఢవ్రతనయుం డొ
క్కఁడ చనియె ద్రోణసుతుఁ గయ్యమునయందుఁ
గెడపెద నటంచుఁ గనుకిన్క జత గాఁగఁ. 35

శా. నీకుం గూర్చెనుభీనసేనుఁడు కడుఁ గృచ్ఛ్రంబునం బొందెఁడిఁ
వాకొందు న్వినుమాగురూద్భవునికేవఁ బ్రహ్మశీర్షంబునా
లోకైకస్తుత మస్త్రరాజ మెసఁగుఁ లో నెన్న నయ్యస్త్ర మీ
లోకం బెల్ల నిమేషమాత్రమునఁ గాల్చుం బెల్చ బల్వేతలన్. 36

—శ్రీకృష్ణుండు యుద్ధశ్రమవృత్తాంతము చెప్పుట—

సీ. ఆనను రాచార్యుఁ డర్జునకుఁ బ్రీతి, పూర్వకముగ నిచ్చె మున్నదా ని
నిచ్చినం దెలిసి సహింప కశ్వత్థామ, యేకాంతమునఁ దండ్రి యెడకుఁ జేరి
కన్నబిడ్డ బెట్టి కవ్వడికిఁ బ్రహ్మశిర మస్త్ర మిచ్చితి చెల్లునె యిది
యని చాపలమున వేడినఁ దగడ్రి వాత్సల్యమునఁ బుత్రునకు నస్త్రమును నొసంగి

తే. యెట్టిమూఢులు నైన నిమ్మహాస్త్రమును బ్ర యోగింపఁబలదు భూజనులమీఁద
నేయ రా దని శాసించి యీ వొకప్ప, డైన సన్మార్గనిరతుఁడ వగుము వత్స. 37

న. అనిన జనకునివచనం బ్రశంసించుచుఁ దదనుజ్ఞ వడసి దురాత్ముం డగు నతండు సర్వకళ్యాణ
విముఖుండై నగపుపెల్లున మహేశుండుండెడి ద్రిమ్మఱుచు మీరు ననవాసంబు
సేయుచున్నసమయంబున ద్వారకాపురంబునకు వచ్చి యొక్కఁ డేకాంతంబున
సముద్రతీరంబున విహరించుచు నాతో నవ్వుచు ని ట్లనియె. 38

మ. భరతాచార్యుఁడు మద్గురుండు తపముం బాటించి పెక్కేండ్లు న
న్నరుదారంగ నగస్త్యమౌనికరుణా బ్రాపింపఁ గాఁ జేసె నై
శ్వరముఁ బ్రహ్మశిరోభిధాన మది నాస్వాధీన మే నిత్తు నీ
కొరిమి గైకొని నీమచక్రమును నా కొప్పార నర్పింపుమా. 39

తరలము. అనిన నేను బ్రియంబు నొందినయట్లు పల్కుచు నల్క లోఁ
గొని ద్విజోత్తమ దేవదానవకోటు లన్నియుఁ గూడినన్
ననుఁ నెదుర్పఁగ లేవు వీర్యమునన్ శతాశము నేని యె
వ్వనికి లే దని నీ కెఱుంగఁగ బల్కుమంటి నెఱుంగుమా. 40

క. ఇదె కాష్మక మిదె చక్రం, బిదె గద యిదె శక్తి నీకు నిన్నిటిలో నె
య్యది యెత్త సాధ్య మయ్యెడు, నది యిచ్చెదఁ బుచ్చుకొనఁ గదమ్మా యనుచున్. 41

వ. నీబ్రహ్మశిరోనామాస్త్రంబు నాకు వల దని పలుకుచు నాయాయుధంబులన్నియుఁ
బ్రదర్శించుటయు నతండు నాత్రోడి పరిస్పర్శించి వజ్రనాభం బగుసహస్రారంబు గోరు
కొనిన నే నిదె కొ మ్మని యెమటు బెట్టితి నతండును. 42

తరువోజ. తనవామకరమునఁ దఱుచుపఁ బోయి, తరము గాకున్నంత దక్షిణహస్త
మునఁ బట్టి యెత్తంగఁ బోయినను బొసఁగక కరయుగ్మమును బూన్చి లావు
పొనరించి కనలుపం బొసఁగక విన్నఁ, బోయి డస్సినచందమున నొప్పి కార్య
ముకుఁ గడంగక మొగిఁ జూచునాని, మొగము గన్గొని పల్క మొనసితి నిట్లు. 43

వ. గురుపుత్రా! దేవమనుష్యాసురులలోఁ బరమప్రమాణము నొంది ద్వంద్వయుద్ధంబున
దేవదేవుని మెప్పించి పాశుపతాస్త్రంబు వడసి ప్రసిద్ధి గాంచి నాకుఁ బరమప్రియుం
డై ప్రాణమే నిచ్చుటకుం దగినమిత్రుండైన గాండీవధన్వయును గాని నాసహధర్మచారిణి
యైన రుక్మిణియందు సనత్కుమారునంశంబునం బుట్టిన ప్రద్యుమ్నుండు గాని బల
రామ గద సాంబాదులు గాని ద్వారకావాసు లగువృష్ణ్యంధకమహారథులు గాని
మతిమెచ్చరేనియు గాని నీవలె ననున్నిచక్రరాజ మిమ్మని యడిగినవాఁడు లేకు నేనీ
చక్రరాజంబు హిమవత్పార్శ్వంబునఁ బండ్రెండేండ్లు ఘోరంబగు బ్రహ్మచర్యంబునఁ ద
పమాచరించి సాధించితి నిటెఱుఁగ కడిగితివి కానీ దీనంజేసి వేనితోడం బోర నెంచితివి
చెప్పు మనిన నతం డిట్లనియె. 44

మ. ఎరుఁ: బూనించి యరుష్ణ గాంచి వెరుగ నీతోడనే పోరి భూ
జన మెన్నంగ జయంబు నొందుటకునై జక్రం బపేక్షించితిన్
ఘన తేజోఽధికభయంకరం బయినచక్రం బుండుటంజేసియే

నిను గెల్వం గలవాఁడు ముజ్జగముల ల్లే డంచు నే నెంచెదన్. 45

వ. అనిన నేను భరతాచార్యపుత్రుం డనుగౌరవంబున నప్పుఁ కొంతధనంబును గొ
న్నిరత్నంబులును గొన్నిరథ్యంబులు నిచ్చి యంపిపుచ్చితిఁ జపలుండును గ్రూరుం
డు నగునాదురాత్ముండు బ్రహ్మశిరోనామకాస్త్రశాస్త్రం బెఱింగినవాఁడు కావున
వానిబాణినుండి మనభీకుసేనుండు రక్షణీయుం డని చెప్పి యప్పురుషోత్తముఁడు నిజ
స్యందనంబున సైన్యసుగ్రీవమేఘపుష్పబలాహకంబులం బూన్చి విశ్వకర్మనిర్మితంబ
యినగరుడధ్వజం బెత్తి దారుకుఁడు దెచ్చిన దాశార్హుండు సాత్యకిసహదేవుల నట
నిలువ నియమించి తాను నొగ లెక్కి యుగ్యంబులపగ్గంబులును మునికోలయు గొ
నిన నర్జునుండును యుధిష్ఠిరుండును వానిపిఱుంద నధిష్ఠించి రపుడు రథస్థు లగు
వారుమువ్వురు నిద్రాశ్వినులచందంబునం బొందుపడి భీమసేనుండు చనినమార్గంబు
వట్టి రయంబునం జని యొక్కింతదూరంబునం గూడ ముట్టి వారించినను ద్విషదర్థ
సముద్యతుం డగునతండు వారిమాట గైకొన కంత మున్న గురునందనుండు కరిన
గరమార్గంబు విడిచి గంగాతీరంబున వేదవ్యాసమునీంద్రునిసన్నిధికిం జని యున్నవాఁ
డని విని యున్నవాఁడు గావున దనవారు సూచుచుండ సతిరయంబున గుఱ్ఱంబుల
నదలించుకొనుచు నద్దోటికిం జని సలీలప్రాంతంబున ఋషిగణపరివృతుండై కూరు
చున్న పారాశర్యునిచెంత రజోమలినుం డగునశ్వత్థామం గాంచి శరాంచితం బైనశ
రాసనంబు చేతఁ బట్టుకొని నిలు నిలు మని యదలించుచు బైకుఱికి నంత
నతండును. 46

—అశ్వత్థామార్జునులు బ్రహ్మశిరోనామాస్త్రములు ప్రయోగించుకొనుట.—

మహా. తనపైకి నచ్చువానిం ధనుపురు శరముల్ దాల్చి పెల్లాచ్చువానిన్
ఘనరోషాకీర్ణరక్తోగ్రనయనయుగళుం గాంచి భీమున్ రథస్థున్
వెనుకం గృష్ణార్జునాదుల్ వెనుకొనుటయు హృన్వేధికి న్వీతి కొల్వన్
దనువెల్లం గంప మొందం దలఁచె విడువ నస్త్రంబు నత్యుత్తమంబున్ 47

గీ. ఒకయిమీకము జేకొని యుచితరీతి, నంపు బ్రహ్మశిరోనామకాస్త్రరాజ
మెనఁగున ట్లభిమంత్రించి యేసె నెల్ల, జగ మపాండవ మగు నని సంభ్రమమున. 48

మత్త. అయ్యిమీకమునందుఁ గల్పమునందుఁ బోలె మహానలం
బ య్యెడం జనియించి లోకము లన్నియుం దృటిలోపల
బ్రుయ్య నేర్చెదునట్లు మండుచుఁ బొంగి రాఁ గని మాధవుం
డయ్యుపదివ మెల్ల జిష్ణున కారఁ జూపుచు ని ట్లనున్. 49

శా. హా హా హా పరతెంచు నల్లదిగొ చాపాచార్యసంపాదితం
బై హార్వించెడునస్త్రరాజ మిపు డొండస్త్రంబునం దీనియు
స్నానంబుం గడతేర్పఁ గా దదియె యేతత్కాలమం దేసి నీ
దేహజ్ఞాతుల నిన్నుఁ గాచుకొను మో దేవాధినాథాత్మజా. 50

ఉ. ఆవచనంబుల న్వినిరయంబునఁ దే ర్డిగి ఫాల్గుణుండు గాం
డీవము సంతరించుచుఁ గడిందిమగంటిమిఁ బూని లోన స
ద్భావముతోడ ద్రౌణికిని భ్రాతలకుం దనకున్ శివం బగుం
గావుత మంచు మ్రొక్కెఁ గడఁకం గురుపీఠికి దేవకోటికిన్. 51

చ. గుటితసయాస్త్రశాంతి మదిఁ గోరుచు బ్రహ్మశిరంబు మంత్రభా
స్వరముగఁ జేసి యేసె నది సర్వవియత్తల మాక్రమించి దు
ర్భరతరకీలముల్ సెదరఁ గ్రాలుచు నగ్గురుపుత్రనస్త్రముం
దొరసి యెదిర్చె లోకమునఁ దోఁప మహాప్రళయప్రసంగతుల్. 52

వ. అంత నయ్యస్త్రద్వితయసంఘర్షణంబున. 35

మహా. ధర గంపించెం బయోధుల్ తఱిలి కలఁగె భూధ్రంబు లుఱ్ఱూత లూఁగెన్
సురమార్గంబందు మంటల్ పొరిదిగఁ గవిసెన్ సూర్యతేజంబు మాసెన్
గురుసెం బాషాణధారల్ కొఱవులు పడియెం గూలె నిర్ఘాతపంక్తుల్
గురుశబ్దం బుప్పతిల్లెం గుతలమునఁ బ్రజాకోటికి స్ఫీతి యయ్యెన్. 54

వ. ఇట్లు సర్వభూతభయంకరం బైయున్నయవసరంబున నారదుండు కృష్ణద్వైపాయనుని
చెంగటం బొడసూపె నంత లోకహితార్థంబు గావించుతలంపున నయ్యిరువురు ము
నీంద్రులు నయ్యస్త్రద్వయంబుమధ్యంబున నిల్చి భారద్వాజజనంజయులం గాంచి యి
ట్లనిరి. 55

క. నానాశస్త్రాస్త్రజ్ఞులు, మానితగుణు లైనతొంటిమానవనాథుల్
మానవులమీఁద నియ్యస్త్రానలము న్విడిచి రే సమంచిత మగునే. 56

వ. అనవుడు నర్జునుం డమ్మునులం గాంచి సమస్కరించి యి ట్లనియె. 57

పంచ. ప్రయుక్త మస్త్ర మస్త్ర మేసి పాయఁ జేయ నెంచి యి
ట్లయుక్తకార్య మేను జేసి నట్టివాఁడ నైతి నో
నయప్రవక్తలార యిప్డు నామహాస్త్రశాంతికై
ప్రయత్న మాచరింతు నేని వానియస్త్ర మేర్చెడిన్. 58

వ. మాకు లోకంబులకును గీడు వాటిల్లకుండు నట్లు మీరలు హితంబు దలంపుఁడు

మీరు దేవసంకాశులరు మీతలంపునంజేసి నాయస్త్రం బుడిగింతునని సవ్యసాచి తనయస్త్రం బుత్క్రమంబున నుపసంహరించె నాకర్ణింపుము. 59

—వ్యాసుం డశ్వత్థామ నుపశమింపం జేసి శిరోరత్నం బిప్పించుట —

సీ. అనిఁ బ్రయుక్తం బగునాబ్రహ్మశిర ముపసంహరించుటకు నిర్జరులు నోప
రర్జునుం డాచరితాధికబ్రహ్మచర్యవ్రతుం డగుట మరల్పఁ జాలె
బ్రహ్మచర్యము లేనివాఁడు మగిడ్చిన, నది వానిఁ బ్రజతోడ నవనిఁ గూల్చు
బ్రహ్మతేజఃప్రభవము గాన దాని కాసమహితప్రభావము విహిత మయ్యె

తే. నట్లు నరుఁడు నిజాస్త్రసంహారము నొనరించిఁ గనుగొని ద్రౌణి వారింప నెంచి
శక్తియుక్తుండు గాక లో శాంతి దక్కి,దీనుఁడై వ్యాసునకు నిట్లు తెలియ ననియె

ఉ. గాదుపుట్టి ధర్మవిముఖత్వమునన్ ధృతరాష్ట్రపుత్రులన్
వీడక చంపి యంత ననువెన్నడి వచ్చి వధింప నున్నచోఁ
గూడినప్రాణభీతి నిది కూడును గూడదు నాక మంత్రముం
దోడుగఁ జేసికొంచు నిటు తోఁపఁగఁ జేసితి నిమ్మహాస్త్రమున్. 61

తే. వినుమపాండవ మగుఁ గాత మనుచు దీని,సృజుఁడఁ జేసితి వెండియుమగుఁడఁ జేయఁ
దలఁప నిది మృత్యు వగుఁబాండవులకు నెల్ల, రోసమునఁ జేసి పాపముఁ జేసినాఁడ.

మహా. అనినన్ వ్యాసాయనుం డిట్లను గురువరపుత్రా నరుం డిమ్మహాస్త్రం
బును దాఁ గైకొంచు నున్నం బాసఁగిఁకినుకం బూని నీమీఁద నేయ
న్మన మెట్లుం జేయఁ డయ్యె న్మఱుకువ గొని యిమ్మాడ్కి సీవేయునస్త్రం
బును వారింపంగ నస్త్రంబును విడియుఁ గృపం బూని వారించెఁ గంటే. 63

వ. గురూపదేశంబునంజేసి బ్రహ్మాస్త్రాదులు నేర్చి క్షత్రియధర్మంబునం దుండి చలింప కున్నయీసవ్యసాచికిని వానియన్నదమ్ములకు నీ వేల కీడు రోయుదువు మఱి యును బ్రహ్మశిరోస్త్రం బస్త్రంబునఁ బ్రతిహతం బగునట్టిద యేనియారాష్ట్రం బున ద్వాదశవర్షక్షామంబు ననావృష్టియు నగు నని చెప్పచుంటి మట్లు గాకున్న నితండు తనయస్త్రంబున నీయస్త్రంబు శాంతింపం జేసి తన్నుం దనవారిని గాపాడుకొనఁ గలం డట్లు కాకుండ నీవు నిన్నును బాండవులను రాష్ట్రంబునుం గాపాడ నెంచి నీయస్త్రం బుపసంహరించుకొనుము కోపం బుడుగుము పాండవులు నిరామయులయ్యెదరు గాక రాజర్షి యైనధర్మజుం డధర్మంబున జయంబు గొన నొల్లమి యెల్లంబు నీశీర్షంబున నున్నమణిం దీసి పాండవుల కిమ్ము వారు దానిం బుచ్చుకొని నీప్రాణములు నీ కిచ్చెద రనిన నశ్వత్థామ యిట్లనియె. 64

క. కురుపాండవులకుఁ గలిగిన, చిరత్నరత్నములకంటె శ్రేష్ఠతరంబై
పరఁగెనునాదుశిరోగత, సురుచిరరత్నంబు దానిశోభయు నసదే. 65

శా. దానిం దాల్చిన నుండఁబో వెపుడు నిద్రావ్యాధితృడ్బాధలుఁ
నానాశస్త్రవిహారబాధ లమరేంద్రవ్యాలరక్షోగణం
స్థానాత్యున్నతబాధలున్ మునివతంసా యిట్టిసద్రత్నముఁ
నే నీఁ జాల నటైన నీవచనము న్నెగ్గించెదం గావుఁగ. 66

క. రతసం బాసఁగెదఁ గానీ, ప్రతిపాదిత మైననాదుపరమాస్త్రము మో
ఘత నొప్పఁ ద్రిప్పఁ జాలను, గతి దానికిఁ బాండవేయగర్భంబులకున్ 67

క. కావున నాపరమాస్త్రము, నీవచనంబునను మరల నీయక పాండు
హ్మానరసుతగర్భములం, బో విడుతున్ దాన శాంతిఁ బొందెద నఘా. 68

తే. అనుడు సాత్యవతేయుఁ డోయనఘ చేయు, మట్లు కొండొకబుద్ధి చేయకుమువాంతిఁ
బొందు మన ద్రౌణి తనయస్త్రమును వెలార్చెఁ, బొండవేయగర్భంబులఁబడెడునట్లు.

వ. అట్టియెడ హృషీకేశుండు హర్షించుచు నశ్వత్థామ దిక్కు వెనుగంబై యిట్లనియె.

—శ్రీకృష్ణుం డుత్తరాగర్భంబు రక్షించుట కని ప్రతిజ్ఞచేసి గురుపుత్రుని శపింపుట —

సీ. వినుము ద్రోణాయని! విరటుని కూఁతురు, విజయునికోడలు వీరపత్ని
యపు డుపప్లావ్యమునం దుండ వ్రతియగు, బ్రాహ్మణుఁ డొక్కఁడు వచ్చి యిచ్చఁ
జెలి! కౌరవులు పరిక్షీణు లైనపుడు నీ, గర్భస్థునకుఁ బరిక్షీయము గలుగు
ననియె నమ్మాట సత్య మగుఁ బరిక్షీతుఁ, డన వంశకర్త నందనుఁ డెసంగు

తే. నని పలుకుచున్న గోవిందు నరసి ద్రౌణి, పరమసంరబ్ధుఁ డై నీవు పలికినట్లు
కాదు నావచనము రిత్త యోదు నీవు, కాచినం గాని యస్త్ర మక్కటపుఁ గాల్చు. 72

వ. అనినఁ బుండరీకాక్షుండు వెండియు.

సీ. నీయమోఘాస్త్రము నెలఁత గర్భము సొచ్చి, చంపెనఁ బెండియుఁ జావ కుండుఁ
బుత్రుండు దీర్ఘాయువుం బొందు బొలఁజీ, వితఘాతుకుని నిన్ను విశ్వలోకం
గాపురుషుం డంద్రు కావున నప్పాప, ఫల మీవు పొందంగఁ గలవు వినుము
గతి లేకనిర్జనస్థితి నసహాయుఁ డై, వ్యాధి బాధితుఁడవై బోధము చెడఁ

తే. బూయశోణితదుర్గంధములకు దాన, కం బగుచు మూఁడువే లేండ్లు త్రిమ్మఱింగ
లాఁడ వెంతయుఁ గష్టంబు కూడుఁకొనఁగ, వెలిసి నీదుష్కృతికి నీవ వెట్టుకొనుచు. 74

వ. అని మఱియును.

చ. మృతుఁ డయి మత్తపోమహిమ మేకొనఁ గల్గిన వెండియున్

బ్రతికిన శ్వేతవాహనునిపౌత్రుని నీవు వినం గనం బరి
క్షితుఁ డనఁ దేరి గౌతముని చెంత శరంబునఁ దీరి కౌరవ
క్షితి కధినేతయై ప్రభుత సెల్లగ నర్వదియేఁడు లేలెడిఁ. 57

వ. అని పల్కినంత సాత్యవతేయుండు నశ్వత్థామం జూచి.

మత్త. మ మ్మనాదరణమ్ము నేయుచు మాటపాటి పొనర్వ బో
కిమ్మొయిఁ నురితంబు చేసితి వెన్నవిప్రుఁడ వయ్యు వృ
త్త మ్మొఱుంగక సంచరించినదాన నీ కగుఁ గాక న
త్యమ్ము గా నిపు డీరమాధవుఁ డాడినట్టివిధంబుగన్. 77

వ. అని శపించిన నశ్వత్థామ ముసీంద్రా! నేను నీతోడన మనుష్యలోకంబున నుండువాఁ
డ నీవు నీపుణుపోత్తముండును సత్యనచను లగుటరు గాక యని చూడామణిం దీసి
పాండవుల కొసంగి విమనస్కుండై మెల్లగుఁ జూచుచుండఁ దపోవనంబునకుం జని
యెఁ బాండవులును నారదవ్యాసులనామంత్రణంబు చేసి గురుపుత్రశిరోరత్నముం
బుచ్చుకొని శ్రీకృష్ణ పురస్సరులై యతిత్వరితగమనంబున శిబిరంబునకుం జనుదెంచి
రథావతరణంబు చేసి దుఃఖశోకసమన్వితులై ప్రాయోపవేశముం జేయ నున్న పాం
చాలిపాలికిం జని పరివేష్టించి యున్నయప్పుడు ధర్మరాజునాజ్ఞం గొని భీమసేనుం
డమ్మణి నమ్మానినికి నొసంగుచు ని ట్లనియె. 78

—శ్రీముఁ డశ్వత్థామశిరోరత్నమును దౌపది కిచ్చుట.—

క. ఇది నీపుత్రహంతకు, నదమలరత్నంబు వానిఁ జక్కఁడచి భవ
న్మదముం గూర్చుఁగఁ దెచ్చితి, మెద శోకము తక్కి పుత్రధర్మ మొంచి విడుపుమా. 79

చ. కరిపురికిఁ శమార్థ మని కంసవిరోధినిఁ బంపునాఁడు నీ
వరమర లేక శౌరికడ నాడితి మాటలు రాజు సంధికిఁ
దోరకొనె నేని నాకిలఁ బతుల్ సుతు లన్నలు నేరు లేనియ
ట్లరసెద నంచు నెత్రమున నయ్యవి యెల్లఁ దలంప నొప్పదే. 80

తే. దుష్టదుర్యోధనునిఁ గూల్చి దస్యసేను, పచ్చి నెత్తురు ద్రావి వైరంబు దీర్చి
తిమి జయించియు గురుపుత్రుఁ దెఱుల నేసి, విసిచి నారమ విప్రుఁడఁ విధముఁ దలఁచి.

వ. అని యనేకవిధంబుల నూఱడం బలికి గురుపుత్రశిరోరత్నం బామెచేతి కిచ్చినం బుచ్చు
కొని పాంచాలి. 82

చ. పగ మొదలంటఁ దీర్చుకొనఁ బల్కిన పల్కులె కాక వేఱుగా
దగు సుతునందనుండు మన కందరకుం గురు పుండ నిమ్ము మా

డఁగ మది యూ నరేంద్రుఁ డిది డక్కఁగొనం దలఁ దాల్చి యున్నవం
చగవుగ దానిధర్మజుని హస్తతలంబునఁ బెట్టెఁ బెట్టినన్.
తే. ధర్మజుఁడు గుహ్యచ్ఛిన్నతత్పరతను, ద్రౌపదీ గౌరవంబున దానిశిరము
నందుఁ గొని యు ద్యద్బలంబొభిరామ, మైనయుపయోవలముకీర్తి నలరె నపుడు
వ. అట్టియెడ నయ్యజాతశత్రుండు సౌప్తికంబున రథికత్రయంబుచే నఖలసైన్యంబు హతం
బగుటకు మిగుల వగలం బొగలుచు దాశార్హుం జూచి యి ట్లనియె.
చ. అకట కటా దురాత్ముఁ డగునగ్గురునందనుఁ డొక్కరుండ మా
మకు లగుయోధులన్ సుతుల మారొనిఁ కూల్చుటె కాక యొ
కనుఁ సమర్థుఁడై గురుని దర్ప మడంచినపార్షతు గ్రసిం
చినొనెమునంత శక్తి గొనఁ జేసినకృత్య మదేమి చెప్పుమా.
వ. అనిన భగవంతుం డగు వాసుదేవుం డి ట్లనియె.

—శ్రీకృష్ణుండు ధర్మరాజునకు శివప్రభావముం జెప్పుట —

చ. గుహతనయుండు శంకరునిఁ గొల్చి తదీయమహా ప్రభావసు
స్థిరగరిమన్ భవజ్జనులఁ జేకొని గెల్చె నొకండ లోకమం
శరయఁగ నమ్మహామహుఁ మహోకృపకాకరుఁడైనవాఁడు ని
ర్జరుఁ డగునిర్జరేశ్వరునిఁ జంపఁగఁ జాలెడునట్టి వాఁడగున్.
ఉ. అమ్మహనీయమూర్తి విభవాదిక మంతయు నే నెఱుంగుదున్
ముమ్మొనవాలు దాల్పగుచు మూఁడుజగంబుల నేలుచుండున
త్యుమ్మున నెల్లభూతముల కాదియునంత మతండె వాని కా
ర్యమ్మునఁ జేష్టితంబగు సమస్త జగంబును సర్వకాలముల్.
సీ. తొలుత నాభూతనాథుఁడు భూతములు సృజి, యించఁ నెంచిన బ్రహ్మ యేగుదెంచి
భూతసృష్టి యెనర్పఁ బూనవే యన హరుం, డట్లవుం గావుత మనుచుఁ బలికి
భూతదోష మెఱింగి పోయిజలంబులఁ, మునిఁగి తపం బేండ్లు పూండ్లు చేసె
శూలి రాకకుఁ బెద్దకాలము వేచి వి, రించి సృష్టినిఁ బూనరింప నొకనిఁ
తే. దలఁచినంతన కలిగించి పిలిచి వాని, కర్జ మెఱిఁగింప నతఁడు నాకంబుఁ బెద్ద
లేకయుండిన సృజియింతుఁ గాక యనుము, నబ్జసంభవుఁ డాతని కనియె నిట్లు.
క. నీకును బూర్వజుఁ డగు హరుఁ, డేకాలమునాఁడొ నీటియిక్కటనడఁగెన్
నీకంబుఁ బెద్ద యెవ్వఁడు, లేకుండెం గానఁ జేయ లెమ్మా సృష్టిన్.
శా. అంత నప్పరమేష్ఠి నియోగంబున నప్సరుషుండు దక్షాదుల నేడుగురు ప్రజాపతులం

బుట్టించుటయు వాడు చతుర్విధం బగుభూతగ్రామంబు సర్వంబును సృష్టించి రాభూతంబులు పుట్టినమాత్ర నాకలి దప్పులకోర్వం జాలక దక్షప్రజాపతిం భక్షింపం బాఱుటయు నాతండు పితామహునిపాలికిం జని దేవా! నేను పుట్టించినభూతంబు లన్నము లేక నన్నే భక్షింప నున్నవి గావున వీని కాహారమ్ము గల్పింపు మని ప్రార్థించుటయు పితామహుం డోషధులను వృక్షలతాగుల్మంబులను స్థావరజంగమంబులగుదుర్బలభూతంబులు బలిష్ఠభూతంబులకు నన్నంబుగాఁ గల్పించిన నీభువనంబు భూతసంఘోహసాంద్రంబై యొప్పిన నప్పరమేష్ఠి సంతుష్టుం డయ్యె నయ్యెడ. 92

శా. భూతేశుండు జలంబుల న్వెడలి సమ్మోదమ్మున న్వచ్చి సం
భూతంబై జగమెల్ల నిండికొని పెంపు గాంచి యున్నట్టిత
ద్భూతవ్రాతము బాచి యేచినకృధ్ధ బ్రూంగాది నైజోన్నత
ఖ్యాతిం బొల్చిన లింగము న్వెడలికిం వీక్ష్య జైచె నేలం బడ్డ. 93

వ. అట్టియెడ సీరజభవుం డెట్టకేల కాభవునిం జేర నరిగి కోపాటోపోపశమనంబు చేయుచు ని ట్లనియె.

క. సలిలంబులఁ జిరకాలము, నిలిచి పొనర్చినది యేము నీవీలింగం
బిల వైచి తేమికత మని, పలికిన రుద్రుండు మాఱు పలికె నతనికిన్. 95

ఉ. భూతతతిన్ సృజించుటకుఁ బూనిన నేను దపింప నీటిలో
బ్రీతి వసించి వచ్చితిని నేఁటొకరుండు తదీయసృష్టి నా
త్యాతతరీతిఁ జేసెఁ బ్రజ కన్నము నోషధి సాధ్య మయ్యె నా
కీతఱి సృష్టిసాధన మిదేటికి లింగ మటంచుఁ బుచ్చితిన్. 96

వ. అని చెప్పి యప్పు డప్పరమశివుండు నిజక్రోధం బుపసంహరించుకొన కవిమన స్కుండై ముంజవద్గిరిపాదంబునకుం జని తపంబుండె నంతఁ గొంతకాలంబున కతీత దేవయుగంబున. 97

—రుద్రుండు దేవతలు సేయుయజ్ఞంబు సేసినకథ—

మ. సవనంబొండు శ్రుతిప్రమాణపరతన్ సంధింపఁగా నెంచి ముం
దివిషన్నాయకు లెల్లరుం గలిసి తద్విధ్వంసనిర్ధ్వ్యుక్తి
నవిమర్శంబుగ సంతరించికొని తత్సంబంధభాగార్థులం
దక్షకీర్తిన్ నవరించి రుద్రుబమహత్వం బాదయం జాలమిన్. 98

వ. అద్దేవదేవునకు హవిర్భాగంబు కల్పింపక యజ్ఞంబు ప్రవర్తింపఁ జేయుచున్న నెఱిగి యగ్గురుం డాగ్రహించి లోకయజ్ఞ క్రియాయజ్ఞ గృహయజ్ఞ పంచభూతనృయజ్ఞంబుల జగం బెల్లఁ దొల్లిం బగుటంజేసి లోకయజ్ఞ మనుష్యయజ్ఞంబులఁ బంచ

కిష్కుప్రమాణం బయినయొక్కకోదండంబు సృజియించి దానికి ఫణటాకారంబున నారి గావించి సన్నహనంబున యజ్ఞాంగచతుష్టయం బమరించి దానిం గొని దేవ యజనస్థానంబునకుం జనుదెంచి యున్నంత నిత్యబ్రహ్మచారియు నవ్యయుండు నగు నమ్మహాధనుర్ధరుం గాంచి. 99

మ. ధర గంపించె ధరాధరంబులు గదుం దార్మాఱు లయ్యెన్‌దివా
కరచంద్రాగ్నులు వెల్గ మాని రపు డాకాశంబునం దారకో
త్కర మిట్టట్టుపడెన్ సమీరగతి శాంతం బయ్యె లోకంబునం
బరివర్తించెను జిహ్మచీకటులు స్పష్టం బయ్యె నగ్నంబునన్. 100

మణిరంగము. వేల్పు లెల్లరు వేఱిచి ఱిచ్చి, పొల్పుమీ వెఱఁ బొందిరి యజ్ఞం
బల్పమై ప్రతిభాక్షతి డిండెక్, గల్పకాలజగం బన నయ్యెఁ. 101

వ. అయ్యవసరంబున. 102

శా. రుద్రం డగ్రలు వెల్లగిల్లెడు గతిన్ రూక్షంబుగా నార్చుచున్
రౌద్రాస్త్రం బరివోసి యేసె నది గోత్రాభాగముం గప్పి ని
ర్నిద్రార్చిప్రభతోడ డాయుటయు నార్తిన్ యజ్ఞ మగ్నిక్రియా
నిద్రాణం బయిపాతె నిల్చి యగుచున్ శీఘ్రాతిశీఘ్రంబుగన్. 103

క. మృగరూపంబున నగ్నిం, దగిలి మఖం బిచ్చువాఁడు తనవెన్నడి రా
గగనమున కెగసి నిలిచెన్, మృగరూపము గానవచ్చు నేటికి నింగిన్. 104

వ. అట్లు యజ్ఞంబు ఱోయిన యజ్ఞభుజులు నష్టసంజ్ఞులై యున్నంత నంతకాంతకుండు.

సీ. సవితృనిభాహుల్ సడలంగఁ దెగనేసి, భగునిగ్ర డ్లూడి రాఁ బట్టి మెఱికి
పూషునిదంతముల్ పొడిపొడిపైమై రాల్చి, క్రోధమూకారము గొన్నపగిది
వెలుఁగుచుండఁగ నట నిలువ నోపక యజ్ఞ, భుజులు యజ్ఞాంగముల్ పోహణ చెడి
పఱచియు నలుగడఁ బఱవ నేరక చచ్చి, నట్లట నుండియు నడలు గుడువ

ఆ. వెంట నంటి తఱిమి వింటి కోపున గ్రుచ్చి, పరిహసించి నిలువఁ బట్టి పోవ
నీక తూలపుచ్చ వాఁకొని రా వింటి, గొనయ మూడిపడుత మనుచు సురలు. 106

వ. అట్లు పలికి నంత గొనయంబు తునియ లగుటయు దానిం జక్కఁ జేసికొనునంత నాత్మీంబకుని చెంత కెల్లదేవతలు యజ్ఞాంగంబులతో వచ్చి శరణంబు సొచ్చుటయుఁ జిచ్చఱకంటివేల్పు వేల్పులకుం బ్రసన్నుండై ప్రసాదం బనుగ్రహించి. 107

క. తనహృదయంబునఁ బొడమిన, ఘనకోపము వుచ్చి నీటికరడులలో వై
చిన కటి ఘోరానల మై, చెనయుచు నీర్ష్యామి నింకఁ జేయుచు నుండెన్. 108

వ. ఇట్లు ప్రశాంతుండైన పరమేశ్వరుడు సవిత్రృభగప్రూషుల కుభుజనేత్రదంతుల ను
గ్రహించి యజ్ఞం బెప్పటి నొప్ప నట్లు సేయుటయు. 109

క. దేవతలు మరల యజ్ఞము, గావింపం దొడఁగి హవ్యగణములభాగం
బావామదేవమూర్తికి, నై వెలయం చేసి ధన్యు లైరి నరేంద్రా. 110

ఆ. అమ్మహానుభావుఁ డప్రసన్నుం డైన, జగ మడంగు సుప్రసన్నుఁ డైన
నెఱిఁగడంగు దాన నీప్రజ లీల్గిరి, గాని ద్రాణిశక్తి గాము తెలియ. 111

మాణవకము. నీవు మదిం దేనికిఁ జిం, తావిలుఁడై యుండ కుమా
దేవుప్రసాదంబున కై, భావికృతిం గైకొనుమా. 112

వ. అని గోవిందుండు ధర్మనందనునకుఁ బోధించె నని. 113

క. జనమేజయజననా థున, కనుపమమేధానిధాన మగువైశంపా
యనముని సౌప్తికపర్వం, బునఁ గలకథయెల్లఁ దెలిపె ముదమెదఁ బొదలఁగ. 114

ఆశ్వాసాంతము.

మ. కవచంబుల్ విడనాడి నిర్భయగతిన్ గన్మోడ్చి నిద్రించుపాం
డవపాంచాలురఁ జంపె నన్ననుడి విన్న మృత్యు వెవ్వైన నీ
భువి నీవారికిఁ దప్ప దం చెఱిఁగి నిఁ బూజించి సేవించి మృ
త్యువుభారిం బడకుండ నీకృతి నొసగున్ సర్వలోకేశ్వరా. 115

గద్యము

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతం బయిన శ్రీకృష్ణభారతంబునందు
సౌప్తికపర్వంబున సర్వంబును
ద్వితీయాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ

ఉ. సుప్తులఁ బట్టి బ్రాహ్మణుఁడు సూత యొకుంగక కోసి చంపుటన్
సౌప్తిక మన్నపే ర్వడసి సర్వజగజ్జనకోటియం దభి
వ్యాప్తికి నైనపర్వ మిది వ్యాధియు నాధియు వేపుచున్న ని
ష్టాప్తము గా రచించె నెనయం గవిరాజు విరాజమానుఁ డై.

శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

స్త్రీపర్వము- ప్రథమాశ్వాసము.



పాదభక్తియుక్తి
శ్రీ పాదాన్వయ మెసంగు శీతిశులమంద్ర
భూపాలసేవ్యమై నే
నాపరమాన్వయభవుండ నని కొల్తు నజా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కి ట్లనియె. 2

—జలప్రదానికపర్వము—.

క. జనమేజయజనవల్లభు, డనుపమమేధానిధాన మగువైశంపా
యనమునిదిక్కు మొగం బై, వినయంబున నడిగె సవలివృత్తం బెఱుఁగన్. 3

తరువోజ. తనసైన్యమును సుయోధనుఁడును గాల, ధర్మంబు నొందుటం దా విని చీఁకు
పొనరించె నెట్లు కృపుఁడును భోజుండుఁ, బోయి రె ట్లాగురుపుత్రుండు వ్యాస
మునిచెంత కేటికిఁ బోయె ధర్మజుఁడు, పుత్రు లందఱుఁ డెల్లి పోయిన వెనుక
నొనరించె నె ట్లింతయును దెల్సు మనుట, యును విని వ్యాసశిష్యుం డిట్లు లనియె. 4

చ. సుతశత మట్లు కూలుటను శోకమహానలదహ్యమానుఁ డై
హతశతశాఖ మైనతరు వట్లలు క్రమో డ్వడి చెయ్వు దక్కి మూఁ
గతెఱుఁగున న్విచారఫలకంబునఁ జిత్తము నిల్పి యున్న భూ
పతిఁ గని సంజయుం డిటులు పల్కె నయంబున నూఱడించుచున్. 5

సీ. శోకించె జేటికో క్ష్మోణీశ! నీశోక, మునకుఁ బారము గల్గఁ బోదు వినుము
పడియె నక్షౌహిణుల్ పదియు నెన్మిదియును, దేశాధిపతు లెల్లఁ ద్రెళ్ళ నైరి
మడిసిరి పితృపితామహపుత్రపౌత్రులు, జ్ఞాతిసుహృజ్జనమితి సమసె
సర్వసర్వంసహా జనశూన్య మయ్యె నీ, యవినయంబున నైనబవరమునను
తే. ఆనుపూర్వ్యము గాఁగ వా రందఱకును, శ్రేతకార్యము లొనరింప విహిత మనుఁడు
నతఁడు వాతేరితం బైనతీతిజ మట్లు, శ్రేఁటు వడ్డమృగం బట్లు వ్యధి వ్రాసె. 6

వ. వ్రాలి సోలి కొంతసేపటికిం దేరి దేవుర్దించుచు నిట్లనియె. 7

—ధృతరాష్ట్రుండు పుత్రశోకంబునం బొక్కుట—

ఉ. పుత్రులు పౌత్రులున్ సచివపుంగవులున్ సుహృదుల్ సగోత్రులున్
ధాత్రితలంబు వాసిరి నుతప్రభుతా స్వతరాజ్యలక్ష్మియున్
శత్రులఁ జేరె నిప్డు జరజర్జరితాంగము లూనపక్షమా
పత్రి యనంగ దుఃఖములపాల్పడ నైతి నిఁ కేమి చెప్పుదున్. 8

ఆ. క్షీణరశ్మి యైనచిత్ర భానుఁడు వోలె, సర్వసంపదలును సన్నగిల్లె
జీఁకు వృద్ధు నగుచుఁ జెన్నఁటి పోయిన, యితఁడు బ్రదుకు కెట్లు క్షితితలమున 9

సీ. పొత్తు పొసంగింపఁ బురుషోత్తముఁడు వచ్చి, శ్రేయోభిలాషి యై చెప్పె నొప్ప
ద్వైపాయనుఁడు జామదగ్న్యుఁడు నారద, ముఖ్యులు సెప్పరి బుజ్జగించి
ద్రోణభీష్మాదు లీదర్బుద్ధి వల దని, బుద్ధు లెన్నఁ జెప్పి రిద్ధబుద్ధి
చెప్పులు చల్లుట వోఁ జెప్పి మీవిదురుండు, ప్రార్థించి కోపించి పంతగించి

తే. యేను దుర్బుద్ధి నగుట నే రెట్లు లొత్తి, చెప్పినను గాని విన నైతిఁ జేయ నైతిఁ
బాండుపుత్రుల రావించి ఎగపాలు, వారి కీ నైతిఁ దుద కిట్టివాఁడ నైతి 10

క. అని ధర్మోధనదుశ్శాసనముఖ్యులు పుత్రు లెల్ల సమసిరి కర్ణుం
డును ద్రోణుఁడు సుహృజ్జన, మును ద్రెళ్ళిరి నాదఁ జెడ్డి లులివడుదానన్. 11

ఉ. తొల్లిటినాదుజన్మములఁ దొట్రిలి చేసినదుష్కృతంబు లి
ట్లల్లి ఫలించుఁగట్టలు స్వయంభు వొనర్చినవాఁడు గాన నేఁ
దెల్లము గాఁగ దుఃఖజలధిం బడి పారము గాన కుంటి నీ
యెల్లజగంబులం గలుగఁ డెవ్వఁడునే ననుఁ బోలు దుఃఖి యై. 12

వ. అది యట్టిద కావున. 13

క. వివరింప నిపుడు నన్నన్, వివృతం బగుబ్రహ్మలోకవిపులాధ్వమునం
జవిలినవానిఁగఁ గనుఁగొం, ద్రు వడి స్వడి సంశితవ్రతులు పొందుసుతుల్. 14

వ. అని బహువిధంబులం బలవించుసతని నుపశమింపం జేయుచు సంజయుం డి ట్లనియె.

ఆ. వేదనిశ్చయములు వివిధశాస్త్రాగమములును వింటి వృద్ధమనులవలన
మున్ను సంజయుండు పుత్రశోకార్తుఁడై,యున్న నాటిమాటయును నెఱుఁగుదు. 16

ఆ. సుహృదు లాడు నుడులు సుతయు విన నైతి,ననుచు నీవ యంటి వట్టియెడలఁ
గట్టివంటి నీదు ఘనతరబుద్ధియే,యింత తెచ్చి దాని కేల వగవ. 17

ఉ. నీవేంద్రా నాఁడు నీ కొడకు దుర్యోధనకు దశ్యాగ్నిఁ దా రథేయుఁడను

శకునియు లో నగువారు మంత్రులు వారు సెప్పి నట్లెల్ల నతండు ప్రవర్తించెం గాన గాంధారియు భీష్మ ద్రోణ విదుర కృప కృష్ణ నారద పారాశర్యాదులు చెప్పిన చొప్ప లొప్ప లని పరిగ్రహింపఁ డయ్యె వాఁడు దుష్టుండు దురహంకారుండు క్రూరుండు ధర్మంబు సంస్మరింపక నిత్యంబు యుద్ధంబు యుద్ధం బని సర్వాత్మయంబు గావించుకొనియె నీవు మధ్యస్థుండవును సమచిత్తుండవు నై శమంబు దలంపక కొడుకు తీపిం జేసి వాని కొండాడ కింత వచ్చుకొంటి విది దైవనోదితంబు దీనికిం జింతించిన ఫలం బేదు వినము. 18

క. శ్రుతమున్ సత్యము బుద్ధి, ప్రతిభయుఁ గల నిన్ను వంటి పండితుఁ డెపుడున్
మతి గలఁగి మోహపరవశ,గతి గలఁ డై కుందఁ డెపుడు కురివనాథా. 19

క. మును మున్న యుండఁ గాఁ దగు,జనునకు విజ్ఞాన మెల్ల సడిపడఁ బ్రోదున్
మనమునఁ బశ్చాత్తాపం,బున నావుఁ మనుచు నేర్వ్ బోలునె చెపుమా. 20

భుజంగ. చతుర్థ జున్ను వీక్షించి సంరంభియై యేఁ,డ్రిలు దానిఁ గాంక్షించి తే నెంచిపాతం
బెఱుంగ న్వివారింపకే యెక్కి చా నై, నెలు దప్పవాఁ డిట్లు నీ పైతి వెన్నఁ. 21

క. ఏడిచి యర్థము లందం, బోఁ డేడిచి ఫలము లొందఁ బోవండు ప్రియం
బేఁడిచినఁ గాదు మనుజున, కేడు పనర్థములమూల నేడుపు తగునే. 22

క. తా నగ్ని తెచ్చి యిచ్చున్, దాని స్వవస్త్రమునఁ జుట్టి తగులంబయిచోఁ
గానంగ లేక దుఃఖిం, బూనెడుమనుజుండు ప్రాజ్ఞుఁ డో తలపోయన్. 23

తే. కొడుకుతోఁగూడి నీ వాడునుడువు లనెడు, ననిలమున రేఁచి నీలోభ మనెడునేయి
వేల్వఁ బడి శరనమిధల వెల్లునర్జు,నాగ్ని నీవారు శలభంబు లైరి సూవె. 24

వ. నీ వింక ధైర్యంబు చిక్కఁ బట్టకొని సమాహితచిత్తుండ వయి శోకం బడుగు మనియనేకవిధంబులనాశ్వాసించుచున్న సమయంబున విదురుండు సనుదెంచి ధృతరాష్ట్రుం గాంచి సుధామధురోక్తుల నాదరించుచు ని ట్లనియె. 25

—విదురుండు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు సెయుట—

క. లే లెమ్ము పెడఁగువడువున, నేలం బడి పొరలె దేల నృపవర ! నిన్నుం
దేలుప నేరును జాలరు, నీలోన నీవె శాంతిని గొన వలయున్. 26

ఆ. సర్వసత్వములకు సతము పరాగతి, సర్వమును జూచు స్రష్త మగును
ధరణిలో నఁ జీవితము మరణాంతము, వగవ దగునె యిట్టితగులమునకు. 27

నీ స్రుక్కఁ బట్టు జనుండు శూరునినో భీరుని, కలిమిలేములు వానికడన లేవు
సమర మొనర్పనిజనులును జత్తురు, చాక యుండు రొనర్చి జగతి యందు

గడవ నీఁదఁగ లేఁడు కాలావధి నొకఁడు, చా వెల్లవారికి శాశ్వతంబ
మొదల లేకయు మధ్యమున నుండియును వెన్క, లేనిభూతములకై లిప్స దగిదు
తే. ఏఁడ్చినను జా వెపుడు తప్ప దేడ్వకున్నఁ, దప్ప దిట్లు సంసిద్ధ మీధరణియందు
నిశ్చయం బగుదానికి నీవు వగవ, రా దనుచు నీకుఁ దెలియదే రాజచంద్ర. 28

ఉ. గాలి తృణంబులం బలెను గాలమ కైకొను భూతకోటులం
గాలము దైవ మెప్పుడును గల్గరు దానికి శత్రుమిత్రు లా
కాలమె సార్థమై దివిముఖంబున నేగెడు వారిముంగలన్
లీల మెలంగు నెల్లపుడు లేవడి లేసిజవంబుపెంపునన్.
తే. శాస్త్రము ప్రమాణ మగునేని సంగరమునఁ, దెగి పరంబను గైకొన్న మగలకెడఁద
వగలఁ బొగలంగ నొప్పదు వారు దేవ, నేవ్యులను దివ్యవైభవాంచితులు తెలియ.
సీ. అనిమొనం దెల్లినయట్టినీవారలఁ జూచి యెఱుఁగ వాదిఁ జూడ విపుడు
లేవు వారికి నీవు లేము నారును నీకు వారికై చింతింప వలయునొక్కొ
చచ్చి స్వర్గంబును జంపి సత్కీర్తినిఁ, బోరాటమునఁ గాంత్రి పోటుమగలు
సమరాహితుల కింద్రఁ డమరించు నెల్ల కా,మముల నాతిథ్యము మదిఁ దలంచి
తే. యజ్ఞదానవ్రతజపవిద్యాతపములు, నగుగతులకన్న రణహతు లైనవారి
గతులుపరమోత్తమములనిఘనులుమూని,సత్తములువల్కుచుంద్రశాస్త్రములనెఱిఁగి.
క. శూరశరీరానలమున, వారు శరాహుతులు వేల్చి వరయజ్ఞములం
గోరి పొనర్చినవారలు, వారికి యజ్ఞాధికఫలంబు వచ్చుట లరుదే. 32
ఉ. క్షత్రియకోటికిఁ రణముకంటె వరం బయి యొండు లేదిలన్
క్షత్రియు లైనవార లతిసౌఖ్యమునం జని స్వర్గమార్గముం
బాత్రతఁ గాంచి రిందు వగవం బని లే దని నీకు నీవ లో
క్షత్రయవృత్తముం దెలిసి కార్యగతి న్విడకుండు మొప్పగున్. 33
మత్త. వేనవే లగుతల్లిదండ్రులు వేనవే లగుపుత్రులున్
వేనవే లగుపత్నులుం బ్రభవించి నీతొలిపుట్టులన్
స్వానుభూతికి నైరి నీ విపు డందు వేనికిఁ గుందుదో
వేని కివ్వఁడు చుట్టమో పృథివీతలేశ్వర చెప్పుమా. 34
క. భయశోకస్థానాయుత, నియుతంబులు నాఁడునాఁడు నెఱిదప్ప జడున్
బ్రియముగఁ బొందుచు నుండును, సయవిదునిం బొందఁ బోవు నాఁదెలియఁగఁగన్.
తే. కాలమే భూతములఁ బెంచుఁ గాలమె పరి, ణతియొనర్చును కాలమె మృతి యొనర్చు

గాలమే యెల్ల నిద్రింప మేలుకొనును, గాలగతి మీఱి నేటికిం గాదు సెలియ. 36

తే. జవ్వనము రూపమును ద్రవ్యసంచయంబు, జీవితంబు నారోగ్య మిత్కీతితలమున
యఁగ దనిత్యము లని పండితాగ్రగణ్యు,ల్లమున నెప్డు ప్రేమింపకుండు నధిప. 37

సీ. ఎల్ల మిథ్య యటంచు నెఱఁదఁ ద్రిప్పకొనంగ, నొప్ప దుఃఖింపఁగ నొప్పదెపుడు
దుఃఖించినం ధృతి దూలుటే కాని ప్ర,తిక్రియ కింతయుఁ దెఱువు గాదు
చింతింప కుంటయే చిత్తదుఃఖవ్యాధి, కొనరినభేషజం బనిరి బుధులు
చింతించినకొలంది శాంతి నొందక పెచ్చు, పెఱుఁగు దుఃఖం బని యెఱుఁగు మీవు

తే అప్రియసమాగమంబున సుప్రియ విర, హమున నిల నల్పబుద్ధు లహర్నిశంబు
మానసికదుఃఖముల నల్పమాత్రమయిన, సుఖమెఱుంగకతపియింత్రుచుమి నరేంద్ర.

తే. ధర్మమర్థము సుఖమును దవుల నీదు, వగపుకార్యార్థములు దాన వదలి పోవు
తుష్టి లేనట్టి జనుఁ డెప్డు దుఃఖ మొందుఁ, బండితుఁడు సంతసించు నెప్పట్లనందు.

క. మానసదుఃఖము ప్రజ్ఞా,నూనప్రభ నడఁగు దేహజోన్నతదుఃఖం
బౌనన మునుమన డిందుఁ, జ్ఞానికి నివి శాంతిసాధనమ్ములు సూవే. 40

మ. కునుక న్వేండియుఁ దానునుం గునికెడిం గూర్చున్నఁ గూర్చుండుఁ బా
ఱినఁ బాఱు న్వెనుదన్ని పూర్వకృతమై జేయంగ నో కర్మ మె
ప్డును దేహిం బెడఁబాయ కుండి ఫలముం బుణ్యంబు పాపంబు నా
జనుఁ రెంట సుఖదుఃఖరూపకముగాఁ బొందించు నెల్లప్పుడున్. 41

మ. తనకుం దానె సఖుండు దానె పగయుం దానే క్రియాసాక్షియున్
దనపుణ్యంబును బాపమున్ సుఖము నంతన్ దుఃఖముం గూర్చెడిం
దనకావించినదానికన్న ఋణమాత్రం బైన భిన్నంబు గా
జనుఁ డిం దందు ఫలంబు నొందఁ డని శాస్త్రంబుల్ ప్రమాణం బగున్. 42

వ. అని చెప్పిన విని ప్రజ్ఞాచక్షుండు సంజయుదిక్కు మోము వెట్టి నీసుభాషితంబుల
నామనోదుఃఖంబు దూరం బయ్యె నియ్యెడ నీవలన వెండియు న్వినఁ నెంచితిఁ బండి
తుం డిష్టానిష్టవియోగసంయోగంబుల నయిన మానసదుఃఖము లెట్లు విమచుం
డెప్పు మనిన విదురుఁడు వెండియు.

విదురుండు గృతరాష్ట్రున కంసారగహనంబు తెఱం గెఱింగించుట.

క. ఎందున దుఃఖంబగునో, యెందున సుఖ మగునొ కూడి నెఱిగిన మతితో
నందందుఁ దగుఁగుండిన, డెందంబున శాంతి నొందెడిఁ బ్రభుఁడిలన్. 44

తేభాంగి. ఈకానవచ్చునది యెల్లయుఁ దలపఁ, బాకోనశాశ్వతమునా నెఱుఁగుమీ వీ
లోకం బనంటివలె లోఫల నసారంబై కానిపించి యిసుమంతవ నశించున్. 45

సీ. అజ్ఞులుం బ్రాజ్ఞులు నర్థవంతులు నర్థ, హీనులు హీనులు మానవంతు
లందఱుఁ బితృవనం బంది గతజ్వరు, లై నిద్ర నొందిమునట్టివార
పలలశూన్యము లస్థిపంజరంబులు నర, ములప్రాపు లగు దేహములను గల్గి
జీవు లచ్చో నేవిశేషములం జూడ, నోపనివారలై యుందు రెపుడు
తే॥ లేదు కులమును రూపము లేదు గౌర, వమును బ్రజ్ఞావిశేషమావనమునందు
మోహపాశములనుమాటపోసఁగఁబోఁడ, నుష్మ్ర తానుభవముదక్క దొడరఁ బెదియు.

ఉ. దేహము వాసి వే ఱయిన దేహమున న్వసియించినట్టి లు
త్సాహము పెంపునఁ బొరుగుఁ దాల్చి వ్యవస్థను వీడి యన్యముఁ
మోహము చేసి నట్లు తలపోయుఁగ జీవుఁడు తాను బొందు ని
ర్దేహము వాసి యొండొకఁడు దేహము నొందును నుంపు నెప్పుడున్. 47

క. తనచేసినకర్మంబున, జనునకుఁ గష్టంబు సుఖము సమకురుచుండున్
గొను స్వర్గము సత్కర్మ, మ్మున నరకము పాపకర్మమున నిక్కముగన్. 48

ఉ. కుమ్మరి నుట్టి సారెపయిఁ గొట్టినయప్పుడుఁ గోయునప్పుడా
వమ్మిన నెత్తునప్పు డొకవంకను బెట్టినయప్పు డెప్పుడో
వ మ్మయి స్రయ్యు భాండ మటువంటిద దేహము గర్భమందొ జ
న్మమ్మునసనో దినంబులనో మాసములనుగనో వర్షమందునో. 49

తే. బాల్యమందున కాని యౌవనమునంద, కాని నామారమందున కాని వార్ధ
క్యమ్మునందున కాని కర్మమ్ములకలిమిఁ, దెగు నవశ్యము దానికి వగవ నేల. 50

క. జనుఁడు జలాశయమంబున్, మునుగుచుఁ దేలుచును నాడుపోలిక గర్మం
బున గహనం బగుసంసృతి, మునుగుచుఁ దేలుచు మెలంగు మూఢుం డగుచున్.

తే. జ్ఞాని సంసారమునయందుఁ గానఁ బడియు, బురద నుండిన కుమ్మరిపురువురీతిఁ
దనవివిజ్ఞానమునఁజేసి శర్దతాధు, లెదకు నంటించుకొన కుచ్చపదము నొందు. 52

వ. అని చెప్పిన ధృతరాష్ట్రుండు సంసారగహనం బెట్లు తెలియం దగుఁ జెప్ప మనిన
విదురుండు దాని నానుపూర్వికం జెప్పెనవిను మని మొదలియును. 53

తరువోజ. సుదతిగర్భమునంమఁ జొచ్చి శుక్లంబు, శోణితకలితమై సుకఁ బిండ మగుచుఁ
బదిలమై నెలలైదు వచ్చినయప్పు, పర్వి సర్వాంగముల్ వరగర్భ మైన
యది వలలామేధ్యమందుఁ బొరొందు, యవలఁ బై నడుగులు నమగున శిరము
పొదల యోనిద్వారమును బొంది క్లేశ, మున కయి యెట్టకేఁ బుడమిపై బడును.

మ. పుడమిం బీరిన దాదిగా గ్రహములుఁ భూతంబులుఁ దాని నె

వ్వడుమును గుక్కలు మూఁగి యూపిరుమును బోలెఁ గ్రసింపంగ నెం
చెడు రోగంబులు వెన్నుఁ దన్ను వెనుకం జిత్తేంద్రియార్థంబు లే
ర్పడి నానావ్యసనంబులం గుమపుచుం బాధించి వేధించెడిన్. 55

చ. అపు డిది కూడుఁ గూడ దనునట్టి దెఱుంగక దుష్టచిత్తుఁడున్
వ్యపగతసాధ్వసుండు నగునామనుజుండు నికృష్టకార్యముల్
చపలతఁ జేసి లేశమును జ్ఞాన మెఱుంగక సంచరించి దే
హపతన మైనమీఁద శమనాలయముం జని వేతనం బడున్. 56

సీ. తను దాన వధ్యుఁడౌ నని తెలియక క్రోధలోభభయోన్మత్తుఁడై భవంబు
నడపుచు నేఁ గులీనుఁడ ననన్యుఁ డకుటీనుఁ, డే నుత్తముఁడ వాఁడు హీనుఁ డేను
ధని వాఁడు నిర్ధనుం డని దర్పమునఁ దృప్తుఁ, డై యెల్ల నశియించు నని యెఱుఁగక
తెలివి యింతయు లేక తెగి యెల్లరును బోలెఁ, బిశృవనంబున కేగి వెతలఁ గుడిచి

తే. కుందు నజ్ఞాని సుజ్ఞాని యిందుఁ బుట్టి, సర్వసముఁ డయి నన్మార్గసరణి మెలఁగి
తుదమ నుత్తమపద మొందు నిది యెఱింగి, యుత్తమం బైనపదమునీవొందు మఖిప.

వ. అని చెప్పిన ధృతరాష్ట్రుండు మఱియు సంసారధర్మగహనత్వంబు సవిస్తరంబుగం
జెప్ప మనిన నతండు నా వినతెఱుంగునం జెప్పెద నవధరింపు మని యి ట్లనియె.

మ. మును సంసారమున న్మిలంగునొకవిప్రు డొక్కనాఁ డొక్కఁడే
జనుచుఁ వ్యాఘ్రమృగేంద్రగంధగజసంచారోగ్రసందర్శనం
బును గ్రవ్యాదసమాకులంబు భయదోద్భూతోన్నతారావ మై
చనుకాంతారముఁ జొచ్చె మృత్యుముఖ మిచ్ఛం జొచ్చుచందంబునన్. 59

తరువోజ. హృదయంబు చలియింప నిల మెట్టఁ గాళ్లు, లిట్టట్టుఁ దొట్రిల నెంతయుఁ బెగడు
గదుర రోమాంచము గడుఁ బర్వ నంగుఁ, గడకళ్లఁ గడలెల్లఁగనుచు
నెదియు ది క్కసుమంత యే పాంతఁ గనక, ధృతిమాలికడుఁజాలినెఱియుచిత్తమునఁ
బద మిడుచుఁ బంసు పాటు నెంతైనఁ, బఱవంగ నెంచుచు భయపడుచుండె. 60

వ. అంతఁ గొంతదూరం బట్లు పోయియున్నవ్వుము. 61

సీ. ఆభీషణారణ్యమా దెసుఁ జూచిన, నొత్తుగ నుపు లొడ్డి యుంట తోచె
నంత ఘోరాకార యగునొక్కకామిని, వచ్చి చేతులఁ గ్రుచ్చి వానిఁ బొదివె
నైదేసితలలతో నతిఘోరనాగముల్, నడగొండలో యన నడువ సాఁగె
నటఁ ద్వీణసంఘన్న మై తీవగుంపులో, నుదపాన మొక్కఁడు పొదలుచుండె

తే. నందు నంతందుఁ బఱచునయ్యవనిసుతుఁడు, కూలి కాళ్ళకుఁ బెనుఁదీవ లోలిఁ జుట్టు

కొనఁగఁ దలక్రిందుగా వ్రేలె బననపండు, వృంతమునఁ జెట్టుకొమ్మను వ్రేలునట్లు.

తే. కూపమధ్యమునం దొక్క-కోడెత్రాచు, నాలుకలు గ్రోయుచుండె నవ్వేళ నాఁకు
తలలు పండ్రెండు గాళ్లును గలగజంబు, ఘీంకరించుచు నానూతివంక వచ్చె. 63

ఉ. కూపముచెంత వృక్షమునఁ గొన్నిమధువ్రీతముల్ మధూన్నతి
బ్రోపడ సంతరింప నలుపుం దెలుపుం గలమూషికేంద్రముల్
కోపముతోడ నమ్మొదలు గొట్టుచు నుండ స్రవించునామధు
వ్యాపృతి నైనధార లతఁ డాకలి తీఱుచు క్రోలె వ్రేలుచున్. 64

వ. ఇట్లు దుర్గమారణ్యంబున నానాక్రూరసత్వసంబాధంబును వాగురాసందోహదోహలంబును ఘోరరూపాంగనాలింగనసంగతియుఁ బంచశిరోనాగదర్శనంబును దృణచ్ఛన్నకూపపతనంబును నధోనాగక్రోర్యంబును గూపవేలాచలన్నాగభయంబును మూషికేంద్రకుట్టనపాతభీతియు మధుకరకృతసాధ్వసంబును ననుమహోపద్రవంబులం దగులుకొని నూతం బడి వ్రేలాడుచున్నయన్నగుండు జీవితాశం బెట్టుకొని యున్న వాఁడసిన వైచిత్రవీర్యుండు. 65

అ. అకట జాలి వుట్టె నట్లున్న వానికి, స్థితియు గతియు నెట్లు చెల్లె నతఁడు
విచ్యుతగతికిఁ గాక విడుమర నొందెనో, తెలియఁ జెప్ప మయ్య తెల్లముగను. 66

వ. అనిన విదురుం డయ్యా ! యిది మోక్షవేదు లుదాహరించినయుపమానంబు గాని వేఱు కాదు వినుమక్కాంతారంబు సంసారంబు వ్యాలంబులు వ్యాధులు బ్రహ్మాక్షయ యగుననాఁగ నర్ణవోపవిశాని యగుజర కూపంబున నున్నకాలసర్పంబు కాలుండు కాలికిం దగులుకొనియున్నతీవ జీవితాశ కూపంబునుపాంతికంబున నున్నవృక్షం బాయువు షడ్వక్త్రికుంజరంబు సత్సరంబు షణ్ముఖంబులు ఋతువులు వానిద్వాదశపాదంబులు మాసంబులు వృక్షమూలంబు గొఱకికృంతించుమూషికంబులహోరాత్రంబులు మధుకరంబులు కామంబులు మధుధారలు కామరసంబు లిట్లు సంసారచక్రంబు పరివర్తించు నని యెఱింగి విద్వాంసులప్పాశంబులం ద్రెంపఁ జాలమే లందుదు రనిన నాంబికేయుండు పెండియు. 67

భుజంగ. హితం బైనయాఖ్యాన మిట్లీవు తత్త్వ, స్థితిం జేసి వాక్రుచ్చి చిత్తప్రశాంతి
బ్రతిష్ఠించి తింక భవద్భవ్యవాక్యామృతం బారఁ గ్రోలఁ బ్రతిక్షించుచుంటిన్.

చ. అన విదురుండు వెండియును నవ్విధ మెల్ల సవిస్తరంబుగా
వినిచెద నాలకింపు మది విన్న జనుండు వివేకవంతుఁ డై
ఘనతరసంసృతివ్యథలు గల్గి తపించెడు వాఁడు గాక స

జ్ఞానుఁ డన నొప్పి సద్గతుల శాశ్వతసౌఖ్యము నొందుఁ బొందుగ. 69

మ. అతి దూరాధ్వగుఁ డైనపాంథుఁడు విశేషాయాసముం బొందుచున్
మతిసేయు న్నివసింప నచ్చటచట న్మార్గంబునం దట్లు సం
సృతిపర్యాయమునందు గర్భనసతుల్ చేయంగ నో మూఁగ్లు డం
చితచిత్తంబున నట్లు చేయఁడు విపశ్చిద్వర్యుఁ డొక్కఁ డ్డుర్. 70

తే. శాస్త్రవేత్తలు ఘోరసంసారమును వచింత్రు దారుణవనముగా క్షితితలమున
సందఁ బడి యెల్లభూతము ల్భ్రమందుచుండు,జగముమిథ్యయనుచు నెంచుజ్ఞానికక్ష.

సీ. శారీరములు మానసములు వ్యాధులు పరోక్షములు ప్రత్యక్షముల్ గలిగెడు నవి
కోడెత్రాచులు నా నకుంఠితశక్తిమై, నవిశేంబు బాధించు నల్పమతుల
రూపవినాశిని యై పెంపు జెందినజర యంతట్ట జగజ్జనుల వేఁచు
శబ్దాదివిషయముల్ సత్క్రీయూప్రతిబంధకము లై మనుష్యుల కమరియుండు

తే వత్సరంబులు మాసముల్ పక్షములును, పవలు రేలు గ్రమంబున వయసు రూపు
నాయువును మాపుఁ గాలాఖ్య నతిశయిల్లి, కర్మసంయోగమునఁ జేసికొరవేంద్ర.

క. రథము శరీరము తత్సా,రథి సత్వం బింద్రియములు రథ్యంబులు సు
ప్రథితములు కర్మబద్ధులు, రథరశ్ములు నా వచింత్రు ప్రాజ్ఞులు ప్రజ్ఞన్. 73

మత్త. వారుపంబులు వాఁటునట్లలు పాఱఁ జొచ్చినవాఁడు సం
సారచక్రమునం గుఱాలకచక్ర మట్లు చరించెడిక్
సారశేముషి వాని నాఁగఁగఁ బాలినట్టి జనుండు సం
సారవారిధి నీది సంతతసౌఖ్య మందు సమున్నతిక్.

సువృత్తము. సంసారదుఃఖంబు చాలించుపొంకెక్, సంసర్గముం బాసి సాధుప్రసక్తిక్
ధ్వంసంబు గావించి పాపంబు నెల్లక్, హంసం బ్రతిక్షింప యత్నించు టొప్పున్. 75

తే. ఇంద్రియంబుల నరికట్టి యెల్లనాఁడు, క్రోధలోభనిరాకృతుండై ధరిత్రి
నిత్యసంతుష్టచిత్తుండు సత్యవాది, యైనసత్పురుషుఁడు శాంతి నందఁ గలఁడు. 76

తే. యామ్యమీమాస్యాదనముదీనినాశ్రయింప, దుర్బుధులకెన్ని యేవగల్ దొడరుచుండు
దాని విడుమరకై బుధుల్ తత్త్వబుద్ధి, జతన మొనరించుచుందురు స్వాంతమందు. 77

చ. కొడుకులతోడ నెల్లరును గూలినమాట దలంపఁ దాప మ
య్యెడు నది దుఃఖహేతు వగు నిద్ధమతుల్ తమబుద్ధిభేషజం
బడరఁగఁ జేసి దుఃఖరుజ నాఁగియు లోఁ గలతత్త్వచింత నాఁ
బడ నడిదంబునన్ గటకి వ్రయ్యలు చేసి సుఖాతు రెంతయున్. 78

తే. దమము త్యాగము నప్రమాదమును మూఁడు, ఘోటకంబులు శీలమ్ర్తోటఁగట్టి
మానసరథంబు పైనెక్కి మనుజుఁడెడఁద, యమునిభయమిమ్మగిబ్రహ్మలోకమునకేగు.

చ. విభవ మెనంగ యాగములు వేయి పొనర్చుటకంటె సర్వస
న్నిభముగ నిట్టుపాసనుల నిల్చి తపించుటకంటె లోకమం
దభయ మొసఁగునట్టిపరమార్థము ముఖ్యము భూతకోటికేఁ
డభయ మొసంగు వాఁడు తెగినంతన విష్ణుపదంబు నొందెడిన్. 80

క. మరణ మనిష్టము భూతో, త్కరమున కది గాన భూతతతి కెవ్వేళం
గరుణం జూపుచు నుండుట, పరమోత్తమధర్మ మనుచుఁ బలికెద రార్యుల్. 81

ఆ. సూక్ష్మదృష్టి లేని శుంఠులు మోహాపా, శములఁ జిక్కి కొండ్రు జగమునందు
సూక్ష్మదృష్టి గలుగు శుద్ధతత్త్వజ్ఞులు, బ్రహ్మ మందఁ గలరు ప్రజ్ఞకలిమి. 82

వ. అని చెప్పిన విదురునిమాట లేటం గలిపి విచిత్రవీర్యాత్మజుం డాత్మజశోకనంతప్త
చిత్తుండు గావున విసంజ్ఞుఁడై పుడమిం బడియె విదురసంజయప్రభృతు లతని నేద
డేర్చుచుండి రాసమయంబునఁ గృష్ణద్వైపాయనుండు విచ్చేసి దర్శనం బిచ్చె నంతఁ
గొంతవడికి లబ్ధసంజ్ఞుండై లేచి యేచినశోకంబునఁ బాకంబు దప్పి యప్పుడు పారా
శర్యనిరాక పిని పరిదేవనంబు సేయుచుఁ గురుమహీవల్లభుం డతనిదిక్కుఁ మొగంబై.

క. సీసీ మానుషజన్మము, కానంతయు సౌఖ్యదంబు గా దత్యధిక
త్రాసము దుఃఖము గలుగం, గాసిల్లం జేయు సరునిఁ గలకాలంబున్. 84

చ. ధనములు ధాన్యముల్ పసులు దాసజనంబులు పుత్రపౌత్రులున్
వనితలు వైభవంబులును వ మ్మయి పోయినఁ గల్గుదుఃఖ మ
య్యనలముకంటె నత్యధికమై హృదయం బెఱియించెడుఁ బ్రజ్ఞడించెడున్
మునివర! దుఃఖియై నరుఁడు పొల్చుటకంటెను జచ్చు టొప్పగున్. 85

ఉ. భాగ్యవిపర్యయంబునను బ్రాప్తమహావ్యసనంబు గల్గి ని
ర్భాగ్యుఁడ నైననా కిపుడు ప్రాణము పోయినఁ గాని యెంతయున్
భోగ్యమ యైన దుఃఖ మిది పోవుట గల్గదు గాన నింక నో
యోగ్యతపోనిధాన సుఖ మొంచెదఁ జెప్పినయట్ల చేయుచున్. 86

వ. అని పలికి ధృతరాష్ట్రుండు దుఃఖభారంబున నూరకున్నం గని కృష్ణద్వైపాయనుం
డతని కిట్లనియె. 87

—కృష్ణద్వైపాయనుండు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు సేయుట.—

చ. చెలిసినవాఁడ నీ వఖిలదేవమనుష్యవిశేషధర్మముల్

తెలియని దింతయే నరయ లేదు భవన్మతి కెల్ల భూతముల్
పొలియు ననిత్యముల్ వసుధ బుట్టును జచ్చును జచ్చి పుట్టు ని
ట్లలవము దీనికి స్వగచుఁబట్టిది నీ కగునే నరేశ్వరా. 88

తోటకము. కురుపాండవవైరము క్రూరముగా, నెరయం బడె నే నని నీవు గనన్
ఖరచిత్తుఁడు నీసుతు కారణముఁ, బరఁగ నిర్విధి నిర్మిత పద్ధతులన్. 89

తోదకము. ఎవరు శమంబున కెట్లు ప్రయత్నం, బవు నన బేసిన నాలము సిద్ధం
బవుటయుఁ గారుఁడు లాఱుటయుఁ దై, వవిధి నెసంగిన వ్యాఁజము సుమ్మా. 90

దోదకము. వారుమహోన్నతవైభవ మొప్పన్, సారతరం బగుస్థానమునందుం
జేరి వసించిరి చిత్తమునందున్, వారలకై పగవం బఱయన్నే. 91

రుక్మవతి. దైవముచెడ్డుం దప్పఁగ జేయఁ, దేవత లైన ధీరులు కా రో
భూవర నీ కపోల్కి-విచారం, బావట పూ నిది యచ్చెరు వయ్యెఁ. 92

వ. మతియుం దొల్లి నేను దేవతలకుం కార్యం బగు నొక్కయర్థంబువిఱి నది నీకుం
జెప్పెద నాకర్ణింపుము. 93

సీ. ఏ నొక్కనాఁడు మహేంద్రునిసభ కేగి, పర్యంచితిని దేవలోకులకు
నారదాద్యమరర్షివార మానాఁ డందుఁ విచ్చేసి సురలతో నిచ్చ నుండె
నాలోన భూదేవి జాలి వుట్టెడునట్లు, పఱతెంచి తన కేదో పని యటంచుఁ
బలుకుచు దేవళ్ళపాలికిం జని మీరు, బ్రహ్మసభం జేయుప్రతిన దీర్ప

తే. నేమి కత మెంతకాల మే నీభరంబు, మోయ వలయునో నాయెడఁ జేయుఁడి కృప
నాపుడు సదస్యమునయందు నలువుమీఱు, ననజనాభుఁడు తా నిట్టు లనియె నగుచు. 94

మ. ధృతరాష్ట్రుం డను రాజచంద్రునకుఁ బృథ్వి న్నూఱ్వరాత్మోద్భవుల్
స్తుతియింపం బ్రభవిందు రందు మొదటఁ దద్యోధనుం దొప్ప న
ప్పతి నీభర మి దంతయుం దొలఁగి పోవం జేయు నాక్షేత్రమం
దతిఘోరంబుగఁ బోరగుం దెగుదు రాయాధీశులున్ భూజనుల్. 95

వ. నీ వింక నిశ్చింతముగఁ బోయి లోకధారణం బాచరింపు మని బోధించి యంపిపుచ్చె
నాకర్ణింపుము. 96

మ. కలిరాజాంశమునన్ సుయోధనుఁడు నీగాంధారిగర్భంబునం
గలిగెన్ లోకవినాశనార్థము మహోగ్రప్రక్రియాదక్షుఁడున్
ఖలుఁడున్ క్రోధనుఁడుం దలంప ననుజుల్ గర్ణాదులు న్వానికిం
దులయై వానిగణంబులం గలిగి రీతుల్ దప్పి రప్పట్టగన్. 97

క. రాజెట్టిరీతి మెలఁగెడు, భూజను లారీతి మెలఁగఁ బోయెద రెన్నఁ
రాజే కారణ మగు నా,భూజనులస్వర్తనంబు పోషించుటకున్. 98

ఆ. దుష్టచిత్తుఁ డైనదుర్యోధనునిఁ గూడి, నీదుపుత్రు లెల్ల నెగులు గుడిచి
పోయి రిట్లోలిఁగి మను నారదాదులు, చెలియఁ జెప్పి రెల్లఁ జెల్లముగను. 99

క. తమచేసినయపరాధ, క్రమమున నీపుత్రు లెల్లఁ గడతేరిరి దు
ష్టమతులు వారలకై యి, ట్లమలాత్మ్మ చెడంగ శోక మందం దగునే. 100

క. నీసుతులచేత వంచిత, లై సర్వము గోలుపోయి యలజడి వడియుఁ
నీసోదరసుతు లెప్పుడుఁ, గాసంతియుఁ దప్ప నేయఁ గంటిపె రాజా. 101

సీ. రాజసూయమునాఁడు రాజు లెల్లరు విన, ధర్మజునకు నియ్యుదంచ మెల్ల
నారదుం డిటుఁగించె నాఁటినుండియు వగ, దగుల నాతఁడు గుందుఁ దనమనమున
నే నిది యంతయు నీకు ధర్మజునకు, నెఱుఁగించితి నతండు నెట్టలేని
కుటిలపాండవులఁగోరు మరిలుకొనెడునట్లు, జతనించె నెంతయే స్వాంతమందు

తే. దైవ మిట బలవత్తర మై వఱలుటఁ, బొందు పొనఁగక పో రయ్యో భూతసమితి
యంతకునిఁ గొల్వఁగా నేఁగె నధిప దీని, కింత చింతింప నేమిటి కీవు చెపుము. 102

క. నీకుఁ శోకవినాశన, మై కుంతీసుతులమీఁద నను మతి గలుగఁ
వాకొటి దేవవ్యాను, కైకొని నామాట కాలగతి దలఁపు మెదఁ. 103

ఉ. శోకము చేఁ దపించునినుఁ జూచి యుధిష్ఠిరుఁ డింతలోన నీ
లోకము వాయఁ జూచెడిని లో గణియింపక యెల్లసౌఖ్యములో
నీకు విధేయుఁడై మెలఁగు నీతివిమండును భూతతత్పరుం
డాకురుముఖ్యునిం గరుణ నారయ కిట్లు తలంప నొప్పనే. 104

క. ఆనరనాథుఁడు తిర్య,గ్యోనులపైఁ గరుణ గలఁడు కోవిదుఁ డనిన
మానవనాథుఁడ వగునీ,పై నిలిపెడు భక్తి నను చుఁ బలుకఁగ వలెనే. 105

ఉ. కావున నీ బుత్రశోకమునఁ గల్గి జ్వలించెడునగ్నిఁ బ్రజ్ఞయన్
జీవనసంచయంబు మొగిఁ జిమ్మి ప్రశాంతిని బొందఁ జేయుచున్
నావచనమ్ము నెమ్మనమునం గొని దైవముచేత యిట్టి దం
చీవు పృథాతనూజులపయిన్ దయ సేయుచుఁ జావకుండుమా. 106

క. చాకున్న నీకుఁ గీర్తియు, చేకొన నయ్యెడిని దపముచే దానముచే
లోకాతీతప్రతిభుఁడ, వై కాంచెద వుత్తమంబు లగులోకములన్. 107

వ. అనిబోధించిన విని ప్రజ్ఞాచక్షుండును పూర్వమాత్రం బూరకుండి తండ్రి యగున
ట్లాపనోత్సుఁడు కిట్లనియె 108

—ధృతరాష్ట్రుండు సపరివారంబుగాఁ బొలికలనికిం బోవుట —

ఆ. దఃఖవార్ధి మునిఁగి దరపిల్లు నేను న,న్నెఱుఁగ నేర కుంటి నింతసేపు
దైవయోగజమ్ము నీవచనము వింటిఁ, జిత్తశాంతి గలుగఁ జేసికొంటి. 109

క. ప్రాణములఁ జిక్కఁ బట్టెద, మానసమును వేఁచుశోకమాత్సర్యంబుల్
పోనాడఁ బ్రయత్నించెద, నీనుడి మంత్రముగ నెంతు నింతటిలోనన్. 110

వ. అనిన విని వ్యాసభట్టారకుం డట్లు లైన మే లయ్యెడు మని పలుకుచు నంతర్ధానంబు
చేసె నంతఁ గొంతవడి కట్లు ప్రబోధితుం డగుధృతరాష్ట్రుండు విదురుం బేర్కొని
పొలికలనికిం బోవుదము ప్రయాణం బొయితంబు సేయుము సారనవభూషణంబులతోఁ
గుంతీగాంధారులం దోడ్కొని ర మ్మని నియోగించిన నతండు చెప్పినచొప్పునం
గావించె ననంతరంబ. 111

తే. తనయశోకార్త యయినగాంధారి భర్తృనచనవోయెతమై పరవశ మేము
దూలఁ గొంతియుఁ గాంతలుఁ దోడ రాఁగ,వచ్చెఁ గన్నిళ్లు వరదలై పెల్లి పాఱ. 112

క. ఒండొరులు గట్టుకొనుచున్, గుండెలు చేతులును గొట్టుకొనుచుం ధృతరా
ష్ట్రుం డున్నచోట వనితా,మండలి నూఱార్చె ఘోర మహియున్ మహియున్ 113

తే. ఆకుమారము గాఁ గౌరవాలయమున, శోకకర్శిత మగుచు స్త్రీలోక మెల్ల
నార్తనాదము గావించె నది ధరిత్రి,నన్నికడలును నిండియు మిన్ను ముట్టె. 114

చ. విరిసినకేశపాశములు వెన్నునఁ జిక్కులు వాఱి వ్రేలఁ గాఁ
కరములు మస్తకంబులను గట్టినయట్టులు మోపు గాఁగఁ గ
ర్బురమణిభూషణంబులను బోకడఁ బెట్టుచు నేకవస్త్రులై
మరిమరి పొక్కుచుం గుచకుమారసతుల్ సతుదెంచి రార్ణలై. 115

తే. ఎండకన్నును వానక న్నెఱుఁగ కేరి, కంటఁ బడకుండునట్టివాఁడైన లపుడు
పెరలు సూడంగఁ బఱచుచు వెక్కి-వెక్కి, యేడువఁగఁ బొచ్చిరచ్చటగోడు మనుచు. 116

క. తమచెలులచెంత నేఁ జి,త్తములక్ష సి గ్గొందుసతులు తమ రపు డొకపు
ట్టమ కట్టి పీడ విడివడ, నమరిరి దుఃఖార్త లగుచు నత్తలయెమటన్. 117

తే. ము న్నొకించు కించుక వగపులు పొసంగు,నవ్వ డొండొరు నూఱార్చునట్టివారు
మిను విఱిగి మీఁదఁ బడినను మిడికి కొనుచు,నొకరి నొక్కరుచూడకయుండిరపుడు.

తే. శ్వేతనగములు నా నొవ్వనిమహార్మ్యములను విడనాడి వచ్చునావెలఁదిపిండు
వేటగులు యూథనాథుల వేసి చంప, గుహలు విడి పాఱుపిల్ల రహినెసంగె.

తే. పతుల సుతులను భ్రాతలఁ బితలఁ బనవి డొచ్చెడు నవ్యభూజనముతోడఁ

గదలి పాలికలనికిఁ బోయెఁ గారవేశ్వరుండు నగరంబు విడనాడి ప్రోది చెడఁగ. 120

ఏం. ఇట్లు పోవుచున్న కృత వాహ్లుని వెనువెంటఁ గరినగరంబునం గలుగువైశ్యశూద్రులు ను శిల్పికర్మారప్రముఖకర్మోపజీవ్యులును లోనగుపౌరు లెల్లరును బలసి చని రిట్లు క్రోశమాత్రదూరంబు పోయియున్నంత మహారథులు కృపకృతవర్మాశ్వత్థామ లె చెరుపడి లోకేశ్వరుం డగుచీఁకురాజుం జూచి గద్గదకంఠులై నిట్టూర్చి కంట నీరు వెట్టుకొనుచు ని ట్లనిరి. 121

—కృపాదు లెరుఁగఁజేసి గాంధారి కృతవర్మాహ్వుల నూఁజడింపుట.—

సీ. భూమీంద్ర వినుము నీపుత్రుండు దుష్కర్మకర్మంబు గావించి కాలవశత
సానుచరుం డయి మానితం బగుశక్రలోకంబునకుఁ జనె లోక మెన్న
నెల్లకాల్బల మమ్మహీజానిశోఁ బోయె, వెన్నుఁ దన్నెడునట్టివిక్షము దోఁప
నమ్మహారాజుసైన్యమున కంశకు మేము, మిగిలినవారము ముగుర మిట్లు
తే. అనుచు గాంధారి కభిముఖుఁ డై కృపుండు, సాధ్వి నీపుత్రకులు శత్రుసమితి నేర్చి
వీరకర్మంబులు పొనర్చి విడిచి మేను, స్వర్గసుఖ మొందుచుండి రస్వప్నులట్లు. 122

చ. ఇడక పరాఙ్ముఖం బెనఁ డనేకముఖంబులు శత్రుసేనతో
నడిదము చేతఁ బూని కలహాం బొనరించి గమించునో గుణా
ఢ్యుఁ డతఁడు దేవలోకమున నున్నతిఁ గాంచు నటంచు శాస్త్రముల్
నుడివెను నట్టివానికిఁ గనుంగన నీ రొలికింప నొప్పనే. 123

వ. దేవీ! నీవారుం బోలె నీశాత్రవులు నశ్వత్థామపురోగము లగుమాముష్వరిచేతం
బెగి రాకర్ణింపుము. 124

మ. మరుదాత్మప్రభవుండు నీసుతుఁ డధర్మవ్యాప్తిఁ జా చేసె నన్
పరమామర్షమునం బ్రభద్రకులతోఁ బాంచాలరాట్పుత్రులన్
వరుసం బట్టి వధించి ద్రౌపదిసుతవ్రాతంబునుం గూల్చి ని
ద్దురలోనన్ శిబిరంబు గాల్చితిమి నిర్ధూమాగ్నిపా ల్సేయుచున్. 126

వ. ఇట్లు పాండవపరోక్షంబునం జేసి యున్నవారము కావునఁ గ్రోధానలదందహ్య
మానమానసు లగునాశూరవరేణ్యులు మమ్ము విని మావెంట నంటి వచ్చుట
సిద్ధంబు గావున మేమిటం దశయ నొప్ప దొప్పరికించిన నపాయంబు తప్పదుమా
కాజ్ఞయిమ్ము పోయివచ్చెదము నీ వీవిధివిహితంబునకు వగవం బనిలే దుడుగు మని
ధృతరాష్ట్రుం దిలకించి నీవు పుత్రధర్మంబును దిట్టంబు నెఱిఁగి ధైర్యం బూని
యుండుము పోయివచ్చెద మని వారికిం బ్రతిమాటాడుగా నరదంబులు నడపించుచు

నెడనెడ వారిదిక్కు చూచుచుఁ బొండవాపచారంబు చేసియున్నవార కావున వారివలనిభయంబునఁజేసి సత్వరగమనంబున గంగాతీరంబునకుం జని యటనుండి సూర్యోదయంబునకు మున్న కృపాచార్యుండు హాస్తినపురంబునకును గృతవర్మ స్వరాష్ట్రంబునకును నశ్వత్థామ కృష్ణద్వైపాయనాశ్రమంబునకునుం జనిరంతఁ గాంతేయు లాద్రోణనందనుపై దాడివెడలి యోడించి వానిశిరోరత్నంబు దెచ్చి ద్రౌపది కిచ్చి యూఱడించుచుఁ బుత్రశోకార్తుం డగునాంబికేయుండు పొలికలనికి వచ్చుచుంట చారులవలనం దెలిసి ధర్మతనయుండు. 126

తరుణోజ. తమ్ములునల్వురుందాశార్హ్మడుయు యు,ధానయుయుత్సులు తనవెంట నంట
ముమ్మరం బగుశోకమునఁజేసి ద్రుపద,పుత్రిక తనచుట్టములతోడఁ గూడి
సొమ్మవోయియు నింత సోలియు నంత, సొక్కియుఁ గురరినాఁ జుమ్మపై ల్లేచ్చి
యమ్మనుజేశ్వరు ననుసరించుటయు, నాతం డుడుకునుల్ల మడరంగ నడిచె. 127

వ. అట్లు నడిచి గంగాసమీపంబునకుం జనునంతలో నాంబికేయుండు నటఁ దారసించె నంత నందున్న కాంతాజనం బక్కొంతేయాగ్రహం గాంచి చింతాజ్వరంబునంజేసి చేతు లెత్తి మొత్తుకొని మొత్తంబుగా నేడ్చుచు. 128.

—ధర్మరాజు తమ్ములతో ధృతరాష్ట్రుని సమీపింపుట—

సీ. అక్కట రాజ! నీకాన్యశంస్యము లేదు, ధర్మజ్ఞతయు లేదు దయయు లేదు
భ్రాతలం దండ్రులఁ దాతలం గురువుల, సఖులఁ జుట్టంబులఁ జంపివైచి
తలద్రోణభీష్మజయద్రథుల్ గూల్చి, నొప్పె నీమన మది చెప్ప నగునె
చుట్టాలమిత్తి వై నట్టినీ కీరాజ్య, మేటికో పూజ్యతపాటి యేమొ

తే. తండ్రులను మించినట్టిరు తనయు లట్టి, ద్రౌపదేయసౌభద్రుల దండధరునిఁ
గొలువఁగాఁబుచ్చి పెనుమ్రోయువలెఁదలిర్చి, హస్తివిభుఁడవైతివేమిసౌఖ్యంబొచెపుము.

వ. ఇట్లు పలుదెఱంగులఁ బలవించుచుండ ధర్మతనయుం డొకండు వలుకక వారినెల్ల నతిక్రమించి తండ్రిపాలికిం జని తనపే రెఱింగించుకొని పాదాభివందనం బాచరించె నంత. 130

ఉ. పుత్రవధార్దితుం డగుటఁ బోకడఁ బెట్టఁగ రానిశోక మీ
మాత్రము నాక పాకమయి మానసవీధిని మట్టుమీఱ నా
ధాత్రివిభుం డడంచుకొని తద్దయు నాతనిఁ గౌఁగిలించి పై
శాత్రము లేక సాంత్వవచనాదులఁ దేల్చెఁ బ్రియంబు గొల్పుచున్. 131

వ. అంత భీమసేనాదులును దపతమపేరులు వాడి వందనం బాచరించుటయు దుష్టా
త్ముం డగుధృతరాష్ట్రుండు. 132

ఉ. భీమునిమాట జానుగులఁ బెట్టినమాత్రన చిత్తకోశమం
దాముకొనంగఁ గోప మనునగ్ని మహోన్నతశోకవాయువే
గామృతవర్ధితం బగుచు నయ్యది ప్రజ్వరిలం బొనగ్చుచున్
భీమునిఁ గాల్చి వైతు ననుభీషణరూపముఁ దాల్చెఁ దాల్చినన్. 133

పంచ..గదాగ్రజుం డెఱింగి వాని ఘాతుకస్వభావమున్
దదంతికంబున న్మెలంగు ధర్మరాజుతమ్ముని
బదంబు వాసి పోవ నేలఁ బట్టి నెట్టి చే
యిదోయిఁ దాఁకఁ ద్రోచె నొక్కయిన్నభీమరూపమున్. 134

ఆ. హరి త్రికాలవేది యగుఁగానఁ దొల్లి తా, నంగ్రహించి యుంచె స్యందనమున
దాని నిట్లు తెచ్చి వానిచెంగటఁ జేర్చి, నంవిధాన మిట్లు చక్కఁజేసె. 135

—గృతరాష్ట్రుఁ డినుపభీమునిఁ బిలుచుట —

ఉ. చీఁకు గ్రహించి చేతులను జేవమెయిన్ బిగియంగఁ బట్టి భీ
మాకృతి నున్నదాని ననిలాత్మభవుం డని నిశ్చయించుచున్
గాక వహించి పెల్లదిమి కన్నుల ముక్కుల నెత్తు రూఁప న
స్తోకబలంబున న్వెఱిచెఁ జూచుచు నుండఁగ రెండుగాఁ దెగన్. 136

శా. మే నెల్లన్ రుధిరమ్ము గ్రిమ్మ నురము న్మే ల్వాసి భుగ్నంబు గా
నానాగాయుతసత్వుఁ డట్లు ప్రతిమన్ హర్షంబునం ద్రెంచి పు
ష్పానీకంబున నొప్పకింశుకమునా నై నేలకున్ వ్రాలె నా
లోనన్ సంజయుఁ డిట్లు కూడ దని పల్కుం బల్కె శాంతిల్లఁగన్. 137

వ. ఇట్లు లోన సంతసించుచు నక్కించు వృకోదరునిపే ర్వాడి శోకసమన్వితుండై హా
హాకారంబు సేయుచున్న వానిం గాంచి వాసుదేవుండు నవ్వుచు నిట్లనియె. 138

చ. భగవకు మయ్య నీ విటులు వాయుతనూజుఁడు నీకరంబులం
దెగఁడు తెగెం దదీయఘన దేహముతో నెనవచ్చునిన్నయా
పగు నగు నూఱడిల్లు మిటు లంతయు నేన యొనర్చి మిత్తికిం
దగిలినవీనిఁ గాచితిని నాసమదోచిత కార్యసంగతిన్. 139

తే. నిన్ను నీకోపము నెఱింగి యున్నవాఁడ, బలమున న్నీకుఁ దులవచ్చువాఁడులేదు
జగములం దంతకునిబాటఁ దగిలి బ్రతుకఁ, వచ్చు నీసందిటఁ బిక్కి బ్రతుక వశమె.

ఉ. కావున నేను నీదయిన కాంక్షకుఁ బోల నయోమయాకృతిం
జేవ ఘటించి నీకడకుఁ జేర్చితి దానిని భీముఁ డన్నఁ గు

క్ష్వేవమునం బగిల్చితివి శావకచిత్తము నేఁడు పుత్రశో
కావిలమై తమాఁటహితమై కుపథంబున కయ్యె నయ్యయో. 141

తరలము. శమ మొకింతయు లేక భీమునిఁ జంపఁ జూచితి వేని నీ
కొమరు లందఱు పెండి నీకడకున్ రయంబున వత్తురే
శమమఁగొరి మనీంద్రులే మును సల్పినట్టిది యంతయున్
భ్రమము వోఁ దలపోసి శాంతినిఁ బాదుకొల్పుము నెమ్మదిన్. 142

వ. అని చెప్పుచున్నప్పుడు పరిచారకులు జలంబులు తెచ్చి నివేదించిన నతండు తనమే
నం గలయుధిరంబు వోఁ గడిగికొని శుచి యయ్యె నయ్యెడ నయ్యదువల్లభుం
డు పెండియు. 143

—శ్రీకృష్ణుండు ధృతరాష్ట్రుని గర్వించి పలుకుట—

సీ. చదివితి వేదముల్ శాస్త్రముల్ సదివితి, వింటి పురాణార్థవిధము లెల్ల
రాజధర్మములు విరాడల్లు నీకడ, విద్వాంసుఁ డవును బ్రవీణుఁడవును
దలఁప నాత్మాపరాధము క్రోధవశమున, నొడలెఱుంగనియట్టిజడుఁడవైతి
కనలుదు విట్లు కాఁగల దని చెప్పరే భీష్ముండు, ద్రోణుండు వినురసంజ
యులు నేను సంధి సేయుతలంపున నచ్చి, చెవులు చీములు గట్టఁ జెప్పితిఁ గదె
తే. యట్టివన్నియు బూదెలోఁ బెట్టితీవు, సర్వనాశన మగునిట్టి సమయమందుఁ
గంట నీర్వెట్టకొనుచుఁట కంకె లేదు, నాఁ కలుక గల్గి దుష్క్రియల్ నడుపనగునె.
తే. బలమునఁ శౌర్యమునఁ బాండవులకుఁ జాలి, పరులు లేరని మెఱుఁగియువారితోడ
గయ్యమునకుఁ గాల్దివ్వుట కలదె యెందుఁ, ఫల మనుభవించుఁగాక్ఁడుగలదఁగాని.
మ. తనకుం బ్రజ్ఞ దిరంబుగాఁ గలుగునే ధాత్రీతలాధీశ్వరుం
డనిశంబున్ గుణదోషముల్ తెలిసి శ్రేయం బందుఁ గాకున్నఁ బ్ర
జ్ఞానివాక్యంబున నాప్తవాక్యమున నజ్ఞుం డయ్యును నిజ్ఞుఁ డై
తనకుం గల్గెడుకీడుమేళ్ళకును గుందం బోవఁ డెల్లప్పుడున్. 146

వ. కావున. 147

క. నీవృత్త మన్యవృత్తము భావింపుము, కొడుకుమాటబడి నడచుటచే
నీవలన నైనదానికి, నీ వేడ్వక భీముఁ జంప నెంచుట తగునే. 148

తే. చదువునకుఁ దెచ్చి ద్రోవదిఁ బదుగురయెడ, మానభంగ మొనర్చినమనుజపశువుఁ
బట్టి వధియించె భీముండు పట్టుకొలిపి, వేరమున దాన దోషియే కారవేంద్ర. 149

వ. నీవును నీవరోధనసుండనుం జేసినదుశ్చరిత్రంబు తలంపునకుం దెచ్చుకొని నీవ నీ

కోపం బఁసఁహరించుకొని నిరపరాధఁగపాండుపుత్రులై బగం బొటిఁకఁ శాం
తుండవై యుండు నునిన దేఁకీపుత్రునకు ధాత్రీశత్రుం డిట్లనియె. 150

ఉ. మాధవ! నీవు చెప్పినక్రమం బిది యుంతయు సత్య మిప్డు నీ
బోధనమూఁ గ్రహింపఁదిని బుత్రులపైఁ గలహార్ద మిట్లు నా
బోధము మాలఁ జేసె గుణభూషణు బాహులఁ బెట్టి చంప సం
బోధనముం బొనర్చితిని బుణ్యవశంబునఁ దప్పె నప్పనుల్. 151

మ. గతమన్యుండ గతజ్వరుండ నిపు డోకళ్యాణమూర్తీ ! పృథా
సుతులం దెంతయుఁ బ్రేముడించితిని సంశుద్ధస్వభావంబునన్
మతిమంతుం డగుభీమసేనునిస్పృశింపం జిత్తి మాసించెడిఁ
ధృతి వోఁ జేసిననాదుచేత కెద సైరింపం గటాక్షింపుమా. 152

వ. అని ప్రార్థించినం బ్రసన్నుండగునమ్మహాత్మునఁనుమతంబున భీమార్జుననకులసహదేవు
వు లయ్యంధనృపతి దరియం జని తఁ మ్మెఱింగించిన నతండు వారినెల్ల ననుక్రమం
బున నాలింగనంబు గావించి దీవించె నంత. 153

—ధర్మజుని శపింప నెంచినగాంధారిని వ్యాసుఁ డూరార్చుట.—

సీ. కొంతేయు లారాజుకడ ననుజ్ఞం గొని, పుత్రపౌత్రమునిపురస్సరము గాఁగ
గాంధారికడ కేగి కానుపించిన నామె, పుత్రశోకార్తయై పొగిలి పొగిలి
తగిలినకినుక నాధర్మపుత్రు శపింపఁ, దలపోసెఁ జిత్తపద్మమ్మునందు
నయ్యభిప్రాయము ప్రాణభృద్భావజ్ఞుఁ, డైనవేదవ్యాసుఁ డట్లె యెఱిఁగి
తే. యమలగంగాజలంబుల నాడువాఁడు, తగమనోవేగమునఁ జేసి తత్క్షణంబ
సన్నిహితుఁ డయి కోడలి నెన్నికొనుచు, నిట్లు వచియించె విజ్ఞాన మెసక మెసఁగ. 154

తే. శాపకాలము గా దిది తీవకుఁ గాల, మిమ్మహారాజుమీఁదఁ గోపమ్ము నేయఁ
గ దు నినువంటిసాధ్వికిఁ గాన శాంతి, చేసి సన్మతి వినుమిట్లు చెప్పచుంటి. 155

మ. జయ మర్థించి సుయోధనుం డరులతో సంగ్రామముం జేయునా
కు యథాన్యాయము గాఁగ దీవనలు వా కొమ్మంచుఁ బ్రార్థించినఁ
బ్రియముం గూర్చుసుతుండు నాఁ యెచటం బెంపొందు ధర్మం బటఁ
జయ మౌ నంచు వచించి తానుడి వృథా చర్చింపఁగాఁ బోవునే. 156

చ. సమరమునందుఁ బొండవులు సందియ మంది జయంబునందు ధ
ర్మము వఱఁ జయించి రరిమండలిఁ గావున ధర్మమంద మెం
పనుఁ రెకు వా రధర్మపరు లంచుఁ దలంపకు మెల్లభంగులఁ
బ్రమ సహియించు టొప్ప నని నారెకు నీ కిటు చెప్ప నేటికిఁ. 157

క. నీయెడఁ గోపమునకుఁ జో, టీయక ధర్మాత్ము లైనపృథబిడ్డలపైఁ
జేయము దయ ధర్మంబుఁ, బాయునినతి వగుట నిట్లు పలికితిఁ దల్లీ. 158

వ. అనిన గాంధారి గంధవతీసూనునిదిక్కు మొగుఁబై యిట్లనియె. 159

సీ. నా కసూయ సుమంత లేకుంట నిక్కంబు, వీరినాశనమును గోర నెపుడు
సుతశోకమున నాదమతి ప్రవ్యాలగ్రస్తమ్ము, గలుగ నమ్మొలిక నేఁ గలఁగితి నిటు
కుంతి కట్టలు నాకుఁ గొంతేయు లందఱు, రక్షితవ్యులు గారె రాజరాజు
నపరాధమును సుబలాత్మజకర్ణద, శ్శాసనాదులదుష్టశాసనమునఁ

తే. గురుకులాంతయ మయ్యె నిక్కరిణి నిందఁ, దప్ప పాండవులందు లే దెప్పటికిని
గలహకారకు లైకురుకులము వార, లనిఁ దెగిరి దీన నా కప్రియమ్ము లేమ. 160

మ. గదపోరం గడు శిక్షితుం డగుట మాకౌరవ్యునిం బోరిలోఁ
దుద మట్టింపఁగ లేక గాలికొడు కార్తుండై వ్యాప్తకేశుఁ డ
ప్పదమం దుండి కనంగ నాభికి నధోభాగంబునం గొట్టి చం
పె దయాశూన్యుఁడు వానిచెడ మది నఁ జేధింపఁదే నొంపఁదే. 161

క. ఇది ధర్మ మధర్మం బని, సదమలమతి ధర్మవిదులు శాస్త్రము తెలుపన్
మది నెఱిఁగి శూరుఁ డాహవ, పదమున ధర్మంబు విడువ ప్రాణము చెడినన్. 162

వ. అనిన విని భీమసేనుండు భయకంపితగాత్రుండై గాంధారిం గాంచి యనునయించుచు నిట్లనియె. 163

—భీముఁడు గాంధారికిఁ గోపోపశమనమునుఁ బ్రకారంబు దెల్పుట —

సీ. ధర్మమో లేక యధర్మమో కాని నా, ప్రాణరక్షార్థ మప్పగిదిఁ జేసి
నాఁడ సైరింపు మోనాతల్లి! నీతన, యుండు ధర్మంబున నోటువడఁడు
లావు గలండు యెల్లర కొక్కరుని నన్నుఁ, జంప రాజ్యముఁ గొన సమయ మయ్యె
నది గానఁ జంపితి నటు లుండె నతఁ డధర్మమునఁ జేసియ మున్ను మము జయించె

ఆ. నికృతి జూద మాడి నిఖలార్థములు గొనె, నేకవస్త్ర సభకు నిడ్చి తెచ్చి
మానెలంత కట్లు మానభంగ మొనర్చె, నెడమతొడను జూపె నిలువఁజేసి. 164

తరువోజ. చంప నెంచితి నప్డు సమయంబు గామిఁ, జంప నీయఁ డజాతశత్రుండు వాని
జంపినం గాని రాజ్యము మాకు రాని, చందంబు సూపెఁ సమయంబు కిమ్మిఁ
జంపితి నిట్లు మానతియును మేము, సంకటంపడి నట్లు చర్చకుఁ బోలఁ
బెంపరం బగువైర విధమెల్లఁ దీర్చి, వేసితి మారాజు పృథ్వీయేల్ మీఁడ. 165

క. ఆ వృద్ధు నడ్డవి యతని కిట్లనియె. 166

జలధరము. నీవు వచించినట్లు జననిందతుఁ డా, భూవలయాధినాథునకుఁ బోలును బో
యే వగఁ గుంద వానికి నొకించుకయే, నావిధ ముండనిమ్ము వి ను మన్య మగుఁ. 167

ఉ. ఆసురకృత్య మట్టి దగు నార్యజనుల్ నినుఁ బోలె నెవ్వరుం
జేసి నెఱుంగ రివ్వరునఁ జివ్వలు నివ్వటిలంగ నైన దు
శ్శాసనుఁ డొమ్ము వ్రచ్చి తుతజమ్మది చేతులఁ బట్టి త్రావి తి
వాసడి నీమునెత్తిఁ యి నంటక పోయెనె వాయునందనా. 168

చ. అనవుడు భీమసేనుఁ డను నాసుబలాత్మజ కాలకింపు మో
జనని! మనుష్యరక్తము విచక్షణుఁ డెవ్వఁడు గ్రోల నెంచు నం
దున నది భ్రాత్మరక్తము గనుంగొన స్వీయమ యట్టిదై యఘం
బున కగు నిట్లు నే నెఱిఁగి పోలనిపోకలఁ బోయి యుందునే. 169

క. పెదవిం బెట్టితిఁ జేతులఁ, బెదపుచు రుధిరంబు పలము మెసవెడునసురం
గదనమునఁ బోలి మెలఁగను, విదితము గాకున్నె జమునివినుకలి కేనిఁ. 170

వ. ఇదియునుం గాక. 171

ఉ. జూదమునాఁడు భూసురులు సూచుచునుండ సుహృజ్జనంబులుఁ
గా దనుచుండ వాఁడు కుతుకంబున ద్రౌపది నీడ్చి తెచ్చి మ
ర్యాద యెఱుంగఁ డయ్యె నపు డాడినఁ బాస ఫలింపఁ జేసికో
నాడెన నట్లు లయ్యెఁ బ్రతిన న్నెఱవేర్చుట క్షత్రధర్మమే. 172

వ. మఱియును. 173

తే. కర్ణసుతునిచే నకులుండు గాసిఁ డియె, ననన్నదమ్ములకుం ద్రాస మావహిల్లె
నట్టియెడ నట్టిభీభత్స మాచరించి, పగఱు భయపఁడి పాఱ నే దెగితి నట్లు. 174

క. ననుఁ బాపంబున శంకింపను నీకుం దగదు తల్లి పరికింపఁగ నీ
తనయు లెపు డనపరాధులు, ననఘులు నా కిడిరి మాకు నార్తి యెఱుఁగవే. 175

న. అనుటయు నద్దేవి యెఱిఁయు. 176

మత్త. మూఁడుకాళ్ళమునళ్ళు నంథులుఁ బూజ్యరాజ్యవిహీనులీ
గోడు గుడ్చెడువారి మన్నడ కూఁతకోలఁగ నొక్కనిం
గూడ నిల్పక క్రమంగివైచితి క్రూరచిత్తుఁడ! నూర్వరం
జేఁడు నేనియు లేకపోయెనె యెగ్గు సేయనివాఁడ నై. 177

క. ఒకనిసువు నిలిపి ధర్మప్రకటన మొనరింతు వేని బ్రదుకఁ దలఁతు రి
ట్లాకటీ వీరిదఁ కివ నకుఁ బోకడ దెట్ట గలిగినం గలుగుఁ గదా. 178

వ. అని పలికిగాంధారరాజపుత్రి ధర్మపుత్రుం దలపెట్టి యమ్మహారాజేడి యని యడు
గుచున్నంతఁ గొంతేయూగ్రజుండు భయకంపితగాత్రుండును గృతాంజలిపుటుండు
నై నికటంబునకుం జని మెత్తనిమాట లాడుచు నిట్లనియె. 179

—ధర్మజుండు గాంధారితో నతివినయంబునం బ్రసంగించుట.—

ఉ. అల్లన నీదుపుత్రకుల నందఱ మ్రింగి మహాపరాధమ్ము
దెల్లముగా నొసర్చినయుధిష్ఠిరుఁడం బృథివీతలంబునం
దెల్లెడ నున్నరాజులకు నెల్లర కేను వినాశకుండ నో
తల్లి! నన్ను శపింపు మని తావకపాదము లాశ్రయించితిన్. 180

క. చుట్టాల నెల్ల చెలులన్, నట్టేటం గలిపినట్టినా కేమిటి కీ
చెట్ట కగుమేను రాజ్యము, పట్టంబును శిక్ష కేను బాత్రుఁడఁ దల్లీ. 181

సీ. అని వచించుచు వినయము దోఁప దనచెంత, భయచిత్తమున నున్నవానిఁ దెలిసి
మఱుమాట లాలుక మలఁగ నీయక రాజ్ఞి, నిట్టూర్పు నిగిడించు చప్పె నిలిచె
నపు డవనతదేహుఁ డై యుధిష్ఠిరుఁ డామె, కాళులపై వ్రాలి కడఁక మ్రొక్కఁ
బట్టాంతరమునుండి పడఁతిచూ పాతని, పాదాంగుళులమీఁదఁ బడియెఁ బడిన

తే. తత్క్షణమ రాజు కునఖియై తత్తఱిల్లెఁ, దలఁకి విజయుండు వసుదేవతనయుమఱువు
పొచ్చెఁ గవలును భీముండు ఱిచ్చనడిరి, సాధ్విమాహాత్మ్య మెంతకుఁజాల దనుచు.

వ. అంత గాంధారి విగతక్రోధయై వారినెల్ల మాతృభావంబునంజేసి సాంత్వనస్వరంబున
నాదరించినఁ జేద దేఱి వారు నామెచేత ననుజ్ఞాతులై కుంతీదర్శనంబునకుం జను
టయు నామయును.

క. దూరమునఁ దెగినకొమాళ్ళకుఁ, బరితాపము నొంది కుందువరపుత్రకులన్
జిరరాత్రమ్మున కమ్మెయిఁ, బరికించినదగుటఁ జేసె బరిదేవన ముల్. 184

తే. మొగమునం జేర్చి వననంబు వగచి వగచి, శస్త్రవిక్షతగాత్రులై నరన నెనఁగు
కొడుకులం జూచి కన్నీరు విడిచి వారి, తనువు లెల్లెడ వేర్వేఱఁ దడవి చూచె. 185

వ. అనంతరంబ. 186

—గాంధారి ద్రౌపది నూరార్చుట.—

క. తనకడ వ్రాలినద్రోవదిఁ, దనచేతులఁ గ్రుచ్చి యెత్తి కౌగిట నిడి నో
వనితామతల్లి దుఃఖిం, చిన నింతయు ఫలము లేదు చెప్పితి వినుమా. 187

వ. అంత ద్రౌపదీదేవియును. 188

సీ. కనుదోయి నశ్రువుల్ కాలువలై పాఱఁ, గుంతీమహాదేవిచెంతఁ జేరి

హా దేవి నీపౌత్రు లైనసౌభద్రాదు, లెం దేగి రేల రా రిచటి కిపుడు
నీకు మ్రొక్క రిదేమి నీపయిఁ గోపమో, యెఱిఁగింపు మోతల్లి యింతవచ్చె
నిట్టిచో సామ్రాజ్య మేటికి సంపద, లేటికి వరపుత్రవిహీనులకును
ఆ. అనుచు మఱియు శోక మగ్గలం బైన భ,రింపఁ జాల కామె పృథివి గొఱఁగు
నంత లేవ నెత్తి గొంతి కోడలిఁ దేర్చి, యెల్లవారితోడ నింత గడపి. 189
వ. కొమరులుం గోడలుం దోడ రా గాంధారికడకుం జని కోడలి నెఱిఁగించిన నామె
యామెం గట్టుకొని కంట నీరు నించుచు ని ట్లనియె. 190
శా. చన్నే పుత్రిక! పుత్రమోహమున నీచందంబునం గుందుటల్
నన్నుం జూడుము నాదుదుఃఖమున కంతం బున్నె యే రేమి నే
యన్నేర్పుం గలవారు కాలము వినాశార్థంబ చేకూఱె నం
చున్నే నెంతు నవశ్యభావి యన వచ్చున్ దీని కి తేటికిఁ. 191
క. విదురుఁడు చెప్పినచొప్పునఁ, గదనము సంప్రాప్త మయ్యెఁ గలవా రెల్లన్
మొదలంటఁ దెగిరి కాఁ గల,యాది యంతయు నయ్యె భగవనగునే నిన్. 192
అ. అపరిహార్య మైనయర్థమునఁ శోక, మందు కొల్ల వెఱ్ఱియండ్రు బుధులు
తెలిసి నేను బోరు తొలఁగింప లే నైతి, నేకరూప నీకు నాకు నిండు. 193
వ. అని గాంధారి కోడలి నూఱడించె నని చెప్పిన విని జనమేజయుం డశ్వలికథ యెవ్వి
ధంబునం జెల్లె జెప్ప మని యడుగుటయును, 194

ఆశ్వాసాంతము.

ఉ. వాకులలో నసత్యమును వర్తనమం దతిసీచభానమున్
గైకొనునట్టి కార్యముల ఘాతుకవృత్తము మర్త్యకోటికిన్
వాకొన నేల ఘోరకలి వచ్చె మనఁ మన సొప్ప దిశలో
నాకృతిఁ దీర్చి వచ్చెదఁ గనన్ నిను నన్ గరుణింపు మీశ్వరా. 195

గద్యము

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్ర పుత్ర
నమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతం బయిన శ్రీకృష్ణభారతంబునందు
స్త్రీపర్వంబునఁ బ్రథమాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః

శ్రీకృష్ణభారతము

స్త్రీపర్వము- ద్వితీయాశ్వాసము.

మంతుఁ డైనఁ జచ్చుఁ
సామాన్యుం డైనఁ జచ్చుఁ జా కుండఁ డెవం
డీమాత్ర కెగిరి పడెనగు
నీమహిమం దెలియ లేక నిఖలాధారా. 1

వ. అక్కథకుఁడు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు గాంధారరాజపుత్రి ద్రుపద పుత్రినూరార్చిన యనంతరంబ పతివ్రతాశిరోవతంసంబును మహాభాగయు సత్య వచనయు నంతబ్రహ్మచారిణియుఁ దపశ్శక్తి సంపన్నయు నగునయ్యాంబికేయాంగన కృష్ణద్వైపాయనవరప్రభావ సంప్రాప్తం బైనదివ్యదృష్టిం జేసి రోమహర్షణంబగురణా జిరం బంతయు దూరంగతం బైనను సమీపగతంబునుం బోలెఁ బ్రతీక్షించె నదియును. 2

—: స్త్రీ వి లా ప ప ర్వ ము. :—

సీ. పోఁపులై ప్రేవులు పాలసుఖండంబులు, కడిగండ లగుసంగకముల గములు
నస్థిమస్తిష్క--సంహతులు నుజ్జావసా, కలితరక్త హ్రదస్థలశతములుఁ
జెదరి చిక్కులు హాటి యాదవద లైనపె, న్నెఱులకుప్పలతోడ నెఱయుచోట్లు
నఱవఱి లగునాయుధాదులతిప్పలు, రజ మైనభూమలరాసులగము

తే. లశ్వగజయోధరథశరీరాయుశతశ, మండలంబులు ఛత్రచామరనహస్ర
శకలములదిబ్బలును గ్రొ సకలభాగ, ములును ! భీభత్సరసమును గొలుపుచుండి

క. తల లూఁడినయట్టలు న, ట్టలు వోయినతలలు రెండిటన్ లేమిడి కై
కలయఁగఁ బర్వినకాల్నే, తుల బొలికల నయ్యె భయము దోపించునటై. 4.

క. కాకోల కంక జంబుక, కాక వ్యకవర్జినమాస్రకలితము రణో
లోకనమాకుల మధికభ, యానకభూతోన్నకారవావృత మెపుడున్. 5

సీ. గుండెకాయలు నంజుకొంచు మొమ్ము వగిల్చి, పచ్చినంజుకు గొంతుబట్టి మెక్కి
క్రొత్తనెత్తురు పుట్టెకోఁజలతోఁ బట్టి, సారెసారెకుఁ గడుపాఱఁ ద్రావి
ప్రేవులు నరములుఁ బెఱికి వ్రేళ్ళుల నెడ, పెడఁ జండెములు గాఁగ మెడలఁ దాల్చి
మెదడుతో నెత్తురు మెదపి రొంపిగఁ జేసి, కఱవాఱ మేనెల్లఁ గలయఁ బూసి

తే. పుట్టెపేరులు ధరియించి పొలసుదిండి, మూఁకలప్పకు మూతులు నాకికొనుచు
నట్టహాసము సేయుచు నట్టు నిట్టు, నట్టువం బాడఁ జొచ్చె నప్పట్టునందు. 6

సీ. కొఱికి ముక్కలు చేసి గుండియ లవియించి, డొక్కలమాంసము మెక్కునవియుఁ
బుట్టెనెత్తురుతోడఁ బొలసు గట్టినమెద, డాత్రంబునం జుట్టునట్టివియును
ముక్కులతోఁ ద్రెంచి ప్రక్కపట్టుల దూరి, క్రొత్తనంజుకు మెక్కఁ గోరునవియు
గ్రుడ్లూడఁ బెఱికి లో గుళికల వడి నొల్చి, యంగిలి దిగజార నింగునవియు

తే. నగుచు నక్కలుఁ గుక్కలు నావృకములు, గ్రద్దలును రాపులుంగులుఁ గాటులాడి
పోటు లాడి యులివు మిన్న మట్ట నట్టి, యెడఁగనుంగొననయ్యెనప్పడమియందు.

వ. అట్టి సమయంబున సాత్యకియు ననుజ్ఞఁజేసి యుధిష్ఠిరపురోగము లగుపాండవులు ధృతరాష్ట్రీవాసుదేవులం బురస్కరించుకొని కులస్త్రీల నడపించుకొని పౌలికలనికిం జనినంత నక్కాంతలు సంతాపించుచు నందు నందుఁ బతులును సుతులును బిత లును భ్రాతలును లోనగువారు ప్రేతంబులై పడి కర్వ్యాదగణభక్షితంబు లై కనం బడిన నోడ లెఱుంగక పుడమిం బడి పొరలువారును బొరలి పొరలి పురపురం బొక్కువారును బొక్కి పొక్కి వాపోవువారును వాపోయి వాపోయి చెమ్మ దక్కి చేడ్పడువారును నోరును నెత్తియు మొత్తుకొనువారును నార్చు వారును నేడ్చువా రును నలయువారును సొలయువారును నై రపు డాగాంధారరాజసందిని వసుదేవ నందనునిం జేరఁ బిలిచి కంట నీరువెట్టుకొనుచు ని ట్లనియె. 8

—గాంధారి పౌలికలను జూచి కృష్ణునితోఁ జెప్పి దుఃఖింపట—

క. చూడుము నాకోడండ్రఁ, బీడనకేశములు వ్రేల వినివాతపతుల్
వీడని దుఃఖంబున నడె, పోడిమి చెడఁ గురరు లట్లు పొక్కెద రకటా. 9

ఉ. వీరులఁ గన్న తల్లులగువీరలు వారనిభూరిశోకదు
ర్భారము పైఁ గొనంగ నడె వ్రాలినపుత్రులఁ నన్నదమ్ములఁ
సారెకుఁ జూచి కన్నుఁగవ జాలొఁకఁ నశ్రువు లేడ్చి యేడ్చి ప్ర
జ్ఞారహితాత్మలై పడిరి సారసలోచన! సూతె వారలన్. 10

సీ. పొగ లేనియగ్నులు పగిదిఁ గర్ణుఁడును, దోణుఁడు శల్యుఁడు ద్రుపదవిభుఁడు

నభిమన్యుండుం దొట్టియదివీరభీకరు, లగువీరవర్యులు తెగిపడియును
వెలుఁగుచుండిరి చూడు మెలమిఁ దొఱంగియు, మణికవచాదిభూషణము లెల్ల
కడల నేలం గప్పెఁ గడికండ లగుకఁడ, లును నాయుధావళులును గలియఁగ

తే. నాడుచును బాడుచును నెత్తురానుచు వడి, నార్చుచున్గేల్లువ యుచు నదిగొ చూడు
మాజిభూతలమందుఁ గ్రవ్యాదగణము, గలయఁ దిగుగాడిని భయంకరము గాఁగ.

మ. కురుపాంచాలవినాశకం బయినయీ ఘోరాహవక్ష్మోణిపైఁ
బరువంబుం జెడి కూలియున్న ధరణీపాలాంగసంఘాతమం
దరయం గాకులు గ్రద్దలున్ గతము లత్యంతంబుగా వ్రాలి నె
త్తురుకండ ల్వెడలించి క్రింగెడిని గొంతుల్ సాఁచి వీక్షించితే. 12

క. గురుకర్ణాదులశవములు, పరికింపఁగఁ గాకకంకపరివారపరి
స్ఫురితము లై యుండుట, గరుడధ్వజ దుఃఖహేతుక మ్మది గాదే. 13

సీ. అకట కటా! మృదుహంసతూలికలపై, శయనించువా రిప్డు జగతిఁ బడిరి
సతతంబు వందిసంస్తుతుల మెచ్చెడువారి, కడ శివారవములు గ్రిందుకొనియెఁ
జందనాగురుదిగ్ధసర్వాంగు లగువారు, బ్రుంగుమువడిరి దుమ్మునఁ గలంగి
పరిజనాలంకృతాభరణులపరిమాళ, రణములు గ్రద్దలు రవళిఁ దన్ను

తే. నసువులం బాసియును నాయుధాళి విడక, వీరశయనంబు నొందిన వీరవరుల
నరసి జీవించి యుండినయట్టి రనుచుఁ, జెంతఁ జేరవు క్రవ్యాదసంతతు లదె. 14

తే. బాహువులఁ బట్టి గదలును బరిఘములును, ఱొమ్మునం జేర్చి భూశయనమ్ము చేసి
పెద్దనిద్దుర నొందినవీరు లతివ, లక్కునం జేర నిద్రించునట్లు లైరి. 15

క. శేషాడ వందిమాగధ, భూపాలకరాగకలిత భూరిస్తుతులన్
దీపించువారు నేఁడిటఁ, జూపట్టిరి వనిత లేడ్చుచున్ మూఁగికొనన్. 16

ఉ. నోరును నెత్తి మొత్తుకొని నుచ్చులు వుచ్చుచు నాల్క-లెండఁగా
నూరుచుచున్ గనుంగవల నూఱిన బాష్పజలంబు కాల్వలై
చేరఁగ భూతలంబునకుఁ జేడ్పడి కౌరవకామినీజనం
బారయ నయ్యెఁ జూచితే జనార్దన చావఁగ నెంచినట్టిదై. 17

మ. తలలుం గాళ్లును జేతులుం దనువులుం దండోపతండంబులై
కలయం బర్వి యనేకకోటు లొకట-గన్పట్ట నప్పట్టనన్
బూలఁతుల్ లేనిశరీరభాగము లెవో పోలింపఁగా లేక య
క్కలనెల్లం గలయంగ మెట్టినరఁ జే కన్గొంటిఁ జే మాధవా. 18

సీ. తల లేనియట్ట లట్టలు లేనితలలును, గని మోహవశమున మునుఁగువారు
నట్టలపైఁ దల లతికి పరీక్షించి, యుహ్యాని వేఁడి నిట్టూర్చువారు
నీతలకు నొగిఁడె మిది కాదు వేఱొండు, కూర్చి చూచెద మని కుములువారు
పరియలై తెగి పడ్డబాహూరుచరణము ల్, కలియఁ గూరిచి మూర్ఛములుఁగువారు
తే. రాపులుఁగులు నక్కలును శిరములు పీకి, కొనుట బందులశవములుగనియుఁ దెలియఁ
జాల కున్నట్టివారుసై చాన లెల్లఁ బురపురం బొక్కెదరు చూడు పురుషవర్య. 19

మ. ధృతరాష్ట్రస్నుష లిట్లు దుఃఖవశత బృందంబులై యేడ్చుచుం
బతిపుత్రాదుల రోయుచుండ నిటు లే బాణంబులం దాల్చి ని
ల్చిరి లోకంబున నింతకన్న నరయ లేదొండు కష్టంబు చె
ప్పితి నాఁచేసినపూర్వజన్మదురితం బే యిట్లు వచ్చెం జమీ. 20

క. అని పనివి పనివి యేడ్చుచు, ననితామణి తనదుసెదుట వసుధం బడియుం
డినదుర్యోధనశవముం, గని పడి మూర్ఛిల్లెఁ దెగినకదళితెఱఁగునఁ. 21

వ. అట్లు మూర్ఛిల్లి కొంతవడికిం దెలిసి కన్నీరు మున్నీరై చనుకట్టుపయిం బడి కాలువ
గట్ట బెట్టు వాపోవుచు పాంసురుధిరదిగ్ధాంగుం డగునుయోధనునికళేబరం బక్కు
నం జేర్చి. 22

—గాంధారి దుర్యోధనునికళేబరంబు నూచి విలపించుట.—

తే. హరుమార! కుమార విఖ్యాతశౌర్య, కౌరవేశ్వర! నీ కిట్లకాలమరణ
మావహిల్లెనె నేఁ దొల్లి దేవుఁడించి, తెలియఁ జెప్పితి వినఁ జైతి తెగితి వకట. 23

వ. అని పరిదేవిధంబులం బరిదేవనంబు సేయుచు నాసుబలనందన సమీపగతుఁ డగు
నందనందనుం గాంచి యి ట్లనియె. 24

ఉ దాయలతోడ వైర మిది దాపర మైనపు డీతఁ డర్థిమై
నా యెడ కేగుదెంచి చరణంబుల వ్రాలి జయంబు వల్కు నా
కోయమ! యంచు వేఁడుకొనుచున్నయెడం బయి కెత్తి వత్స లె
మ్మేయెడ ధర్మ మాయెడ రహించు జయం బని పల్కు వెండియున్. 25

తరళము. కలన మాఱుమొగంబు వెట్టక గట్టిపట్టునఁ బోరి శ
త్రుల శరాగ్నిముఖంబునం బడి తోట్రు లే కును రీగినం
గలుగుఁ బుణ్యజగంబు లం చనఁ గల్గితిన్ దయ లేక నే
బలికి నట్టుల యయ్యె నే మని పల్కుదాన యదూద్వహా. 26

తే. ఇట్లు పలికిన నే వీని కెట్లు వగవ, నొప్ప కాతింతుననన్న నీముప్పకాల

మునను బంధుహీనుఁడై ముసలిఁజేఁడు, వగవ నయ్యె నటంచు నే వగతు మిగుల.

వ. అని పలికిమతియుం గొడుకుఁ దలంచుకొని. 28

సీ. యుద్ధదుర్మదుఁ డయి యోపి నట్టులు పోరి, వీరశయ్యం జేరె వీరుఁ డితఁడు
చచ్చియుఁ మోమున శౌర్యంబ చూపుచు, వీరుఁ డీతఁడు గుదెన్ వీడకుండె
మూర్ధాభిషిక్తుల మొదటిలెక్క నెసంగ, ప్రభువు నేఁ డిప్పాంసుపటలి బ్రుంగె
నిది కాలపర్యయ మే మన ఱోండ్లు గొ, ల్చెదునాఁడు నక్కలనమమ నుండఁ

తే. బుధులు సేవించువాని రాపులుఁగు లిపుడు, మూఁగి సేవించుచున్నవి మాకు నెలంత
లాలవట్టంబు వట్టనై యలరునతఁడు, పులుగుగమి తెక్క వీవంగఁ బోదలు నేఁడు. 29

క. సింగముతో మాతంగము, లంగం గొని కూలిన ట్లిలిం గూలె మహో
త్తుంగగతి భీమసేనుని, సంగరమునఁ దాకి యిటనిసరగిం గంటే. 30

తే. పదియు నొండు నక్షౌహిణీబలమునకు న, ధీశ్వరుండు సుయోధనుం డిట్లు దక్కఁ
లేసివాఁ డయి మారుతసూనుగదకు, నెరగ నై కూలెఁ జూచితివే ముకుంద. 31

చ. విదురుఁడుఁ దండ్రియుం దనకు వేయిపిధంబులఁ జెప్పయున్న దు
ర్మదుఁడును దుష్టబుద్ధి యగుమానవనాథుఁడు మందబోధుఁ డై
కదనము నేసి మృత్యుముఖగహ్వరమందుఁ జొరంబడెం గటా
పదియును మూఁడు వర్షములె వానిసిరుల్ విలసిల్లె నిమ్మహిన్. 32

క. కరితురగాదులతో ని, ద్ధర దుర్యోధనునిబాహుదండము నంచ
జిరరాత్ర ముండ కన్యల, కరగతమై పోయెఁ జెప్పఁగా నేమిటికిన్. 33

వ. అని గాంధారి కోడలిం జూపుచు మాధవునిచెన మొగంబై. 34

తరలోజ. కొడుకుచచ్చుట కంటె గోవింద! వినుము, కోడలిగోడు గన్గొన్న నా కిపుడు
కడుదుఃఖ మయ్యెడుఁ గడుపునం జుమ్మ, కడుకొనియెడు నింత కన్న నొండొకఁడు
పొడమునే యొక్కఁడు పూఁబోడి యీమె, పుత్రునివదనంబు పోలంగఁ జూచి
యడలుచు నంతలో నధినాథుమేన, నరసి యం దేగుచు నలమటం గుడుచు. 35

మ. తనలాలించెడుముద్దుబిడ్డఁ డనుచుఁ దాత్పర్యముం జేసి యి
వ్వనితారత్నము లక్ష్మణుం దరిసి తద్వక్త్రంబునఁ నక్తంబు
బొనరన్ మోపుచుఁ బోయి భర్తృహృదయంబుఁ బ్రొమ్మునం జేర్చుచుం
దనుతాపంబున కోర్వ రాక శిరము దాటించెడుం జూచితే. 36

ఉ. సాగరమేఖలేశ్వర నిసారతరాంకమునందు గౌరవ
శ్రీ గొనుచుండుపట్టవహిమి గనఁగొంచెఁ ప్రకీర్ణకేశయై

బా గతి పీన్గుపేటల నభాగ్యవశంబునఁ జేసి మెట్టు నే
డీగతి నీయమం గనిన నేరికి గుండెలు వ్రీల వచ్యుతా. 37

ఆ. ఇట్లు పడెడునీమె నీక్షించునంత నా,కడుపు చుమ్మఁజుట్టు నుడుకు పుట్టు
నింత కోర్చునట్టి రేదేశమున నుంద, రేను గాక చెప్ప నేమి గలదు. 38

క. నిగమంబు లాగమంబులు తగఁ, జెప్పినయట్లు పుణ్యతత్పరుఁ డగుచుఁ
మగువం దల్లినిఁ దండ్రినిఁ, దెగి విడి చనె రాజరాజు తెలిసితె కృష్ణా. 39

వ. అని మఱియును. 40

సీ. భీమభీమగదాప్రభిన్నాంగులై నాదు,నూఱ్వురసుతు లిట్టు లుర్విఁ బడిరి
పగ పింత యని చెప్ప నగునె జనార్దన!, వేనలి విఱియ నవ్వెలఁదులెల్లఁ
బతులకై సుతులకై పరిదేవనము చేసి, రుధిరార్ద్రితలములు రోసి రోసి
కాకకంకాదులఁ గడ లంటఁ దోలుచు, నోడ లెఱుంగక మెట్టుచుండి రకట

తే. చరణములభూషణంబులభరముకతన, బసిఁడివే డలపైఁ బట్టుపచ్చడముల
నడువఁ జాలనిపడఁతు లీపుడమి దేహ,శకలములలోన నడచెద రకట కట్ట. 41

ఉ. కొందఱు ప్రాణనాథులను గొందఱు పుత్రులఁ గొంద ఱిష్టులం
గొందఱు భ్రాతలఁ బూదివి కొంచు నురంబులు మోదికొంచు నా
క్రందన మాచరించెదరు కాంత లొకింతయు శాంతి లేక గో
వింద! కనుంగొనఁ హృదయ పీథి విదారిత మయ్యెడుం జుమీ 42

క. కాయాపహృతంబును భూ,పాయుత మగుబంధుశిరము శయమునఁగొని లోఁ
బాయనివగ మోపామణి, యాయెడఁ గడుఁ బాగలు చూచితే వనమాలీ. 43

తే తొంటిపుట్టువులం జేయఁ దోచుపాప,కర్మమునఁజేసి ఫల మిట్లు కట్టికుడిపెఁ
గలుగ దెప్పుడు నాశము కర్మఫలము, కుడువకుండిన నెంతటికోవిదునకు. 44

మ. కులసంజాతలు హంసగద్గదవచోగుప్తాభిమానల్ జలే
జలసన్నేత్రలు చారువక్త్ర లగునీచార్యంగు లెంతేని యి
క్కలనన్ దుఃఖరసస్వరూప లనసై క్రవ్యాదసంఘంబుతోఁ
గలయ న్మేట్టుచు వాడివత్త లయి రోకంజాక్ష! వీక్షించితే. 45

మ. అతిశౌర్యోజ్జ్వలు లైననాసుతు లనిం బ్రాణంబులం బాయఁ ద
చ్ఛతచంద్రంబులుఁ జర్మముల్ గవచముల్ సత్కేతుభూషావళుల్
తతమై నల్గడ వెల్గుచుండెడి బృహద్భానుప్రభాసంతతిం
బ్రతిష్ఠాదించుచు నాదుచిత్తమున కాపాదించుచుఁ దుఃఖమున్. 46

వ. అని యొక్కింతలో దుశ్శాసనకళేబరంబుఁ గాంచి కాంచనాంబరధరునితో వెం
డియును. 47

—గాంధారి దుశ్శాసనునికళేబరంబు చూచి విలపించుట.—

సీ. దుశ్శాసనుఁడు భీముదోశ్శక్తిఁ దెగి యిందుఁ, బడి యుండె నెత్తుటం బడలువడియు
వీఁడు జూదమునాఁడు వేఁడుకమెయి ద్రోప,దిని సభకుం దెచ్చి వనటఁ గూర్చి
దుర్యోధనప్రీతిఁ దొడరి నేయఁగ నామె, మానభంగము నేయ మదిఁ దలంచె
దాసభార్యవు నీవు దాసి వంచు వచించి, పరిభవ మొనరించెఁ బంతగించి
తే. యపుడుదుర్యోధనునిఁ బిల్చికృపదలిర్ప,దనయ!కలహాప్తయునిమాటలునివిడువుము
పాండుపుత్రులఁ జేపట్టిపాడి కలిగి, మెలఁగు మంటిని నామాట తెలియఁ డింకఁడు. 48
ఆ. కరికి సిడులు చూపు కరిణి భీముని నొవ్వ,నాఁడె వాఁడు వీఁడు నట్ల యయ్యె
దాన నింత పుట్టె వీనినెత్తు రురమ్ము, ద్రవ్చి త్రావె నతఁడు వగుస దప్పి. 49
వ. అంత వికర్ణునిం జూచి. 50
చ. ఇతఁడు వికర్ణుఁ డుత్తమగుణైకవిభూషణుఁ డేన్గుఁగుంపులో
మతిఁగొని నీలమేఘములమధ్యమునందు నిశాకరుండు నా
హతుఁ డయి కూలియుండె విశిఖాతికిణాంకితమై తనుత్రసం
యుత మగువీనిచేఁ గొఱుక నోపక యున్నది గ్రద్ద గంటివే. 51
క. ఈతనినతి దుఃఖాన్విత,యై తనపతిపాలసు దినఁగ గ్రద్దలు పో బో
జేతుల నడఁచుచుఁ దోలిన, నేతఱికిం దొలఁగ కున్న వివి సూతె హరీ. 52
క. శరనిర్భిన్నశరీరుఁడు, పురుషర్షభుఁ డైనవీఁడు పుడమిం బడియున్
బరువము తప్పక లక్ష్మికి, నిర వగుచందమున నొప్ప నేమందు హరీ. 53
వ. అంత దుర్ముఖాదులం గని. 54
తే. దుర్ముఖుఁడు వీఁడు పడియుండెఁ దోయజాక్ష, శ్వాపదము వీనివదనంబు సాముదినుట
సప్తమీతిథిచంద్రనిచందమునను, దనరుచున్నది చూచితే వనజనాభ. 55
క. శూరుండు శూరసేనుఁడు, ధారుణిపై క్రాలి మెనపు ధరణీరజమున్
సారసలోచన! చూడుము, వేరికినిం దరము గాదు నిధి దాటుగన్. 56
మత్త. చిత్ర సేనుఁడు భూతలంబును జేరెఁ దీరనినిద్ర చై
చిత్రరత్నవిభూషితుం డగుసింహవిక్రము వీనినిన్
నక్తభక్ష్యములుఁ గాంచి కాంత లజస్రమున్ దురపిల్లుచున్
మిత్రముల్ బలె శ్వాపదంబులు నిల్వ నిల్చిరి చుట్టునుఁ. 57

మ. వరనారీజనపర్యుపాసితుఁడు దేవస్తుత్యతేజుం డనీ
శరసంకృత్తసువర్ణనర్మ్మ కటకుమ్ సాల్వేడ్డచందంబునన్
ధరకుఁ బ్రాలు వృకంబు లంటి మెలఁగం దన్మందహాసాంచిత
స్ఫురదాస్యం బిది సుప్రసన్న మగుచుం జూపట్టెడిం జూచితే. 58

తే. దున్నహూఁడు శత్రుకోటికి దున్నహూఁడు, విశిఖసంవృతగాత్రుఁడై వీరశయ్య
నందియును గణ్డికారసమావృత మగు,కులనగంబు తెఱంగున బొలుచుఁ గనుము. 60

వ. అంతలో నభిమన్యుం దిలకించి యించుక నిశ్వసించి. 60

గాంధారి యభిమన్యుని కళేబరంబుఁ గని ప్రలపించుట,

సీ. కృష్ణాగ్నులను మించఁ గీర్తిశౌర్యాదుల, నని వేర్మిఁ గాంచినఘనుఁ డెవండు
మాసుయోధనసైన్యమధ్యంబునం జొచ్చి, చించి చెండాడినజెట్టి యెవఁడు
గురుకర్ణముఖ్యు లేఁబ్దురు మట్టుమట్టిస, నేకాకియై నొవ్వనేసె నెవ్వఁ
డెవ్వాఁడికిని మృత్యువే యన నయ్యుఁ దా,మృత్యుముఖంబునమెలఁగె నెవఁడు

తే. అట్టియభిమన్యుఁ డగ్గునునాత్మజుండు, వీఁడు పలువుర పొడవిన నోడకుండు
నట్టివాఁ డిట్లు వితథోవ నైన వీఁ, వీఁ పోవను చెలువంబు నేఁడు కంటె. 61

చ. విరటునికూఁతు రుత్తర ప్రవీణమతిం బతిఁ జేర నేగి చే
గిరపడుచుం గనుంగవను గిట్టని బొప్పము లూడిపాఱుచోఁ
గరముల వానిమై నివిరి కన్నుల మూర్కొని గౌఁగిలించియున్
గురుతరరక్తపాతమునకుం గురియై కను మేఁ గని సంశయించుచున్. 62

తే. జాతరూపపరిష్కృత మై తలిర్చు, కవచమును విచ్చి కన్నులకఱవు దీఱఁ
గాంచి లజ్జించి శోకించి కంట నీరు, నించి చెంగట ని న్నెంచి చిందు వోఁడి. 63

మత్త. వాసుదేవుఁ కీమనచ్చినవాఁడు వీర్యము ధైర్యమున్
వాసు లెక్కఁగ యుద్ధభూములు మోహరించి జయించి సం
త్రాస మిచ్చెడువాఁడు శాత్రవరాజికిన్ సుకుమారుఁ డీ
భాసురాంగుఁడు నేలపాలయి పాడి దప్పనె దైవమా. 64

తే. మారసుందరమూర్తి రమ్యములు జ్యాకిణాంకితంబులు కఠినవ్యగంచితములు
కాంచనాంగదభూషణకలితములగు,హస్తములు సాఁచి నిద్రించుచున్నట్లు యుండెఁ. 65

వ. అని వాని నుద్దేశించి. 66

ఉ. నీయుపకారమున్ మఱవఁ నే నొకయుక్తియుఁ గాని మున్ను న
న్నేయెడ దవ్వులంగనియు నెంతయుఁ బ్రేమముఁ బల్కరింతు వి

స్త్రీరూపమ గోడుగోడు మని యేమ్చుచుఁ జెంగటనున్నఁ గాని కం
డోయి గడల్చి చూడ విది దోషము గాదొకొ ప్రాణవల్లభా. 67

క. అమరోపము లగుతండ్రులఁ, దమలోనం బ్రేముడించుతల్లుల నిటు దుఃఖ
మునుప న్వోగెడుఁ ననుఁ నీ, క్రమమున విడనాడి యెందుఁ గదలితి వధిపా. 68

వ. అని వగలం బొగలుచు వాసుదేవునిమేనయల్లుం డగువల్లభుని నెత్తుట నత్తమిల్లిన
కురు లెత్తి మెత్తనితనయుత్సంగంబున వానిమక్కింబు సేర్చి జీవించియున్న వానిం
జూచి యిట్లు నెంచుచు. 69

తే. గోడిగలవార మని కొట్టుకొంద్రు క్రూర,కర్ము లగువారు వెక్కసంద్రు కలిసి నిన్ను
జాలునొక్కనిఁ బొదివి పాపంబు గట్టుకొనిరి వారిమగటిమిమేమువఁగ వచ్చు. 70

క. అపు డేమి తలంచిరో గురు,కృపమ ఖ్యులు నిన్నుఁ గూల నేయుము నిన్నీ
కృపణులు కారొకొ నీకుఁ, విపులాస్ దిక్కుండి లేనివిధమున నయ్యెన్. 71

సీ. పాండవపాంచాలపతు లెల్లరును జూచుచుండ నీ కిగ్గతి నొందఁ నయ్యెఁ
దన లేనియెడ నీకుఁ దగిలినవేఁగికి, నీతండ్రి మన మెంత నెన్నఁ కగునొ
నీవు లేకుండిన నీవారలకు విజయమును రాజ్యముఁ బ్రీతి కగునె చెపుము
శరనిర్జితములు నీపరలోకములఁ కేను,వెనువెంట నస్తు నక్ గమనము కరుణ

ఆ దుష్టురాల నెట్లు తోడు రాఁ గలను నా,ప్రాణ మూడి పోవ దయ్యె నకట
నాకలోకమందు నీ కైనకాంతతోఁ, బొదలుచుందు నన్నుఁ బోలెఁ గలిసి. 72

ఉ. అందముచందమున్ గలుగునచ్చరచానల నెమ్మనమ్ము నీ
యందము చందమున్ గనుచునట్టివ యైన నిను వారి కెవ్వరుం
గందునిఁ గా నొనర్చెడిని గాదె మనోహర! యట్టివేళ నా
యందుఁ గలట్టిసౌహృద మొకప్పటికేఁ దలపోయకుందుమా. 73

ఆ నిన్నుఁ బొందఁ గాంచి నెల లాఱు గడచెఁ, నేడవది యిపుడు నడచు నవనినాథ
పుత్ర యింతతోన పోయె నీసహవాస, మేమిచేయుదాన నేది దిక్కు. 74

మ. అని ప్రలపించు నుత్తరఁ దత్తరంబున మత్స్యరాజకులస్త్రీజనం బడఁకర్పించి యచ్చో
టు వాయం దిగిచి కొనిపోయి తెగి చననియార్తనాదంబు గోదసీకుమారంబు నిండి
చుచు నిహతుం డై యొక్కచోటం బడియున్నవిరాటుం జూచి దుఃఖించుచుండి
రీక్షింపు మవ్విరాటక్షితీశ్వరుండు. 75

ఉ. అక్కట ద్రోణబాణహతుఁ డై క్షితిపైఁ బడి నెత్రు మట్టినిన్
మొక్కుచు భూండ్లఁ జూడు మదె మేలొని చుట్టును మిట్టి కాకులుం

గుక్కలు నక్కలుం బోలసు గుంజుచు నుండఁ దొలంగఁ ద్రోలఁ గా
నొక్కిసుమంతి చూలు కట నుగ్మలు లార్చి వెలార్చు రిత్తటిన్. 76

వ. మఱియు నందంగు వ్రంది పడి యున్నయుత్తర గాంభోజ సుదక్షిణ లక్ష్మణ సుకర్మిన ప్రభృతికుమారులం జూడు మని చెప్పచు గాంధారి రాధాకుమారుం జూచియి ట్లనియె. 77

—గాంధారి కర్ణుని కళేబరముఁ జూచి వాపోవుట.—

సీ. ఎవ్వాఁడు భృగురాము నెఱుఁగి దివ్యాస్త్రముల్, వడసి మహాప్రభావము గమించె
నెవ్వానిపోగుల నెల్లపార్థివులును, నేలకు గోలకై నెగులు గాంచి
రెవ్వానిభుజబలం బెంచి నాపుత్రులు, పాండుపుత్రులతోడఁ బగ వహించి
రెవ్వాఁడు పదియు మూఁడేడులు హృచ్ఛల్యమై ధర్మజునినిద్ర నపహరించె
తే. నట్టివైకర్తనుఁడు మహేష్వాసుఁ డధిక, శౌర్యధుర్యుండు పార్థతేజమున నడఁగి
జ్వలితవహ్ని తెఱంగున శాంతుఁ డగుచు, రక్తసిక్తాంగుఁడై నేల వ్రాలెఁ గంటె. 78

క. కౌరవజాతికి దిక్కయి, భూరమణునిప్రాపు వడసి భూరిబలాఢ్య
శ్రీరమణ మించి కర్ణుఁడు, ధారణిపై వ్రాలె విధివిధానము వింటే. 79

ఉ. వేనలి వ్రీలి చిక్కుపడి వ్రేలఁ దదీయసతీవతంసముల్
మానసనిశోకభారమున మాటికి నేడ్చుచు నుండ వీరిలో
దా నొకమూలఁ జేరి తనుతాపముతో వృషసేనుతల్లి సుః
ఖానలదహ్యమాన యయి హా యని వ్రాలె ధరాతలంబునన్. 80

ఆ. పరశురాముశాపభరమున నస్త్రముల్, తోపకునికి విప్రశాపమునను
రథము నేలఁ గ్రుంగి రాకుండుటయుఁ గర్ణు, నరుఁడు నీశిరంబు నఱకఁ గలిగె. 81

వ. అని మూర్ఛిల్లిపడి కొండొకవడికిం దెలిసి లేచి. 82

తే. పలలభుక్కులు మెసవ నల్పంబు మివిలి, యసితపక్షచతుర్దశియందుఁ జంద్ర
చందమున నున్నమగనిసామ్యంబునందు, నాస్యమును జేర్చి యేడ్చెనయ్యతివమిన్న. 83

వ. అని కొంతలో నావంత్యుం గాంచి. 84

శా. ఆవంత్యుండు మహారథుం డితఁడు భీమాభీలశస్త్రాహతిం
జీవంబుం బెడఁబాసి వీరశయనశ్రీ నొందె రక్తోక్షితం
బై విశ్వంభర శేరియున్నతనువున్ హర్షంబునఁ ముట్టి వాం
ఛాతృప్తిం గొని వచ్చి మెక్కెఁడి నజస్రం బల్లకవ్యాదముల్. 85

శ్రీకృష్ణ కుంభ సుధీర్ఘ కాళ్ళకుంట సుధీ గొని బాహ్లికుఁ

డనిమొనం బడి యుండె బాహుబలార్జితారిచయుండు చ
చ్చినను వీనిమొగంబు పున్నమ జెన్నుమీఱెడుచందమా
మను నరాసరి చేసి భాసిలు మాధవా! కనుగొంటివే. 86

వ. అం దొక్కవో జయద్రథునికళేబరంబు గని. 87

— గాంధారి సైంధవుని కళేబరంబు మాచి పగచుట. —

సీ. పుత్రశోకాభితప్తుఁడు గాన కిటయుండ, వ్రతిన పాలించెడువ్రతము గలిగి
దొరలు దద్యోధనాదు లనేకసైనికుల్, కాచుచుండఁగ సవ్యసాచి యేచి
సింధుసౌవీరేశ సైంధవుతల దీసె, నెల్లసైన్యంబును ద్రెళ్ళనేసి
కాకులుం గ్రద్ద లాహనభుజకాయంబు, కండలు భక్షించుచుండె నదిగొ
తే. కృష్ణముట్టినవాఁడె యీకృపణుఁ డిట్టి,వట్టి డగు గాని దుస్సల నరసి పాము
సుతులు కరుణించి విడిచిరి సుగతిదారిఁ, గలన నిటు చూపువారలు గానఁ గృష్ణ. 88

మ. అదిగో దుస్సల పేరెలుంగునను దుఃఖాక్రాంతయై యేడ్చుచున్
హృదయంబుం గడుమోదకొంచు నెచట నీక్షింప కాశీర్షముం
బదముల్ దొట్రిల నిందు నందు వెదకం బొమ్మంచు బ్రతీక్షింపు మో
యదువంశోత్తమ! నాదుచిత్త మతిశోకాయత్తమై పోయెడిన్. 89

తే. విధవలై కోడలుం గూతు రభమవీక్షణమున కాశించి యుండుట వినియుఁ గనియు
ఱాతఁ జేసినబొమ్మ నా భూకలమున, బ్రదికి యుండితి నా బ్రదు కిదియు బ్రదుకె. 90

వ. అనుచుం గొంత చని మద్రనాథునికళేబరంబుం గని. 91

మ. పీడై శల్యుఁడు ధర్మపుత్రువిక్రమబుధ దాకి తా
నీఁడఁ బోక పెనంగి వానిమహాస్త్రసంగతి తాకునన్
వీడి ప్రాణము నేలపైఁ బడి వెల్లకుండె దదాస్యమున్
భోడిమిం గొనెఁ బూర్ణచంద్రునిపోల్కిఁ బూరుషసింహమా. 92

క. ఆధిరథిరథము సారథి, యై ధర్మజు గెలుపు గోరి యరి నేయుశక్తి
భ్రోథము చెడఁ బేజోవధ, మాధిగ నొనరించి కర్ణ నత్తఱి నొంచెన్. 93

క. ముక్కును మొగమును గాకుఁ, గుక్కుట: దివ వెలికి వచ్చి కుల్లినవాల్కన్
ముక్కున గొని యొగ్గార్ధ, మ్మిక్కట పడిఁ బొమ్ము మ్మాకసమునకున్. 94

ఆ. మద్రవల్లభుండు రుద్రభూమిం బడి,యున్న వానికాంత లొల్లఁబోయి
పంకమగ్న మగుద్విపముఁ బాయఁ జాలని,కరిణి లట్లు దుఃఖకలన కైరి. 95

ఉ. ఓపురుషోత్తమా! కను శిలోచ్చయవాసుఁడు వాసుదేవపా

దాపచితీవ్ర భూతవిపులార్థుఁడు పార్థకృతోపవక్రియా
వ్యాపకశౌర్యుఁ డయ్యారె నాభగదత్తుఁడు వానికేబరం బయో
శ్వాపదముల్ భుజించిన నెసంగు శిరంబున స్వర్ణమాలికల్. 96

వ. అని వాని కొక్కింతదూరంబున శరతల్పగతుండై యున్న దేవవ్రతునిపై దృష్టి నిగిడించి నిట్టూర్పు నిగిడించుచు. 97

—గాంధారి శరతల్పగతుఁడైన భీష్ముని సంబోధించి పలుకరించుట.—

సీ. తనవిక్రమమును కీర్తనీతిలంబునఁ, బురుఁడు లేఁ డెవఁ డని గరిమఁ గాంచెఁ
బరశురాముని తోడఁ బదియు నెన్మిది నాళ్లు, సమరంబు గావించి జయముఁ గాంచెఁ
గాశిరాజకుమారికలకయి ధరఁ గల, రాజుల నెల్లర నాజి గెలిచెఁ
తండ్రి కోరికి దీర్పఁ దాఁ బెండ్లి యాడని, భీష్మవ్రతంబునఁ బేర్మి కయ్యెఁ
తే గురుకులము నష్టమై పోవ టరసి దాని, నుద్ధరించె ధరారాజ్య మొరిమ నొందు
పగిది రాజ్యానుసంధానపరతఁ దనరె, నతఁడు సామాన్యుఁడే నిమ్ను గాత్మజుండు. 98

ఉ. చూడుము శంతనూద్భవుఁడు సూర్యుఁడు కాలవిపర్యయంబునన్
వీడి దివంబు నేలఁ బడువీఁక నెసంగుచు నంపపాన్పుపై
వేడుకఁ జూచుచున్నగతి వె న్నమరించి శయించి యుండె నా
క్రీడిశరంబులం దనువు వీలినయ ట్లయి నిట్టిపట్టునన్. 99

మ. వినుఁ దేవాపిసముండు ధర్మమున నీవీరుండు ఘోరాస్త్రసం
జనితాగ్నిం దహియించి శాత్రవనీచక్రం బవక్రక్రమం
బున శాతుం డయి వీరశయ్యను శరవ్యూహంబునం బండియుఁ
దనరారఁ శరసంచయంబునను దొల్తం బొల్చుసేనానిరా. 100

క. క్రీడలయై ప్రేఁడునపు, డాడరమునఁ గ్రీడివాని కాధారముగా
నాడకొన మూఁడుశరముల, నాదట నిలిపెం దలాడ నతఁ డొనాఁగన్. 101

ఆ. తనదశరమయూఖతతుల శాత్రవలోక,ములను మిగుల నేర్చి పొలుపు గాంచి
రాజచక్రమునకు నోజ గల్పించి భీ,ష్మార్కుఁ డస్తమించె నక్క టకట. 102

మ. ధరపై సుర్యుఁడు నాఁగనొప్పియు నమర్త్యప్రాభవం బందిధ
ర్మరహస్యార్థము లెల్లఁ దెల్లముగఁ బారాశర్యుతో నేర్చి నే
ర్పరియై యప్రతిమానుఁడై రణముఁ బ్రజ్ఞుండునై యొప్పని
ష్పరుషశ్రేష్ఠుని బ్రహ్మనిష్ఠుని జగంబుల్ మెచ్చఁగా నిచ్చుగన్. 103

ఉ. జేష్ఠుఁడు గా కిలిం డొకనృపేంద్రము దాల్చినవాఁడ యోని ని

ష్టావిధిం బ్రాణముల్ నిలుపఁ జాలినవాఁ డగునే రణంబునఁ
జీవనముల్ వెలార్చుటకుఁ జెప్పినశాస్త్రవశస్త్రసంహతిన్
జావఁగ నయ్యెఁ జావమికిఁ జర్చ యొనర్చినఁ బోలఁ దోపదే. 104

తే. కనికరం బెట్టిదో కానితనకు మృత్యు,వెవ్విధమ్మున వచ్చెడు నెఱుఁగఁజెప్ప
మనినఁ బాండవులకుఁ దానెతనదుమృతికి, దారి చూపె నితండు సాధారణుండె. 105

క. దేవవ్రతుండు వోయిన, నేవాఁ డీభరతవర్ష మేలితధర్మ
స్థావరము నేయఁ జాలెడు, నో వేనికి ధర్మరక్ష యొప్పునో చెపుమా. 106

వ. అంత నాచార్యం దలంచి. 107

— గాంధారి సహం దలంచి పలవింపుట —

సీ. వేదంబులం జతుర్వింశతిస్థానంబులం బ్రవీణుఁడు రణలాలసుండు
విల్లు పట్టినవారి కెల్ల నాచార్యుండు, పార్థునకుం బ్రాణపదగురుండు
భార్గవేంద్రులకును బలె సర్వశస్త్రాస్త్రములు హస్తగతము లీయఁ ఘుమతికి
ద్రుపదునిగర్వంబు తుదముట్టఁ జేసిన, మాహాబలాఢ్యుఁడు బ్రాహ్మణుండు

తే. కుంభసంభవుఁ డీతనిగురుతఁ గాంచి, కాదె కవ్వడి లోకవిఖ్యాతయోధుఁ
డై నపత్నీవిజేయుఁడై వాసి కెక్కి, నట్టియోధాగ్రగణ్యుండు నడఁగె నిట్లు. 108

క. ఈతని మున్ని ఁకొనికా, దే తెగి కౌరవులు పోర నెసఁగిరి శత్రు
వ్రాతమును గాల్చె లోక, ఖ్యాతుం డితఁ డగ్నివోలె నడరె ముకుందా. 109

ఆ. బ్రదికి యున్నయప్డు బలె ధనుర్మష్టియు, నక్షయుం గవచము నాయుధములు
శీర్ణము లయిపోక చెక్కుచెదర నట్లు,చెలఁగుచున్న వితనిచేతి మహిమ. 110

చ. సతతము శిష్యకోటులకుఁ జాఁగిలి మ్రొక్కఁగ నైనయిమ్మహో
న్నతునిపదద్వయం బిపుడు నక్కలుఁ గక్కలుఁ బీకి తిన్న వీ
క్షితిసురు నంతికంబునను జేరి కృపీసతి మోము వాంచి దుఃఖ
ఖితమతియై పగం బొగలుఁ గేశవ! చూచితె దైవనిర్మిత. 114

సీ. హైమృధహంతుఁ డైనవల్లభునకుఁ బ్రేత,కృత్య మొనర్ప నక్కృపి దలంప
జటిలులునుం బ్రహ్మచారులు నగుశిష్యు, లగ్నిఁ దెకొని వచ్చి యస్త్రశస్త్ర
ములు రథసీడముల్ కలియఁ గూటిచి విధి,వచ్చితిం గల్పించి ప్రజ్వరిల్లు
నందు మాఱుట యగ్ని యయిన నైనద్రోణుని, మృతకళేబరము నంచితవిధమున

తే. నుంచి మూఁడుసామాఁబులు నుచ్చగతులఁ, గాన మొనరించి వేలిమి గానొనర్చి
పోఁకు నఁకవ్య మగఁబట్ట చట్టి కృపియుఁ, దారు సంగకు నభిమఖుఁ డైరి కంచు.

తే. సత్యకాత్మజు చేఁ దెగి సోమదత్తి, యదిగొ పడియుండె నాతని యంగకములు
విహగపంక్తులు గండ్రించె వేఱు వేఱ, చూడఁ జూడంగ నెంతయు గోడువొడమ.

తే. పుత్రశోకాభిసంతప్తభూర్తి యైన, సోమదత్తుఁడు సాత్యకిం జుఱుచుఱు మని
చూచుచున్నట్లు తోఁచెడిఁజూతెసుతుని, కడ మృతుం డయి పడియున్నఘనునివాని.

— గాంధారి భూరిశ్రవుని కళేబరంబు గని వాపోవుట. —

వ. అభూరిశ్రవునితల్లియు సోమదత్తునివల్లభయు నగునవ్వనితామణి మురపిల్లుమ
వల్లభు నాశ్వాసించుచున్న దాకర్ణింపుము. 115

సీ. ఆర్ధిఁ! నీదగుభాగ్య మత్యుత్తమము యుగ, ఱుయ మట్టికొరవసంఱుయంబు
చూడ వైతివి నీదసుతుఁడు భూరిశ్రవ, సునిచావు నీచెవిఁ జొరఁగఁ బోదు
శ్వాపదంబులు దిన్న నీపుత్రకుని కేలు, గను దురవస్థనీ కొనర దయ్యె
నీదుకోడండ్రుర నెంజిలియును దుఃఖ, మును నీమదికి నార్తి కొనరఁ బోవు

తే. యూపకేతునికాంచనరూప మైన, గొడుగు గడికండలై పడిఁ బడగతోడ
వరదమం దవి నీకంటి కగున యేని, నీమెడఁద యెంత తపియించునో యెఱుంగ. 116

క. నీకోడం డ్రిటులతివ, ళాకలితస్వాంతు లగుచు నలజడి పడుచో
నోకారుణ్యపయోబ్ధీ, నీ కేటికిఁ గరుణ రాదొ నే నెఱుఁగ నయో. 117

వ. అని పలవించుచు నిన్నఁ బేర్కొనుచున్న దాకర్ణింపుము. 118

చ. మనవిజయుండొకానొకనిమాటబడి న్మతి యొక్కవానితో
బెనఁగెడువానిహస్తమును బిట్టెడలించె నటుండనిమ్మి మీ
శినివరుఁ డప్డు ప్రాయమున జీవము వాసినవానికుత్తుకం
దునిమె నిదేటి ధర్మ మని దూరరె వారును వారివారునన్. 119

వ. అచ్యుతా! చూడు మాభూరిశ్రవసునిభార్యభీభత్సుకృత్తం బైన భర్తృభుజం బుత్సం
గంబునం బెట్టుకొని. 120

సీ. ఇది నాదుసర్వాంగపదములు స్పృశియించి, యానంద మొదవించునమలహస్త
మిది మదమత్తులై యెదిరించువారల, సదమద మొనరింపఁ జాలుహస్త
మిది నేను నీవాఁడ నడెయన్న వారల, కభయప్రదం బగునట్టిహస్త
మిది గోసహస్రము లిచ్చి భూదేవులఁ, దృప్తి గావించినదివ్యహస్త

తే. మట్లు నవనవిత్రమై యెనఁగుహస్త, మచ్యుతుఁడు సూడ నగ్గునుం డట్లె నఱుకె
ధర్మ మనుమాట తలఁపఁ డధర్మవర్తి, యనుచు గర్వించుచుండె నయ్యన్నమిన్న.

వ. అని యంతలోఁ జొంతం బడియున్న సోదరునిం గాంచి శోకించి లోకనాథుం దిలకించి
యి ట్లనియె. 124

— గాంధారి శకునిశరీరంబు వీక్షించి పలవించుట —

ఆ. సత్యవిక్రముండు శకుని గాంధారభూ,వల్లభుండు లోకవంచకుండు
తనకుఁ బాన లెన్నుకొనినపోరున సహ,దేవుచేతి హేతిఁ దెగియె నకట. 123

సీ. పసిఁడివీవన వీవ నెసఁగుతేఁ డిప్పుడు, పక్కి-తొక్కలగాలిఁ బడయ నుండె
వేలు కోటులు మాయ వెలయించు కితవుండు, మాయ మట్టముగాఁగ మసిసిపోయె
జూదమునం బొందుసూనుల నోడించి, నట్టిఁడు తా నోడి మట్టిఁ గలిసె
నాపుత్రకులకు వినాశకారణ మగునతఁడు వినాశన మంద నయ్యె

తే. వీనికతమున నే పాండవేయులకును, నాకొమాళ్ళకు వైరంబు లోకనాశ
హేతుభూతము గా నయ్యె నేఁడు పదునొ,కండు నక్షౌహిణులు గంగ గలిసిపోయె. 124

శా. కాంభోజాస్తరణోచితుం డయి జగత్ఖ్యాతిం బ్రనర్తిల్లునీ
కాంభోజుండు వడం దదీయసతి రక్తస్నిగ్ధముల్ తద్భుజా
స్తంభంబుల్ గని కన్నఁదోయి జలముల్ చాల్వాటకుఃఖించుచున్
స్తంభించెం గను మబ్జలోచన తనూజ్ఞానంబు శూన్యాంబుగన్. 125

తే. ఆతపంబున మగనికై యడలు గుమువు,వారిజాక్షులు కడువాసివత్తలయ్యె
మేనియొప్పను బాయ రీలోన నెండఁ,బడియుఁ బువ్వుదండలకుఁ బొల్పువాయు నట్లు 126

మ. మగధేశుండు జనార్దనుండు మృతుఁ డై హోమ్మండలిం గూలినన్
మగువల్ నల్గడ మూఁగి సుస్వరములన్ మార్రోమ్మ దక్కాలముల్
తగు మే ల్మే లనిపించుచందమున గీతంబుల్ ప్రసంగించురీ
తిగ దుఃఖించెద రేడ్పుచెల్గి కడు దీనత్వము గొల్పఁగన్. 127

ఉత్సాహము. అనఘ! కోసలేశ్వరుఁ బృహద్బలుఁ మహోర్ధుఁ
గనుము చుట్టు వాతి వానికాంత లెల్ల రోదనం
బును బొనర్చుచుం గిరీటిపుత్రునమ్మ లంగమం
బొనర వాని నెల్లఁ బుచ్చుచుండి రేమి చెప్పుదున్. 128

వ. వీరు ధృష్టద్యుమ్ననందనులు ద్రోణబాణపరిక్షీణప్రాణులై శోణీస్థలంబునం బడియున్న వారు వారినమీపస్థలంబునఁ గేకయు లేవురన్నదమ్ములును. 129

మ. అరదం బెన్నఁగ నగ్న్యగారము కలంబై నంబు దీప్తార్చిరు
ష్కరసందోహములుఁ గదాదులు సమిజ్జాలంబులుం గాఁగ నం
గరభూమిఁ వెలుఁగొందుచాపగురుఁ డగ్గాధాగ్నిహోత్రంబునం
దగుహార్ద శలభంబు లట్లు పడి చానై రట్లు వీక్షింపుమా. 130

— గాంధారి ద్రుపదాదుల కళేబరంబులం గని విలపించుట. —

క. సింగ మరణ్యంబున మా, తంగంబును బోలె ద్రుపదధరణీశ్వరునిన్
లంగఁ గొని పట్టి పట్టెమునం, గోసె గనుము గురుఁడు వలిసినశాతా. 131

శా. పాంచాలేశ్వరునాతపత్రము కడుం బొందుద్యుతి న్వాల్గుచుం
బ్రాంచచ్చారదచంద్రబింబమువలెన్ భాసిల్లెఁ దైవమా
యుంచుం దద్వనితామతల్లు లచటన్ హాహ్యంబునం గూడుచుం
గించు లోలె నెలుంగు లిచ్చిరి చితాగ్నిం బెట్టి పాంచాలేశ్వరున్. 132

ఉ. చేదివిభుం డితండు తనచేతివడిన్ బ్రథనాంగణంబునన్
భూదయితాయుతంబులకుఁ బోకడఁ గల్గఁగ జేసి ద్రోణుచే
నీదెస బూరు వట్లు పడి నీశనినాతుక లూత లేక లో
బోదిసెనంగ నొక్కగతిఁ బొక్కుచు నుండిరి చూడు మమ్మతా. 133

తే. నీమఱఁది యైనశిఖండిపాలునికి సుతుండు, ధృష్టకేతుఁ డీచేదిపృథ్వీశునికడ
ద్రోణపాతికుఁడై తత్సుతుఁడు సుకేతుఁడొరఁగియున్నాఁడుచూచితెయోమముంద. 134

క. శోకస్థానంబుగ నిట, నేకస్థానమునఁ బడినయిద్దఱఁ గనినన్
నాకంటికి దుర్యోధనుఁ, డాకడ లక్ష్మణుఁడు పొదలునట్లులు తోచెన్. 135

తే. వారె విండానువిందు లావంత్య లకట, కూలియున్నారు చూతెపో గాలితాఁకు
వలన నేలకుఁ గూలినపాదపములు, లేవ నెతయు సంతాప మావహిల్లు. 136

వ. అని మఱియుం గలవారి నెల్ల వేఱువేఱం జూపి యిట్లనియె. 137

సీ. దేవదానవులనే నావంతలో నొంతు, రాఁగెయుఁడు ద్రోణుఁ డతనిసుతుఁడుఁ
గృపుఁడు గర్గుండును గృతవర్మయును సుయో, ధనముఖ్యు లగునాదుతనయు లెల్ల
భూరిశ్రవుఁడు సైంధవుఁడు సోమదత్తుఁడు, లక్ష్మణప్రభృతిబాలకులు మఱియు
భగదత్తుఁడును మద్రవసుధాతలేశుండు, లోనగుపోటుల్ వోయి రకట

తే. నీవు నీతమ్ముఁడును బొందుభూవరాత్మభవులు వారల బాటిలోఁ బడియుఁ జెక్కు-
చెదరకున్నారు తలఁప నచ్చెరువు గాదె, భారమే దైవమున కెంతపనియు నైన. 138

ఆటవెలఁ. పురుషోత్తమా పొత్తు పొనఁగకయున్న, పుడు నీ వుపప్లావ్యపురి కేగి నంతఁ
దరియుంగ వచ్చి శాంతవవుండు హస్తి, తవిలి చెప్పిరి నీదుతనయులు పాప
పరు లింతలోనన పంచత్వమొందు, వారు వారలపయి వదలుము ప్రేమ
భర మని పలికి రప్పగిది న యయ్యె, వారివాక్యము లేల వ్యర్థము లగును. 139

వ. అని పలికిగాంధారి దుఃఖమూర్ఛితయై ధైర్యంబు దిగఁద్రావి ధరణిఁ బడియుఁగొంత

వడికిం దెలిసి పరమక్రోధపరీతాంగియు వ్యధితేంద్రియయు నై మధుసూదనుం గాం
చి యి ట్లనియె. 140

— గాంధారి శ్రీకృష్ణునకు శాపం బిచ్చుట. —

సీ. అన్నదమ్ములబిడ్డ లగుధార్తరాష్ట్రులు,పాండవుల్ వారిలో వారు పోరు
కొని నశింపఁగ నుంటఁ గని విని నీ వుపే,క్షించితి వారింప నెంచ వైతి
బహుబలుం డవు బహుబలయుతుఁ డవు శక్తిసామర్థ్యములు నీకుఁ జాలఁ గలవు
వేరికి న్నీమాట వినక తప్ప దటైనఁ, జేసి తిట్టులు నీదుచేత యెల్లఁ
తే. గురువినాశనమున కయ్యె ధరణిపతులు, సకలపరివారములతోడ సమసి రెల్ల
భూములును బాడుపడడయ్యె దామగర్భ,దానిఫల మీవు పొందక తప్ప దింక. 141
క. పతిశుశ్రూషావ్రతమున, ప్రీతి నించుక తపము నేను జేసితినే నా
వ్రతఫలము కలిమి ని న్నిప్పు డగ ధైకొని శపించి పుత్తు న్వినుమా. 142
ఉ జ్ఞాతులు పోరుచున్నతఱిఁ జాలిఁదనిం వుడిగింప కి ట్లుపే
క్షాతతచిత్తవృత్తి గలదైతివి గావున నీదుజ్ఞాతులున్
ఘాతుకులై పరస్పరము కయ్యము మొనర్చి నశింత్రు నీవుగ్ర
భ్రాతికి నైనచుట్టములఁ బాసినయట్టివగ వెలార్చుచుఁ. 143
క. నేటికి ముప్పదియాఱగు, నేటితుదఁ వనమునందు నేకాకివనై
పాటిలినకుత్సితం బగు,పోటున నిధనంబు నొందఁ బోయెద వరయన్ 144
క. హతసుతలు హతజ్ఞాతులు, హత బాంధవు లైననీకులాంగన లెల్లన్
హతపతిసుత బాంధవు లీ,సతులుబలెం బరితపింత్రు సమదుఃఖమునన్. 145
వ. అనిన విని నవ్వుచు నవ్వాసుదేవుం డవ్వరవహ్నిని గాం చి యి ట్లనియె. 146
క. లోకముల వృష్ణిలోకుల, బోకార్చఁగ దేవదానవులు చాల రొరుల్
నాకొందు నేన వారల, బోకార్చఁగ నగుదు నింత పోలునె త్రవ్వన్. 147
క. తమలోఁ దమకుం బొడ వడ, నమితంబుగఁ బోరి పోరి యాదవు లెల్లన్
యమలోకాతిథు లయ్యెద, రమలమతీ! నే నెఱింగి నది యిది కాదే. 148
క. అనుదాశార్హనిపలుకులు, వినిపాండవు లెల్లఁ జిత్తవృత్తుల భీతిం
గొని తమజీనితములచెన, వెనుదగిలెడునాన వదల విడిచిరి వెలుచన్. 149

—శ్రాద్ధపర్వము—

వ. అనమయంబున వాసుదేవుండు పాండవు నానుబలసుతం గాంచి. 150

సీ. లే లెమ్ము గాంధారి! పోలదు నీ కిట్లు, నీయపరాధమే నీకు నిట్లు
శోకంబు గలిగించె నీకొడుకు దురాత్ము, డెంత లెంతలు చెప్పి రేని వినఁడ
తనుదాన పగ దెచ్చుకొని యింత కయ్యె నా, ఖలు నుత్తమోత్తముఁ గాఁ దలంచి
యీవు తత్కృతదోష మింత గణింపక, నానె త్తిపై గట్టఁ బూని తకట

తే. ధృతి సెడఁగ నుమ్మలికరాజసుతకుఁ దగదు, మృతికి నప్తతకును గుందుమితిజనునకు
నినుమడించు మనోదుఃఖ మెపుడు రాచ, కూఁతు రనిబోరి చచ్చెడుకొడుకుఁగోరు

వ. అని జనార్దనుండు పలికిన విని శోకవ్యాకులితలోచన యగునాదుర్యోధనమాత మాటాడ కూరకుండె నట్టియెడ ధృతరాష్ట్రుం డజ్ఞానజనితం బయినశోకంబు వో కాఱు ధర్మరాజుం దరియఁ జీరి యి ట్లనియె. 152

క. మొనలకొలంది యెఱుంగుదు, వనిఁ జచ్చినవారికొలఁది యది యేఁగినచో
వినిపింపు వినఁగ నెంచితి, ననవ్రుడు నతఁ డిట్టు లనియె నాతనితోడన్. 153

*తే. తెలియ వినుము దశాయుతములయుత, మిరువదిసహస్రములుకోటులరువదాఱు
పరివృథుల్ పదినాల్గువేల్ పదియు నూఱు, నర్వదియు నైదుగురు చచ్చి రని నితరులు.

వ. అనిన విని విచిత్రవీర్యాత్మజుం డెట్టివీరు లుత్తమగతిం బొందుదురు చెప్ప మనిన నతండు వెండియు. 155

— ధృతరాష్ట్రునకు ధర్మరాజు యుద్ధమందుఁ జెనవారిగతులు చెప్పుట. —

సీ. హృష్టులై యెవ్వార లిద్ధాజిఁ జెగుదురో, వారికి సురలోక వాస మబ్బు
నడుగకి హృష్టులు గాక హతు లైనవారికి, గంధర్వలోకంబు గలుగ నబ్బు
బెడమోము వెట్టి పోయెడువేళఁ జెగినవా, రలకు గుహ్యకలోక మలరనబ్బు
వెఱ కాయుధము లేక పెర నెదురొడ్డని చచ్చు, లోకులకుఁ బ్రహ్మలోక మబ్బు

తే. నేకరణి నైననుత్తమలోక మబ్బు, బ్రథనమున నెట్లు చచ్చినవారి కైనఁ
జాకయున్నవారికిఁ బయి జన్మమందు, నబ్బు నుత్తరకురుభూము లందు నునికి.

---

* "శ్లో. దశాయుతానా మయుతం సహస్రాణి చ వింశతిః
కోట్యశ్చతిస్రో వై చైవ యేస్మిన్ రాజ న్మృధే హతాః
అలక్షితాం తు వీరాణాం సహస్రాణి చతుర్దశ
దశ చాన్యాని రాజేంద్ర శతం షష్టిశ్చ పంచచ."

ఈశ్లోకములు పరికులందు పాఠభేదములు కలిగి యున్నవి. ఈలెక్కకును భారతములోఁ జెప్పిన యక్షౌహిణులలెక్కకును భేదము కానిపించుచున్నది. భారతములెక్కకును నామలింగానుశాసనములెక్కకును భేదము. ఈవిషయము పరిశీలింపవై యున్నది. దీనిబట్టి తేలుఁగుపద్యములు సరి యని చెప్ప సాహసింపరాదు.

చ. అనవుడు నాంబికేయుఁ డను నాత్మజ! యిట్లని యెట్టిజ్ఞానశ
క్తినిఁ దెలియంగ వచ్చె నెఱిఁగింపుము నాఁ వుడు ధర్మనందనుం
డను మును లోమశుండ డనుమహాముని నా కిడె దివ్యదృష్టి యం
దున సకలంబునుం దెలియుచుఁ వివరించితి నీవు కోరుటఁ. 158

వ. అనిన ధృతరాష్ట్రుండు. 159

పంచ. అనాథులుఁ సనాథు లైసయట్టివారు కర్తల్
దునఁ లభింపకుండువారునున్ సృగాలకాకముల్
దినంగ నున్నవార లుర్వీ ద్రెళ్ళిరేని కేవిధిఁ
బూనర్వ నొప్పుఁ బ్రేతకార్యము న్వచింపు మాత్మజా. 160

వ. అనుటయు నయ్యుధిష్ఠురుం డాలంబునం దెగినవారి కందఱకు సాహితాగ్నులకుం
బ్రోలె నగ్నిసంస్కారంబు లాచరించునది యని తన్ననుసరించియున్నధౌమ్యు నా
లోకించి విదురసంజయయుయుత్సులం బిలిచి మీ రెల్లగు నాథవంతు లై యత్కించి
చ్ఛరీరంబు గలవారల కెల్లఁ బ్రేతకార్యంబు లొనరించునది యనినియమించుటయు
వారు ధౌమ్యపురస్సరులై చని చందనాగురు కాష్ఠంబులును ఘృతతైల క్షౌమవసన
గంధాదులును దారునంచయంబునుం దెప్పించి భగ్నరథావయవధ్వజచ్ఛత్రచామ
రాయుధంబులతోఁ జితులం బేర్పించి దుర్యోధనాదిధార్తరాష్ట్రశతంబునకును శల్య
శల భూరిశ్రవ సోమదత్త జయద్ర థాభిమన్యు లక్ష్మణ ద్రౌపదేయ చారుశాసని
ధృష్టద్యుమ్న ధృష్టకేతు యుధామ న్యుత్తమౌజ శిఖండులకును విరాట ద్రుపద
కేకయ కౌసల్యాదులకును సంజయపాంచాలకులకును సౌబల వృష కాచల భగదత్త
కర్ణవృషసేనాదులకును దిగ్గజయోధులకును ఘటోత్క చాలంబుస జలసంధాదు
లకును దక్కునుంగలరాజలోకంబునకును ఘృతధారాహుతిదీప్తంబు లైనపవిత్రా
గ్నులంజేసి సంస్కారంబు గావించియుఁ గొందఱకుఁ బితృమేధక్రియలు నిర్వర్తించి
యు స్త్రీలరోదనంబులతోడం గూడినసామగానంబు లొనరించియు నౌర్ధ్వదేహిక
క్రియాకలాపంబు పరిసమాప్తి నొందించినంత విధూమంబు లై ప్రజ్వరిల్లుచితాగ్ను
లెల్ల నంతరిక్షంబున గ్రహంబుల చందంబున వెలింగె మఱియు ననాథవత్సులును
నానాదేశసమాగతులునగు యోధాగ్రణ్యుల నెల్ల వేలకొలంది పోవులు పెట్టించి
చిచ్చు ముట్టించి రనంతరంబ కౌంతేయాగ్రజుండు.

సీ. ధృతరాష్ట్రవిభుని ముం దిడుకొని పరివార, పరివృతుఁడై యాడ్రు బాసినడువ

గంగానదికిఁ నేగి కనకభూషాదులు, దీసి సుస్నానములఁ జేసి వార్చి
తానునుం దమ్ములుఁ దండ్రియుం గౌరవాం, గన లానుపూర్వికగతుల నెఱిఁగి
కలబంధువులకును గ్రమముగా సలిల క్రియాకలాపము దీర్చి రార్తు లగుచు
తే. నపుడు కుంతిమహాదేవి కృపణ యగుచు, నేడ్చుఁ జెలుఁగునఁ బుత్రులయెడకు నేగి
సన్నగించినవాకున సర్వజనము, వినఁగ వారలతోఁ బల్కు వనిత యార్తి. 162

— కుంతి ధర్మరాజునకుఁ గర్ణుఁడు తనకొడుకని యెఱిఁగించుట —

సీ. విల్లు వట్టినవారిలోఁ నగ్రేసరుఁ, డడరిలోకభీకరక్రోధరబలుండు
కుఁవాహినుల కనిం గూర్చెనుకారి, చెలిఁగాఁడు ధార్తరాష్ట్రులకు నెల్లఁ
కలగుండు వెట్టి మీబలములఁ జోర్చిన, బల్లిదుం డాదిత్యవర్చసుండు
ధరణీతలంబునఁ గన్నఁ బోలోపటి, లే డని నుడి గన్నపోఁడ మిన్న
ఆ. అనుఁ జోలి మాసగొనక వె న్నీయని, పోటుబంటు నీకు బొంకనట్టి
మేటిమగఁడు కీర్తి వేబి ప్రైకర్ణుం, డెల్లరాజలోక మెఱిఁగినతఁడు. 163
ఆ. ఆపదధి యటుచు రాధేయుఁ డంచు మీ, రెల్లవారుఁ బోలె నెంచి వానిఁ
బగ దలంచి నీరఁ బట్టి వధించితి, రంతవాని నేమి యందు నకట. 164
వ. అవహితచిత్తులై యాకర్ణింపుఁ డని మఱియును. 165
చ. అలరెకుంతిభోజునిగృహంబునఁ గన్నియ నైననాఁటగా
ముదిదొర సద్వరంబునను బుట్టెఁ గుమారుఁ డతండు భర్మకుం
డలకవచాంచితాంగుఁ డగుట న్వాలుఁగొందుచు వేవెలుంగు నా
దెలియుఁడు మీకు సగ్రజుఁడు దేవనిభుం డగుపాండవుం డగున్. 166
క. ఉపకక్రియ లొనరించెడు, నదనున మీయగ్రజన్ముఁ డగుకర్ణునకున్
వడలుఁడు తిలోదకంబులు, మొదట న్నామాటబడిని పుత్రకులారా. 167
వ. అని యాడినమాటలు చెవులు సోఁకినట్లయినం బాండుపుత్రకులు పరమదుఃఖా
క్రాంతచిత్తులై యుండ యుధిష్ఠిరుండు వేడినిట్టూర్పు నిగిడించుచుఁ దల్లి కిట్లనియె.
సీ. ధృతరాష్ట్రసుతు లెల్ల మితి నేమహావహు, బాహాబలంబునఁ బ్రతిభ గనిరొ
మేము మాజాము లే భీమపరాక్రము, కైవడిం బడి కసుగందినామొ
భూతలంబునఁ గలభూభుజు లెల్ల చే, ఘనభుజునకు నరిగాపు లైరొ
భీతత్వసకుఁ గాక పృథివి నొండొకని కే, నిభృతతేజుని చెంత నిలువ రాదొ
తే. యట్టిమాయగ్రజుని ద్వాదశాత్మజని, మగ్భవుని మహోద్భటవిక్రమోన్నతసుతు

నగ్ని వస్త్రమ నం గట్టినట్లు కట్టి, యెట్లు దానితివో తల్లి యెఱుగఁ జెపుమ. 169

చ. భయమునఁ బాండవేయులును బమ్మెఱపాటునఁ బ ర్థివోత్తమ ల్
బ్రియమున ధార్తరాష్ట్రులును వేని భుజాబల మెల్లవేళ ని
శ్చయముగ నంతరంగములు సంతతమున్ స్మరియించుచుందురో
నయవిదునిన్ విశర్తనునినందను నట్లఱ దాఁచఁగఁ గల్గి తమ్మరో. 170

తే. లోకైకధనుర్ధరుఁ డగు,నీకొడుకు న్నాకు నన్న నీతివిదుని నీ
వీకరణి దాఁచి మాకున్, శోకము గల్పించి తెంతు జూత్తుము తల్లీ. 171

మ. అయయో! కర్ణునిపోక మా కనఁగ నేలా యెల్లచుట్టాలకున్
బ్రియముం బాపుఁట కాక దుఃఖమును బ్రాపింపఁగఁ జేసెఁ ధనం
జయపుత్రుండును జూర్ణిసుతులుఁ బాంచాలాదులుం బోయిన
ష్ఠయిన న్నామది కిట్టియుమ్మలిక లే దయ్యెం జుమీ యెయ్యెడన్. 172

ఆ. ఎల్లదుఃఖములకు నిది వేయిఱె ల్లెచ్చి,నట్టిదగుచు నాదునాత్మ నేర్చ
నయ్యె నతఁడు నాకు నగ్రజుఁ డనివిన్న,యేని యింతచేఁ టిదేల వచ్చు. 173

వ. అని యనేకవిధంబుల విలపించుచు గోత్రనామంబు లుచ్చరించి కర్ణునకుం దిలోదక
ప్రదానంబు గావించె భీమార్జుననకులసహదేవులును దేవీజనంబుతో నుదకర్మం
బాచరించి రాంబికేయుండును గాంధారితోఁ దిలోకంబు విడిచె నంతఁ గుంతీసుతా
గ్రజుండు సూతపుత్రువలని సౌభ్రాత్రంబున భ్రాతృకళత్రంబుల నెల్ల రావించి గా ర
వించె నిట్లు నానావిధదానాదులతోఁ బ్రేతకృత్యమ్ము నిర్వర్తించి సపరివారంబుగా
గంగానముత్తరణంబు గావించె నని స్త్రీపర్వంబునం గలసర్వవృత్తాంతంబు నెఱింగించి
వైశంపాయనుండు. 174

క. పితృయజ్ఞఫలప్రాప్తిన్, బ్రతిపాదితసుకృతసారబహుళంబై శా
రతమున నేకాదశసం,జ్ఞిత మీపర్వంబు వినిన శ్రేయము లబ్బున్. 175

వ. అని జనమేజయునకుం జెప్పె నని చెప్పఁటయు. 176

ఆ శ్వా సా ం త ము.

ఉ. చేసినచేఁతలే మఱియుఁ జేయుచుఁ జేసినవానిలో సుమం
తే నరియైనదాని గణుతింపఁగఁ జాలనివాఁడనై వృథా
యాసము నొందుచుంటి నిను నంటుకొనం గలదారి చూపి నా
దోసము వాపి సౌఖ్యమునఁ దోఁగఁగ జేయవె సర్వరక్షకా. 177

క. పుట్టుట గిట్టుట రెండున్, బట్టి నను స్వేపుచుండె బరువము చెడ నే 178
నెట్టియెడ కేని పారము, ముట్టగ లేకుంటి నన్ను బోషవె దేవా.

మాలిని. నిరుపగుణకోశా నిత్యసత్యప్రకాశా
వరసురకలనాశా వాసుదేవాద్యధీశా
పరిహృతభవపాశా వలితాశేషదోశా
సరసహృదయవేశా సర్వలోకేశ్వరేశా. 179

గద్యము

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్ర పుత్ర
నమూరాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తికవిరాజ
ప్రణీతం బయిన శ్రీకృష్ణభారతంబునందు
స్త్రీపర్వంబన సర్వంబును
ద్వితీయాశ్వాసము.
శ్రీ శ్రీ శ్రీ

— —

మ. పొదలం గూర్చెడు నశ్వమేధఫలమున్ బోలంగ నాలించినన్
పదునొం డై జయమందుఁ బేర్వడినపర్వం బిద్ది దీని న్ముదం
బొదవన్ మూల మతిక్రమింపనివిధం బూహించి కావించె శ్రీ
పదకృష్ణుండు కవీంద్రచంద్రులు నుతింపన్ విద్వదాస్థానులన్.

రాజమహేంద్రపరమున

లలితాముద్రాలయమునందు

ముద్రింపఁబడియె.